మరియుబావప్రకాశ.

శ్లో॥ పలాశోదీపనో వృష్యః సరోష్ణో వ్రణగుల్మజిత్ । కషాయః కటుకస్తిక్తః స్నిగ్ధో గుదజరోగజిత్ ॥ భగ్నసంధాన కృద్దోష గ్రహణ్యర్శః కృమీన్హరేత్ । తత్పుష్పం స్వాదుపాకేతు కటుతిక్తం కషాయకం ॥ వాతలం కఫ పిత్తాస్ర కృచ్ఛ్రజిద్గ్రాహి శీతలం । తృడ్దాహశమనం వాతరక్త కుష్ఠహరం పరం ॥ ఫలం లఘూష్ణం మేహఘ్నః కృమి వాత కఫాపహం । విపాకే కటుకం రూక్షం కుష్ఠ గుల్మోదర ప్రణుత్ ॥

మోదుగు జఠరదీపనముగ, ధాతువృద్ధిగ, విరేచనకారిగ, వడిగ, వ్రణమును, గుల్మమును హరించునదిగ, వగరుగ, కారముగ, చేదుగ, స్నిగ్ధముగ, గుదరోగహరముగ, విరిగిన యెముకలను కూడించునదిగ యుండును. మరియు గ్రహణిదోషమును, మొలలను, కృమిని హరించును.

మోదుగపుష్పము మధురపాకముగ, కారముగ, చేదుగ, వగరుగ, వాతకరముగ, మలబద్ధకరముగ, శీతలముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును, మూత్రకృచ్ఛ్రమును, దాహమును, తాపమును, వాతరక్తమును, కుష్ఠను హరించును.

మోదుగకాయ తేలికగ, వేడిగ, కటుపాకముగ, రూక్షముగ యుండును. మరియు ప్రమేహమును, మొలలను, కృమిని, వాతమును, కఫమును, కుష్ఠను, గుల్మమును, ఉదరమును నాశము చేయును.

మరియుశోఢలనిఘంటు.

శ్లో॥ పలాశమూల స్వరసోనేత్ర చ్ఛాయాంధ్య పుష్పజిత్ ।
తద్బీజం కృమివిధ్వంసి కాండో రసాయనో హితః ॥

మోదుగవేరు స్వరసము, కంటిపొరలను, రేచీకటిని, పువ్వులను హరించును. మరియు మోదుగబీజములు, కృమిని హరించును. మోదుగకఱ్ఱ రసాయన కర్మకు యోగ్యమైనది.

జిగురుగుణముఅత్రేయసంహిత.

శ్లో॥ పలాశ భవనిర్యాసో గ్రాహీచ ధ్రువమేధ్యవం ।
గ్రహణీం ముఖజాన్ రోగాన్ జయేత్త్వగ్దారి నిర్గమం॥

మోదుగ జిగురు మలబద్ధకరమైనది. మరియు గ్రహణిని, ముఖరోగమును, దగ్గను, చమటను హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ ఉష్ణః పలాశస్తువరో వృష్యో దీప్తికరః సరః । తిక్తః స్నిగ్ధో గ్రాహకశ్చ భగ్నసంధాన కారకః ॥ వ్రణ గుల్మ కృమి ప్లీహ సంగ్రహణ్యర్శవాతహా। కఫం యోనిరుజం పిత్తం నాశయేదితికీర్తితం ॥ పుష్పభేదాదయం రక్త పీత శుభ్రక నీలకః । పుష్పాణి స్వాదుతిక్తాని ఉష్ణాని తువరాణిచ ॥ వాతలాని గ్రాహకాణి శీతలా న్యాపనానిచ । తృషా దాహ పిత్త కఫాస్రక్తదోషంచ కుష్ఠకం ॥ మూత్రకృచ్ఛ్రం ఘాతయంతి ఫలం రూక్షం లఘు స్మృతం । ఉష్ణంచ కటుకం పాకే కఫ వాతోదర కృమీన్ ॥ కుష్ఠ గుల్మ



ప్రమేహార్శ శూలానాంచైవ నాశకం । ఫలబీజంచ స్నిగ్ధోష్ణం కటు కృమి కఫాంతకృత్ ॥ నూతనాః పల్లవాశ్చాన్య కృమి వాత వినాశకాః ॥

మోదుగ వేడిగ, వగరుగ, ధాతువృద్ధిగ, జఠరదీపనముగ, విరేచనకారిగ, చేదుగ, స్నిగ్ధముగ, మలబద్ధముగ, విరిగిన యెముకలను కూడించునదిగ యుండును. మరియు వ్రణమును, గుల్మమును, కృమిని, ప్లీహరోగమును, గ్రహణిని, మొలలను, వాతమును, కఫమును, యోనిరోగమును, పిత్తమును నాశముచేయును.

మోదుగపువ్వము యెరుపు, పసుపు, తెలుపు, నలుపు రంగుల భేదములచేతను, నాలుగు విధములుగాయుండును. నాలుగు విధములగుపువ్వులు, మధురముగ, చేదుగ, వేడిగ, వగరుగ, వాతజనకముగ, మలబద్ధకరముగ, శీతలముగ, క్షారముగ యుండును. మరియు దాహమును, తాపమును, పిత్తమును, కఫమును, రక్తదోషమును, కుష్ఠును, మూత్రకృచ్ఛ్రమును హరించును.

మోదుగఫలము రూక్షముగ, తేలికగ, వేడిగ, కటుపాకముగ యుండును. మరియు కఫమును, వాతమును, ఉదరమును, కృమిని, కుష్ఠును, గుల్మమును, ప్రమేహమును, మొలలను నాశముచేయును.

మోదుగబీజ స్నిగ్ధముగ, వేడిగ, కారముగ యుండును. మరియు కృమిని కఫమును నివారణచేయును. లేతచిగుళ్ళు కృమిని, వాతమును నాశముచేయును.

మోదుగుమొదలగువాని తైలము, సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ తైలం పాలాశమధుక పాటలాభవ సంభవం ।
కషాయం మధురం దాహ పిత్త శ్లేష్మ గదాన్ హరేత్ ॥

మోదుగ ఇప్ప, కలిగొట్టు, బీజములలోనుండి తీయబడ్డి తైలము, వగరుగ, మధురముగ యుండును. మరియు తాపమును, పిత్తమును, కఫమును హరించును.

విస్తరాకుగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ పలాశపత్రే దరభోజనంచ పలాయనం గుల్మ విమేహనానాం ।
సశ్లేష్మ వాతాని సమాహ్వయాని సద్యోజయం త్యేవకఫాస్రపిత్తం ॥

మోదుగాకు విస్తరలో భోజనము చేసిన, గుల్మము, సమస్తప్రమేహములు, కఫముతోకూడిన వాతము, కఫము, రక్తపిత్తము వెంటనే నివర్తించును.

ము॥ మోదుగుచెట్టుపేర్లు.

శ్లో॥ రోహితకో రోహితకను శాల్మలీవిరోచనః ।
ప్లీహఘ్నో రక్త పుష్పశ్చైతథా దాడిమ పుష్పకా ॥

రోహితకా, రోహితక, కూటశాల్మలీ, విరోచనీ, ప్లీహఘ్న, రక్తపుష్ప, దాడిమపుష్పికా, (రోహిత, రోహీ, కూటశాల్మలా, దాడిమపుష్ప, సదాప్రసూన, కూటశాల్మలి, శాల్మలికా, సదాపుష్ప, ప్లీహశత్రు, రక్తఘ్న, ప్లీహఘాతి, ప్లీహనాశన, ప్లీహరి, వర్ష్య, మాంసవర్ధన, రక్తప్రసాదన, యకృద్వైరి, రోహిణ, చలచ్ఛద, రోహితేయ, దాడిమీపుష్పసంజ్ఞక ఇవి యఢ్రములు మోదుగుచెట్టు సంస్కృతనామములు. హింది — రోహెడా. కన్నడము — ... అరవము — ...

Scintific (Andersenia Rohituka)

తెల్లములుమోదుగు పేర్లు.

శ్లో॥ సప్తాహ్వః శ్వేతరోహితః సితపుష్పః సితాహ్వయః।
సితాంగః శుక్లరోహితో లక్ష్మీనామా జనవల్లభః॥

సప్తాహ్వ, శ్వేతరోహిత, సితపుష్ప, సితాహ్వయ, సితాంగ, శుక్లరోహిత, లక్ష్మీనామా, జనవల్లభ, (శ్వేతరోహ్యా, లక్ష్మీ, సర్వజనప్రియ ఇవి తెల్లములుమోదుగు సంస్కృతనామములు. హిందీ — రోహెడ. కన్నడము — ఆరనములు, ముత్తెలు. అరవము — కొంగుమరం.

గుణము భావప్రకాశ.

శ్లో॥ రోహితకః ప్లీహఘాతీ రుచ్యో రక్తప్రసాదనః॥

ఎఱ్ఱములుమోదుగు రుచికరముగ, రక్తప్రసాదనముగ, ప్లీహము హరించునదిగ యుండును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ రోహితకోయకృత్ప్లీహ గుల్మోదరహరః సరః॥

ఎఱ్ఱములుమోదుగు యకృత్తును, ప్లీహను, గుల్మమును, ఉదరమును, హరించును. విరేచనకారి.

రెండుమోదుగుల రాజనిఘంటు.

శ్లో॥ రోహిత కౌకటుస్నిగ్ధా కషాయాచ సుశీతలా।
క్రిమిదోష వ్రణ ప్లీహ రక్త నేత్రామయాపహా॥

మెరుపు తెలుపు రెండుమోదుగులు కారముగ, స్నిగ్ధముగ, వగరుగ, శీతలముగ యుండును. మరియు క్రిమిదోషమును, వ్రణమును, ప్లీహము, రక్తదోషమును, నేత్రరోగములను హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ రోహితక ద్వయం స్నిగ్ధం తువరం కటుకం మతం। రక్తప్రసాదనం తిక్తం శీతలంచసరం మతర॥ కృమి ప్లీహ రక్తదోష వ్రణ కర్ణరుజాపహం। విష నేత్రరుజం గుల్మం యకృత్కఫ వినాశకం॥ వాతం విబంధం మాంసంచ మేదం శూలంచ నాశయేత్। అనాహం భూతబాధాంచ నాశయే దితికీర్తితం॥

మెరుపు తెలుపు రెండుములు మోదుగులు స్నిగ్ధముగ, వగరుగ, కారముగ, రక్తప్రసాదనముగ, చేదుగ, శీతలముగ, విరేచనకారిగ యుండును. మరియు కృమిని, ప్లీహము, రక్తదోషమును, వ్రణమును, కర్ణవ్యాధిని, విషమును, మలబద్ధమును, మాంసమును, మేదోరోగమును, శూలను, కడుపుబ్బరమును, భూతబాధను నాశముచేయును.

తీగమోదుపేర్లు.

శ్లో॥ పలాశీ పత్రవల్లీచ పర్ణవల్లీ పలాశికా।
సురపర్ణీ సుపర్ణీచ దీర్ఘవల్లీ విషాదనీ॥

పలాశీ, పత్రవల్లీ, పర్ణవల్లీ, పలాశికా, సురపర్ణీ, సుపర్ణీ, దీర్ఘవల్లీ, విషాదనీ, (ఆమ్లపత్రీ, దీర్ఘపత్రీ, రసామ్లా, ఆమ్లకా, అమ్లాతకీ, కాంచికా ఇవి తీగమోదుగు సంస్కృత నామములు. హిందీ — ఢాకాబేలు.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ పలాశీ లఘురమ్యాచ ముఖదోష వినాశనీ।
అరోచక హరాపథ్యా పిత్తకోప కరీచసా॥



తీగమోదుగు తేలికగ, రమ్యముగ, పథ్యకరముగ, పిత్తకరముగ యుండును. మరియు ముఖదోషమును, అరోచకమును హరించును.

పారుటాకనే మోదుగపేర్లు.

శ్లో॥ తన్యే దాస్యాల్కిం శుకః కింశులో హస్తికర్ణకః॥

పలాశభేదః కింశులుక, కింశిల, హస్తికర్ణక, ఇవి పారుటాకుమోదుగ సంస్కృతనామములు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ హస్తికర్ణః పరంవృష్యో మేధాయుః బలవర్ధనః॥

పారుటాకుచెట్టు అమిత ధాతువృద్ధిగలది, బుద్ధిబలము నిచ్చునది, ఆయుష్యము పెంపొందించునది, బలమును వృద్ధిపరచునది.

వివరణము.

మోదుగచెట్టు పెద్దదిగానే పెరుగును. దీని మానుపై బెరడు బరకగా... చెట్టు బెరడు నల్లగ యుండును. ఆకులు, మూడాకుల రెంపు, కొంచముగలిగి పైభాగమున ఆరచేతి వెడల్పుగా యుండును. ఈ ఆకులు విస్తరికుట్టుటకు పొగాకుచుట్టి కాల్చుటకు యుపయోగింతురు. పుష్పము పచ్చని, ఎఱ్ఱని కలిసిన రంగుగల పెద్దపెద్ద రేకలతో పెద్దదిగా బహుశోభాయమానముగా యుండును. కాయలు కానుగకాయలవలె గుత్తులు గుత్తులుగా, బిళ్లలుగా యుండును. దీనినే మోదుగ మాడలనియెదరు. ఇది అరణ్యములయందు స్వభావముగను. దీనిపట్టను, పూతను, దీనికాయను, యుపయోగింతురు. (పూవుమాత్ర రెంపుమానములు. కాయమాత్ర నాల్గుమానములు. దీనిలో ములు మోదుగు, తీగ మోదుగు భేదములుగలవు. ఇవి విశేషించి శాస్త్రరీతి అనుభవమున్న వారికి తెలియును.

బూరుగుచెట్టు పేర్లు.

శ్లో॥ శాల్మలీ రక్తపుష్పాచ మోచాఖ్యః కంటకద్రుమః।
దీర్ఘద్రుమః స్థిరజీవః దీర్ఘాయుః తూలవృక్షకః॥

శాల్మలీ, రక్తపుష్పా, మోచాఖ్యా, కంటకద్రుమ, దీర్ఘద్రుమ, స్థిరజీవ, దీర్ఘాయు, తూలవృక్షక, (మోచా), పిచ్ఛిలా, పూరణీ, స్థిరాయు, కంటకాఢ్యా, తూలినీ, కుక్కుటీ, తూలవృక్ష, రక్తఫల, రక్తపుష్పి, బహువీర్యా, యమద్రుమ, స్థూలఫల, తూలీఫల, దురారోహ, శాల్మలిని, శాల్మలిఫల, రక్తపుష్పి, బహువీర్యా, యమద్రుమ, స్థూలఫల, రమ్యఅపూరణీ, నిర్గంధపుష్పి, తులినీ, కంటకాష్ఠ, మోచని, శీమూల, కదలా, చిరజీవి, రక్తోత్పల, రమ్య అపూరణీ, నిర్గంధపుష్పి, తులినీ, కంటకాష్ఠ, మోచని, శీమూల, కదలా, చిరజీవి, రక్తోత్పల, పుష్ప, దీర్ఘపాదప, చిరంజీవిని, ఇవి బూరుగచెట్టు సంస్కృతనామములు. హిందీ — సేమల. కన్నడము — యవలగమర. అరవము — యెలవైమరం. Scientific (Bombax malabaricum).

గుణము భావప్రకాశ.

శ్లో॥ శాల్మలీ శీతలాస్వాద్వీ రసేపాకే రసాయనీ।
శ్లేష్మలా పిత్తవాతాస్ర హారిణీ రక్తపిత్తజిత్॥

బూరుగ శీతలముగ, మధురరసముగ, మధురపక్వముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, కఫజనకముగయుండును. మరియు పిత్తమును, వాతమును, రక్తదోషమును, రక్తపిత్తమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ శాల్మలీ పిచ్ఛిలోవృష్యో బల్యో మధురశీతలః। కషాయశ్చ లఘుఃస్నిగ్ధః

శుక్రశ్లేష్మ వివర్ధనః॥ తద్వనస్తద్గుణో గ్రాహీ కషాయః కఫనాశనః।
పుష్పం తద్వచ్చ నిర్దిష్టం ఫలంతస్య తథావిధం॥

బూరుగ పిచ్ఛిలముగ, ధాతువృద్ధిగ, బలప్రదముగ, మధురముగ, శీతలముగ, వగరుగ, తేలికగ, స్నిగ్ధముగ, శుక్లమును, కఫమును వృద్ధిపరచునదిగ యుండును. బూరుగ చెక్క-రసము పైగుణములే కలిగియుండును. మరియు మలబద్ధమును చేయును. వగరుగనుండును, కఫమును నాశము చేయును. బూరుగపువ్వుము బూరుగగుణములు గలదిగా యుండును. బూరుగకాయ, బూరుగగుణము గలదై యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శాల్మలీ మధురావృష్యా బల్యాచ తువరామతా। శీతలా పిచ్ఛిలాలఘ్వీ
స్నిగ్ధాస్వాద్వీ రసాయనా॥ శుక్రలా శ్లేష్మలాచైవ ధాతువృద్ధి కరీమతా।
రక్తపిత్తంచ పిత్తంచ రక్తదోషంచ నాశయేత్॥ త్వగ్రసోస్యా గ్రాహకః
స్యాత్తువరః కఫనాశనః। పుష్పంతు శీతలంతిక్తం గురుస్వాదు కషాయకం॥
వాతలం గ్రాహకం రూక్షం కఫపిత్త వినాశకం। రక్తదోష హరంచైవ
గుణాహ్యేతే ఫలస్యచ॥ కందోస్యా మధురశ్శీతో మలస్తంభ కరోమతః।
శోథం దాహంచ పిత్తంచ సంతాపంచైవ నాశయేత్॥

బూరుగ మధురముగ, వీర్యవృద్ధిగ, బలప్రదముగ, వగరుగ, శీతలముగ, పిచ్ఛిలముగ, తేలికగ, స్నిగ్ధముగ, స్వాదిష్టముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, శుక్లజనకముగ, శ్లేష్మదాయకముగ, ధాతువృద్ధికరముగ యుండును. మరియు రక్తపిత్తమును, రక్తదోషమును, నాశముచేయును. బూరుగచెక్క-రసము మలబద్ధముగ, వగరుగ, కఫనాశకముగ యుండును. బూరుగపువ్వుము శీతలముగ, చేదుగ, గురుకరముగ, మధురముగ, వగరుగ, వాంతిజనకముగ, మలబద్ధముగ, రూక్షముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును హరించును. బూరుగకాయ పువ్వుగుణములుగలదియైయున్నది.

బూరుగదుంప (చేదు, మధురముగ, శీతలముగ, మలబద్ధముగ యుండును. మరియు మంటను, తాపమును, పిత్తమును, సంతాపమును నాశముచేయును.

వేరుగుణము రాజనిఘంటు.

శ్లో॥ మధురం శాల్మలీకం దోషమల సంగ్రహ రోధజిత్।
శిశిరః పిత్తదాహార్తి శోష సంతాపనాశనం॥

బూరుగవేరు మధురముగ, మలబద్ధమును నివర్తిచేయునదిగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, శోషను, సంతాపమును నాశముచేయును.

పుష్పగుణము భావప్రకాశ.

శ్లో॥ శాల్మలీ పుష్పశాకంతు ఘృతసైంధవ సాధితం। ప్రదరం నాశయత్యేవ
దుఃసాధ్యంచ నసంశయః॥ రసేపాకేచ మధురం కషాయం శీతలం గురు। క
ఫ పిత్తాస్ర జిద్గ్రాహీ వాతలంచ ప్రకీర్తితం॥

బూరుగపువ్వుకూరను సైంధవలవణమును చేర్చి నేతితో వేయించి భక్షించిన, దుఃసాధ్యమైన ప్రదర వ్యాధికూడా సంశయములేకుండా నివర్తియగును. అట్లు తయారైనకూర మధురరసముగ, మధు



రపాకముగ, వగరుగ, శీతలముగ, గురుకరముగ, మలబద్ధముగ, వాతజనకముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును కూడా హరించును.

పరుపుగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ శాల్మలీ మూలజనితం తల్పం కల్పితసిద్ధిదం।
వాత శ్లేష్మ ప్రశమనం వసంతే హితమాదిశేత్॥

బూరుగదూదిపరుపు వాతమును, కఫమును, శమింపచేయును. వసంతఋతువునందు హితకరమైనది.

బూరుగుబంకపేర్లు.

శ్లో॥ నిర్యాసః శాల్మలేః పిచ్ఛా శాల్మలీవేష్టకోపిచ।
మోచస్రావో మోచరసో మోచనిర్యాస ఇత్యపి॥

శాల్మలీనిర్యాస, పిచ్ఛా, శాల్మలీవేష్టక, మోచస్రావ, మోచరసా, మోచనిర్యాస, (ఖాచస్రవా, మోచసార, పిచ్ఛిలసార, సురస, శాల్మలీవేష్ట, మోచపుత, మోచాఖ్య, మోచాహ్వ, శక్రరస, శాల్మలరస, మోచాస్రావ ఇవి బూరుగుబంక సంస్కృతనామములు. హిందీ — సేమరకా గోంద, కన్నడము — యవలవపడు, అరవము — యలంపిశని.

గుణము భావప్రకాశ.

శ్లో॥ మోచస్రావో హిమోగ్రాహీ స్నిగ్ధో వృష్యః కషాయకః।
ప్రవాహి కాతిసారామ కఫ పిత్తాస్ర దాహనుత్॥

బూరుగుబంక శీతలముగ, మలబద్ధకరముగ, స్నిగ్ధముగ, ధాతువృద్ధిగ, వగరుగ యుండును. మరియు ప్రవాహికను, (స్వాధీనములేకవచ్చిన విరేచనములు), అతిసారమును, ఆమమును, కఫమును, పిత్తమును, రక్తదోషమును, తాపమును హరించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ మోచరసస్తు కషాయః కఫ వాత హరో రసాయనో యోగాత్।
బలపుష్టి వర్ణవీర్య ప్రజ్ఞాయుర్దేహ సిద్ధిదో గ్రాహీ॥

బూరుగుబంక వగరుగ, కఫమును, వాతమును హరించునదిగ, రసాయనయోగమువలన బలమును, పుష్టిని, శరీరకాంతిని, వీర్యమును, ప్రజ్ఞను, ఆయువును, దేహసిద్ధిని కలిగించునదిగయుండును. మలబద్ధము చేయును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ మోచరస స్తువరో గ్రాహీ బలకరః స్మృతః। పుష్టికృద్ధాతు కృద్వర్ణ్యో
బుద్ధిదః శీతలః స్మృతః॥ వయస్సంస్థాపనో వృష్యో గురుస్వాదు రసాయనః।
స్నిగ్ధః కఫ కరో గర్భస్థాపకో వాతనాశనః॥ అతిసార ప్రవాహఘ్నో రక్త
దుష్పిత్త దాహహా। ఆమాతిసార శమనో రక్తాతిసార నాశనః॥ పారదస్య
వికారఘ్నో సేవనాన్మాత్రతః। కేచిన్మోచ రసస్థానే పూగ పు
ష్పంచ నిక్షిపేత్॥

బూరుగుబంక వగరుగ, మలబద్ధముగ, బలకరముగ, పుష్టిజనకముగ, ధాతువృద్ధిగ. శరీర కాంతిజనకముగ, బుద్ధిదాయకముగ, శీతలముగ, యవ్వనమును నిలుపునదిగ, వీర్యవృద్ధికరముగ, గురుకర

ము, మధురముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, స్నిగ్ధముగ, కఫప్రదముగ, గర్భమును నిలుపునదిగ యుండును. మరియు వాతమును, అతిసారమును, ప్రవాహికను, రక్తవికారమును, పిత్తమును, శోషమును, అతిసారమును, నాశము చేయును. బూరుగుబంకను యొక మాసపర్యంతము సేవించిన ప్రదరరోగములను నివర్తించేయును. కొందరు వైద్యులు బూరుగుబంకె అభావమందు బూరుగుబెరడునే పోకపుష్పాల నుపయోగించెదరు.

కుత్సితబూరుగుచెట్టు పేర్లు.

శ్లో॥ కుత్సితః శాల్మలీప్రోక్తా రోచనః కటశాల్మలిః॥

కుత్సితశాల్మలి, రోచన, కటశాల్మలి, (కూటశాల్మలి) ఇవి కుత్సితబూరుగుచెట్టు సంస్కృత నామములు. హిందీ—కాలాసేమర.

గుణము భావప్రకాశ.

శ్లో॥ కటశాల్మలిరస్తిక్తః కటుకః కఫవాతనుత్ ।
భేదనుష్ణః ప్లీహాఖుదర యకృద్గుల్మ విషాపహః॥
భూతానాహ విబంధాస్రమేదః శూలకఫాపహః॥

కుత్సితబూరుగు చేదుగ, కారముగ, విరేచనకారిగ, వేడిగ, యుండును. మరియు, కఫమును వాతమును, ప్లీహను, ఉదరరోగమును, యకృత్తును, గుల్మమును, విషమును, భూతబాధను, కడుపుబ్బరమును, మలబద్ధమును, రక్తదోషమును, మేదోవ్యాధిని, శూలను, కఫమును, హరించును.

వివరణము.

బూరుగు చాలా గొప్పవృక్షము. మాని కాటసైన చెట్టు సంతటను ఉడుపులో కూడిన ముండ్లుండును, దీని ఆకులు అయిదుకరువ చిల్లులుగలిగి యుండును. పుష్పము యెఱుపురంగుగల రేకల తో చాలా పెద్దదిగా బహు శోభాయమానముగా యుండును. కాయలు మధ్యను లావు, మొదలు చివర సన్నముగ, జిల్లేడుకాయ ఆకారముగా యుండును గాని పంపు యుండును. కాయ పండిపగిలి దూది వెడలి యెగిరిపోవును. ఈ దూదితో పరుపులు కుట్టెదరు. బహు మృదువుగా యుండును. దీని జిగురును మోచరసా యనిచెదరు. వీర్యవృద్ధిగలది. ఈచెట్టులో రెండుభేదములు గలవు. ఆకార మంతయు నొకటిగానే యుండి కాయలోని దూదిమాత్రము తెలుపు యెరుపు రెండు భేదములు యుండును. దీనిపట్ట, జిగురు నుపయోగింతురు. మాత్ర ఒకమాసము.

తడచెట్టు పేర్లు.

శ్లో॥ ధవ్రో ధటో పాండుతరు శకటాఖ్యో దురంధరః ।
గౌరః పిశాచవృక్షశ్చ ధవలః శుక్లవృక్షకః॥

ధవ, ధట, పాండుతరు, శకటాఖ్య, దురంధర, గౌర, పిశాచవృక్ష, ధవల, శుక్లవృక్షక, (శాకటాఖ్య, దృఢతరు, స్థిర, నందీతరు, కషాయ, మధురత్వక్, శుష్కాంగ, పాండుర, పీతఫల, ఇవి తడచెట్టు సంస్కృతనామములు. హింది—ధాయ, ధౌ, ధవ. కన్నడము—దిండిగ. అరవము—వెక్కలి. Scietific (Conocarpus latifolia)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ధవః కషాయః కటుకః కఫఘ్నో నిలనాశనః ।
పిత్తప్రకోపనో రుచ్యో విజ్ఞేయో దీపనఃపరః॥



తడచెట్టు వగరుగ, కారముగ, పిత్తప్రకోపనముగ, రుచికరముగ, జఠరదీపనమందు శ్రేష్ఠముగ, యుండును. మరియు కఫమును, వాతమును, హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ధవః శీతః ప్రమేహార్శః పాండుపిత్త కఫాపహః ।
మధుర స్తువరస్తస్య ఫలంచ మధురంమనాక్॥

తడచెట్టు శీతలముగ, మధురముగ, వగరుగ, యుండును మరియు ప్రమేహమును, మొలలను, పాండురోగమును, పిత్తమును, కఫమును హరించును. ఫలము మధురముగా యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ధవ స్తువరః శీతో మధురః కటుకోమతః । దీపనో రుచికృచ్చైవ పాండు రోగ ప్రమేహజిత్ ॥ కఫపిత్తాస్ర వాతానాం నాశకం కీర్తితం। ఫలం చాస్య హిమంస్వాదు రూక్షంచ తువరంమతం॥ మలస్తంభ కంచైవ వాతలం కఫపిత్తజిత్ । మూలంకటు కషాయంచ పిత్తకృద్దీపనంపరం॥

తడచెట్టు వగరుగ, శీతలముగ, మధురముగ, కారముగ, జఠరదీపనముగ, రుచికరముగ, యుండును. మరియు పాండురోగమును, ప్రమేహమును, కఫమును, పిత్తమును, మొలలను, వాతమును, నాశముచేయును. తడపండు శీతలముగ, మధురముగ, రూక్షముగ, వగరుగ, మలబద్ధముగ, వాతజనకముగ యుండును. మరియు కఫమును, హరించును. తడవేరు కారముగ, వగరుగ, పిత్తజనకముగ, జఠరదీపనమందు శ్రేష్ఠమైనదిగ యుండును.

సులితకచెట్టు పేర్లు.

శ్లో॥ ధన్వనో గోత్రవిటపీ ధర్మణో గోత్రపుష్పకః ।
స్వాదుఫలః పిచ్ఛలకో ధనుర్వృక్షో మహాబలః॥

ధన్వ, గోత్రవిటపీ, ధర్మణ, గోత్రపుష్పక, స్వాదుఫల, పిచ్ఛలక, ధనుర్వృక్ష, మహాబల, (పిచ్ఛలత్వక్, ధన్వంగ, సుతేజన, రక్తకుసుమ, రుజాపహ, రూక్ష, రుజానహ, ఇవి సులితకచెట్టు సంస్కృతనామములు. హింది—ధామిని. కన్నడము—ఉదురె. అరవము—తడసమరం. Scientific (Gvetoia elastica)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ధన్వనః కటుకోష్ణశ్చ కషాయః కఫనాశనః ।
దాహశోష కరీగ్రాహీ కంఠామయ శమప్రదః ।

సులితక కారముగ, వేడిగ, వగరుగ, తాపకరముగ, శోషప్రదముగ, మలబద్ధముగ, యుండును. మరియు కఫమును, కంఠరోగములను శమింపచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ధన్వంగః కఫపిత్తాస్ర కాసఘ్నో స్తువరోలఘుః ।
బృంహణో బల కృద్రూక్షః సంధికృ ద్వ్రణరోపణః॥

సులితక వగరుగ, తేలికగ, ధాతుపోషకముగ, బలజనకముగ, రూక్షముగ, సంధులనతోడించునదిగ, వ్రణరోపణముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును, దగ్గును, హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ధన్వన స్తువరో వృక్షో మధురః కటుకోమతః । బల్యోగ్యరూక్షో లఘుశ్చైవ

ధాతువృద్ధి కరోమతః ॥ కించిద్రూక్షశ్చ సంగ్రాహీ వ్రణ రోపణకారకః।
కఫవాత హరోదాహ శోషకంఠ రుజాపహః ॥ రక్త రుక్పిత్తకాసఘ్నః
పీనసన్యానినాశకః। ఫలంచాస్య స్వాదుశీతం తువరం కఫవాతహం॥

నలిరడ వగరుగ, వీర్యవృద్ధిగ, మధురముగ, కారముగ, బలప్రదముగ, రూక్షముగ, శీతల ధాతువృద్ధికరముగ, కొంచెము వడిగ, వ్రణశోషణముగ యుండును. మరియు కఫమును, వాతమును, తాపమును, శోషను, కంఠరోగమును, రక్తదోషమును, పిత్తమును, దగ్గను, పీనసను, నాశముచేయును. నలిరడకాయ మధురముగ, శీతలముగ, వగరుగ యుండును. మరియు కఫమును, వాతమును హరించును.

వివరణము.

రడచెట్టు మధ్యమాకారవృక్షము. ఇది అరణ్యములందు, పర్వతములయందు సర్వత్రా యుండును. ఈమానిపై తాట నారగాయుండును. ఆసలు ఆరెఆకులకన్న పలచగా యుండి ఆకాశ కులవలె జంటగాయుండును. అలచందపూత ఆకారముగల తెల్లని పూలుపూచి, గోరుచిక్కుడు కాయం వంటి కాయలు కాచును. దీని కర్రతో కావిడిబద్దలుచేసి యుపయోగింతురు. మూల ఫల ప్రధాన మయినది. రడ కర్రకన్నను నలిరడ కర్రయందు స్వల్పబలము తక్కువగాయుండును.

కరీరవృక్షము పేర్లు.

శ్లో॥ కరీరం తీక్ష్ణసారంచ క్రకరః తీక్ష్ణకంటకః।
గ్రంథిలం గూఢపత్రంచ కరకః మరుభూరుహం॥

కరీర, తీక్ష్ణసార, క్రకర, తీక్ష్ణకంటక, గ్రంథిల, గూఢపత్ర, కరక, మరుభూరుహ, (అపత్ర, శాకపుష్ప, కటుఫల, కంటకీ, క్రకచ, నిష్పత్రికా, మృదుఫల, నిష్పత్ర, శోణపుష్ప, విదాహిక, శకటం త, మృఫల, ఉష్ణసుందర, నిష్పక్షత్ర, కృశశాఖ, ఇవి కరీరవృక్ష సంస్కృతనామములు. హింది— కరీలా. అరవము—వచత్తారి. Scientific (Capparis aphylla)

గుణము భావప్రకాశ.

శ్లో॥ కరీరః కటుకస్తిక్తః స్వేద్యుష్ణో భేదనస్మృతః।
దుర్నామ కఫవాతామ గర శోథ వ్రణప్రణుత్ ॥

కరీరవృక్షము కారముగ, చేదుగ, చెమటను గలిగించునదిగ, వేడిగ, విరేచనకారిగ, యుండును. మరియు మొలలను, కఫమును, వాతమును, ఆమమును, విషదోషమును, వాపును, వ్రణమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కరీర మాధ్మాన కరం కషాయం కటూష్ణమే తత్కఫహారిభూరి।
శ్వాసా నిలారోచక సర్వశూల విచ్ఛర్దిఖర్జూ వ్రణ దోషహారి॥

కరీరవృక్షము కడుపుబ్బరముగ, వగరుగ, కారముగ, వడిగ యుండును. మరియు కఫమును, శ్వాసను, వాతమును, అరోచకమును, సమస్తశూలలను, వాంతిని, తీటను, వ్రణదోషమును హరించును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ కరీరో వ్రణశోఫార్శో రక్తహృత్కఫవాతజిత్। కటుపాక రసోత్యుష్ణో
యకృత్ప్లీహాపహో గ్రక్త్కృత్ ॥ తత్పుష్పం కఫవాతఘ్నం కటుపాక రసం



లఘు। సృష్టమూత్ర పురీషంచ సదాపథ్యం రుచిప్రదం॥ ఫలంచాస్య ఫలంపాకే కటుకం శ్లేష్మశోధజిత్। కషాయం వాతలంతిక్తం తత్పక్వ కఫపిత్తజిత్॥

కరీరవృక్షము కటురసముగ, కటుపక్వముగ, వడిగ, జఠరదీపనముగ యుండును. మరియు వ్రణమును, సంజను, మొలలను, రక్తదోషములను, కఫమును, వాతమును, యకృత్తును ప్లీహమును హరించును.

కరీరపుష్పము కటుపక్వముగ, కటురసముగ, లఘువుగ, మూత్రమును, మలమును కలిగించునదిగ, యల్లప్పుడు పథ్యకరమైనదిగ, రుచికరమైనదిగ యుండును. మరియు కఫమును, వాతమును హరించును. కరీరపు పచ్చికాయ కటుపక్వముగ, వగరుగ, వాతజనకముగ, చేదుగ యుండును. మరియు కఫమును, వాపును హరించును. పండుకాయ కఫమును, పిత్తమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కరీర స్తుమరోష్ణః కటుశ్చాధ్మానకారకః। రుచ్యోభేదకరః స్వాదుః కఫవాతామ శోధజిత్ ॥ విషార్శ వ్రణశోథఘ్నః కృమిపామా హరోమతః॥ అరోచకం సర్వశూలం శ్వాసంచైవ వినాశయేత్। ఫలంచాస్య కటుస్తిక్త ముష్ణంచ తువరం మతం। వికాసి మధురం గ్రాహి ముఖవైశద్య కారకం॥ హృద్యం రూక్షం కఫంమేహం దుర్నామానంచ నాశయేత్। పుష్పంవాత కరంప్రోక్తం తువరం కఫపిత్తనుత్॥

కరీరవృక్షము వగరుగ, వేడిగ, కారముగ, కడుపుబ్బరముగ, రుచికరముగ. విరేచనకారిగ, మధురముగ యుండును. మరియు కఫమును, వాతమును, ఆమమును, వాపును, విషమును, మొలలను, వ్రణమును, సంజను, కృమిని, పామాయను వ్యాధిని, అరుచిని, సమస్తశూలలను, శ్వాసను నాశము చేయును.

కరీరఫలము కారముగ, చేదుగ, వేడిగ, వగరుగ, విరేచనకారిగ, మధురముగ, మలబద్ధముగ, ముఖమును శుద్ధిపరచునదిగ, మనః ప్రియముగ, రూక్షముగ యుండును. మరియు కఫమును, ప్రమేహమును, మొలలను నాశముచేయును. కరీరపుష్పము వాతజనకముగ, వగరుగ యుండును. మరియు కఫమును, పిత్తమును హరించును.

లక్షణము.

కరీరవృక్షము చిన్నదిగా యుండును. ఇది మారువాడదేశ అరణ్యములయందు విశేషముగా యుండును. దీనికర్ర నల్లరంగుగాయుండును. పూలు గులాబిరంగుగా యుండును. ఫాల్గున చైత్రమాసములో ఇది పూచిఫలించును. దీనికి ఆకులు లేనికారణమువలన, పూలు, కాయలుమాత్రము కనపించును. దీని మాత్ర ఒకమాసము. దీనికి బహు తీక్ష్ణమగు ముండ్లుండును. దీనికాయలు ఊరగాయ పెట్టుదురు.

వం.— కరీరశబ్దమునకు శబ్దరత్నాకరాదినిఘంటువులలో వెలుతురుచెట్టని తెలుగుశబ్దము వ్రాసియున్నది. దీని నామములలో (నిష్పత్రికా, నిష్పత్ర) ఆకులు లేనిదియుండుటయు, మరియు శోణపుష్పియని యుండుటంబట్టియు, గుణములలో ఫలోపయోగము చెప్పియుండుటనుబట్టి ఇద్దును వెలుతురు చెట్టని వాడబడుచెట్టు గాక వేరైయున్నట్లు రుజువించవలయును.

ఖరివెంకచెట్టు పేర్లు.

శ్లో॥ శాఖోటః పీతఫలకో భూతావాసః ఖరచ్ఛదః॥

శాఖోట, పీతఫలక, భూతావాస, ఖరస్కంధ, (భూతవృక్ష, గవాక్షి, యమదూతావాసి, కర్క, అజాక్షీరవాశ, శిశావన్య, పీతఫల, కన్య—శరచ్చదన కంటకివాస, వరట, అనిధర, కరవృక్ష, తుచర్మ, కిర, క్షీరవాశ, ఇవి బరివెంకచెట్టు సంస్కృతనామములు. హింది—సిహోరా, సహోరా. కన్నడము—అనేకమునను, భరిణకచెట్టు, బరంకి, అరవము—పిరాయి. Scientific (Tarphis aspera)

గుణము భావప్రకాశ.

శ్లో॥ శాఖోటో రక్తపిత్తార్శో వాతశ్లేష్మాతిసారజిత్ ॥

బరివెంకచెట్టు రక్తపిత్తమును, మొలలను, వాతమును, కఫమును, అతిసారమును, హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ సూక్తః స్తిక్తోష్ణోయం పిత్తకృద్వాతహారీ ॥

బరివెంకచెట్టు చేదుగ, వేడిగ, పిత్తజనకముగ, వాతహరముగ, యుండును.

మరియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ శాఖోటో వాతరక్తాస్రకఫ వాతాతిసారజిత్ ॥

బరివెంకచెట్టు వాతరక్తమును, రక్తదోషమును, కఫమును, వాతమును, అతిసారమును హరించును,

## వివరణము.

బరివెంకచెట్టు మధ్యమజాతివృక్షము. దీనిమాను పైబెరడు తెలుపురంగుగ యుండును. చెక్కపై కాటుబెట్టిన తెల్లని పాలువచ్చును. ఈచెట్టుకు రెండంగుళములవ చిల్లవొచ్చన కొమ్మలందు అనిశవిల్లులు గలిగి బుద్దుపులుగా యుండును. దీనికొమ్మ నమలిన చేదుగ యుండును. ఈపుల్ల దంతధావనమునకు శ్రేష్టమైనది. దీనిఆకులు గరుసుగలిగి మెరయుచు అగరు ఆకులవలె కొనలుతేలి నలుపురంగు గయుండును. ఇదితెల్లని పూలుపూచి పసుపురంగు చిన్నని కాయలు కాచును. ఈచెట్టు అరణ్యములలోను, చేలకంచెలలోను సర్వత్రాయుండును. దీనిపాలు గడ్డవట్టించి వ్రణముపైన లేక బిళ్ళపైన వేసిన కొంతవరకు బాధతగ్గించి క్రమముగా హరింపజేయును. దీనిమాత్ర ఒకమాషము.

### ఉలిమిరిచెట్టుపేర్లు.

శ్లో॥ వరుణః శ్వేతపుష్పశ్చ తిక్తశాకః కుమారకః ।
శ్వేతద్రుమః సాధువృక్షః సేతుకః మారుతాపహః ।

వరుణ, శ్వేతపుష్ప, తిక్తశాక, కుమారక, శ్వేతద్రుమ, సాధువృక్ష, సేతుక, మారుతాపహ, (వరణ, శేతు, ఉరుమాణ, శ్వేతవృక్ష, శ్వేత్య, కుమార, అశ్మరిఘ్న, వరాణ, శిఖమండల, బోధివృక్ష, తిక్తాహ్వ, మారుత ఇవి ఉలిమిరిచెట్టు సంస్కృతనామములు హింది—వరనా, కరణ. కన్నడము—మవనవతె, అరవము—మావిలింగె. Scientific (Copparis trifoliasa)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వరుణః కటుకష్ణాశ్చ రక్తదోష హరఃపరః ।
శీర్ష వాతహరం స్నిగ్ధో దీప్యో విద్రధి వాతజిత్ ॥

ఉలిమిరిచెట్టు కారముగ, వేడిగ, స్నిగ్ధముగ, జఠరదీపనముగ యుండును. మరియు రక్తదోషమును, శిరోవాతమును, విద్రధిని, వాతమును హరించును,



మరియుభావప్రకాశ.

శ్లో॥ వరుణః పిత్తలోభేదీ శ్లేష్మకృచ్ఛ్రాశ్మ మారుతాన్ ।
నిహంతి గుల్మ వాతాస్ర కృమీంశ్చోష్ణోగ్ని దీపనః ॥
కషాయో మధుర స్తిక్తః కటుకో రూక్షకో లఘుః ।

ఉలిమిరిచెట్టు పిత్తజనకముగ, విరేచనకారిగ, వేడిగ, జఠరదీపనముగ, వగరుగ, మధురముగ, చేదుగ, కారముగ, రూక్షముగ, తేలికగ యుండును. మరియు కఫమును, మూత్రకృచ్ఛ్రమును, వాతరక్తమును, కృమిని హరించును.

మరియుధన్వంతరినిఘంటు.

శ్లో॥ వరుణః కటురుష్ణశ్చ కఫ మేదోగ్ని మాంద్యనుత్ ।
శూల గుల్మాది వాతంచ హంతి వస్తిం సవిద్రధిం ॥

ఉలిమిరిచెట్టు కారముగ, చేదుగ, వేడిగ యుండును. మరియు కఫమును, మేదోరోగమును, అగ్నిమాంద్యమును, శూలను, గుల్మమును, వాతమును, వస్తిరోగమును, విద్రధిని హరించును.

పుష్పగుణమురాజవల్లభనిఘంటు.

శ్లో॥ పుష్పంవరుణజం గ్రాహి పిత్తఘ్నమామవాతజిత్ ॥

ఉలిమిరిపుష్పము మలబద్ధముగలది. మరియు పిత్తమును, ఆమమును, వాతమును హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ వరుణోష్ణః కటుః స్నిగ్ధో దీపనో మధురస్స్మృతః । లఘుస్తిక్త స్తువరః పిత్తలో భేదకః స్మృతః ॥ వాతం కఫం విద్రధించ మూత్రకృచ్ఛ్రంచ నాశయేత్ । అశ్మరీం వాతరక్తంచ గుల్మం రక్తరుజం కృమీన్ ॥ రక్తదోషం శీర్షవాతం మూత్రాఘాతంచ హృద్రుజం । హృద్రోగం నాశయత్యేవ పుష్పంచాస్యచ గ్రాహకం ॥ రక్తదోషహరంచైవ ఫలం చాస్యవరంగురు । పాకేతు మధురం స్యాదుష్ణస్నిగ్ధోష్ణం వాతనాశకం ॥ పిత్తం కఫం నాశయత్యేవంచ మునిభిస్మృతం ॥

ఉలిమిచెట్టు వేడిగ, కారముగ, స్నిగ్ధముగ, జఠరదీపనముగ, మధురముగ, తేలికగ, చేదుగ, వగరుగ, పిత్తజనకముగ, విరేచనకారిగ యుండును. మరియు వాతమును, కఫమును, విద్రధిని, మూత్రకృచ్ఛ్రమును, శిలామేహమును, వాతరక్తమును, గుల్మమును, రక్తరోగమును, కృమిని, రక్తదోషమును, శిరోవాతమును, మూత్రాఘాతమును, హృదయరోగమును, హృద్రోగమును నాశముచేయును. ఉలిమిరిఫలము

ఉలిమిరిపుష్పము మలబద్ధముగలది. మరియు రక్తదోషమును హరించును. మరి విరేచనకారిగ, గురుతరముగ, మధురపక్వముగ, మధురరసముగ, స్నిగ్ధముగ, వేడిగ యుండును. మరియు వాతమును, పిత్తమును, కఫమును నాశముచేయును.

## వివరణము.

ఉలిమిరిచెట్టుచాలా పెద్దవృక్షము దీనిచెక్క పైభాగము బూడిదరంగుగా యుండును. ఆకులు మారేడు ఆకులవలె చిల్లలకు మూడుబొచ్చన యుండును. పుష్ప వికసించిన పువ్వు కేసరములవంటి పూదారంగు కేసరములుగలిగి ఆకేసరములమధ్య పొడవాటి కేసరముండి ఆకేసరముపై గుండ్రని పూ కాయలపూడిగ గుండ్రము అయిన పసుపురంగుగల పూరేకలుండును. కాయ గట్టిపెంకుగలిగి నిమ్మకాయలావుకాయ గుండ్రము

గా కొంచము కోలగా యుండును. కాయపచ్చిసమయములో ఆకుపచ్చగను, పండిన యెఱ్ఱగనుయుండును. ఈచెట్లు అరణ్యములలోను, తోటలలోను సర్వత్రా యుండును. దీనిచెక్క నలియగొట్టి కట్టిన వాతనొప్పులు హరించును,

### గినియచెట్టుపేర్లు.

శ్లో॥ కటభిః ఖదేరిందాణి కిణిహీ మధురేణుకా ।
కటంభరః క్షుద్రశ్యామా శౌండీన్యా మలకస్యచా ॥

కటభి, ఖదేరింద్రాణి, కిణిహీ, మధురేణుకా, కటంభర, క్షుద్రశ్యామా, శౌండీ, శ్యామలిక, (మధురేణు, స్వాదుపుష్పా, వాభికా, పాటలీ, కైడర్య, చాతుశృంగీ, కృష్ణశౌండిక ఇవి గినియచెట్టు సంస్కృతనామములు. హింది — కరహీ. కన్నడము — కరియకిరిగె.

### తెల్లగినియచెట్టుపేర్లు.

శ్లో॥ సితకటభీ కాలింద్రీ విషఘ్నీ గిరికర్ణికా ।
శతపాదా మహాశ్వేత మహాశౌండీ విషఘ్నికా ॥

సితకటభీ, కాలిందీ, విషఘ్నీ, గిరికర్ణికా, శతపాదా, మహాశ్వేత, మహాశౌండీ, విషఘ్నికా (శ్వేతకిణిహీ, శిరీషపత్రి, మహాకటభీ ఇవి తెల్లగినియచెట్టు సంస్కృతనామములు. హింది — హారిమల. కన్నడము — బిలియవెల్లాల.

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ కటభీ భవేత్కటూష్ణా గుల్మ విషాధ్మాన శూలదోషఘ్నీ ॥
వాత కఫాజీర్ణరుజా శమని శ్వేతాచతత్ర గుణయుక్తా ॥

గినియచెట్టు కారముగ, వేడిగ యుండును. మరియు గుల్మమును, విషమును, కడుపుబ్బరమును, శూలను, వాతమును, కఫమును, అజీర్ణమును శమింపజేయును. తెల్లగినియచెట్టుకూడా పై గుణములే కలిగియున్నవి.

### మరియుభావప్రకాశ.

శ్లో॥ కటభీతు ప్రమేహార్శో నాడీవ్రణ విషక్రిమీన్ ।
హంత్యుష్ణా కఫ కుష్ఠఘ్నీ కటురూక్షాచ కీర్తితా ॥
తత్ఫలం తువరం జ్ఞేయం విశేషాత్కఫ శుక్రహృత్ ॥

గినియచెట్టు వేడిగ, కారముగ, రూక్షముగ యుండును. మరియు ప్రమేహమును, మొలలను, నాడీవ్రణములను, విషమును, కృమిని, కఫమును, కుష్ఠును హరించును. గినియఫలము వగరుగలది, విశేషించి కఫమును, శుక్లమును హరించును.

### మరియుసర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ కటంభరః ప్రమేహార్శ నాడీ వ్రణ విషక్రిమీన్ ।
హంత్యుష్ణః కఫ కుష్ఠఘ్న స్తత్ఫలం కఫ శుక్రనుత్ ॥
నిర్యాసోస్య గురుర్వృష్యో బలకృద్వాత నాశనః ॥

గినియచెట్టు వేడిగలది. మరియు ప్రమేహమును, రక్తదోషమును, నాడీవ్రణములను, విషమును, కృమిని, కఫమును, కుష్ఠును హరించును.

జిగురు గురుతరముగ, ధాతువృద్ధిగ, బలప్రదముగ, వాతనాశకరముగ యుండును.



### లక్షణము.

గినియ మధ్యమాకారవృక్షము. ఆకులు పొడవుగా కొంచము గుండ్రముగా యుండును. పత్రి ఒకవాసము.

### మొక్కపుచెట్టు పేర్లు.

శ్లో॥ ముష్కకో మోక్షకో ముష్టిర్మోచకో క్షారవృక్షకః ।
క్షీరశ్రేష్ఠోథ గోలీఢో ద్వివిధః శ్వేతకృష్ణకః ॥

ముష్కక, మోక్షక, ముష్టి, మోచక, క్షారవృక్షక, క్షీరశ్రేష్ఠ, గోలీఢ, (మోక్ష, గోలిహా, క్షారవృక్ష, గాలిక, మేహాన, పాటలి, విషాపహా, జటాలు, వనవాసి, సుతీక్ష్ణ, క్షారశ్రేష్ఠ, శిఖి, ఘంటాపాటలి, క్షుద్రపాటలి, జటాయు, ఘూటాలా, ఘంటా, క్షారద్రు, కాలముష్కక, ఘంటాఖ్య, తీక్ష్ణ, ఘంటిక, కాంస్థాలి, ముష్క, మార్జక, ముంజా ఇవి మొక్కపుచెట్టుసంస్కృతనామములు ఇది తెలుపు నలుపు భేదములచేతను రెండువిధములయ్యెని. హింది — మోఖా, పరవాహా. కన్నడము — మోఖదలాయి. అరవము — శెరుంది, కాట్టుప్పురుత్తి. Scientific (Schredera swieten)

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ ముష్కకః కటుకోష్ణశ్చ రోచనః పాచనః పరః ।
ప్లీహగుల్మోదరార్తిఘ్నో ద్విధాతుల్యా గుణాన్వితః ॥

తెలుపు. నలుపు రెండువిధములగు మొక్కపుచెట్లు కారముగ, పులుపుగ, రోచనముగ, పక్వముచేయునదిగ యుండును. మరియు ప్లీహము, గుల్మమును, ఉదరబాధను నివర్తిచేయును.

### మరియుభావప్రకాశ.

శ్లో॥ మోక్షకః కటుక స్తిక్తో గ్రాహ్యుష్ణః కఫవాతహృత్ ॥
విషమేదో గుల్మ కంఠా వస్తిరుకృమి శుక్రనుత్ ॥

మొక్కపుచెట్టు కారముగ, చేదుగ, మలబద్ధముగ, వేడిగ, యుండును. మరియు కఫమును, వాతమును, విషమును, మేదోరోగమును, గుల్మమును, దురదను, వస్తిరోగమును, కృమిని, శుక్లమును హరించును.

### మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ ముష్కకో కఫవాతఘ్నో గ్రాహీహి గుల్మ విషక్రిమీన్ ।
హంత్యుష్ణో వస్తిరుక్కండూ స్తత్పుష్పం కఫపిత్తజిత్ ॥
నిర్యాసోస్యపరం వృష్యః శోషపిత్తా నిలాపహః ॥

మొక్కపుచెట్టు కఫమును, వాతమును హరించునదిగ, మలబద్ధకరముగ, గుల్మమును, విషమును కృమిని, నాశము చేయునదిగ, వేడిగ, వస్తిరోగమును, దురదను నివారణచేయునదిగ, యుండును. పుష్పము కఫమును, పిత్తమును, హరించును. జిగురు అమిత ధాతువృద్ధిగలది, శోషమ, పిత్తమును, వాతమును, నాశముచేయును.

### మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ముష్కకః కటుకశ్చాగ్నేయో రుచికృత్పాచనః స్మృతః । గ్రాహిహాకోష్ణః
పటు స్తిక్తః ప్లీహా గుల్మోదరాపహః ॥ విషదోషం కఫం వాతం మేదరుగ్వ
స్తి శూలహా । శుక్రదోషం కర్ణరుజం పిత్తం కండూం కృమీంజయేత్ ॥

పుష్పం కుష్ఠహరం జ్ఞేయం వాతపిత్త కఫాస్రజిత్ । ఫలం సుగంధి తిక్తకం
శోధనం రోచనం మతం ॥ గుల్మమేహార్శ పాండుఘ్నం శుక్రదోషోదరం జయేత్ ॥

మొక్కపుచెట్టు కారముగ, వులుపుగ, దురికమ్మగ, పాచనముగ, మలబద్ధముగ, వేడిగ, ఘర ముగ, చేదుగ, యుండును. మరియు ప్లీహము, గుల్మమును, ఉదరమును, విషదోషమును, కఫమును, వాతమును, మేహరోగములను, శిరశ్శూలలను, శుక్లదోషమును, కర్ణవ్యాధిని, పిత్తమును, దురదను, కృమిని, హరించును. పుష్పము కుష్ఠము, వాతమును, పిత్తమును, కఫమును, నివారణచేయును.

ఫలము జఠరదీపనముగ, విరేచనకారిగ, రోచకముగ యుండును. మరియు గుల్మమును, ప్రమేహమును, మొలలను, పాండురోగమును, శుక్లదోషమును, ఉదరమును, నాశముచేయును.

ఆకుకూర గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ మోక్షపత్రస్య శాకంతు తిక్తంచ తువరం మతం ।
దీపనం గుల్మమేహఘ్నం ఉష్ణం వాత కఫ క్రిమీన్ ॥
జయేత్ప్లీహామ గ్రహణీ మేహ పాండు గుదామయాన్ ॥

మొక్కపు ఆకుకూర చేదుగ, వగరుగ, జఠరదీపనముగ, వేడిగ, యుండును. మరియు గుల్మమును, ప్రమేహమును, వాతమును, కఫమును, క్రిమిని, ప్లీహము, ఆమమును, గ్రహణిని, ప్రమేహమును, పాండును, గుదరోగములను హరించును.

లక్షణము.

మొక్కపుచెట్టు తెలుపు, నలుపు భేదములచేతను రెండు విధములయినవి. వీని ఆకులు పెద్దవిగాయుండును. ఆస్వాంచిన జిల్లేడువలె పాలువచ్చును. కాయ ఘంటమొక్క ఆకారముగా యుండును. ఈచెట్లుహోమము చేయుదురు. దీని బెరడును పొగవేసిన సువాసనగాయుండును. ఈచెట్లు సర్వత్రా గలవు.

ఏడాకులపొన్నచెట్టు పేర్లు.

శ్లో॥ సప్తపర్ణో గుచ్ఛపుష్పః శారదః దేవవృక్షకః ।
మదగంధో గంధిపర్ణః శుక్తిపర్ణో మునిచ్ఛదః ॥

సప్తపర్ణ, గుచ్ఛపుష్ప, శారద, దేవవృక్షక, మదగంధ, గంధిపర్ణ, శుక్తిపర్ణ, మునిచ్ఛద, (సప్తచ్ఛద, పత్రపర్ణ, సుపర్ణక, అయుక్పర్ణ, బృహత్త్వక్, బహుపర్ణ, శాల్మలీపత్రకా, విశాలత్వక్, విషమచ్ఛద, శిష్టపత్ర, విస్ఫోటక, శారద, దలగంధి, దేవవృక్ష, మాతృపత్ర, శిరోరుహా, గ్రహణీ, గ్రహపాత్ర, అయుక్ఛద, యుగ్మపర్ణ, ఛత్రపర్ణ, శలదిపుష్ప, చిత్రపర్ణ, శ్రీపర్ణ, సుపర్ణ, సప్తాహ్వ, శారదీ, ఇవి ఏడాకులపొన్నచెట్టు సంస్కృతనామములు. హింది—సతవన, సతోన, ఛతివన. కన్నడము—ఏళెలెగ. అరవము—ఏళిలైప్పాలై. Scientific (Echites scholaris)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ సప్తపర్ణస్తు తిక్తోష్ణ స్త్రిదోషఘ్నశ్చ దీపనః ।
మదగంధో నిరుంధోయం వ్రణరక్తామయ క్రిమీన్ ॥

ఏడాకులపొన్న చేదుగ, వేడిగ, త్రిదోషహరముగ, జఠరదీపనముగ, మదపువాసనగ యుండును. మరియు వ్రణమును, రక్తదోషమును, క్రిమిని నాశముచేయును.



మరియు భావప్రకాశ.

శ్లో॥ సప్తపర్ణో వ్రణ శ్లేష్మ వాత కుష్ఠాస్ర జంతుజిత్ ।
దీపనః శ్వాస గుల్మఘ్నః స్నిగ్ధోష్ణస్తువరః సరః ॥

ఏడాకులపొన్న జఠరదీపనముగ, స్నిగ్ధముగ, వేడిగ, వగరుగ, విరేచనకారిగ, యుండును. మరియు వ్రణమును, కఫమును, వాతమును, కుష్ఠము, రక్తరోగమును, జంతువులను, శ్వాసము, గుల్మమును హరించును.

మరియు గుణనిఘంటు.

శ్లో॥ సప్తపర్ణః కషాయోష్ణ స్తిక్తో దీప్తికరః సరః ।
స్నిగ్ధో హృద్యః కృమి శ్వాస కుష్ఠ గుల్మ వ్రణాస్రజిత్ ॥
మదగంధి స్త్రిదోషఘ్నః శూల రక్తరుజాపహః ॥

ఏడాకులపొన్న వగరుగ, వేడిగ, చేదుగ, జఠరదీపనముగ, విరేచనకారిగ, స్నిగ్ధముగ, మనఃప్రియముగ, మదపువాసనగ, యుండును. మరియు కృమిని, శ్వాసము, కుష్ఠము, గుల్మమును, వ్రణమును, రక్తదోషమును, త్రిదోషములను, శూలను, రక్తరోగమును హరించును.

లక్షణము.

ఏడాకులపొన్నచెట్టు చాలా పెద్దదిగా పెరుగును. దీని ఆకులు బారుగావుండునవి రెమ్మకొక ఏడేసి ఆకులుండును. మాత్ర రెండుమాషములు.

నెమ్మిచెట్టు పేర్లు.

శ్లో॥ తినిశః స్యందన శ్చక్రీ శతాంగః శకటీ రథః ।
రథికా భస్మగర్భశ్చ మేషీ జలధరో నేమిః ॥

తినిశ, స్యందన, చక్రీ, శతాంగ, శకటీ, రథ, రథికా, భస్మగర్భ, మేషీ, జలధర, నెమి, (రథద్రు, వంజుల, సర్వసార, అశ్మగర్భక, తినాశక, అక్షక, చిత్రకరా, అతిముక్తక, చిత్రకృత్, శకట, స్యందన, అశ్మగంధక ఇవి నెమ్మిచెట్టు సంస్కృతనామములు. హింది—తిరిచ్చ. కన్నడము ఆమాపేట, స్యందన. అరవము—తిరిసమరం. Scientific (Balbergia oojeinensis)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ తినిశస్తు కషాయోష్ణః కఫ రక్తాతిసారజిత్ ।
గ్రాహకో దాహజననో వాతామయ హరః పరః ॥

నెమ్మిచెట్టు వగరుగ, వేడిగ, మలబద్ధముగ, దాహజనకముగ యుండును. మరియు కఫమును రక్తాతిసారమును, వాతవ్యాధిని హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ తినిశః శ్లేష్మ పిత్తాస్ర మేదః కుష్ఠ ప్రమేహజిత్ ।
తువరః శ్వేత్రదాహఘ్నో వ్రణ పాండు కృమి ప్రణుత్ ॥

నెమ్మిచెట్టు వగరుగలది. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును, మేదోరోగమును, కుష్ఠమును, ప్రమేహమును, బొల్లిని, దాహమును, వ్రణమును, పాండురోగమును, కృమిని, హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ తినిశ స్తువరశ్శోష్ణో గ్రాహకః కఫవాతహా । రక్తాతిసారం కుష్ఠంచ మేహం

మేదం వ్రణంతథా ॥ రక్తదోషంచ పిత్తంచ శ్విత్రకుష్ఠం కృమీంస్తథా। దా
హంచ పాండురోగంచ నాశయే దితికీర్తితః ॥

నెమ్మిచెట్టు వగరుగ, చేదుగ, మలబద్ధముగ యుండును. మరియు కఫమును, వాతమును, రక్తాతిసారమును, కుష్ఠమును, ప్రమేహములను, మేహరోగమును, వ్రణమును, రక్తదోషమును, పిత్తమును, శ్విత్రకుష్ఠమును, (బొల్లిని, కృములను, తాపమును, పాండురోగమును నాశముచేయును.

మరియుసర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ తినిశ శ్లేష్మ పిత్తాస్ర మేదః కుష్ఠ ప్రమేహనుత్। స్యందనస్యఫలం స్వాదు
వాత పిత్తనిబర్హణం ॥ అత్యంతశీతలం హృద్యం శ్లేష్మలం వీర్యవర్ధనం।
బృంహణం గురువృష్యంచ ప్రదరం రక్త పిత్తజిత్ ॥

నెమ్మిచెట్టు కఫమును, పిత్తమును, రక్తదోషమును, మేహరోగమును, కుష్ఠమును, ప్రమేహమును హరించును.

నెమ్మిపండు మధురముగ, అతిశీతలముగ, మనఃప్రియముగ, కఫజనకముగ, వీర్యవృద్ధికరముగ, బృంహణముగ, గురుకరముగ, శుక్లప్రదముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, ప్రదరమును, రక్తపిత్తమును హరింపజేయును

లక్షణము.

నెమ్మిచాలా పొడవుగలవృక్షము. దీనికఱ్ఱ బహుకఠినముగా యుండును. ఇదిజమ్మిచెట్టు లేక చండ్ర, తుమ్మచెట్ల ఆకారముగా యుండును, మ్రాను ఒకమాదిరి.

పసపువన్నెచెట్టుపేర్లు.

శ్లో॥ హరిద్రుః పీతదారుఃస్యా త్పీత కాష్ఠశ్చపీతకః।
గార్భద్రుమః సుపుష్పశ్చ సురాహ్వా పీతకద్రుమః ॥

హరిద్రు, పీతదారు, పీతకాష్ఠ, పీతక, గార్భద్రుమ, సుపుష్ప, సురాహ్వ, పీతకద్రుమ, (హరిద్రవ, పీతపర్ణ, శ్రీమాఙా, హరిద్ర, కటంకట ఇది పసపువన్నెచెట్టు సంస్కృతనామములు. హిందీ — హాలదివా, హాలమవా, హనము. కన్నడము — విలిలు, Scientific (Berderis asiaatiea)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ హరిద్రుః శీతలస్తిక్తో మాంగల్యః పిత్త వాంతిజిత్ ॥
అంగకాంతికరో బల్యో నానాత్వగ్దోష నాశనః ॥

పసపువన్నెచెట్టు శీతలముగ, చేదుగ, మంగళకరముగ, శరీరకాంతి జనకముగ, బలప్రదముగ యుండును. మరియు పిత్తమును, వాంతిని, సమస్తచర్మరోగములను నాశముచేయును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ హరిద్రుః కటుకః పాకే వీర్యోష్ణస్తువరః కటుః ॥
లఘుః కఫ హరోవర్ణ్యో వ్రణ శోధనరోపణః।
తిక్తో బల్యః కాంతి దశ్చత్వగ్దోషాంశ్చ వినాశయేత్ ॥

పసపువన్నెచెట్టు కటువిపాకముగ, ఉష్ణవీర్యముగ, వగరుగ, కారముగ, తేలికగ, కఫహరముగ, శరీరకాంతిజనకముగ, వ్రణశోధనముగ, వ్రణరోపణకారిగ, చేదుగ, బలప్రదముగ, కాంతికరముగ చర్మదోషములను నాశముచేయునదిగ యుండును.



లక్షణము.

పసపువన్నెచెట్టు చాలాపెద్దదిగా పెరుగును, ఇదిపర్వతములయందును, అరణ్యములలోను యుండును. దీనికఱ్ఱ పసపురంగుగా యుండును. దీనియాకులు, రెమ్మలు రెండుప్రక్కలను పదునుగా యుండును.

రుద్రాక్షపేర్లు.

శ్లో॥ రుద్రాక్షస్య శివాక్షస్య శర్వాక్షో భూతనాశనః।
పావనో నీలకంఠాక్షో హరాక్షస్య శివప్రియః ॥

రుద్రాక్ష, శివాక్ష, శర్వాక్ష, భూతనాశన, పావన, నీలకంఠాక్ష, హరాక్ష, శివప్రియ, (తృణమేరు, అమర, పుష్పచామర ఇది రుద్రాక్ష సంస్కృతనామములు. హిందీ — రుద్రాక్ష, కన్నడము — రుద్రాక్ష. Scientific Elacocarpus ganitrus)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ రుద్రాక్షం మమ్లముష్ణంచ వాతఘ్నం కఫనాశనం।
శిరోర్తిశమనం రుచ్యం భూతగ్రహ వినాశనం ॥

రుద్రాక్ష పులుపుగ, వేడిగ, రుచికరముగ యుండును. మరియు వాతమును, కఫమును, శిరోబాధను, భూతపీడను, గ్రహబాధను నాశముచేయును.

వివరణము.

రుద్రాక్షచెట్టు మధ్యమాకారవృక్షము. ఇది హిమాలయ ప్రాంతములలో విశేషముగా యుండును. ఆంధ్రదేశమందు తోటలలోను అచ్చటచ్చట గలవు. మానుపై తాట తెలుపుగా యుండును. ఆకులు పొగడఆకులకన్న చిన్నవిగా పొడుగుగా యుండును. కాయలు నునుపుగా యుండును. గోలగా లేతపసుపులో తెలుపుగా యుండును. పండిన నలుపురంగుకలిగి ఫలుకొగా యుండును. పైతాట ఫులుపుకింద కూరలకుపయోగింతురు. లోపలగింజ కఠినము పెంకుగ్గలతో ఏకముఖి, ద్విముఖి ఈ మొదలగు నామములతో ఉగ్గలుయుగల రేఖలవలన భేదముగా యుండును. రుద్రాక్షలను శివభక్తులు బహుపవిత్రమైనవిగా యెంచి మాలలుధరింతురు. సర్వత్రా ప్రసిద్ధము. కంఠమాలలకు మైనవి. దక్షిణాదిన కృత్రిమ బీజములను విక్రయింతురు. అవిమాదము.

జీలుగచెట్టుపేర్లు.

శ్లో॥ మాడో మాడ ద్రుమో దీర్ఘో ధ్వజవృక్షో వితానకః।
మద్యవృక్షో మోహకారీ మదద్రుర్జర్జరస్తథా ॥

మాడ, మాడద్రుమ, దీర్ఘ, ధ్వజవృక్ష, వితానక, మద్యద్రుమ, మోహకారీ, మదద్రుర్జర ఇది జీలుగచెట్టు సంస్కృతనామములు. హిందీ — మాడ. కన్నడము — బైనె. Tornleavep Scientific (Caryota Vrens Cargota)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ మాడస్తు శిశిరో రుచ్యః కషాయః పిత్తదాహజిత్।
తృష్ణాపహో మరుత్కారీ శ్రమహృత్ శ్లేష్మకారకః ॥

జీలుగచెట్టు శీతలముగ, రుచికరముగ, వగరుగ, వాతప్రదముగ, కఫజనకముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, దాహమును, శ్రమను హరించును.

వివరణము.

ఈ చెట్టు లావుగల మ్రాకులు గలిగి [illegible] చాలా చిల్లులుగల ఆకులు గలిగి [illegible] యుండును. దీనికి ఆకుపచ్చని, మాసినవి మధ్యనుండి [illegible] ఆనేకచిల్లులుగలిగి [illegible] ఈ దారాంగముల అనేక కాయలున్న [illegible]. [illegible] ఈ [illegible] కల్లుదీయుదురు. ఈకల్లును కోయలు విశేషముగా త్రాగుదురు. ఈచెట్లు మధ్యమునందుగలవు.

Scientific (Desmenthus Sinolions)

వెలుతురుచెట్టుపేర్లు.

శ్లో॥ బిల్వాంతర శ్చీరవృక్షః క్షుద్రా వకులసంజ్ఞకః ।
దీర్ఘమూలో కిరవృక్షః కృచ్ఛ్రారిః బహువారకః ॥

బిల్వాంతర, శిరవృక్ష, క్షుద్రా, వకులసంజ్ఞక, దీర్ఘమూల, వీరవృక్ష, వచ్ఛారి, బహువారక, (శెల్లవరు, శిరద్రు, క్షుద్రావకులసంజ్ఞక, దృఢమూల, బహుధావన ఇవి వెలుతురుచెట్టు సంస్కృతనామములు. హిందీ — వరఖేల, బిల్వాంతర. కన్నడము — ఉంఛట. అరవము — విడత్తారి.

గుణముభావప్రకాశ.

శ్లో॥ వెల్లంతరా రసేపాకే తిక్తాత్యుష్ణా కఫాపహా ।
మూత్రాఘాతాశ్మ జిద్గ్రాహీ యోనిమూత్రా నిలార్తిజిత్ ॥

వెలుతురుచెట్టు చేదుగ, చేదుపక్వముగ, మలబద్ధముగ యుండును. మరియు దాహమును, కఫమును, మూత్రాఘాతమును, శిలామేహమును, యోనిరోగమును, మూత్రరోగమును, వాతమును హరించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ బిల్వాంతరః కటూష్ణశ్చ కృచ్ఛ్రఘ్నః సంధిశూలజిత్ ।
వహ్నిదీప్తికరః పథ్యో వాతామయ వినాశనః ॥

వెలుతురుచెట్టు కారముగ, వేడిగ, జఠరదీప్తికరముగ, పథ్యకారిగ యుండును. మరియు మూత్రకృచ్ఛ్రము, సంధిశూలము, వాతవ్యాధులను నాశముచేయును.

మరియుసర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ వెల్లంతరో శ్మనుద్గ్రాహీ కఫ కృచ్ఛ్రానిలార్తిజిత్ ।
మూత్రదోషం విషం హంతి రక్తాతిసార ముల్బణం ॥

వెలుతురు మలబద్ధకరమైనది, మరియు శిలామేహమును, కఫమును, మూత్రకృచ్ఛ్రము, వాతమును, మూత్రదోషమును, విషమును, అతిరక్తాతిసారమును హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ వెల్లంతరస్తు కటుకః పథ్యశ్చోష్ణోగ్ని దీపనః । రసేపాకేచ తిక్తః స్యాద్గ్రాహీ కో వాతరోగహా ॥ మూత్రకృచ్ఛ్రాశ్మరీ సంధిశూలఘ్నో యోనిరోగహా । మూత్రఘాతస్య శమనః బుధైః పరికీర్తితః ॥

వెలుతురు కారముగ, పథ్యకారిగ, వేడిగ, జఠరదీపనముగ, చేదుగ, చేదుపక్వముగ, మలబద్ధకరముగ యుండును. మరియు వాతరోగము, మూత్రకృచ్ఛ్రము, శిలామేహము, సంధిశూలము, మూత్రాఘాతమును శమింపజేయును.



వివరణమురాజనిఘంటు.

శ్లో॥ బిల్వాంతరో జగతిపీతతరుః ప్రసిద్ధః శ్వేతాసితారు [illegible] పీతపుష్పః ।
స్యాజ్జాతితుల్య కుసుమః శమినామతుల్యపత్రః [illegible] విపులదేశజ వనవృక్షః ॥

వెలుతురుచెట్టు [illegible] ప్రసిద్ధమైనది. తెలుపు, నలుపు, [illegible], పచ్చరంగు పుష్పములు [illegible] జాతులుగలవి. [illegible] గలవి. [illegible] (దీని [illegible] అరణ్యములందును [illegible] విశేషముగా యుండును. దీనిపుష్పము తెలుపు, నలుపు [illegible] రంగుల [illegible] [illegible] యుండును. [illegible] కాయును.

పొణికిచెట్టుపేర్లు.

శ్లో॥ భృంగాహ్వ భ్రమరచ్ఛల్లీ భ్రమరా భృంగమూలకా ।
ఛిల్లికా ఉగ్రగంధాచ భృంగహ్వ భ్రమరచ్ఛల్లికా ॥

భృంగాహ్వ, భ్రమఛల్లీ, భ్రమర, భృంగమూలికా, ఛల్లికా, ఉగ్రగంధా, భృంగహ్వా, భ్రమరఛల్లికా, (భ్రమరాహ్వా, ఛల్లీ, క్షీరద్రు ఇవి పొణికిచెట్టు సంస్కృతనామములు. హిందీ — భమరఛల్లీ. కన్నడము — ఉప్పళిగె. Scientific (Hyinonodictyom Asoel)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ భ్రమఛల్లీ కటూష్ణా స్యాత్తిక్తా దీపనరోచనీ ॥

పొణికి కారముగ, వేడిగ, చేదుగ, జఠరదీపనముగ, రోచకముగ యుండును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ భృంగాహ్వ కటుకా చోష్ణా తిక్తా రుచ్యాగ్నిదీపనీ ।
కంఠ్యా సర్వదోషఘ్నీ ప్రోక్తా పూర్వైర్భిషగ్వరైః ॥

పొణికి కారముగ, వేడిగ, చేదుగ, రుచికరముగ, జఠరదీపనముగ, కంఠమునకు హితవుగ, సమస్త దోషహరముగ యుండును.

వివరణము.

పొణికిచెట్టు బాలపెద్దదిగా పెరుగును. [illegible] మందముగా [illegible] ఆకారముగా యుండును, [illegible] యుండును. [illegible] ఆకుపచ్చ [illegible] యుండును. [illegible] బిల్లగింజలావు [illegible] యుండును. పిల్లలు దీనిని [illegible] ఆందముగా [illegible] [illegible] ఈకఱ్ఱతో [illegible] అన్నిమూలల [illegible] ఈచెట్టు అరణ్యములలో [illegible] చేయుదురు. రంగుపెట్టెలు చేయుదురు. అద్దములకు [illegible] సర్వత్ర దొరకును.

కరక్కాయోత్పత్తి.

శ్లో॥ తతో హారీతకీజాతస్య భవాన్వక్తు మర్హసి ।
ఆత్రేయో వచనం శ్రుత్వా [illegible] మబ్రవీత్ ॥

పపాత బిందుర్మేదిన్యాం శక్రస్యపిబతోమృతం ।
తతో దివ్యాత్సముత్పన్నా సప్తజాతిర్హరీతకీ ॥

కరక్కాయ ఎట్లుత్పన్నమైనదో చెప్పుమని అశ్వినీదేవతలడుగగా దక్షప్రజాపతి కరక్కాయ యుత్పత్తినిగూర్చి చెప్పెను. ఇంద్రుడు అమృతపానము చేయుచుండగా నొకబిందువు భూమిమీఁద బడెను. ఆ అమృతబిందువు పడినచోటను ఏడువిధములగు కరక చెట్లుత్పన్నమయ్యెను.

కరక్కాయ పేర్లు.

శ్లో॥ హరీతక్యభయాపథ్యా కాయస్థా పూతనామృతా ।
హైమవత్యవ్యథాచాపి చేతకీ శ్రేయసీశివా ॥
వయస్థా విజయాచాపి జీవంతీ రోహిణీతిచా ॥

హరీతకీ, అభయా, పథ్యా, కాయస్థా, పూతనా, అమృతా, హైమవతీ, అవ్యథా, చేతకీ, శ్రేయసీ, శివా, వయస్థా, విజయా, జీవంతీ, రోహిణీ, (చేతనా, ప్రపథ్యా, జీవప్రియా, జీవనికా, భిషగ్వరా, ప్రాణదా, జీవ్యా, జయా, దేవీ, దివ్యా, చేతనికా, నందినీ, జీవనీయా, ప్రమథ, రసా యవఫలా, మేధ్యా, చక్రస్పృష్టా, పాచనీ, సుధా, బల్యా, శాకా, రుద్రప్రియా, వనతిక్తా, మహోదధ్యా, శివప్రియా, హిమజా, శివా, అమోఘా, పూతనా, నందినీ, నిమ్నగా, రుద్రవారుణీ, ఇవి కరక్కాయ సంస్కృతనామములు. హిందీ—హరడ, హర్ర, హర్డ. కన్నడము — అణిలె. అరవము — కడుక్కాయ్. Scientific (Terminalia chelvla)

ఏడుభేదములు భావప్రకాశ.

శ్లో॥ విజయా రోహిణీచైవ పూతనాచామృతాభయా ।
జీవంతీ చేతకీ చేత విజ్ఞేయాః సప్తజాతయః ॥

విజయా, రోహిణీ, పూతనా, అమృతా, అభయా, జీవంతీ, చేతకీ, కరక్కాయలు ఈ యేడుజాతులుగా యుత్పత్తి యయ్యెను.

జన్మస్థానము భావప్రకాశ.

శ్లో॥ వింధ్యాద్రౌ విజయా హిమాచల భవాస్స్యాచ్చేతకీ పూతనా । సింధౌ
స్యాదథ రోహిణీ నిగదితాజాతా ప్రతిష్ఠానకే ॥ చంపాయామమృతా
భయాచ జనితా దేశే సురాష్ట్రీస్యాయే । జీవంత్రితి హరీతకీ నిగదితా
సప్తప్రభేదా బుధైః ॥

విజయకరక్కాయ వింధ్యపర్వతముమీఁదను పుట్టుచున్నది. చేతకీ కరక్కాయ హిమవత్పర్వతముమీఁదను పుట్టుచున్నది. పూతనాకరక్కాయ సింధునది ప్రాంతములయందు పుట్టుచున్నది. రోహిణీ కరక్కాయ అన్నిస్థలములయందు పుట్టుచున్నది. అమృతకరక్కాయ, అభయకరక్కాయ చంపారణ్యమందు పుట్టుచున్నవి. జీవంతికరక్కాయ సౌరాష్ట్ర దేశమందు పుట్టుచున్నది. ఏడువిధముల కరక్కాయల జన్మస్థానములనుగూర్చి మహనీయు లీవిధముగా చెప్పిరి.

లక్షణభేదము భావప్రకాశ.

శ్లో॥ అలాబువృత్తా విజయా వృత్తాసా రోహిణీస్మృతా । పూతనా స్థిమతీ సూ
క్ష్మా కథితా మాంసలామృతా ॥ పంచరేఖా భయాప్రోక్తా జీవంతీ స్వ
ర్ణవర్ణినీ । త్రిరేఖా చేతకీజ్ఞేయా సప్తానామి యమాకృతిః ॥



సొరకాయవలె పొడవుగ గుండ్రముగా యుండునది విజయకరక్కాయ. కేవల గుండ్రముగా యుండునది రోహిణీ కరక్కాయ, బీజము పెద్దదిగా యుండి పై కణ్ణము పలుచనగా యుండునది పూతనకరక్కాయ, బీజములు చిన్నవిగా నుండి పైని మందముగా యుండునది అమృతకరక్కాయ, ఐదురు రేఖలుగలది అభయకరక్కాయ, బంగారురంగుగా యుండునది జీవంతికరక్కాయ. మూడు రేఖలుగలది చేతకీకరక్కాయ, ఈయేడుజాతుల కరక్కాయల యాకారము లీవిధముగా గ్రహించునది.

ప్రయోగవిధి భావప్రకాశ.

శ్లో॥ విజయా సర్వరోగేషు రోహిణీ వ్రణరోహిణీ । ప్రలేపే పూతనాజ్ఞేయ
శోధనార్థే మృతాహితా ॥ అక్షిరోగే భయాశస్తా జీవంతీ సర్వరోగ
హృత్ । చూర్ణార్థే చేతకీశస్తా యథాయుక్తం ప్రయోజయేత్ ॥

విజయకరక్కాయను సర్వరోగములయం దుపయోగించునది. రోహిణీకరక్కాయ వ్రణమును హరించునది. పూతనకరక్కాయను లేపనముంచును. పైన పట్టువేయుట కుపయోగించునది. అమృతకరక్కాయను శోధనార్థము, విరేచనములు మొదలగువాని కుపయోగించునది. అభయకరక్కాయను నేత్రరోగములయం దుపయోగించునది. జీవంతికరక్కాయ సర్వరోగములను హరించును. చేతకీ కరక్కాయ చూర్ణములకు ప్రశస్తమైనది. ఈప్రకారము విచారించి యుపయోగించునది.

కరక్కాయ శ్రేష్ఠత్వము భావప్రకాశ.

శ్లో॥ హరీతకీ మనుష్యాణాం మాతేవ హితకారిణీ ।
కదాచిత్కుప్యతే మాతా నోదరస్థా హరీతకీ ॥

కరక్కాయ మనుష్యులకు తల్లివలె హితమొనరించునది. తల్లికి ఒకప్పుడైనను కోపమువచ్చి దండించును. కాని కడుపులో ప్రవేశించిన కరక్కాయ (తినిన) ఎప్పటికిని హానిచేయుటలేదు. మనుష్యునకు మంచిగుణము చేయును.

చేతకీకరక్కాయ రెండుభేదములు భావప్రకాశ.

శ్లో॥ చేతకీ ద్వివిధా ప్రోక్తా శ్వేతా కృష్ణాచ వర్ణతః ।
షడంగులాయతా శుక్లా కృష్ణా త్వేకాంగులాస్మృతా ॥

చేతకీకరక్కాయ తెలుపురంగు, నలుపురంగు, భేదములవలన రెండు విధములుగాయుండును. తెల్ల చేతకీకరక్కాయ ఆరంగుళములు పొడవుగను, నల్ల చేతకీకరక్కాయ ఒక అంగుళము పొడవుగను యుండును.

భేదన గుణవివరణము భావప్రకాశ.

శ్లో॥ కాచిదాస్వాదమాత్రేణ కాచిద్గంధేన భేదయేత్ ।
కాచిత్స్పర్శేన దృష్ట్యాన్యా చతుర్ధా భేదయేచ్ఛివా ॥

ఒక కరక్కాయ తినుటచేతను, ఒక కరక్కాయ వాసన చూచినమాత్రమునను, ఒక కరక్కాయ ముట్టిన (అంటుకొనిన) మాత్రమునను, ఒక కరక్కాయ చూచినమాత్రమునను, విరేచనమును కలిగించును. ఈప్రకారము నాల్గు భేదముల విరేచనగుణములు కరక్కాయల యందుగలవు.

చేతకీకరక్కాయ భేదనగుణము భావప్రకాశ.

శ్లో॥ చేతకీపాదపచ్ఛాయా ముపసర్పంతి యేనరాః । భిద్యంతే తత్క్షణే దేవి
పశుపక్షి మృగాదయః ॥ చేతకీను ధృతాహస్తే యావ త్తిష్ఠతి దేహినః ।

కావద్భిక్యేతవే గైస్తు ప్రభావాన్మాత్ర సంశయః॥ సధార్యా సుకుమారాణాం కృశానాం భేషజద్విషాం। చేతకీ పరమాశస్తా హితా సుఖవిరేచనీ॥

చేతకీ కరక్కాయ చెట్టుక్రిందను ఏమనుష్యులుగాని, లేక పశు, పక్షి, మృగాదులుగాని తిరిగిన తక్షణము విరేచనములగును. చేతకీకరక్కాయను హస్తమందు యెంతవరకుంచుకొనునో అంతవరకు ఆకరక్కాయ ప్రభావమువలన నిశ్చయముగ విరేచనము లగుచుండును. చేతకీకరక్కాయను సుకుమారులు, బలహీనులు, ఔషధసేవనమందు ద్వేషము గలిగినవారలు, చేతబట్టవలెను. చేతకీ కరక్కాయ అతి ప్రశస్తమైనది. సుఖవిరేచనమును కలిగించుటకు హితమైనది.

విజయకరక్కాయప్రశస్తత రాజనిఘంటు.

శ్లో॥ సప్తానామపి జాతీనాం ప్రధానం విజయా స్మృతా।
సుఖప్రయోగా సులభా సర్వవ్యాధిషు శస్యతే॥

యేడు జాతుల కరక్కాయలలో విజయకరక్కాయ ప్రధానమైనది. ప్రయోగమునందు సుఖమునిచ్చునది. సర్వరోగములయందు నుపయోగింపదగినదై యున్నది.

రసములు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కషాయామ్లా చ మధురా తిక్తా కటురసాన్వితా।
ఇతి పంచరసా పథ్యా లవణేన వివర్జితా॥

కరక్కాయయందు వగరు, పులుపు, మధురము, చేదు, కటురసములు అయిదున్ను గలవు. గాన పంచరసములతో కూడినది. లవణరసము మాత్రములేనిది.

గుణములు భావప్రకాశ.

శ్లో॥ హరీతకీ పంచరసా లవణా తువరా పరం। రూక్షోష్ణా దీపనీ మేధ్యా స్వాదు
పాకా రసాయనీ॥ చక్షుష్యా లఘురాయుష్యా బృంహణీ చానులోమనీ।
శ్వాసకాస ప్రమేహార్శః కుష్ఠ శోథోదర క్రిమీన్॥ వైస్వర్య గ్రహణీ
రోగ విబంధ విషమజ్వరాన్। గుల్మాధ్మాన తృషాచ్ఛర్ది హిక్కా కండూ
హృదామయాన్॥ కామలాం శూలమానాహం ప్లీహానంచ యకృత్తథా।
అశ్మరీం మూత్రకృచ్ఛ్రంచ మూత్రాఘాతంచ నాశయేత్॥

కరక్కాయ లవణరసవర్జితముగ, అయిదురసములు గలదిగ, రూక్షముగ, వేడిగ, జఠరదీపనముగ, మేధాజనకముగ, (బుద్ధిబలము నిచ్చునదిగ) మధురవిపాకముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, నేత్రములకు హితవుగ, తేలికగ, ఆయుష్యును పెంపొందించునదిగ, ధాతువృద్ధిగ, వాయువునను లోమము చేయునదిగ యుండును. మరియు శ్వాసను, దగ్గును, ప్రమేహమును, మొలలను, కుష్ఠును, వాపును, ఉదరమును, క్రిమిని, స్వరభంగమును, గ్రహణిని, మలబద్ధమును, విషమజ్వరమును, గుల్మమును, కడుపుబ్బరమును, దాహమును, వాంతిని, ఎక్కిళ్ళను, దురదను, హృదయరోగమును, కామెర్లను, శూలను, ఆనాహమును, ప్లీహరోగమును, యకృత్వ్యాధిని, శిలామేహమును, మూత్రకృచ్ఛ్రను, మూత్రాఘాతమును నాశము చేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అమ్లభావాజ్జయద్వాతం పిత్తం మధురతిక్తతః।
కఫహా తు కషాయత్వాత్ త్రిదోషఘ్నీ తతోభయా॥



కరక్కాయ పులుపురసము గలదగుటచేతను వాతమును హరించును. తీపి, చేదురసములు గలదగుటచేతను పిత్తమును హరించును. రూక్షత్వము వగరురసము గలదగుటచేతను కఫమును హరించును. ఈవిధముగా కరక్కాయ త్రిదోషహరమైనది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ స్వాదుతిక్త కషాయత్వాత్ పిత్తహృత్కఫహృత్తు సా।
కటుతిక్త కషాయత్వాదమ్లత్వాద్వాతహృచ్ఛివా॥

కరక్కాయ తీపి, చేదు, వగరు రసములు గలదగుటచే పిత్తహరముగ, కారము, చేదు, వగరు రసములు గలదగుటచే కఫహరముగ, పులుపు రసము గలదగుటచే వాతహరముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ హరీతకీ సముద్దిష్టా పంచాభిస్తు రసైర్యుతా। లవణేన చ సాహీనా
యోగవాహీ రసాయనీ॥ అగ్నిదీప్తికరీ లఘ్వీ నరామేధ్యా చ శోధనా।
వాతానులోమనీ హృద్యా చక్షుష్యా స్మృతికారకా॥ వయసః స్థాపనీ
బల్యా బుద్ధిదా కుష్ఠనాశినీ। విష్టంభనాశినీ నైర్మల్యేంద్రియాణాం ప్రసాద
నీ॥ శిరోరోగం నేత్రరోగం వైస్వర్యం విషమజ్వరం। పురాణంచ జ్వరం
పాండుం హృద్రోగం కామలాం తథా॥ శోషం శోథం మూత్రఘాతం గ్ర
హణీం చాతిసారకం। అశ్మరీంచ జ్వరం మేహం కృమిం శ్వాసం విషోద
రం॥ కాసం ఘుల్మం మలస్తంభమానాహం కర్ణరోగకం। అర్శం ప్లీహం
త్రిదోషంచ గుల్మం హిక్కాం వ్రణాం తథా॥ ఊరుస్తంభంచ శూలంచ నా
శయేదరుచిం తథా॥

కరక్కాయ లవణరసవర్జితముగా అయిదురసములు గలదైనదిగ, యోగవాహిగ, రసాయనముగ, జఠరదీపనముగ, తేలికగ, విరేచనకారిగ, బుద్ధిబలము నిచ్చునదిగ, శోధనకారిగ, వాతానులోమనకారిగ, మనఃప్రియముగ, నేత్రములకు హితవుగ, జ్ఞాపకశక్తి కలిగించునదిగ, వయస్సును నిలుపునదిగ, బలకరముగ, బుద్ధినిచ్చునదిగ, కుష్ఠును నాశముచేయునదిగ, విష్టంభ నివారకముగ, ఇంద్రియములను ప్రసన్నముగా యుండునదిగ యుండును. మరియు శిరోరోగములను, నేత్రరోగములను, స్వరభంగమును, విషమజ్వరమును, పురాణజ్వరమును, పాండురోగమును, కామెర్లను, శోషను, వాపును, మూత్రాఘాతమును, గ్రహణిరోగమును, అతిసారమును, శిలామేహమును, జ్వరమును, ప్రమేహమును, కృమిని, శ్వాసను, విషమును, ఉదరమును, దగ్గును, వమటను, మలబద్ధమును, కడుపుబ్బరమును, కర్ణరోగమును, మొలలను, ప్లీహను, త్రిదోషములను, గుల్మమును, ఎక్కిళ్ళను, వ్రణమును, ఊరుస్తంభమును, శూలను, అరుచిని నాశముచేయును.

రసములనిర్ణయము భావప్రకాశ.

శ్లో॥ పథ్యాయా మజ్జని స్వాదుః స్నాయ్వామమ్లో వ్యవస్థితః।
వృంతే తిక్తస్త్వచి కటురస్థిస్థస్తువరో రసః॥

కరక్కాయ విత్తునందు మధురరసము, ఈనెలయందు పులుపు రసము, తొడిమయందు చేదురసము, చర్మమందు కటురసము, గింజటెంకయందు వగరురసము గలదు.

ఉత్తమకరక్కాయభావప్రకాశ.

శ్లో॥ నవాస్నిగ్ధా ఘనావృత్తా గుర్వీక్షిప్తాచ యాంభసి। నిమజ్జేత్సా ప్రశస్తాచ కథితాతిగుణప్రదా॥ నవాదిగుణయుక్తత్వం తథైకత్ర ద్వికర్షతా। హరీతక్యాః ఫలేయత్ర ద్వయంతచ్ఛ్రేష్ఠముచ్యతే।

ఏకరక్కాయ మారిసమైనది. బిగటుగలది. గొప్పది. గుండ్రనిది, బరువుగలది. నీటిలోవేస్తే మునుగునదిగా యుండునో, ఆకరక్కాయ శ్రేష్ఠమైనది. అధిక గుణముగలదిగ్నా అయియున్నది. మరియు పైనచెప్పిన మారినాది గుణములు గలదైయుండి తూనికయందు రెండు తులములు గలిగి, రెండు గుణములును (నవీనాది పైగుణములు తూనికయందు రెండు తులములు గలిగిన కరక్కాయ శ్రేష్ఠము.

నమలిపుచ్చుకొనికరక్కాయగుణముభావప్రకాశ.

శ్లో॥ చర్వితా వర్ధయత్యగ్నిం పేషితా మలశోధినీ।
స్విన్నా సంగ్రాహిణీ పథ్యా భృష్టా ప్రోక్తా త్రిదోషనుత్॥

కరక్కాయను నమిలితినిన, జఠరదీప్తమును కలిగించును. నూరిపుచ్చుకొనిన మలమును శోధించును (విరేచనమును గలిగించి కోష్ఠ శుద్ధి చేయును. ఉడికించితినిన మలబద్ధము కలిగించును. వేయించితినిన త్రిదోషములను హరించును.

భోజనముతోభక్షించినగుణము భావప్రకాశ.

శ్లో॥ ఉన్మీలినీ బుద్ధిబలేంద్రియాణాం నిర్మూలినీ పిత్తకఫానిలానాం।
విస్రంసినీ మూత్రశకృన్మలానాం హరీతకీ స్యాత్సహభోజనేన॥

కరక్కాయను భోజనముచేయు సమయములో పుచ్చుకొనిన బుద్ధిబలమును, శరీరబలమును కలిగించునదిగ, పిత్తమును, కఫమును, వాతమును, నిర్మూలము చేయునదిగ, మలమును, మూత్రమును, దేహమలమును, వెడలగొట్టునదిగ యుండును.

భోజనానంతరభక్షగుణము భావప్రకాశ.

శ్లో॥ అన్నపానకృతాన్దోషాన్వాత పిత్తకఫోద్భవాన్॥
హరీతకీ హరత్యాశు భుక్తస్యోపరి యోజితా॥

కరక్కాయను భోజనాంతరమున తినిన, అన్నపానమువలన గలిగిన దోషములను, వాత, పిత్త, కఫముల వలన గలిగిన దోషములను వెడలగొట్టునదిగ యుండును.

మిశ్రితకరక్కాయగుణము భావప్రకాశ.

శ్లో॥ లవణేన కఫం హంతి పిత్తం హంతి సశర్కరా।
ఘృతేన వాతజాన్రోగాన్సర్వరోగ గుడాన్వితా॥

కరక్కాయను లవణముతో చేర్చిభక్షించిన కఫమును, పంచదారతో చేర్చిభక్షించిన పిత్తమును, నేతితో చేర్చి సేవించిన వాతరోగములను, బెల్లముతో చేర్చి పుచ్చుకొనిన సర్వరోగములను హరించును.

మరియురాజవల్లభనిఘంటు.

శ్లో॥ వాతఘ్నీ లవణైః పథ్యా పిత్తఘ్నీ ఘృతసంయుతా।
నాగరేణ కఫం హంతి సర్వదోషాన్గుడాన్వితా॥



కరక్కాయను లవణముచేర్చి పుచ్చుకొనిన వాతమును, నేతినిచేర్చి పుచ్చుకొనిన పిత్తమును, శొంఠినిచేర్చి పుచ్చుకొనిన కఫమును, బెల్లముచేర్చి పుచ్చుకొనిన సమస్తరోగములను హరించును.

ఋతుభేదగుణము భావప్రకాశ.

శ్లో॥ సింధూత్థశర్కరా శుంఠీ కణామధుగుడైః క్రమాత్।
వర్షాదిష్వభయాప్రాశ్యా రసాయన గుణైషిణా॥

కరక్కాయను వర్షఋతువునందు సైంధవలవణమునుచేర్చి, శరదృతువునందు పంచదారనుచేర్చి, హేమంతఋతువునందు శొంఠినిచేర్చి, శిశిరఋతువునందు పిప్పలినిచేర్చి, వసంతఋతువునందు తేనెనుచేర్చి, గ్రీష్మఋతువునందు బెల్లమునుచేర్చి రసాయన గుణాభిలాషులగు మనుజులు భక్షించవలసినది.

సర్వకాలోపయోగము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ భుక్తేపథ్యా భుక్తేపథ్యా భుక్తాభుక్తే పథ్యాపథ్యా।
జీర్ణేపథ్యా జీర్ణేపథ్యా జీర్ణాజీర్ణే పథ్యాపథ్యా॥

కరక్కాయను భోజనానంతరము భక్షించినను భోజనాపూర్వము భక్షించినను పథ్యకరమైనది. మరియు జీర్ణమైనతరువాత పుచ్చుకొనినను అజీర్ణమందు పుచ్చుకొనినను పథ్యకరమైనది.

దాడిమమిశ్రితహరీతకీగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ దాడిమాని యోజ్యవిధినా ద్విగుణం శివాయాః। సంచూర్ణ్య ధాత్రీఫలమానమితాం ప్రభాతే॥ కల్యాణ కాంచనకృతాం గుటికాంచ మాంయః। సంసేవితే భవతి తస్యాహి పిత్తనాశః। హృద్రోగ రక్తవిషమజ్వర పాండు వాంతి కుష్ఠా కాసకామలారుచి మేహముఖ్యాః। ఆనాహ గుల్మపిటకా ప్రభవావికారాః సర్వేచతే విలయమాశు సుఖేనయాంతి॥

కరక్కాయ చూర్ణమునకు రెట్టింపు దాడిమచూర్ణమునుచేర్చి, ఉసిరికాయ ప్రమాణము మాత్రలుచేసి, ఆకల్యాణకరమగు గుటికలను, ఏమనుజుడు ప్రతిదినము ప్రాత పుచ్చుకొనునో, ఆమనుజుని పిత్తమును, హృద్రోగమును, రక్తదోషమును, విషమజ్వరమును, పాండురోగమును, వాంతిని, కుష్ఠును, దగ్గును, కామెర్లను, అరుచిని, ప్రమేహమును, కడుపుబ్బరమును, గుల్మమును, పిటకలను, మొదలగు రోగములను నాశముచేయును.

నిషేధముభావప్రకాశ.

శ్లో॥ అధ్వాతిఖిన్నో బలవర్జితశ్చరూక్షః కృశోలంఘన కర్శితశ్చ।
పిత్తాధికో గర్భవతీచనారీ విముక్త రక్తస్త్వభయాం నఖాదేత్॥

మార్గముచే బడలినవాడు, బలహీనమైనవాడు, రూక్షప్రకృతిగలవాడు, చిక్కినవాడు, కృశించినవాడు, ఉపవాసముచేత బలహీనమైనవాడు, అధికపిత్తముగలవాడు, గర్భవతియగుస్త్రీ, రక్తముతీయబడినవాడు కరక్కాయను సేవించుట తగదు.

హరీతకీశబ్దనిరుక్తిమదనపాలనిఘంటు.

శ్లో॥ హరస్య భవనే జాతా హరితాచ స్వభావతః।
హరేత్ సర్వరోగాంశ్చ తేనప్రోక్తా హరీతకీ॥

కరక్కాయ శుద్ధమైనదే ముఖ్యమైనది. స్వభావతః వచ్చురిరంగుగలది. సమస్తరోగ ములను హరించునది గాన ఈకారణములచేతను హరీతకీ యను నామము కలిగినది.

బీజగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ హరీతక్యాః స్మృతం బీజం చక్షుష్యం గురువాతనుత్ ।
పిత్తనాశకరం చైవమునిభిః పరికీర్తితః ॥

కరకబీజము నేత్రములకు హితవుగ, గురుతరముగ, వాతహరముగ, పిత్తనాశకరముగ యుండును.

తైలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ హరీతక్యాః స్మృతం తైలం శీతలం తువరంమథు ।
కటుపథ్యం సర్వరోగ నానాత్వగ్దోష నాశనం ॥

కరక్కాయతైలము శీతలముగ, వగరుగ, మధురముగ, కారముగ, పథ్యకరముగ, సర్వ రోగహరముగ, సమస్తచర్మరోగ నాశకముగ యుండును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ శీతం హరీతకీతైలం కషాయం మధురంకటు ।
సర్వవ్యాధిహరం పథ్యం నానాత్వగ్దోషనాశనం ॥

కరక్కాయతైలము వగరుగ, మధురముగ, కారముగ, సమస్తవ్యాధులను హరించునదిగ, పథ్యకరముగ, సమస్తచర్మదోషములను నాశము చేయునదిగ యుండును.

ద్రావకగుణముఅర్కప్రకాశే.

శ్లో॥ హరీక్యాః శూలకృచ్ఛ్రి కామలానాహ నాశనః ॥

కరక్కాయ ద్రావకము శూలను, మూత్రకృచ్ఛ్రమును, కామెర్లను, కడుపుబ్బరమును నాశము చేయును.

వివరణము.

కరక్కాయలలో చేతకీ విజయాది యేడుభేదములు శాస్త్రమందు చెప్పబడియున్నది. అదిగాక మనదేశమందున దొరకు విజయ కరక్కాయలోను చాలాజాతులు గలవు. ఇప్ప ఆకులకన్న పెద్దఆకులు, గుండ్రని కాయలు కలదిన్ని, లేతకొమ్మల ఆకుపైనుక ప్రక్కను నూగుగలిగి కోలగా నుండు కాయలు గలదిన్ని, చేరేడుమందువలె లేతకొమ్మ పలచనగు లోపటనలుపు వర్ణముగల ఆకులు అన్నిటిలో చిన్నవగు సన్నని కాయలు గలదిన్ని నూగులేనంత లోలుగ ఆకులవంటి ఆకులులేక ఆరెఆకులవలె కొన్ని ఆకులుండి జామకాయవలె ముచ్చికయొద్దలావు, తరువాత సన్నగమెడ అనంతరము జామకాయవలె కాయగల అన్నింటిలో పెద్దదిగాయుండు కాయగలదిన్ని ఇప్పఆకులవంటి మందపు ఆకులు, కొమ్మల రంగులో తక్కిన వానికి భేదముగా కాయలు ఆకారముకూడా భేదముగా నుండునదిన్ని ఆకులకు నూగుగలిగి కాయల ఆకారములోకూడా భేదము గలదియొకటిన్ని ఈఆరు రకముల కరకచెట్లు వాశ్తెరు కొండనందు సీతమ్మ ధారకోటలో గలవు. మరియు సర్వత్రా అరణ్యములలోను గలవు చిన్నగింజ తాటఅక్కములగల పెద్దకాయమంచిది. ఫలప్రధాన మైనది. ఆకింటపూరెలు గుత్తులుగా తెలుపుగా యుండును. మాత్ర ఒకమాసము మొదలు నాలుగుమాసములవరకు మాఘమాసములో పండును గాన అటువైన గ్రహించుట మంచిది.

తాణికాయపేర్లు.

శ్లో॥ విభీతకస్త్రిలింగఃస్యా న్నాక్షః కర్షఫలస్తునః ।
కలిద్రుమో భూతవాస స్తథా కలియుగాలయః ॥



విభీతక, విభీతకి, అక్ష, కర్షఫలం, కలిద్రుమ, భూతవాస, కలియుగాలయ, (తైలఫల, సంవర్త, వాసంత, కలిదృమ, బహేడా, వార్క్ష, కల్ప, ధర్మఘ్న, అనిలఘ్నక, నాషఘ్న, ధర్మకేశీ, కేశక, తుషుర, విభ్యలావక, తిలపుష్ప, శోమఘ్న, కుసుల, పక్షిప్రియ, భూతావాస, తుష, కలి, కలింద, సంవర్త, విభీత, విషఘ్న, తుశక, బహుశీర్య, వృక్షజాత, తిలపుష్పక, సుమూల, సంహార, తుషజాతా, వసంతక ఇవి తాణికాయ సంస్కృతనామములు. హింది — బహేడా. కన్నడము — తో౯ర. అరవము — తానికాయ. Scientific (Terminalia belerica)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ విభీతకః కటుస్తిక్తః కషాయోష్ణః కఫాపహః ।
చక్షుష్యః పలితఘ్నశ్చ విపాకే మధురోలఘుః ॥

తాణికాయ కారముగ, చేదుగ, వగరుగ, వేడిగ, కఫహరముగ, నేత్రములకు హితవుగ, వెంట్రుకల అకాలనెరుపును నివారించునదిగ, మధురపక్వముగ, తేలికగ యుండును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ విభీతకః కటుస్తిక్త స్తువరోష్ణో లఘుఃసరః । పాకేచ మధురో రూక్షశ్చ క్షుష్యః కేశవృద్ధికృత్ ॥ హిమస్పర్శో భేదకశ్చ పలిత స్వరభంగజిత్ । నాసారోగం రక్తదోషం కంఠరోగంచ నేత్రరుక్ ॥ కాసాహృద్రోగ జంతూ నాం నాశకో మునిభిః స్మృతః ॥

తాణికాయ కారముగ, చేదుగ, వగరుగ, వేడిగ, తేలికగ, విరేచనకారిగ, మధురపక్వముగ, రూక్షముగ, నేత్రములకుహితవుగ, వెంట్రుకలను వృద్ధిపరచునదిగ, శీతస్పర్శముగ, భేదముగ యుండును. మరియు అకాలమందు నెరిసిన వెంట్రుకలను, స్వరభంగమును, నాసారోగమును, రక్తదోషమును, కంఠరోగమును, నేత్రరోగమును, దగ్గును, హృద్రోగమును, జంతురోగమును నాశము చేయును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ విభీతకం స్వాదుపాకం కషాయం కఫపిత్తనుత్ ।
ఉష్ణవీర్యం హిమస్పర్శం భేదనం కాసనాశనం ॥
రూక్షం నేత్రహితం కేశ్యం కృమి వైస్వర్యనాశనం ॥

తాణికాయ మధురపక్వముగ, వగరుగ, కఫపిత్తహరముగ, ఉష్ణవీర్యముగ, హిమస్పర్శముగ, విరేచనకారిగ, కాసనాశకరముగ, రూక్షముగ, నేత్రములకు హితవుగ, వెంట్రుకలను వృద్ధిచేయునదిగ యుండును. మరియు కృమిని, స్వరభంగమును నాశముచేయును.

మరియు.

శ్లో॥ విభీతకోలఘుః శీతః పాకేస్వాదుః కఫాస్రజిత్ । కాస హృత్తృష్ణయ కుష్ఠఘ్నః కేశవృద్ధికరః పరః ॥ పరం కేశ్యస్తు తన్మజ్జా నేత్రపుష్పహరోంజనాత్ । నాసారోగ నేత్రరోగ కృమి శ్వాసహరోలఘుః ॥ అక్షవృక్షభవః కల్కశ్విత్రపాండు గదాపహః ॥

తాణికాయ తేలికగ, శీతలముగ, మధురపక్వముగ, వెంట్రుకలను వృద్ధిపరచునదిగ యుండును. మరియు కఫమును, రక్తదోషమును, దగ్గును, తృష్ణను, కుష్ఠును హరించును. తాణికాయ లోనిపప్పు వెంట్రుకలకు అధికహితమైనదిగ, అంజనము వేస్తే కండ్లలోని పువ్వులను హరించునదిగ

యుండును. మరియు వాతారోగమును, నేత్రరోగమును, కృమిని, శుక్లమును, హరించును. తేలికగా యుండును. తానికాయ కల్కము బొల్లిని, పాండురోగమును హరించును.

కల్లుగుణము అష్టాంగహృదయము.

శ్లో॥ నాతితీవ్ర మదాలఘ్వీ పథ్యా వైభీతకీసురా।
వ్రణే పాండ్వామయే కుష్ఠే న చాత్యర్థం విరుధ్యతే॥

తానిచెట్టుకల్లు కొంచెము వగరుగ, కొంచెము మత్తుగ, తేలికగ, పథ్యకరముగ యుండును. మరియు వ్రణరోగి, పాండురోగి, కుష్ఠురోగి, వీరలకు విరుద్ధమైనది కాదు. (అనుకూలమైనది.

పప్పుగుణము భావప్రకాశ.

శ్లో॥ విభీతమజ్జా తృట్ఛర్ది కఫ వాత హరోలఘుః।
కషాయో మదకృచ్చాథ ధాత్రీ మజ్జాపితద్గుణాః॥

తానికాయలోనిపప్పు దాహమును, వాంతిని, కఫమును, వాతమును, హరించును. తేలికయునది. వగరుగలది. మదజనకమైనది. మరియు ఉశిరికాయలలోని పప్పుకూడా యిదేగుణములుగలది.

తైలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ అక్షతైలం స్వాదుశీతం వృష్యం కేశ్యం గురుస్మృతం।
కాంతిప్రదం కఫకరం వాతం పిత్తంచ నాశయేత్॥

తానితైలము మధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, వెంట్రుకలకు హితవుగ, గురుతరముగ కాంతికరముగ, కఫజనకముగ యుండును. మరియు వాతమును పిత్తమును నాశము చేయును.

దాగివకగుణము అర్క ప్రకాశ.

శ్లో॥ విభీతకస్య తృట్ఛర్ది కఫ కాస వినాశనః॥

తానికాయ దాగివకము దాహమును, వాంతిని, కఫమును, దగ్గును, నాశము చేయును.

వివరణము.

తానిచెట్టు చాలాపెద్దవృక్షము. దీని ఆకులు ఇప్పఆకులకన్న కొంచెము చిన్నవిగా యుండును. పూలు చిన్నవిగా గుత్తులుగా పూచి వేలాడుచుండును. కాయలుగుత్తులుగా యుండును. కాయఆకారము పైదిప్పనలవని జాజికాయ లాగుండును. ఈ కాయలు ఫాల్గుణమాసము మొదలు పండు టకారంభించును. చైత్రమాసములో గ్రహించిన బాగుగాపండి సారవంతముగా యుండును. బాగుగా పెరిగిపండిన కాయ ఒకటులను వరకు బలపుండును. వాడుకయందు ఈకాయ పైతోటను పయోగింతు రు. మాత్ర మూడుమాషములు. ఇది త్రిఫలములలో నొకటి. ఇదిసర్వత్రా అరణ్యములలో యుండును. లోనిపప్పు నేత్రముల కుపయోగింతురు.

ఉసిరికాయపేర్లు.

శ్లో॥ ఆమలకీ వయస్థాచ శ్రీఫలా ధాత్రికాతథా।
అమృతాచ శివా శాంతా శీతామృతఫలాతథా॥

ఆమలకీ, వయస్థా, శ్రీఫలా, ధాత్రికా, అమృతా, శివా, శాంతా, శీతా, అమృతఫలా, (వృష్యా, వృత్తఫలా, రోచనీ, పంచరసా, శ్రీఫలీ, అంగా, తిష్యఫలా, కాయస్థా, బహుఫలీ, ధాత్రీ, కర్షఫలా, తిష్యా, ఆమలక, ఫలరస, జాతీఫల, ధాత్రేయీ, ధాత్రీఫలా, ఇవి ఉశిరికాయ సంస్కృత నామములు. హింది — ఆమలా. కన్నడము — నెల్లి. అరవము — నెల్లికాయ. Scientifi (Emblic officinalis)



గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఆమలకం కషాయామ్లం మధురం శిశిరంలఘు।
దాహ పిత్తవమి మేహ శోఫఘ్నంచ రసాయనం॥

మరియు

శ్లో॥ కటుమధుర కషాయం కించిదమ్లం కఫఘ్నం రుచికర మతిశీతం హంతి పిత్తాస్రతాపం। శ్రమవమన విబంధాధ్మాన విష్టంభదోష ప్రశమన మమృతాభం మామలక్యాః ఫలంస్యాత్॥

ఉశిరికాయ వగరుగ, పులుపుగ, మధురముగ, శీతలముగ, తేలికగ, ఆయురారోగ్యములనిచ్చునదిగ యుండును మరియు తాపమును, పిత్తమును, వాంతిని, ప్రమేహమును, వంటును హరించును.

మరియు.

ఉశిరికాయ కారముగ, మధురముగ, వగరుగ, కొంచెము పులుపుగ, కఫహరముగ, రుచికరముగ, అతిశీతలముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, తాపమును, శ్రమను, వాంతిని, మలబద్ధమును, కడుపుబ్బరమును శమింపచేయును. అమృతముతో సమానమైనది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ హరీతకీ సమాధాత్రీ ఫలంకింతు విశేషతః। రక్త పిత్త ప్రమేహఘ్నం పరం వృష్యం రసాయనం॥ హంతివాతం తదమ్లత్వాత్పిత్తం మాధుర్య శైత్యతః॥ కఫం రూక్ష కషాయత్వాత్ఫలం ధాత్ర్యా స్త్రిదోషజిత్॥

ఉసిరికాయ కరక్కాయతో సమానగుణముగలది. విశేషించి రక్తపిత్తమును, ప్రమేహము ను హరించును. ధాతుపృద్ధియందు ఉత్తమమయ్యినది. మరియు పులుపుగలదిగాన వాతమును, మాధుర్యము శీతలముగలదిగాన పిత్తమును, రూక్షత్వమును, వగరుగలదిగాన కఫమును హరించును. గాన ఉసిరికాయ త్రిదోషహరమైనది.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ ఆమలక్యాః ఫలం కించిత్కటుకం స్వాదుతిక్తకం। అమ్లంచ తువరం శీతం జరావ్యాధి వినాశకం॥ వృష్యం కేశ్యం సారకంచహితం చాయుర్వినాశకం। రక్త పిత్తం ప్రమేహంచ విషజ్వా లీవమింతథా। ఆధ్మానం బద్ధవిట్కత్వం శోథం శోషం తృషాంతథా। రక్తస్య వికృతించైవ త్రిదోషంచై వనాశయేత్॥

ఉసిరికాయ కొంచెము కారముగ, మధురముగ, చేదుగ, పులుపుగ, వగరుగ, శీతలముగ, ముదిమి, వ్యాధిని నాశము చేయునదిగ, ధాతువృద్ధిగ, వెంట్రుకలకు హితవుగ, విరోచనకారిగ, హితవుగా యుండును. మరియు అరుచిని, రక్తపిత్తమును, ప్రమేహమును, విషమును, జ్వరమును, రక్తవికారమును, త్రిదోషములను నాశము చేయును.

రెండుఉసిరికాయ గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఆమల కస్యఫలం తదమ్లం తిక్తమమ్లం కటుస్మృతం। మధురం తువరం శైత్యం భగ్న సంధానకారకం॥ ధాతువృద్ధికరం నేత్ర్యం లేపనాత్కాంతి కారకం। పిత్తం కఫం తృషాంఘ్నం మేదోరోగం విషంతథా॥ త్రిదోషం నాశయత్యేనం పూర్వాచార్యైర్నిరూపితం॥

ఎండుఉసిరికాయ చేదుగ, పులుపుగ, కారముగ, మధురముగ, వగరుగ, కంఠ్యకులకు హితవుగ, విరిచిన యెముకలను తోడించునదిగ, ధాతువృద్ధికరముగ, నేత్రములకు హితవుగ, శరీరమునకు బాయుటవలన కాంతిని కలిగించునదిగ యుండును. మరియు పిత్తమును, కఫమును, దాహమును, శ్రమమును, మేహరోగమును, విషమును, త్రిదోషములను నాశముచేయును.

పప్పుగుణము.

శ్లో॥ తన్మజ్జా ప్రవరం ఛర్దీవాత పిత్త జ్వరాపహా।
కషాయా మధురా వృష్యా స్వాస కాస నిబర్హణా॥

ఉసిరికాయలోనిపప్పు వగరుగ, మధురముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు వాంతిని, వాతమును, పిత్తమును, జ్వరమును, శ్వాసను, దగ్గును హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ తస్యయస్య ఫలస్నేహ వీర్యం భవతి యాదృశం।
తస్య తస్యైవ వీర్యేణ మజ్జానా మపిసిద్ధి శేత్॥

ఏచెట్టుయొక్క కాయయందు ఎట్టివీర్యముండునో, ఆకాయలోని పప్పునందు కూడా యట్టివీర్యమే యుండునని గ్రహింపునది.

దీపకగుణముఅర్క-ప్రకాశ.

శ్లో॥ ఆమలక్యా త్రిదోషాస్ర పిత్తమోహం వినాశయేత్॥

ఉసిరికాయదీపకము త్రిదోషములను, రక్తదోషమును, పిత్తమును, మోహమును నాశముచేయును.

వివరణము.

ఉసిరిచెట్టు పెద్దవృక్షము ఆకులు సన్నగా చింతాకులవలె యుండును. పువ్వులు సన్నగా కాడలకెంట పచ్చగా పూయును, కాయలు గుండ్రముగా సన్నని ఆరు రేఖలు గలిగియుండును. ఈ కాయలు ఫాల్గుణ మాసాంతము మొదలు పండుటకారంభించును. చైత్రమాసములో పండి పూర్ణవీర్యము గలిగియుండును. అప్పుడుతెచ్చి యెండించి దాచి సంవత్సరము వాడవచ్చును. ఉపయోగమందు కాయపైచెరడునుపయోగింతురు. మాత్రమూడుమాషములు. ఇదిసర్వత్రా తోటలలోను అరణ్యములలోను కూడాయుండును.

నల్లమిరియములపేర్లు.

శ్లో॥ మరిచం పలితం శ్యామం కోలంవల్లీజ మూషణం॥
యవనేష్టం వృత్తఫలం శాకాంగం ధర్మపత్తనం॥

మరిచ, పలిత, శ్యామా, కోల, వల్లీజ, ఊషణ, యవనేష్ట, వృత్తఫల, శాకాంగ, ధర్మపత్తన, (మరీచ, కటుక, శిరోవృత్తి, వీర, కఫవిరోధి, పలిత, వేణుజ, యవనప్రియ, వెల్లజ, శుద్ధ, కోలక, కృష్ణా, వరిష్ట, వేణుక, కటుక, వార, వృత్త, సర్వహిత, తీక్ష్ణ, మలిన, శ్యామధూమన, ఇవి నల్లమిరియముల సంస్కృతనామములు. హిందీ—కాలీమిరిచ. కన్నడము. మెణసు, అరవము—మిళగు.
Scientific (Fiper nikrem)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ మరిచం కటుతీక్ష్ణోష్ణం లఘు శ్లేష్మవినాశనం।
సమీర కృమి హృద్రోగ హారశ్చ రుచికారకం॥



నల్లమిరియములు కారముగ, చేదుగ, వేడిగ, తేలికగ, దుర్జరముగ యుండును. మరియు కఫమును, వాతమును, కృమిని, హృద్రోగమును హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ మరిచం కటుకం తీక్ష్ణం దీపనం కఫ వాతజిత్।
ఉష్ణం పిత్తకరం రూక్షం శ్వాస శూల కృమీన్హరేత్॥

నల్లమిరియములు కారముగ, తీక్ష్ణముగ, జఠరదీపనముగ, వేడిగ, పిత్తకరముగ, రూక్షముగ యుండును. మరియు కఫమును, వాతమును, శ్వాసను, శూలను, కృమిని హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ మరిచం కటుకం తిక్తం లఘుదోష్ణం రుచిప్రదం। అగ్నిదీప్తికరం తీక్ష్ణమవృ
ష్యం ఛేదిశోషకం॥ రూక్షం పిత్తకరంచైవ కఫవాతం కృమీన్జయేత్।
శ్వాసం కాసంచ హృద్రోగం శూలంచైవవినాశయేత్॥ ప్రమేహం వా
త్యరోగంచ పథ్యం ప్రోక్తం పురాతనైః॥

నల్లమిరియములు కారముగ, చేదుగ, తేలికగ, వేడిగ, రుచిప్రదముగ, జఠరదీపనముగ, తీక్ష్ణముగ, అవృష్యముగ, ఛేదముగ, శోషింపచేయునదిగ, రూక్షముగ, పిత్తకరముగ, పథ్యకరముగ యుండును. మరియు కఫమును, వాతమును, కృమిని, శ్వాసను, దగ్గును, హృద్రోగమును, శూలను, ప్రమేహమును, మొలలను నాశముచేయును.

మరియుసుశృతసంహిత.

శ్లో॥ స్వాదుపాక్యార్ద్రమరీచం గురు శ్లేష్మప్రసేకిచ।
కటూష్ణం లఘుతచ్ఛుష్కమవృష్యం కఫ వాతజిత్॥

పచ్చిమిరియములు మధురపక్వముగ, గురుకరముగ, కఫమును వెడలించునదిగ యుండును. ఎండినమిరియములు కారముగ, వేడిగ, తేలికగ, అవృష్యముగ, కఫహరముగ, వాతనాశకముగ యుండును.

పచ్చిమిరియములగుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ తథార్ద్రం మధురం పాకే నాత్యుష్ణం కటుకంగురు।
కించిత్తీక్ష్ణ గుణం శ్లేష్మ ప్రసేకి స్యా దపిత్తలం॥

పచ్చిమిరియములు మధురపక్వముగ, కొంచెమువేడిగ, కారముగ, గురుకరముగ, కొంచెముతీక్ష్ణముగ, కఫమును వెడలించునదిగ, పిత్తము చేయకుండునదిగ యుండును.

దీపకగుణము అర్క-ప్రకాశ.

శ్లో॥ మరీచకః శ్వాస కృమీన్హరేత్ సర్వాంగ దానవి॥

మిరియముల దీపకము శ్వాసను, కృమిని, శరీర సంబంధమగు సమస్త వ్యాధులను హరించును.

తెల్లమిరియముల పేర్లు

శ్లో॥ సితమరీ చంతు సితాఖ్యం సితవల్లీజంచ బాలకం బహులం।
ధవలం చంద్రకమేతన్మ్న నినామ గుణాధికంచ నక్షత్రకరం॥

సితమరీచ, సితాఖ్య, సితవల్లీజ, బాలక, బహుల, ధవల, చంద్రక, మునినామ, గుణాధిక,

చక్షుష్యా. (శిరోస్థ, పాలక. ఇవి తెల్లమిరియముల సంస్కృతనామములు. హిందీ — సఫేదుమిరిచ. కన్నడము — బిళియమెణసు. అరవము — వెళ్లయమిళగు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కటూష్ణం శ్వేతమరిచం విషఘ్నం భూతనాశనం।
అవృష్యం దృష్టిరోగఘ్నం యుక్తంచైవ రసాయనం॥

తెల్లమిరియములు కారముగ, వేడిగ, విషహరముగ, భూతనాశముగ, అవృష్యముగ, దృష్టిరోగహరముగ, యుక్తముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ యుండును.

మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ నాత్యుష్ణం నాతిశీతంచ వీర్యతో మరిచం సితం।
గుణవన్మరిచేభ్యశ్చ చక్షుష్యంచ విశేషతః॥

తెల్లమిరియములు వీర్యమందు ఎక్కువ వేడిగాని, ఎక్కువ శీతలముగాగాని యుండవు మిరియములన్నింటిలో అధికగుణముగలది. విశేషించి నేత్రములకు హితమైనవి.

లక్షణము.

మిరియములు లతజాతివి, ఇది కృషి క్రియమువలన పెరుగును. మిరియపుతీగ మొక్కను నాటినట్లు మొదటను పాతి చెట్టుకు పాకించెదరు. మూడు సంవత్సరములకు ఫలించును. దీనికాయలు పచ్చిగనుండునప్పుడు ఆకుపచ్చగాయుండి పండిన యెరుపురంగుగలుగును. వానిని యెండించిన నలుపు వర్ణమేర్పడును. తూర్పు దేశమందునను, దక్షిణ మలబారునందును, మిరియములు యుత్పత్తియగుచున్నవి. దక్షిణదేశపు మిరియములు యెక్కువ కారముగలిగి గుణకరమైనవిగా యుండును. దీని ఆకులు నాగవల్లివలె తమలపాకుల ఆకారముగా యుండును. ఇది ఫలప్రధానమైనది. దీని ప్రతినిధి పిప్పళ్లు, దీనిదర్పనాశకము పటికబెల్లము, నెయ్యి, బియ్యము, మాత్ర ఒకరతి మొదలు మాషపర్యంతము.

తెల్లమిరియములు వేరు లేవు.

పిప్పళ్ల పేర్లు.

శ్లో॥ పిప్పలీ కృకరా శౌండీ చపలా మాగధీకణా।
కటుబీజాచ కోరంగీ వైదేహీ తిక్తతండులా॥

పిప్పలీ, కృకరా, శౌండీ, చపలా, మాగధీ, కణా, కటుబీజా, కోరంగీ, వైదేహీ, తిక్తతండులా, (శ్యామా, దంతఫలా, కృష్ణా, కోలా, నాగకోశభవా, ఊషణా, ఉపకుల్యా, మృత్యాశ్వా, తీక్ష్ణతండులా, చంచలా, కోల్యా, ఉష్ణా, కటీ, మాగధా, కృకలా, మాతృక్రతండులా, దంతకేశ, ఇవి పిప్పలి సంస్కృతనామములు. హిందీ — పీపల. కన్నడము — హిప్పలి. అరవము — తిప్పిలి. Scientific (Peper longum)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పిప్పలీ జ్వరహావృష్యా స్నిగ్ధోష్ణా కటుతిక్తకా।
దీపనీమారుత శ్వాస కాసశ్లేష్మ క్షయాపహా॥

పిప్పళ్ళు జ్వరహరముగ, ధాతువృద్ధిగ, స్నిగ్ధముగ, వేడిగ, కారముగ, చేదుగ, జఠరదీపనముగ యుండును. మరియు వాతమును, శ్వాసను, దగ్గును, కఫమును, క్షయను హరించును.



మరియు భావప్రకాశ.

శ్లో॥ పిప్పలీ దీపనీవృష్యా స్వాదుపాకా రసాయనీ। అనుష్ణా కటుకా స్నిగ్ధా వాత శ్లేష్మ హరీలఘుః॥ పిప్పలీ రేచనీహంతి శ్వాసకాసో దరజ్వరాన్। కుష్ఠ ప్రమేహ గుల్మార్శః ప్లీహశూలామ మారుతాన్॥

పిప్పళ్ళు జఠరదీపనముగ, ధాతువృద్ధిగ, మధురవిపాకముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, అధిక వేడిలేనిదిగ, కారముగ, స్నిగ్ధకారిగ, తేలికగ, విరేచనకారిగ యుండును. మరియు వాతమును, కఫమును, శ్వాసను, దగ్గును, ఉదరవ్యాధిని, జ్వరమును, కుష్ఠును, ప్రమేహమును, గుల్మమును, మొలలను, ప్లీహరోగమును, శూలను, ఆమమును, వాతవ్యాధిని హరించును.

పచ్చిపిప్పళ్ల గుణము భావప్రకాశ.

శ్లో॥ ఆర్ద్రాకఫప్రదా స్నిగ్ధా శీతలా మధురాగురుః।
పిత్తప్రశమనీసాతు శుష్కాపిత్తప్రకోపిణీ॥

పచ్చిపిప్పళ్ళు కఫప్రదముగ, స్నిగ్ధముగ, శీతలముగ, మధురముగ, గురుతరముగ, పిత్తశమనముగ యుండును, ఎండినపిప్పళ్ళు పిత్తప్రకోపనము చేయును.

మధుమిశ్రపిప్పలిగుణము భావప్రకాశ.

శ్లో॥ పిప్పలీమధుసంయుక్తా మేదః కఫవినాశినీ।
శ్వాసకాస జ్వరహరా వృష్యామేధ్యాగ్ని వర్ధనీ॥

తేనెను కలిపి పుచ్చుకొనిన పిప్పళ్ళు. ధాతువృద్ధిగ, మేధాకరముగ, జఠరదీపనముగ యుండును. మరియు కొవ్వును, కఫమును, శ్వాసను, దగ్గును, జ్వరమును హరించును.

గుడమిశ్రితపిప్పలిగుణము భావప్రకాశ.

శ్లో॥ జీర్ణజ్వరేగ్నిమాంద్యేచ శస్యతే గుడపిప్పలీ।
కాసాజీర్ణా రుచిశ్వాస హృత్పాండు కృమిరోగనుత్॥
ద్విగుణః పిప్పలీచూర్ణాద్గుడోత్ర భిషజామతః॥

బెల్లమును చేర్చి సేవించిన పిప్పళ్ళు జీర్ణజ్వరమును, అగ్నిమాంద్యమును, దగ్గును, అజీర్ణమును, అరుచిని, శ్వాసను, పాండురోగమును, కృమిరోగమును హరించును. పిప్పలిచూర్ణమునకు రెట్టింపు (అనగా) పిప్పలి చూర్ణమొకభాగము, బెల్లము రెండుభాగములు, చేర్చి పుచ్చుకొనుట మంచిదని వైద్యుల యభిప్రాయము.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ పిప్పల్యాః శ్వాసకాసామ వాతార్శో జ్వరశూలనుత్॥

పిప్పళ్ళద్రావకము శ్వాసను, దగ్గును, ఆమమును, వాతమును, మొలలను, జ్వరమును, శూలను హరించును.

పిప్పలిమూలము పేర్లు.

శ్లో॥ మూలంతు పిప్పలీమూలం గ్రంథికం చటకాశిరః।
కణామూలం కోలమూలం చటికా సర్వగ్రంథికం॥

మూల, పిప్పలీమూల, గ్రంథిక, చటకాశిర, కణామూల, కోలమూల, చటికా, సర్వగ్రంథికా, (ఊషణ, కటుగ్రంథి, కటుమూల, కటూషణ, చక్రాశిర, విమూషా, రోగసంభవ, సుగ్రం

గ్రంథిల, రూక్ష, మాగధాజటా, షడ్గ్రంథి, కృష్ణమూల, అంఘ్రిగ్రంథిక, శౌండిక, చపలామూల, మాగధా, మాగధీజటా, గ్రంథిక, శిర, సుగంధి, భూమణి, ఇవి పిప్పలీమూల సంస్కృతనామములు. హిందీ — పీపరామూల. కన్నడము — హిప్పలీయబేరు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కటూష్ణం పిప్పలీమూలం శ్లేష్మక్రిమి వినాశనం।
దీపనం వాత రోగఘ్నం రోచనం పిత్తకోపనం॥

పిప్పలీమూలము కారముగ, వేడిగ, శ్లేష్మహరముగ, క్రిమినాశకముగ, జఠరదీపనముగ, వాతరోగ నివారకముగ, నోటికి రుచికరమునదిగ, పిత్తప్రకోపనముగ యుండును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ దీపనం పిప్పలీమూలం కటూష్ణం పాచనంలఘు।
రూక్షంపిత్త కరంభేది కఫవాతో దరాపహం॥
అనాహప్లీహ గుల్మఘ్నం కృమిశ్వాస క్షయాపహం॥

పిప్పలీ మూలము జఠరదీపనముగ, కారముగ, వేడిగ, జీర్ణముచేయునదిగ, తేలికగ, రూక్షముగ, పిత్తప్రదముగ, విరేచనకారిగ యుండును. మరియు కఫమును, వాతమును, ఉదరమును, కడుపుబ్బరమును, ప్లీహమును, గుల్మమును, కృమిని, శ్వాసను, క్షయను హరించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ భేదనం పిప్పలీమూలం దీపనం కఫనాశనం॥

పిప్పలీమూలము విరేచనకారిగ, జఠరదీపనముగ, కఫనాశకముగ యుండును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ భేదనం పిప్పలీమూలం కాసామ శూలనాశనం।
పిత్తప్రకోపి తీక్ష్ణోష్ణం రూక్షం పాచన రోచనం।

పిప్పలీమూలము విరేచనకారిగ, పిత్తప్రకోపనముగ, తీక్ష్ణముగ, వేడిగ, రూక్షముగ, జీర్ణముచేయునదిగ, రోచనముగ యుండును. మరియు దగ్గును, ఆమమును, శూలను నాశముచేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ గ్రంథికస్య ప్లీహగుల్మ కఫవాత హరః పరః॥

పిప్పలిమూల ద్రావకము ప్లీహరోగమును, గుల్మమును, కఫమును, వాతమును హరించుట యందుత్తమమైనది.

లక్షణము.

పిప్పలిలతజాతి దీని ఆకులు తమలపాకు ఆకువలె కోమలముగా యుండును. దీని వేరును పిప్పలిమూలము, పిప్పలిమోడి యనియెదరు. పిప్పళ్ళు పిప్పలితీగను కాచుకాయలు అయియున్నవి. దీనిలో చిన్న పెద్ద భేదములచేతను రెండువిధములుగా యుండును. చిన్నపిప్పళ్ళు శ్రేష్ఠమైనవి. ఇవి మాలవదేశములలో విశేషముగా యుండును. పిప్పళ్ళు దప్పినాశకము గుణకారిపుష్పము. దీనిప్రతినిధి నల్లమిరియములు, మరియు శొంఠి, మాత్ర నాల్గును తగులు మొదలు మాడుపర్యంతము. ఇవి పచారి దుకాణములందు సర్వత్రా విక్రయించబడును. పాతది శ్రేష్ఠము.



గజపిప్పళ్ళపేర్లు.

శ్లో॥ గజోపణా చవ్యఫలా చవ్యజా గజపిప్పలీ।
శ్రేయసీ ధిగ్రవైదేహీ దీర్ఘగ్రంథిశ్చతైజసీ॥

గజోపణా, చవ్యఫలా, చవ్యజా, గజపిప్పలీ, శ్రేయసీ, ధిగ్రవైదేహీ, దీర్ఘగ్రంథి, తేజసీ, (వస్తురీ, స్థూలవైదేహీ, కపివల్లీ, కోలవల్లీ, వశిరా, గజకృష్ణా, కరిపిప్పలీ, ఇభకణా, కపివల్లీ, కపిల్లికా, కపివల్లికా, గజాహ్వా, ఇభోపణా, కుంజరపిప్పలీ, హస్తిమాగధా, నాగకణా, దవికాఫల. ఇవి గజపిప్పలి సంస్కృతనామములు. హిందీ — గజపీపల. కన్నడము — గజహిప్పలి. అరవము — అనైతిప్పలి. Scientich (Pothos offriciualis)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ గజోపణా కటూష్ణాద రక్షఃశ్లేష్మ మల విశోషణీ।
బలాసవాత హంత్రీ చ స్తన్య వర్ణ వివర్ధనీ॥

గజపిప్పళ్ళు కారముగ, వేడిగ, రూక్షముగ, మలమును శోషింపచేయునదిగ, స్తన్యవృద్ధిగ, శరీరకాంతిజనకముగ యుండును. మరియు కఫమును, వాతమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ గజకృష్ణా కటుర్వాత శ్లేష్మమ్మాద్వహ్ని వర్ధినీ।
ఉష్ణా నిహంత్యతీసారం శ్వాస కంఠామయక్రిమీన్॥

గజపిప్పళ్ళు కారముగ, వాతశ్లేష్మహరముగ, జఠరదీపనముగ, వేడిగ యుండును. మరియు అతిసారమును, శ్వాసను, కంఠసంబంధరోగములను, క్రిమిని నివారణచేయును.

మరియుధన్వంతరినిఘంటు.

శ్లో॥ గజపిప్పలికా స్వాదుకటూష్ణాచ ప్రకీర్తితా। బలాసం హంతివాతంచ సారుజంతుజయప్రదా॥ తథైవ నేత్రరోగఘ్నీ వృష్యా దీపనమాంద్యజిత్।
కాస శ్వాస ప్రశమనీ ఆమవాతానిలాం జయేత్॥

గజపిప్పళ్ళు స్వాదిష్టముగ, కారముగ, వేడిగ, ధాతువృద్ధిగ, జఠరదీపనముగ యుండును. మరియు కఫమును, జంతువాతమును, నేత్రరోగమును, అగ్నిమాంద్యమును, దగ్గును, శ్వాసను, ఆమవాతమును, వాతమును జయించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ అర్కస్తు గజపిప్పల్యా వాతశ్లేష్మాగ్నిమాంద్యజిత్॥

గజపిప్పళ్ళద్రావకము వాతమును, కఫమును, అగ్నిమాంద్యమును హరించును.

చవ్యముపేర్లు.

శ్లో॥ చవ్యకం చవికాచవ్యం వశిరోగంధనాకులీ।
వల్లీచ కోలవల్లీచ కోలం కటుభిదుత్కటం॥

చవ్యక, చవికా, చవ్య, వశిర, గంధనాకులీ, వల్లీ, కోలవల్లీ, కోల, కటుభిదుత్కట (తీక్ష్ణా, కరిణికా, వల్లీ, కృకర, చవణ, ఉచ్ఛిష్ట, కోలవల్లికా, పురందర, తేజోవతి, నాకులీ, ఊషణా, చవ్యకరణిక, పటుభిదుత్కట, కటుకా, కటుపాకినీ, పావక, కోపకర, కుటుమ ష్టక ఇవి చవ్య సంస్కృత

నామములు. హిందీ — చవ్య. కన్నడము — చవ్య, కాడమెణసి, కట్టుగవచు. Scientifice (Piper chaba)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ చవ్యం స్యాదుష్ణకటుకం లఘురోచనదీపనం।
జంతూదరికాపహం కాస శ్వాస శూలార్తికృంతనం॥

చవ్యము స్వాదిష్టముగ, కారముగ, తేలికగ, రోచనముగ, జఠరదీపనముగ యుండును. మరియు కృమిని యుదరికమును, దగ్గను, శ్వాసను, శూలబాధను, నివర్తి చేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కణామూలగుణం చవ్యం విశేషాద్గుదజాపహం॥

చవ్యమునకు పిప్పలీ మూలమునకు గల గుణములు గలవు. విశేషించి గుదరోగములను నివారణచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ చవికం కటుకం చోష్ణం రుచ్యం చాగ్నిప్రదీపనం। లఘూక్తం చ కృమి శ్వాస కాస వాత కఫాపహం॥ జ్వరార్శః శూలశమన మృషిభిః పరికీర్తితం। అన్యే గుణాస్తు విజ్ఞేయాం పిప్పలీ మూలవన్నరైః॥

చవ్యము కారముగ, వేడిగ, రుచికరముగ, జఠరదీపనముగ, తేలికగ యుండును. మరియు కృమిని, శ్వాసను, దగ్గను, వాతమును, జ్వరమును, మొలలను, శూలను, శమింపజేయును. మరియు తక్కిన గుణములు, పిప్పలీ మూలగుణములకు సమానముగా నుండునది.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ చవ్యం కటూష్ణం విశదం కఫ హృద్రోగ శూలజిత్।
కఫోదరికహారం వాతకోపాప శమనం తథా॥
అగ్నిమాంద్యాతిసారఘ్నం పాండుశ్వయథు నాశనం॥

చవ్యము కారముగ, వేడిగ, విశదముగ యుండును. మరియు దగ్గును, హృద్రోగమును, శూలను, కఫోదరికమును, వాతప్రకోపమును, అగ్నిమాంద్యమును, అతిసారమును, పాండురోగమును, వాపును, నాశముచేయును.

మరియు అష్టాంగహృదయము.

శ్లో॥ స్థౌల్యాగ్ని సదనశ్వాస కాస శ్లీపదపీనసాన్।
చవికా పిప్పలీమూలం మరీచాల్పాంతరం గుణైః॥

చవ్యము పిప్పలిమూలము రెండును, స్థౌల్యమును, అగ్నిమాంద్యమును, శ్వాసను, దగ్గును, బోదకాలిని, పీనసము హరించును. మరియు మిరియముల కన్నను అల్పగుణముగలవి.

పుష్పగుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ చవ్యపుష్పం గరంశ్వాస కాస క్షయవినాశనం॥

చవ్యపుష్పము విషమును, శ్వాసను, దగ్గను, క్షయను నాశము చేయును.

ఫలికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ చవ్యార్కోత్యంతరుచికృ ద్విశేషాద్గుదజాపహం॥



చవ్యదారికము అమితరుచిగలది, విశేషించి గుదరోగములను హరించునట్టిదైయున్నది.

లక్షణము.

గజపిప్పలి తీగజాతిచెట్టు. ఆకులు తమలపాకుల ఆకారముగలిగి చిన్నవిగా కోమలముగా, పలచనగా యుండును. దీని కాయలే గజపిప్పళ్లనబడును. మాత్ర అరతులం.

చవ్యము ఈగజపిప్పలి వరుసకు కొమ్మచెక్కయై యున్నది. కొన్ని గ్రంథములలో గజపిప్పలినిను చవ్యముక్రింద నుపయోగించుచున్నారు. చవ్యమాత్ర ఒకమాసము మొదలు మూడు మాసముల పర్యంతము.

వనపిప్పలి పేర్లు.

శ్లో॥ వనాదిపిప్పల్యభిధానయుక్తం నామాన్యాని పిప్పల్యభిధాసమేతత్।
క్షుద్రాదిపిప్పల్యభిధానయోగ్యం వనాభిధా పూర్వకణాభిధానం॥

వనపిప్పలి, మాత్స్యపిప్పలి, క్షుద్రపిప్పలి, వనకణ ఇవి వనపిప్పళ్ల సంస్కృతనామములు.
హిందీ — జంగలీపిప్పలి. కన్నడము — కాడిపిప్పలి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వనపిప్పలికా చోష్ణా తీక్ష్ణారుచ్యాగ్నిదీపనీ।
అమూల్యాపి గుణాఢ్యాతు శిష్యాన్నల్పగుణాస్మృతా॥

వనపిప్పలి వేడిగ, తీక్ష్ణముగ, రుచికరముగ, జఠరదీపనముగ యుండును. పచ్చిపిప్పలి అధిక గుణముగలది. ఇందువనపిప్పలి అల్పగుణము గలది.

సింహళపిప్పలి పేర్లు.

శ్లో॥ సైంహళీ సర్వదండా చ సర్వాంగీ బ్రహ్మభూమిజా। పార్వతీ శైలజా తామ్రా లంబబీజా తథోత్కటా॥ అద్రిజా సింహళస్థా చ లంబదంతా చ జీవలా, జీవలీ జీవనేత్రా చ కురలీ షోడశాహ్వయా॥

సైంహళీ, సర్వదండా, సర్వాంగి, బ్రహ్మభూమిజా, పార్వతీ, శైలజా, తామ్ర, లంబబీజా, ఉత్కటా, అద్రిజా, సింహళస్థా, లంబదంతా, జీవలా, జీవలీ, జీవనేత్ర, కురలీ ఇవి సింహళపిప్పలి సంస్కృతనామములు. హిందీ సింహలపీపల. కన్నడము — సైంహలపిప్పలి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ సైంహళీ కటురుష్ణా చ జంతుఘ్నీ దీపనీపరా।
కఫశ్వాస సమీరార్తి శమనీ కోష్ఠశోధనీ॥

సింహళపిప్పలి కారముగ, వేడిగ, జంతుహరముగ, జఠరదీపనముగ, కోష్ఠమును శోధించునదిగ యుండును మరియు కఫమును, శ్వాసను, వాతమును శమింపజేయును.

మర్కటపిప్పలిగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ మర్కటీ పిప్పలీ తిక్తా తువరా సరసాస్మృతా॥
మూత్రకృచ్ఛ్రాశ్మరీ యోనిశూల విస్ఫోట కాంజయేత్॥

మర్కటపిప్పలి చేదుగ, వగరుగ, స్వాదురసముగ యుండును. మరియు మూత్రకృచ్ఛ్రమును, శిలామేహమును, యోనిశూలను, విస్ఫోటకములను హరించును.

సోపుపేర్లు.

శ్లో॥ మధురికా మిశ్రేయాచ శాలపర్ణీ మిసి స్తథా।
శాలపత్రీ సుపుష్పాచ శాలీనా వనజాదసా॥

మధురికా, మిశ్రేయా, శాలపర్ణి, మిసి, శాలపత్రీ, సుపుష్పా, శాలీన, వనజా, (శాకయా, శీతశివా, అవాక్పుష్పీ, ఛత్రా, సంహితపుష్పికా, సురసా, పవ్యా, మధురీ, సితా, మాధ్వీ, తాపప్రియా, గంధాఢ్య, ఘోషవతీ, సుగంధా, తృషాహరా, సుపుష్పికా, శతప్రసూన, ప్రపుష్యా, పుణ్యోసా, పోతికా, అహిచ్ఛత్రా, మాధవి, కాంవి, సంఘాతపత్రికా, మాంగల్యా, శతపత్రికా, సప్తపుష్పా, భూతిపుష్పా, కన్యా, బలకారీ, మాగధ్యా ఇవి సోపు సంస్కృతనామములు. హిందీ — సౌంఫ్. కన్నడము — కాసప్పసిగె. అరవము — సోహికిర. Scientific (Faenicnlum vnlgave)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మిశ్రేయా మధురా స్నిగ్ధా కటుః కఫహరాపరా।
వాతపిత్తోత్థ దోషఘ్నీ ప్లీహ జంతు వినాశనీ॥

సోపు మధురముగ, స్నిగ్ధముగ, కారముగ యుండును. మరియు కఫమును, వాతజనిత దోషములను, పిత్తజనిత దోషములను, ప్లీహను. జంతువాతమును నాశము చేయును.

మరియు వైద్యనిఘంటు.

శ్లో॥ మధురీ కటుకా పాకే స్త్రీణాం గర్భప్రదాపరా। తిక్తా కట్వీచ మధురా వృష్యా బాగ్ని ప్రదీపనీ॥ వాతం జ్వరంచ శూలంచ దాహం నేత్రరుజంత్వ షాం। వ్రణం వాంతి మతీసారమామం నైవవినాశయేత్॥

సోపుగింజలు కటువిపాకముగ, స్త్రీలకు గర్భకారిణిగ, విరేచనకారిగ, చేదుగ, కారముగ, మధురముగ, ధాతువృద్ధిగ, జఠరదీపనముగ యుండును. మరియు వాతమును, జ్వరమును, శూలను, తాపమును, నేత్రరోగమును, దాహమును, వ్రణమును, వాంతిని, అతిసారమును, ఆమమును నాశము చేయును.

మరియుమదనపాలనిఘంటు.

శ్లో॥ మిశ్రేయా దీపనీ హృద్యా బద్ధ విట్కృమి శుక్రనుత్।
రూక్షోష్ణా తర్పణం కాసవమిశ్లేష్మానిలాన్ జయేత్॥

సోపువిత్తు జఠరదీపనముగ, మనఃప్రియముగ యుండును. మరియు మలబద్ధమును, కృమిని, శుక్లమును హరించును.

సోపు రూక్షముగ, వేడిగయుండును. మరియు దగ్గును, వాంతిని, కఫమును, వాతమును, జయించును.

మరియురాజవల్లభనిఘంటు.

శ్లో॥ మధురీ రోచనీ వృష్యా దాహ రక్తపిత్తనాశినీ॥

సోపు రోచనముగ, ధాతువృద్ధిగయుండును. మరియు తాపమును, రక్తపిత్తమును నాశముచేయును.

దానికగుణములర్కప్రకాశ.

శ్లో॥ మిశ్రేయా వహ్నిమాంద్య యోనిశూల కృమీన్ హరేత్॥

సోపుదానికము అగ్నిమాంద్యమును, యోనిశూలను, కృమిని హరించును,



మరియు వికారతిమిరభాస్కర.

శ్లో॥ తర్జులం శీతలం రుచ్యం కటుక్తిపసాభాదం।
మధురం తృష్ణ వ్యాధ్యాంతి పిత్తం దాహంచ నాశయేత్॥

సోపుదానికము శీతలముగ, రుచికరముగ, కారముగ, జఠరదీపనముగ, తీక్ష్ణముగ, మధురముగ యుండును. మరియు దాహమును, వాంతిని, పిత్తమును, తాపమును నాశము చేయును.

లక్షణము.

సోపు సబ్బసంపు ఆకారముగానే యుండును. ఆకులు సదాప ఆకులవలె సన్నవిగిల్లిగా యుండును. కొమ్మలందునను పూగాల శైలములవలె తీలమువేర్పడును. సోపుగింజలు అంగడులయందును సర్వత్రా విక్రయించబడును. బీజప్రధానమైనది. మాత్ర ఒకమాసము మొదలు నాల్గుమాసములపర్యంతము.

మెంతులపేర్లు.

శ్లో॥ మేథికా చంద్రికా మేథీ మిశ్రబీజాచ కైరవీ।
దీపనీ కుంచికా మేధా గంధబీజాచ వల్లరీ॥

మేథికా, చంద్రికా, మేథీ, మిశ్రబీజా, కైరవి, దీపని, కుంచికా, మేధా, గంధబీజా, గంధవల్లరీ, (మేథిని, బహుపత్రికా, వేధని, జ్యోతిర్గంధఫలా, మిశ్రపుష్పా, బహుపర్ణి, జ్యోతి, గంధఫలా, మంథా, మునీంద్రికా, మునిసుధా, వక్త్రికా, శేలు, ఇవి మెంతుల సంస్కృతనామములు. హిందీ — మేథీ. కన్నడము — మేథసు. అరవము — వెంతియం. Scientich (Trigonella faenumgracum).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మేథికా కటురుష్ణాచ రక్తపిత్త ప్రకోపనీ।
అరోచకహరాదీప్తికరా వాతఘ్నదీపనీ॥

మెంతులు కారముగ, వేడిగ, రక్తపిత్త ప్రకోపనముగ, అరుచిహరముగ, జఠరదీపనముగ, వాతహరముగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ మేథికా వాతశమనీ శ్లేష్మఘ్నీ జ్వరనాశినీ।
తతః స్వల్పగుణాబల్యా వాజినాం సాతుపూజితా॥

మెంతులు వాతశమనముగ, కఫహరముగ, జ్వరనాశముగ యుండును. ఆసవిమెంతులు మెంతులకన్న స్వల్పగుణముగలవి. మరియు బలకరముగ, గుఱ్ఱములకు హితకరముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మేథికా కటుకాచోష్ణా రక్తపిత్త ప్రకోపనీ। దీపనీచ రస్యేతిక్తా మలావష్టంభకా లఘుః॥ రూక్షాహృద్యా బలకరీ జ్వరారోచకవాంతిహా। వాతరక్తం కఫంకాసం వాతమర్శం కృమీన్ క్షయం॥ శుక్రంచ నాశయేత్యేషా పోక్తాపూర్వచికిత్సకైః॥

మెంతులు కారముగ, వేడిగ, రక్తపిత్త ప్రకోపనముగ, జఠరదీపనముగ, చేదురసముగ, మలబద్ధముగ, తేలికగ, రూక్షముగ, మనఃప్రియముగ, బలకరముగ యుండును. మరియు జ్వరమును

అరుచిని, వాంతిని, వాతరక్తమును, కఫమును, వ్రణమును, వాతమును, మూలలను, కృమిని, క్షయము, శుక్లమును నాశముచేయును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ మేథికా వాతశమనీ చేకా వాతలామతా ॥

మెంతులు వాతమును హరించును. అడవిమెంతులు వాతమును కలిగించును.

అనుపానగుణము భావప్రకాశ.

శ్లో॥ మేథికా పత్రశాకాతు తిక్తావాత హరామతా।
రుచికృద్దీపనీయాచ కించిత్పిత్త ప్రకోపనీ।

మెంతిఆకుకూర చేదుగ, వాతహరముగ, రుచికరముగ, జఠరదీపనముగ, కొంచము పిత్తప్రకోపనముగ యుండును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ మేథికాయాః శ్లేష్మవాత జ్వరామ కఫనాశనః॥

మెంతులద్రావకము కఫవాతమును, జ్వరమును, ఆమమును, కఫమును నాశముచేయును.

అడవిమెంతులద్రావకము అర్కప్రకాశ.

శ్లో॥ వనమేథ్యాః సర్వరోగాన్ హరేత్కుంజర వాజినాం॥

అడవిమెంతుల ద్రావకము ఏనుగులయొక్క, గుఱ్ఱములయొక్క, సమస్త రోగములనుహరించును.

వివరణము.

మెంతిచెట్టు మూపజాది ఆకులు గుండ్రముగా కొంచము కోలగాయుండును. దీనికి తెలగా పచ్చని పూలుపూచి కాయలుకాచును. ఆకాయలలో పచ్చని గింజలుండును. వానిని మెంతులనియెదరు. కూరల తిరగమోతలలో వేయుదురు. మెంతిఆకుకూరను కూరకుపయోగించెదరు. ఇవి సర్వత్రా వని పెంచెదరు.

ఆడాలపేర్లు.

శ్లో॥ చంద్రికా చర్మహంత్రీచ పశుమేహనకారికా।
నందినీ కారవీ భద్రా వాసపుష్పా సువాసరా॥

చంద్రికా, చర్మహంత్రీ, పశుమేహనకారికా, నందినీ, కారవీ, భద్రా, వాసపుష్పా, సువాసరా, (చంద్రశూర, అకాలికా, రక్తరాజీ, సిద్ధిప్రయోజనా, కాలమేషీ, దరకృష్ణా, దీర్ఘబీజా, అహాలిమ, ఇవి ఆడాల సంస్కృతనామములు. హింది — హాలో. Scientific (Lepidium sateirnu).

గుణము భావప్రకాశ.

శ్లో॥ చంద్రసూరం హితంహిక్కా వాతశ్లేష్మా తిసారిణాం।
అసృగ్వాత గదద్వేషి బలపుష్టి వివర్ధనం॥

ఆడాలు ఎక్కిళ్ళకు, వాతమునకు, శ్లేష్మమునకు, అతిసారమునకు, హితమైనవి. మరియు రక్తరోగ, వాతరోగములను హరించునవి. బలమును, పుష్టిని వృద్ధిచేయునవి.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ దరకృష్ణో వాతశూల గుల్మఘ్నః స్తన్యపుష్టికృత్॥
బల్యోవాజీకరః పానా శ్లేష్మోచ్ఛోణిత శూలయుత్॥



ఆడాలు వాతమును, శూలను, గుల్మమును హరించును. పాలను వృద్ధిచేయును. బలమును, కలిగించును. శుక్లమును వృద్ధిపరచును. నీటితోనూరి కడుపులోనికి పుచ్చుకొనినను పైన పట్టువేసినను రక్తదోషమును, శూలను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అహాలిమం మరంచోష్ణం తిక్తంత్వగ్దోష నాశనం।
వాతం గుల్మం నాశయతి శ్వేతంప్రోక్తం చికిత్సకైః॥

ఆడాలు వేడిగ, చేదుగ యుండును. మరియు చర్మదోషమును, వాతమును, గుల్మమును నాశముచేయును.

మరియు వైద్యనిఘంటు.

శ్లో॥ అభిఘాతరుజం హంతి సమగ్ధో దరకృష్ణకః।
త్వగ్దోషాన్వాతరోగాంశ్చ నేత్రరోగా న్సకోపితాః॥

పాలతోచేర్చి పుచ్చుకొనినఆడాలు అభిఘాతరోగములను, చర్మదోషమును, వాతరోగమును, నేత్రరోగములను, రక్తవికారమును నివర్తిచేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ చంద్రసూరస్య హిక్కాసృగ్వాత తత్పుష్టి వర్ధనః॥

ఆడాలద్రావకము ఎక్కిళ్ళను, రక్తదోషమును, వాతమును హరించును. పుష్టిని కలిగించును.

లక్షణము.

ఆడాలచెట్టు ఆవాలచెట్టు ఆకారముగాయుండి నీలవర్ణపుపూలు పూచి సన్నని కాయలు కాచును. బీజములు సన్నగ, గోధుమరంగుగ యుండును. ఆడాలు బజారు దుకాణములలో సర్వత్రా దొరకును.

వాముపేర్లు.

శ్లో॥ యవానీ దీప్యకోదీప్య యవసాహ్వో యవాగ్రజః।
దీపనీ చోగ్రగంధాచ శూలహంత్రీ యవానికా॥

యవానీ, దీప్యక, దీప్య, యవసాహ్వ, యవాగ్రజః దీపనీ, ఉగ్రగంధా, శూలహంత్రీ యవానికా, (వాతారి, భూకదంబక, యవజ, దీపనీయ, ఉగ్ర, తీవ్రగంధా, బ్రహ్మదర్భా, భూమిక, కారవీ, అగ్నిగంధా, అగ్నివర్ధనీ, యవాన, హృద్యా, బ్రహ్మదర్భాహ్వయ, యవాహ్వా, క్షేత్రయమానీ, ఇవి వాము సంస్కృతనామములు. హింది — అజవాయిన్, అజమాన, కన్నడము, — ఓందు, ఓడ, అరవము — ఓమన, ఓమ. Scientific (Carum Copticum)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ యవానీ కటుతిక్తోష్ణా వాతార్శః శ్లేష్మనాశనీ।
శూలాధ్మాన క్రిమిచ్ఛర్దీ మర్దనీ దీపనీపరా॥

వాము కారముగ, చేదుగ, వేడిగ, జఠరదీపన మందుత్తమమయినదిగ యుండును. మరియు వాతమును, మొలలను, కఫమును, శూలను, కడుపుఉబ్బరమును, క్రిమిని, వాంతిని పోగొట్టును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ యవానీ పాచనీరుచ్యా తీక్ష్ణోష్ణా కటుకాలఘుః।

దీపనీచ తథాతిక్తా పిత్తలా శుక్ర శూలహృత్ ।
వాతశ్లేష్మోదరానాహ గుల్మ ప్లీహ కృమిప్రణుత్ ॥

వాము పక్వముచేయునదిగ, రుచికరముగ, తీక్ష్ణముగ, వేడిగ, కారముగ, తేలికగ, జఠర దీపనముగ, చేదుగ, పిత్తజనకముగ, శుక్లమును, శూలను హరించునదిగ యుండును. మరియు వాతమును, కఫమును, ఉదరరోగమును, కడుపుబ్బరమును, గుల్మమును, ప్లీహరోగమును, కృమిని నివర్తి చేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ యవానీ కటుకా తిక్తా రుచ్యా చోష్ణాగ్ని దీపనీ। పాచనీ పిత్తలా తీక్ష్ణా లఘు హృద్యా చ సారకా ॥ వృష్యా వాతార్శ కఫరుక్శూలాధ్మాన వమి కృమీన్ । శుక్రదోషోదరానాహ హృద్రోగ ప్లీహ గుల్మకాన్ ॥ ద్వంద్వ రోగామవాతాంశ్చ నాశయే జఠికీర్తితా ॥

వాము కారముగ, చేదుగ, రుచికరముగ, వేడిగ, జఠరదీపనముగ, పక్వము చేయునదిగ, పిత్తజనకముగ, తీక్ష్ణముగ, తేలికగ, మనః ప్రియముగ, సారకముగ, ధాతువృద్ధిగ నుండును. మరియు వాతమును, మొలలను, కఫమును, శూలను, కడుపుబ్బరమును, హృద్రోగమును, ప్లీహను, గుల్మమును, ద్వంద్వరోగములను, ఆమవాతమును నాశముచేయును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ యవానీ కటుతిక్తోష్ణా వాతశ్లేష్మ భిజామయాన్ ।
హంతిగుల్మ రుచిం శూలం దీపయత్యాశు చానలం ॥
వ్రణ ధాతుగతాన్ రోగాన్ చాష్టశూలాతిసారజిత్ ॥

వాము కారముగ, చేదుగ, వేడిగ, వాతశ్లేష్మసంబంధ జనితరోగహరముగ, గుల్మమును, అరుచిని, శూలను నివారణచేయునదిగ, జఠరదీప్తిగ, అమితజఠర కరముగ, వ్రణమును, ధాతుగతరోగములను, అష్టశూలలను, అతిసారమును నాశము చేయునదిగ యుండును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ యవానీ కుష్ఠశూలఘ్నీ హృద్యాపిత్తాగ్ని వర్ధనీ ॥

వాము కుష్ఠును, శూలను హరించును. హృదయప్రియముగ నుండును. పిత్తమును, జఠరమును వృద్ధిచేయును.

ఆకుకూరగుణము భావప్రకాశ.

శ్లో॥ యవానీ శాకమాగ్నేయం రుచ్యంవాత కఫప్రణుత్ ।
ఉష్ణం కటుచ తిక్తంచ పిత్తలం లఘుశూలకృత్ ॥

వాము ఆకుకూర జఠరాగ్నికరముగ, రుచికరముగ, వాత కఫహరముగ, వేడిగ, కారముగ, చేదుగ, పిత్తప్రదముగ, తేలికగ, శూలజనకముగ యుండును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ యవాన్యాః పాచనోరుచ్యో దీపనః శుక్రశూలహృత్ ॥

వాముద్రావకము జీర్ణముచేయునదిగ, రుచికరముగ, జఠరదీపనముగ, శుక్లమును, శూలను హరించునదిగ యుండును.



వివరణము.

వాముచెట్టు మూడు, నాల్గు అడుగుల యెత్తువరకు పెరుగును. కొమ్మలు సన్నగ, చీలలు గలిగియుండును. పుష్పములు చిన్నవి గుత్తిగా తెల్లని వన్నెని పూగుత్తి దబ్బలుగా బయలు వెడలి దానిలో వాము గింజలేర్పడును. ఆచెట్టు పండి తయారు కాగానే కోసి కళ్ళములో యెండవేసి కొట్టి వాముగింజలను గ్రహింతురు. ఇది వర్షధాన్యములలో అమూల్యరం శాలాకాలో విశేషముగా పైరుచేయుదురు. వాము బజారు అంగడులలో దొరకును.

అజామోదవాము పేర్లు.

శ్లో॥ అజామోదా త్వుగ్రగంధా మోదా హస్తిమయూరకః ।
ఖరాహ్వ కారవీ వల్లీ బస్తమోదాచ మర్కటః ॥

అజామోద, అత్యుగ్రగంధా, మోదా, హస్తిమయూరక, ఖరాహ్వ, కారవి, వల్లీ, బస్తమోదా, మర్కట, (అజామోదా, ఖరాహ్వా, మయూర, దీప్యక, బ్రహ్మకుశ, లోచమస్తక, ఉగ్రగంధా, మర్కటీ, గంధదలా, హస్తికారవి, గంధపత్రిక, మాయూరి, శిఖిమోదా, మోదాఢ్యా, వహ్నిదీపిక, బ్రహ్మకోశీ, విశాలి, మధుగంధా, ఉగ్రగంధికా, మోదిని, ఫలముఖ్యా, విశల్యా, తిక్తకోలా, ఖరాహ్వా, బ్రహ్మకుశ, హృద్యగంధా, ఇవి అజామోదవాము సంస్కృతనామములు. హిందీ — అజమోద. కన్నడము — అజమోద. Scientific (Ptychofis ajowan).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అజామోదా కటూష్ణా రూక్షా కఫవాతహారిణీ రుచికృత్ ।
శూలాధ్మానా రోచక జఠరామయ నాశినీచైవ ॥

అజామోదము కారముగ, వేడిగ, రూక్షముగ, రుచికరముగ యుండును. మరియు కఫమును, వాతమును, శూలను, కడుపుబ్బరమును, అరుచిని, జఠరసంబంధ రోగములను నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ అజమోదా కటుస్తీక్ష్ణా దీపనీ కఫవాతనుత్ ।
ఉష్ణావిదాహినీ హృద్యా వృష్యా బలకరీలఘుః ॥
నేత్రామయ కఫచ్ఛర్ది హిక్కా వస్తిరుజోహరేత్ ॥

అజామోదము కారముగ, తీక్ష్ణముగ, జఠరదీపనముగ, కఫహరముగ, వాతనివారణముగ, వేడిగ, తాపకరముగ, మనఃప్రియముగ, ధాతువృద్ధిగ, బలకరముగ, తేలికగ యుండును. మరియు నేత్రవ్యాధులను, కఫమును, వాంతిని, ఎక్కిళ్ళను, వస్తిరోగములను హరించును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ గుల్మాష్ఠీల కఫానాహ శూలజిద్వహ్ని కృత్పరః ।
అనిలజ్వర శోషఘ్న మజామోదస్య బీజకం ॥

అజామోదము గుల్మమును, అష్ఠీలవాతమును, కఫమును, కడుపుబ్బరమును, శూలను, వాతమును, జ్వరమును, శోషను హరించును. జఠరదీపనము కలిగించుటయందు ఉత్తమమైనది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అజామోదో రుచికరో దీపకః కటురూక్షకః। ఉష్ణోవిదాహీ హృద్యశ్చ వృష్యో బలకరోలఘుః॥ తిక్తో మలస్తంభకరో గ్రాహీహరః పాచకోనత్వలః॥

ఆధ్మాన శూలకఫ వృద్ధ్వాతా రోచక నాశనః॥ ఉదరాణి కృమీంశ్చైవ
వాంతి నేత్రరుజంజయేత్ । వస్తిశూలం దంతరోగం గుల్మ శుక్రరుజంతథా॥

అజామోదము రుచికరముగ, జఠరదీపనముగ, కారముగ, రూక్షముగ, వేడిగ, తీక్ష్ణముగ, మనఃప్రియముగ, ధాతువృద్ధిగ, బలకరముగ, తేలికగ, చేదుగ, మలబద్ధముగ, గ్రాహకముగ, పక్వకారిగ యుండును. మరియు కడుపుబ్బరమును, శూలను, కఫమును, వాతమును, అరుచిని, ఉదరరోగమును, కృమిని, వాంతిని, నేత్రరోగమును, వస్తిశూలను, దంతరోగమును, గుల్మమును, శుక్లదోషమును హరించును.

దీపకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ అజామోదోప్యదీప్రో వాతకఫహో వస్తిశోధనః॥

అజామోదదీపకము వాతమును, కఫమును హరించును. వస్తిని శోధించును.

లక్షణము.

అజామోదము కూడ వాముచెట్టుకన్న కొంచెము పెద్దదిగా వాముచెట్టువలెనే యుండును. పూగుత్తిచెండులు కొంచెము పెద్దవిగా యుండును. ఆగుత్తులలోనే బీజములగును. పండి యెండిన వెనుక గింజలను రాలగొట్టి తీసుకొనెదరు. ఇది చేలలోను, తోటలలోను, పైరుచేయుదురు. అజామోదపు గింజలు మాత్రమే వాడుదురు. మాత్ర రెండునుండి మాషముల పర్యంతము. ఇవి బజారు అంగళ్లలో సర్వత్రా దొరకును.

ఖురాసానివాము పేర్లు.

శ్లో॥ యవానీ యావనీ తీవ్రా తురుష్కా మదకారిణీ।
దీప్యః శ్యామః కుబేరాఖ్యో మాదకో మదకారకః॥

యవానీ, యావనీ, తీవ్రా, తురుష్కా, మదకారిణీ, దీప్య, శ్యామ, కుబేరాఖ్య, మాదక, మదకారక, ఇది ఖురాసానివాము సంస్కృతనామములు. హిందీ — ఖురాసానీ, అజవాయిన్, Sainh fic Hyoscyamus niger.

గుణము భావప్రకాశ.

శ్లో॥ పారసీకయవానీతు యవానీ సదృశీగుణైః।
విశేషాత్పాచనీ రుచ్యా గ్రాహిణీ మాదనీగురుః॥

ఖురాసానివాము వాముతో సమానగుణములుగలది. విశేషించి జీర్ణకరమైనది, రుచికరమైనది, మలబద్ధకరమైనది, మదజనకమైనది, గురుకరమైనది.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ ఖురాసానీ యవానీతు కటురూక్షాచ పాచకా।
గ్రాహిణ్యోష్ణా మాదకాచ గుర్వీ వాతకఫీమతా॥
కఫనాశకరీప్రోక్తా గుణస్త్వన్యే యవానివత్॥

ఖురాసానివాము కారముగ, రూక్షముగ, పక్వముచేయునదిగ, మలబద్ధముగ, వేడిగ, మదజనకముగ, గురుకరముగ, వాతప్రదముగ, కఫనాశకముగ యుండును. తక్కిన గుణములు వామునకు సమానము.



దీపకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ పారసీకయవాన్యాస్తు గ్రాహిపాచక మాదకః॥

ఖురాసానివాము దీపకము మలబద్ధముగ, జీర్ణకారిగ, మదకారకముగ యుండును.

లక్షణము.

ఖురాసానివాము చెట్టు పారసీకదేశమను ఖురాసాను దగ్గరను పండుచున్నదనుచున్నారు. దీని కొమ్మలచివరను పూగుత్తి చెండులు బయలుదేరును. తెల్లని పూలుపూయును. ఈచెట్టు ఆకులు వాముచెట్టు ఆకులకన్న పెద్దవిగా నుండును. ఆచెట్టుపండి యెండిన వెనుక ఆకులను గృంచి గింజలను రాల్చుకొందురు. ఖురాసానివాము వాముగింజలకు రెట్టింపు యుండును. ప్రయోగమందు దీని గింజలు ప్రయోగింతురు. దీనిమాత్ర అనుపానములు.

చోరివాము పేరు.

శ్లో॥ యవానీయా యవానీస్యా చ్ఛోఫహారో జంతునాశనః।
పారసీ యావనీగంధా ఛాయాశ్చ ఖరపుష్పికా॥

యవానీయా, యవాని, శోఫహారి, జంతునాశన, పారసీ, యావని, గంధా, ఛాయా, ఖరపుష్పికా, ఇది చోరివాము సంస్కృతనామములు. హిందీ — చురారీ అజవాయిన్. Scientific (Seseli mndicui)

గుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ చోరాఖ్యస్తు గుణాః ప్రోక్తా విశేషాత్కృమినాశనః॥

చోరివాము వాము గుణములుగలది. విశేషించి క్రిమిని నాశనముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ పారసీక యవానీతు తిక్తోష్ణా కటుతీక్ష్ణగా। అగ్నిదీప్తికరీవృష్యా లఘ్వీ
చైవ ప్రకీర్తితా॥ త్రిదోష జీర్ణకృమిశూలామయహర నాశినీ। విశే
షాత్తు గుణాస్త్వన్యే యవానీవ ప్రకీర్తితాః॥

చోరివాము చేదుగ, వేడిగ, కారముగ, తీక్ష్ణముగ, జఠరదీపనముగ, ధాతువృద్ధిగ, తేలికగ యుండును. మరియు త్రిదోషములను, అజీర్ణమును, కృమిని, శూలను, ఆమమును నాశముచేయును. విశేషించి తక్కిన గుణములు, వామునకుగల గుణములన్నియు గలదిగాగ్రహింపవలెను.

జీలకర్ర పేర్లు.

శ్లో॥ జీరకో జరణో జీరో జీర్ణో దీప్యశ్చ దీపకః।
అజాజిశ్చో వహ్నిశిఖో మాగధః కణ జీరణః॥

జీరక, జరణ, జీర, జీర్ణ, దీప్య, దీపక, అజాజిక, వహ్నిశిఖ, మాగధ, కణ, జీరణ (అజాజీ, వహ్నిసఖ, ఇది జీలకర్ర సంస్కృతనామములు. హిందీ — జీరా. కన్నడము — జీరిగె. అరవము — శీరగం. అంగ్లము — Cuminseeds Scieutific (Seed of Cumiuum Cyminum).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ జీరకః కటురుష్ణశ్చ వాతహృద్దీపనః పరః।
గుల్మాధ్మానా తిసారఘ్నో గ్రాహిణీ క్రిమిహృత్పరః॥

ఆధ్మాన శూలకఫ హృద్వాతా రోచక నాశనః॥ ఉదరాణి కృమీంశ్చైవ వాంతి నేత్రరుజంజయేత్ । వస్తిశూలం దంతరోగం గుల్మ శుక్రరుజం తథా।

అజామోదము రుచికరముగ, జఠరదీపనముగ, కారముగ, రూక్షముగ, వేడిగ, తీక్ష్ణముగ, మదనక్రియముగ, ధాతువృద్ధిగ, బలకరముగ, తేలికగ, చేదుగ, మలబద్ధముగ, గ్రాహకముగ, పక్వకారిగ యుండును. మరియు కడుపుబ్బరమును, శూలను, కఫమును, వాతమును, అరుచిని, ఉదర రోగమును, కృమిని, వాంతిని, నేత్రరోగమును, వస్తిశూలను, దంతరోగమును, గుల్మమును, శుక్లరోగమును హరించును.

దీపకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ అజామోదోష్ణరూక్షో వాతకఫహా వస్తిశోధనః॥

అజామోదదీపకము వాతమును, కఫమును హరించును. వస్తిని శోధించును.

లక్షణము.

అజామోదము కూడ వాముచెట్టుకన్న కొంచెము పెద్దదిగా వాముచెట్టువలెనే యుండును. పూసత్తిచెండులు కొంచెము పెద్దవిగా యుండును. అగత్తులలోని బీజములగును. పండి యెండిన పిమ్మట గింజలను రాలగొట్టి తీసుకొనెదరు. ఇది చేలలోను, తోటలలోను, సైరుచేయుదురు. అజామోదపు గింజలు మాత్రమే వాడుదురు. మాత్ర యెనిమిది మాషముల పర్యంతము. ఇది బజారు అంగళ్లలో సర్వత్రా దొరకును.

ఖురాసానివాము పేర్లు.

శ్లో॥ యవానీ యావనీ తీవ్రా తురుష్కా మదకారిణీ।
దీప్యః శ్యామః కుబేరాఖ్యో మాదకో మదకారకః॥

యవానీ, యావనీ, తీవ్రా, తురుష్కా, మదకారిణీ, దీప్య, శ్యామ, కుబేరాఖ్య, మాదక, మదకారక, ఇవి ఖురాసానివాము సంస్కృతనామములు. హిందీ — ఖురాసానీ, అజవాయిన్. Sainh fic Hyoscyamus niger.

గుణము భావప్రకాశ.

శ్లో॥ పారసీకయవానీతు యవానీ సదృశీగుణైః।
విశేషాత్పాచనీ రుచ్యా గ్రాహిణీ మాదనీగురుః॥

ఖురాసానివాము వాముతో సమానగుణములుగలది. విశేషించి జీర్ణకరమైనది, రుచికరమైనది, మలబద్ధకరమైనది, మదజనకమైనది, గురుకరమైనది.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ ఖురాసానీ యవానీతు కటురూక్షోష్ణ పాచకా।
గ్రాహకోష్ణా మాదకాచ గుర్వీ వాతకరీమతా॥
కఫనాశకరీ ప్రోక్తా గుణస్త్వన్యే యవానివత్॥

ఖురాసానివాము కారముగ, రూక్షముగ, పక్వముచేయునదిగ, మలబద్ధముగ, వేడిగ, మదకరముగ, గురుకరముగ, వాతప్రదముగ, కఫనాశకముగ యుండును. తక్కిన గుణములు వామునకు సమానము.



దీపకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ పారసీకయవాన్యాస్తు గ్రాహీ పాచక మాదకః।

ఖురాసానివాము దీపకము మలబద్ధముగ, జీర్ణకారిగ, మదకారకముగ యుండును.

లక్షణము.

ఖురాసానివాము చెట్టు పారసీకదేశమను ఖురాసాను పర్వతము సందులయందు పుట్టుచున్నది. దీని కొమ్మలమీదను పూగుత్తి చెండులు బయలుదేరును. తెల్లని పూలుపూయును. ఈచెట్టు ఆకులు, వాముచెట్టు ఆకులకన్న పెద్దవిగా నుండును. ఆచెట్టుపండి, యెండిన పిమ్మట ఆకులను గ్రుచ్చి గింజలను రాల్చుకొందురు. ఖురాసానివాము వాముగింజలకు రెట్టింపు యుండును. ప్రయోగమందు దీని గింజలను ప్రయోగింతురు. దీనిమాత్ర అరమాషములు.

చోరీవాము పేరు.

శ్లో॥ యవానీయా యవానీస్యా చ్ఛోహరో జంతునాశనః।
పారసీ యావనీగంధా ఖాశ్చ ఖరపుష్పికా॥

యవానీయా, యవానీ, ఛోహరా, జంతునాశన, పారసీ, యావనీ, గంధా, ఖార, ఖర పుష్పికా, ఇవి చోరీవాము సంస్కృతనామములు. హిం — చుహారీ అజవాయిన్. Scientific (Seseli mndicui)

గుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ చోహారస్తు గుణాః ప్రోక్తా విశేషాత్క్రిమి నాశనః॥

చోరీవాము వాము గుణములుగలది. విశేషించి క్రిమిని నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ పారసీక యవానీతు తిక్తోష్ణా కటుతీక్ష్ణగా। అగ్నిదీప్తి కరీవృష్యా లఘ్వీ
చైవ ప్రకీర్తితా॥ త్రిదోష జీర్ణక్రిమి శూలామయచ నాశినీ। విశే
షాత్తు గుణాస్త్వన్యే యవానీవ ప్రకీర్తితాః॥

చోరీవాము చేదుగ, వేడిగ, కారముగ, తీక్ష్ణముగ, జఠరదీపనముగ, ధాతువృద్ధిగ, తేలికగ యుండును. మరియు త్రిదోషములను, అజీర్ణమును, కృమిని, శూలను, ఆమమును నాశముచేయును. విశేషించి తక్కినగుణములు, వామునకుగల గుణములన్నియు గలదిగా గ్రహించునది.

జీలకర్ర పేర్లు.

శ్లో॥ జీరకో జరణో జీరో జీర్ణో దీప్యశ్చ దీపకః।
అజాజికో వహ్నిశిఖో మాగధః కణ జీరణః॥

జీరక, జరణ, జీర, జీర్ణ, దీప్య, దీపక, అజాజిక, వహ్నిశిఖ, మాగధ, కణ, జీరణ, (అజాజీ, వహ్నిసఖ, ఇవి జీలకర్ర సంస్కృతనామములు. హిందీ — జీరా. కన్నడము — జీరిగె. అరవము — శీరగం. ఆంగ్లము — Cuminseeds Scientific (Seed of Cumiuum Cyminum).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ జీరకః కటురుష్ణశ్చ వాతహృద్దీపనః పరః।
గుల్మాధ్మానాతిసారఘ్నో గ్రాహీ క్రిమిహృత్పరః॥

జీలకఱ్ఱ కారముగ, వేడిగ, వాతహరముగ, జఠరదీపనముగ, మలబద్ధముగ యుండును. మఱియు గుల్మమును, కడుపుబ్బరమును, అతిసారమును, క్రిమిని హరించును.

మఱియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ జీరకం రుచికృత్తాన్యదు గంధాఢ్యః కఫవాతజిత్ ।
పాకేచ కటు తీక్ష్ణోష్ణం లఘుపిత్తాగ్ని వర్ధనం ॥

జీలకఱ్ఱ రుచికరముగ, మధురముగ, అధికసువాసనగ, కఫ వాతహరముగ, కటుపక్వముగ, తీక్ష్ణముగ, వేడిగ, తేలికగ, పిత్తమును, జఠరమును వృద్ధిచేయునదిగ యుండును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ జీరకస్యతు సంగ్రాహీ గర్భాశయ విశుద్ధకృత్ ॥

జీలకఱ్ఱద్రావకము మలబద్ధముచేయును. గర్భాశయమును శుద్ధిపరచును.

తెల్లజీలకఱ్ఱ పేర్లు.

శ్లో॥ శ్వేతజీరక స్త్వన్యో జాజీస్యా ద్గౌరజీరకః ।
సితాజాజీ దీర్ఘకణా గౌరజాజి స్సితాదికః ॥

శ్వేతజీరక, జాజీ, గౌరజీరక, సితజాజీ, దీర్ఘకణా, గౌరజాజీ, సితాదిక, (శుక్లజాజీ, కణా, దీర్ఘక, కణజీరక, అజాజీ, కణాహ్వా, కణజీరా, మితదీప్య, మితాజాజీ, ఇవి తెల్లజీలకఱ్ఱ సంస్కృతనామములు హింది — సఫేదుజీరా. కన్నడము — బిళియజీరిగె. అరవము — వెళ్ జీరగం. ఇంగ్లీషు —Whife Cuminseeds.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ గౌరజాజీ హిమా రుచ్యా కటు ర్మధుర దీపనీ ।
క్రిమిఘ్నీ విషహంత్రీచ చక్షుష్యా ధ్మాననాశినీ ॥

తెల్లజీలకఱ్ఱ శీతలముగ, రుచికరముగ, కారముగ, మధురముగ, జఠరదీపనముగ, నేత్రములకు హితవుగ యుండును. మఱియు క్రిమిని, విషమును, కడుపుబ్బరమును నాశముచేయును.

మఱియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శుభ్రజీరం కటు గ్రాహి పాచనం దీపనం లఘు । కించిదుష్ణంచ మధురం చక్షుష్యం రుచికృన్మతం ॥ గర్భాశయ శుద్ధికరం రూక్షం బల్యం సుగంధికం । పిత్తం వమి క్షయా ధ్మాన వాతం కఫం విషం జ్వరం ॥ అరోచకం రక్తదోష మతీసారం కృమీం స్తథా । పిత్తంచ గుల్మరోగంచ నాశయే దితికీర్తితం ॥

తెల్లజీలకఱ్ఱ కారముగ, మలబద్ధముగ, పక్వముచేయునదిగ, జఠరదీపనముగ, తేలికగ, కొంచెము వేడిగ, మధురముగ, నేత్రములకుహితవుగ, రుచికరముగ, గర్భాశయమును శుద్ధిపరచునదిగ, రూక్షముగ, బలకరముగ, సుగంధముగలదిగ, చేదుగయుండును. మఱియు వాంతిని, క్షయము, కడుపుబ్బరమును, వాతమును, కఫమును, విషమును, జ్వరమును, అరుచిని, రక్తదోషమును, అతిసారమును, కృమిని, పిత్తమును, గుల్మరోగమును నాశముచేయును.

నల్లజీలకఱ్ఱ పేర్లు.

శ్లో॥ కృష్ణజీరాతు జరణా సుగంధా కాలజీరకః ।



వర్షాకాలీ కృష్ణజాజీ బహుగంధాచ శేషికీ ॥

కృష్ణజీరా, జరణా, సుగంధా, కాలజీరక, వర్షాకాలీ, కృష్ణజాజీ, బహుగంధా, శేషికీ, (కృష్ణజాజీ, హృద్యా, హృద్గంధాకోశకి, కృష్ణావటు, శేషుకా, రుచ్యా, కిలా, కిలకణా, కార్యాజీరకా, వాంతిశోధినీ, కాలమేషీ, సుగంధి, కృష్ణకంకా, ఇవి నల్లజీలకఱ్ఱ సంస్కృతనామములు. హింది — కాలాజీరా. కన్నడము — కరిజీరిగె. అరవము — కరుంజీరగం. Scientific (Nigema seeds)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ జరణా కటురుష్ణాచ కఫ శోఫ నికృంతనీ ।
రుచ్యాజీర్ణ జ్వరఘ్నీచ చక్షుష్యా గ్రహణీహరా ॥

నల్లజీలకఱ్ఱ కారముగ, వేడిగ, కఫహరముగ, శోఫనివారకముగ, రుచికరముగ, జీర్ణజ్వరనాశముగ, నేత్రములకు హితవుగ, మలబద్ధకరముగ యుండును.

మఱియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కృష్ణజీరంచ చక్షుష్యం రుచ్యం సోష్ణం సుగంధికం ।
గ్రాహకం కటుకం రూక్షం దీపకం జీర్ణజ్వరాపహం ॥
కఫం శోథం శిరోరోగం కుష్ఠంచైవ వినాశయేత్ ॥

నల్లజీలకఱ్ఱ నేత్రములకు హితవుగ, రుచికరముగ, వేడిగ, సుగంధముగలదిగ, మలబద్ధముగ, కారముగ, రూక్షముగ, జఠరదీపనముగ యుండును. మఱియు జీర్ణజ్వరమును, కఫమును, వాపును, శిరోరోగమును, కుష్ఠము నాశముచేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కృష్ణజీరకస్య చక్షుష్యో గుల్మ చ్ఛర్ది అతిసారజిత్ ॥

నల్లజీలకఱ్ఱ ద్రావకము నేత్రములకు హితవుగ, గుల్మహరముగ, వాంతి నివారకముగ, అతిసార నాశకముగ యుండును.

పెద్దజీలకఱ్ఱ పేర్లు.

శ్లో॥ స్థూలజీరా పృథ్వీకాచ కుంచికో స్థూలజీరకః ।
సుషవీ కారవీ పృథ్వీ తరుణీ మంచకారవీ ॥

స్థూలజీరా, పృథ్వీక, కుంచిక, స్థూలజీరక, సుషవీ, కారవీ, పృథ్వీ, తరుణీ, మంచకారవీ, (కాలాజాజి, పృథివీ, పృథ్వీ, పృథుకా, పృథు, కుంచికా, దివ్యా, ఉపకుంచికా, కాలా, స్థూలకణా, మనోజ్ఞా, జాతికా, జీర్ణా, పతింవరా, సుషవా, ఉపకుంచి, భేషజ, కృష్ణా, జరణా, కాలీ, బహుగంధా, కాలికా, ఉపకాలికా, బృహజ్జీరక, ఇవి పెద్దజీలకఱ్ఱ సంస్కృతనామములు. హింది — కలొంజీ, మంగరేల. కన్నడము — కరినోదుజీరగె. అరవము — పెరుంజీరగం. ఇంగ్లీషు — Large Cumin seeds.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పృథ్వీకా కటు తిక్తోష్ణా వాతగుల్మామ దోషనుత్ ।
శ్లేష్మాధ్మానహరా జీర్ణా జంతుఘ్నీ దీపనీపరా ॥

పెద్దజీలకర్ర కారముగ, చేదుగ, వేడిగ, జీర్ణకారిగ, జఠరదీపనముగ యుండును. మరియు వాతమును, గుల్మమును, కఫమును, కడుపుబ్బరమును, జఠరశూలను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఉద్గార శుద్ధికాలిన్యా కట్వీచోష్ణా చ దీపనీ। వృష్యా చా జీర్ణశమనీ గర్భాశయ విశోధనీ॥ ఆధ్మాన వాతగుల్మంచ రక్తపిత్తం కృమీంస్తథా। కఫం పిత్తం చామదోషం వాతం శూలంచ నాశయేత్॥

పెద్దజీలకర్ర చేదుగ, కారముగ, వేడిగ, జఠరదీపనముగ, ధాతువృద్ధిగ, అజీర్ణశమనముగ, గర్భాశయశోధనముగ యుండును. మరియు కడుపుబ్బరమును, వాతగుల్మమును, రక్తపిత్తమును, కృమిని, కఫమును, పిత్తమును, ఆమదోషమును, వాతమును, శూలను నాశముచేయును.

త్రివిధజీరకగుణము భావప్రకాశ.

శ్లో॥ జీరకత్రితయం రూక్షం కటూష్ణం దీపనం లఘు। సంగ్రాహి పిత్తలం మేధ్యం గర్భాశయ విశుద్ధికృత్॥ జ్వరఘ్నం పాచనం వృష్యం బల్యం రుచ్యం కఫాపహం। చక్షుష్యం పవనాధ్మాన గుల్మచ్ఛర్ద్యతిసారజిత్॥

జీర, శెల్లజీర, పెద్దజీరా మూడును, రూక్షముగ, కారముగ, వేడిగ, జఠరదీపనముగ, తేలికగ, మలబద్ధకరముగ, పిత్తకరముగ, మేధాజనకముగ, గర్భాశయమును శుద్ధిపరచునదిగ, జ్వరహరముగ, పక్వముచేయునదిగ, ధాతువృద్ధిగ, బలప్రదముగ, రుచికరముగ, కఫనాశకముగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు వాతమును, కడుపుబ్బరమును, గుల్మమును, వాంతిని, అతిసారమును నివృత్తిచేయును.

దాళివకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కారవ్యా బలకృద్బ్యార్శో జ్వరఘ్నః పాచనః సరః॥

పెద్దజీలకర్ర దాళివకము బలకరముగ, మొలలవ్యాధి హరముగ, జ్వరనాశకముగ, జీర్ణకారిగ, శీఘ్రముగ వ్యాపించునదిగ యుండును.

పచ్చజీలకర్రగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ శీతాజాజి దీపనీచ కట్వీచోష్ణాతిసారహా।
ఆధ్మాన వాత గుల్మంచ గ్రహణీంచ కృమీంజయేత్॥

పచ్చజీలకర్ర జఠరదీపనముగ, కారముగ, వేడిగ యుండును. మరియు అతిసారమును, కడుపుబ్బరమును, వాతమును, గుల్మమును, గ్రహణిని, కృమిని హరించును.

అడవిజీలకర్ర పేర్లు.

శ్లో॥ అరణ్యజీరః క్షుద్రపత్రో బృహత్పాలీ కణాతథా॥
వనజీరః కటుఃశీతో వ్రణహా పంచనామకః॥

అరణ్యజీర, క్షుద్రపత్ర, బృహత్పాలీ, కణా, వనజీరః, ఇవి అడవిజీలకర్ర సంస్కృతనామములు. హింది — జంగలీజీరా. కన్నడము. కాడజీరగె.

అడవిజీలకర్ర కారముగ, శీతలముగ, వ్రణహరముగ యుండును,



మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అరణ్యజీరకంచోష్ణం మధురం కటుకం మతం।
స్తంభం వాతం కఫంచైవ వ్రణంచైవ వినాశయేత్॥

అడవిజీలకర్ర వేడిగ, వగరుగ, కారముగ యుండును. మరియు స్తంభవాతమును, వాతమును, కఫమును, వ్రణమును నాశముచేయును.

వివరణము.

జీలకర్ర కుప్పంటిచెట్టు దీనిని సైరుదేశమున పండించెదరు, అమలాపురం మొదలగు చిట్ట పదుర భూములలో విశేషముగా పండింతురు. ఇదియు పరాసదేశపు పూతగల పైలుపెద్ద బీజము లేర్పడును. సర్వత్రా ప్రసిద్ధమగు బీజముల మాత్ర కొండుమాత్రములు.

దీనిలో శెల్లజీర, పెద్దజీరా, పచ్చజీరా యనునవి కూడా యుండును.

నల్లజీలకర్రను కాబూలు దేశములో పండింతురు. అల్పకొంత, చిన్నఆకులు. పరాస వనె నే కిచివైనను పూతగల పెద్దబీజములేర్పడును. ఈబీజములు నలుపుగా యుండును. పచారీ దుకాణములలో విక్రయింతురు.

ధనియాలపేర్లు.

శ్లో॥ ధాన్యకం ధాన్యజం ధాన్యం ధానేయం ధనికం తథా।
కుస్తుంబురు శ్చాపలికా ఛత్రధాన్యం వితున్నకం॥

ధాన్యక, ధాన్యజ, ధాన్య, ధానేయ, ధనిక, కుస్తుంబురు, చాపలికా, ఛత్రధాన్య, వితున్నక, (సుగంధి, శాకయోగ్య, మాతృకపత్ర, జనప్రియ, ధాన్యబీజ, బీజధాన్య, వేధక, ధాతక, ధానా, ధానేయక, వనటి, ఛేదక, ధర్త్రీ, ధనా, ధన్యాక, ధన్యా, ధరీయక, ధనేయక, వైన్నికా, ధానీ, ధానేయక, ఛత్రధాన్య, వపురా, వపుశాగ్ర, ఆవరిక, పుష్పగంధ, తుంబురు, అల్లక, వివ్వార, ఛత్రీధాన్య, ధాన్యా, ఇవి ధనియముల సంస్కృతనామములు. హింది — ధనియా. కన్నడము — కొత్తుంబరి. అరవము — కొత్తుమల్లి. Coriander ,seeds Scientific (Coriandrum satierum)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ధాన్యకం మధురం శీతం కషాయం పిత్తనాశనం।
జ్వర కాస తృషాచ్ఛర్ది కఫహారిచ దీపనం॥

ధనియాలు మధురముగ, శీతలముగ, వగరుగ, జఠరదీపనముగ యుండును. మరియు పిత్తమును, జ్వరమును, దగ్గును, దాహమును, వాంతిని, కఫమును హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ ధాన్యకం తువరం స్నిగ్ధమవృష్యం మూత్రలం లఘు। తిక్తం కటూష్ణవీర్యంచ దీపనం పాచనం స్మృతం॥ జ్వరఘ్నం రోచకం గ్రాహి స్వాదుపాకి త్రిదోషనుత్। తృష్ణా దాహవమిశ్వాస కాస కార్శ్య క్రిమి ప్రణుత్। ఆర్ద్రంతు తద్గుణం స్వాదు విశేషా త్పిత్తనాశకృత్॥

ధనియాలు వగరుగ, స్నిగ్ధముగ, అవృష్యముగ, మూత్రజనకముగ, తేలికగ, చేదుగ, కారముగ, ఉష్ణవీర్యముగ, జఠరదీపనముగ, జీర్ణకారిగ, జ్వరహరముగ, రుచిపుట్టించునదిగ, మలబద్ధక

ముగ యుండును. మరియు త్రిదోషములను, దాహమును, తాపమును, వాంతిని, శ్వాసను, దగ్గను, కార్శ్యరోగమును, కృమిని హరించును.

పచ్చిధనియాలు రెండుధనియములగుణములు గలదిగా యుండును. మరియు మధురముగ, విశేషించి పిత్తమును హరించునదిగ యుండును.

మరియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ ధాన్యకం తువరం స్నిగ్ధమవృష్యం మూత్రలం లఘు।
హృద్యం రూక్షం బద్ధవిట్కం స్వాదుపాకే త్రిదోషనుత్॥
పాచనం శ్వాస కాసాస్ర తృష్ణా మూర్ఛాః క్రిమీన్ జయేత్॥

ధనియాలు వగరుగ, స్నిగ్ధముగ, అవృష్యముగ, మూత్రజనకముగ, తేలికగ, మనఃప్రియముగ, రూక్షముగ, మలబద్ధముగ, మధురపక్వముగ, త్రిదోషహరముగ, జీర్ణకారిగ యుండును. మరియు శ్వాసను, దగ్గను, రక్తదోషమును, దాహమును, మూర్ఛలను, క్రిమిని హరించును.

మరియుసుశ్రుతసంహిత.

శ్లో॥ ఆర్ద్రాతు కుస్తుంబురీకుర్యాత్తాన్యేవ సౌగంధ్య హృద్యతాం॥
సాశుష్కా మధురా పాకేస్నిగ్ధా తృడ్దాహనాశినీ॥
దోషఘ్నీ కటుకాకించిత్తిక్తా స్రోతోవిశోధినీ॥

పచ్చిధనియములు మధురముగ, మనఃప్రియముగ యుండును. రెండుధనియములు మధురపక్వముగ, స్నిగ్ధముగ, దాహహరముగ, తాపశాంతిగ, దోషనాశముగ, కారముగ, కొంచము చేదుగ, స్రోతస్సులను శోధించునదిగ యుండును.

ధాన్యకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ ధాన్యకస్య తృషా దాహ వమిశ్వాస త్రిదోషజిత్॥

ధనియాలక్వాథము దాహమును, తాపమును, వాంతిని, శ్వాసను, త్రిదోషములను హరించును.

వివరణము.

ధనియాలచెట్టు చిన్నపొదజాతిది. దీనిఆకులు, చిల్లులుగ, సన్నగయుండును, దీనిచివరను అంచులను, గొడుగువంటి గెలపై తెల్లని, సన్నని పూలు పూచి ఆగెలకు ధనియములు గింజలు కాచును. ఈచెట్టు యావత్తును ధనియములవాసన విశేషముగా వేయును. దీనికి కొత్తిమిర యనుపేరు. దీనినికూరలలో సువాసనకుగాను వేసెదరు. ధనియములకు గలగుణములే దీనియందును గలవు. ఈధనియములను, నల్లభూములలో విశేషముగా సర్వత్రా వేసి పెంచెదరు. కొత్తిమిర ఉపయోగమునకు కొద్ది కొద్దిగా సర్వత్రా పెంచెదరు. ఇది సర్వత్రా దొరకును. ధనియములమాత్ర రెండుమాసములు మొదలు ఆరుమాసములవరకు.

ఇంగువపేర్లు.

శ్లో॥ హింగుం బాహ్లీక మత్యుగ్రం రామఠం భూతనాశనం।
అగూఢగంధా జరణం జంతుఘ్నం సూపధూపనం॥

హింగు, బాహ్లీక, అత్యుగ్ర, రామఠ, భూతనాశన, అగూఢగంధా, జరణ, జంతుఘ్న, సూపధూపన, సహస్రవేధి, జతుక, ఉగ్రగంధ, భూతారి, ఉగ్రవీర్య, సూపాంగ, రక్షోఘ్న, జంతు



నాశన, భేదన, తీక్ష్ణ, సహస్రవేధ, శూలనాశన, బాహ్లీ, జరి, జతు, శూలద్విట్, రమఠ, హింగుక, పిణ్యాక, గృహిణీ, జాతుక, దమకధ్వని, శూలహృత్, సూపధూపన, హృద్య, సుగంధిక, ఉగ్రవీర్య, తీక్ష్ణ ఇవి ఇంగువ సంస్కృతనామములు హిందీ — హింగు, కన్నడము — ఇంగు. అరవము — పెరుంగాయం. Asafoetida Scientific (Herula alliacea)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ హృద్యంహింగుకటూష్ణంచ క్రిమి వాత కఫాపహం।
విబంధాధ్మానశూలఘ్నం చక్షుష్యం గుల్మనాశనం॥

ఇంగువ మనఃప్రియముగ, కారముగ, వేడిగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు క్రిమిని, వాతమును, కఫమును, మలబద్ధమును, కడుపుఉబ్బరమును, శూలను, గుల్మమును నాశముచేయును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ హింగూష్ణం పాచనం రుచ్యం తీక్ష్ణం వాతబలాసహృత్।
శూల గుల్మోదరానాహ కృమిఘ్నం పిత్తవర్ధనం॥

ఇంగువ వేడిగ, జీర్ణకారిగ, రుచికరముగ, తీక్ష్ణముగ, పిత్తవృద్ధిగ యుండును. మరియు వాతమును, కఫమును, శూలను, గుల్మమును, ఉదరమును, కడుపుఉబ్బరమును, కృమిని హరించును.

మరియుద్రవ్యగుణనిఘంటు.

శ్లో॥ హింగుస్తీక్ష్ణం కటురసం శూలాజీర్ణ విబంధనుత్।
లఘూష్ణం పాచనం స్నిగ్ధం దీపనం కఫవాతజిత్॥

ఇంగువ తీక్ష్ణముగ, కారరసముగ, శూలహరముగ, అజీర్ణనివారకముగ, మలబద్ధనాశకముగ, తేలికగ, వేడిగ, జీర్ణముచేయునదిగ, స్నిగ్ధముగ, జఠరమును దీపింపజేయునదిగ, కఫమును, వాతమును జయించునదిగ యుండును.

మరియుసుశ్రుతసంహిత.

శ్లో॥ లఘూష్ణం పాచనం హింగు దీపనం కఫవాతజిత్।
కటుస్నిగ్ధం సరం తీక్ష్ణం శూలాజీర్ణ విబంధహృత్॥

ఇంగువ తేలికగ, వేడిగ, పక్వము చేయునదిగ, జఠరదీపనముగ, కఫహరముగ, వాతనాశకముగ, కారముగ, స్నిగ్ధముగ, శీఘ్రముకారిగ, తీక్ష్ణముగ యుండును. మరియు శూలను, అజీర్ణమును, మలబద్ధమును నివర్తిచేయును.

మరియునిఘంటు రత్నాకరము.

శ్లో॥ బాహ్లీకం పిత్తలం చోష్ణం హృద్యం తిక్తం సరం కటు। లఘుతీక్ష్ణం రుచి
కరం పాచకం చాగ్నిదీపనం॥ స్నిగ్ధం మలస్తంభకరం శ్వాస కాస కఫాప
హం। అనాహాధ్మాన గుల్మఘ్నం శూల హృద్రోగనాశనం॥ వాతంచా
జీర్ణకంజంతూ నుదరంచైవ నాశయేత్॥

ఇంగువ పిత్తజనకముగ, వేడిగ, మనఃప్రియముగ, చేదుగ, శీఘ్రముకారిగ, కారముగ, తేలికగ, తీక్ష్ణముగ, రుచికరముగ, జీర్ణకారిగ, జఠరదీపనముగ, స్నిగ్ధముగ, మలబద్ధముగ యుండును. మరి

యు శ్వాసము, దగ్గును, కఫమును, కడుపుబ్బరమును, గుల్మమును, శూలను, హృద్రోగమును, వాతమును అజీర్ణమును, జంతువులను, ఉదరమును నాశము చేయును.

శుద్ధి ఆత్రేయసంహిత.

శ్లో॥ అంగారస్థే లోహపాత్రే సఘృతే రామఠం క్షిపేత్ ।
బాలయేత్కించి దారక్తవర్ణం యోగేను యోజయేత్ ॥

లోహపాత్రయందు నేతిని బోసి, యందు ఇంగువను వైచి పొయిమీదను బెట్టి గరిటెతో గలుపుచు కొంచెము ఎఱ్ఱబడునంతవరకు వేయించిన ఇంగువను సమస్త ఔషధములయందు యుపయోగించవచ్చును.

దాని గుణము అర్కప్రకాశ.

శ్లో॥ హింగుసః పాచనో రుచ్యః కృమి శూలోదరాపహః॥

ఇంగువ దానికము జీర్ణము చేయునదిగా, రుచికరముగ యుండును. మరియు కృమిని, శూలను, ఉదరమును హరించును.

లక్షణము.

ఇంగువచెట్టు కాబూలు, హిరాత్, ఖురాసాను, ఈరాను మొదలగు దేశములందు పుట్టుచున్నది. ఈ చెట్లయొక్క అడుగుక కొమ్మలను కాటువెట్టుట వలన పాలు వెడలును. ఆపాలను ఆకులలోను లేక మేకచర్మములలోను వేసి యెండించెదరు అది జిగురులాగు చేరుకొని పోవును. దానిని ఇంగువ యనెదరు. ఇంగువ అనేక జాతులుగా యుండును. అన్నిటిలోను పచ్చయింగువ శ్రేష్ఠమైనది. కాబూలు దేశీయులు వెల్లుల్లి కలగపిండిచేసి దానిలో ఇంగువ కలిపి తయారుచేసిన ఇంగువను, అమ్మకమునకు తెచ్చెదరు. దానిని పదార్థములలో వేస్తే చెడిపోవును. జయపూరు రాజ్యములో నానా భేదములగల ఇంగువ యుండును. దానిని హింగుడా యనెదరు. జైనులు దానిని వాడెదరు. మాత్ర రెండురతుల మొదలు నాలుగు రతులవరకు.

హింగుపత్రి పేర్లు.

శ్లో॥ హింగుపత్రీ పృథుస్త్వక్వీ పృథ్వీకా చారుపత్రికా ।
బాష్పికా కారవీతంత్రీ బిల్వికా దీర్ఘకా తథా ॥

హింగుపత్రి, పృథు, త్వక్వీ, పృథ్వీకా, చారుపత్రికా, బాష్పికా, కారవీ, తంత్రి, బిల్వికా, దీర్ఘకా, (త్వక్పత్రి, కర్వరీ, పృథులా, బాష్పీ, దీర్ఘకా, చారుపత్రికా, పృథ్వీ, కరవీ, బాష్పా, దారుపత్రి, పత్రి, పృథుకా, కరంబీ, ఇవి హింగుపత్రి సంస్కృతనామములు. హిందీ— హింగుపత్రి. Scientific (Loeaues of Balanifes)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ హింగుపత్రీ కటుస్తీక్ష్ణా తిక్తోష్ణా కఫవాతనుత్ ।
ఆమక్రిమి హరారుచ్యా పథ్యాదీపన పాచనీ॥

హింగుపత్రి కారముగ, తీక్ష్ణముగ, చేదుగ, వేడిగ, రుచికరముగ, పథ్యకరముగ, జఠరదీపనముగ, జీర్ణకారిగ యుండును. మరియు కఫమును, వాతమును, ఆమమును, క్రిమిని హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ హింగుపత్రీ భవేద్రుచ్యా తీక్ష్ణోష్ణా పాచనీకటుః ।
హృద్వస్తి రుగ్విబంధార్శః శ్లేష్మగుల్మానిలాపహా॥



హింగుపత్రి రుచికరముగ, తీక్ష్ణముగ, వేడిగ, జీర్ణకారిగ, కారముగ యుండును. మరియు వస్తిరోగమును, మలబద్ధమును, మొలలను, కఫమును, గుల్మమును, వాతమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ హింగుపత్రీ కటుస్తీక్ష్ణా తిక్తోష్ణా పాచకామతా । రుచ్యాపథ్యా దీపనీచ
హృద్యా సౌగంధకారిణీ ॥ తుపరా కఫవాతామ వస్తిపీడాంచ నాశయేత్ ।
బద్ధ విట్కార్శ గుల్మాది ప్లీహామేదో పచీవిహా ॥

హింగుపత్రి కారముగ, తీక్ష్ణముగ, చేదుగ, వేడిగ, జీర్ణకారిగ, రుచికరముగ, పథ్యముగ, జఠరదీపనముగ, మనఃప్రియముగ, సుగంధముగలదిగ, వగరుగ యుండును. మరియు కఫమును, వాతమును, ఆమమును, వస్తిపీడను, మలబద్ధమును, మొలలను, గుల్మమును, ప్లీహను, మేదోరోగమును, అపచిని, విషమును హరించును.

దాని గుణము అర్కప్రకాశ.

శ్లో॥ హింగుపత్ర్యా విబంధార్శః శ్లేష్మగుల్మానిలాపహాః॥

హింగుపత్రి దానికము మలబద్ధమును, మొలలను, కఫమును, గుల్మమును వాతమును హరించును.

నాడీఇంగువ పేర్లు.

శ్లో॥ నాడీహింగుః పలాశాఖ్యా జంతుకా రామఠీదనా ।
వంశపత్రీచ పిండాహ్వా సువీర్యా హింగునాడికా॥

నాడీహింగు, పలాశాఖ్యా, జంతుకా, రామఠి, వంశపత్రి, పిండాహ్వా, సువీర్యా, హింగునాడికా, (వేణుపత్రి, పిండా, హింగుఫలా, శివాటికా, ఇవి నాడీఇంగువ సంస్కృతనామములు. హిందీ — కలంబరిహింగు, హీరాబోల్. కన్నడము — కలబోళ.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ నాడీహింగుః కటూష్ణాచ కఫవాతార్తి శాంతికృత్ ।
విష్టావిబంధ దోషఘ్ని మానాహ మయహారిచ ॥

నాడీయింగువ కారముగ, వేడిగ యుండును. మరియు కఫదోషమును, వాతవ్యాధిని, మలబద్ధమును, కడుపుబ్బరమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నాడీహింగుస్తు కటుకః తీక్ష్ణశ్చోష్ణశ్చ దీపకః।
కఫవాత మలస్తంభ మనో మోహామ నాశనః॥

నాడీఇంగువ కారముగ, తీక్ష్ణముగ, వేడిగ, జఠరదీపనముగ యుండును. మరియు కఫమును, వాతమును, మలస్తంభమును, మనోవికారమును, మోహమును, ఆమమును నాశము చేయును.

యర్రజివాల పేర్లు.

శ్లో॥ ఆసురీ రాజికా రాజీ రక్తికా రక్తసర్షపః।
తీక్ష్ణగంధా మధురికా క్షవకః క్షువకః క్షవః॥

ఆసురి, రాజికా, రాజీ, రక్తికా, రక్తసర్షప, తీక్ష్ణగంధా, మధురికా, క్షవక, క్షువక, క్షవ, (తుష్ణనిక, కృష్ణిక, సుతార్జనని, కటు, అసురి, అతితీక్ష్ణ, స్ఫురక, క్షురక, జ్వలంతి, జనిష్ఠ)

ఖా ఇవి యెఱ్ఱఆవాల సంస్కృతనామములు. హిందీ — లాల్‌సారసాయి. కన్నడము — సాసిగెయి. అరవము — కడుగు. Red Mustrd seeds.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఆసురీ కటుతీక్ష్ణోష్ణా వాతశ్లేష్మార్తి శూలనుత్ ।
దాహపిత్తప్రదా హంతి కఫగుల్మ కృమివ్రణాన్ ॥

యెఱ్ఱఆవాలు కారముగ, చేదుగ, వేడిగ, తాపకరముగ, పిత్తప్రదముగ యుండును మరియు వాతమును, శ్లేష్మను, శూలను, కఫమును, గుల్మమును, కృమిని, వ్రణమును హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ రాజికా కఫపిత్తఘ్నీ తీక్ష్ణోష్ణా రక్తపిత్తకృత్ ।
కించిద్రూక్షాగ్నిదా కండూ కుష్ఠ కోష్ఠ కృమీన్ హరేత్ ॥
అతితీక్ష్ణా విశేషేణ తద్వత్కృష్ణాపి రాజికా ॥

యెఱ్ఱఆవాలు కఫపిత్తహరముగ, తీక్ష్ణముగ, వేడిగ, రక్తపిత్తజనకముగ, స్వల్పరూక్షముగ, జఠరదీపనముగ యుండును మరియు దురదను, కుష్ఠును, కోష్ఠమందలి కృమిని, హరించును. నల్లావాలు, విశేషించి అతితీక్ష్ణమైనవి. తక్కిన గుణములు యెఱ్ఱఆవాలవలెనే యున్నవి.

ఆవకూరగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ రాజికా పర్ణశాకాతు కట్వీచోష్ణా బలప్రదా ।
స్వాద్వీ పిత్తకరీజ్ఞేయా కృమి వాత కఫాపహా ॥
కంఠరోగ హరాచోక్తా పూర్వైర్వైద్య చికిత్సకైః ॥

యెఱ్ఱఆవ ఆకుకూర కారముగ, వేడిగ, బలప్రదముగ, మధురముగ, పిత్తకరముగ యుండును. మరియు కృమిని, వాతమును, కఫమును, కంఠరోగమును హరించును.

నల్లావాలపేర్లు.

శ్లో॥ రాజక్షవక కృష్ణా తీక్ష్ణఫలా రాజరాజికా రాజ్ఞీ ।
సాకృష్ణసర్షపాఖ్యా విజ్ఞేయా రాజసర్షపాఖ్యాచ ॥

రాజక్షవక, కృష్ణా, తీక్ష్ణఫలా, రాజరాజికా, రాజ్ఞీ, కృష్ణసర్షపాఖ్యా, రాజసర్షపాఖ్యా, (కృష్ణసర్షపా, కృష్ణికా, మారీ, ముష్టక, వృష్టక, కటుక, కృమికా, క్షుదాభిజనక ఇవి నల్లఆవాల సంస్కృతనామములు. హిందీ — కృష్ణరాజ. కన్నడము — సాసిరాయి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ రాజసర్షపస్తిక్తః కటూష్ణో వాత శూలనుత్ ।
పిత్త దాహ ప్రదోగుల్మ కండూ కుష్ఠ వ్రణాపహః ॥

నల్లఆవాలు చేదుగ, కారముగ, వేడిగ, పిత్తజనకముగ, తాపకరముగ యుండును. మరియు వాతమును, శూలను, గుల్మమును, దురదను, కుష్ఠును, వ్రణమును హరించును.

మరియునిఘంటు రత్నాకరము.

శ్లో॥ రాజసర్షప శ్లేష్మ పిత్తలో దాహకారకః ।
కటుస్తిక్తో గుల్మ కుష్ఠ కండూ వ్రణ రుజాపహః ॥
వాతశూలం నాశయతీత్యేవం పూర్వైర్నివేదితం ॥



నల్లఆవాలు వేడిగ, పిత్తకరముగ, శాచకరముగ, కారముగ, చేదుగ యుండును. మరియు గుల్మమును, కుష్ఠును, దురదను, వ్రణమును, వాతశూలను నాశముచేయును.

తెల్లఆవాలపేర్లు.

శ్లో॥ తీక్ష్ణకల్కౌ దురాధర్షో రక్షోఘ్నః కుష్ఠ నాశనః ।
సిద్ధప్రయోజనః సిద్ధ సాధనః సితసర్షపః ॥

తీక్ష్ణక, దురాధర్ష, రక్షోఘ్న, కుష్ఠనాశన, సిద్ధప్రయోజన, సితసర్షప, (గౌర, అక్షయ, సిద్ధార్థ, భూతనాశన, కటుస్నేహ, గ్రహఘ్న, కండూఘ్న, గరఘ్న ఇవి తెల్లఆవాల సంస్కృతనామములు. హిందీ — సఫేదుసరసా. కన్నడము — బిళియసాసవె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ సిద్ధార్థః కటుతిక్తోష్ణో వాతరక్త గ్రహాపహః ।
త్వగ్దోష శమనో రుచ్యో విషభూత వ్రణాపహః ॥

తెల్లఆవాలు కారముగ, చేదుగ, వేడిగ, రుచికరముగ యుండును. మరియు వాతరక్తమును, గ్రహబాధను, చర్మరోగమును, విషకోపమును, వ్రణమును హరించును.

మరియునిఘంటు రత్నాకరము.

శ్లో॥ సిద్ధార్థః కటుకస్తిక్తో రుచ్యోష్ణో వాతరక్తకృత్ ।
గ్రహపీడార్తిత్వగ్దోష శోథ వ్రణ విషాపహః ॥

తెల్లఆవాలు కారముగ, చేదుగ, రుచికరముగ, వేడిగ, వాతరక్తజనకముగ యుండును. మరియు గ్రహపీడను, మైలలను, చర్మకోపమును, వాపును, వ్రణమును, విషకోపమును హరించును.

ఆవాలపేర్లు.

శ్లో॥ సర్షపః కటుకస్నేహో భూతఘ్నో రక్షికాఫలః ।
ఉగ్రగంధో గ్రహఘ్నశ్చ తంతుభోధ కదంబకః ॥

సర్షప, కటుకస్నేహ, భూతఘ్న, రక్షికాఫల, ఉగ్రగంధ, గ్రహఘ్న, తంతుభోధ, కదంబక, (సరిషప, కదంబక, బింబట, కదంబ, తంతుక, కటుస్నేహ, ఇవి ఆవాల సంస్కృతనామములు. హిందీ — సరసా. కన్నడము — సాసివె. అంగ్లము. Mnstard seeds Scientific (Diunapis Bichotowa)

గుణము భావప్రకాశ.

శ్లో॥ సర్షపస్తు రసేపాకే కటుస్నిగ్ధః సతిక్తకః । తీక్ష్ణోష్ణః కఫవాతఘ్నో రక్త
పిత్తాగ్ని వర్ధనః ॥ రక్షోహరో జయేత్కండూ కుష్ఠకోష్ఠ క్రిమిగ్రహాన్ ।
తథారక్త స్తథాగౌరః కింతుగౌరో వరోమతః ॥

ఆవాలు కారముగ, కటువిపాకముగ, స్నిగ్ధముగ, చేదుగ, తీక్ష్ణముగ, వేడిగ, రక్తపిత్తవర్ధనముగ, జఠరదీపనముగ యుండును. మరియు కఫమును, వాతమును, రక్షోబాధను, దురదను, కుష్ఠును, కోష్ఠక్రిమిని, గ్రహపీడను హరించును. యెఱ్ఱావాలయందును గలగుణములే తెల్లావాలయందును కలవు గాని తెల్లావాలు ఉత్తమమైనవి.

తైలగుణము భావప్రకాశ.

శ్లో॥ దీపనం సార్షపం తైలం కటుపాక రసం లఘు। లేఖనం స్పర్శ వీర్యోష్ణం
తీక్ష్ణం పిత్తాస్రదూషకం॥ కఫమేదోనిలార్శోఘ్నం శిరఃకర్ణామయాపహం।
కండూకుష్ఠ కృమిశ్విత్ర కోఠ దుష్ట కృమిప్రణుత్॥

ఆవనూనె జఠరదీపనముగ, కటువిపాకముగ, కారముగ, తేలికగ, లేఖనముగ, ఉష్ణస్పర్శముగ, ఉష్ణవీర్యముగ, తీక్ష్ణముగ, పిత్తమును, రక్తమును, దూషింపజేయునదిగ యుండును. మరియు కఫమును, కొవ్వును, వాతమును, మొలలను, శిరోరోగములను, కర్ణరోగములను, దురదను, కుష్ఠును, కృమిని, బొల్లిని, కోష్ఠమందలి దుష్టక్రిమిని హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ సర్షపతైలం తిక్తం కటుకోష్ణం వాతకఫ వికారఘ్నం।
పిత్తాస్ర దోషదం క్రిమికుష్ఠఘ్నం తిలజవంచ చక్షుష్యం॥

ఆవనూనె చేదుగ, కారముగ, వేడిగ, వాతరోగములను, కఫరోగములను హరించునదిగ. పిత్తకరముగ, రక్తదోషజనకముగ, క్రిమిని, కుష్ఠును నాశము చేయునదిగ, నువ్వులనూనె వలె నేత్రములకు హితవుగ యుండును,

మరియు హారీతసంహిత.

శ్లో॥ వస్తికర్మాణి నోశస్తం పిత్తదాహ కరంమతం॥

ఆవనూనె వస్తికర్మ యందుపయోగించ వలదు. పిత్తమును, తాపమును కలిగించును.

మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ పాకే రసేచాపి కటుః ప్రదిష్టః సిద్ధార్థకః శోణిత పిత్తకోపీ।
తీక్ష్ణోష్ణరూక్షః కఫమారుతఘ్న స్తథా గుణైశ్చాసిత సర్షపోపి॥

తెల్లఆవాలు కారముగ, కటువిపాకముగ, రక్తపిత్తమును కుపితము చేయునవిగ, తీక్ష్ణముగ, వేడిగ, రూక్షముగ, కఫవాతహరముగ యుండును. నల్లావాలు మొదలగునవి కూడా ఈగుణములే కలిగియుండును.

తైలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతాయా శ్చైవరక్తాయా రాజికాయా స్తుతైలకం। కేశ్యంచ తిక్తం
కటుకం మూత్రకృచ్ఛ్ర కరం మతం॥ త్వగ్దోషం వాతదోషంచ పూయం
చైవ వినాశయేత్। గుణాస్తస్య స్యు సర్షపానాం తైలస్తుల్యా ఇతీరితం॥

తెలుపు, యెరుపు, నలుపై, ఆవాలనూనె వెంట్రుకలకు హితవుగ, చేదుగ, కారముగ మూత్రకృచ్ఛ్రజనకముగ యుండును. మరియు చర్మదోషమును, వాతదోషమును, చీమును నాశముచేయును. తక్కిన గుణములు మొదట చెప్పబడిన ఆవనూని గుణములు గలదై యుండును.

వివరణము.

ఆవాలు క్రిష్ణలంకలలోను, గోదావరి లంకలలోను, పైరు చేయుదురు, నదిపారి నీరు యింకిపోయి బురదగా యుండు ప్రదేశములో విత్తనములను చల్లుదురు అవిమొలచి పైరై కాచిఫలించిన కోసికొట్టెదరు. చెట్టు వాల్గుఅడుగుల వరకు పెరుగును. ఆవాలు పెద్దవి, సన్నవి, యెర్రవి, తెల్లవి, నలుపులగు భేదములుగలవు. పెద్దఆవాలకంటె సన్న ఆవాలు శ్రేష్ఠమైనవి.



జాజిచెట్టుపేర్లు.

శ్లో॥ జాతీ సురభిగంధాచ సుమనాతు సురప్రియా।
మనోజ్ఞా సుకుమారాచ సంధ్యాపుష్పీ మనోహరా॥

జాతీ, సురభిగంధా, సుమనా, సురప్రియా, మనోజ్ఞా, సుకుమారా, సంధ్యాపుష్పీ, మనోహరా, (రాజపుత్రీ, చేతకీ, మాలతీ, శైలభావినీ, జనేష్టా, హృద్యగంధా, చరికా, శైలమాలినీ, జాతికా, ప్రియంవదా, మాలినీ, వాసంతి, ప్రతాపంతి, సువసంతా, వసంతజా, వార్షికా, శ్వేతికా, భామినీ, రుచికా, రాత్రిపుష్పా, రాజ్ఞీ ఇవి తెల్లజాజిచెట్టు సంస్కృతనామములు, స్వర్ణజాతి, మనోజ్ఞా, ప్రియంవదా, నృపాత్మజా, జాతీ, వసంతజాతిజ. హేమజాతిక, పీతపుష్పా ఇవి స్వర్ణజాతిచెట్టు సంస్కృతనామములు. హిందీ — జాతీ, చమేలీ, పీలజాయి. కన్నడము — జాజీ.

Scientific (Jasminum gramdiflrum)

గుణముభావప్రకాశ.

శ్లో॥ జాతీయుగంతిక్త ముష్ణం తువరం లఘుదోషజిత్।
శిరోక్షి ముఖదంతార్తి విష కుష్ఠా నిలాస్రజిత్॥

తెలుపు(జాజి) పచ్చసన్న(జాజి) రెండుపువ్వుల జాజిచెట్లు చేదుగ, వేడిగ, వగరుగ, తేలికగ యుండును. మరియు శిరోరోగమును, ముఖరోగమును, దంతముల బాధను, విషమును, కుష్ఠును, వాతమును, రక్తదోషమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ జాతీయు తువరాతిక్తా లఘ్వీచోష్ణా కటుర్న్మృతా। ముఖం పాకం కఫం వాతం ముఖదంత శిరోరుజం॥ అక్షిరోగం విషం కుష్ఠం రక్తదోషం వ్రణం తథా। పిత్తం కృమీన్నాశయతి కలికాస్య వ్రణాపహా॥ విస్ఫోట నేత్రరుక్ఘ్న నాశినీ తిబుధాజగుః। పుష్పం సుగంధీ సంప్రోక్తం మనోజ్ఞం కఫ పిత్తజిత్॥

జాతి వగరుగ, చేదుగ, తేలికగ. వేడిగ, కారముగ యుండును. మరియు ముఖపాకమును, కఫమును, వాతమును, ముఖరోగమును, దంతరోగమును, శిరోరోగమును, నేత్రరోగమును, విషమును, కుష్ఠును, రక్తదోషమును, వ్రణమును, పిత్తమును, కృమిని నాశముచేయును.

పూమొగ్గలుకు్త వ్రణమును, విస్ఫోటమును, నేత్రరోగమును, కుష్ఠును నాశము చేయును. పువ్వు సుగంధమైనది. మనోజ్ఞమైనది. మరియు కఫమును, పిత్తమును, హరించును.

సన్నజాజిగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ స్వర్ణజాతీచ సంప్రోక్తా దంతశూల రుజాపహా।
రక్తదోషంచ పూయంచ కర్ణశూలంచ నాశయేత్॥
గుణాస్తస్యైవ జాత్యా విజ్ఞేయాః పూర్వసూరిభిః॥

పచ్చజాజి సన్నజాజి దంతశూలము, రక్తదోషమును, చెవిలో చీముకారుటను, చెవిపోటును నాశముచేయును. మరియు తక్కిన తెల్లజాజి గుణములుకూడాగలవు.

వివరణము.

జాతీతీగ పాకిను. ఆకు తెల్లటువ్వి ఆకు ఆకారముగా, మూడు ఆకుల దళముగా యుండు ను. పూలుగుత్తులుగా అంగుళము పొడవు గల గొట్టము గలిగి తెల్లని యైదుమిది రేకులు గలిగి అరంగళ ము వయామెటువు గలిగి వర్తుళముగా యుండును. మొగ్గ బిళ్ళ్యాలు గింజలైయుండును రాత్రి వికసించి సువాసనగలిగి యుండును. మాత్ర రెండుమాసములు. సదాపుష్పించును. పుష్ప ప్రధానమైనది.

సన్నజాజి పచ్చజాజి తీగపాకిను. ఆకులు చింతాకులవలె రెమ్మకు రెండువరుసలుగ సంప్రదాయముగా కొలగలిగి కొనలతో గూడి రెమ్మకుమూడు లేక ఐదు ఆకులుండును పూ మొగ్గ యెరుపు గలిగి సన్నగా గొనగలిగియుండి వికసించిన తెల్లని అయిదు రేకలుండి సువాసనగా యుండును. రా త్రి వికసించును. యెల్లప్పుడు పూయును. ఇది పుష్పప్రధాన మైనది.

విరజాజి పుష్పపేర్లు.

శ్లో॥ ఉపజాతిః సువర్ణాచ సుమనా శ్రీమతీతథా।
వర్ణపుష్పాచ చంబేలీ వలిహారిసాచ పేశికా॥

ఉపజాతి, సువర్ణా, సుమనా, శ్రీమతీ, వర్ణపుష్పా, చెంబేలి, వలిహారిసా, పేశికా ఇవి విరజాజి సంస్కృతనామములు హింది — చెమేలి, మొగరాశాభేదు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ చెంబేలి తువరాతిక్తా వ్రణ కుష్ఠాస్ర కాసజిత్।
శిరోక్షి ముఖగంతార్తి హరా త్వగ్దోషనాశినీ॥

విరజాజి వగరుగ, చేదుగ యుండును. మరియు వ్రణమును, కుష్ఠను, రక్తదోషమును, దగ్గును, శిరోబాధను, నేత్రరోగమును, ముఖజాడ్యమును, దంతపీడను, చర్మదోషమును హరించును.

వివరణము.

విరజాజితీగ పాకిను. ఆకులు పచ్చజాజి (సన్నజాజికన్న పెద్దగాయుండి రెమ్మకు మ మూడు లేక్కిరెడవ్యు యుండును. పూలు గుత్తులుగా తెల్లగా సన్నజాజి పూవుకన్న కొంచము పెద్ద విగా అయిదు రేకలు గలిగి సువాసనతో గూడియుండును. ఇది రాత్రి వికసించును. మొగ్గ సన్నని మొ నగలిగి సన్నజాజికన్న పొడవుగాయుండును. ఇది పుష్పప్రధాన మైనది. మాత్ర రెండుమాసములు. జాజి, సన్నజాజి, విరజాజి ఈమూడును, కాయలు కాయక పుష్పములు వికసించియుండి రాలిపోవును.

మల్లెపుష్పముపేర్లు.

శ్లో॥ మల్లికా భద్రవల్లీతు చారీచ వనచంద్రికా।
శీతభీరుః ప్రియా సౌమ్యా నారీష్టా గిరిజాసితా॥

మల్లికా, భద్రవల్లీ, గౌరీ, వనచంద్రికా, శీతభీరు, ప్రియా, సౌమ్యా, నారీష్టా, గిరిజా, సి తా, (మల్లీ, దమయంతీ, చంద్రికా, మోదినీ, ముక్తబంధనా, భూపదీ, భద్రవల్లీ, మదనీయా, గవా క్షీ, అష్టపదీ, చంద్రవల్లీ, తృణమాన్యా, నారీష్ట ఇవి మల్లెపుష్పము సంస్కృతనామములు. హింది — మోతియా. కన్నడము — మల్లిమల్లిగె. Scientific (Jasminum sambac)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మల్లికా కటుతిక్తోష్ణా చక్షుష్యా ముఖపాకనుత్।
కుష్ఠ విస్ఫోట కండూతి విష వ్రణ హరాపరా॥



మల్లెపుష్పము కారముగ, చేదుగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు ముఖపాక మును, కుష్ఠను, విస్ఫోటమును, దురదను, విషమును, వ్రణమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ మల్లికోష్ణా లఘుర్వృష్యా తిక్తాచ కటుకాహరేత్।
వాత పిత్తాస్ర దృగ్వ్యాధి కుష్ఠారుచి విష వ్రణాన్॥

మల్లెపుష్పము వేడిగ, తేలికగ, ధాతువృద్ధిగ, చేదుగ, కారముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, రక్తదోషమును, నేత్రవ్యాధిని, కుష్ఠను, అరుచిని, విషమును, వ్రణమును హరించును.

మరియుకైయదేవనిఘంటు.

శ్లో॥ మల్లికా సంభవం పుష్పం తిక్తం జయతిహాటకం।

మల్లెపుష్పము చేదుగలది. వాతహారకమైనదిగా యుండును.

వసంతకాలపు మల్లెపుష్పము పేర్లు.

శ్లో॥ వాసంతీ ప్రహసంతీచ మాధవీస్యా ద్వసంతజా।
శోభనా శీతసంవాసా శిష్టా వసంతదూతికా॥

వాసంతీ, ప్రహసంతీ, మాధవీ, వసంతజా, శోభనా, శీతసంవాసా, శిష్టా, వసంతదూతికా, (మహాజాతి, శీతసహా, మనుజతాలా, భ్రమరబాంధవా, విమలా, రాత్రిపుష్పీ, శేఫకా, గృహభా మినీ, పాగటీ, చండా, ప్రహసంతీ, ఇవి వసంతకాలపు మల్లె సంస్కృతనామములు. హింది — వా సంతీ. కన్నడము — విలివంతిగె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వాసంతీ శిశిరాహృద్యా సురభిః శ్రమహారిణీ।
ధమ్మిల్లా మోదినీమంద మదనీ న్మాన దాయినీ॥

వసంతకాలపు మల్లెపుష్పము శీతలముగ, మన ప్రియముగ, సువాసనగ, శ్రమహరముగ, కొప్పుకందమైనదిగ, కొంచము మదముగ యుండును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ వాసంతీ వాత పిత్తఘ్నీ నేత్రరోగ హరాపరా।
అత్యంత సౌరభానిత్యం శుక్రవృద్ధి కరీనృణాం॥

వసంతకాలపు మల్లెపుష్పము అమితసువాసనగ, వింట్రుకలను వృద్ధిపరచునదిగ యుండును. మరియు వాతమును, పిత్తమును, నేత్రరోగమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ వాసంతీ శీతలాలఘ్వీ తిక్తాదోష త్రయాస్రజిత్॥

వసంతకాలపు మల్లెపుష్పము శీతలముగ, తేలికగ, చేదుగ యుండును. మరియు త్రిదోషము లను, రక్తదోషమును హరించును.

గ్రీష్మఋతువు మల్లెపుష్పము పేర్లు.

శ్లో॥ నవమల్లికా తిమోదా గ్రీష్మీచ గ్రీష్మోద్భవా చసా।
సప్తలా సుకుమారాచ సురభీ మాధవిమల్లికా॥

వనమల్లికా, అతిమోదా, గ్రీష్మ, గ్రీష్మోద్భవా, సప్తలా, సుకుమారా, సురభీ, సూచివ ల్లికా, (మధుగంధా, శతభీరు, నేవాళి, కాంతా, సుకుమారీ, ఇవి గ్రీష్మఋతు మల్లెపూల సంస్కృత నామములు. హిందీ — సేవారి. కన్నడము — [illegible]

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వనమల్లికా శీతా తిక్తా సురభిః సర్వరోగహృత్ ॥

గ్రీష్మఋతు మల్లెపుష్పము అతిశీతలముగ, సువాసనగ, సమస్తరోగములను హరించునదిగ యుండును.

వర్షాకాలపుమల్లెపూల పేర్లు.

శ్లో॥ వార్షికా త్రిపుటా త్ర్యసా సుహాసా సులభా ప్రియా ।
శీతవల్లీ షట్పదానందా సవర్ణా ముక్తబాంధవా ॥

వార్షికా, త్రిపుటా, త్ర్యసా, సుహాసా, సులభా, ప్రియా, శీతవల్లీ, షట్పదానందా, సవర్ణా, ముక్తబాంధవా, (స్వల్ప, ఈశప్రియ, ముక్తగంధా, శీతభూ, ఇవి వర్షాకాలపు మల్లెపువ్వుల సంస్కృతనామములు. హిందీ — బేలపార్షికి. కన్నడము — కాడుమల్లెగ.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వార్షికా శిశిరాహృద్యా సుగంధిః పిత్తనాశనీ ।
కఫవాత విషస్ఫోట క్రిమిదోషామ నాశనీ ॥

వర్షాకాలపు మల్లెపుష్పము శీతలముగ, మనఃప్రియముగ, సుగంధముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, వాతమును, విషమును, విస్ఫోటమును, క్రిమిదోషమును, ఆమమును నాశము చేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ వార్షికీ శీతలాలఘ్వీ తిక్తా దోషత్రయాపహా ।
కర్ణాక్షి ముఖరోగఘ్నీ తత్తైలం తద్గుణం స్మృతం ॥

వర్షాకాలపు మల్లెపుష్పము శీతలముగ, తేలికగ, చేదుగ యుండును. మరియు త్రిదోషము లను, కర్ణరోగమును, నేత్రరోగమును, ముఖరోగమును హరించును. తైలము, పుష్పగుణములే కలిగి యుండును.

లక్షణము.

మల్లె గుల్మజాతిచెట్టు. ఇది తీగవలె వ్యాపించును. దీనిని పందిలివేసి దానిపైన వ్యా పింపజేయుదురు. కొన్నిచోట్ల గుల్మముగా భూమిమీద నే యుండును. దీనిఆకులు సంద్రముగా కొ నగలిగి నునుపుగా యుండును. ఇది తెల్లని పూలుపూయును. పూమొగ్గ వికసించక ముక్కుముడిలె యుండగనే కోసి మాలలుగుచ్చి యుపయోగింతురు. ఈ పుష్పము రాత్రికి వికసించును. ఇది పుష్పవా టికలలోను, తోటలలోను, గృహావరణములలోను సర్వత్రా యుండును. ఇది పుష్పప్రధానవృక్షము. ఈమల్లెలలోనే యెల్లప్పుడు పుష్పించు మల్లె ఆకారమంతయు మల్లెచెట్టు వలెనేయుండి ఆకులుమాత్ర ము కొంచము పొలగా యుండును. పూమొగ్గ మల్లెమొగ్గకన్నను, సన్నగా కొంచము పొడవుగలిగి యుండును. పుష్పించినరేకులు కొంచము సన్నగ పొడవుగలిగి యుండును. ఇది యెల్లప్పుడుపుష్పించు



ను. దీనిపుష్పము సామాన్య మల్లెపుష్పముకన్న అధికసువాసనగా యుండును. ఇదియు పుష్పవాటిక లలో విశేషముగా నుండును. మల్లె [illegible] గ్రీష్మఋతు భేదములు, ఋతుభేద పుష్పనామములుగాదురై యున్నవి

బొడ్డుమల్లె పేర్లు.

శ్లో॥ వల్లికా మోదినీ వాన్యా షట్పదీ కుమారికా ।
సుగంధాఢ్యా వృత్తపుష్పా ముక్తాభా వృత్తమల్లికా ॥

వల్లికా, మోదినీ, షట్పదీ, కుమారికా, సుగంధా, వృత్తపుష్పా, ముక్తాభా, వృత్తమల్లి కా, ఇవి బొడ్డుమల్లె సంస్కృతనామములు. హిందీ — బడీమోతియా. కన్నడము — దుండుమ ల్లిగె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ నేత్రరోగాపహారిణ్యా కటూష్ణా వృత్తమల్లికా ।
వ్రణఘ్నీ గంధబహులా ధారయత్యాస్య రోగదా ॥

బొడ్డుమల్లె కారముగ, వేడిగ, గంధబాహుల్యముగ యుండును. మరియు నేత్రరోగమును వ్రణమును, ముఖరోగమును, జ్వరరోగమును హరించును.

వివరణము.

బొడ్డుమల్లెచెట్టు మల్లెచెట్టువలె వ్యాపించదు, పొదగా పెరుగును, ఆకులు మల్లెఆకులకన్న పెద్దవి, పుష్పముకూడా పెద్దదిగా యుండును. ఇదియు రాత్రి పుష్పించును. ఇది పుష్ప ప్రధాన వృక్షము. ఇది సర్వత్రా పుష్పవాటికలలో యుండును.

అడవిమల్లె పేర్లు.

శ్లో॥ నేపాలీ గ్రీష్మికాలూతా కాపినీ వనవల్లికా ।

నేపాలీ, గ్రీష్మికా, లూతా, కాపినీ, వనవల్లికా, (మధుగంధా, సుర్పుష్పా, రాజాన దు, వనజా, మాధుర్యపుష్పికా, భద్రవాసా, వేలతా, గంధవిజయా, మాలికా, అతిమోదా, వనవా సినీ, నైపాలీ, ఇవి అడవిమల్లె సంస్కృతనామములు. హిందీ — వనమోగరా.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ నేపాలీ శీతలాతిక్తా లఘ్వీ దోషత్రయాపహా ।
కర్ణాక్షి ముఖరోగఘ్నీ తద్గుణా పుష్పమేవచ ॥

అడవిమల్లె పుష్పము శీతలముగ, చేదుగ, తేలికగ యుండును. మరియు త్రిదోషములను, కర్ణరోగమును, నేత్రరోగమును, ముఖరోగమును హరించును. చెట్టుకూడా పైగుణములే కలవు.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నేపాలీ కటుకాతిక్తా శీతాచ సుగంధికః ।
త్రిదోష నేత్రరోగఘ్నీ కర్ణాస్య రుజాపహః ॥
సర్వరోగ హరాప్రోక్తా గుణజ్ఞై పూర్వకోవిదైః ॥

అడవిమల్లె పుష్పము కారముగ, చేదుగ, శీతలముగ, సువాసనగ, తేలికగ యుండును. మరియు త్రిదోషములను, నేత్రరోగమును, కర్ణరోగమును, ముఖరోగమును, సమస్తవ్యాధులను హరించును.

విచారణము.

అడవిమల్లె అరణ్యములలో విశేషముగా యుండును. మల్లెవలెనే వ్యాపించును. ఆకులు మల్లె ఆకుల వలెనే యుండును. పుష్పములు సత్తుగా మల్లె పుష్పములకన్న చిన్నవిగా, సువాసనగా యుండును. దీని వేళ్లములో బుట్టలు అల్లెదరు చాలా గట్టిగా యుండును. ఇది పుష్పప్రధానమైనది.

మొల్లపుష్పముల పేర్లు.

శ్లో॥ కుందస్తు మకరందశ్చ అట్టహాసో మనోహరః।
ముక్తాపుష్పః సదాపుష్ప స్తారపుష్పో ట్టహాసకః॥

కుంద, మకరంద, అట్టహాస, మనోహర, ముక్తాపుష్ప, సదాపుష్ప, తారపుష్ప, అట్టహాస, (దమన, వనహాస, మహామోద, మనోజ్ఞ, భృంగానన్దా, హస్త, శ్యామోదమోదము, మనోరమ, మాధ్య, దలకోమ, దరట, శ్రీరత, అట్టపుష్పక, భృంగబంధు. ఇవి మొల్ల సంస్కృతనామములు. హింది — కుంద, కుందకేపృష్. కన్నడము — మురగి. Scientific (Jasminum Pupescens).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కుందో౽తి మధురః శీతః కషాయః కౌశ్యభావనః।
కఫపిత్త హరశ్చైవ సరోద్దీపన పాచనః॥

మొల్లపుష్పము అతిమధురముగ, శీతలముగ, వగరుగ, కేశభావనగ, విరేచనకారిగ, జఠరదీపనకారిగ, పచనము చేయునదిగ యుండును. మరియు కఫమును, పిత్తమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కుందంశీతం లఘుశ్లేష్మ శిరోరుగ్విష పిత్తహృత్॥

మొల్లపుష్పము శీతలముగ, తేలికగ యుండును. మరియు కఫమును, శిరోరోగమును, విషమును, పిత్తమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కుందః శీతో౽తి మధుర స్తువరః సారకో లఘుః। పాచకో దీపకో హృద్యః
కటుకస్తిక్తకః స్మృతః॥ పిత్తరోగ శిరోరోగ విషశోధామ నాశనః। రక్త
దోషంచ వాతంచ నాశయే దితికీర్తితం॥

మొల్లపుష్పము శీతలముగ, అతిమధురముగ, వగరుగ, విరేచనకారిగ, తేలికగ, తీక్ష్ణకారిగ, జఠరదీపనముగ, మనఃప్రియముగ, కారముగ, చేదుగ యుండును. మరియు పిత్తరోగమును, శిరోరోగమును, విషమును, వాపును, ఆమమును, రక్తదోషమును, వాతమును నాశము చేయును.

అడవిమొల్లపుష్పము పేర్లు.

శ్లో॥ యూథికా గణికాం బష్ఠా మాగధీ బాలపుష్పికా।
మోదనీ బహుగంధాచ భృంగానందా గజాహ్వయాం॥

యూథికా, గణికా, అంబష్ఠా, మాగధీ, బాలపుష్పికా, మోదనీ, బహుగంధా, భృంగానందా, గజాహ్వ.(యూని, పుణ్యగంధా, గణ్యాల్వా, చారుమోదా, హరిణీ, శంఖయూథికా, సుగంధికా, యూథికరుణీ, గజాహ్వాయ, ఇవి అడవిమొల్లి పుష్పము సంస్కృతనామములు. Scientific (Jasminum anricula).



పచ్చఅడవిమొల్లపుష్పము పేర్లు.

శ్లో॥ అన్యాయూథి సువర్ణాహ్వ సుగంధా హేమయూథికా।
యువతీష్టా వ్యక్తగంధా శిఖండీ నాగపుష్పికా॥

అన్యయూథి, సువర్ణాహ్వా, సుగంధా, హేమయూథికా, యువతీష్టా, వ్యక్తగంధా, శిఖండీ, నాగపుష్పికా, (సువర్ణయూథి, హరిణీ, పీతయూథి, పీతికా, కనకప్రభా, మనోహరా, గంధాఢ్యా, హేమపుష్పా, హైమా, హేమపుష్పికా, ఇవి అడవిమొల్లి సంస్కృతనామములు. హింది — జూఈ, పీలీజూఈ. కన్నడము — బిళియమొల్లె, యాదుమొల్లె.

గుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ యూథికా తిక్తకటుకా వాతోష్ణా కఫాపహా।
ముఖదంత శిరో నేత్రరోగాన్ హంతి వ్రణానపి॥

అడవిమొల్లి చేదుగ, కారముగ యుండును, మరియు వాతమును, పిత్తమును, కఫమును, ముఖరోగమును, దంతరోగమును, శిరోరోగమును, నేత్రవ్యాధిని, వ్రణమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ యూథియుగం హిమం తిక్తం కటుపాక రసంలఘు।
మధురం తువరం హృద్యం పిత్తఘ్నం కఫవాతలం॥
వ్రణాస్ర ముఖదంతాక్షి శిరోరోగ విషాపహం॥

తెలుపు, పసుపు, రంగు అడవి మొల్లపూలు రెండును, శీతలముగ, చేదుగ, కారముగ, కటుపక్వముగ, తేలికగ, మధురముగ, వగరుగ, మనోహరముగ, పిత్తహరముగ, కఫప్రదముగ, వాతజనకముగ యుండును. మరియు వ్రణమును, రక్తదోషమును, ముఖరోగమును, దంతవ్యాధిని, నేత్రరోగమును, శిరోరోగమును, విషమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ యూథికా యుగలంస్వాదు శిశిరం శర్కరాత్తిమత్।
పిత్తదాహ తృషాహారి నానాత్వగ్దోష నాశనం॥

తెలుపు, పసుపురంగుల అడవి మొల్లపూలు రెండును, మధురముగ, శీతలముగ యుండును, మరియు శర్కర ప్రమేహమును, పిత్తమును, తాపమును, దాహమును, సమస్త చర్మరోగములను నాశము చేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ సితపీత నీలమేచక నామ్నాః కుసుమేన యూథికాః కథితాః।
తిక్తహిమ పిత్త కఫామయ జ్వరఘ్నో వ్రణాది దోషహరాః॥
సర్వాసాం యూథికానాంతు రసవీర్యాది సామ్యతా।
సుగంధంతు సుగంధాఢ్యః స్వర్ణయూథి విశేషతః॥

తెలుపు, పసుపు, నీలరంగుగల భేద నామములుగల అడవి మొల్లపుష్పము లన్నియు చేదుగ శీతలముగ యుండును. మరియు పిత్తమును, కఫవ్యాధులను, జ్వరమును, వ్రణరోగమును హరించును, మరియు సమస్తమైన అడవిమొల్లి వృక్షములు, రసవీర్యములయందు, గుణములందు సమానమైనవి, వీనిలో పచ్చమొల్లపూలు, విశేష సువాసనగా యుండును.

వివరణము.

మల్లెతీగ పాకును, ఆకు మారేడాకు ఆకారముగా పొడవు తక్కువగా యుండును. గుత్తులుగా పూయును. మొగ్గ మల్లెమొగ్గ వలె సన్నముగా తెల్లగురువింద గింజలాపు యుండును. సన్నపు కాడ కలిగి విచ్చిన పిదప చాలా అందముగా యుండును. ఈపుష్పము చాలా కాలమున్న అతిసువాసనగా యుండును. ఇది కాయ కాయదు. పుష్పప్రధాన వృక్షము. మాత్ర గంధ మాసములు.

అడవిమల్లెతీగ ఆకారమంతయు దీనివలెనే యుండి, ఆకుకాండము పెద్దదిగా యుండి, పూలు తెలుపు, పసుపు, నీలపు మొదలగు రంగుల భేదముగా యుండును.

మాలతీపుష్పము పేర్లు.

శ్లో॥ మాలతీ సుమనా జాతి ర్వాసంతీ యువతీతథా ॥

మాలతీ, సుమనా, జాతీ, వాసంతీ, యువతీ ఇవి మాలతీ పుష్ప సంస్కృతనామములు. హిందీ — మాలతీ. Scientfic (Echites carophyllata)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ మాలతీ కఫ పిత్తాస్య దృగ్వ్రణ కృమి కుష్ఠజిత్ ।
చక్షుష్యం కుసుమంతస్యాః పత్రం లక్ష్మ కపిత్తజిత్ ।

మాలతీ కఫమును, పిత్తమును, ముఖరోగమును, వ్రణమును, కృమిని, కుష్ఠను హరించును. మాలతీపుష్పము నేత్రములకు హితవైనది. మాలతీఆకు కఫమును, పిత్తమును హరించు.

మరియుశోఢలనిఘంటు.

శ్లో॥ మాలతీ కఫ పిత్త స్త్రక్ దోష కృమి కుష్ఠనుత్ ।
వామనీ వ్రణ శోధన్యా పూతికర్ణస్య పాకహృత్ ।

మాలతీ వాంతిజనకమైనది మరియు కఫమును, పిత్తమును, రక్తవికారమును, చర్మరోగమును, కృమిని, కుష్ఠను, వ్రణమును, వాపును, శ్రీపపాది చీముకారుటను, హరించును.

లక్షణము.

మాలతీ చాలాపెద్దదిగా పాకి వ్యాపించును. దీనితీగ మొదలు, యాదలతీగవలె యుండును. దీని ఆకులుకూడ పాలతీగెఆకులవలె యుండి కొనతేరుముగా కొంచముమందముగా యుండును. ఆకుత్రుంచినను తీగత్రుంచినను కూడ పాలవలె తెల్లనిపాలువచ్చును. ఇది గుత్తులుగాపూయును. పూవు వికజాజి పువ్వంత యుండినను, గొట్టముకొంచెపుపొడవుగా పూవుతో సంబంధించి లావుగను, దిగువసన్నముగనుండును. రేకులు ఆయిదు రేకులుండును. రాత్రివికసించును. అధికసువాసన చాలాదూరమువరకు వ్యాపించును. కాయలుకాయదు. పుష్పప్రధానమైనది.

బంతిగురువిందపుష్పముపేర్లు.

శ్లో॥ మాధవీ చంద్రవల్లీచ పుండ్రకో మండకోపిచ ।
అతిముక్తో విముక్తశ్చ కాముకో భ్రమరోత్సవః ॥

మాధవీ, చంద్రవల్లీ, పుండ్రక, మండక, అతిముక్త, విముక్త, కాముక, భ్రమరోత్సవ, (మాధవిక, మధుసంతా, పరాశ్రయా, సుగంధ, భృంగప్రియా, భూమిమండపభూషణ, భద్రలతా, వాసంతీ, చంద్రకలతా, అతిముక్తక, విముక్తక, వసంతదూతి, పరాశ్రయ, అభీష్ట, కామ్మక, మండలప్రసార,



మండప, కామీ, పుష్పోద్ర, అభీష్టగంధక ఇవి బంతిగురువిందపుష్పము సంస్కృతనామములు. హిందీ–మాధవీ, వాసంతీ. కన్నడము — ఇంద్రగౌరి. Scientific (Gaertnera racemosa)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ మాధవీ కటుకా తిక్తా కషాయా మదగంధికా ।
పిత్త కాస వ్రణాన్ హంతి దాహ శోష వినాశినీ ।

బంతిగురువిందపుష్పము కారముగ, చేదుగ, వగరుగ, మదగంధముగా యుండును. మరియు పిత్తమును, దగ్గును, వ్రణమును, తాపమును, శోషను నాశము చేయును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ మాధవీ మధురా శీతా లఘ్వీ దోష త్రయాపహా ।

బంతిగురువిందపుష్పము మధురముగ, శీతలముగ, త్రిదోషహరముగ, నాశకశ్లేష్మహారముగ యుండును.

మరియుధన్వంతరినిఘంటు.

శ్లో॥ అతిముక్తస్తు కటుకో విద్రధి భ్రమ దోషజిత్ ।
రుధిరార్శః ప్రశమనో వ్రణ శోధనకృత్యపి ॥

బంతిగురువిందపుష్పము కారముగ యుండును. మరియు విద్రధిని, భ్రమదోషమును, రుధిరార్శమును, మొలలను, వ్రణమును, వాపును హరించును.

లక్షణము.

బంతిగురువిందతీగె చాలా పెద్దదిగా వ్యాపించును. ఇది తోటలలో వేసి పెంచెదరు. తీగ పైరంగు బూడిదవర్ణముగా యుండి కొంచము మెరుపు మచ్చలు కూడాయుండును. దీనిఆకులు జాజితీగ ఆకులవలెయుండును. దీని సువాసన యితర పరిమళపాత్రలతోటలకుకూడా వ్యాపించును. దీనిపూలు గుత్తులుగా పూయును. మాత్ర రెండు మాసములు. ఇది పుష్పప్రధాన వృక్షము.

పరా—బంతిగురువిందయను ప్రసిద్ధనామముగల బల్లపరుపు గుండ్రని యెర్రగురివిందలు గలవు. ఆబంతిగురువింద గింజలు ఫలించునదిచెట్టు గాని, లతకాదు. బంతిగురివిందచెట్టు కలువచెట్టు ఆకారము గల పెద్దవృక్షము. మాధవి, యనగా లతయైనట్టు అనేక అలంకార గ్రంధములలో మాధవీలతా యని యు దీనినామములలో భద్రలతా చంద్రకలతా మొదలగు నామవాచకములుండుటం బట్టియు ఇది ప్రసిద్ధముగా కనుపించు బంతిగురువింద వృక్షముగాక పైనవ్రాసిన్ని లతా విశేషమైయున్నది.

సంపెంగపేర్లు.

శ్లో॥ చంపకః స్వర్ణపుష్పశ్చ చాంపేయః శీతలచ్ఛదః ।
హేమాహ్వో హేమపుష్పశ్చ కాంచనో భ్రమరాతిథిః ॥

చంపక, స్వర్ణపుష్ప, చాంపేయ, శీతలచ్ఛద, హేమాహ్వ, హేమపుష్ప, కాంచన, భ్రమరాతిథి, (సుభగ, భృంగమోహీ, శీతల, సురభి, దీపపుష్ప, స్థిరగంధా, అతిగంధక, స్థిరపుష్ప, పీతపుష్ప, సుకుమార, వనదీప, షట్పదాతిథి, వనమాధిరాట్, వనమాధవ, వరల్డ్, ఉగ్రగంధ, పుణ్యగంధా, నాగపుష్పా, రమ్య, చల, షట్పదానంది, కుంజరీ, భద్రకరణీ, కుమారి, ఘనకేసరి ఇవి సంపెంగ సంస్కృతనామములు. హిందీ — చంపా. కన్నడము — సంపగె. Gold flower scientific (Senna Tora)

46

సంపెంగ పూవు పేర్లు.

శ్లో॥ శత్పలికా గంధఫలీ బహుగంధా గంధమోదినీ॥

గంధఫలీ, బహుగంధా, గంధమోదినీ, (చంపకశోరక్తఃపుష్ప) సంపెంగ పుష్పము సంస్కృత నామములు.

తెల్లసంపెంగ పేర్లు.

శ్లో॥ శ్వేతస్తు చంపకః ప్రోక్తో క్షుద్రచంపక ఇత్యపి॥

శ్వేతచంపక, క్షుద్రచంపక, (క్షీరవృక్ష ఇవి తెల్లసంపెంగ సంస్కృతనామములు. హిందీ— సఫేదచంపా. కన్నడము — బిళియచంపెగె.

సంపెంగగుణము రాజనిఘంటు.

శ్లో॥ చంపకః కటుక స్తిక్తః కషాయో మధురో హిమః।
కుష్ఠ కండూ వ్రణహారీ గుణాఢ్యో రాజచంపకః॥

సంపెంగ కారముగ, చేదుగ, శీతలముగ యుండును. మరియు తాపమును, కుష్ఠము, దురదను, వ్రణమును హరించును. రాజసంపెంగ అధికగుణము గలది.

మరియుభావప్రకాశ.

శ్లో॥ చంపకః కటు స్తిక్తః కషాయో మధురోహిమః।
విష కృమిహరః కృచ్ఛ్ర కఫ వాతాస్ర పిత్తజిత్॥

సంపెంగ కారముగ, చేదుగ, వగరుగ, మధురముగ, శీతలముగ యుండును. మరియు విషమును, కృమిని, మూత్రకృచ్ఛ్రము, కఫమును, వాతమును, రక్తదోషమును, పిత్తమును హరించును.

మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ చంపకం రక్తపిత్తఘ్నం శీతోష్ణం కఫనాశనం॥

సంపెంగ రక్తపిత్తహరముగ, శీతలముగ, వేడిగ, కఫనాశకరముగ యుండును.

పుష్పగుణము శోఢలనిఘంటు.

శ్లో॥ చాంపేయ కుసుమం శీతం కషాయం స్వాదుపాకిచ।
కఫపిత్త హరం తద్వత్స్వర్ణా గస్త్యాధ సంభవం॥

సంపెంగపుష్పము శీతలముగ, వగరుగ, మధురపక్వముగ యుండును. మరియు కఫమును, పిత్తమును హరించును. పొన్నపుష్పము కూడా ఇదేగుణములు గలది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ సుపర్ణ చంపకోప్యుక్తః శీతల స్తిక్తకః కటుః। తువరో మధురో వృష్యో హృద్యశ్చైవ సుగంధిదః॥ భ్రమరాణాం ఘాతకరో దాహపిత్త కఫాపహః। రక్తదోషం మూత్రకృచ్ఛ్రం వాతం కుష్ఠం విషంతథా॥ కృమికండూ వ్రణాంశ్చైవ నాశయే దితికీర్తితం॥

చమ్పసంపెంగ శీతలముగ, చేదుగ, కారముగ, వగరుగ, మధురముగ, ధాతువృద్ధిగ, మనఃప్రియముగ, సుగంధముగ, తుమ్మెదలను ఘాతచేయునదిగ యుండును. తాపమును, పిత్తమును, కఫమును, రక్తదోషమును, మూత్రకృచ్ఛ్రము, వాతమును, కుష్ఠును, విషమును, కృమిని, దురదను, వ్రణమును నాశముచేయును.



ఆకుగుణము పారిజాతనిఘంటు.

శ్లో॥ చాంపకం పత్రశాకంతు కషాయం కటుకంమధు।
గండమాలా రక్తపిత్త కుష్ఠవాతాంశ్చ నాశయేత్॥

సంపెంగఆకు వగరుగ, కారముగ, మధురముగ యుండును. మరియు గండమాలను, రక్తపిత్తమును, కుష్ఠము, వాతమును నాశముచేయును.

తెల్లసంపెంగగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతస్తు చంపకః ప్రోక్తః సరస్తిక్తః కటుస్మృతః।
తువరోష్ణః కుష్ఠకండూ వ్రణశూల కఫాపహః॥
వాతంచోదర రోగంచ అధ్మానం చైవ నాశయేత్॥

తెల్లసంపెంగ విరేచనకారిగ, చేదుగ, కారముగ, వగరుగ, వేడిగ యుండును. మరియు కుష్ఠును, దురదను, వ్రణమును, శూలమును, కఫమును, వాతమును, ఉదరరోగమును, కడుపుబ్బరమును, నాశము చేయును.

భూమిసంపెంగగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ భూమిజశ్చ చంపకశ్చోష్ణః కటుఃశోధ రుజాపహః।
గలగండం వ్రణంచైవ నాశయే దితికీర్తితం॥

భూమిసంపెంగ వేడిగ, కారముగ యుండును. మరియు వాపును, గలగండము, వ్రణమును నాశముచేయును.

అడవిసంపెంగగుణము రాజనిఘంటు.

శ్లో॥ వనచంపకః కటూష్ణో వాతకఫ ధ్వంసనీ వర్ణ్యః।
చక్షుష్యో వ్రణరోపీ వహ్ని స్తంభం కరోతియోగ గుణాత్॥

అడవిసంపెంగ కారముగ, వేడిగ, శరీరకాంతిజనకముగ, నేత్రములకు హితకరముగ, వ్రణరోపణముగ, యోగగుణమువలన, అగ్నిస్తంభన చేయునదిగ యుండును. మరియు వాతమును, కఫమును హరించును.

వివరణము.

సంపెంగవృక్షములు పూలకొరకుచేసిను చాలా శేదములుగా యుండును. అడ్డనరళ్ళ ఆకులవంటి ఆకులుగలిగి, పురిచేయ చెట్టువలె పాకినట్లు వ్యాపించునది. ఆకు వర్ణ పచ్చపుప్పుగలిగిన ఆకురేఖలుగల వెలగపండువంటి విశేషసువాసనగల పుష్పముగలిగి, ఆపుష్పరేకలు పండినరీతిగ పుట్టిన ప్రదేశమునకే యొనిమిది కాయలకన్న— గోలుగంగరేఖ కాయలవంటి కాయలుగాయు సంపెంగ. ఇహాఁ వృక్షమునకే యొనిమిది కాయలకన్న, తెల్లపుష్పములు పూచి, కాయలు కాయనిచెట్టు సంపెంగవృక్షములు. మరియు రేకులయందునను, తెల్లపుష్పములు పూచి, కాయలు కాయనిచెట్టు సంపెంగయు, వివిధపుష్పములెల్లా యందునను గలవు. కృష్ణవర్ణ పసిమిరంగుగల పుష్పములు పూయు సంపెంగయు, ఇవన్నియు పుష్పప్రధాన మైనవి.

గులాబీపుష్పము పేర్లు.

శ్లో॥ కుబ్జకో భద్రతరుణో బృహత్పుష్పోతి కేసరః।
మహాసహా కంటకాఢ్యో నీలాలికుల సంకులా॥

కుబ్జక, భద్రతరుణీ, బృహత్పుష్పా, అతికేశర, మహాసహా, కంటకాఢ్యా, నీలా, అతిమంజులా, (వృత్తపుష్పా, ఖర్వ, దేవతరుణీ, శాతకంటక, ఇవి గులాబిపుష్పము సంస్కృతనామములు. హింది — గులాబ. ఆంగ్లము — Roseblorel Scientific (Rosa Pubescens)

గుణము భావప్రకాశ.

శ్లో॥ కుబ్జకః సురభిః స్వాదుః కషాయానురసః సరః।
త్రిదోష శమనోవృష్యః శీతహార్ద్రాచ సన్మృతః॥

గులాబీ సువాసన, మధురముగ, వగరురసముగ, విరేచనకారిగ, త్రిదోషశమనముగ, ధాతువృద్ధిగ, శైత్యహరముగ యుండును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ కుబ్జకః సురభిః శీతో రక్త పిత్త కఫాపహః।
పుష్పంతు శీతలం వర్ణ్యం దాహఘ్నం వాత పిత్తజిత్॥

గులాబీ సువాసనగ. శీతలముగ యుండును. మరియు రక్తపిత్తమును, కఫమును హరించును. మరియు తాపమును, వాతమును, పిత్తమును హరించును,

యర్రగులాబీగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ రక్తస్తు కుబ్జకో రక్త వికృతేనాశకో మతః।
వృశ్చికాణాం విషం శ్చైవ త్రిదోషం నైవనాశయేత్॥
అన్యేగుణాః సముద్దిష్టాః శ్వేతకుబ్జక వద్బుధైః॥

యర్రగులాబీ రక్తవికారమును, తేలువిషమును, త్రిదోషములను, నాశముచేయును. తక్కిన తెల్లగులాబీకిగల గుణములన్నియు గలవు.

వివరణము.

గులాబీ పువ్వులచెట్టు ఇది పుష్ప వనములలోను గృహారామములలోను వేసి పెంచెదరు. ఇది అనేక భేదజాతిపుష్పములను పూయును. షుమారు రెండువందలకరముల పూలుపూయును. వీనిలో ఐదు లేక ఆరు జాతులు పూలు మాత్రమే సువాసనగలిగి యుండును. తక్కినవి అందమునకుమాత్రమే. ఇది యెల్లప్పుడు పుష్పించును. గులాబిచెట్టు పొదలిలావు కొమ్మలు 6 అడుగుల యెత్తువరకు పెరుగును. కొమ్మల నిండుగా కొంకిముండ్లవలె ముళ్లుండును. ఆకులు చిల్లులుగ యుండును. ఆకుకాడకు కూడ ముండ్లుండును. పువ్వు గుండ్రముగ అనేక రేకులుగలిగి అరచేతి వెడల్పు వరకుయుండును. వీనిలో గులాబీరంగుపువ్వు అతియెరుపు రంగుగల పుష్పము యెక్కువ సువాసనగా యుండును. ఈ పూలయందు విరేచనము చేయు శక్తిగలదు. యూనాని గ్రంథములలో దీనియుపయోగము యెక్కువగా చెప్పబడినది. ఇది పువ్వు ప్రధానమైనది. కాయలు కాయదు. ఈపువ్వురేకులును, పటికబెల్లపు చూర్ణమును, జాడీలయందు యూరబెట్టి గుల్కందును తయారు చేయుదురు. ఇది సర్వత్రా యుండును.

తెల్ల మొగలిచెట్టుపేర్లు.

శ్లో॥ కేతకీ సూచిపుష్పాచ క్రకచా ధూళిపుష్పికా।
స్థిరగంధా దలపుష్పా పాంసులా దీర్ఘపత్రికా॥

కేతకీ, సూచిపుష్పా, క్రకచా, ధూళిపుష్పికా, స్థిరగంధా, దలపుష్పా, పాంసులా, దీర్ఘపత్రికా, (గంధపుష్పా, ఇందుకలికా, సూచికాపుష్పా, జంబుక, క్రకచచ్ఛద, హలినీ, జంబులా,



చామరపుష్పా, కేతకీ, ఇవి తెల్లమొగలి సంస్కృతనామములు. హింది — కేవడా, కన్నడము — కేదగె. Scientific (Pandanus odoratissimus)

పచ్చమొగలిపేర్లు.

శ్లో॥ స్వర్ణాదికేతకీ త్వన్యా హైమీ హేమకేతకీ।
స్వర్ణపుష్పీ భిన్నరుహా కనకప్రసవాతథా॥

స్వర్ణకేతకీ, హైమీ, హేమకేతకీ, స్వర్ణపుష్పీ, భిన్నరుహా, కనకప్రసవా, (లఘుపుష్పా, సుగంధికీ, విష్ణువల్లభా, కామఖడ్గదలా ఇవి పచ్చమొగలి సంస్కృతనామములు. హింది — పీలాకేవడా, కన్నడము — కేదగె.

గుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ కేతకీ కటుకా స్వాద్వీ లఘు స్తిక్తా కఫాపహా॥

మొగలి కారముగ, మధురముగ, తేలికగ, చేదుగ, కఫహారముగయుండును.

ద్రవ్యగుణము భావప్రకాశ.

శ్లో॥ కేతకః కటుకః స్వాదుర్లఘు స్తిక్తః కఫాపహః।
ఉష్ణతిక్త రసాజ్ఞేయా చక్షుష్యా హేమకేతకీ॥

తెల్లమొగలి కారముగ, మధురముగ, తేలికగ, చేదుగ, కఫహారముగ యుండును. పచ్చమొగలి వేడిగ, చేదుగ, నేత్రములకు హితవుగ యుండును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ కేతకీ కుసుమం వర్ణ్యం కేశదౌర్గంధ్య నాశనం। హేమాభం మదనోన్మాదవర్ధనం సౌఖ్యకారిచ॥ తస్య స్తనోతి శిశిరః కటుః పిత్తకఫాపహః। రసాయన కరోబల్యో దేహదార్ఢ్య కరఃపరః॥

తెల్లమొగలిపువ్వు శరీరకాంతిజనకముగ, వెంట్రుకల దుర్గంధనాశకముగ యుండును. పచ్చమొగలిపువ్వు మదమును, ఉన్మాదమును వృద్ధిచేయునదిగ సౌఖ్యకరముగ యుండును. మొగలిదుంప అతిశీతలముగ, కారముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ బలప్రదముగ, దేహమునకు దార్ఢ్యజనకముగ నుండును. మరియు పిత్తమును, వాతమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతాతు కేతకీకట్వీ స్వాద్వీతిక్తా లఘుస్స్మృతా। విషంకఫం నాశయతి పుష్పమస్యా లఘుస్స్మృతం॥ కటుతిక్తం కాంతికర ముష్ణంవాత కఫాపహం। కేశదుర్గంధ తాపఘ్నం కేసరః స్నిగ్ధకంఠహా॥ కించిదుష్ణం ఫలంస్వాదు వాతమేహ కఫాపహం। సువర్ణ కేతకీతిక్తా నేత్ర్యాచోష్ణా లఘుస్స్మృతా॥ కటుకా మధురాచైవ విషకుష్ఠఘ్నవినాశినీ। అస్యాఃపుష్పం సుఖకరం కామోద్దీపనకారకం॥ కించిదుష్ణంచ కటుకంతిక్తం నేత్ర్యం సుగంధికం। స్తనశాఫస్యాతి శిశిరో దేహదార్ఢ్య కరఃపరః॥ బల్యోరసాయనః పిత్తకఫస్యాచ వినాశకః। ఫల కేసరయోశ్చైవ గుణాః పూర్వోక్త వన్మతాః॥

తెల్లమొగలిచెట్టు కారముగ, మధురముగ, చేదుగ, తేలికగ యుండును. మరియు విషమును, కఫమును హరించును. పువ్వు తేలికగ, కారముగ, చేదుగ, శరీరకాంతి కరముగ, వేడిగ

యుండును, మరియు వాతమును, కఫమును, వెంట్రుకల దుర్గంధమును, తాపమును హరించును. కేశరములు, పిత్తము, మదమును హరించును. కొంచెము చేదిగలది. ఫలము మధురమైనది. మరియు వాతమును, ప్రమేహమును, కఫమును హరించును.

పచ్చమొగలిచెట్టు చేదుగ, నేత్రములకు హితముగ, వేడిగ, తేలికగ, కారముగ, సూక్ష్మముగ యుండును. మరియు విషదోషమును, కఫమును నాశముచేయును. పువ్వు, సుఖకరముగ, కామమును వృద్ధిపరచునదిగ, కొంచెము వేడిగ, కారముగ, చేదుగ, నేత్రములకు హితకరముగ, సుగంధముగ యుండును.

మొగలిదవ్వలు అతిశీతలముగ, దేహమునకు, దార్ఢ్యమును కలిగించునదిగ, క్షారముగ, బలప్రదముగ, రసాయనముగ యుండును. మరియు పిత్తమును, కఫమును నాశముచేయును. పచ్చమొగలికాయ కేసరములు, తెల్లమొగలికాయ కేసరముల గుణములు గలిగియుండును.

మరియు ఆత్రేయసంహిత.

శ్లో॥ కేతకీ వాతలావృష్యా తంద్రానిద్రా కరీమతా॥

మొగలి వాతజనకముగ, ధాతువృద్ధిగ, తంద్రను, నిద్రను కలిగించునదిగ యుండును.

వివరణము.

మొగలి మధ్యమజాతి వృక్షము. దీనిమాను కొబ్బరిచెట్టువలె అరలవంటి రేఖలేర్పడి యుండును. దీని ఆకులు చెరకు ఆకులవలె పొడవుగాయుండి, చెరుకుఆకులకన్న మందముగలిగి, ఆకు ప్రక్కలను సన్న ముండ్లుగలిగి యుండును. కొమ్మ చివరను ఆకులు కప్పుకొనియున్న రెమ్మ గల తెల్లని పువ్వులు. ఆకులలో బూడిదవంటి పరాగముతో గూడిన పూదిమ్మలుండును. అదిమ్మలపై రేకులు తెల్లగా, అతికోమలముగా, అతిసువాసనగా యుండును. గాని లోపటి పరాగముగల దిమ్మలకు సువాసన యుండదు. ఆకులతో గూడిన కలనే మొగలిపొట్ట, లేక పువ్వయనెదరు. ఆపొట్టనిండ కేశునే తలను ధరింతురు. కాయ, అనాసపకాయ ఆకారముగా, గట్టిగా, ఎఱ్ఱరంగు వేసిన దానివలెనే యుండును. ఈచెట్టునకు యూడలుగా దిగి, భూమిలో పాదుకొనును. వాటిని మొగలి చంట్లనియెదరు. అచంట్లను గంధక పద్ధతులయోగింతురు. మరియునేక అన్యవనోపయోగములకు పనికివచ్చును. పచ్చని పూరేకులుగలది స్వర్ణకేతకి యనెదరు. ఇవి నీటిపరిదేశములలోను, ఇసుక పరిదేశములలోను, విశేషముగా యుండును. ఆంధ్రదేశమం దంతటను తెల్లమొగలి విశేషముగా కలదు. మార్చి ఒకమాసము, పువ్వు లేకలు, ఉడలు పరిధానము.

మందారముపేర్లు.

శ్లో॥ జపాఖ్యా ఓండ్రకాఖ్యాచ రక్తపుష్పీ జపాచసా।
అర్కప్రియా ఓండ్రపుష్పీ పారిలికా హరివల్లభా॥
జపారక్తా జపా శ్వేతోద్విధా పుష్పప్రభేద తః॥

జపాఖ్యా, ఓండ్రకాఖ్యా, రక్తపుష్పీ, జపా, అర్కప్రియా, ఓండ్రపుష్పా, పారిలికా, హరివల్లభా, (త్రిసంధ్యా, సారుణా, సితా, ఇవి ఎఱ్ఱపూల, తెల్లపూల మందార. సంస్కృత నామములు. హింది — ఓడహుల్, జవా, గుడహుర, కన్నడము — దాసవల. అరవము — దాసనళ్, సెంబరత్తై. Scientific (Hibiscur Qosasimensis)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ జపాతు కటు రుష్ణాస్యా దింద్రిలుప్తక నాశకృత్।



విస్ఫోటి జంతుజననీ సూర్యారాధన సాధనే॥

మందారము కారముగ, వేడిగ, వాంతికరముగ, జంతుజనకముగ, సూర్యారాధన సాధనముగ, ఇంద్రలుప్తమును, (పేనుకొరికి వెంట్రుకలురాలుటను, నాశముచేయునదిగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ జపాసంగ్రాహిణీ కేశ్యా త్రిసంధ్యా కఫవాతజిత్॥

తెల్లపువ్వుమందారము మలబద్ధముగ, వెంట్రుకలను వృద్ధిపరచునదిగ యుండును. ఎఱ్ఱతెల్లమందారము. కఫమును, వాతమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ జపాశీతాచ మధురాస్నిగ్ధా పుష్టి ప్రదామతా। గర్భవృద్ధి కరీగ్రాహి
కేశ్యాజంతు ప్రదామతా॥ వాంతిజంతు కరావాహా ప్రమేహఘ్నీ వినాశ
నః జపాపుష్పంలఘు గ్రాహీరిక్తం కేశవివర్ధనం॥

మందారము శీతలముగ, మధురముగ, స్నిగ్ధముగ, పుష్టిప్రదముగ, గర్భవృద్ధికరముగ, మలబద్ధముగ, వెంట్రుకలకు హితవుగ, జంతుప్రదముగ, వాంతిజనకముగ యుండును. మరియు తాపమును, ప్రమేహమును, మొలలను, ధాతురోగమును, ప్రదరమును, ఇంద్రలుప్తమును నాశముచేయును. మందారపువ్వు తేలికగ, మలబద్ధముగ, చేదుగ, వెంట్రుకలను వృద్ధిపరచునదిగ యుండును.

ఘృతపక్వపుష్పగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ ఘృతేన భర్జితజపా స్త్రీయా ర్తవం కురుతేసుఖం॥

నేతితో వేయించిన మందారపువ్వు స్త్రీలకుసుఖముగా రజోధర్మమును కలిగించును.

వివరణము.

మందారము మధ్యమజాతివృక్షము. దీనిఆకులు గుండ్రముగా, చుట్టూ కంగోరాలుగలిగి, పొదవలెగల కొమ్మగలిగి, జాతెత్తునకు ఎదుగుచుండును. దీనికి ఎఱ్ఱని, పెద్దవిద్ద రేకులుగల పట్టెదులా పూవులు పూచును. తెల్లమందారపు చెట్టు బాగమంతయు, దీనివలెనేయుండి, పూవుమాత్రము తెలుపు పూలుపూయును. ఇవి కాయలుకాయవు. పువ్వుప్రధాన వృక్షము. దీని ఎఱ్ఱపువ్వులను, అనేక ఔషధములలో యుపయోగింతురు. మాత్ర లెండుమాసములు. దీని ఎఱ్ఱపువ్వులను, అనేక అవసరములలో యుపయోగింతురు. దీనికి రాపానతో చెట్టునిండా వా... ఇవి తోటవనములలోను, అరణ్యములలోను, సర్వత్రాయుండును. దొరకలదు.

పొగడపేర్లు.

శ్లో॥ వకుళః సింధుగంధశ్చ మద్యగంధో విశారదః।
మధుగంధో గూఢపుష్పో నిమ్నకేసర వంజులా॥

వకుల, సింధుగంధ, మద్యగంధ, విశారద, మధుగంధా, గూఢపుష్ప, నిమ్నకేసర, వంజుల, (తైలాంగ, శింహ్వాకేసర, కేసర, కంఠ, మధుమంజర, వరలబ్ధ, ముకుల, సీధుగంధ, వకుల, శ్రీ... మధుమధు, భ్రమరానంద, స్త్రీముఖగంధ, దోహల, మధుపుష్ప, స్థిరకుసుమ, సురభి, శారదిక, మద్యమోద, ఇవి పొగడ సంస్కృతనామములు. హింది — మౌలసిరి. వకుల. కన్నడము — రెంజె, అరవము — మగిలమారం. Scientific (Himnseps Elengi)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వకులః శీతలోహృద్యో విషదోష వినాశనః।
మధురశ్చ కషాయశ్చ మదాఢ్యో హర్షదాయకః॥

పొగడ శీతలముగ, మనఃప్రియముగ, విషదోషనాశకముగ, మధురముగ, వగరుగ, మదాఢ్యముగ, హర్షదాయకముగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ వకులస్తువరోనుష్ణః కటుపాక రసోగురుః।
కఫపిత్త విషశ్విత్ర కృమిదంత గదాపహః॥

పొగడ వగరుగ, వేడిచేయకను, కారముగ, కటుపాక్యముగ, గురుకరముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, విషమును, బొల్లిని, కృమిని, దంతరోగమును హరించును.

పుష్పగుణము రాజనిఘంటు.

శ్లో॥ వకుల పుష్పంచ రుచ్యం క్షీరాస్యం సురభి శీతలంమధురం।
స్నిగ్ధకషాయం కథితం మలసంగ్రహ కారకంచైవ॥

పొగడపుష్పము రుచికరముగ, క్షీరములుగలదిగ, సువాసనగలదిగ, శీతలముగ, మధురముగ, స్నిగ్ధముగ, వగరుగ, మలసంగ్రహముగ యుండును.

మరియు.

శ్లో॥ వకుల పుష్పంమధురం కషాయం శీతలంమతం।
హంతిపిత్త కఫాస్రాని రక్తపద్మ సమంతథా॥

పొగడపుష్పము మధురముగ, వగరుగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, రక్తదోషమును, యెఱ్ఱపద్మమువలె నాశము చేయును.

ఫలగుణము శోఢలనిఘంటు.

శ్లో॥ వకులస్య ఫలంరూక్షం విశదం స్తంభనంగురు। కషాయం మధురం శీతం,
శ్లేష్మఘ్నం కఫపిత్తహృత్॥ దంతదార్ఢ్య కరంగ్రాహి విబంధాధ్మానవాత
కృత్। తద్బీజం దంతబాలఘ్నం నస్యాచ్ఛీర్ష రుజాపహం॥

పొగడఫలము రూక్షముగ, విశదముగ, స్తంభనముగ, గురుకరముగ, వగరుగ, మధురముగ, శీతలముగ, శ్లేష్మఘ్నముగ, కఫహరముగ, పిత్తనాశకముగ, దంతములకు దార్ఢ్యమునుకలిగించునదిగ, గ్రాహకముగ, మలబద్ధముగ, కడుపుబ్బరముగ, వాతజనకముగ యుండును.

పొగడబీజము కదిలినదంతములను స్థిరపరచునదిగ, నస్యముచేసిన తలనొప్పిని తగ్గించునదిగ యుండును.

పెద్దపొగడపేర్లు.

శ్లో॥ శివమల్లీ పాశుపత ఏకాష్ఠీలో బుకో వసుః॥

శివమల్లి, పాశుపత, ఏకాష్ఠీల, బుక, వసు, (శైవ, శివపిండ, సువ్రత, కసుక, శివాంగి, శివేష్ట, కృమిఘ్నారక, శివాహ్లాద, శాంభవ, ఇవి పెద్దపొగడ సంస్కృతనామములు. హిందీ — బడా మౌలసిరి, వకహులా.



గుణము భావప్రకాశ.

శ్లో॥ బుకోనుష్ణః కటుస్తిక్తః కఫపిత్త విషాపహః।
యోనిశూల తృషాదాహ కుష్ఠ శోథార్శనాశనః॥

పెద్దపొగడ వేడిచేయనిదిగ, కారముగ, చేదుగ యుండును. మరియు కఫమును, పిత్తమును, విషమును, యోనిశూలలను, దాహమును, తాపమును, కుష్ఠమును, వాపును, మొలలను నాశముచేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ బకోతి శిశిరస్తిక్తో మధురో మధుగంధకః।
పిత్తదాహ కఫశ్వాస శ్రమహారోచ దీపనః॥

పెద్దపొగడ శీతలముగ, చేదుగ, మధురముగ, మధుగంధముగ, జఠరదీపనముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, కఫమును, శ్వాసము, శ్రమను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ స్థూలపుష్పంచ వకులో దీపనో మధురః కటుః।
పిత్త దాహ కఫ శ్వాస మూత్ర కృచ్ఛ్ర విషశ్రమాన్॥
అశ్మరీం నాశయత్యేవ మదగంధిశ్చ విద్యతే॥

పెద్దపొగడ జఠరదీపనముగ, మధురముగ, కారముగ, మధుగంధముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, కఫమును, శ్వాసము, మూత్రకృచ్ఛ్రము, విషమును, శ్రమను, శిలామేహమును నాశముచేయును.

వివరణము.

పొగడవృక్షము పెద్దదిగా పెరుగును. దీనికఱ్ఱ అతిదృఢముగా బహుబరువుగా దృఢముగా యుండును. ఆకులు చేరెడు ఆకులవలె యుండును. పూలు నక్షత్రముగా సన్నని రేకలు గలిగి అతిసుగంధముగా యుండును. పుష్పమెండినను సువాసన తగ్గదు. ఈ పుష్పమునందు తైలము కూడ కలదు. దీని కాయలు సుందరముగా కొనగలిగి అందముగా పచ్చిసమయములో ఆకుపచ్చగను, పండిన యెరుపుగను యుండును. పండును తినిన మధురముగ వగరుగ యుండును. బీజము పొడవుగ బాదంబీజమువలె యుండును. పెద్దపొగడచెట్టు ఆకారమంతయు పొగడవలెనే యుండును. కాని దీనికాయలు కాయక పూలుమాత్రము పూయును. పూవు పొగడపుష్పముకన్న తెలుపుగా పెద్దదిగా యుండును. కాయలు కాయనిచెట్టు అరుదుగా యుండును. ఈ చెట్లను తోటలలో విశేషముగా వేసి పెంచెదరు. ఇవి సర్వత్రా దొరకును. మాత్ర రెండు మాసములు. త్వక్పుష్పఫలములునూ యుపయోగము.

లోలుగుపేర్లు.

శ్లో॥ ముచుకుందః ఛత్రవృక్షః సుదలః బహుపత్రకః।
దీర్ఘపుష్ప స్సుపుష్పశ్చ చిత్రకః ప్రతివిష్ణుకః॥

ముచుకుంద, ఛత్రవృక్ష, సుదల, బహుపత్రక, దీర్ఘపుష్ప, చిత్రక, ప్రతివిష్ణుక, (బహుపత్ర హరివల్లభ, రక్తప్రసవ, మండీవృక్షమహాసారక, అర్ధాలక్షక, అర్ధక, లక్ష్మణాక ఇవిలోలుగు సంస్కృతనామములు. హిందీ — మచకన, ముచుకంద. కన్నడము — ముచుకుంద [illegible] అరవము — [illegible].

Scientific (Pteros Prmum suberifolium)

గుణము భావప్రకాశ.

శ్లో॥ ముచుకుంద: శిరః పీడా పిత్తాస్ర విషనాశనః॥

లోలుగుపూవు శిరోబాధను, పిత్తమును, రక్తదోషమును, విషమును నాశముచేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ ముచుకుంద: కటుస్తిక్తః కఫ కాస వినాశనః కంఠదోషహరః।
త్వగ్దోష శోఫ శమనో వ్రణ పామావినాశకృత్॥

లోలుగుపువ్వు కారముగ, చేదుగ యుండును. మరియు కఫమును, దగ్గును, కంఠరోగమును, చర్మరోగమును, వాపును, వ్రణమును, పామయును దద్దును, నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ముచుకుంద: కటుశ్శోష్ణ తిక్తః స్వర్య: కఫాపహః।
కాస త్వగ్దోష శోఫఘ్నః శీర్షపీడా నివారకః॥
త్రిదోష రక్తపిత్తఘ్నః పిత్త రక్త వికారనుత్॥

లోలుగుపువ్వు కారముగ, వడిగ, చేదుగ, స్వరమునకు హితమ్ముగ యుండును. మరియు కఫమును, దగ్గును, చర్మదోషమును, వాపును, శిరోబాధను, త్రిదోషములను, రక్తపిత్తమును, రక్తవికారమును హరించును.

వివరణము.

లోలుగువృక్షము పెద్దదిగా పెరుగును. అరణ్యములయందు పర్వతములయందును విశేషముగా యుండును. దీనిఆకులు పొడవుగయుండి ఆకులవెడల్పు మూఁడంగుళములు మూడు. నాలుగు కొన లుండునవికొన్ని రెండుకొన చీల్లలుగలిగి వెడల్పుగా యుండునవికొన్ని లోపట నునుపుగను వెనుకప్రక్కను తెల్లని నూగుగలిగి యుండును. ఈ ఆకులతో విస్తళ్ళు కట్టుదురు. పుష్పము మందముగ రేకలుగలిగి గోలగాయుండి ఆరేకలు విడి లోపట సన్నని యెఱుపు పసుపు రంగులుగ పూరేకలుండును. గోలగానుండు కాయలు కాయును. ఇదిపుష్ప ప్రధానమైనది.

తిలకపుష్పముపేర్లు.

శ్లో॥ తిలకః పూర్ణ శ్రీమాంశ్చ క్షురకశ్ఛత్రపుష్పకః।
మృతజీవా స్థిరపుష్పీ ముఖమండన పుండ్రకః॥

తిలక, పూర్ణ, శ్రీమాన్, క్షురక, ఛత్రపుష్పక, మృతజీవా, స్థిరపుష్పీ, ముఖమండన, పుండ్రక, (పురుష, ఛిన్నపుష్పక, విశేషక, పుండ్ర, ఛిన్నరుహా, వజ్రరుహా, తరుణీకటాక్ష, కామీ, వాసంత, సుందర, దుగ్ధరుహా, ఫాలవిభూషణసంజ్ఞ, శేఖర, వర, చిత్ర, విచిత్ర ఇవి తిలకపుష్ప సంస్కృతనామములు. హిందీ—తిలకపుష్ప.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ తిలకో మధురస్నిగ్ధో వాత పిత్త కఫాపహః।
బలపుష్టికరో హృద్యో లఘుర్మే దీపివర్ధనః॥

తిలకపువ్వు, మధురముగ, స్నిగ్ధముగ, బలప్రదముగ, పుష్టికరముగ, మనఃప్రియముగ, తేలికగ, కాంతిపువ్వు వృద్ధిపరమునదిగ యుండును. మరియు వాతమును, పిత్తమును, కఫమును హరించును.



మరియు భావప్రకాశ.

శ్లో॥ తిలకః కటుకః పాకే రసేతోష్ణో రసాయనః।
కషాయస్తు కృమిర్వస్తి ముఖదంత గదాపహారకృత్॥

తిలకపుష్పము కటుపక్వముగ, కారముగ, వడిగ, ఆయుర్వారోగ్యములను నిచ్చునదిగ యుండును. మరియు కఫమును, దద్దును, కృమిని, వస్తిరోగమును, ముఖరోగమును, దంతరోగమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ తిలకో మధురస్స్నిగ్ధః పౌష్టికో బలమేదకృత్। హృద్యో లఘు రసేతుష్ణః
పాకేచోష్ణ కరస్స్మృతః॥ రసాయన స్తీక్ష్ణ మాక్షో దంతరుక్కృమి కఫహః
వాతపిత్త కఫఘ్నశ్చ విషకండూ వ్రణాపహః॥ రక్తరుగ్గుల్మ రుగ్వస్తి రుజాం
నాశ కరస్స్మృతః। తిలకస్తూ రయోగేన గుల్మశూలో దరాపహః॥

తిలకపుష్పము మధురముగ, స్నిగ్ధముగ, పుష్టికరముగ, బలప్రదముగ, మేదోజనకముగ, మనఃప్రియముగ, తేలికగ, వేడిసమముగ, కడిపక్వముగ, రసాయనముగ, తీక్ష్ణముగ, రూక్షముగ యుండును. మరియు దంతరోగమును, కృమిని, దద్దును, వాతమును, పిత్తమును, కఫమును, విషమును, దురదను, వ్రణమును, రక్తరోగమును, శీరముగోపమును, వస్తిరోగమును నాశముచేయును.

తిలకవృక్ష ఛాయారోగముదలత గుల్మమును, శూలను, ఉదరమును హరించును.

పట్టగుణము రాజనిఘంటు.

శ్లో॥ తిలక త్వక్కషాయోష్ణా పుంస్త్వఘ్నీ దంతదోషనుత్।
కృమిశోఫ వ్రణాన్ హంతి రక్తదోష వినాశనీ॥

తిలకచెట్టు పట్ట, వగరుగ, వేడిగ, పుంస్త్వనాశకముగ యుండును. మరియు దంతదోషమును, కృమిని, వాపును, వ్రణమును, రక్తదోషమును నాశముచేయును.

లక్షణము.

తిలకవృక్షములు పర్వతములయందు విశేషముగాయుండును. దీనిఆకులు రావి ఆకులవలె యుండును. పువ్వులు, సన్నపుష్పములవలె యుండును. దీనిపువ్వులయందు కొద్దిసువాసన యుండును.

కడిమివృక్షము పేర్లు.

శ్లో॥ కదంబో వృత్తపుష్పశ్చ సురభి లలనాప్రియః।
కాదంబర్యః సింధుపుష్పో మదాఢ్యః కర్ణపూరకః॥

కదంబ, వృత్తపుష్ప, సురభి, లలనప్రియ, కాదంబర, సింధుపుష్ప, మదాఢ్య, కర్ణపూరక, (నీప, ప్రావృషేణ్య, హలిప్రియ, హలిప్రియ, ప్రియక, హరిద్ర, ఆశోకారి, కాదంబ, వర్షపుష్ప, జాల, కాదంబర్య, శీర్ణపర్ణ, మహాఢ్య, ఇవికడిమివృక్షము సంస్కృతనామములు. Scientific (Nanclea Cadamba)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కదంబస్తిక్త కటుకః కషాయో వాతనాశనః।
శీతలః కఫపిత్తార్తి నాశనః శుక్రవర్ధనః॥

కడిమి చేదుగ, కారముగ, వగరుగ, శీతలముగ, శుక్లవృద్ధిగ యుండును. మరియు వాత మును, కఫమును, పిత్తమును నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కదంబో మధురః శీతః కషాయో లవణోగురుః।
సరోవిష్టంభకృద్రూక్షః కఫస్తన్యానిలప్రదః॥

కడిమి మధురముగ, శీతలముగ, వగరుగ, క్షారముగ, గురుకరముగ, విరేచనకారిగ, విష్టం భకరముగ, రూక్షముగ, కఫమును, క్షీరములను, వాతమును కలిగించునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కదంబః కటుకస్తిక్తో మధురస్తువరః పటుః। శుక్రవృద్ధి కరఃశీతో గురుర్విష్టం భకారకః॥ రూక్షస్త్రస్య ప్రయోగాత్సిహి వర్ణకృత్యో నిదోషహః। రక్తరుజ్మూ త్రకృచ్ఛ్రంచ వాతపిత్తం కఫంవ్రణం॥ దాహంవిషం నాశయతి హ్యాంకు రాశ్చాస్య తువరాః। శీతవీర్యా దీపకాశ్చ లఘువ్రోరో చకాపహాః॥ రక్తపిత్తా తిసారఘ్నాః ఫలంరుచ్యం గురుస్మృతం। ఉష్ణవీర్యం కఫకరం తత్పక్వం కఫపిత్తజిత్॥ వాతనాశ కరంప్రోక్త మృషిభిస్తత్వ దర్శిభిః॥

కడిమి కారముగ, చేదుగ, మధురముగ, వగరుగ, క్షారముగ, శుక్లవృద్ధికరముగ, శీతలము గ, గురుకరముగ, మలబద్ధముగ, రూక్షముగ, క్షీరజనకముగ, గ్రాహకముగ, శరీరకాంతి ప్రదముగ యుండును. మరియు దోషనిర్దోషమును, రక్తరోగమును, మూత్రకృచ్ఛ్రను, వాతమును, పిత్తమును, కఫ మును, వ్రణమును, తాపమును, విషమును నాశముచేయును.

కడిమిచిగురుటాకులు వగరుగ, శీతవీర్యముగ, జఠరదీపనముగ, తేలికగ యుండును. మరి యు అరుచిని, రక్తపిత్తమును, అతిసారమును హరించును.

కడిమికాయ రుచికరముగ, గురుకరముగ, ఉష్ణవీర్యముగ, కఫజనకముగ యుండును.

కడిమి పండుకాయ కఫమును, పిత్తమును, వాతమును నాశముచేయును.

ధారాకడిమివృక్షముపేర్లు.

శ్లో॥ ధారాకదంబః ప్రావృష్యః పులకీ భృంగవల్లభః।
మేఘాగమప్రియానీపః ప్రావృషేణ్యః కదంబకః॥

ధారాకదంబక, ప్రావృష్య, పులకీ, భృంగవల్లభ, మేఘాగమప్రియ, నీప, ప్రావృషేణ్య, కదంబక, (మహాకదంబ, ధారాకదంబక, భద్రమర్కప్రియ, కేశరాఢ్య, బహుఫల. ఇవి ధారాకడిమివృక్ష సంస్కృతనామములు.

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ ధారాకదంబక స్తిక్తోవర్ణ్యః శీతః కషాయకః।
కటుకోవీర్య కృచ్ఛోథవిష పిత్తకఫ వ్రణాన్॥
వాతంనాశ యతీత్యేవ ముక్తశ్చ ఋషిభిఃకిల॥

ధారాకడిమి, చేదుగ, శరీరకాంతిజనకముగ, శీతలముగ, వగరుగ, కారముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు వాపును, విషమును, పిత్తమును, కఫమును, వ్రణమును, వాతమును నాశము చేయును.



ధూలికడిమివృక్షము పేర్లు.

శ్లో॥ ధూలీకదంబకః క్రమకప్రమాణ పరాగపుష్పో బాలభ్రమసంజ్ఞకః।
వసంతపుష్పో మకరందవాసీ భృంగప్రియో రేణుకదంబకోక్తః॥

ధూలీకదంబ, క్రముకప్రమాణ, పరాగపుష్ప, బాలభ్రమసంజ్ఞక, వసంతపుష్ప, మకరంద భృంగప్రియ, రేణుకదంబక, ఇవి ధూలికడిమివృక్షము సంస్కృతనామములు.

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ ధూలీకదంబక స్తిక్తస్తువరః కటుకోహిమః।
వీర్యవృద్ధి కరోవర్ణ్యో విషశోథ వినాశకః॥
వాతంపిత్తం కఫంరక్త దోషంచైవ వినాశయేత్॥

ధూలికడిమి చేదుగ, వగరుగ, కారముగ, శీతలముగ, వీర్యవృద్ధికరముగ, శరీరకాంతిజనక ముగ యుండును. మరియు విషమును, వాపును, వాతమును, పిత్తమును, కఫమును, రక్తదోషమును నాశముచేయును.

భూమికడిమివృక్షము పేర్లు.

శ్లో॥ భూమీకదంబో భూనీపో భూమిజో భృంగవల్లభః।
లఘుపుష్పో వృత్తపుష్పో విషఘ్నో వ్రణహారకః॥

భూమికదంబ, భూనీప, భూమిజ, భృంగవల్లభ, లఘుపుష్ప, వృత్తపుష్ప, విషఘ్న, వ్రణ హారక, ఇవి భూమికడిమి వృక్షము సంస్కృతనామములు. హింది — కదమకాపేడ, ధారాకదంబ, కన్నడము — కడేవు, ధారేయకదవు, ధూలికదవు, నెలకదవు. అరవము — పెరుంకదంబు,

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ భూమేః కదంబక స్తిక్తో వర్ణ్యో శీతః కటుఃస్మృతః।
వీర్యవృద్ధి కరశ్చైవ తువరో విషశోథహా॥
పిత్తంకృమీంశ్చ సర్వాంశ్చ మేహాన్నాశ యతీరితః॥

భూమికడిమి చేదుగ, శరీరకాంతిప్రదముగ, శీతలముగ, కారముగ, వీర్యవృద్ధికరముగ, వ గరుగ యుండును. మరియు విషమును, వాపును, పిత్తమును, కృమిని, సమస్తప్రమేహములను నాశము చేయును.

రాజకడిమిగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ నీపస్తు చామ్లస్తువరో మధురః శీతలః స్మృతః। విషంరక్తరుజంపిత్తం కఫం చైవ వినాశయేత్॥ ఫలంతు మధురంచాస్య శీతలం గురుపిత్తహృత్। ర క్తదోష హరంప్రోక్త మృషిభిస్తత్వ దర్శిభిః॥

రాజకడిమి పులుపుగ, వగరుగ, మధురముగ, శీతలముగ యుండును. మరియు విషమును, రక్తరోగమును, పిత్తమును, కఫమును నాశముచేయును. రాజకడిమి ఫలము, మధురముగ, శీతలముగ, గురుకరముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును హరించును.

లక్షణము.

కడిమి చాలాగొప్పవృక్షము, మధుర, బృందావనమందు విశేషముగా యుండును, దీని ఆకులు గుండ్రముగా, ఇప్పఆకులవలె యుండును. దీని పూలు గుండ్రముగాయుండి, ఆకుపచ్చ గుండ్రని,

చిన్న నిమ్మకాయంత కాయలుకాచును. పూలు సుగంధముగా యుండును. కడిమిచెట్టు ఆకేశ భేదములుగా యుండును. మాత్ర రెండుమాషములు. ప్రత్యేకము లుపయోగింపరు.

కొండగోగు పేర్లు.

శ్లో॥ కర్ణికారః పరివ్యాధః పాదపోత్పల ప్రగ్రహా।
గణేరుకః రాజతరుః కర్ణశ్చ గణకారికా॥

కర్ణికార, పరివ్యాధ, పాదపోత్పల, ప్రగ్రహా, గణేరుక, రాజతరు, కర్ణ, గణకారిక, (కృతమాల, సుఫల, నాగభిరిపు, పరుష్కరిజ, ఇవి కొండగోగు సంస్కృతనామములు. హిందీ — కర్ణికార. కన్నడము — కియగెస్థ.

గుణము భావప్రకాశ.

శ్లో॥ కర్ణికారః కటుస్తిక్త స్తువరః శోధనోలఘుః।
రంజనః సుఖదఃశోధ శ్లేష్మాస్ర వ్రణకుష్ఠజిత్॥

కొండగోగు కారముగ, చేదుగ, వగరుగ, శోధించునదిగ, తేలికగ, ప్రకాశమైనదిగ, సుఖకరముగ యుండును. మరియు వాపును, కఫమును, రక్తదోషమును, వ్రణమును, కుష్ఠును హరించును.

మరియుసర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ గణేరుకశ్శోధనీ శోధ శ్లేష్మాస్ర వ్రణ కుష్ఠనుత్॥

కొండగోగు శోధించును, మరియు వాపును, కఫమును, రక్తదోషమును, వ్రణమును, కుష్ఠును హరించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ కర్ణికారో రసేతిక్తః కటూష్ణః కఫశూలహృత్।
ఉదర కృమి మేహఘ్నో వ్రణ గుల్మ నివారణః॥

కొండగోగు చేదుగ, కారముగ, వేడిగ యుండును. మరియు కఫమును, శూలను, ఉదరమును, కృమిని, ప్రమేహమును, వ్రణమును, గుల్మమును నివారణచేయును.

వివరణము.

కొండగోగుచెట్టు చాలాపెద్దవృక్షము. అరణ్యములలోను, పర్వతములయందు సర్వత్రా యుండును. దీని పూతలు పసుపువర్ణముగా, చాలాగొప్పదిగా, గోగుపూతఆకారముగానే యుండును.

అశోకముపేర్లు.

శ్లో॥ అశోకో శోకనాశశ్చ కంకేలిః వంజులద్రుమః।
హేమపుష్పో పిండిపుష్పః విచిత్రః రక్తపల్లవః॥

అశోకా, శోకనాశ, కంకేలి, వంజులద్రుమ, హేమపుష్ప, పిండిపుష్ప, విచిత్ర, రక్తపల్లవ, (కర్ణపూరక, విశోక, మధుపుష్ప, అపశోక, కేలిక, చిత్ర, మధుగ, స్మరాధివాస, దోషహారి, ప్రపల్లవ, రాగితరు, రామ, వామాంఘ్రిఘాతక, నట, పల్లవద్రు, అంగనాప్రియ, వీతశోక, వంజుల, దోహలి, తామ్రపల్లవ, రోగితరు, వామాంఘ్రియాతన, పల్లవద్రు, కాంతాచరణదోహద, చక్రగుచ్ఛ, గంధపుష్ప, స్త్రీంఘ్రిక్షణదోహద, శోకహర్తా, వామాంఘ్రిఘాతక, కాంతాపదాఘాతన, పీతపుష్ప ఇవి అశోకము సంస్కృతనామములు. హిందీ—అశోక. కన్నడము—అశోక. Scientific (Jonesia osoka)



గుణమురాజనిఘంటు.

శ్లో॥ అశోకం శిశిరో హృద్యః పిత్త దాహ శ్రమాపహః।
గుల్మశూలోదరా ధ్మాన నాశనః క్రిమికారకః॥

అశోకము శీతలముగ, మనఃప్రియముగ, క్రిమికారకముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, శ్రమను, గుల్మమును, శూలను, ఉదరమును, కడుపుబ్బరమును నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ అశోక శీతలస్తిక్తో గ్రాహీ వర్ణ్యః కషాయకః।
దోషాపచీ తృషా దాహ కృమి శోష విషాస్రజిత్॥

అశోకము శీతలముగ, చేదుగ, మలబద్ధముగ, శరీరకాంతిజనకముగ, వగరుగ యుండును. మరియు అపచీదోషమును, దాహమును, శోషమును, కృమిని, శోషను, విషమును, రక్తదోషమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అశోకో మధురః శీతశ్చాస్థి సంధాన కృన్మతః। ప్రియః సుగంధః కృమిఘ స్తువరోష్ణశ్చ తిక్తకః॥ శరీరకాంతి కృచ్చైవ స్త్రీణా ముచ్ఛ్వాసనాశనః। గ్రాహీ పిత్తహరో దాహ శ్రమ గుల్మోదరాపహః॥ శూలా ధ్మానో విషం చార్శో వ్రణం సర్వాం తృషంతథా। శోధా పచీ తృషశ్చైవ నాశయే ద్రక్తజారుజాం॥

అశోకము మధురముగ, శీతలముగ, యెముకలను కూడించునదిగ, ప్రియకరముగ, సుగంధముగ, కృమిప్రదముగ, వగరుగ, వేడిగ, చేదుగ, శరీరకాంతి జనకముగ, స్త్రీలశోకమును నాశముచేయునదిగ, మలబద్ధకరముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, శ్రమను, గుల్మమును, ఉదరమును, శూలను, కడుపుబ్బరమును, విషమును, మొలలను, వ్రణమును, సమస్తవ్యాధులను, వాపును, అపచిని, దాహమును, రక్తరోగమును హరించును.

మరియు శోడలనిఘంటు.

శ్లో॥ అశోకస్య త్వచారక్త ప్రదరస్య వినాశనీ॥

అశోకపుపట్ట రక్తప్రదరమును నాశముచేయును.

వివరణము.

అశోకము గొప్పవృక్షము. ఇది అరణ్యములలోను తోటలలోను యుండును. దీనిఆకులు మామిడిఆకులవలె కొంచెము సన్నగా యుండును. పుష్పములు పచ్చగాయుండును. కాయలు కొంచెముకోలగా పొగడకాయలకన్న చిన్నవిగా పక్వసమయములో ఆపచ్చని రంగుగ పంటకునచ్చిన పసుపురంగుగ మరియంటును సహాయించిన యెరుపు రంగుగ మండిన నలుపు రంగుగాయుండి చాలు భక్షింతురు. కొంచెము తీపిగయుండును. దీనిను రెండుచెక్కలు కలిగిన దానిపైన రేఖలు గలిగియుండును. గాని పిక్కొట్టిన లోపల కలిగి వకటిగానేయుండును. దీని చెక్కకషాయము ప్రదరరోగముల నుపయోగింతురు. ఈచెట్టు సర్వత్రాదొరకును. మాత్ర రెండుమాషములు.

పొన్నచెట్టుపేర్లు.

శ్లో॥ పున్నాగో రక్తపుష్పశ్చ పున్నామా దేవవల్లభః।
పురుషాఖ్య రక్తరేణు కుంభీకః రక్తకేసరః॥

పున్నాగ, రక్తఫలము, పున్నాగము, దేవవల్లభ, అరుణ, రక్తరేణు, మంగీక, రక్తకేసర. (రక్తవృక్ష, అరుణ, తుంగ, కేశవ, కేసర, నాగపుష్ప, కాంభోజి, కేసరీ, పాండునాగ, పాటలద్రుమ, అరుణా, భ్రమరి, అనుకోయ, పాటలీపుష్ప, మర్ద్వరాలయ ఇవి పొన్నసంస్కృతనామములు. హిందీ—పున్నాగ, పులాక, సుల్తానుచంపక. కన్నడము—సురహొన్నెయ భేద. Scientific (Colophyllum inophyelum)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పున్నాగో మధురః శీతః సుగంధిః పిత్తనాశకృత్ ।
భూతవిద్రావణశ్చైవ దేవతానాం ప్రసాదనః ॥

పొన్న మధురముగ, శీతలముగ, సుగంధముగ యుండును. మరియు పిత్తమును, భూతబాధను హరించును, దేవతల అనుగ్రహమును ప్రసాదింపజేయును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ పున్నాగో మధురః శీతో రక్త పిత్త కఫాపహః ॥

పొన్న మధురముగ, శీతలముగయుండును. మరియు రక్తపిత్తమును, కఫమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ పున్నాగో మధురశ్శీతః సుగంధిః పిత్తనాశకృత్ । దేవప్రసాదజనకో రక్తదుగ్రక్త పిత్తజిత్ ॥ కఫం పిత్తం భూతబాధాం నాశయే దితికీర్తితః । పుష్పం వృష్యం వాతశూల కఫ దోషంచ యచ్ఛలం ॥ నమేరుస్త్రికపున్నాగ దధికశ్చగుణైః స్మృతః ॥

పొన్న మధురముగ, శీతలముగ, సుగంధముగ, దేవతాప్రసాద జనకముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, రక్తపిత్తమును, కఫమును, పిత్తమును, భూతబాధను నాశముచేయును.

పొన్నపువ్వు ధాతువృద్ధిగలది. పొన్నకన్న అధిక గుణముగలది.

తైలగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ పున్నాగతైలం కటుకం సరం తిక్తంచలేఖనం ।
పిత్తలం వాతరక్తఘ్నం దాహనాశకరం మతం ॥

పొన్నతైలము కారముగ, విరేచనకారిగ, చేదుగ, లేఖనముగ, పిత్తకరముగ యుండును. మరియు వాతరక్తమును, తాపమును నాశముచేయును.

వివరణము.

పొన్న మధ్యమాకారవృక్షము ఇది దళసరిగల కొమ్మలతో గుబురుగాను అందముగాయుండును. దీనిఆకులు మందముగా రెండుఅంగుళములవెడల్పు ఆరుఅంగుళములపొడవుగలిగియుండును. ఇది గుత్తులుగా సన్నని పూలుపూచి గుండ్రని పోకకాయలవంటి కాయలుకాచును. ఇది దేవాలయములలోను తోటలలోను వేసిపెంచెదరు. సర్వత్రాయుండును. పుష్పప్రధానవృక్షము.

మంకెనచెట్టుపేర్లు.

శ్లో॥ బంధూకో బంధుజీవశ్చ బంధురః సూర్యభక్తకః ।
మధ్యందినో రక్తపుష్పోరాగపుష్పోహరిప్రియః ॥



బంధూక, బంధుజీవ, బంధుర, సూర్యభక్తక, మధ్యందిన, రక్తపుష్ప, రాగపుష్ప, హరిప్రియ. (ఓష్ఠపుష్పీ, అర్కవల్లభ, రక్త, మధ్యాహ్నిక, రక్తక, బంధుజీవక, బంధు, బంధుల, శరత్పుష్ప ఇవి మంకెన సంస్కృతనామములు. హిందీ—దుపహరియా, గేజునియా. కన్నడము—బందూళి. Scientific (Pentapetes Ph·enicea)

మంకెనభేదములు రాజనిఘంటు.

శ్లో॥ అసితసిత పీతలోహిత పుష్పవిశేషా చ్చతుర్విధో బాంధూకః ।

తెలుపుఛాయ (మలుపు) తెలుపు, పసుపు, ఎరుపు రంగుల భేదములుగల పుష్పభేదములచే మంకెన నాలుగు భేదములుగలది.

గుణము భావప్రకాశ.

బంధూకః కఫకృద్గ్రాహీ వాత పిత్తహరోలఘుః ।

మంకెన కఫజనకముగ, మలబద్ధముగ, తేలికగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ స్వాద్బంధూ జీవోగ్రాహీ కించిదుష్ణో గురుర్మతః ।
కఫకృజ్జ్వర హృద్వాత పిత్తంచైవ వినాశయేత్ ॥
పిశాచ గ్రహబాధాంచ నాశయే దితికీర్తితః ॥

మంకెన మలబద్ధముగ, కొంచెముడేడిగ, గురుత్వముగ, కఫజనకముగ యుండును. మరియు జ్వరమును, వాతమును, పిత్తమును, పిశాచబాధను, గ్రహపీడను నాశముచేయును.

వివరణము.

మంకెన క్షుపజాతిచెట్టు, దీనిని తోటలోవేసి పెంచెదరు. దీనిఆకులు అంగుళన్నర వెడల్పుగ, జానెడుపొడవుగ, ప్రక్కలను రంపమువలె కంగోరాలు కలిగియుండును. ఇది మలుపు, తెలుపు, పసుపు, ఎరుపురంగుల భేదపుపూలు పూయుటచే, నాలుగుజాతులుగా కనుపించును, దీనికాయ సన్నముగాయుండును. కాయలోపట నల్లమిరియములవంటి బీజములుండును. దీనిపుష్పము మధ్యాహ్నము వికసించును. దీనిపుష్పమునే యుపయోగింతురు. మాత్ర రెండుమాషములు.

జాబరాపుష్పము పేర్లు.

శ్లో॥ సిందూరపుష్పీ సిందూరీ వీరపుష్పీ సుకోమలా ।
శోణపుష్పీ రక్తబీజా తృణపుష్పీ కరచ్ఛదః ॥

సిందూరపుష్పీ, సిందూరీ, వీరపుష్పీ, సుకోమలా, శోణపుష్పీ, రక్తబీజా, తృణపుష్పీ, కరచ్ఛద, ఇవి జాబరాపుష్పము సంస్కృతనామములు. హిందీ — సింధూరియా. జాఫరా. కన్నడము — సిందూరి. మాటితి. ఆంగ్లము — Cruoti Seinthic (Bixa Cimaua)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ సిందూరీ కటుకాతిక్తా కషాయా శ్లేష్మ వాతజిత్ ।
శిరోర్తి శమనో భూతనాశీ చండీ ప్రియాభవేత్ ॥

జాబరాపుష్పము కారముగ, చేదుగ, వగరుగ, దుర్గప్రియముగ యుండును. మరియు కఫమును, వాతమును, శిరోబాధను, భూతపీడను నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ సిందూరీ విషపిత్తాస్ర తృష్ణావాంతి హరీహిమా॥

జాఫరాపుష్పము శీతలమైనది. విషమును, పిత్తమును, రక్తదోషమును, దాహమును, వాంతిని హరించును.

మరియు మదనపాల నిఘంటు.

శ్లో॥ సిందూరీ కఫపిత్తాస్ర తృష్ణావాంతి హరాహిమా॥

జాఫరాపుష్పము శీతలమైనది. కఫమును, పిత్తమును, రక్తదోషమును, దాహమును, వాంతిని హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ సిందూర పుష్పీకాతిక్తా కటుశ్శీతా లఘుస్స్మృతా। తువరా రక్తదోషఘ్నీ వాతరక్తం తృషంజయేత్॥ విషదోషంచ పిత్తంచ వాతపిత్తం వమిం తథా। కఫంమస్తకశూలంచ భూతదోషంచ నాశయేత్॥

జాఫరాపుష్పము చేదుగ, కారముగ, శీతలముగ, తేలికగ, వగరుగ యుండును. మరియు రక్తదోషమును, వాతరక్తమును, దాహమును, విషదోషమును, పిత్తమును, వాతపిత్తమును, వాంతిని, కఫమును, శిరోబాధను, భూతరోగాదుల నాశముచేయును.

వివరణము.

జాఫరాచెట్టు పెద్ద తుప్పగాయుండును. దీనిని తోటలలోను, వినోదార్థ వనములలోను వేసి పెంచెదరు. అరణ్యములలో కూడా యుండును. దీని పుష్పములు పచ్చసింధూరము కలసిన రంగుగా బహువినోదముగా యుండును. కాయలు గచ్చకాయలవలె మృదువగు ముండ్లుగలిగి యుండును. లోపటి లేత సింధూరరంగు బీజములుండును. ముట్టిన చేతికి రంగుఅంటుకొనును, బట్టలకు రంగువేయుదురు. పుష్పప్రధానమైనది. బీజములను అంగడులయందు విక్రయింతురు. సర్వత్రా దొరకును.

చామంతిపేర్లు.

శ్లో॥ శతపత్రీతు సుమనా కర్ణికా శివవల్లభా।
సౌమ్యగంధా శతదలా సువృత్తా చారుకేసరా॥

శతపత్రీ, సుమనా, కర్ణికా, శివవల్లభా, సౌమ్యగంధా, శతదలా, సువృత్తా, చారుకేసరా, (తరుణీ, మహాసమారీ, గంధాఢ్యా, అతిమంజుల, ఇవిచామంతి సంస్కృతనామములు. హింధీ — సేవతీ. కన్నడము — సెంబతిగె. ఆంగ్లము — Cablfage roge.

తెల్లచామంతిపేర్లు.

శ్లో॥ తరుణీ సహాసమారీ గంధాఢ్యా చారుకేసరా భృంగేష్టా।
రామతరుణీతు సుదలా బహుపత్రా భృంగవల్లభాచ దశాహ్వా॥

తరుణీ, సహాసమారీ, గంధాఢ్యా, చారుకేసరా, భృంగేష్టా, రామతరుణీ, సుదలా, బహుపత్రా, భృంగవల్లభా, ఇవి తెల్లచామంతి సంస్కృతనామములు. హింధీ — సఫేదుసేవతి. కన్నడము — చెంబడె.

పెద్దచామంతిపేర్లు.

శ్లో॥ మహతీతు రాజతరుణీ మహాసహా వర్ణ్యపుష్ప కోమ్లానః।
అమిలాతకః సుపుష్పః సువర్ణపుష్పశ్చ సప్తాహ్వాః॥



మహతీ, రాజతరుణీ, మహాసహా, వర్ణ్యపుష్ప, అమ్లాన, అమిలాతక, సుపుష్ప, సువర్ణపుష్ప, ఇవి పెద్దచామంతి సంస్కృతనామములు. హింధీ — బడిసేవతి. కన్నడము — హిరియచేంబడె.

యర్రచామంతిపేర్లు.

శ్లో॥ రక్తాపరా రక్తపుష్పా లాక్షాపుష్పా తిమంజులా॥

రక్తా, రక్తపుష్పా, లాక్షాపుష్పా, అతిమంజులా, ఇవి యర్రచేమంతి సంస్కృతనామములు. హింధీ — లాలుసేవతి. కన్నడము — కెంపుచేంబడె.

చేమంతిగుణము భావప్రకాశ.

శ్లో॥ శతపత్రీ హిమాహృద్యా గ్రాహిణీ శుక్రలాలఘుః।
దోషత్రయాస్ర జిత్వర్ణ్యా తిక్తా కట్వీచపాచనీ॥

చామంతి శీతలముగ, మనఃప్రియముగ, మలబద్ధముగ, శుక్లజనకముగ, తేలికగ, శరీరకాంతికరముగ, చేదుగ, కారముగ, జీర్ణకారిగ యుండును. మరియు త్రిదోషములను, రక్తదోషమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ శతపత్రీ హిమాతిక్తా కషాయా కుష్ఠనాశనీ।
ముఖస్ఫోట హరారుచ్యా సురభిః పిత్తదాహనుత్॥

చామంతి శీతలముగ, చేదుగ, వగరుగ, కుష్ఠును నాశముచేయునదిగ, ముఖపొక్కులను హరించునదిగ, రుచికరముగ, సువాసన కలదిగ, పిత్తమును, తాపమును నివారించునదిగ యుండును.

మరియు అత్రేయసంహిత.

శ్లో॥ శతపత్రీ హిమాతిక్తా సరారుచ్యా నిలప్రణుత్।
దోషజ్వరాస్ర పిత్తఘ్నీ కుష్ఠ విస్ఫోటనాశినీ॥

చామంతి శీతలముగ, చేదుగ, శీఘ్రకారిగ, రుచికరముగ యుండును. మరియు వాతమును, తాపమును, జ్వరమును, రక్తపిత్తమును, కుష్ఠును, విస్ఫోటమును నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శతపత్రీ సరావృష్యా శీతా హృద్యాచశుక్రలా। లఘ్వీచ తువరా స్వాద్వీ సురభిగ్రాహిణీమతా॥ వర్ణ్యా కట్వీచ తిక్తాచ రుచ్యా చాగ్నిప్రదీపనీ। త్రిదోషం ముఖపాకంచ రక్తపిత్తం కఫంతథా॥ పిత్తరక్త వికారంచ దాహం చైవవినాశయేత్। పుష్పంతు శీతలం వర్ణ్యం వాత పిత్త విదాహనుత్॥

చామంతి శీఘ్రకారిగ, ధాతువృద్ధిగ, శీతలముగ, మనఃప్రియముగ, శుక్లజనకముగ, తేలికగ, వగరుగ, మధురముగ, సువాసనగ, మలబద్ధముగ, శరీరకాంతిప్రదముగ, కారముగ, చేదుగ, రుచికరముగ, జఠరదీపనముగ యుండును. మరియు త్రిదోషములను, ముఖపక్వమును, రక్తపిత్తమును, కఫమును, పిత్తమును, రక్తవికారమును, తాపమును నాశము చేయును. పుష్పము శీతలముగ, శరీరకాంతికరముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, తాపమును హరించును.

తెల్లచామంతిగుణము రాజనిఘంటు.

శ్లో॥ తరుణీ శిశిరాస్నిగ్ధా పిత్త దాహ జ్వరాపహః।
మధురా ముఖపాకఘ్నీ తృష్ణా విచ్ఛర్దిహారిణీ॥

తెల్లచామంతి శీతలముగ, స్నిగ్ధముగ, మధురముగ యుండును. మరియు పిత్తమును, శ్రమమును, జ్వరమును, ముఖపాకమును, దాహమును, వాంతిని నివారణచేయును.

మరియుధన్వంతరినిఘంటు.

శ్లో॥ తరుణీ పుష్ప సౌగంధ కేశవృద్ధికరీ నృణాం।
శిరోక్షి మేహశమనీ రక్తపిత్తానిలంజయేత్॥

తెల్లచామంతిపుష్పము సుగంధముగ, వెంట్రుకలను వృద్ధిపొందించునదిగ యుండును. మరియు శిరోరోగమును, నేత్రరోగమును, ప్రమేహమును, రక్తపిత్తమును, వాతమును జయించును.

పెద్దచామంతిగుణము రాజనిఘంటు.

శ్లో॥ విజ్ఞేయా రాజతరుణీ కషాయా కఫకారిణీ।
చక్షుష్యా హర్షదా హృద్యా సురభిః సురవల్లభా॥

పెద్దచామంతి వగరుగ, కఫప్రదముగ, నేత్రములకుహితవుగ, సంతోషమును కలిగించునదిగ, మనఃప్రియముగ, సుగంధముగ, సురవల్లభగ యుండును.

చామంతి సాముదాయగుణము. (మదనపాల)

శ్లో॥ శతపత్రీ హిమాహృద్యా గ్రాహిణీ శుక్రలాలఘుః।
దోషత్రయాస్రజిద్వర్ణ్యా మధురో పిచతద్గుణాః॥

చామంతి శీతలముగ, మనఃప్రియముగ, మలబద్ధముగ, శుక్లజనకముగ, తేలికగ యుండును. మరియు త్రిదోషములను, రక్తవికారమును హరించును. మరియు శరీరకాంతిని కలిగించును. తక్కినచామంతులకుకూడా పైగుణములేకలవు.

వివరణము.

చామంతి క్షుపజాతిది. దీనిని పుష్పవాటికలలోను, తోటలలోను వేసిపెంచెదరు. ఇది మూరెడెత్తు పెరుగును. కొమ్మ అనేకచోట్ల వక్రించి పాదుకొనును. కొమ్మలు విస్తరించిచేసి కొమ్మలచివరను మొగ్గలు బయలు వెడలి శరదృతారంభమునుండి విరివిగా పూయును. పుష్పము చిన్నని ఆ... పచ్చనికె రేకలుగలిగి మధ్యను కర్ణికగలిగి బహుఅందముగా అంగుళమునర వెడల్పుయుండును. దీనిలో పచ్చపువ్వుగలది, తెల్లపుష్పములది, పెద్దపుష్పములది, ఎఱ్ఱపుష్పములది అనేకవిధములుగాయుండును. గాని ఆకులుకొంచెము చిన్న, పెద్ద భేదముగా అన్నియు సమానముగా యుండును. ఇవి సర్వత్రా యుండును. ఇది పుష్పప్రధానమైనది. కాయలు కాయదు మాత్ర నాలుగు మాసములు.

బంతిపుష్పము పేర్లు.

శ్లో॥ ఝుండుః స్యాత్స్థూలపుష్పాత్ ఝుండుకో ఝుండుకస్తథా॥

ఝుండు, స్థూలపుష్ప, ఝుండూక, ఝుండుక ఇవి బంతిపుష్పముల సంస్కృతనామములు. హిందీ—మఖమలీ, గులతోరా, కలగా, లాలుమురగ. ఆంగ్లము Marigold.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ ఝుండుః కటుః కషాయః స్యాజ్జ్వర భూతగ్రహాపహః॥

బంతిపుష్పము కారముగ, వగరుగ యుండును. మరియు జ్వరమును, భూతబాధను హరించును.



వివరణము.

బంతిచెట్టు గజముత్తర ఎత్తువరకు పెరుగును. ఆకులు చీల్పులుగాయుండి సుకోమలముగా నుండును. ఇవి పుష్పవాటికలలోను గృహాంగణములలోను వేసి పెంచెదరు. దీనిపూలు అనేకరేకలు గలిగి గుండ్రముగా రెండంగుళముల వెడల్పుగలవియై యుండును. దీనిలో మధ్యభాగము పెద్దదిగాను వంటి రేకపూలు యున్నవి. కేవలము మాత్రముండి మధ్యను కన్నెకట్టు యుండును. తెలుపు, పసుపు, నారింజపండు మొదలగు రంగులు భేదములుగల పుష్పములుండును. ఇవి సర్వత్రాయుండును. పత్రములు పుష్పములు యుపయోగించును. పుష్పప్రధానమైనది.

ముళ్లుగోరింటల నామములవివరము.

శ్లో॥ రక్తపుష్పః కురవకః పీతపుష్పః కురంటకః।
నీలపుష్పశ్చార్తగలః సైరేయః శ్వేతపుష్పకః॥

ఎఱ్ఱపూల ముళ్లుగోరింటను కురవకమనియు, పచ్చపూల ముళ్లుగోరింటను కురంటకమనియు, నల్లపూల ముళ్లుగోరింటను ఆర్తగలమనియు, తెల్లపూల ముళ్లుగోరింటను సైరేయకమనియు, సంస్కృతనామములు. Scientific (Barlerua Prionitis)

తెల్లముళ్లుగోరింట పేర్లు.

శ్లో॥ సైరేయకః శ్వేతపుష్పః సైరేయః కటుసారికా।
మృదుకంట సహాచరః ఝింటికాచ మహాసహా॥

సైరేయక, శ్వేతపుష్ప, సైరేయ, కటుసారికా, మృదుకంట, సహచర, ఝింటికా, మహాసహా, (సహాచర, ఝిండీ, బాణ, ఉద్యానపాకీ, సైరేయక, కంటకురంట, ఝింటీ, సైరీక, సైర్యక, శ్వేతకురంటక, ఇవి తెల్లముళ్లుగోరింట సంస్కృతనామములు. హిందీ—కటసరైయా, పియాబాంస. కన్నడము—బిలియగోరెంటె, ఫాంటసగారకొ, మర్ అయువేర.

గుణము భావప్రకాశ.

శ్లో॥ సైరేయః కుష్ఠవాతాస్ర కఫకండూ విషాపహః।
తిక్తోష్ణో మధురోనమ్లః సుస్నిగ్ధః కేశరంజనః॥

తెల్లముళ్లుగోరింట చేదుగ, వేడిగ, మధురముగ, పులుపులేకను, స్నిగ్ధముగ, కేశరంజకముగ యుండును. మరియు కుష్ఠమును, వాతమును, రక్తదోషమును, కఫమును, దురదను, విషమునుహరించును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ సైరేయకో హిమస్తిక్తః శోఫతృష్ణా విదాహనుత్।
వాతశోణిత కాసఘ్నః శ్వాసశూల జ్వరాంజయేత్॥
కేశ్యోవృష్యశ్చ బల్యశ్చ త్రిదోష శమనోమతః॥

తెల్లముళ్లుగోరింట శీతలముగ, చేదుగ, కేశరంజకముగ, ధాతువృద్ధిగ, బలప్రదముగ, త్రిదోషహరముగ యుండును. మరియు వాపును, దాహమును, తాపమును, వాతరక్తమును, దగ్గును, శ్వాసను, శూలను, జ్వరమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతః కురంటకస్తిక్తః కేశ్యఃస్నిగ్ధో మధురస్సృతః। కటుశ్చోష్ణో దంత
హితో వలీపలిత నాశనః॥ కుష్ఠంవాతం రక్తదోషం కఫంకండూం విషం
తథా। నాశయేద్దారుణంచైవ బుధైః పరికీర్తితః॥

తెల్లములుగోరింట చేదుగ, వెంట్రుకలకు హితవుగ, స్నిగ్ధముగ, మధురముగ, కారముగ, వేడిగ, దంతములకు హితవుగ యుండును. మరియు వలీపలితరోగమును, కుష్ఠము, వాతమును, రక్తదోషమును, కఫమును, దురదను, విషమును, దాహమును నాశముచేయును.

యెఱ్ఱములుగోరింట పేర్లు.

శ్లో॥ కురవకః రక్తపుష్పశ్చ సుభగో రక్తఝింటికా।
రక్తామ్లానో శోణఝింటీ రామాలింగన కాముకా॥

కురవక, రక్తపుష్ప, సుభగ, రక్తఝింటికా, రక్తామ్లానా, శోణఝింటీ, రామాలింగన కాముక, (రాగప్రసవ, శోణఝింటిక, రక్తఝింటి, రక్తసహాఖ్య, అపరిమ్లాన, రక్తమాలాంతక, రక్తప్రసవ, మహాస్పృక్ప్రసవ, ఇవి యెఱ్ఱములుగోరింట సంస్కృతనామములు. హింది — లాలుకటసరైయా. కన్నడము — బరదగీడు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఉష్ణః కటుః కురవకో వాతామయ శోఫనాశనో జ్వరనుత్।
అధ్మాన శూలకాస శ్వాసార్తి ప్రశమనోద్యక్యః॥

యెఱ్ఱములుగోరింట వేడిగ, కారముగ, శరీరకాంతిని కలిగించునదిగ యుండును. మరియు వాతవ్యాధులను, వంజను, జ్వరమును, కడుపుబ్బరమును, శూలను, దగ్గును, శ్వాసను శమింపజేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ రక్తః కురంటకస్తిక్తో వర్ణ్యశోప్యుష్ణః కటుస్స్మృతః।
శోథంజ్వరం వాతరోగం కఫంరక్త రుజంతథా॥
పిత్తాధ్మానకం శూలం శ్వాసం కాసంచ నాశయేత్॥

యెఱ్ఱములుగోరింట చేదుగ, శరీరకాంతిజనకముగ, వేడిగ, కారముగ యుండును. మరియు వాపును, జ్వరమును, వాతరోగమును, కఫమును, రక్తదోషమును, పిత్తమును, కడుపుబ్బరమును, శూలను, శ్వాసను, దగ్గును నాశముచేయును.

పచ్చములుగోరింట పేర్లు.

శ్లో॥ కురంటకః కింకిరాతో పీతామ్లానః సహాచరః।
కనకః పీత సైరేయః కురంటః పీతపుష్పకః॥

కురంటక, కింకిరాత, పీతామ్లాన, సహాచర, కనక, పీతసైరేయ, కురంట, పీతపుష్పక (కురంటక, సహాచరి, దాసీ, పీతపుష్ప, పీతపుష్పక, పీతసైరేయక, పీతా, పుర, పీతకుసుమ, పీతకురవక, ఇవి పచ్చములుగోరింట సంస్కృతనామములు. హింది — పీలాకటసరైయా. కన్నడము — హళదిగోరంటె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కింకిరాతస్తు కషాయోష్ణ స్తిక్తశ్చ కఫవాతజిత్।
దీపనః శోథకండూర్తి రక్తత్వగ్దోష నాశనః॥

పచ్చములుగోరింట వగరుగ, వేడిగ, చేదుగ, జఠరదీపనముగ యుండును. మరియు కఫమును, వాతమును, వంజను, దురదను, రక్తదోషమును, చర్మరోగమును నాశముచేయును.



మరియు సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ కురంటకం ఘనం వృష్యం జంతుఘ్నం వ్రణకుష్ఠనుత్।
అతిసార ప్రమేహఘ్నం సైత్య కృచ్ఛ్రవనాశనం॥

పచ్చములుగోరింట బలకారి, ధాతువృద్ధికరమైనది, పిత్తకరమైనది, మరియు జంతుఘ్నము, వ్రణమును, కుష్ఠము, అతిసారమును, ప్రమేహమును, వాతమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ పీతః కురంట కశ్శోష్ణ స్తిక్తశ్చ తువరః స్మృతః।
అగ్నికృత్స్నిగ్ధకరోవాత కఫకండూహరః స్మృతః॥
శోథం రక్తవికారంచ త్వగ్దోషం చైవనాశయేత్॥

పచ్చములుగోరింట వేడిగ, చేదుగ, వగరుగ, జఠరదీప్తిగ యుండును. మరియు వాతమును, కఫమును, దురదను, వాపును, రక్తవికారమును, చర్మరోగమును నాశముచేయును.

నల్లములుగోరింట పేర్లు.

శ్లో॥ ఆర్తగలః నీలపుష్పో నీలామ్లానస్తు ఛాదనః।
కంటార్తగలాశ్చైవ బాణానీలకురంటకః॥

ఆర్తగల, నీలపుష్ప, నీలామ్లాన, ఛాదన, కంటార్తగలా, బాణా, నీలకురంటక, (నీలఝింటి, దాసీ, సహాచర, నీలసైరేయక, నీలకుసుమ ఇవి నల్లములుగోరింట సంస్కృతనామములు. హింది — కాలాకటసరైయా, కన్నడము — కరియగోరటె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఆర్తగలః కటుస్తిక్తః కఫమారుత శూలనుత్।
కండూ కుష్ఠవ్రణాన్ హంతి శోథ త్వగ్దోషనాశనీ॥

నల్లములుగోరింట కారముగ, చేదుగ యుండును. మరియు కఫమును, వాతమును, శూలను, దురదను, కుష్ఠము, వ్రణమును, వంజను, చర్మరోగమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నీలఝింటీతు కటుకా తిక్తా త్వగ్దోషనాశినీ।
దంతరోగం కఫం శూలం వాతం శోథంచ నాశయేత్॥

నల్లములుగోరింట కారముగ, చేదుగ యుండును. మరియు చర్మరోగమును, దంతరోగమును, కఫమును, శూలను, వాతమును, వాపును నాశముచేయును.

వివరణము.

ములుగోరింటకును అరణ్యములలోను, తోటలందెలలోను సర్వత్రా యుండును. దీనికి ఆకులందు ప్రతికణువు యొద్దను, తెల్లనిముండ్లు నాలుగు నైపులను యుండును. ఆకులు పచ్చిమిరప ఆకులవలెయుండును. ఇది తెల్లపూలు, యెఱ్ఱపూలు, పచ్చరంగుపూలు, నీలపుపూలు నాలుగు భేదములుగా పూయును. ఆ దువలన నాలుగు జాతులుగా చెప్పబడుచున్నవి. సామాన్యముగా పూలభేదములవల్ల, చెట్టునందుభేదమంతగా కనుపించదు. ఇది సర్వత్రా దొరకును. ఇవి పుష్పప్రధానవృక్షములు. దీని మాత్రికేడుముపూవులు, వేరునుకూడ యుపయోగించును.

ప్రజక్తముపేర్లు.

శ్లో॥ పారిజక్తః పారిజాత శ్శుభ్రహాస్యంగార పుష్పకః।
నాలకుంకుమకో రాగపుష్పశ్చ ఖరపత్రికః॥

పారిజక్త, పారిజాత, హారశృంగారపుష్పక, నాలకుంకుమక, రాగపుష్పి, ఖరపత్రిక ఇవి ప్రజక్తము సంస్కృతనామములు. ఆంగ్లము. Square stalkid Nytnacthes. Scientific (Nycranthes Arbotristis)

గుణము సాలిగ్రామ నిఘంటు.

శ్లో॥ రసం పారిజక్తపత్రస్య జ్వరఘ్నం తిక్తకః సమృతః।
పర్ణఖండ సమాయుక్త స్తస్యైవా కాసవినాశనః॥

పారిజక్తపత్రరసము జ్వరమును హరించును. చేదుగయుండును. ప్రజక్తచెట్టుబెరడు నూరి మలపాపలలో చెట్టిపుప్పుకొనిన వ్రణను నాశము చేయును.

లక్షణము.

ప్రజక్తవృక్షము వనములలోను, తోటలలోనుయుండును. దీని పుష్పము అతిసుందరము గ యుండును. దీనిపూకాడ కుంకుమపుష్ప రంగుగలిగియుండును. ఆకాడను, నీళ్ళలో గలిపి వస్త్రములకు రంగువేయుదురు. దీనికాయలు పలచగా చిన్నవిగా యుండును. దీనిఆకులు మందార ఆకులవలె యుండును. గరుకుగాయుండును.

అవిసెచెట్టుపేర్లు.

శ్లో॥ అగస్త్యః శీఘ్రపుష్పశ్చ స్యాదగస్తిస్తు మునిద్రుమః।
వ్రణారి దీర్ఘఫలకో వక్రపుష్పః సురప్రియః॥

అగస్త్య, శీఘ్రపుష్ప, అగస్తి, మునిద్రుమ, వ్రణారి, దీర్ఘఫలక, వక్రపుష్పిక, సురప్రియ, (సంగసేన, మునిపుష్ప, వ్రణాపహ, ఖరధ్వంసీ, పవిత్ర, మునితరు, వంగసేనక, కనలి ఇవి అగసిచెట్టు సంస్కృతనామములు. హిందీ—అగస్తియా, హాథియా. కన్నడము—అగసేయమరకె, అరవము—అగత్తి, ఆంగ్లము—Loarffe flowered agita. Scientific (Agati glandi;lora)

గుణముభావప్రకాశ.

అగస్తిః పిత్త కఫజిచ్చాతుర్థిక హరో హిమః।
రూక్షో వాతకర స్తిక్తః ప్రతిశ్యాయ నివారణః॥

అవిసె శీతలముగ, రూక్షముగ, వాతకరముగ, చేదుగ యుండును. మరియు పిత్తమును, కఫమును, చాతుర్థికజ్వరమును, శైత్యభారమును నివారణచేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ అగస్త్య శ్శిశిరంగౌల్యం త్రిదోషఘ్న శ్రమాపహం।
బలాస కాసవైవర్ణ్య భూతఘ్నంచ బలావహం॥

అవిసె శీతలముగ, గౌల్యముగ యుండును. మరియు త్రిదోషములను, శ్రమను, కఫమును, దగ్గును, వివర్ణమును, భూతబాధను, బలమును హరించును.

అవిసెభేదగుణములు రాజనిఘంటు.

శ్లో॥ సితపీత నీలలోహిత కుసుమ విశేషాచ్చ తుర్విధోగస్తిః।
మధుర శిశిరస్త్రిదోష శ్రమకాస వినాశనశ్చ భూతఘ్నః॥



తెలుపు, పసుపు, నీల, ఎఱుపురంగుల భేదముల పుష్పములచేతను, అవిసె నాలుగు విధము లైనది. నాలుగువిధముల అవిసెలు, మధురముగ, శీతలముగ యుండును. మరియు త్రిదోషములను, శ్రమను, దగ్గును, భూతబాధను హరించును.

పుష్పగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ అగస్తి కుసుమంశీతం చాతుర్థి నివారకం।
నక్తాంధ్య నాశనంతిక్తం కషాయం కటుపాకిచ॥
పీనస శ్లేష్మపిత్తఘ్నం వాతఘ్నం మునిభిస్మృతం॥

అవిసెపుష్పము శీతలముగ, చేదుగ, వగరుగ, కటువిపాకముగ యుండును. మరియు చాతుర్థికజ్వరమును, రేచీకటిని, పీనసను, కఫమును, పిత్తమును, వాతమును హరించును.

ఆకుగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పత్రంతు మునివృక్షస్య కటుతిక్త గురుస్మృతం।
మధురం కించిదుష్ణంచ స్వాద్యం కృమి కఫాపహం॥
కండూవిషం రక్తపిత్తం నాశయే దితికీర్తితం॥

అవిసెఆకు కారముగ, చేదుగ, గురుతరముగ, మధురముగ, కొంచము వేడిగ, స్వాద్యముగ యుండును. మరియు కృమిని, కఫమును, దురదను, విషమును, రక్తపిత్తమును నాశము చేయును.

ఫలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ మునిశింబి సరాప్రోక్తా బుద్ధిదా రుచిదాలఘుః। పాకకాలేతు మధురాతిక్తా చైవ స్మృతిప్రదా॥ త్రిదోష శూలకఫహృ త్పాండురోగ విషాపహా॥
శోషగుల్మ హరాప్రోక్తా సాపక్వా రూక్షపిత్తలా॥

అవిసె పచ్చికాయ, విరేచనకారిగ, బుద్ధిప్రదముగ, రుచికరముగ, తేలికగ, మధుర పక్వముగ, చేదుగ, స్మృతిదాయకరముగ యుండును. మరియు త్రిదోషములను, శూలను, కఫమును, పాండురోగమును, విషమును, శోషను, గుల్మమును హరించును. పండుకాయ రూక్షమైనది. పిత్తకరమైనది.

అవిసెబీజముపేర్లు.

శ్లో॥ అతసీ పిచ్ఛిలాదేవీ మదగంధా మదోత్కటా।
ఉమాక్షుమా హైమవతీ రుద్రపత్నీ సువర్చలా॥

అతసీ, పిచ్ఛిలా, దేవీ, మదగంధా, మదోత్కటా, ఉమా, క్షుమా, హైమవతీ, రుద్రపత్నీ, సువర్చలా, (క్షౌమీ, పార్వతీ, సునీలా, నీలపుష్పికా, చణకా, మసృణా, తైలోత్తమా, ఇవి అవిసె బీజముల సంస్కృతనామములు. హిందీ - అలసీ, తీసీ, మసీనా. కన్నడము - అగసె. ఆంగ్లము - Linseeds Scintific (Lini semina)

గుణము భావప్రకాశ.

శ్లో॥ అతసీ మధురాతిక్తా స్నిగ్ధాపాకే కటుర్గురుః।
ఉష్ణాదృక్శుక్రవాతఘ్నీ కఫపిత్త వినాశినీ॥

అవిసెబీజములు మధురముగ, చేదుగ, స్నిగ్ధముగ, కటువిపాకముగ, గురుతరముగ, వేడిగ యుండును. మరియు దృష్టిని, శుక్లమును, వాతమును, కఫమును, పిత్తమును, నాశము చేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ అతసీ మదగంధాస్యాత్ స్వాదురా బలకారికా।
కఫవాతకరీచేష ద్దృష్టి హృత్శుక్రవాతహృత్ ॥

అవిసిబీజములు మదపువాసనగ, మధురముగ, బలకరముగ, కొంచెము కఫవాతములను కలిగించునవిగ యుండును. మరియు పిత్తమును, దృష్టిని, వాతమును హరించును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ అతసీ శుక్రదృష్టిఘ్నీ స్నిగ్ధా వాతాస్రజద్గురుః॥

అవిసిబీజములు స్నిగ్ధముగ, గురుకరముగ యుండును. మరియు శుక్లమును, దృష్టిని, వాతరక్తమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అతసీ మధురాస్నిగ్ధా గుర్వీచోష్ణా బలప్రదా।
పాకేకట్వీచ తిక్తాచ కఫవాత కఫాపహా॥
పృష్ఠశూలంచ శోథంచ పిత్తంశుక్రం దృశంజయేత్ ॥

అవిసిబీజములు మధురముగ, స్నిగ్ధముగ, గురుకరముగ, వేడిగ, బలప్రదముగ, కటువిపాకముగ, చేదుగ యుండును. మరియు కఫవాతమును, కఫమును, పృష్ఠశూలము, వాపును, పిత్తమును, శుక్లమును, దృష్టిని హరించును.

తైలగుణము హారితసంహిత.

శ్లో॥ అలసీ ప్రభవం తైలంఘనం మధుర పిచ్ఛలం।
విపాకే చోష్ణవీర్యంచ వాతశ్లేష్మ నివారణం॥

అవిసినూనె బరువుగ, మధురముగ, పిచ్ఛిలముగ, కటువిపాకముగ, ఉష్ణవీర్యముగ యుండును. మరియు వాతమును, కఫమును నివారణచేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ మధురం త్వతసీతైలం పిచ్ఛలం చానిలాపహం।
మదగంధి కషాయంచ కఫ కాసాపహారకం॥

అవిసితైలము మధురముగ, పిచ్ఛిలముగ, వాతహరముగ, మదపువాసనగ, వగరుగ యుండును. మరియు కఫమును, దగ్గును, హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ అతసీ తైలమాగ్నేయం స్నిగ్ధోష్ణం కఫ పిత్తకృతు। కటుపాక మచక్షుష్యం బల్యం వాతహరంగురు॥ మలకృద్రసతః స్వాదుగ్రాహి త్వగ్దోష హృద్ఘనః। వస్తౌపానే తదాభ్యంగే నస్యే కర్ణస్య పూరణే॥ అనుపాన విధౌచాపి ప్రయోజ్యం వాతశాంతయే॥

అవిసితైలము అగ్నిగుణమధికముగ, స్నిగ్ధముగ, వేడిగ, కఫప్రదముగ, పిత్తజనకముగ, కటువిపాకముగ, నేత్రములకు అహితవుగ, బలకరముగ, వాతహరముగ, గురుకరముగ, మలజనకముగ, రసయుక్తముగ, మధురముగ, మలబద్ధముగ, చర్మదోషనాశకముగ, బరువుగ యుండును. మరియు వస్తికర్మ, శిరోబస్తి, అభ్యంగమునను, నస్యకర్మను, చెవిలోపోయుటను, అనుపానవిధులను, వాతశాంతికొరకు ఉపయోగించునది.

మరియుకైయదేవనిఘంటు.

శ్లో॥ ఉమాతైలంచ వాతఘ్నం స్వాదుష్ణం బలకృద్గురుః।
కటుపాక మచక్షుష్యం త్వగ్దోష కఫ పిత్తకృత్ ॥

అవిసితైలము వాతహరముగ, మధురముగ, వేడిగ, బలప్రదముగ, గురుకరముగ, కటువిపాకముగ, నేత్రములకు అహితవుగ, చర్మరోగమును, కఫమును, పిత్తమును కలిగించునదిగ యుండును.

వివరణము.

అవిసి మన్యములలోను ఇది రమణీయము తీగచెక్క చుట్టుట ప్రశస్తముగా ఆవతోట లలో వేయుదురు. గృహావరణములలో కూడ వేయుదురు. ఇది బహుశ్వేతముగా పెరుగును. దీనిఆకులు రెమ్మకు రెండువైపులను సమానముగా చింతాకున్న చాలా పెద్దవిగా అడుగుల పొడవుండును. రెమ్మల చిట్టచివర పైగా పొడవుండును. పుష్పము చాలాపెద్దదిగా వంపుగా మూడు రేకులు కలిగి పెద్దవిగా పొడవుండును. దీనిని నాలుగు బారలుగా యుండును. కాయలు అలచందకాయలవలె అడుగు పొడవుండును. దీని ఆకును పూవును కాయను కూడా కూరకుపయోగింతురు. ఇది సర్వత్రా యుండును.

తామర సర్వాంగ సముదాయముపేర్లు.

శ్లో॥ మూల నాలదలోత్ఫుల్ల ఫలైఃసముదితాపునః।
పద్మినీ ప్రోచ్యతే ప్రాజ్ఞైర్విసిన్యాదిచ సాస్మృతా॥

మూల, నాల, దల, పుష్ప, ఫలములతో కూడిన తామరతీగను పండితులు పద్మిని యనెదరు. పద్మిని, బిసిని, (కమలిని, నలిని, కుముదిని, మృణాలిని, పంకజిని, సరోజిని, అరవిందిని, అబ్జిని, వారిజిని, అంభోజిని, ప్రసూనిని, జలాలిని, ఉత్పలిని, పద్మవతి, నలినీని, పాటలి ఇవి తామరతీగ సంస్కృత నామములు హిం.దీ—పద్మిని. కన్నడము—కమలిని.

గుణముభావప్రకాశ.

శ్లో॥ పద్మినీ శీతలా గుర్వీ మధురా లవణాచసా।
పిత్తాసృక్కఫను ద్రూక్షా వాత విష్టంభకారిణీ॥

తామర సర్వాంగసముదాయము శీతలముగ, గురుకరముగ, మధురముగ, లవణరసముగ, రూక్షముగ, వాతజనకముగ, మలబద్ధకరముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, కఫమును హరించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ పద్మినీ మధురా తిక్తా కషాయా శిశిరాపరా।
పిత్త కృమి శోష వాంతి భ్రాంతి సంతాపశాంతికృత్॥

తామర సర్వాంగ సముదాయము మధురముగ, చేదుగ, వగరుగ, శీతలముగ యుండును మరియు పిత్తమును, కృమిని, శోషను, వాంతిని, భ్రాంతిని, సంతాపమును శాంతిపరచును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ పద్మినీ మధురా శీతా తిక్తాచ తువరాగురుః। వాత స్తంభ కరీహృత్ప

సదార్ఢ్య కరీమతా॥ కఫ పిత్తం రక్తరుజం విషం శోషంవమీం కృమీన్। సం
తాపం మూత్రకృచ్ఛ్రంచ నాశయే దితికీర్తితా।

తామర సర్వాంగసముదాయము మధురముగ, శీతలముగ, చేదుగ, వగరుగ, గురుకరము, వాతస్తంభకరముగ, రూక్షముగ, స్తనములకు దార్ఢ్యకరముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును, విషమును, శోషము, వాంతిని, కృమిని, సంతాపమును, మూత్రకృచ్ఛ్రము నాశము చేయును.

తామరపుష్పముపేర్లు.

శ్లో॥ కమలం పంకజం పద్మం మరవిందం సరోరుహం।
సహస్రపత్రం రాజీవ శ్రీవాసం పంకేరుహం॥

కమల, పంకజ, పద్మ, అరవింద, సరోరుహ, సహస్రపత్ర, రాజీవ, శ్రీవాస, పంకేరుహ, (సరసీరుహ, నలిన, మహోత్పల, శతపత్ర, కుశేశయ, తామరస, సారస, బిసప్రసూన, పుష్కర, అంభోరుహ, అబ్జ, అంబుజ, పాథోజ, నల, అంభోజ, అంబుజన్మ, అంబురుహ, అంబుపద్మ, సుజల, అస్యపత్ర, పాథోరుహ, వారిజ, వార్జ, కంజ, కజ, విసకుసుమ, వారిరుహ, సరసిజ, సలిలజ, బిసప్రసూన, జలకవార, వనోద్భవ, జలజన్మ, జలరుట్, జలరుహ, సరోజ, సరోజన్మ, శ్రీపర్ణ, ఇందిరాలయ, జలజాత, వారీక, నాలీక, వనజ, అమ్లాన, పుటక, సారజ, పుటప, శ్రీగేహ, ఇవి తామరపుష్పము సంస్కృతనామములు. హిందీ — కమల. కన్నడము - తావరె. అరవము - తామరె. ఆంగ్లము —
Lotus Scientific (Nelumlrium Speciosum

గుణము భావప్రకాశ.

శ్లో॥ కమలం శీతలంవర్ణ్యం మధురం కఫపిత్తజిత్।
తృష్ణాదాహాస్ర విస్ఫోట విష వీసర్పనాశనం॥

తామరపుష్పము శీతలముగ, శరీరకాంతికరముగ, మధురముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, దాహమును, తాపమును, రక్తదోషమును, విస్ఫోటమును, విషమును, విసర్పమును నాశము చేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కమలం శీతలంస్వాదు రక్తపిత్త శ్రమార్తినుత్।
సుగంధిభ్రాంతి సంతాప శాంతిదం తర్పణాపరం॥

తామరపుష్పము శీతలముగ, మధురముగ, సుగంధముగ, తృప్తికరముగ యుండును. మరియు రక్తపిత్తమును, శ్రమను, భ్రాంతిని, సంతాపమును శాంతిపరచును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కమలం శీతలంస్వాదు సుగంధి భ్రాంతి తాపహం। వర్ణ్యంతృప్తి కరంచైవ
రక్తపిత్త శ్రమాపహం॥ కఫంపిత్తం తృషాందాహం విస్ఫోటం రక్తదోషకం।
విసర్పంచ విషంచైవ నాశయే దితికీర్తితం॥

తామరపుష్పము శీతలముగ, మధురముగ, సుగంధముగ, శరీరకాంతిప్రదముగ, తృప్తికరముగ యుండును. మరియు భ్రాంతిని, తాపమును, రక్తపిత్తమును, శ్రమను, కఫమును, పిత్తమును, దాహమును, తాపమును, విస్ఫోటమును, రక్తదోషమును, విసర్పమును, విషమును నాశము చేయును.



తామర పుష్పభేదనామములు భావప్రకాశ.

శ్లో॥ విశేషితః సితంపద్మం పుండరీక మితీర్యతే।
రక్తంకోకనదంజ్ఞేయం నీలకమిందీవరం స్మృతం॥

తెల్లతామర పుష్పమును, పుండరీకమనియు, యెఱ్ఱతామర పుష్పమును, కోకనదమనియు, నల్లతామర పుష్పమును ఇందీవరమనియు, పలికెదరు.

తెల్లతామర పుష్పముపేర్లు.

శ్లో॥ పుండరీకం శ్వేతపద్మం సితాంబుజం శ్వేతవారిజం।
హరినేత్రం శరత్పద్మం శారదం శంభువల్లభం॥

పుండరీక, శ్వేతపద్మ, సితాంబుజ, శ్వేతవారిజ, హరినేత్ర, శరత్పద్మ, శారద, శంభువల్లభ, (మహాపద్మ, సితాంబు, ధృతోపమ, శతపత్ర, సితాంభోజ, శుక్లపద్మ, సితాబ్జ, శారత్పద్మ, శ్వేతపత్ర, ఇవి తెల్లతామరపుష్పము సంస్కృతనామములు. హిందీ — సఫేదకమల. కన్నడము — బిళియతావరె. తెల్లకలతామరె.

గుణము భావప్రకాశ.

శ్లో॥ ధవలం కమలం శీతంమధురం కఫపిత్తజిత్।
తస్మాదల్ప గుణంకించి దన్యద్రక్తోత్పలాదికం॥

తెల్లతామరపుష్పము శీతలముగ, మధురముగ యుండును. మరియు కఫమును, పిత్తమును హరించును. తక్కిన రక్తకమలము మొదలగునవి దీనికన్న కొంచము తక్కువగుణముగలవి.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ పుండరీకం హిమం తిక్తం మధురం పిత్తనాశనం।
దాహాస్ర శ్రమదోషఘ్నం పిపాస దోషనాశనం॥

తెల్లతామరపుష్పము శీతలముగ, చేదుగ, మధురముగ యుండును. మరియు పిత్తమును, దాహమును, రక్తదోషమును, శ్రమను, పిపాసను నాశము చేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతంతు కమలం శీతం స్వాదుతిక్తం కషాయకం। మధురంవర్ణ్య కృన్నే
త్ర్యం రక్తదోష తృషాహరం॥ కఫంపిత్తం శ్రమందాహం తృష్ణాంశోషం
వ్రణంజ్వరాం। సర్వవిస్ఫోటకంచైవ నాశయే దితికీర్తితం॥

తెల్లతామరపుష్పము శీతలముగ, స్వాదిష్టముగ, చేదుగ, వగరుగ, మధురముగ, శరీరకాంతికరముగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు రక్తదోషమును, పిపాసను, కఫమును, పిత్తమును, శ్రమను, శోషమును, దాహమును, వణజును, వ్రణమును, జ్వరమును, సమస్త విస్ఫోటములను నాశముచేయును.

యెఱ్ఱతామర పుష్పముపేర్లు.

శ్లో॥ కోకనదం రక్తవర్ణః శోణపద్మో రవిప్రియః।
రక్తాంభోజః కృష్ణకంద మల్పపత్రో అలిప్రియః॥

కోకనద, రక్తపర్ణ, కోకనదప్రియ, రక్తాంభోజ, కృష్ణకంద, అర్కపత్ర, అర్కప్రియ (రక్తోత్పల, రక్తకమల, రక్తకంబల, ఆలోహిత, అరుణకమల, బాలసాలక, అరవింద, రక్తపద్మ, రక్తసరోరుహ, పద్మనిరుహ. ఇవి యఱ్ఱతామరపుష్పము సంస్కృతనామములు. హిందీ — లాల్ కమల. కన్నడము — కెందావరె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కోకనదం కటుతిక్తం మధురం శిశిరంచ రక్తదోషహరం।
పిత్తకఫ వాతశమనం సంతర్పణ కారణం వృష్యం॥

యఱ్ఱతామరపుష్పము కారముగ, చేదుగ, మధురముగ, శీతలముగ, తృప్తికరముగ యుండును. మరియు రక్తదోషమును, పిత్తమును, కఫమును, వాతమును శమింపజేయును. మరియు ధాతు వృద్ధికరమైనది.

నల్ల తామరపుష్పము పేళ్లు.

శ్లో॥ ఇందీవరం నీలపద్మం నీలాబ్జం నీలపంకజం॥

ఇందీవర, నీలపద్మ, నీలాబ్జ, నీలపంకజ, నీలాంబుజన్మ, నృహోత్పల, నీలకమల ఇవి నల్ల తామరపుష్పము సంస్కృతనామములు. హిందీ — నీలకమల. కన్నడము — కరియతావరె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ నీలాబ్జం శీతలంస్వాదు సుగంధిః పిత్తనాశకృత్।
రుచ్యం రసాయనే శ్రేష్ఠం దేహదార్ఢ్యంచ కేశ్యదం॥

నల్లతామరపుష్పము శీతలముగ, మధురముగ, సుగంధముగ, పిత్తనాశకముగ, రుచికరముగ, రసాయనములలో శ్రేష్ఠముగ, దేహదార్ఢ్యకరముగ, వెంట్రుకలకు హితవుగ యుండును.

తామరచిగురుటాకులు మొదలగువానినామములు.

శ్లో॥ సంవర్తికా నవదలం బీజకోశస్తు కర్ణికా।
కింజల్కః కేసరఃప్రోక్తో మకరందో రసఃస్మృతః॥
పద్మనాలం మృణాలంస్యాత్తథా బిస మితీర్యతే॥

తామర చిగురుటాకులను, సంవర్తికయనియు, బీజములుండు కోశమును కర్ణికయనియు, కేసరములను కింజల్కమనియు, రసమును, మకరందమనియు, తూడును, మృణాలమనియు, బిసమనియు, వచింతురు.

చిగురుటాకుగుణము భావప్రకాశ.

శ్లో॥ సంవర్తికా హిమాతిక్తా కషాయా దాహతృట్ప్రణుత్।
మూత్రకృచ్ఛ్ర గుదవ్యాధి రక్తపిత్త వినాశినీ॥

తామరచిగురుటాకు శీతలముగ, చేదుగ, వగరుగ యుండును. మరియు తాపమును, పిపాసను, మూత్రకృచ్ఛ్రమును, గుదవ్యాధిని, రక్తపిత్తమును నాశముచేయును.

బీజకోశగుణము భావప్రకాశ.

శ్లో॥ పద్మస్య కర్ణికాతిక్తా కషాయా మధురాహిమా।
ముఖవైశద్య కృల్లఘ్వీ తృష్ణాస్ర కఫపిత్తనుత్॥



తామరబీజములుండు కోశము చేదుగ, వగరుగ, మధురముగ, శీతలముగ, ముఖమునకు శుద్ధిపరచునదిగ, తేలికగ యుండును. మరియు దాహమును, రక్తదోషమును, కఫమును, పిత్తమును హరించును.

కేసరముల పేళ్లు.

శ్లో॥ కింజల్కం మకరందంచ కేసరం పద్మకేసరం।
కించం పీతపరాగంచ తుంగం చాంపేయకంతథా॥

కింజల్క, మకరంద, కేసర, పద్మకేసర, కించ, పీతపరాగ, తుంగ, చాంపేయక, (చాంపేయ) ఇవి తామరపుష్పకేసరముల సంస్కృతనామములు. హిందీ — కేసర, కేసర, ఆశీర, చాంపేయ, పద్మకేసర. కన్నడము — కమలకేసర.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కింజల్కం మధురం రూక్షం కటుచాస్య వ్రణాపహం।
శిశిరంరుచ్యం పిత్తఘ్నం తృష్ణాదాహ నివారణం॥

తామర పుష్పములోని కేసరములు మధురముగ, రూక్షముగ, కారముగ, శీతలముగ, రుచికరముగ యుండును. మరియు ముఖరోగమును, వ్రణమును, పిత్తమును, పిపాసను, తాపమును నివారణ చేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కింజల్కః శీతలోవృష్యః కషాయో గ్రాహకోపిసః।
కఫపిత్త తృషాదాహ రక్తార్శో విషశోథజిత్॥

తామర పూవులోని కేసరములు, శీతలముగ, ధాతువృద్ధిగ, వగరుగ, మలబద్ధముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, పిపాసను, తాపమును, రక్తమొలలను, విషమును, వాపును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కింజల్కః శీతలోగ్రాహీ కాంతిద స్తువరోమధుః। కటుకాస్యే రుచికరో గర్భస్థైర్య కరోమతః। వ్రణంపిత్తం తృషాం దాహం ముఖరోగం క్షయం కఫం। విషం రక్తార్శ సంశోషం జ్వరం వాతంచ నాశయేత్॥

తామర పుష్పములోని కేసరములు, శీతలముగ, మలబద్ధముగ, శరీరకాంతి కరముగ, వగరుగ, మధురముగ, కారముగ, రూక్షముగ, రుచికరముగ, గర్భమును స్థిరపరచునదిగ యుండును. మరియు వ్రణమును, పిత్తమును, దాహమును, తాపమును. ముఖరోగమును, క్షయను, కఫమును, విషమును, రక్తమొలలను, శోషను, జ్వరమును, వాతమును నాశముచేయును.

తామరబీజముల పేళ్లు.

శ్లో॥ పద్మబీజంతు పద్మాక్షం గాలోడ్యం కందలీభవా।
భేండా క్రౌంచాదనీ క్రౌంచ శ్యామాస్యాత్ పద్మకర్కటీ॥

పద్మబీజ, పద్మాక్ష, గాలోడ్య, కందలీ, భేండా, క్రౌంచాదనీ, క్రౌంచ, శ్యామా, పద్మకర్కటీ ఇవి తామరబీజముల సంస్కృతనామములు. హిందీ — కమలబీజ, కమలగట్టా. కన్నడము — పద్మాక్షి.

గుణములు మదనపాలనిఘంటు.

శ్లో॥ పద్మబీజం హిమం స్వాదుగర్భ సంస్థాపకం గురు।
కఫ వాతకరం బల్యం గ్రాహి పిత్తాస్ర దాహజిత్ ॥

తామరబీజములు శీతలముగ, మధురముగ, గర్భమును స్థాపించునదిగ, గురుకరముగ, స్ర
వకముగ, వాతకారకముగ, బలకరముగ, మలబద్ధముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోష
ము, తాపమును హరించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ పద్మబీజం కటుస్స్వాదు పిత్తచ్ఛర్దీకరం పరం।
దాహాస్ర దోషశమనం పాచనం రుచికారకం ॥

తామరబీజములు కారముగ, మధురముగ, పిత్తస్రవముగ, వాంతిజనకముగ, జీర్ణ కార
రుచికరముగ యుండును. మరియు తాపమును, రక్తదోషమును శమింపజేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కమలాక్షః స్వాదురుష్యః పాచనః కటుకః స్మృతః। శీతల స్తువరస్తిక్తో గు
రుర్విష్టంభకారకః॥ గర్భస్థితికరో రూక్షో వృష్యో వాతకరో మతః। కఫ కృ
చ్ఛ్లేష్మహా గ్రాహీ బల్యః పిత్తవినాశకః॥ రక్తరుగ్వమి దాహాస్ర పిత్తనాశ
కరామతః॥

తామరబీజములు మధురముగ, రుచికరముగ, జీర్ణముచేయునదిగ, కారముగ, శీతలముగ,
వగరుగ, చేదుగ, గురుకరముగ, మలబద్ధముగ, గర్భస్థాపనకరముగ, రూక్షముగ, ధాతువృద్ధిగ, వాత
జనకముగ, కఫప్రదముగ, శ్లేష్మనముగ, గ్రాహకముగ, బలజనకముగ యుండును. మరియు పిత్తమును, ర
క్తవికారమును, వాంతిని, తాపమును, రక్తపిత్తమును నాశముచేయును.

మకరందగుణము ఆత్రేయసంహిత.

శ్లో॥ అరవిందభృతః శీతో మకరందోఽతి బృంహణః।
త్రిదోషశమనః సర్వ నేత్రామయ నిషూదనః॥

తామరపుష్పములలోని మకరందము శీతలముగ, అమితధాతువృద్ధిగ యుండును. మరియు
త్రిదోషములను, సమస్త నేత్రవ్యాధులను నివారణచేయును,

తామరాకుగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కమలిన్యాశ్ఛదః శీత స్తువరో మధురో మతః।
తిక్తః పాకేతికటుకో లఘుర్వైగ్రాహి కోమలః॥
వాతకృత్కఫ పిత్తానాం నాశకో మునిభిః స్మృతం॥

తామరఆకు శీతలముగ, వగరుగ, మధురముగ, చేదుగ, కటుపక్వముగ, తేలికగ, మలబ
ద్ధముగ, వాతకరముగ యుండును, మరియు కఫమును, పిత్తమును నాశముచేయును.

తామరతూడుపేళ్లు.

శ్లో॥ మృణాలం పద్మనాలంచ మృణాలీచ మృణాలినీ।
బిసంచ పద్మతంతుశ్చ బిసినీ నలినీరుహం॥



మృణాల, పద్మనాల, మృణాలీ, మృణాలినీ, బిస, పద్మతంతు, బిసినీ, నలినీరుహ, (కోమ
ల, బిస, కోరక, కోమలక, తంతుర, తంతుల, అంభోజనాల ఇవి తామరనాళ సంస్కృతనామ
ములు. హిందీ—కమలకీనాల, కమలడండీ. కన్నడము—కమలదునులు.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ మృణాలం శిశిరం తిక్తం కషాయం పిత్తదాహజిత్।
మూత్రకృచ్ఛ్ర వికారఘ్నం రక్త వాంతి హరంపరం॥

తామరతూడు శీతలముగ, చేదుగ, వగరుగ యుండును. మరియు పిత్తమును, తాపమును,
మూత్రకృచ్ఛ్రమును, రక్తదోషమును, వాంతిని, హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ మృణాలం శీతలం వృష్యం పిత్తదాహాస్రజిద్గురు। దుర్జరం స్వాదుపాకంచ
స్తన్యానిలకఫప్రదం॥ సంగ్రాహి మధురం రూక్షం శాలూకమపితద్గుణం॥

తామరతూడు శీతలముగ, ధాతువృద్ధిగ, గురుకరముగ, కఠినముగ, జీర్ణమగునదిగ, మధురప
క్వముగ, క్షీరజనకముగ, వాతకరముగ, కఫప్రదముగ, మలబద్ధముగ, మధురముగ, రూక్షముగ యుండు
ను. మరియు పిత్తమును, తాపమును, రక్తదోషమును హరించును. తామరదుంపనందుకూడా
పైగుణములే గలవు.

తామరదుంపపేర్లు.

శ్లో॥ పద్మకందస్తు శాలూకం పద్మమూలం కటాహ్వయం॥

పద్మకంద, శాలూక, పద్మమూల, కటాహ్వయ, (కరహాట, జాలాలుక, శాలుక ఇవితామ
రదుంప సంస్కృతనామములు. హిందీ—పద్మకంద,

తామరవేరులపేర్లు.

శ్లో॥ మృణాలమూలం భిస్సాండం శాలూచపంకశూరణం॥

మృణాలమూల, భిస్సాండ, శాలూ, పంకశూరణ (జాలాలిక, కోపభద్ర ఇవి తామర వేరు
సంస్కృతనామములు. హిందీ— భిస్సాండ.

ద్రవ్యగుణము భావప్రకాశ.

శ్లో॥ శాలూకం శీతలం వృష్యం పిత్తదాహాస్రహృద్గురుః।
దుర్జరం స్వాదుపాకంచ స్తన్యానిల కఫప్రదం॥
సంగ్రాహి మధురం రూక్షం భిస్సాండమపితద్గుణం॥

తామరదుంప శీతలముగ, ధాతువృద్ధిగ, గురుకరముగ, కఠినముగ జీర్ణమగునదిగ, మధుర
పక్వముగ, క్షీరజనకముగ, వాతకరముగ, కఫప్రదముగ, మలబద్ధముగ, మధురముగ, రూక్షముగ
యుండును. మరియు పిత్తమును, తాపమును, రక్తదోషమును, హరించును. మరియు తామరవేరున
కూడా పైగుణములే కలవు.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ శాలూకం కటువిష్టంభ రూక్షం రుచ్యం కఫాపహం।
కషాయం కాస పిత్తఘ్నం తృష్ణాదాహ నివారణం॥

తామరదుంప కారముగ, మలబద్ధముగ, రూక్షముగ, రుచికరముగ, కఫహరముగ, ... గ యుండును. మరియు దగ్గను, పిత్తమును, పిపాసను, శ్వాసమును నివారణచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శాలూకం కటుకంప్రోక్తం స్తువరో మధురో గురుః। మలస్తంభకరో రూక్షో నేత్రోర్వృష్యశ్చ శీతలః॥ దుర్జరో గ్రాహకో రక్తపిత్తం దాహం తృషాం కఫం। పిత్తవాతంచ గుల్మంచ పిత్తం కాసం కృమీం స్తథా॥ ముఖరోగం రక్తదోషం నాశయే దితివిస్మృతం॥

తామరదుంప కారముగ, చేదిగ, వగరుగ, మధురముగ, గురుత్వముగ, మలబద్ధముగ, రూక్షముగ, నేత్రములకు హితవుగ, ధాతువృద్ధిగ, శీతలముగ, కఠినముగ జీర్ణమగునదిగ, గ్రాహకరముగ యుండును. మరియు రక్తపిత్తమును, తాపమును, పిపాసను, కఫమును, పిత్తవాతమును, గుల్మమును, పిత్తమును, దగ్గును, కృమిని, ముఖరోగమును, రక్తదోషమును నాశముచేయును.

వివరణము.

తామర కొల్లేరుమొదలగు పెద్ద సరస్సులలోను, విస్తారోదకముగల చెరువులలోను వ్యాపించియుండును. ఇది అడుగు బురదలో పాకి వ్యాపించును. నాళముల కణుపులయొద్దనుండి వేరులిలావ్ర కాడలో ఆకు నీటిపైకివచ్చును. నీరులోతునుబట్టి ఆకుకాడ పొడవుకూడా యుండును. కాడపైనిండ ముండ్లవలె గరుసయుండును. ఆకు గుండ్రముగా, మూరెడువఱ్ఱ వెడల్పుండును. ఆకులోపల నీరుపడినను, అంటుకోదు. పుష్పమునకు కూడా ఆకువలెనే కాడయుండి నీటిపైన వికసించును. పుష్పము గుండ్రముగా, జానెడు వెడల్పుండును. దానికి అనేక రేకలుండును. అందునకే సహస్రపత్రమని పేరు. పుష్పము మధ్యను, కర్ణికయుండి, కేసరములుండును. ఆకేసరములకు కింజల్కమని పేరు. పుష్పమువాడి రేకలు రాలినపిమ్మట, కాయ గుండ్రముగా దిమ్మవలెయుండును. దానిపైన కర్ణికయుండును. ముదిరి యెండిన బీజములుండును, కొంచము పసుప్రరంగుగల పుష్పమును, కమలమనియు, తెల్ల రెక్కలగాయుండు పుష్పమును పుండరీకమనియు, యఱ్ఱనిరేకుల పుష్పమును కోకనదమనియు, నల్లనిరేకుల పుష్పమును ఇందీవరమనియు, నిఘంటువులందు నానావిధములుగా చెప్పబడినది. వీనిమాత్ర అనుమానములు.

మెట్టతామర పుష్పముపేర్లు.

శ్లో॥ స్థలపద్మీతు పద్మాహ్వా చారటీ పద్మచారణీ।
స్థలరుహా పుష్కరిణీ లక్ష్మీః పుష్కరపర్ణికా॥

స్థలపద్మీ, పద్మాహ్వా, చారటీ, పద్మచారణీ, స్థలరుహా, పుష్కరిణీ, లక్ష్మీః, పుష్కరపర్ణికా, సుగంధమూలా, లక్ష్మీశ్రేష్ఠా, సుపుష్కరా, రమ్యా, పద్మవతీ, అతిచరా, స్థూలపుష్కరనాడీ, అవ్యథా, పారదా, అంబురుహా, శ్రేష్ఠ, ఇవి మెట్టతామర సంస్కృతనామములు. హింది స్థలకమలినీ, కన్నడము — కెలుతావరె. Scintific (Hibiscus pentabilis)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ స్థలాది పద్మినీగౌల్యా తిక్తా శీతాచ వాంతినుత్।
రక్తపిత్త హరామేహ భూతా తిసారనాశనీ॥

మెట్టతామర పుష్పము గౌల్యముగ, చేదుగ, శీతలముగ యుండును. మరియు వాంతిని, రక్తపిత్తమును, ప్రమేహమును, భూతబాధను, అతిసారమును నాశముచేయును.



మరియు భావప్రకాశ.

శ్లో॥ పద్మాస్యాత్ కటుస్తిక్తా కషాయా కఫవాతజిత్।
మూత్రకృచ్ఛ్రాశ్మశూలఘ్నీ శ్వాసకాస విషాపహా॥

మెట్టతామర పుష్పము వదలికను, కారముగ, చేదుగ, వగరుగ యుండును. మరియు కఫమును, వాతమును, మూత్రకృచ్ఛ్రము, శిలామేహమును, శూలను, శ్వాసను, దగ్గును, విషమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శీతా తిక్తాచ తువరా స్థలపద్మా కనీయసీ లఘ్వీ కట్వీచ విజ్ఞేయా కఫపిత్తాస్ర నాశినీ। మూత్రకృచ్ఛ్ర మూత్రకృచ్ఛ్రు వాత శూలాతిసారహా। వాంతి దాహం మోహ మేహాస్రకృచ్ఛ్ర శ్వాస హామతా॥ అపస్మారం విషం కాసం నాశయే త్పద్మచారిణీ॥

మెట్టతామరపుష్పము శీతలముగ, చేదుగ, వగరుగ, స్థలములకు సాధ్యకరముగ, తేలికగ, కారముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, శిలామేహమును, మూత్రకృచ్ఛ్రము, వాతమును, శూలను, అతిసారమును, వాంతిని, తాపమును, మోహమును, ప్రమేహమును, రక్తదోషమును, శ్వాసను, అపస్మారమును, విషమును, దగ్గును నాశముచేయును.

లక్షణము.

మెట్టతామర పుష్పముకూడా తామరపుష్పాకారముగానే యుండును. గాని ఇది భూమియందను పుట్టును. దీనిఆకారమంతయు నీటితామర ఆకారముగానే యుండును గాని ఆకులు, పూవు, కాయ నీటితామరకన్న చిన్నదిగా యుండును. మాత్ర అనుమానములు.

షరా:— మెట్టతామర యను నామముగలచెట్లు తోటలలోను, పుష్పవాటికలలోను యుండును. దానిఆకులు గుమ్మడి రెండు ప్రక్కలను మూడునాలుగు అంగుళముల పొడవుగ రెండుఅంగుళముల వెడల్పుగ, కొనలు లేకయుండును. దీని పూలు పసుపుపచ్చని రేకలు గలిగి యుండును. తామర మొదలగు చర్మసంబంధవ్యాధులకు దీనిఆకును బలిదియద్దిన నివారణమగును. ఇదిఅంతటా యుండును.

కలువ సర్వాంగ సముదాయముపేర్లు.

శ్లో॥ కుముద్వతీ కైరవికా తథా కుముదినీతిచ।
సాకుమూలాంతి సర్వాంగైర్యుక్తా ముదితాబుధైః॥

వేరు, దుంప, మొదలగు సర్వాంగములతోకూడిన కలువను కుముద్వతీ, కుముదినీ యని బుధులు పలికెదరు. కుముద్వతీ, కైరవికా, కుముదినీ, (ఉత్పలినీ, కైరవతీ, చంద్రేష్టా, నలినీ, ఇందీవరిణీ, నీలోత్పలినీ ఇవి కలువ సర్వాంగ సముదాయము సంస్కృతనామములు. హింది— కమోదినీ, కోఖిగోటీ.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఉత్పలినీ హిమాతిక్తా రక్తామయహారిణీచ పిత్తఘ్నీ।
తాప కఫ కాస తృష్ణా శ్రమ శమనీచ విజ్ఞేయా॥

కలువ సర్వాంగసముదాయము, శీతలముగ, చేదుగ యుండును. మరియు రక్తదోషమును, పిత్తమును, తాపమును, కఫమును, దగ్గును, దాహమును, శ్రమను, వాంతిని శమింపజేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పద్మిన్యాయేగుణాః ప్రోక్తాః కుముదిన్యాస్తతే స్మృతాః ॥

తామర సర్వాంగసముదాయముల కే గుణములు చెప్పబడినవో, ఆగుణములన్నియు క(లు)వ సర్వాంగ సముదాయమునకు గలవు.

కలువపుష్పము సాధారణపుపేర్లు.

శ్లో॥ అనూష్ణం చోత్పలంచైవ రాత్రిపుష్పం జలాహ్వయం।
హిమాబ్జం శీతజలజం నిశాఫుల్లంచ స్తథా॥

అనూష్ణ, ఉత్పల, రాత్రిపుష్ప, జలాహ్వయ, హిమాబ్జ, శీతజలజ, నిశాఫుల్ల, (చంద్రకాంత, శశికాంత, ఇందుకమల ఇవి కలువపుష్ప సంస్కృతనామములు. హిందీ—కోయి. కన్నడము— నైదిలు. ఆంగ్లము Lily, Scintific (Nymphaea Lotns)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ ఉత్పలం శిశిరం స్వాదుపిత్త రక్తార్తిదోషనుత్ ।
దాహశ్రమ వమిభ్రాంతి క్రిమి జ్వర హరంపరం ॥

కలువపుష్పము శీతలముగ, మధురముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, తాపమును, శ్రమను, వాంతిని, భ్రాంతిని, క్రిమిని, జ్వరమును హరించును. (ఇవి అన్నిరకముల కలువపుష్పముల సాధారణగుణము.

తెల్లకలువ పుష్పముపేర్లు.

శ్లో॥ కుముదం చంద్రకాంతంచ చంద్రాబ్జం ధవళోత్పలం।
కహ్లారం కైరవంచైవ గర్ధభః చంద్రికాంబుజం॥

కుముద, చంద్రకాంత, చంద్రాబ్జ, ధవళోత్పల, కహ్లార, కైరవ, గర్ధభ, చంద్రికాంబుజ, (శశికాంత, ఇందుకమల, శీతలక, సౌగంధిక, కంకోళ, కచ్ఛ, కువ, గంధసోమ, సితోత్పల, శ్వేతోత్పల, కువలయ ఇవి తెల్లకలువ పుష్పము సంస్కృతనామములు. హిందీ—కమోదనీ, బఘూలా, బబూలా. కన్నడము—బిళియ నైదిలు.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కుముదం శీతలం స్వాదు పాకే తిక్తం కఫాపహం।
రక్తదోషహరం దాహ శ్రమ పిత్త ప్రశాంతకృత్ ॥

తెల్లకలువపుష్పము శీతలముగ, మధురపక్వముగ, చేదుగ యుండును. మరియు కఫమును, రక్తదోషమును, తాపమును, శ్రమను, పిత్తమును శమింపజేయును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ కుముదం శీతలం తిక్తం రక్తపైత్య ప్రమేహాజిత్ ।
కృచ్ఛ్ర మూత్రాశ్మరీ ఘాతఘ్నం ఉక్తం నేత్రాశ్రితి శీతలం ॥

తెల్లకలువపుష్పము శీతలముగ, చేదుగ, నేత్రములకు అతిశీతలముగ యుండును. మరియు రక్తపిత్తమును, ప్రమేహమును, మూత్రకృచ్ఛ్రను, మూత్రాశ్మరీఘాతమును హరించును.

యెర్రకలువపేర్లు.

శ్లో॥ హల్లకం రక్తకుముదం సోమాఖ్యం రక్తకైరవం॥



హల్లక, రక్తకుముద, సోమాఖ్య, రక్తకైరవ, (రక్తసంధ్యక, రక్తకహ్లార, రక్తసౌగంధిక, కోకవ, అలిగంధ, ఇవి యెర్రకలువపుష్పము సంస్కృతనామములు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ రక్తకహ్లారంచ మధురం కషాయం శీతలంమతం।
హంతిపిత్త కఫాస్రాణి రక్తపద్మ సమంతథా॥

యెర్రకలువపుష్పము మధురముగ, వగరుగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, రక్తదోషమును, యెర్రతామర పుష్పమువలె హరించును.

నల్లకలువపేర్లు.

శ్లో॥ నీలోత్పలః కువలయః సునీలశ్చా సితోత్పలం।
నీలపత్రో సుగంధీస్స్ నీలకుముదః సునీలకః॥

నీలోత్పల, కువలయ, సునీల, అసితోత్పల, నీలపత్ర, సుగంధి, నీలకుముద, సునీల, (నీర, భద్ర, హల్లక, కృష్ణాక, సౌగంధిక, వలిక, కుముదుక, ఇవి నల్లకలువపుష్పము సంస్కృతనామములు. హిందీ — నీలకమోదినీ. కన్నడము — నైదిలు.

గుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ నీలోత్పలంచ చక్షుష్యం రక్తలోచన కాసజిత్ ।
నేత్రదోష హరంవృష్యం పుష్పపాక వినాశనం॥

నల్లకలువపుష్పము నేత్రములకు హితవుగ, ధాతువృద్ధిగ యుండును. మరియు కండ్లయెరుపు కాసదోషమును, దగ్గును, నేత్రదోషమును, (ప్రదరరో)గమును నాశనముచేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ నీలోత్పల మతిస్వాదు శీతం సురభి సౌఖ్యదం।
పాకేతు తిక్తమస్యాంత రక్తపిత్తాప హారకం॥

నల్లకలువ అతిమధురముగ, శీతలముగ, సువాసనగ, సుఖదాయకముగ, పక్వమందు అతి చేదుగ యుండును. మరియు రక్తపిత్తమును హరించును

కలువబీజముల గుణము.

శ్లో॥ భావేస్యుముస్వలి బీజం స్వాదు రూక్షం హిమంగురు॥

కలువబీజములు మధురముగ, రూక్షముగ, శీతలముగ, గురుతరముగ యుండును.

వివరణము.

కలువ [illegible]మొక్క సరస్సులలోను, చెరువులలోను, మడుగులలోను, సర్వత్రాప్రియం దును. దీనిమొదలు దుంప [illegible]యుండి, ఆకులుగాని, పుష్పములుగాని, నీటిలోతునను సరించినంత తగ్గిగిలాపు సమపుగుంకాడ [illegible]. అప్పుడు పుష్పములు, ఆకులు నీటిపైన కనపించును, [illegible] కొంచము కోలగా, [illegible] చాలాచిన్నవిగా, నునుపుగాయుండును. దీనికి తెల్లని రేకలు, యెరుపురేకలు, నలుపురేకలు గల పుష్పములు బయలువెడలును. ఇవి రాత్రి వికసించును. [illegible] యెరుపు కలువపూకాడ ఆకుపైభాగముకూడా యెరుపురంగుగనే యుండును. నల్లకలువపుష్పము తెలు[illegible] ల, యెరుపు పుష్పములకన్న చాలాచిన్నది. దీనిఆకులుకూడా చిన్నవి. నల్లకలువమొక్క [illegible]

బలకంటె చిన్నదిగానుండి, దుంపవైన వన్నెని కాటుయుండును. అది తొలగించిన లోపల వ త్తిని మంపయుండును. ఉపయోగములను, వల్లికలన దుంప శ్రేష్ఠమైనది. కలునకాయ నీజములు పలములో యుండును. విన్నకాయన్న పెద్దదిగాయుండును. వానిలో ఆనాలవంటి వన్నని గింజములు నిండుగా యుండును. కొల్లేటిలంకలలోని స్త్రీలు కలవగింజలను, బస్తాలొలది సంగ్రహించి యందు ఆహారమున నుపయోగింతురు. ఆగింజలను అల్లిగింజలనెదరు.

వసపేళ్ల.

శ్లో॥ వచోగ్రగంధా షడ్గ్రంథా గోలోమీ శతపర్వికా।
క్షుద్రపత్రీచ మంగల్యా జటిలోగ్రాచ లోమశా॥

వస, ఉగ్రగంధా, షడ్గ్రంథా, గోలోమి, శతపర్వికా, క్షుద్రపత్రి, మంగల్యా, జటిల, ఉగ్ర, లోమశా, (గోలోమి, తీక్ష్ణా, గాలిని, విజయా, రక్షోఘ్ని, వచ్యా, కాంగా, భద్రా), ఇత్యుగ్రీ, స్మారణి, బోధనీయా, భూతనాశిని, శ్లేష్మఘ్ని, తీక్ష్ణవతా), జులా, ఇత్యుపత్రికా, వచా, హైమవతి ఇవి వస సంస్కృతనామములు. హిందీ—వచ. కన్నడము—వజె. అరవము—వశంబు.

Scientific (Acorns caeamus)

గుణము భావప్రకాశ.

శ్లో॥ వచోగ్రగంధా కటుకా తిక్తోష్ణా వాంతి వహ్నికృత్।
విబంధా ధ్మానశూలఘ్నీ శకృన్మూత్ర విశోధినీ।
అపస్మార కఫోన్మాద భూత జంత్వనిలాన్ హరేత్॥

వస, ఉగ్రగంధముగ, కారముగ, చేదుగ, వేడిగ యుండును. వాంతిని, జఠరాగ్నిని కలిగించును. మరియు మలబద్ధమును, కడుపుబ్బరమును, శూలను హరించును. మరియు మలమూత్రములను, శోధించును. అపస్మారమును, కఫమును, ఉన్మాదమును, భూతబాధను, కృములను, వాతమును హరించును.

మరియుగణనిఘంటు.

శ్లో॥ వచోగ్రగంధా కటుకా తిక్తోష్ణా వాంతి వహ్నికృత్। దీపనీ వాక్యప్రదా కంఠ్యా శకృన్మూత్ర విశోధినీ॥ విబంధా ధ్మానశూలఘ్నీ శోఫ వాత జ్వరాపహా। అపస్మార కఫోన్మాద భూతజంత్వ నిలాన్ హరేత్॥

వస, ఉగ్రగంధముగ, కారముగ, చేదుగ, వేడిగ, వాంతికరముగ, జఠరజనకముగ, జఠరదీపనముగ, వాక్యప్రదముగ, కంఠమును శుద్ధిపరచునదిగ, మలమూత్రములను శోధించునదిగ యుండును. మరియు మలబద్ధమును, కడుపుబ్బరమును, శూలను, వాపును, వాతజ్వరమును, అపస్మారమును, కఫమును, ఉన్మాదమును, భూతబాధను, కృములను, వాతమును హరించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ వచా తీక్ష్ణా కటూష్ణాచ కఫామగ్రంధి శోఫనుత్।
వాత జ్వరాతిసారఘ్నీ వాంతి కృన్మాద భూతనుత్॥

వస, తీక్ష్ణముగ, కారముగ, వేడిగ, వాంతిజనకముగ యుండును. మరియు కఫమును, ఆమమును, గ్రంథిని, వాపును, వాతజ్వరమును, అతిసారమును, ఉన్మాదమును, భూతబాధను నాశనముచేయును.



మరియురాజవల్లభనిఘంటు.

శ్లో॥ వచాయుష్యా కఫ వాత తృష్ణఘ్నీ స్మృతికృద్వసీ॥

వస ఆయుర్దాయమును పెంపొందించునది. కఫమును, వాతమును, దాహమును హరించునది. జ్ఞాపకశక్తిని కలిగించునది.

మరియుశాలిగ్రామనిఘంటు.

శ్లో॥ అబ్దిర్నాభయ సాజ్యేన మాసమేకంతు సేవితా। వాగ్వాదశ్చక్షుర్యాస్మరం ప్ర జ్ఞాం శ్రుతి ధారణ సంయుతాం॥ చంద్ర సూర్య గ్రహేపీతం పలమేకం పయసాన్వితం। వచాయాస్సద్యః కుర్యాన్మహాప్రజ్ఞా న్వితంనరం॥

వసచూర్ణమును నీటిచేగాని, పాలచేగాని ఒకమాసపర్యంతరము సేవించిన మనుజునకు ప్రజ్ఞా, శ్రుతిధారణశక్తికలుగును. మరియు చంద్రగ్రహణ సమయములోగాని సూర్యగ్రహణ సమయములోగాని, ఒకపలం వసచూర్ణమును పాలలోచేర్చి సేవించిన మనుజుడు వెంటనే మహాప్రజ్ఞ కలియగును.

హారీతకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ వచాయా వహ్నివమికృద్విబంధా ధ్మానశూలహృత్॥

వసదారికను జఠరజనకముగ, వాంతికరముగ యుండును. మరియు మలబద్ధమును, కడుపుబ్బరమును, శూలను హరించును.

తెల్లవసపేళ్లు.

శ్లో॥ మేధ్యా శ్వేతవచా త్వన్యా షడ్గ్రంథ దీర్ఘపత్రికా।
తీక్ష్ణగంధా హైమవతీ మంగల్యా విజయావచా॥

మేధ్యా, శ్వేతవచా, షడ్గ్రంథ, దీర్ఘపత్రికా, తీక్ష్ణగంధా, హైమవతి, మంగల్యా, విజయా, (శతపర్వా, వరాహి, భోగవతి, కన్యానీ) ఇవి తెల్లవస సంస్కృతనామములు. హిందీ—ఖురాసానివచ, సఫేదువచ, కన్నడము—బిలియవజె.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ శ్వేతవచాతి గుణాఢ్యా మతిమేధాయుః సమృద్ధిదా కఫనుత్।
వృష్యాచ వాతభూత క్రిమిదోషఘ్నీచ దీపనీవచా॥

తెల్లవస విశేషగుణములుగలది. అతితెలివిని, ఆయుర్దాయమును కలిగించునది, జ్ఞాపకశక్తిని కలిగించునది, కఫహరమైనది, ధాతువృద్ధిగలది, వాతమును, భూతబాధను, క్రిమిని హరించునది. జఠరదీప్తిగలది.

మరియు రత్నాకరము.

శ్లో॥ వచా శ్వేతా మతిర్మేధా వాగ్వహ్ని దీప్తి కారిణితా।
ఆయుష్యదా గుణాఢ్యాచ వృష్యాకఫ వినాశినీ।
వాతభూత కృమిహరా త్విత రేపూర్వ సద్గుణాః॥

తెల్లవస అతితెలివిని కలిగించునది. జఠరదీపనము చేయునది. ఆయుర్దాయము పెంపొందించునది, అధికగుణములుగలది, ధాతువృద్ధిగలది, కఫనాశకమైనది, వాతమును, భూతబాధను, కృములను హరించునది. తక్కినవసలకుగల గుణములుగలది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ హైమవత్యుదితా తద్వద్వాతం హంతి విశేషతః॥

తెల్లవస వసయొక్క గుణములుగలది. విశేషించి వాతమును హరించును.

దాశ్రీవకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ పారసీక వచాయాస్తు భూతోన్మాద బలంహరేత్ ॥

తెల్లవసదాశ్రీవకము భూతబాధను, ఉన్మాదమును, బలమును హరించును.

లక్షణము.

వసచెట్టు గుల్మజాతిలో చేరిన వనస్పతియైయున్నది. ఈగుల్మము విశేషముగా యినుక భూములయందును, ఆనూప భూములయందుత్పన్నమగును. దీనిఆకులు చెరుకు ఆకులవలె పొడవుగా యుండును. ఇదిపూలు పూయును. దీనివేరును వసయనియెదరు. దీని వేరురంగు నలుపుగను, మూపు వర్ణముగను యుండును. దీనియందు ఒకవిధమగు వాసన యుండును. ఆవాసనవలన మనస్సునకు వికాసము కలుగను. మంచివస కలకత్తాలో దొరకును. కొందరు తెల్లనిక్ర్రను వసగా అమ్మెదరు. దానికి వాసనయుండదు. సుగంధముగలవసనే వాడవలెనిసది. ప్రయోగమందు వరుసక్క సుపయోగించునది. మాత్ర ఒక మాషము.

తెల్లవస గుల్మము, ఖురాసానిదేశమందు యినుక భూములయందుత్పన్నమగును. దీనిఆకులు చెరుకు ఆకులవలె పొడవుగాయుండును. ఇది పూలు పూయదు. దీనివేరునే ఖురాసానివస, పారసీకవస, తెల్లవసయనియెదరు.

సన్నరాష్నముపేర్లు. (కళింగరాష్నము.)

శ్లో॥ కులింజో గంధమూలశ్చ తీక్ష్ణమూలః కులింజనః।

కులింజ, గంధమూల, తీక్ష్ణమూల, కులింజన, (సుగంధ, ఉగ్రగంధ, గంధబీజ ఇవి సన్నరాష్నము సంస్కృతనామములు. హిందీ—కులింజన, పరీజన. కన్నడము—కోలంజన. అరవము—చిత్తరత్తై. ఆంగ్లము Galingale; లేక Greater galingale. Scintific (Galangamaja)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కులింజః కటురుష్ణోష్ణా దీపనో ముఖదోషనుత్ ॥

సన్నరాష్నము కారముగ, వేడిగ, వేడిగ, జఠరదీపనముగ, ముఖదోషహరముగయుండును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ సుగంధా ప్యుగ్రగంధాచ విశేషాత్కఫ కాసనుత్ ।
సుస్వరత్వ కరీరుచ్యా హృత్కంఠ ముఖశోధనీ ॥

సన్నరాష్నము విశేషించి కఫహరముగ, కాసనాశకముగ, స్వరమును శుద్ధిపరచునదిగ, రుచిజనకముగ, హృదయమును, కంఠమును, ముఖమును, శుభ్రపరచునదిగ యుండును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ కులింజనం కటు స్తిక్త ముష్ణంచాగ్నిప్రదీపనం ।
రుచ్యం స్వర్యంచ హృద్యంచ ముఖకంఠ విశుద్ధికృత్ ॥
ముఖదోషం కఫంచైవ కాసం వాతం కఫంహరేత్ ॥



సన్నరాష్నము కారముగ, వేడిగ, వేడిగ, జఠరదీపనముగ, రుచిజనకముగ, స్వరమును శుద్ధిపరచునదిగ, మనఃప్రియముగ, ముఖమును, కంఠమును శుద్ధిపరచునదిగ యుండును. మరియు ముఖదోషమును, కఫమును, దగ్గును, వాతమును, కఫమును హరించును.

దుంపరాష్న నామగుణములు భావప్రకాశ.

శ్లో॥ అపరా సుగంధా స్థూలగ్రంథిః యస్యాలోకే మహాభారి ఇతినామ।
స్థూలగ్రంథిః సుగంధా స్యా త్తతో హీనగుణాస్మృతా ॥

రెండవది దుంపరాష్నము సుగంధముతోగూడిన పెద్దదుంప, మహాభారియను పేరుతో ప్రసిద్ధమైయున్నది. సుగంధముగల ఆపెద్దదుంప(దుంపరాష్నము) సన్నరాష్నముకన్న హీనగుణముగలది.

సన్నరాష్నదాశ్రీవకము అర్కప్రకాశ.

శ్లో॥ కులింజన స్స్యాస్వరశ్చ ధృత్కంఠ ముఖశోధనః॥

సన్నరాష్నదాశ్రీవకము స్వరమును శుద్ధిపరచును, కంఠమును, ముఖమును శోధించునది.

దుంపరాష్నదాశ్రీవకము అర్కప్రకాశ.

శ్లో॥ స్థూలగ్రంథి వచస్యార్కః విశేషాత్కఫ కాసహృత్ ॥

దుంపరాష్నదాశ్రీవకము విశేషించి కఫమును, దగ్గును హరించును.

లక్షణము.

సన్నరాష్నము తీగజాతిది. ఇదిఅరణ్యములయందుత్పన్నమగును. దుంపరూపము దాని కుళీగనవలెయుండును. దీనిఆకులు తమలపాకులవలె యుండును. దీనివేరును సన్నరాష్నమనియెదరు. మాత్ర ఒకమాషము. పెద్దదుంపగలది దుంపరాష్నము. సన్నరాష్నమును కళింగరాష్నమనియు వాడెదరు.

రాస్నపేర్లు.

శ్లో॥ రాస్నా యుక్తరసా రస్యా సువహా రసనా రసా ।
ఏలపర్ణీచ సురసా సుగంధా శ్రేయసీతథా ॥

రాస్నా, యుక్తరసా, రస్యా, సువహా, రసనా, రసా, ఏలపర్ణీ, సురసా, సుగంధా, శ్రేయసీ, (నాకులీ, సర్పగంధా, పలంకషా, ద్రోణిగంధికా, గంధనాకులీ, నకులేష్టా, భుజంగాక్షీ, ఛత్రాకీ, సుగంధమూలా, రసాఢ్యా, అతిరసా, ముక్తరసా, యుక్తరసా, ఏలపర్ణీ, సురభి ఇవి రాస్నా సంస్కృతనామములు. హిందీ—రాసనా, రాయసన, కన్నడము—రాస్మె, Scientific (Cymbidium tessaloides)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ రాస్నాగురుశ్చతిక్తోష్ణా విష వాతాస్ర కాసజిత్ ।
శోఫ కంపోదరశ్లేష్మ శమనీ పాచనీపరా ॥

రస్నా, గురుకరముగ, చేదుగ, వేడిగ, జీర్ణకారిగ యుండును. మరియు విషమును, వాతమును, రక్తదోషమును, దగ్గును, వాపును, కంపమును, ఉదరమును, కఫమును శమింపజేయును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ రాస్నామ పాచనీ తిక్తా గురుష్ణా కఫ వాతజిత్ ॥
శోథశ్వాస సమీరాస్ర వాతశూలో దరాపహా॥
కాస జ్వర విషా శీతివాతికామయ సిధ్మహృత్ ॥

రాస్నా ఆమమును పక్వముచేయునదిగ, చేదుగ, గురుతరముగ, వేడిగ యుండును. మరియు శోఫమును, వాతమును, వాపును, శ్వాసము, వాతరక్తమును, వాతశూలలను, ఉదరమును, దగ్గును, జ్వరమును, విషదోషమును, యెముకలపైని వాపుగల వాతములను, విధ్మకష్టమును హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ రాస్నా తిక్తో గురుశ్చోష్ణా పాచన్యామ వినాశినీ। వాత రక్తం విషం శ్వాసం కాసంచ విషమజ్వరం॥ శోధం హిక్కాం చామవాతం కఫం శూలం వినాశయేత్। జ్వరం కంపం చోదరంచ సర్వాన్వాతాంశ్చ నాశయేత్॥

రాస్నా చేదుగ, గురుతరముగ, వేడిగ, తీక్ష్ణకారిగ యుండును. మరియు ఆమమును, వాతరక్తమును, విషమును, శ్వాసము, దగ్గును, విషమజ్వరమును, వాపును, ఎక్కిళ్ళను, ఆమవాతమును, కఫమును, శూలను, జ్వరమును, కంపవాతమును, ఉదరమును, సమస్తవాతములను నాశముచేయును.

మరియుధన్వంతరినిఘంటు.

శ్లో॥ రాస్నా తిక్తా కటూష్ణాచ శ్లేష్మశ్వాసా నిలాపహా।
శోఫోదరార్త్తి కృమినీ గుల్మ విద్రధి కాసజిత్॥

రాస్నా చేదుగ, కారముగ, వేడిగయుండును. మరియు కఫమును, శ్వాసము, వాతమును వాపును, ఉదరమును, నొప్పులను, గుల్మమును, విద్రధిని, దగ్గును హరించును.

దాపకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ రాస్నాద్వయం సమీరాస్ర వాత శూలోదరాపహా॥

రాస్నాదీపకము వాతరక్తమును, వాతశూలలను, ఉదరరోగమును హరించును.

లక్షణము రాజనిఘంటు.

శ్లో॥ రాస్నాతు త్రివిధా ప్రోక్తామూలం పత్రం తృణంతథా।
జ్ఞేయే మూలదలే శ్రేష్ఠే తృణరాస్నాచ మధ్యమా॥

రాస్నా, మూలం, పత్రం, తృణము ఈ భేదములచే మూడు విధములయ్యెను. మూలరాస్నా, పత్రరాస్నా శ్రేష్ఠమైనవి. తృణరాస్నా గుణహీనమైనది.

లక్షణము.

రాస్నావృక్షము నదీతీరములయందును, పర్వతముల మీదను విశేషముగా యుత్పన్నమగుచున్నది. దీనివేరునందు కొంచెము సువాసనగలదు. దీనిఆకులు సునాముఖి ఆకులకన్న కొంచెము పొడవు వెడల్పు యుండును. ఆకారము సునాముఖి చెట్టువలెనే యుండును. ప్రయోగమందు దీని సర్వాంగముల నుపయోగింతురు. దీనియుత్పత్తి బదరీ నారాయణ, కేదార నాథలయందు విశేషము. మాత్ర అరమాషము మొదలు రెండు మాషముల పర్యంతము.

నో:— రాస్నా యనుపోటను, కళింగరాస్నము, దుంపరాస్నము యని తెనుగు నిఘంటువులయందు వ్రాసియున్నది. రాస్నాయనగా, దుంపరాస్నము కాదని తెలియుటకు కళింగరాస్నము రాస్న నొకపోటను గావలెను. కళింగరాస్నమువలె రాస్నాయొక్క కటు ప్రశస్తము యేనిఘంటువునందు కానరాదు. గాని, తెలుగు ధన్వంతరి నిఘంటువునందు మాత్రము కటు అనేకద్రవ్య ప్రయోగించిన శ్లోకము కనుపించుచున్నది. దీనిలో లేక దీనియొక్క దానిలోనే యుండుటంబట్టి రాస్నాకు దుంపరాస్న



మని తెలుగు వ్రాసియుండుటచే దుంప రాస్నముదుగల కటుకద్రవ్యము సేవించుట పొరపాటని తోంచి గురుతుల్యకద్రవ్యము కటుదుదని మార్చి వర్ణింపవలెను. రాస్నా వేరె మూలికగాను, రాస్నాయను కల్పి దుంపరాస్నము గాదు.

అక్కలకర్ర పేర్లు.

శ్లో॥ ఆకారకరభశ్చైవా కల్లలో ధహ్యాకల్లకః॥

ఆకారకరభ, అకల్లక, అకల్లక, (ఆరకరా, ఇవి అక్కలకర్ర సంస్కృతనామములు. హిం— ఆకరకరా. కన్నడము — అక్కలకరా. Scintific (Pyrethrum radix)

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ అక్కల కరోష్ణో వీర్యేణ బలకృత్కటుకో మతః।
ప్రతిశ్యాయంచ శోఫంచ వాతంచైవ వినాశయేత్॥

అక్కలకర్ర ఉష్ణవీర్యముగ, బలకరముగ, కారముగ యుండును. మరియు పైశ్యాధమును, వాతమును నాశముచేయును.

వాయువిడంగముల పేర్లు.

శ్లో॥ విడంగా క్రిమిహా చైత్రతండులా తండులీయకా।
వాతారి స్తండులాప్రోక్తా జంతుఘ్నీ మృగగామినీ॥

విడంగా, క్రిమిహా, చైత్రతండులా, తండులీయకా, వాతారి, తండులా, జంతుఘ్నీ, మృగగామిని (చైత్రకీ, గహనా, అమోఘా, కపాలీ, చిత్రతండులా, వరా, మూత్రబీజ, జంతుహంత్రీ, కృమిఘ్న, జంతునాశన, వల్లి, కృమిజిత్, కృమిహంత్రీ, గహ్వరా, మోఘా, జంతుహంత్రీ, కృంగగామిని, జంతునాశన, వల్లి, కృమిఘ్న, జంతుఘ్న, కృమిఘ్నతండుల, చైత్రాలా, తండులాఖ్య, మిని, కృమిహార, భూతఘ్న, కృమిహృత్, జంతుఘ్న, కృమితండుల, కేరల, జంతునాశక, రసాయన, పావన, జంతుహంత్రతండులా, జంతుహారిణీ, కృమిశత్రు, ఘర్షక, కృమికంటక, కేవల, చిత్రబీజ, విడంగ, రక్తతండులా, కృమిరిపు, గర్దభ, కాపాలి, చిత్ర, కృమినాశన, ఘంట, చిత్రబీజ, ఇవి వాయువిడంగముల సంస్కృతనామములు. హిందీ — వాయవిడంగ. కన్నడము— తా, జంతునాశన, ఇవి వాయువిడంగముల సంస్కృతనామములు. అరవము—వాయువిలం. Scientific (Embelia ribes) వాయువిడంగ. వాయువిలంగ.

గుణము భావప్రకాశ.

శ్లో॥ విడంగం కటుతీక్ష్ణోష్ణం రూక్షంవహ్ని కరంలఘు।
శూలాధ్మానో దరశ్లేష్మ కృమివాత విబంధనుత్॥

వాయువిడంగములు కారముగ, తీక్ష్ణముగ, వేడిగ, రూక్షముగ, అగ్నిదీపకముగ, తేలికగ యుండును, మరియు శూలను, కడుపుబ్బరమును, ఉదరమును, కఫమును, కృమిని, వాతమును, మలబద్ధమును హరించును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ విడంగం కటుకంపాకే లఘువాత కఫాపహం।
తిక్తమీ పద్వీపనంహంతి రూక్షోష్ణం కృమినాశనం॥

వాయువిడంగములు కటువిపాకముగ, తేలికగ, వాతహరముగ, కఫవినాశకముగ, కొంచెము చేదుగ, దీపనకరముగ, రూక్షముగ, వేడిగ, కృమిని నాశముచేయునదిగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ విడంగా కటురుష్ణాచ లఘుర్వాత కఫార్తినుత్ ।
అగ్నిమాంద్యా రుచిభ్రాంతి క్రిమిదోష వినాశనీ ॥

వాయువిడంగములు కారముగ, వేడిగ, తేలికగ యుండును. మరియు వాతమును, కఫ మును, అగ్నిమాంద్యమును, అరుచిని, భ్రాంతిని, క్రిమిదోషమును నాశముచేయును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ విడంగం కటుతిక్తోష్ణం రూక్షంవహ్ని కరంలఘు ।
గుల్మాధ్మాన నోదరశ్లేష్మ క్రిమివాత విబంధనుత్ ॥

వాయువిడంగములు కారముగ, చేదుగ, వేడిగ, రూక్షముగ, జఠరదీపనముగ, తేలికగ యుండును. మరియు గుల్మమును, కడుపుబ్బరమును, ఉదరమును, కఫమును, క్రిమిని, వాతమును, మల బద్ధమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ విడంగం కటుకంతిక్త ముష్ణంరుచ్యం లఘుస్మృతం। దీపనంవాత కఫహృ దగ్నిమాంద్యా రుచింజయేత్ ॥ భ్రాంతిక్రిమించ శూలంచ అధ్మాన ముద రంతథా। ప్లీహాజీర్ణా శ్వాసకాసా హృద్రోగం విషదోషకం॥ ఆమం మలావష్టంభంచ మేదం మేహంచ నాశయేత్ ॥

వాయువిడంగములు కారముగ, చేదుగ, వేడిగ, రుచికరముగ, తేలికగ, జఠరదీపనముగ యుండును. మరియు వాతమును, కఫమును, అగ్నిమాంద్యమును, అరుచిని, భ్రాంతిని, క్రిమిని, శూ లమును, కడుపుబ్బరమును, ఉదరమును, ప్లీహమును, అజీర్ణమును, శ్వాసను, దగ్గును, హృద్రోగమును, విష దోషమును, ఆమమును, మలబద్ధమును, మేదోరోగమును, ప్రమేహమును నాశముచేయును.

దాళికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ విడంగస్యో దరశ్లేష్మ క్రిమివాత విబంధనుత్ ॥

వాయువిడంగముల దాళికము ఉదరమును, కఫమును, క్రిమిని, వాతమును, మలబద్ధమును హరించున్ను.

లక్షణము.

వాయువిడంగవృక్షములు పర్వత ప్రదేశములలో భారతదేశమందు విశేషముగా యుత్ప న్నమగును. దీనిఆకులు మందముగా, కొంచ మెరుపురంగుగలిగి, గారఆకువలె యుండును. దీనికి ఎరు పురంగుగల చిన్నని పూలు గుత్తులుగా పెడలును. ఆగుత్తులయందు ఎరుపురంగుగల గుండ్రని కాయలు కాచును. ఆకాయలు పండిన వెనక ఎండించి తీయుదురు. అవి క్రొత్తవనుకు, బజారులలో విక్రయింతురు. అవి గుండ్రగ ధనియములంత పలుచముగ, పూదారంగుగలిగి యుండును. ఇవి సర్వత్రా బజారులలో దొరకును. ఇవి పాతవిదైనను, యుపయోగింపవచ్చును. మాత్ర రెండుమాషములు. వాయువిడంగము లను నీటిచేనూరి పంచదుగింజ ప్రమాణము మాత్రలుచేసి తేనెలోనుంచి చిన్నవాళ్ళకు వకమాత్ర, పెద్దవాళ్ళకు మూడుమాత్రలచొప్పునయిచ్చిన గర్భములోని క్రిములునశించి వాతానులోమము చేయును.

తుంబురుల పేర్లు.

శ్లో॥ తుంబురుః సౌరభః సౌరోస్ఫుటఫలః సుగంధికః।
తీక్ష్ణఫల స్తీక్ష్ణవల్కః స్తీక్ష్ణపత్రో మహామునిః ॥



తుంబురు, సౌరభ, సౌర, స్ఫుటఫల, సుగంధిక, తీక్ష్ణఫల, తీక్ష్ణవల్క, తీక్ష్ణపత్ర, మహా ముని, (వనజ, సానుజ, ద్విజ, సౌరవజ, సుగంధి, తేజస్విని, సౌరజ, అంధ్రక, గంధాలు, స్ఫుటిక ఫల, తుంబుర, ఆద్రిజ, త్రితిర, తుంబరా, తుంబరిక, పర్వతాగ్ర వసిరజ, చీంచరంగ, ఈశ్వేతధమ రుహో దుస్త్రతపల్లవ, ఇవి తుంబురుల సంస్కృతనామములు. హిందీ—తుంబురు. కన్నడము—తుంబురు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ తుంబురు ర్మధురస్తిక్తః కటూష్ణః కఫవాతనుత్ ।
శూలగుల్మోదరాధ్మాన కృమిఘ్నో వహ్నిదీపనః ॥

తుంబురులు మధురముగ, చేదుగ, కారముగ, వేడిగ, జఠరదీపనముగ యుండును. మరి యు కఫమును, వాతమును, శూలను, గుల్మమును, ఉదరమును, కడుపుబ్బరమును, కృమిని హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ తుంబురు ప్రథితంతిక్తం కటుపాకేపి తత్కటు। రూక్షోష్ణం దీపనం తీక్ష్ణం రుచ్యం లఘువిదాహిచ ॥ వాతశ్లేష్మాక్షి కర్ణార్తి శిరోరు గ్గురుతాక్రిమీన్ ।
కుష్ఠశూలా రుచిశ్వాస ప్లీహాకృచ్ఛ్రాణి నాశయేత్ ॥

తుంబురులు చేదుగ, కటువిపాకముగ, కారముగ, రూక్షముగ, వేడిగ, జఠరదీపనముగ, తీక్ష్ణముగ, రుచిదాయకముగ, తేలికగ, దాహకరముగ యుండును. మరియు వాతమును, కఫమును, నే త్రరోగమును, కర్ణరోగమును, శిరశ్శూలరోగమును, శరీరభారమును, క్రిమిని, కుష్ఠును, శూలను, అరుచిని, శ్వాసను, ప్లీహను, మూత్రకృచ్ఛ్రమును నాశముచేయును.

దాళికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ తుంబురో ర్గురుతాశ్వాస ప్లీహాగుల్మ కృమీన్ హరేత్ ॥

తుంబురుల దాళికము శరీరబరువును, శ్వాసను, ప్లీహను, గుల్మమును, కృమిని హరించును.

లక్షణము.

తుంబురువృక్షములు దక్షిణదేశ కొంకణప్రాంతములందు అధికముగా యుత్పన్నమగును. చాలా పెద్దవృక్షములగును. విశేషముగా మండ్లుండును. దీనికాయలు కొత్తిమీరకాయలవలె గుత్తు లుగాయుండును. (మాల్కంగినీ గుత్తులవలె) కొత్తిమ్మీరగుత్తులనుండి తీస్ని బీజములు, మెరుపుగా యుండును. తుంబురుగుత్తులనుండి తీస్ని బీజములు నల్లమిరియములవలె నల్లగాయుండును. అగింజను పగులగొట్టిన పచ్చని పప్పుయుండును. అపప్పులో తైలమువంటి జిగటయుండును. దానిలో పొగరు వాసనకూడా యుండును. మాత్రఒకమాషము. బీజప్రధానము.

యష్టిమధుకము పేర్లు.

శ్లో॥ యష్టీమధు ర్మధుయష్టీ మధువల్లీ మధుస్రవా।
మధుకం మధుకాయష్టీ క్లీతకః మధురారసా ॥

యష్టిమధు, మధుయష్టి, మధువల్లీ, మధుస్రవా, మధుక, మధుకాయష్టి, క్లీతక, మధు రారసా, (యష్టిమధుక, క్లీతక, యష్టి, యష్ట్యాహ్వా, యష్టికా, యష్టిమధుకా, మధుయష్టిక, క్లీ తన, క్లీతనీయక, మధుమ, మధువలీ, మధూలీ, అతిరసా, మధురసామ, శోషాపహా, సౌమ్యా, ఇవి యష్టిమధుక సంస్కృతనామములు. హిందీ—ములహటీ, ముళెటీ. అరవము—అతిమధురం. కన్నడ ము—అతిమధురం, యష్టిమధు. Scientific (Glycyrrliza qlalra)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మధురం యష్టిమధుకం కించిత్తిక్తంచ శీతలం।
చక్షుష్యం పిత్తహృద్వృష్యం శోష తృష్ణా వ్రణాపహం॥

యష్టిమధుకము మధురముగ, కొంచెము చేదుగ, శీతలముగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు పిత్తమును, శోషను, దాహమును, వ్రణమును హరించును. రుచికరమైనది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ యష్టీ హిమా గురుస్స్వాద్వీ చక్షుష్యా బలవర్ణకృత్।
సుస్నిగ్ధా శుక్రలా కేశ్యా స్వర్యా పిత్తానిలాస్రజిత్॥
వ్రణ శోథ విషచ్ఛర్ది తృష్ణా గ్లానిక్షయాపహా॥

యష్టిమధుకము శీతలముగ, గురుతరముగ, మధురముగ, నేత్రములకు హితవుగ, బలదాయకముగ, దేహకాంతిజనకముగ, స్నిగ్ధముగ, శుక్లప్రదముగ, వెంట్రుకలను పెంపొందించునదిగ, స్వరమునకు శుద్ధికరమైనదిగ యుండును. మరియు పిత్తమును, వాతమును, రక్తదోషమును, వ్రణమును, వాపును, విషమును, వాంతిని, దాహమును, శోషను, క్షయను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మధువల్లీ ద్విప్రకారా జలజాచ స్థలోద్భవా। సావృష్యా మధురారుచ్యా
బల్యా గుర్వీచ శీతలా॥ చక్షుష్యా వర్ణదా స్వర్యా స్నిగ్ధా కేశ హితావహా॥
శుక్రలా రక్త పిత్తఘ్న వ్రణశుద్ధి కరీమతా॥ శోథం విషం వాతరక్తం వ్ర
ణం వాంతి తృషాంతథా। గ్లానిం క్షయం రక్తదోషం రక్తపిత్తంచపిత్తకం॥
సద్యోవ్రణం వాతపిత్తం నాశయే దితికీర్తితం।

యష్టిమధుకము నీటిలో పుట్టినది, మెట్టలలో పుట్టినది రెండువిధములు. రెండును ధాతువృద్ధిగ, మధురముగ, రుచికరముగ, బలప్రదముగ, గురుతరముగ, శీతలముగ, నేత్రములకు హితవుగ, దేహకాంతిని కలిగించునదిగ, స్వరమును శుద్ధిపరచునదిగ, స్నిగ్ధముగ, వెంట్రుకలను పెంపొందించునదిగ, శుక్లజనకముగ, రక్తపిత్తహరముగ, వ్రణములను శుద్ధిపరచునదిగ యుండును. మరియు వాపును, విషమును, వాతరక్తమును, వ్రణమును, వాంతిని, దాహమును, గ్లానిని, క్షయను, రక్తదోషమును, రక్తపిత్తమును, పిత్తమును, సద్యోవ్రణమును, వాతపిత్తమును నాశముచేయును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ తస్యారసక్రియా స్వాద్వీ యష్ట్యాః సాతుగుణాధికా॥

రసక్రియచేయను తయారుచేసిన యష్టిమధుకశత్తు మధురముగ, అధికగుణము గలదిగా యుండును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ మధుయష్టిద్రావ్యః కేశకరః పిత్తానిలాస్రజిత్॥

యష్టిమధుకద్రావకము వెంట్రుకలకు హితమైనది, స్వరమును శుద్ధిపరచునది, పిత్తమును, వాతమును, రక్తదోషమును హరించునది.

జలయష్టిద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ జలయష్టిద్రావ్యో విషచ్ఛర్ది తృష్ణా గ్లానిక్షయాపహః॥



జలయష్టిమధుకద్రావకము విషమును, వాంతిని, దాహమును, శోషను, క్షయను హరించును.

లక్షణము.

యష్టిమధుకము కూపజాతిచెట్టు ఇది హిమాలయము, చీనాదేశము, పర్షియాదేశములందు విశేషముగా దొరకును. దీనిఆకులు చిన్నవిగా, గుండ్రముగాయుండును. దీనిపూలు ఊదారంగుగాయుండును. దీనికాయలు పలచగా చిన్నవిగాను యుండును. మూలవేరు మాత్రము మూలప్రధానమైనది.

కంపిల్లకవృక్షము.

శ్లో॥ కంపిల్లః కర్కశశ్చంద్రో రక్తాంగో లఘుపత్రకః।
లోహితాంగః రక్తఫల రేచన రక్తచూర్ణకః॥

కంపిల్ల, కర్కశ, చంద్ర, రక్తాంగా, లఘుపత్రక, లోహితాంగ, రక్తఫల, రేచన, రక్తచూర్ణక, (రోచన, కాంపిల్లక, కాంపిల, కంపిల్య, కాంపిల్య, కపిల్లకా, రేచనా, ... కంపిల్లక, ... బహుపుష్ప, బహుఫల ఇవి కంపిల్లవృక్ష సంస్కృతనామములు. హిందీ-కమీలా, ... కన్నడము—కంపిల్లకం. Scieutific (Rottlera Tinctovia)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కంపిల్లకో విరేచీస్యాత్ కటూష్ణో వ్రణనాశనః।
కఫ కాసార్తి హారీచ జంతుకృమి హరో లఘుః॥

కంపిల్లకము విరేచనకారిగ, కారముగ, వేడిగ, తేలికగ యుండును. మరియు వ్రణమును, కఫమును, దగ్గును, జంతువులను, కృమిని హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కంపిల్లః కఫ పిత్తాస్ర కృమి గుల్మోదరవ్రణాన్।
హంతి రేచీ కటూష్ణశ్చ మేహానాహ విషాశ్మనుత్॥

కంపిల్లకము విరేచనకారిగ, కారముగ, వేడిగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును, కృమిని, గుల్మమును, ఉదరమును, వ్రణమును, ప్రమేహమును, కడుపుబ్బరమును, విషమును, శిలామేహమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కంపిల్లకః సరశ్చాగ్ని దీపకః కటుకః స్మృతః। వ్రణస్య రోపణశ్చోష్ణో
లఘుర్భేదీ కఫాపహః॥ వ్రణ గుల్మోదరాధ్మాన కాస పిత్తప్రమేహహా। అ
నాహాంచ విషంచైవ మూత్రాశ్మరి రుజాపహః॥ కృమించ రక్తదోషంచ నా
శయే దితికీర్తితః। తచ్ఛాకం శీతలం తిక్తం వాతలం గ్రాహిదీపనం॥

కంపిల్లకము తీవ్రప్రకారిగ, జఠరదీపనముగ, కారముగ, వ్రణరోపణముగ, వేడిగ, తేలికగ, విరేచనకారిగ యుండును. మరియు వ్రణమును, గుల్మమును, ఉదరమును, కడుపుబ్బరమును, దగ్గును, పిత్తమును, ప్రమేహమును, ఆనాహమును, విషమును, మూత్రాఘాతమును, శిలామేహమును, కృమిని, రక్తదోషమును నాశముచేయును.

కంపిల్లకచెట్టు ఆకుకూర శీతలముగ, చేదుగ, వాతజనకముగ, మలబద్ధముగ, జఠరదీపనముగ యుండును.

దాళీవకగుణముభావప్రకాశ.

శ్లో॥ కంపిల్లస్య విరేకీస్యాన్మోహానస్యావికారనుత్ ॥

కంపిల్లకదాళీవకము విరేచనకారిగ, లింగదోషములను హరించునదిగ యుండును.

లక్షణము.

కంపిల్లకవృక్షములు కాఠామండలు, తిరువాన్కూరు, మహీసూరు, బొంబాయి, అస్సాం మరియు భరతఖండమందలి యుత్తరపర్వత ప్రదేశములలో యుత్పన్నములగుచున్నవి. దీనిఆకులు మేడి ఆకులవలె యుండును. దీనికాయలు చిన్న రేగుకాయలవలె నుండును. ఆకాయలపైన యెర్రనిరజము యుండును. ఆకాయలను బట్టలలో వేసిరాస్సి ఆరజము దులుపుచెదురు. ఆరజమునే కంపిల్లమనియెదరు. ... వినిహింబీలో కబీలాయని బజారులలో విక్రయింతురు. కొందరు వాయువిడంగబీజములపై మెరుపు కంపిల్లముగా అమ్మింతురు. వైకాయవలెనే వాయువిడంగబీజములను బట్టలలోవేసి రాళ్ళతో రాస్సి రజము కనుపడునట్లు, ఆరజమే కంపిల్లకమని కొందరిమతము. అరణ్యములలో వృక్షముల శాఖలపై చెట్లబెరడులు బయలు వెడలును. అటుపురజము కంపిల్లమని కొందరిమతము. మాత్ర ఆమరకులు. మొదట చెప్పిన కంపిల్లకాయలరజముగానే యెంచవలయును. ఈకంపిల్లము రాజనిఘంట్వాదులలో ... గ్రంథములలో చెప్పబడియున్నది. గాని ఖనిజముకాదు. ఎందుకల్లననగా భావప్రకాశయందు పండ్లు ... ము పుల్లితిపరాగములలోను క్రమశృతగణములలో వృక్షగణములలోను చెప్పియుండుటచే ఖనిజముకాదు.

కటుకరోహిణిపేర్లు.

శ్లో॥ కటురోహిణీ చక్రాంగీ కటుకా శకులాదనీ।
కాండేరుహా అరిష్టాచ తిక్తాచ తిక్తరోహిణీ॥

కటురోహిణీ, చక్రాంగీ, కటుకా, శకులాదనీ, కాండేరుహా, అరిష్టా, తిక్తా, తిక్తరోహిణీ, (కట్వీ, కృష్ణభేదా, కటుంభరా, అశోకా, మత్స్య, శకలా, మత్స్యపిత్తా, కాండరుహా, రోహిణీ, తిక్తరోహిణికా, జననీ, శకులాదనీ, శతపర్వా, ద్విజాంగీ, ముక్తేదినీ, అశోకరోహిణీ, కృష్ణా, కృష్ణభేదీ, మహౌషధి, అంజనీ, కటు, కేదారకటుకా, వాతఘ్నీ, బ్రాహ్మణాంగీ, మత్స్యవినాశా, అమోఘా, పాచనీ, సింహీ, బహులా, జనీ, విపార్శ్వంగీ, భదా), వాంతిదా, కటంభరా, అతితిక్తా ఇవి కటుకరోహిణి సంస్కృతనామములు. హిందీ—కటకీ. కన్నడము—కేదారకటకీ. అరవము—కటుకరోహిణి. Scientific (Picrorhiza Kurrooa)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కటుకాతి కటుస్తిక్తా శీతపిత్తాస్ర దోషజిత్।
బలాసరోచక శ్వాస జ్వర హృద్దేహదీపనీ॥

కటుకరోహిణి అతికటువుగ, అతిచేదుగ, విరేచనకారిగ యుండును. మరియు శీతపిత్తమును, రక్తదోషమును, కఫమును, అరుచిని, శ్వాసను, జ్వరమును హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ కట్వీతు కటుకా పాకే తిక్తా రూక్షా హిమాలఘుః।
భేదనీ దీపనీ హృద్యా కఫ పిత్త జ్వరాపహా॥
ప్రమేహ శ్వాస కాసాస్ర దాహ కుష్ఠ కృమిప్రణుత్॥



కటుకరోహిణి. కటువిపాకముగ, చేదుగ, రూక్షముగ, శీతలముగ, తేలికగ, విరేచనకారిగ జఠరదీపనముగ, మనఃప్రియముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, జ్వరమును, ప్రమేహమును, శ్వాసను, దగ్గును, రక్తదోషమును, తాపమును, కుష్ఠును, కృమిని హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కటుకీ శీతలా తిక్తా కటూష్ణాగ్ని ప్రదీపనీ। భేదకాచ సరా రూక్షా లఘ్వీ ప్రమేహ రక్తరుజాపహా॥ శీత పిత్త శ్వాస కఫ దాహ రుచిజ్వరాంజయేత్। ప్రమేహ కుష్ఠ విషమజ్వర కాస క్షయాపహా॥ కామలా విష హృద్రోగనాశినీతిప్రకాశితా॥

కటుకరోహిణి శీతలముగ, చేదుగ, కారముగ, జఠరదీపనముగ, విరేచనకారిగ, శీఘ్రకారిగ, రూక్షముగ, తేలికగ యుండును. మరియు రక్తదోషమును, శీతపిత్తమును, శ్వాసను, కఫమును, తాపమును, అరుచిని, జ్వరమును, ప్రమేహమును, కుష్ఠును, విషమజ్వరమును, దగ్గును, క్షయను, కామెర్లను, విషమును, హృద్రోగమును నాశముచేయును.

శుద్ధి.

శ్లో॥ కటుకీ ముక్తదుగ్ధేన ప్రక్షాల్య గ్రాహయేదపి॥

కటుకరోహిణిని వేడిపాలలోకడిగి, ఔషధముల యందుపయోగింపవలెను.

లక్షణము.

కటుకరోహిణివృక్షము హిమాలయ ప్రాంత పర్వతముల యందుత్పన్నమగుచున్నది. దీనిఆకులు ఆముదపుఆకులవలె యుండును. పూలు నల్లగా గుత్తులుగా యుండును. దీనికి దుంపవంటి వేరు పెద్దదిగాయుండును. ఇది నలుపు, పచ్చ, రెండుభేదములుగలది. పసిమి కటుకరోహిణి నేత్రవ్యాధులను కుదుర్చును. ప్రయోగమందు దీనివేరు నుపయోగింతురు, మాత్ర అయిదురకలు మొదలు రెండూమాసములవరకు.

నల్లఈశ్వరి పేర్లు.

శ్లో॥ నాకులీ నాగగంధాచ సుగంధా రక్తపత్రికా।
ఈశ్వరీ వ్యాలగంధాచ సరసా సర్పగంధికా॥

నాకులీ, నాగగంధా, సుగంధా, రక్తపత్రికా, ఈశ్వరీ, వ్యాలగంధా, సురసా, సర్పగంధికా, (సర్పాదనీ, అహిభుక్, నకులేష్టా, భుజంగాక్షీ, సర్పాంగీ, విషనాశనీ, సర్పగంధా, ఇవి నల్లఈశ్వరిచెట్టు సంస్కృతనామములు హిందీ — నాకులీ, నాయి. కన్నడము — విషమంగరి. అరవము — శరైనుకరి. Scientific (Rauwolfia serpentina)

తెల్ల ఈశ్వరిపేర్లు.

శ్లో॥ అన్యామహా సుగంధాచ మహా గంధనాకులీ।
నకులాఢ్యా ఫణిహంత్రీ సర్పాక్షీ విషమర్దినీ॥

మహాసుగంధా, సువహా, గంధనాకులీ, నకులాఢ్యా, ఫణిహంత్రీ, సర్పాక్షీ, విషమర్దినీ, (అహిభుక్, విషమర్దనికా, అహిమర్దనీ, మహాహిగంధా, అహిలతా, ఇవి తెల్లఈశ్వరిచెట్టు సంస్కృతనామములు. హిందీ—గంధనాకులి. హరకాయిచంద, కన్నడము—విషమంగరి. అరవము—శరైనుకరి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ నాకులీయుగలం తిక్తం కటూష్ణంచ త్రిదోషజిత్ ।
అనేక విషవిధ్వంసి కించుచ్ఛ్రేష్ఠం ద్వితీయకం ॥

వల్లిఈశ్వరి, తెల్లఈశ్వరి రెండును, చేదుగ, కారముగ యుండును. మరియు త్రిదోషములను, అనేక విషములను హరించును. తెల్లఈశ్వరి కించిద్గుణాధిక మైనది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ నాకులీ తువరాతిక్తా కటుకోష్ణా వినాశయేత్ ।
భోగిలూతా వృశ్చికాఖు విషజ్వర కృమివ్రణాన్ ॥

ఈశ్వరి వగరుగ, చేదుగ, కారముగ, వేడిగ యుండును. మరియు పామువిషమును, సాలెపురుగువిషమును, తేలువిషమును, యెలుకవిషమును, జ్వరమును, కృములని, వ్రణమును హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ నాగభిన్నా ద్రవాభోగీ లూతాద్యాఖు విశారహృత్ ॥

ఈశ్వరిద్రావకము సర్పవిషమును, సాలెపురుగు విషమును, యెలుకవిషమును, మొదలగు విషములను హరించును.

వివరణము.

వల్లిఈశ్వరి, తెల్లఈశ్వరి రెండును, తీగజాతివి, లతలాగ కనబడును. వీనిఆకులు లోలుగ ఆకుల ఆకారముగా గోలగా కొన్ని, తమలపాకులవలె కొన్ని, కొనగలిగి తమలపాకువంటి వాసన, కారపురుచి గలిగియుండును. వీనికాయలు కొంచము గోలగా, రెక్కలుగలిగి గుండ్రముగా యుండును. వల్లిఈశ్వరి కొమ్మలు, ఆకులు, కాడలు పచ్చగాయుండును. తెల్లఈశ్వరి ఆకుల ఈనెలు, కాడలు, మొదలుగునవన్నియు తెలుపుగాయుండును. వల్లిఈశ్వరి వేరుకన్న అధికము వాసనగా యుండును. వీని వేరులను సర్పవిషమున కుపయోగింతురు. సర్వత్రా యుండును. గాని, తెల్లఈశ్వరి మాత్రము అరుదుగాయుండును.

నాగఈశ్వరి పేర్లు.

శ్లో॥ విజ్ఞేయా నాగదమనీ బలా మోటా విషాపహా ।
నాగపుష్పీ నాగపత్రా మహాయోగేశ్వరీతిచా ॥

నాగదమని, బలామోటా, విషాపహా, నాగపుష్పీ, నాగపత్రా, మహాయోగేశ్వరి, (జంబూ, జాంబవతీ, వృక్షా—, జాంబలీ, మఘ్నీ, దుర్ధర్షా, దుఃసహా, వృత్తా, వృత్తపుష్పా, మదఘ్నీ, విషమర్దినీ, విఫలా, వనమమారీ, విషారీ, శ్రీకంఠా, కంఠకాలినీ, నాగాహ్వా, దమనీ, నాగగంధా, భుజగపత్నినీ, ఇవి నాగఈశ్వరి సంస్కృతనామములు. హిందీ—నాగదానా. కన్నడము—నాగదమని. ల్యాటిన్—ఆర్టిమిసియావల్గరిస్. Arhimisia Vnlgaris,

గుణము భావప్రకాశ.

శ్లో॥ బలా మోటా కటుస్తిక్తా లఘుః పిత్తకఫాపహా । మూత్రకృచ్ఛ్ర వ్రణాన్నాశో న్నాశయేజ్జాలగర్దభం ॥ సర్వగ్రహ ప్రశమనీ నిఃశేష విషనాశినీ । జయంసర్వత్ర కురుతే ధనదాసుమతిప్రదా ॥



నాగఈశ్వరి కారముగ, చేదుగ, వేడిగ యుండును. మరియు పిత్తమును, కఫమును మూత్రకృచ్ఛ్రము, వ్రణమును, రక్షోఘ్నము, జాలగర్దభరోగమును, సమస్తగ్రహపీడలను, సమస్త విషదోషములను వశీకరణ చేయును. సమస్త విషయములయందును జయమును పొందును. యోగ్యమగు బుద్ధిని కలిగించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ప్రోక్తానాగ దమన్యుష్ణా తిక్తాలఘ్వీ రుచిప్రదా । కోష్ఠశుద్ధి కరీతిక్తా కటుకా యోనిదోషజిత్ ॥ లూతాంసర్వ విషంవాతం కఫంవాంతి కృమివ్రణం । మూత్రకృచ్ఛ్రం చోదరంచ జాలగర్దభకంతథా ॥ త్రిదోషంచ ప్రమేహంచ కాసం కంఠరుజంతథా । శూలంగుల్మం రక్తదోషం జ్వరంసర్వ విషాణిచ ॥ అధ్మానం గ్రహపీడంచ నాశయే దితికీర్తితా ॥

నాగఈశ్వరి వడిగ, చేదుగ, తేలికగ, రుచిప్రదముగ, కోష్ఠమును శుద్ధిచేయునదిగ, తీక్ష్ణముగ, కారముగ యుండును. మరియు యోనిదోషమును, సాలెపురుగువిషమును, సమస్త విషదోషములను, వాతమును, కఫమును, వాంతిని, కృముని, వ్రణమును, మూత్రకృచ్ఛ్రము, ఉదరవ్యాధిని, జాలగర్దభదోషమును, త్రిదోషములను, ప్రమేహమును, దగ్గును, కంఠరోగమును, శూలను, గుల్మమును, రక్తదోషమును, జ్వరమును, సమస్త విషదోషములను, కడుపుబ్బరమును, గ్రహపీడను నాశముచేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ జ్ఞేయాజంబూ త్రిదోషఘ్నీ తిక్తోష్ణా కటుతిక్తకా ।
ఉదరాధ్మాన దోషఘ్నీ కోష్ఠశోధనకారిణీ ॥

నాగఈశ్వరి త్రిదోషహరముగ, తీక్ష్ణముగ, వేడిగ, కారముగ, చేదుగ యుండును. మరియు ఉదరవ్యాధిని, కడుపుబ్బరమును హరింపజేయును. కోష్ఠమును శుద్ధిపరచును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ నాగపుష్పార్కః సర్వవిష సర్వగ్రహ నివారణః ॥

నాగఈశ్వరి ద్రావకము సమస్త విషదోషములను, సమస్తగ్రహపీడలను నివారణచేయును.

వివరణము.

నాగఈశ్వరి తీగజాతిది, దీనిఆకులు ఈశ్వరి ఆకులవలెనే యుండి, పూవులు గుత్తిగా యుండి, వికసించినపుష్పము పాముపడగవలె పూరేకలుండును. పూగుత్తియందే పూవులు పండిరాలి బీజములేర్పడును. ఇది పామువిషమును హరించుట ప్రశస్తమైనది. ఇది ధన్వంతరిలారణ్యములలో విశేషముగాగలదు. మాత్ర యెనిమిదిరతులు.

అంబష్ఠచెట్టు పేర్లు.

శ్లో॥ అంబష్ఠాం పాఠికాంబాలా శతాంబాం బష్ఠికాంబికా ।
అంబాచ మాచికాచైవ వృకవల్కా మయూరికా ॥

అంబష్ఠా, అంబాలికా, అంబాలా, శతాంబా, అంబష్ఠికా, అంబికా, అంబా, మాచికా, వృకవల్కా, మయూరికా, (గంధపత్రి), చిత్రపుష్పి, శ్రేయసీ, ముఖవాచికా, చిత్రపత్రి, భూరిమల్లి, బష్ఠికా, మయూరవిదలా, శిఖి, సహస్రా, పాలమూలికా, బాలికా, బాలా, భిన్నపత్రి, భూరి

మల్లీ, వరతిక్తా, మాచీముఖీ, కంఠముఖ్య ఇవి అంబష్ఠచెట్టు సంస్కృతనామములు. హిందీ—మాఠాయా. కన్నడము—భరోపా.

గుణము భావప్రకాశ.

శ్లో॥ మాచికా మ్లారసేపాకే కషాయా శీతలాలఘుః।
పక్వాతిసార పిత్తాస్ర కఫ కంఠామయాపహా॥

అంబష్ఠచెట్టు ఫలుపురసముగ, పక్వమందు పులుపుగ, వగరుగ, శీతలముగ, తేలికగ యుండును, మరియు పక్వాతిసారమును, పిత్తమును, రక్తదోషమును, కఫమును, కంఠరోగములను హరించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ అంబష్ఠాసా కషాయామ్లా కఫ కంఠరుజాపహా।
వాతామయ బలాసఘ్నీ రుచి కృద్దీపనీపరా॥

అంబష్ఠచెట్టు వగరుగ, పులుపుగ యుండును. మరియు కఫసంబంధ కంఠరోగములను, వాతవ్యాధిని, కఫమును హరించును. రుచినికలిగించును, జఠరదీపనము చేయును.

దాళికగుణములర్కప్రకాశ.

శ్లో॥ మాచికాజస్తు పిత్తాస్ర పక్వాతి సార హాలఘు॥

అంబష్ఠచెట్టుదాళికము పిత్తమును, రుధిరవికారమును, పక్వాతిసారమును హరించును. తేలికగాయుండును.

కర్కాటకశృంగిపేర్లు.

శ్లో॥ కర్కటశృంగికా శృంగీ శిఖరీ వనమూర్ధజా।
కర్కటాఖ్యాచ చక్రాంగీ కర్కటీ కాసనాశినీ॥

కర్కటశృంగికా, శృంగీ, శిఖరీ, వనమూర్ధజా, కర్కటాఖ్యా, చక్రాంగీ, కర్కటీ, కాసనాశినీ, (కర్కటశృంగి, నదీర, విషాణికా, అజశృంగీ, వక్రా, కర్కటా, కాసవినాశినీ, కులింగీ, మహాఘోషా, వనమూర్ధజా, కలీరశృంగీ, ఘోషా, చక్రా, కానిరా, విషాణికా, చంద్రాస్పంద, నతాంగా, కలీరవిషాణికా, నతాంగీ, వక్రా, మేషశృంగీ, కులీరశృంగి ఇవి కర్కటశృంగి సంస్కృతనామములు. హిందీ—కాకడాశింగీ. కన్నడము—కర్కాటకశృంగి. అరవము—కడుక్కాయ్పూవు.
Scientific (Rhus succedanea)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ తిక్తా కర్కటశృంగీతు గురురుష్ణానిలాపహా।
హిక్కాతిసార కాసఘ్నీ శ్వాస పిత్తాస్రనాశినీ॥

కర్కాటకశృంగి చేదుగ, గురుకరముగ, వేడిగయుండును, మరియు వాతమును, ఎక్కిళ్ళను, అతిసారమును, దగ్గును, శ్వాసను, పిత్తమును, రక్తదోషమును నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కర్కటశృంగికా తిక్తాచోష్ణాచ తువరాగురుః॥ వాత హిక్కాతిసారఘ్నీ బాలానాంచ హితావహా। కాసం శ్వాసం రక్తదోషం పిత్తం జ్వార్తీకక్షం తృ



యం। వాంతి హిధ్మాం చోర్ధ్వవాతం క్రిమి తృష్ణా కఫ జ్వరాన్॥ అరుచిం నాశయత్యేవ ఋషిభిః పరికీర్తితా॥

కర్కాటకశృంగి చేదుగ, వేడిగ, వగరుగ, గురుకరముగ, బాలురకు హితకరముగ యుండును. మరియు వాతమును, ఎక్కిళ్ళను, అతిసారమును, దగ్గును, శ్వాసను, రక్తదోషమును, పిత్తమును, జ్వరమును, కఫమును, క్షయమును, వాంతిని, హిక్కను, ఊర్ధ్వవాతమును, క్రిమిని, దాహమును, రుచిక్షయము, అరుచిని నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ శృంగీ కషాయాతిక్తోష్ణా కఫ వాత క్షయ జ్వరాన్।
శ్వాసోర్ధ్వ వాతతృట్కాస హిక్కారుచి వమీర్హరేత్॥

కర్కాటకశృంగి వగరుగ, చేదుగ, వేడిగ యుండును. మరియు కఫమును, వాతమును, క్షయము, జ్వరమును, శ్వాసము, ఊర్ధ్వవాతమును, దాహమును, దగ్గును, ఎక్కిళ్ళను, అరుచిని, వాంతిని హరించును.

దాళికగుణములర్కప్రకాశ.

శ్లో॥ శృంగీ హంత్యూర్ధ్వవాత హిక్కా తృష్ణా క్షయజ్వరాన్॥

కర్కాటకశృంగి దాళికము ఊర్ధ్వవాతమును, ఎక్కిళ్ళను, దాహమును, క్షయమును, జ్వరమును, హరించును.

లక్షణము.

కర్కాటకశృంగి వృక్షము చాలా పెద్దదిగాయుండును. దీనిఆకారము, గారచెట్టువలె యుండును. దీనికాయ లోపలినుండి పగిలియుండును. ఆకాయపేరున కర్కాటకశృంగి యనెదరు.

గంటుభారంగిపేర్లు.

శ్లో॥ భారంగీ భృంగజా ఫంజీ భార్గీ బ్రాహ్మణయష్టికా।
ముఖభూతా బ్రహ్మయష్టీ భారంగాం గారవల్లరీ॥

భారంగి, భృంగజా, ఫంజీ, భార్గీ, బ్రాహ్మణయష్టికా, ముఖభూతా, బ్రహ్మయష్టి, భారంగా, అంగారవల్లకీ, (భృగుభవా, పద్మా, బ్రాహ్మణీ, దూర్వా, ఖరశాక, ఫంజికా, బర్బర, భాశేయశాక, వర్ధక, బ్రహ్మసుష్టిక, శాకవాలేయ, అంగారవల్లీ, వాలేయ, బ్రాహ్మికా, గర్దభశాకీ, బ్రాహ్మీ, వాతారి, బ్రాహ్మణయష్టి, కాసజిత్, భ్రమరేష్టా, శక్రమాతా, భృగుభవా, ఖరశాక, కాసఘ్నీ, భృగుజా, భార్గవీ, హాలింగవల్లీ, బ్రహ్మగర్భా, శుక్లమాతా, గంధర్వపర్ణీ, స్వరశాక, శుక్రమాతా ఇవి గంటుభారంగి సంస్కృతనామములు. హిందీ—భారంగీ. కన్నడము—కిముడ్లేటు. అరవము—సిరుతేక్కు. Scientific (Clerodendron Sriponanthus)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ భార్గీతు కటుతిక్తోష్ణా కాస శ్వాస వినాశనీ।
శోఫ వ్రణ క్రిమిఘ్నీచ దాహ జ్వరనివారిణీ॥

గంటుభారంగి కారముగ, చేదుగ, వేడిగ యుండును. మరియు దగ్గును, శ్వాసను, వాపును, వ్రణమును, క్రిమిని, తాపమును, తాపమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ భార్గీ రూక్షా కటుస్తిక్తా రుచ్యోష్ణా పాచనీ లఘుః।
దీపనీ తువరా గుల్మ రక్త నుత్ నాశయేద్ధ్రువం॥
శోథ కాస కఫశ్వాస పీనసజ్వర మారుతాన్॥

గంటుభారంగి రూక్షముగ, కారముగ, చేదుగ, రుచికరముగ, వేడిగ, జీర్ణకారిగ, తేలికగ, జఠరదీపనముగ, వగరుగ యుండును. మరియు గుల్మమును, రక్తదోషమును, వాపును, దగ్గును, కఫమును, శ్వాసము, పీనసను, జ్వరమును, వాతమును నాశము చేయును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ భార్గీ స్యాత్తిక్తా రసే తిక్తా ఉష్ణ కాస కఫాపహా।
గుల్మ జ్వరా స్రకృ శ్వాసఘ్నీ యక్ష్మాణాం హంతి పీనసం॥

గంటుభారంగి చేదురసముగ, వేడిగ యుండును. మరియు దగ్గును, కఫమును, గుల్మమును, జ్వరమును, రక్తవికారమును, వాతమును, క్షయను, పీనసను హరించును.

పత్రగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పత్రమస్యాజ్వరం దాహం హిక్కాం దోషత్రయం హరేత్॥

గంటుభారంగి ఆకుకూర జ్వరమును, తాపమును, ఎక్కిళ్ళను, త్రిదోషములను హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ భార్గ్యా హరేత్కఫ శ్వాస పీనస జ్వరమారుతాన్॥

గంటుభారంగిద్రావకము కఫమును, శ్వాసను, పీనసను, జ్వరమును, వాతమును హరించును.

లక్షణము.

గంటుభారంగిచెట్లు చాలాపెద్దవిగా అరణ్యములయందు పుట్టుచున్నవగును. దీనిఆకులు పొడవుగా యిప్పఆకులవలె యుండును. దీనిపూలు తెలుపు, యెరుపుతో కూడిన రంగుతో గుంప్రముగా యుండును. దీనివేరును ఉపయోగింతురు. మాత్ర ఒకటిన్నర మాషము. దీనిఆకుకూరనుపయోగింతురు. వేరును అంగడులయందు విక్రయింతురు.

మంజిష్టముపేర్లు.

శ్లో॥ మంజిష్ఠా రోహిణీ గౌరీ మంజూషా రక్తయష్టికా।
చిత్రలతా చ చిత్రాంగీ రక్తా యోజనవల్లికా॥

మంజిష్ఠా, రోహిణీ, గౌరీ, మంజూషా, రక్తయష్టికా, చిత్రలతా, చిత్రాంగీ, రక్తా, యోజనవల్లికా, (కాలమేషికా, హరిణీ, సమంగా, వికసా, పద్మా, భండీ, చిత్రా, జననీ, మండూకపర్ణీ, విజయా, క్షేత్రిణీ, రాగాఢ్యా, భండీరీ, కాలభండికా, అరుణా, జ్వరహంత్రీ, ఛత్రా, నాగకుమారికా, భాండీరలతికా, రాగాంగీ, వస్త్రభూషణా, జింగీ, యోజనపర్ణీ, మంజూకా, కాండీరా, వస్త్రరంజనీ, రక్తాంగీ, యోజనపర్ణికా, లతాష్టి, హేమపుష్పీ, తామ్రికా, కాండీరి, భండీల, భండికా, భండీతకీ, రసాయనీ, గండీరి, తామ్రమూలీ, లోహితలతా, తామ్రవల్లీ, ఛత్రికా, క్షత్రిణీ, చంద్రహాసా, సమత్విషా, కాకోలా, వికలతా ఇవి మంజిష్ఠ సంస్కృతనామములు. హిందీ—మంజీఠా. కన్నడము—మంజిష్ఠా. అరవము—మంజిట్టి. Scientific (Rubia cordifoeia)



గుణము రాజనిఘంటు.

శ్లో॥ మంజిష్ఠా మధురా స్వాదే కషాయోష్ణా గురుస్తథా।
వ్రణ మేహ జ్వర శ్లేష్మ విషనేత్రామయాపహా॥

మంజిష్టము మధురముగ, స్వాదుగ, వగరుగ, వేడిగ, గురుకరముగయుండును. మరియు వ్రణమును, ప్రమేహమును, జ్వరమును, కఫమును, విషమును, నేత్రరోగములను హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ మంజిష్ఠా మధురా తిక్తా కషాయా స్వరవర్ణకృత్।
గురురుష్ణా విషశ్లేష్మ శోథయోన్యక్షి కర్ణరుక్॥
రక్తాతిసార కుష్ఠాస్ర వీసర్ప వ్రణ మేహనుత్॥

మంజిష్టము మధురముగ, చేదుగ, వగరుగ, స్వరమును శుద్ధిపరచునదిగ, దేహకాంతిజనకముగ, గురుకరముగ, వేడిగయుండును. మరియు విషమును, కఫమును, వాపును, యోనిరోగములను, నేత్రరోగములను, కర్ణరోగములను, రక్తాతిసారమును, కుష్ఠము, రక్తదోషమును, విసర్పమును, వ్రణమును, ప్రమేహమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మంజిష్ఠా తువరా చోష్ణా వర్ణ్యా స్వర్యా గురుస్సృతా। తిక్తాలఘ్వీ చ మధురా వ్రణ మేహ కఫాపహా॥ విషం నేత్రరుజం శోథ యోనిదోషం జ్వరం తథా। శూలం కర్ణరుజంచైవ కుష్ఠం చార్శః క్రిమింజయేత్॥ రక్తాతిసార వీసర్పనాశినీచ ప్రకీర్తితా॥

మంజిష్టము వగరుగ, వేడిగ, దేహకాంతిజనకముగ, స్వరమునకుహితకరముగ, గురుకరముగ, చేదుగ, తేలికగ, మధురముగ యుండును. మరియు వ్రణమును, ప్రమేహమును, కఫమును, విషమును, నేత్రరోగమును, వంజును, యోనిదోషమును, జ్వరమును, శూలను, కర్ణరోగమును, కుష్ఠము, మొలలను, క్రిమిని, రక్తాతిసారమును, విసర్పమును నాశము చేయును.

ఆకుగుణము నిఘంటురత్నాకరము.

శాకం స్యాన్మధురాలఘ్వీ స్నిగ్ధా దీప్తికరీ మతా।
వాత పిత్త హరీ చోక్తా ఋషిభిః సత్యవాదిభిః॥

మంజిష్టము ఆకుకూర మధురముగ, తేలికగ, జఠరదీపనముగ, వాతమును, పిత్తమును హరించునదిగ యుండును.

ఫలగుణము రాజనిఘంటు.

శ్లో॥ ఫలయకృద్దోషహరం మూలం చర్మవిషాశాహరం తిలకాలకఘ్నంచ॥

మంజిష్ఠఫలము యకృద్దోషమును హరించును. వేరు, చర్మదోషమును, మొటిమలను హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ మంజిష్ఠార్కో విష శ్లేష్మ రక్తాతిసార కుష్ఠహా॥

మంజిష్టద్రావకము విషమును, కఫమును, రక్తాతిసారమును, కుష్ఠము హరించును.

లక్షణము.

మంజిష్ఠము తెలుగుతీగె. దీనికిగ చాలాపొడవుగా వ్యాపించును దీని ఆకులు పొడవుగ కర్ర రంగుగా యుండును. దీని పుష్పవృత్తి చేపలు, కాయలు, గ్రీష్మదేశములయందు చేలలో పయిరు చేయుదురు. దీనివేరు ఎఱుపు రంగుగాయుండును. ప్రయోగమందు వేరును ఉపయోగింతురు. మాత్ర ఒకమాషము. దీనివేరును ఔషధములకేగాక, రంగులకుకూడా యుపయోగింతురు.

బావంచాలపేర్లు.

శ్లో॥ బాకుచీ సోమరాజీచ సోమవల్లీ సువల్లికా।
కుష్ఠ హంత్రీచ కాంభోజీ ప్రతిగంధాచ వల్గుజా॥

బాకుచీ, సోమరాజీ, సోమవల్లీ, సువల్లికా, కుష్ఠహంత్రీ, కాంభోజీ, ప్రతిగంధా, వల్గుజా, (చంద్రలేఖా, చంద్రీ), సుప్రభా, శీతా, శీతావలీ, చంద్రప్రభా, రాజీ, శాల్మలీ, ఇందరీ, కుష్ఠనాశవహా, కాంతిదా, అవల్గుజా, చంద్రాగ్నిభా, ప్రభాయుక్తా, సుపర్ణికా, శశిలేఖా, కృష్ణఫల, సోమా, పూతిఫలీ, కాలమేషీ, కుష్ఠఘ్నీ, వేజని, సువల్లి, కృష్ణా, పూతిఫల, బాకుజీ, సోమరాజికా, ఏణ్వకీ, కాలోజ్ఞా, కృమిఘ్నీ, పూతిగంధా, త్వగ్దోషాపహా కాంతిదా, కండూఘ్నీ, అశితత్వచా, కృష్ణఫలా ఇవి బావంచాల సంస్కృతనామములు. హింది—బావచీ, బావచీకదానా. కన్నడము—బావుచిగ. అరవము—కార్పోగ. Scientific Vernonia anthelmintica)

గుణము భావప్రకాశ.

శ్లో॥ బాకుచీ మధురాతిక్తా కటుపాకా రసాయనీ। విష్టంభ హృద్ధిమాచ్యా సరా
శ్లేష్మాస్ర పిత్తనుత్॥ రూక్షా హృద్యా శ్వాస కుష్ఠ మేహజ్వర కృమిప్ర
ణుత్। తత్ఫలం పిత్తలంకుష్ఠ కఫా నిలహరం కటు। కేశ్యం త్వచ్యం వమి
శ్వాసకాస శోథామపాండునుత్॥

బావంచాలచెట్లు మధురముగ, చేదుగ, కటుపక్వముగ, రసాయనముగ, మలబద్ధహరముగ, శీతలముగ, రుచికరముగ, శ్రమకారిగ, కఫహరముగ, రక్తదోషనివారకముగ, పిత్తనాశకముగ, రూక్షముగ, హృదప్రియముగ యుండును. మరియు శ్వాసము, కుష్ఠము, ప్రమేహము, జ్వరము, కృమిని హరించును.

బావంచకాయ పిత్తకరముగ, కుష్ఠము, కఫము, వాతము, హరించునదిగ, కారముగ, వెంట్రుకలకుహితవుగ, చర్మదోషనాశకముగ యుండును. మరియు వాంతిని, శ్వాసము, దగ్గు, వాపును, ఆమము, పాండురోగము నివారణ చేయును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ బాకుచీ కటురుష్ణా క్రిమి కుష్ఠ కఫాపహా।
త్వగ్దోష విష కండూర్తిజ్వరఘ్నా ప్రశమనీచసా॥

బావంచాలు కారముగ, చేదుగ, వేడిగ యుండును. మరియు క్రిమిని, కుష్ఠము, కఫము, చర్మదోషము, విషము, దురదను, జ్వరము శమింపజేయును.



మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ బాకుచీ పాకే కటుకాతిక్తా శీతా రసాయనీ। మధురా రుచిదా రూక్షా హృ
ద్యా గ్రాహ్యగ్నిదీపనీ॥ బల్యాచ తువరా లఘ్వీ మేధ్యా వైరక్తపిత్తజి
త్। కఫ కుష్ఠ కృమి శ్వాస కాస మేహ జ్వరప్రణాన్॥ త్రిదోష వాత
త్వగ్దోష విష కండూశ్చనాశయేత్॥

బావంచాలు కటుపక్వముగ, చేదుగ, శీతలముగ, ఆయురారోగ్యములనిచ్చునదిగ, మధురముగ, రుచిప్రదముగ, రూక్షముగ, మనఃప్రియముగ, మలబద్ధముగ, జఠరదీపనముగ, బలదాయకముగ, వగరుగ, తేలికగ, బుద్ధిబలమునిచ్చునదిగ యుండును. మరియు రక్తపిత్తము, కఫము, కుష్ఠము, కృమిని, శ్వాసము, దగ్గు, ప్రమేహము, జ్వరము, వ్రణము, త్రిదోషములను, వాతము, చర్మరోగము, విషము, దురదను నాశముచేయును.

బావంచభేద బావంచిగుణము.

శ్లో॥ చిత్రాగ్నిర్బాకుచీభేదః కుష్ఠ దోష త్రయాస్రజిత్।
వాత రక్త హరోశోఫహృత్సిధ్మ శ్విత్రవినాశనః॥ ఆత్రేయ, సం

చిత్రాగ్నియనెడి బావంచాలు భేదమైయున్నవి. ఇవి కుష్ఠము, త్రిదోషములను రక్తదోషము, వాతరక్తమును హరించును. సేవనము చేయుటవలన సిధ్మకుష్ఠము, బొల్లిని నాశముచేయును.

ద్రావకము అర్కప్రకాశ.

శ్లో॥ బాకుచ్యాః కృమి విష్టంభ పాండు శోథ కఫాపహః॥

బావంచాలద్రావకము కృమిని, మలబద్ధము, పాండురోగము, వాపును, కఫము హరించును.

లక్షణము శోఢలనిఘంటు.

శ్లో॥ క్షుపేబాకుచికాయాశ్చ గోవారి సదృశో భవేత్।
కృష్ణపుష్పో గుచ్ఛఫలో దుర్గంధః కృష్ణబీజకః॥

బావంచాలచెట్టు మొక్కజాతి. గోరుచిక్కుడుచెట్టు ఆకారముగాయుండును. నల్లనిపూలు పూయును. గుత్తులుగా కాయలుకాయును. కాయలయందు దుర్గంధముండును. నల్లని బీజములుండును (ఇది అక్కడ్యాపేటహానింతములో విపాతకయందు బీజముల నుపయోగింతురు. మాత్ర ఒకమాషము. కాయయందు దుర్గంధముండునది చిత్రాగ్నిబావంచి కావచ్చును. భేదముగాగలవు.

పర్పాటకముపేర్లు.

శ్లో॥ పర్పటకః కృశశాఖాస్తు తిక్తో రక్తపుష్పకః।
పిత్తారిః కటుపత్రశ్చ కల్పాంగీ వర్మకంటకః॥

పర్పటక, కృశశాఖ, సుతిక్త, రక్తపుష్పక, పిత్తారి, కటుపత్ర, కల్పాంగి, వర్మకంటక, (పర్పట, వరతిక్త, త్రియష్టి, తిక్తచరక, వరక, శేసే, కృష్ణారి, శీత, శీతప్రియ, పాంసు, కల్పాంగ, కృష్ణశాఖ, ప్రగంధ, పత్ర, శీతవల్లభ, కవచ, పిత్తహారి, పృస్తోక, వర్మకంటక, జ్వరనాశన, అరపాదర్పా, పర్పటక ఇవి పర్పాటకము సంస్కృతనామములు, హింది—పిత్తపాపడా. కన్నడము—పర్పటక. అరవము—పర్పాటకము. Scientific (Oldenlandia biflora).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పర్పటః శీతలస్తిక్తః పిత్తశ్లేష్మ జ్వరాపహః।
రక్తదాహారుచిగ్లాని మదవిభ్రమనాశనః॥

పర్పాటకము శీతలముగ, చేదుగ యుండును, మరియు పిత్తమును, కఫమును, జ్వరమును, రక్తదోషమును, తాపమును, అరుచిని, శోషము, మదమును, భ్రమను నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పర్పటో హంతిపిత్తాస్ర భ్రమ తృష్ణా కఫజ్వరాన్।
సంగ్రాహీ శీతలస్తిక్తో దాహనుద్వాతలోలఘుః॥

పర్పాటకము పిత్తమును, రక్తదోషమును, భ్రమను, దాహమును, జ్వరమును హరించును, మలబద్ధముచేయును, శీతలమైనది, చేదుగలది, తాపహరమైనది, వాతజనకమైనది, తేలికయైనది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ పర్పటః శీతలస్తిక్తః సంగ్రాహీ వాతకోపనః। లఘుఃపాకేచ కటుకో హరో
త్పిత్తకఫజ్వరాన్॥ రక్తదోషారుచిర్దాహగ్లాని భ్రమ మదాంజయేత్।
ప్రమేహ వాంతి తృడ్రక్త పిత్తానాంచ వినాశకః॥

పర్పాటకము శీతలముగ, చేదుగ, మలబద్ధముగ, వాతకోపనముగ, తేలికగ, కటుపక్వముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, జ్వరమును, రక్తదోషమును, అరుచిని, తాపమును, శ్రమను, భ్రమను, మదమును, ప్రమేహమును, వాంతిని, దాహమును, రక్తపిత్తమును నాశముచేయును.

ఆకుకూరగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ అస్యశాకాతు సంగ్రాహీ శీతా వాతకరాలఘుః।
తిక్తా రక్తరుజం పిత్తం జ్వరం తృష్ణాంచ నాశయేత్॥
కఫం భ్రమంచ దాహంచ నాశయే దితికీర్తితం॥

పర్పాటకముయొక్క ఆకుకూర మలబద్ధముగ, శీతలముగ, వాతజనకముగ, తేలికగ, చేదుగ యుండును, మరియు రక్తరోగమును, పిత్తమును, జ్వరమును, దాహమును, కఫమును, భ్రమను, తాపమును నాశముచేయును.

ద్రావకగుణములర్కప్రకాశ.

శ్లో॥ పర్పటో హంతిపిత్తాస్ర భ్రమ తృష్ణ కఫ జ్వరాన్॥

పర్పాటకద్రావకము పిత్తమును, రక్తదోషమును, భ్రమను, దాహమును, జ్వరమును హరించును.

వివరణము.

పర్పాటకము తృణజాతిలోని అల్పతుప. ఇది సర్వత్రయుండును. దీనిఆకులు సన్నముగా కోలగాయుండును. దీనికి మధ్యసన్నని కొలలు జైలుపొడవి, సన్నని పూలు పూయును. ఆపూలు యెరుపురంగున, నీలపురంగుగా రెండుజాతులుగా యుండును. తెలుపుపుష్పమైనది గుణాధికమైనది. వాడుకయందు సర్వాంగములు, మాత్ర ఒకమాసము.

మరి:—పర్పాటకశాకమునుగూర్చి వేరుగా చెప్పబడినది గాని పర్పాటకసమూల గుణముల ప్రకారగుణములవ లేదు.



రేవలచిన్ని పేర్లు.

శ్లో॥ రేవటుచీనిచ పీతాచ గంధినీ పీతమూలికా॥

రేవటిచీని, పీతా, గంధినీ, పీతమూలికా ఇవి రేవలచిన్ని సంస్కృతనామములు. హిందీ—రేవటచీని, రేవతచీని. ఆంగ్లము. Ruberba.

గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ రేవటుచీని కటుస్తిక్తా బల్యాసా మృదురేచనీ।
హంత్యజీర్ణమతీసారం వహ్నిమాంద్య మరోచకం॥
విబంధం కేశ పిత్తంచ దుష్టవ్రణ విశోషిణీ॥

రేవలచిన్ని కారముగ, చేదుగ, బలకరముగ, మృదురేచనకారిగ యుండును. మరియు అజీర్ణమును, అతిసారమును, అగ్నిమాంద్యమును, అరుచిని, మలబద్ధమును, కేశపిత్తమును, దుష్టవ్రణమును హరించును.

బ్రహ్మదండిచెట్టు పేర్లు.

శ్లో॥ బ్రహ్మదండ్య జలాదండీ కంటపత్ర ఫలాదసా॥

బ్రహ్మదండీ, అజలాదండీ, కంటపత్రఫలా, (అజదండి). ఇవి బ్రహ్మదండి సంస్కృతనామములు. హిందీ — బ్రహ్మదండి, ఊటకటారా. కన్నడము — బ్రహ్మదండీ. ఆంగ్లము —Phistle Scientific (Pricholapsis glaberrina)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ బ్రహ్మదండీ కటూష్ణాస్యా త్కఫశోఫానిలాపహా॥

బ్రహ్మదండి కారముగ, వేడిగ యుండును. మరియు కఫమును, వాపును, వాతమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ బ్రహ్మదండీ భవేదుష్ణా తిక్తాకఫ వినాశినీ।
వాతరోగంచ శోఫంచ నాశయే దితికీర్తితా॥

బ్రహ్మదండి వేడిగ, చేదుగ యుండును. మరియు కఫమును, వాతమును, వాపును నాశముచేయును.

వివరణము.

బ్రహ్మదండిచెట్టు యెర్రవుసుము ఆకారముగా యుండు తుప్ప. ఇది యెర్రవుసుము ఆకుల ముళ్ళరంగుకన్న కొంచము తెలుపువర్ణముగల ఆకులు ముళ్లుండును. ఇది యెర్రవుసుమువలె కాయలు కాయును, కొమ్మలకణుపులయొద్దను, గొబ్బికత్తులవలె గుత్తులుచేసి, తీక్ష్ణముగ తెల్లని, పొడవుగల ముండ్లు ఆగుత్తులలోయుండును. దీనికొమ్మనుగాని, ఆకునుగాని, విరచిన యెర్రవుసుమువలె పసుపు పచ్చని సొనకారును. ఇది సర్వత్రాయుండును.

తేయాకుపేర్లు.

శ్లో॥ చాహాంతు చవికాచాహః ద్వితీయా తూష్ణపత్రికా॥

చాహా, చవికా, చాహః, ఇవి తేయాకుపేర్లు. ఉష్ణపత్రికా, ఇది రెండవ తేయాకుపేరు. హిందీ — చాహా. ఆంగ్లము — Tea. Scientific (Pheachinensis)

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ తిక్తోష్ణా తువరా చాహో దీపనీ పాచనీ లఘుః। కఫపిత్తహరీ చైవా కించిద్వాత ప్రకోపకీ॥ ద్వితీయా తృణరూపాయా సుసుగంధా సురాష్ట్రిజా। జ్వరఘ్నీ పాచనీ హృద్యా కఫకాస నిబర్హణీ॥

తేయాకు తిక్తముగ, వేడిగ, వగరుగ, జఠరదీపనముగ, జీర్ణకారిగ, తేలికగ, కఫపిత్తహరముగ, కించిద్వాతప్రకోపనముగ యుండును.

రెండవరకము తేయాకు తృణరూపమైనది. మంచిసుగంధముగలది సురాష్ట్రదేశమందుత్పన్న మగునది. తృణతేయాకు జ్వరహరముగ, జీర్ణకారిగ, మనఃప్రియముగ, కఫమును, దగ్గును హరించునదిగ యుండును.

లక్షణము.

శ్లో॥ జాయతే చీనదేశే సాచాహేతి ప్రకీర్తితా।
నిఘంటే పత్రవత్పత్రా పరద్వీపాదివాగతా॥
అపరాతృణ చాహేతి తృణరూపా సురాష్ట్రిజా॥

తేయాకు చీనదేశమందుత్పన్న మగుచున్నది. ఇది తేయాకను నామముతో ప్రసిద్ధికెక్కియున్నది. దీని ఆకులు వాయిలి ఆకులవలె యుండును. ఇది యితర ద్వీపములనుండి భారతభూమికి రాబడినది. మరియొక తృణతేయాకుగలదు, అది తృణరూపముగా, సురాష్ట్రదేశమందుత్పన్న మగుచున్నది.

పుగాకుపేర్లు.

శ్లో॥ తమాఖుః క్షారపత్రాచ కృమిఘ్నీ ధూమ్రపత్రికా॥

తమాఖు, క్షారపత్ర, కృమిఘ్ని, ధూమ్రపత్రికా, (వజ్రశృంగీ, గ్రామకట్టిక, ఇవి పుగాకు సంస్కృతనామములు. హిందీ—తమాఖు, ఆంగ్లము — Tobacco. Scientific (Nicotiana tobacum)

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ తమాఖుః పిత్తలస్తీక్ష్ణ శోష్ణో వస్తి విశోధనః। మదకృ ద్భ్రామక స్తిక్తో దృష్టిమాంద్య కరః సరః॥ వామకః కటుకోరుచ్యో వాతస్యాను విలోమకః। కఫకాస శ్వాసవాత కోష్ఠవాత కృమీంజయేత్॥ దంతశుక్ర దృష్టిరుజో లిప్తాయు కాదకాస్థదాః। వృశ్చికాది విషంశోథం నాశయే దితికీర్తితః॥

పుగాకు పిత్తకరముగ, తీక్ష్ణముగ, వేడిగ, వస్తిని శోధించునదిగ, మదజనకముగ, భ్రమను గలిగించునదిగ, చేదుగ, దృష్టిమాంద్యమును కలిగించునదిగ, శీఘ్రకారిగ, వాంతిప్రదముగ, కారముగ, అరుచికరముగ, వాతానులోమముగ యుండును. మరియు కఫమును, శ్వాసను, వాతమును, కోష్ఠవాతమును, కృమిని, దంతరోగమును, శుక్లశోషమును, దృష్టిరోగమును, తేలుమొదలగు శ్వేదజకీటకములను, తేలుమొదలగువాని విషమును, వాపును నాశముచేయును.

వివరణము.

పుగాకు శుపజాతిచెట్టు, భారతభూమియందంతటను సైరుచేయుదురు. దీని ఆకులు రెండించి, మండీలువేసి, తయారుచేసి విక్రయింతురు. ఇది చుట్టలకు, ముక్కుపొడికి, విశేషముగా నుపయో



గింతురు. దీని [illegible] గజ్జి మొదలగు చిన్న వికారములు [illegible]. ఇది [illegible] ప్రసిద్ధ ము. ఇది పూర్వనిఘంటువులలో లేక నవీనములైన నిఘంటుకర్తలు [illegible] కనిపించుటచే భారతభూమికి అమెరికా ప్రాంతములనుండి వచ్చినదని తే.దీనది.

ఇసబుగోలపేర్లు.

శ్లో॥ ఈషద్గోలం స్నిగ్ధబీజం శ్లక్ష్ణజీర శ్చకీర్తితః॥

ఈషద్గోల. స్నిగ్ధబీజ, శ్లక్ష్ణజీర, (స్నిగ్ధజీరక, శ్లక్ష్ణజీరక, ఇవి ఇసబుగోలు సంస్కృతనామములు. హిందీ — ఇసబుగోల. ఆంగ్లము— Isphaglseed. Scientific (Plantago Isphagula)

గుణము నిఘంటుసంగ్రహము.

శ్లో॥ ఇసద్గోలం వరంవృష్యం మధురం గ్రాహిశీతలం।
పిచ్ఛిలం తువరం కించిద్వాత కృచ్ఛ్ర పిత్తహృత్॥
రక్తాతిసారాస్రపిత్తం నాశయే దితికీర్తితం॥

ఇసబుగోల అమితధాతువృద్ధిగ, మధురముగ, మలబద్ధముగ, శీతలముగ, పిచ్ఛిలముగ, వగరుగ, కొంచము వాతముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తాతిసారమును, రక్తపిత్తమును నాశముచేయును.

లక్షణము.

ఇసబుగోల చేలలో సైరుచేయుదురు, ఇది శుపజాతిది, ఇది పూర్వనిఘంటువులయందు లేక, మోరేశ్వర కృతమైన ద్రవ్యమృత గ్రంథమునందును, నిఘంటుసంగ్రహమందును, మాత్రముండుటచే ప్రథమమున యూనాని చికిత్సకులద్వారా రాబడిన అనంతరము సంగ్రహించబడినదిగా యెన్నదగియును.

మిరపకాయల పేర్లు.

శ్లో॥ కటువీరో జ్వలాతీక్ష్ణా తీవ్రశక్త్యా జడాతథా॥

కటువీరా, ఉజ్వలా, తీక్ష్ణా, తీవ్రశక్త్యా, అజడా, (రమరీచ, రక్తమరీచ, ఇవి మిరపకాయల సంస్కృతనామములు. హిందీ—లాలుమిరచ ఆంగ్లము — Chillies.

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కటువీరాగ్ని జననీ బలానఘ్నీచ దాహినీ।
హంత్యజీర్ణం విషూచీంచ వ్రణంక్లిన్నం సదారుణం॥
తంద్రాం మోహం ప్రలాపంచ స్వరభేద మరోచకం॥

మిరపకాయలు జఠరాగ్నిజనకముగ, కఫహరముగ, దాహకరముగ యుండును. మరియు అజీర్ణమును, విషూచిని, దారుణముతోకూడిన వ్రణబాధను, తంద్రను. మోహమును, ప్రలాపమును, స్వరభేదమును, అరుచిని హరించును.

వివరణము.

మిరపచెట్టు శుపజాతిది. చేలయందు చెట్టు ఆకారముగా యుండును. మిరపకాయలు అనేకాకారములుగా యుండును. గుండ్రవి, పచ్చ, ఎఱుపురంగులుగాను, మరియు చిన్నవి, పెద్దవి, పొడవువి, కురుచవిగా యుండును. తెల్లనివన్నియు వేపపూలవంటి పూలుపూయును. కాని, వేపపూతవలె [illegible] లుండవు. ఇది వింధ్యపర్వత భాగమందు విశేషముగా సైరుచేసి కూరలో

ని వుపయోగింతురు. ఇది పూర్వ నిఘంటువులలో లేక మధ్యకాలములో ప్రచారమునకు వచ్చినట్లు
చరిత్రలాను కని పెట్టబడినదిగా యూహించవలెను.

బనప్పా పేర్లు.

శ్లో॥ వనప్సా సూక్ష్మపత్రాచ నీలపుష్పా జ్వరాపహా ॥

బనప్సా, సూక్ష్మపత్రా, నీలపుష్పా, జ్వరాపహా, ఇవి బనప్సా సంస్కృతనామములు.
హిందీ—గులబనప్సా.

గుణమునిఘంటురత్నాకరము.

శ్లో॥ వనప్సా కటుతిక్తోష్ణా శీతజ్వర నివారిణీ।
కాసశ్వాస హరాబల్యా వాతపిత్త కఫాపహా ॥

బనప్సా కారముగ, చేదుగ, వేడిగ, బలకరముగ యుండును. మరియు శీతజ్వరమును, ద
గ్గును, శ్వాసను, వాతమును, పిత్తమును, కఫమును హరించును.

లక్షణము.

బనప్సాకొండ పర్వతముల యందున్నదగును. ఇది చిన్న నిదిగా ధూసరరంగుగాయుండును.
పూలు తెలుపు, నీలపురంగుగా యుండును. కొంతమంది భ్రమమానమే బనప్సా యనెదరుగాని, బనప్సా
భ్రమమాణాకారములో నెంతమాత్రము కలియదు.

రుదంతిచెట్టు పేర్లు.

శ్లో॥ స్యాద్రుదంతీ స్రవత్తోయా సంజీవన్య మృతస్రవా।
రోమాంచికా మహామాంసీ చణపత్రీ సుధాస్రవా ॥

రుదంతీ, స్రవత్తోయా, సంజీవనీ, అమృతస్రవా, రోమాంచికా, మహామాంసీ, చణపత్రీ, సు
ధాస్రవా, ఇవి రుదంతి సంస్కృతనామములు. హిందీ—లాదా, రుదంతీ, రుద్రవంతీ, కన్నడము—ఒం
టెలగ, దీనికి తెలుగున అడవిశనగని కూడా నామముగలదు. Scientific (Cressa Cretica)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ రుదంతీ కటుతిక్తోష్ణా క్షయక్రిమి వినాశినీ ॥
రక్తపిత్త కఫశ్వాస మేహహారీ రసాయనీ ॥

రుదంతి కారముగ, చేదుగ, వేడిగ యుండును. మరియు క్షయమును, క్రిమిని, రక్తపిత్తము
ను, కఫమును, శ్వాసను, ప్రమేహమును హరించును. మరియు ఆయురారోగ్యముల నిచ్చును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ రుదంతీ వహ్నికృద్వృష్యా పిత్తఘ్నీచ రసాయనీ ॥

రుదంతి జఠరాగ్ని జనకమైనది. ధాతువృద్ధిగలది, పిత్తహరమైనది, రసాయనము. (ఆయు
రారోగ్యముల నిచ్చునది.

స్వరూపము రాజనిఘంటు.

శ్లో॥ చణపత్ర సమంపత్రం క్షుపంచైవ తథామ్లికం।
శిశిరేజల బిందూనాం స్రవంతీతి రుదంతికా ॥



రుదంతిమొక్క శనగఆకులవంటి ఆకులుగలది ఆకులు పొడుగువాటి యందు పులుపు. దీని
ఆకు అసుక చల్లదనము చేరను నీరునుండి, బిందువులు స్రవించునదిగా యుండును. బిందువులు పసు
పుపచ్చగా కొంచెము ధూమి లేమగా యుండును.

గోరింటాకుచెట్టు పేర్లు.

శ్లో॥ తిమిరః కోకదంతాద ద్వీప్యంతో నఖరంజకః ॥

తిమిర, కోకదంతా, ద్వీప్యంత, నఖరంజా, (మేదికా, రాగగర్భా, రంజకా, నఖరంజకీ,
సుగంధపుష్పా, రాగాంగీ, యవకష్టా, రక్తరంగా, ఇవి గోరింటాకుచెట్టు సంస్కృతనామములు, హిం
దీ—మెహదీ. ఆంగ్లము — Henna. Scientific (Lansonia Aeba)

గుణమునిఘంటురత్నాకరము.

శ్లో॥ రక్తరంగా దాహహంత్రీ వాంతిశ్వ శ్లేష్మ కుష్ఠహా।
బీజమస్యా గ్రాహకంతు శోషకంచ ప్రకీర్తితం।
భూతగ్రహాణాందోషంచ జ్వరంచైవ వినాశయేత్ ॥

గోరింటాకుచెట్టు దాహమును హరించునది. వాంతిని కలిగించునది, కఫమును, కుష్ఠును
హరించునది. బీజములు మలబద్ధముగ, శోషజనకముగ యుండును. మరియు భూతములయొక్క- గ్రహ
ములయొక్క- దోషములను, జ్వరమును నాశము చేయును.

వివరణము.

గోరింటాకుచెట్టు మధ్యమాకారముగలది. దీనిఆకులు, దేశవాళి రేవడాకు ఆకులవలె కాన
గలిగియుండును. తెల్లని పూలు గుత్తులుగాపూయును. కాయలు గుత్తులుగా, ధనియములకన్న పెద్దవి
గాయుండును. కాయలో సన్న బీజములుండును. ఈబీజముల చే తేలుకాటి కొంచెనెదరు. దీని ఆకు
ను నూరి చేతులకు పెట్టుదురు. గోళ్ళుపచ్చగా వర్ణించు యుండును. ఆకులువుత్తరంగు గోరు పెరి
గిన తరువాత కాళ్ళకు పెట్టుకొనవలసినదిగా పోదు. ఇది సర్వత్రాదొరకును.
కత్తిరింపు బడుటవలన తగ్గును. గాని, మరియొకవిధముగా పోదు.

గోరింటపూలచెట్టు పేర్లు.

శ్లో॥ కురండికా క్షేత్రభూషా కురంటీ క్షేత్రనాశనీ ॥

కురండికా, క్షేత్రభూషా, కురంటీ, క్షేత్రనాశినీ, (కటకట, పసరండ, ఇవి గోరింట పూల
చెట్టుపేర్లు. హిందీ—కురండవృక్ష, దాదమారి. Scientific (Ammania Vesicatoria)

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కురండికా సరారుచ్యా గుర్వీదాగ్ని ప్రదీపనీ। నాశినీ కఫవాతానాం వై
ద్యస్తు పరికీర్తితా ॥ బృహత్కురండికా శీతా పాకే మాధ్వీ కటుర్నతా।
తిక్తోష్ణారాచ రూక్షాచ సరావృష్యా జడామతా। వాతలా పిత్తలా వస్తా
వాతకారీ కఫాపహా। రక్తదోషం మూత్రకృచ్ఛ్రం నాశయే దితికీర్తితా ॥

గోరింటపూలచెట్టు సారకముగ, రుచికరముగ, గురుకరముగ, జఠరదీపనముగ, కఫమును,
వాతమును నాశము చేయునదిగ యుండును.

పెద్దగోరింట పూలచెట్టు శీతలముగ, మధురపక్వముగ, కారముగ, చేదుగ క్షారముగ, రూ
క్షముగ, సారకముగ, ధాతువృద్ధిగ, జడత్వముగ, వాతకరముగ, పిత్తజనకముగ, వస్తియందు వాతకార
కముగ యుండును. మరియు కఫమును, రక్తదోషమును, మూత్రకృచ్ఛ్రమును నాశము చేయును.

వివరణము.

గోరింటపూలచెట్లు విస్తారముగాను గ్రామాంగణములలోను, ఉద్యానవనములలోను పెంచెదరు. ఇది చిన్నజాతిచెట్టు. దీనియాకులు నీటికొనుండి లోటకాగిపలె మృదువుగా తెలుపు రంగుకలిగి యుండును. పూలు పలుగంగులుగా పూయును. కాయలు పండి రాలిపోయి కాయలేర్పడును. ఆకా య పండిన యగ్రని గట్టిగానుండు సంద్రమ బీజములుండును. ఇది సర్వత్రా యుండును. ఇది పూర్వ నిఘంటువులలో లేక నిఘంటు రత్నాకరమునందుటచే నూతనముగా కనుగొనబడినదని యెన్నవలెను.

నాచుపేర్లు.

శ్లో॥ శైవాలం జలనీలీస్యాత్ శైవలం జలజంభవేత్ ॥

శైవాల, జలనీలీ, శైవల, జలజ, (శేవాల, శేవాల, శివల, శేపాల, జలనీలికా, జలనీల, అంబుచామర, జలమంగల, మంజుల, శైవాల, శేవాల, వారిచామర, వల్లిమండల, వారపర్ణి, అంబుతాల, జాకూక, జలాంజన, ఆరక, జలకేశ, కావార, జలప్సి్ట్రజా ఇవి నాచు సంస్కృతనామములు. హిందీ—సివార. కన్నడము—పాంచాల. Scientific (Blyxaoctandra)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శైవాలం శీతలం స్నిగ్ధం సంతాప వ్రణనాశనం ॥

నాచు శీతలముగ, స్నిగ్ధముగ యుండును. మరియు తాపమును, వ్రణమును నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ శైవాలం తువరం తిక్తం మధురం శీతలం లఘు।
స్నిగ్ధం దాహ తృషా పిత్త రక్త జ్వరహారంపరం ॥

నాచు వగరుగ, చేదుగ, మధురముగ, శీతలముగ, తేలికగ, స్నిగ్ధముగ యుండును. మరియు తాపమును, దాహమును, పిత్తమును, రక్తదోషమును, జ్వరమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శైవాలం శీతలః స్నిగ్ధస్తిక్తః స్వాదుర్లఘుః పటుః।
సరః సంతాప వ్రణజిజ్వర పిత్తత్రిదోషహా ॥
రక్తదోషస్య శమనో విజ్ఞేయశ్చ చికిత్సకైః ॥

నాచు శీతలముగ, స్నిగ్ధముగ, చేదుగ, మధురముగ, తేలికగ, క్షారముగ, సారకముగ, యుండును. మరియు తాపమును, వ్రణమును, జ్వరమును, పిత్తమును, త్రిదోషములను, రక్తదోషమును శమింపజేయును.

వివరణము.

నాచు చెరువులలోను, సరోవరములలోను మొదలగు నీటిప్రదేశములలో నీటిమీదను నీరు కనుపించకుండా దట్టముగా ఆకుపచ్చగా వ్యాపించియుండును. అతి సున్నితముగా పలచగా తీగెలవలె వేరు మొదలగునవి యేవి లేకనే బహుచిన్నచిన్న తీగెలుగా యుండును. ఇది నీటిలో సర్వత్రా యుండును.



వృద్ధదారు పేర్లు.

శ్లో॥ వృద్ధదారుక ఆవేగీ జంగలో దీర్ఘబాలుకః।
వృద్ధః కోటరపుష్పీస్యా దజాంత్రీ ఛాగలాంత్రికా ॥

వృద్ధదారుక, ఆవేగీ, జంగల, దీర్ఘబాలుక, వృద్ధ, కోటరపుష్పీ, అజాంత్రీ, ఛాగలాంత్రికా, (జంతుక, దీర్ఘవల్లరీ, ఋక్షగంధా, ఛాగలాంత్రీ, జంగ, ఋష్యగంధ, ఛగలాంత్రీ, ఛగల, అంత్రీ, జంగక, శ్యామ, వృష్యగంధా, వృద్ధకోటరపుష్పీ ఇవి వృద్ధదారు సంస్కృతనామములు. Scientific (Lettsomia Narvosa)

జీర్ణదారు పేర్లు.

శ్లో॥ జీర్ణదారు ద్వితీయాస్యా జీర్ణా ఫంజీ సుపుష్పికా।
అజరా సూక్ష్మపత్రాచ విజ్ఞేయాచ షడాహ్వయా ॥

జీర్ణదారు, జీర్ణా, ఫంజీ, సుపుష్పికా, సూక్ష్మపత్రా, (ఫంజీ, ఫంజికా, అజాంత్రీ), అపరాజితా, ఛాగలాని ఇవి జీర్ణదారు సంస్కృతనామములు. హిందీ—విధారా, నాలవిధారా. కన్నడము—పరమమూస్తె. Scientific (Argureia speciosa)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ వృద్ధదారు ద్వయం గాల్యం పిచ్ఛలం కఫ వాతహృత్ ।
బల్యం కాసామ దోషఘ్నం ద్వితీయం స్వల్పవీర్యదం ॥

వృద్ధదారు, జీర్ణదారు రెండును గాల్యముగ, పిచ్ఛలముగ, బలకరముగ యుండును. మరియు కఫమును, వాతమును, దగ్గును, ఆమమును హరించును. జీర్ణదారు స్వల్పవీర్యముగలది.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ వృద్ధదారుః కషాయోష్ణః సరస్తిక్తో రసాయనః।
వృష్యో వాతామ వాతాస్ర శోఫ మేహ కఫాంజయేత్ ॥

వృద్ధదారు, వగరుగ, వేడిగ, సారకముగ, చేదుగ, రసాయనముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు వాతమును, వాతరక్తమును, శోఫమును, ప్రమేహమును, కఫమును జయించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ సాధారణో వృద్ధదారుః కటుస్తిక్తః కషాయకః। రసాయనోష్ణో మధురో మేధ్యః స్వర్యః సరోగ్నిదః ॥ కాంతి ధాతుకరో బల్యో రుచ్యః పుష్టికరో లఘుః। ఉపదంశం పాండురోగం క్షయం కాసం ప్రమేహకం ॥ వాతరక్తం చామవాతం వాతం శోఫం కఫంజయేత్ ॥

వృద్ధదారు కారముగ, చేదుగ, వగరుగ, రసాయనముగ, వేడిగ, మధురముగ, మేధాజనకముగ, స్వరమునకుహితవుగ, సారకముగ, జఠరదీపకముగ, శరీరకాంతినిచ్చునదిగ, ధాతువృద్ధిగ, బలకరముగ, రుచిదాయకముగ, పుష్టిప్రదముగ, తేలికగ యుండును. మరియు ఉపదంశను, పాండురోగమును, క్షయమును, దగ్గును, ప్రమేహమును, వాతరక్తమును, ఆమవాతమును, వాతమును, సంధిను, కఫమును హరించును.

జీర్ణదారుగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఫంజీరు శీతలా వృష్యా గ్రాహిణీ తువరా కటుః। దీపనా మధురా బల్యా
స్నిగ్ధా కఫకరా గురుః॥ విష్టంభకారిణీ వాత పిత్త హృద్రోగ కాసహా।
శ్లేష్మామ దోషశమనీ ఇతిపూర్వ్యై భిషగ్వరాః॥

జీర్ణదారు శీతలముగ, ధాతువృద్ధిగ, గ్రాహకముగ, వగరుగ, కారముగ, వేడిగ, మధురముగ, బలప్రదముగ, స్నిగ్ధముగ, కఫజనకముగ, గురుకరముగ, మలబద్ధముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, హృద్రోగమును, దగ్గును, శ్లేష్మమును, ఆమదోషమును శమింపజేయును.

లక్షణము.

వృద్ధదారుతీగయు, సముద్రశోషతీగయు నొకటిగానే కనుపించుచున్నవి. ఆకులు, తీగ, కణుపులు, పూలు మొదలగు భేదములు లేకయుండును గాన సముద్రశోషయే వృద్ధదారని చాలామంది యభిప్రాయము వృద్ధదారు రెండు భేదములుగలదిగా యుండును. దీనిఆకులు విస్తరిల్లియుండును. సముద్రశోషగుణములు వేరుగా యుండుటచే వృద్ధదారు ఆకారముతో కలియు మరియొకతీగగా యున్నదియగును. (వృద్ధదారును ఆంధ్రదేశములందు సముద్రపాలతీగ యను దానినిగా నెంచుచున్నారు.

సముద్రశోషగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ సముద్రశోషః సంప్రోక్తా వాతలో గ్రాహిణో మతః।
అతిపిత్త కరశ్చైవ కఫ కృచ్ఛ మతో బుధైః॥

సముద్రశోష. వాతకరముగ, మలబద్ధముగ, అతిపిత్తముగ, కఫజనకముగ యుండును.

సముద్రపుష్పగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ సముద్రపుష్పం తువరం మధురం శీతలం మతం।
రక్తదోషం కఫం పిత్తం కామలాంచ వినాశయేత్॥
గర్భిణీ కష్టశమనం మునిభిః పరికీర్తితం॥

సముద్రపుష్పము వగరుగ, మధురముగ, శీతలముగ యుండును. మరియు రక్తదోషమును, కఫమును, పిత్తమును, కామెర్లను, నాశముచేయును, మరియు గర్భిణీస్త్రీలయొక్క కష్టమును శమింపజేయును.

లక్షణము.

సముద్రశోష సముద్రపుష్పము రెండును, వృద్ధదారు భేదములైయున్నవి.

సముద్రఫలము పేర్లు.

శ్లో॥ సముద్రనామ ప్రథమం పశ్చాచ్ఛ్ఫలము దాహరేత్।
సముద్రఫలమిత్యాది నామవాచ్యం భిషగ్వరైః॥

సముద్రశబ్దముతో కూడిన ఫలశబ్దముల నామములుగలది. సముద్రఫల, (సాగరఫల, ఉదధిఫల, అబ్ధిఫల, అంబుధిఫల, సింధుఫల, నగరఫల ఈ మొదలగు సంస్కృతనామములు. హిందీ—సముద్రఫల, కన్నడము—సముద్రఫల, Scientific (The fricets of Apgy ria speciosa).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఫలం సముద్రస్య కటూష్ణకారీ వాతాపహం భూత నిరోధకారీ।
త్రిదోష దావానలదోషహారీ కఫామయా భ్రాంతివిరోధకారీ॥



సముద్రఫలము కారముగ, వేడిగయుండును. మరియు వాతమును, భూతబాధను, త్రిదోషములను, దావానలదోషమును. కఫరోగమును, భ్రాంతిని హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ సముద్రస్య ఫలం చోష్ణం తిక్తం చైవ త్రిదోషజిత్। వాతంచ భూతబా
ధాంచ కఫ భ్రాంతి శిరోరుజం॥ దోషం దావానలాఖ్యంచ నాశయేదితి
కీర్తితం। జలేన ఘృష్టా ప్లీహంచే కృమి నాశకరం పరం॥

సముద్రఫలము వేడిగ, చేదుగ యుండును. మరియు త్రిదోషములను, వాతమును, భూతబాధను, కఫమును, భ్రాంతిని, శిరోరోగమును, దావానలదోషమును నాశముచేయును, దీనిని నీటితో అరగదీసి కనుపులోనికిపుచ్చుకొనిన కృమిని నశింపచేయుటయందు శ్రమ మైనది.

లక్షణము.

సముద్రఫలవృక్షము కొంకణదేశమందు విశేషముగా యుత్పత్తిగలదు. తెల్లపుష్పములంటే ఈకలలాగు బయలు వెడలి త్రెంచిన జారును. అపూరుపువరను, మూడుకోణములుగల పెద్దపూలకాయలంత కాయలు బయలువెడలును. అకాయలను సముద్రఫలమని పేరు.

మాచికాయ పేర్లు.

శ్లో॥ మాయాఫలం మాయిఫలంచ మాయికా ఛిద్రాఫలం మాయిచ పంచనామకం॥

మాయాఫలం, మాయిఫలం, మాయికా, ఛిద్రాఫలం, మాయి, (మాయుక, శేరంజన, ఈ పేరులు ఇవి మాచికాయ సంస్కృతనామములు. హిందీ—మాజూఫల, కన్నడము—మాయాఫలము, ఇంగ్లీషు. Ook galls Scientific (Qnercns infestoria).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మాయాఫలం వాతహరం కటూష్ణకం శైథిల్య సంకోచక కేశకార్ష్ణ్యదం॥

మాచికాయ వాతహరముగ, కారముగ, వేడిగ, శైథిల్యహరముగ, వెంట్రుకలకు నలుపును కలిగించునదిగ యుండును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ మాయాఫలం శీతలం రూక్షం కషాయం లఘుదీపనం।
విపాకే కటుకం గ్రాహీ కఫ పిత్త హరం పరం॥

మాచికాయ శీతలముగ, రూక్షముగ, వగరుగ, తేలికగ, జఠరదీపనముగ, కటువిపాకముగ, మలబద్ధకరముగ, కఫపిత్తహరముగ యుండును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ ఉష్ణం మాయాఫలం ప్రోక్తం తీక్ష్ణం శైథిల్య నాశకం।
ప్రశస్తం వాతహృత్ప్రోక్తం పూర్వైర్వైద్యగణైస్తు కార్తైః॥

మాచికాయ వేడిగ, తీక్ష్ణముగ, శైథిల్యనాశకముగ, వాతమును హరించుటయందు ప్రశస్తమైనదిగ యుండును.

కుక్కవాయింటపేర్లు. (తెల్ల పువ్వులు).

శ్లో॥ అజగంధా బస్తగంధా సురపుష్పా విగంధికా।
ఉగ్రగంధా బ్రహ్మగర్భా ప్రోక్తా పూతిమయూరికా॥

అజగంధా, బస్తగంధా, మరకపుష్పా, వికంనికా, ఉగ్రగంధా, బ్రహ్మగర్భా, బ్రహ్మీ, పూతిమయూరికా, (ఖరపుష్పా, కారవీ, బస్తగంధా, వంగీ, పూతిబర్బర, ఇవి పచ్చ-వాయింట తెల్ల పూలవాయింట సంస్కృతనామములు. హిందీ—తిలవన. Scientific (gynandropsis Pentaphylla)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అజగంధా కటూష్ణాస్యా ద్వాతగుల్మో దరాపహా ।
కర్ణవ్రణార్తి శూలఘ్నీ పీతాచే దంజనేహితా ॥

పచ్చ-వాయింట, తెల్లపూలవాయింట, కారముగ, వేడిగ యుండును. మరియు వాతమును, గుల్మమును, చెవిలో పుట్టుబాధను, శూలను హరించును. పచ్చపూల వాయింట, అంజనమునకు హితమైనది.

మరియు పర్యాయనిఘంటుకల్పము.

శ్లో॥ అజగంధా లఘూరుచ్యా హృద్యాతు కఫవాతనుత్ ।
క్రిమివ్రణార్శో గుల్మాంశ్చ కర్ణరోగంచ నాశయేత్ ॥

పచ్చ-వాయింట తేలికగ, రుచికరముగ, మనఃప్రియముగ యుండును. మరియు కఫమును, వాతమును, క్రిమిని, వ్రణమును, మొలలను, గుల్మమును, కర్ణరోగమును నాశముచేయును.

వాయింటచెట్టుపేర్లు. (పచ్చపూల)

శ్లో॥ వనబర్బరి కాన్యాతు సుగంధః సుప్రసన్నకః ।
దోషఘ్నః కౌశీ విషఘ్నశ్చ సుముఖః సూక్ష్మపత్రకః ॥
నిదాళిలః శోఫహారీచ సువక్త్రశ్చ దశాహ్వయః ॥

వనబర్బరికా, సుగంధ, సుప్రసన్నక, దోషఘ్నకౌశీ, విషఘ్న, సుముఖ, సూక్ష్మపత్రక, నిదాళిలు, శోఫహారి, సువక్త్రి, ఇవి పచ్చపూల వాయింట సంస్కృతనామములు. హిందీ — బర్బరీ. కన్నడము—సుగంధిఅబురా. అరవము—వేళై.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వనబర్బరికా చోష్ణా సుగంధా కటుకాచసా ।
పిశాచ వాంతి భూతఘ్నీ ఘ్రాణ సంతర్పణీపరా ॥

పచ్చపూలవాయింట వేడిగ, సుగంధముగ, కారముగ, ఆఘ్రాణించుటవలన, నాశికేంద్రియమునకు తృప్తినిచ్చునదిగ యుండును. మరియు పిశాచబాధను, వాంతిని, భూతపీడను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నిద్రాహరః శోఫహారీ దాహకారీచ సన్స్మృతః ।
సుముఖంచాతి కృచ్ఛ్రఘ్నం వాతశ్లేష్మ హరోపరం ॥

వాయింట నిద్రాహరముగ, శోఫనాశముగ, తాపకరముగ యుండును. మరియు మూత్రకృచ్ఛ్రమును, వాతమును, కఫమును హరించును.

వివరణము.

వాయింటచెట్టు తెల్లపువ్వులు, పచ్చపువ్వుల భేదముచే రెండువిధములు, తెల్లపూలవాయింట మూడు అడుగుల యెత్తువరకు పెరుగును. మానును, ఆకులు, కాడలును సన్నని నూగుండును. ఆకులు



చిల్లులుగలిగి, కాశరాపులవలె ఐదరేకులు గలిగినట్లుగా, పొడవుగాను కాయలు యుండును. తెల్లని పూలుగా నుండును, పువ్వు పూచిన పిమ్మట, వాలుగా అంగుళముల పొడవుగల కాయలుండును. అకాయలలో సన్నని నల్లటి బీజములుండును. దీని ఆకు, కాయ మొదలగు వాటియందు తీక్ష్ణమగు వాసనయుండును. ఇది బలమగు పాటి స్థలములయందు, విశేషముగా పెరుగును.

పచ్చపూలవాయింట చేలలోను, అరణ్యములలోను, విశేషముగానుండును. ఇది తెల్లపూల వాయింట చెట్టుకన్న ఆకులు చిన్నవి. కాయలు సన్ననివి. పచ్చపువ్వులు చిన్నవిగాను, బీజములు సన్నగా, నల్లగా యుండును ఈబీజములను, వాటిలోని తిరగబోతలలో సువాసన కలుగుచుండును. మందుకాణములలో విక్రయింపబడును.

మర్యాదలత పేర్లు.

శ్లో॥ మర్యాదా మారవల్లీచ సాగరా మన్మథాపిచ ।
యుగ్మపత్రా రక్తపుష్పా తథాసాగరమేఖలా ॥

మర్యాదా, మారవల్లీ, సాగరా, మన్మథా, యుగ్మపత్రా, రక్తపుష్పా, సాగరమేఖలా, ఇవిమర్యాదలత సంస్కృతనామములు. హిందీ—మర్యాదవేల. Scientific (Ipomoea Biloba)

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ మర్యాదవల్లికా శీతా గ్రాహిణీ సారకాగురుః ।
పాకకాలే చోషణాస్యా ద్వాతలా గర్భకర్షిణీ ॥
విషూచికాంచ శూలంచ వాంతిదాహంచ నాశయేత్ ॥

మర్యాదలత శీతలముగ, మలబద్ధముగ, సారకముగ, గురుతరముగ, కటువిపాకముగ, వాతలముగ, గర్భకర్షిణిగ యుండును. మరియు విషూచిని, శూలను, వాంతిని, తాపమును నాశముచేయును.

లక్షణము.

మర్యాదలత అనూపభూమియందు, (అనగా సముద్రతీరములయందు) పుట్టుచుండును. దీనిఆకులు పిండికొండచెట్టు వలె రెండుఆకులుకలిగి యుండును. యెఱ్ఱనిపూలుపూయును.

పుల్లతీగపేర్లు.

శ్లో॥ అత్యమ్లపర్ణీ తీక్ష్ణాచ కండూలా వల్లిసూరణా ।
వల్లీ కరవదాదిశ్చ వనస్థా రణ్యవాసినీ ॥

అత్యమ్లపర్ణీ, తీక్ష్ణా, కండులా, వల్లిసూరణా, వల్లీ, కరవదా, వనస్థా, అరణ్యవాసినీ, (కరవదవల్లీ, వల్లికరవద, ఇవి పుల్లతీగ సంస్కృతనామములు. హిందీ — రామచనా, రాజఖట్టాలు, కన్నడము—హొస్గోలి. Scientific (Vitis pentaphylla)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అత్యమ్లపర్ణీ తీక్ష్ణోష్ణా ప్లీహశూల వినాశినీ ।
వాతహృ ద్దీపనీరుచ్యా గుల్మశ్లేష్మా మయాపహా ॥

పుల్లతీగ తీక్ష్ణముగ, పులుపుగ, ప్లీహహరముగ, శూలనాశకముగ, వాతనివారకముగ, జఠరదీపనముగ, రుచికరముగ యుండును. మరియు గుల్మమును, కఫమును హరించును.

లక్షణము.

ఫలములు చాలా చిన్నవిగా యుండును. ఆకులు కంబళిపల ఆకారముగలవి, పచ్చనివి అయియుండును. కాయ నాకసారముల గుత్తులుగా యుండును. దీనిరీగ, కాడ, ఆకులు, త్రిభుజాకారముగా నుండును.

నిర్విషతృణము పేర్లు.

శ్లో॥ నిర్విషా హవిషా చైవ వివిషా విషహాపరా ।
విషహంత్రీ విషాభావా హ్యవిషా విషవైరిణీ ॥

నిర్విషా, అపవిషా, వివిషా, విషహా, విషహంత్రీ, విషాభావా, అవిషా, విషవైరిణీ. ఇవి నిర్విషతృణము సంస్కృతనామములు. హిందీ—నిర్విషాఘాస. కన్నడము—నిర్విషా. Scientific (Kyllingia monocepnala)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ నిర్విషాతు కటుశ్శీతా కఫవాతాస్ర దోషనుత్ ।
అనేక విషదోషఘ్నీ వ్రణసంరోపణీ తథా ॥

నిర్విషతృణము కారముగ, శీతలముగ యుండును. మరియు కఫమును, వాతమును, రక్తదోషమును, అనేక విషదోషములను హరించును. వ్రణమును రోపణము చేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నిర్విషీ కటుకాశీతా వ్రణరోపణ కారిణీ ।
కఫవాతం రక్తదోషం విషఘ్నైవ వినాశయేత్ ॥

నిర్విషతృణము కారముగ, శీతలముగ, వ్రణరోపణముగ యుండును. మరియు కఫమును, వాతమును, రక్తదోషమును, విషదోషమును నాశము చేయును.

లక్షణము.

నిర్విషతృణము తుంగగడ్డివలె యుండును. ఇది హిమాలయ, మలయాచల, కాశ్మీర, కేదార మొదలగు పర్వతములయందు విశేషముగా యుత్పన్నమగును. దీనియందు అతివస దుంపలాగనుండును. ఇది పాము, తేలు మొదలగు అనేకవిషములను నివారణచేయును.

మరా;—నిర్విష యని ఈ దేశమందు నాకతెలియ పేరువాడెదరు. దానిని దేశభాషయందు (అనగా తెలుగు పేరు) బండిగురువింద తీగయనెదరు, అది సర్వత్రా దొరకును.

దంతిచెట్టు పేర్లు.

శ్లో॥ నాగదంతీ శ్వేతఘంటా మధుపుష్పా విశోధనీ ।
నాగస్ఫోతా విశాలాక్షీ నాగధాత్రీ విషతుణా ॥

నాగదంతీ, శ్వేతఘంటా, మధుపుష్పా, విశోధనీ, నాగస్ఫోతా, విశాలాక్షీ, నాగధాత్రీ విషతుణా, (సర్పతుష్టీ, సర్పదంతీ, నాగినీ, ఇవి దంతిచెట్టు సంస్కృతనామములు. హిందీ—నాగదంతీ. కన్నడము—నాగదంతి. Scientific (Ixcliotropum Indicvm)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ నాగదంతీ కటుస్తిక్తా రూక్షోష్ణా కఫాపహా ।



మేధాకృద్విష దోషఘ్నీ పాచనీ శుభదాయినీ ।
గుల్మశూలోదరవ్యాధి కంఠదోష నికృంతనీ ॥

దంతిచెట్టు కారముగ, చేదుగ, రూక్షముగ, వాతహరముగ, కఫనాశముగ, మేధాజనకముగ, విషదోషహరముగ, జీర్ణకారిగ, శుభ్రదాయకముగ యుండును. మరియు గుల్మరోగము, శూలము, ఉదరము, కంఠదోషమును నివారణచేయును.

వివరణము.

దంతిచెట్టు సామాన్యవృక్షము. ఇది అరణ్యములలోను, చేలలోను, సర్వత్రా విశేషముగా యుండును. దీనికొమ్మపై బెరడు మందముగ, పైన తెలుపుగ, లోపట ముదురురంగుగా యుండును. దీనికి ప్రతి ఆకుమొదటను, తీక్ష్ణమగు పొడవుగల ముండ్లుండును. ఆకులు గోలగా, మందముగా, కొనసన్నగా యుండును. పూలు గుత్తులు గుత్తులుగా తెల్లనివిగ గలిగి సన్నగా పూయును. కాయలు గుత్తులుగా, చిన్నవిగా, గుండ్రముగా యుండును. దేశీయవైద్యులు అనువిధములయందు దీనిని విశేషముగా యుపయోగింతురు. ఈదంతిచెట్టు కొమ్మలు మొదలగు నన్నిభాగములను విశేషముగా వేరువేరుగ నుపయోగింతురు.

కసివెంద చెట్టుపేరు.

శ్లో॥ కాసమర్దో రిమర్దశ్చ కాసారిః కాసమర్దకః ।
కాలః కనక ఇత్యుక్తో జారణో దీపకశ్చసః ॥

కాసమర్ద, అరిమర్ద, కాసారి, కాసమర్దక, కాల, కనక, జారణ, దీపక, (కర్కశ, కాలకత, విమర్ద ఇవి కసివెందచెట్టు సంస్కృతనామములు. హిందీ—కసౌంది. కన్నడము—కాసవింద. Scientific (Senna Sophora)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కాసమర్దః సతిక్తోష్ణో మధురః కఫవాతనుత్ ।
అజీర్ణకాస పిత్తఘ్నః పాచనః కంఠశోధనః ॥

కసివెంద చేదుగ, వేడిగ, మధురముగ, జీర్ణకారిగ, కంఠమును శోధించునదిగ యుండును. మరియు కఫమును, వాతమును, అజీర్ణమును, దగ్గును, పిత్తమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కాసమర్ద దలంరుచ్యం వృష్యంకాస విషాస్రజిత్ ।
మధురం కఫవాతఘ్నం పాచనం కంఠశోధనం ॥
విశేషతః కాసహరం పిత్తఘ్నం గ్రాహకం లఘు ॥

కసివెంద ఆకు రుచికరముగ, ధాతువృద్ధిగ, కాసనాశకముగ, విషహరముగ, రక్తదోష వినాశకముగ, మధురముగ, కఫమును, వాతమును హరించునదిగ, జీర్ణకారిగ, కంఠమును శోధించునదిగ యుండును. మరియు విశేషించి దగ్గును, పిత్తమును హరించునదిగ, మలబద్ధముగ, తేలికగ యుండును.

మరియు సుశ్రుతసంహిత.

శ్లో॥ మధురః కఫవాతఘ్నః పాచనః కంఠశోధనః ।
విశేషతః పిత్తకరః సతిక్తః కాసమర్దకః ॥

కసివెంద మధురముగ, కఫమును, వాతమును హరించునదిగ, కంఠమును శోధించునదిగ యుండును. మరియు విశేషించి, పిత్తకరముగ, చేదుగ యుండును.

మరియు.

శ్లో॥ కాసమర్ద్దోగ్నిదః స్వర్యః స్వాదుస్తిక్త స్త్రిదోషజిత్ ॥

కసివింద జఠరదీప్తికి, స్వరమునకు హితవైనదిగ, మధురముగ, చేదుగ, త్రిదోషహరముగ యుండును.

వివరణము.

కసివిందచెట్లు క్షుపజాతివి. ఇవి పచ్చని, తెల్లని, ఆకులు భేదములుగలవి. దీని ఆకు, కా ఉమ నలుపురంగుగా, పొడవుగా కొనగలిగి యుండును. పసుపుపచ్చని అందమగు పూవులు పూయును. కాయలు పొడవుగా, బల్లపరుపుగా అలచందకాయలవలె యుండును. బీజములు బల్లపరుపుగా గుండ్రముగా నునుపుగాయుండును. ఇవి సర్వత్ర బీలములగల భూములయందుండును.

పాండుఫలీపేర్లు.

శ్లో॥ పాండుఫలీ స్యాత్పాటలీ ధూసరా వృత్తబీజకా।
భూరిఫలీ తథా పాండుఫలా నైస్త్రాహ్వయాభిదా॥

పాండుఫలీ, పాటలీ, ధూసరా, వృత్తబీజకా, భూరిఫలి, పాండుఫలా ఇవి పాండుఫలీ సంస్కృతనామములు హిందీ—పాండుఫలీ. కన్నడము—పోటరఫల. Scientific (Flnaia Lencopyrns).

గుణమురాజనిఘంటు.

శ్లో॥ శిశిరా పాండురఫలీ గౌల్యా కృచ్ఛ్రార్తి దోషహా।
బల్యా పిత్తహరా వృష్యా మూత్రాఘాతనివారిణీ॥

పాండుఫలీ శీతలముగ, గౌల్యముగ, మూత్రకృచ్ఛ్రహరముగ, బలకరముగ, పిత్తహరముగ, ధాతువృద్ధిగ, మూత్రఘాతనివారణముగ యుండును.

మరియుని ఘంటురత్నాకరము.

శ్లో॥ పాండుఫలీతు మధురా బల్యా వృష్యాచ శీతలా।
మూత్రాఘాతం పిత్తరోగం మూత్రకృచ్ఛ్రాన్ని స్రుద్గయేత్॥

పాండుఫలీ మధురముగ, బలకరముగ, ధాతువృద్ధిగ, శీతలముగ యుండును. మరియు మూత్రఘాతమును, పిత్తరోగమును, మూత్రకృచ్ఛ్రమును, రక్తదోషమును హరించును.

తమలపాకుపేర్లు.

శ్లో॥ తాంబూలీ నాగవల్లీచ నాగినీ నాగవల్లికా।
దివాభీష్టా పర్ణలతా తాంబూలీ ర్నాగవల్లరీ॥

తాంబూలీ, నాగవల్లీ, నాగినీ, నాగవల్లికా, దివాభీష్టా, పర్ణలతా, తాంబూలీ, నాగవల్లరీ, (తాంబూలవల్లీ, సప్తశిరా, సప్తలతా, ఫణివల్లీ, భుజంగలతా, భక్ష్యపత్ర, తాంబూలవల్లికా, పర్ణగృహాశయ, ముఖభూషణ, తాంబూల, భుజగలతా ఇవి తమలపాకు సంస్కృతనామములు. హిందీ—నాగరపాన. కన్నడము—నాగరవల్లీ, యలెవల్లీ. అరవము—వెత్తిలై. ఆంగ్లము. Betel. Scientific Piper Betle).



తమలపాకుభేదములు రాజనిఘంటు.

శ్లో॥ సాశ్రీవాట్యామ్లవాటాది నానాగ్రామస్థాన భేదాద్విభిన్నా।
ఏకాప్యేషా దేశమృత్స్నా విశేషా న్నానాకారం యాతి కామేగుణేచ॥

శ్రీవాటి, అమ్లవాటి మొదలగు భేదములచేతను, నానాగ్రామస్థల మృత్తిక, జలభేదముల చేతను తమలపాకు నానాకారములను గుణభేదములను గలిగియుండును.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ నాగవల్లీ కటుస్తీక్ష్ణా తిక్తా పీనస వాతజిత్।
కఫ కాస హరారుచ్యా దాహ కృద్దీపనీపరా॥

తమలపాకు కారముగ, తీక్ష్ణముగ, చేదుగ, రుచికరముగ, తాపజనకముగ, జఠరదీపనముగ యుండును. మరియు పీనసము, వాతమును, కఫమును, దగ్గును హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ తాంబూలం విశదం రుచ్యం తీక్ష్ణోష్ణం తువరంసరం।
వశ్యం తిక్తం కటుక్షారం రక్తపిత్తకరం లఘు॥
బల్యం శ్లేష్మాస్యదౌర్గంధ్యమలవాత శ్రమాపహం॥

తమలపాకు ఉచ్ఛ్రముగ, రుచికరముగ, తీక్ష్ణముగ, వేడిగ, వగరుగ, విరేచనకారిగ, వశ్యకరముగ, చేదుగ, కారముగ, క్షారముగ, రక్తపిత్తజనకముగ, తేలికగ, బలప్రదముగ యుండును. మరియు కఫమును, ముఖదుర్గంధమును, మలమును, వాతమును, శ్రమను హరించును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ తాంబూలం కటుతిక్తముష్ణమధురం క్షారం కషాయాన్వితం వాతఘ్నం
కృమినాశనం కఫహరం దుఃఖస్య విచ్ఛేదనం। స్త్రీసంభాషణ భూషణం
ధృతికరం కామాగ్ని సందీపనం తాంబూలే విహితా త్రయోదశ గుణాః
స్వర్గేపితే దుర్లభాః॥

తమలపాకు కారముగ, చేదుగ, వేడిగ, మధురముగ, క్షారముగ, వగరుగ యుండును. మరియు వాతమును, కృమిని, కఫమును, దుఃఖమును హరించును. స్త్రీ సంభాషణయందు భూషణము వంటిది. ధారణశక్తిని కామాగ్నిని కలిగించునది. ఈప్రకారము తమలపాకు పదమూడు గుణములుగలది. మరియు స్వర్గవాసులకుకూడా దుర్లభమైనది.

శ్రీవాటితమలపాకుగుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్రీవాటీ మధురా తీక్ష్ణా వాత పిత్త కఫాపహా।
రసాఢ్యా సురసా రుచ్యా విపాకే శిశిరాస్మృతా॥

శ్రీవాటితమలపాకు మధురముగ, తీక్ష్ణముగ, వాతమును, పిత్తమును, కఫమును, హరించునదిగ, రసాధికముగ, యోగ్యమైన రసముగలదిగ, రుచికరముగ, పక్వమందు చల్లదనముగ యుండును.

అమ్లవాటి పర్ణగుణము రాజనిఘంటు.

శ్లో॥ స్యాదమ్లవాటీ కటుకామ్లతిక్తా తీక్ష్ణా తథోష్ణా ముఖపాకకర్త్రీ॥
విదాహ పిత్తాస్ర వికోపనీచ విష్టంభదా వాతనిబర్హణీచ॥

అస్వపాటీతమలపాకు కారముగ, వెలుపుగ, చేదుగ, తీక్ష్ణముగ, వేడిగ, ముఖమునకు ... ము చేయునదిగ, దాహకరముగ, పిత్తమును, రక్తమును, కుపితముచేయునదిగ, మలబద్ధకరముగ, వాత హారముగయుండును.

పాతసీపర్ణగుణము రాజనిఘంటు.

శ్లో॥ సరసా మధురా తీక్ష్ణా కటురూష్ణా చ పాచనీ।
గుల్మోదరాధ్మానహరా రుచికృద్దీపనీ పరా॥

పాతసీతమలపాకు మధురముగ, తీక్ష్ణముగ, కారముగ, వేడిగ, జీర్ణకారిగ, రుచిజనకముగ, జఠరదీపనముగ యుండును. మరియు గుల్మమును, ఉదరమును, కడుపుఉబ్బరమును హరించును.

ఆంధ్రదేశోద్భవ పోటకులి పర్ణగుణము. రా. ని, ౦

శ్లో॥ ఆంధ్రీపటులికానామ కషాయోష్ణా కటుస్తథా।
మలాపకర్షా కంఠస్య పిత్తకృద్వాతనాశనీ॥

ఆంధ్రదేశమందుపుట్టినదగు పటులికాతమలపాకు వగరుగ, వేడిగ, కారముగ, కంఠమలము శోధనదిగ, పిత్తజనకముగ, వాతనాశకముగ యుండును.

మాలవప్రోద్భవాంగార పర్ణగుణము రాజనిఘంటు.

శ్లో॥ నామ్నా న్యామ్లరసాను తీక్ష్ణ మధురారుచ్యా హిమాదాహనుత్ పిత్తోద్రే
క హరాను దీపనకరీ బల్యా ముఖామోదినీ। స్త్రీసౌభాగ్య వివర్ధనీ మద
కరీ రాజ్ఞాం సదావల్లభా గుల్మాధ్మాన విబంధభిచ్ఛకధితా సామాలవేత్థస్థితా॥

మాలవోద్భవ అంగారతమలపాకు వెలుపుగ, తీక్ష్ణముగ, మధురముగ, రుచికరముగ, శీతలముగ, దాహశాంతిగ, పిత్తహరముగ, జఠరదీపనముగ, బలప్రదముగ, నోటికిసుగంధమును కలిగించునదిగ, స్త్రీయొక్క సౌభాగ్యమును వృద్ధిపరచునదిగ, మదకరముగ, రాజులకువల్లభగా యుండును, మరియు గుల్మమును, కడుపుఉబ్బరమును, మలబద్ధమును నివర్తిచేయును.

సముద్రజాత పర్ణగుణము రాజనిఘంటు.

శ్లో॥ హైమవతేయా కటు స్తీక్ష్ణా హృద్యో దీర్ఘదలావసా।
కఫ వాత హరారుచ్యా కటుర్దీపన పాచనీ॥

సముద్రదేశపు తమలపాకు కారముగ, తీక్ష్ణముగ, మనఃప్రియముగ, పొడవుగలఆకుగ, కఫహరముగ, వాతనివారకముగ, రుచికరముగ, కటువుగ, జఠరదీపనముగ, జీర్ణకారిగ యుండును.

తాంబూల విశేషగుణము రాజనిఘంటు.

శ్లో॥ సద్యఃప్రోత్థితభక్షితం ముఖరుజాజాడ్యావహం దోషకృద్దాహారోచక రక్త
దాయి మలకృద్విష్టంభి వాంతిప్రదం। యత్పూగయో జలపాన పోషితరసం
తత్పుచ్ఛిరాత్ప్రోత్థితం తాంబూలీ దలముత్తమంచ రుచికృ ద్వర్ణ్యం త్రిదో
షార్తిహృత్॥

తీగనుండికోసిన తమలపాకునువెంటనే భక్షించిన ముఖదోషమును, జడత్వమును, త్రిదోషములను, దాహమును, అరుచిని, రక్తవికారమును, మలమును, మలబద్ధమును, వాంతిని కలిగించును. ఆ ఆకును రాలాదినములవరకు నీటిచే తడుపుచూయుంచినచో శ్రేష్ఠమైనది, మరియు రుచిజనకముగ, శరీరకాంతిని కలిగించునదిగ, త్రిదోషహరముగ యుండును.



పాలితతమలపాకు గుణము.

శ్లో॥ తత్పర్ణ జీర్ణాని రసాతిరుచ్యా సుగంధితీక్ష్ణా మధురాతిహృద్యా।
సందీపనా పుంస్త్వకరాతి బల్యావిరేచన వక్త్రసుగంధికారిణీ॥

పాలిత నిలవయుండిన తమలపాకు అమితరసముతో కూడినదిగ, అమితరుచికరముగ, సుగంధముగలదిగ, తీక్ష్ణముగ, మధురముగ, అమిత మనఃప్రియముగ, జఠరదీపనముగ, పుంస్త్వకరముగ, బలప్రదముగ, విరేచనకారిగ, నోటికి సుగంధమును కలిగించునదిగ యుండును.

నలుపు, తెలుపుఆకులగుణము రాజనిఘంటు.

శ్లో॥ కృష్ణంపర్ణం తిక్తముష్ణం కషాయం ధత్తేదాహం వక్త్రజాడ్యమలంచ।
శుభ్రంపర్ణం శ్లేష్మ వాతామయఘ్నం పథ్యం రుచ్యం దీపనం పాచనంచ॥

నల్లతమలపాకు చేదుగ, వేడిగ, వగరుగ యుండును. మరియు దాహమును, ముఖజాడ్యమును, మలమును హరించును. తెల్లనితమలపాకు కఫమును, వాతమును హరించును. పథ్యకరముగా యుండును. రుచికలిగించును, జఠరదీపనముగలది. జీర్ణశక్తిని కలిగించును.

ఈనెలు మొదలగువానిగుణము రాజనిఘంటు.

శ్లో॥ శిరాపర్ణస్య వైశద్యం కుర్యాత్ర ప్యస్రహృద్రసః।
ఛిన్నం త్వగ్దోషదం తస్యాభక్షి శేత సితంసదా॥

తమలపాకులయందలి ఈనెలు వైశద్యకరముగ, రక్తధాతువును, రసధాతువును హరించునదిగయుండును. తెల్పిన, రొండిన తమలపాకులు చర్మదోషమును, దంతరోగమును, ముఖరోగమును కలిగించును.

మరియు వికారతిమిరభాన్కర.

శ్లో॥ పర్ణమూలే భవేద్వ్యాధిః పర్ణాగ్రే పాపసంచయః। చూర్ణపర్ణం హరేదా
యుః శిరాబుద్ధి వినాశినీ॥ అయుగ్రే యశోమూలే మధ్యేలక్ష్మీ వ్యవస్థి
తా। తస్మాదగ్రంచ మూలంచ మధ్యంపర్ణంచ వర్జయేత్॥ చూర్ణాధిక్యం
హరతిగంధ మహాదిపూగం పూగంతథాధికదలంచ సుగంధికారి। తాం
బూల ముత్తమమిదం రసనాగ్రభిన్నపర్ణం నిశాస్వధిక ఖండితపర్ణమహ్ని॥

తమలపాకు కొడిమను భక్షించుటచే, అనేకవ్యాధులు కలుగును. ఆకుచివరను భక్షించిన పాపము సంభవించును. ఆకు చూర్ణమునుభక్షించిన ఆయువునశించును. తమలపాకులోని ఈనెలు భక్షించిన, బుద్ధినశించును. తమలపాకుయొక్క చివరను ఆయువున్ను, ఆకుయొక్క కొడిమయందు యశస్సున్ను, ఆకుయొక్క మధ్యఈనెయందు లక్ష్మిన్ని యుండునుగాన, ఆకుచివరను కొడిమను, మధ్యనయున్న పెద్దఈనెను, తీసివేసి భక్షణచేయవలెను.

తాంబూలమును వేయునప్పుడు, సున్నము అధికముగావేసిన సుగంధమును హరించును. పోక అధికమైన రోగమును కలిగించును. తమలపాకు అధికమైన సుగంధమును కలిగించును. చివరకునోరియు ఆకులు పగలును, భక్షణచేయుట. ఉత్తమతాంబూలము ... న్న ఆకులు రాత్రియందు, అధికముగా తెగిఉన్న లవిధిగా యున్నదగును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ పర్ణాధిక్యే దీపనరంగదాత్రీ పూగాధిక్యే హానదా కృచ్ఛదాత్రీ।
సారాధిక్యే ఖాదిరే శోషదాత్రీ చూర్ణాధిక్యే పిత్తకృ ద్వ్యాతిగంధా

తాంబూలభక్షణమందు ఆకులు అధికముగా నుండిన, జఠరదీపనమును గలిగించును. శక్తి దాయకమైనట్టిది, పోకలధికముగా యుండిన, రూక్షత్వమును, మూత్రబద్ధమును గలిగించును. సున్నము అధికమైన యెడల పిత్తమును కలిగించి, శ్వాస కాసాదులకు కారణమగును, కోపమును గలిగించును, సున్నమధికమైన యెడల పిత్తమును కలిగించి, నోరు పొక్కజేయును.

ఫలగుణము ఆత్రేయసంహిత.

శ్లో॥ నాగవల్లీ ఫలంహృద్యం సుగంధి కఫవాతజిత్ ॥

తమలపాకు కాయ మనఃప్రియముగ, సుగంధముగ, కఫమును, వాతమును హరించునదిగ యుండును.

పర్ణరహితపోకగుణము రాజనిఘంటు.

శ్లో॥ అనిధాయ ముఖేపర్ణం పూగంఖాదతియోనరః ।
మతిభ్రంశో దరిద్రఃస్యా దంతే స్మరతినోహరిం ॥

ఏమనుష్యుడు తమలపాకులు లేకుండా, పోకను భక్షించునో వానికి, మతిభ్రంశమును, దారిద్ర్యమును కలుగును. మరియు అంతమందు ఈశ్వరస్మరణ కలుగదు.

మరియు.

శ్లో॥ వినాపర్ణం ముఖేదత్వా గువాకం భక్షయేద్యది ।
తావద్భవతి చాండాలో యావద్గంగాం నగచ్ఛతి ॥

ఏమనుష్యుడు తమలపాకు లేకుండా పోకను భక్షించునో, ఆమనుష్యుడు గంగానదికి వెళ్లి స్నానము చేయువరకు చండాలుడుగా నెంచబడును.

సున్నగుణము రాజనిఘంటు.

శ్లో॥ చూర్ణం చార్జున వృక్షజం కఫహరం గుల్మఘ్న మర్కద్వయం శోషఘ్నం
కుటజం కరంజజనితం వాతాపహం రుచ్యదం । పిత్తఘ్నం జలజం బలాగ్ని
రుచిదం శైలాహ్వయం పిత్తదం స్ఫాటిక్యం దృఢదంతపంక్తి జననం శుక్త్యా
దిజం రూక్షదం ॥

తెల్లమద్దిక్షారములో తయారుచేస్న సున్నము, కఫమును, గుల్మమును హరించును. జిల్లేడు, యెర్రజిల్లేడు క్షారములతో చేస్న సున్నము శోషనుహరించును. కొడిశపాల, కానుగక్షారములతో చేస్న సున్నము, వాతమును హరించును, రుచిని కలిగించును. ముత్యపుసున్నము, పిత్తహరముగ, బలప్రదముగ, జఠరదీపనముగ, రుచికరముగ యుండును. పర్వతములు మొదలగు గనులనుండి తీస్న రాతిసున్నము పిత్తము చేయును. స్ఫటికపు రాతిసున్నము దంతపంక్తులను దృఢపరచును. ముత్యపుచిప్పలు మొదలగు వానిసున్నము రూక్షమైనది.

తాంబూలనిషేధము సుషేణసంహిత.

శ్లో॥ నన్నేత్రరోగే నచరక్తపిత్తే క్షతేన వాతేన విషేనశోషే ॥
మదాత్యయే నాపిచ మోహమూర్ఛా హ్వశ్వాసేను తాంబూల ముశంతివైద్యాః ॥

నేత్రరోగి, రక్తపిత్తరోగి, క్షతక్షయరోగి, వాతరోగి, విషరోగి. శోషరోగి, మదాత్యయరోగి, మోహరోగి, మూర్ఛరోగి, శ్వాసరోగి, తాంబూల భక్షణచాయకూడదు.



మరియు.

శ్లో॥ తాంబూలమహితం ప్రోక్తం శరీరే రూక్షదుర్బలే ।
జ్వరాస్య శోషపిత్తాస్ర మదమూర్ఛాభిఘాత రోగిణాం ॥

తాంబూలము రూక్షశరీరికి, దుర్బలశరీరికి, జ్వరరోగికి, ముఖశోషగలవానికి, రక్తపిత్తరోగికి, మదరోగికి, మూర్ఛరోగికి, నేత్రరోగికి హితమైనదికాదు.

మరియుబ్రహ్మవైవర్తపురాణే.

శ్లో॥ తాంబూలం విధవాస్త్రీణాం యతీనాం బ్రహ్మచారిణాం ।
తపస్వినాంచ విప్రేంద్ర గోమాంససదృశం ధ్రువం ॥

తాంబూలము విధవాస్త్రీకి, యతికి, బ్రహ్మచారికి, తపస్వికి, గోమాంసముతో సమానమైనది.

వివరణము.

తమలపాకుతీగె భారతభూమియందంతటను, సాగుచేయబడుచున్నది. ఇది దేశభేదములను బట్టి అనేకభేదములనుపొంది గుణభేదములు గలదిగాకూడాయున్నది. ఇది అవిసె, ములగ, బాదిద మొదలగు చెట్లుపాదుగాజేసి దానిపైకెక్కించి తమలపాకు గట్టెదరు. అన్నిటికంటెను కాశి పట్టణ ము శాఖలు మొదలు దేవికేవ్వ. దీనిముఖ్యముగజాతిభేదము క్రీవాటి, అర్లవాటి క్రీవాటియనగా కేశవాటి అను అర్లవాటియనగా కంభీరాకు మదళవాసన, పొగరుగలిగి, అమ్మందము గాయుండును. కంభీరాకు చిత్తూరిజిల్లా, మొదలగు దక్షిణదేశమందు విరివిగాయుండును.

రేలచెట్టుపేర్లు.

శ్లో॥ ఆరగ్వధో రాజవృక్షః శమ్యాకశ్చతురంగులః ।
ఆరేవతో వ్యాధిఘాతః కృతమాలః సువర్ణకః ॥
కర్ణికారో దీర్ఘఫలః స్వర్ణాంగః స్వర్ణభూషణః ॥

ఆరగ్వధ, రాజవృక్ష, శమ్యాక, చతురంగుల, ఆరేవత, వ్యాధిఘాత, కృతమాల, సువర్ణక, కర్ణికార, దీర్ఘఫల, స్వర్ణాంగ, స్వర్ణభూషణ, (జనరమల్, చక్రపరివ్యాధ, సమ్యాక్, మంథాన, రోచన, స్వర్ణద్రుమ, హిమప్రవ్య, రాజతరు, కండూఘ్న, మహాకర్ణికార, జ్వరాంతక, ఆరుజ, స్వర్ణప్రసూన, శ్వర్ణద్రు, విషఘ్నచన, కర్ణాభరణక, మహారాజద్రుమ, ఆరోగ్యశింబీ, వ్యాధ్యంతక, అమహా, స్వర్ణపాకీ, శదనా, సుందరీ, హేమపుష్పా, కోషఫలికా, నక్తమాల, స్వర్ణపుష్ప, పారకఫల, ప్రగ్రహ, ద్రుమోత్పల, స్వర్ణాటు, ప్రగ్రహా ఇవి రేలచెట్టు సంస్కృతనామములు. హిందీ — అమలతాసు, ఘునుబహేడా, కిరవారో. కన్నడము — హెగ్గకె. అరవము — కొన్నై. Scintific (Cassia fistnla).

గుణమురాజనిఘంటు.

శ్లో॥ ఆరగ్వధోతి మధురః శీతః శూలాపహారకః ।
జ్వర కండూ కుష్ఠ మేహ కఫ విష్టంభనాశనః ॥

రేల అతిమధురముగ, శీతలముగ యుండును. మరియు శూలను, జ్వరమును, దురదను, కుష్ఠును, ప్రమేహమును, కఫమును, మలబద్ధమును నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ఆరగ్వధో గురుఃస్వాదుః శీతలః స్రంసనోగురుః ।
జ్వర హృద్రోగ పిత్తాస్ర వాతోదావర్త శూలనుత్ ॥

కేం. గువుకరముగ, మధురముగ, శీతలముగ, మలములను భేదించునదిగ, బరువుగ యుండును. కఫకరమును, మధురముగ, శీతలముగ, దద్రువు, రుధిరవికారమును, వాతమును, ఉదావర్తమును, మరియు జ్వరమును, హృద్రోగమును, పిత్తమును, రుధిరవికారమును, వాతమును, ఉదావర్తమును, శూలను హరించును.

## పత్రగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పత్ర మారగ్వధస్యాపి కఫమేదో విశోషణం।
జ్వరేదననతం పథ్యం మలదోష సమన్వితే॥

కేలాకు కఫమును, మేదస్సును, శోషింపజేయును. మరియు జ్వరమందు, మలదోషమందు యెల్లప్పుడు పథ్యకరమైనది.

## పుష్పగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పుష్పాణి స్వాదుశీతాని తిక్తాని గ్రాహకాణిచ।
తువరాణి వాతలాని కఫ పిత్త హరాణిచ॥

కేలపువ్వు మధురముగ, శీతలముగ, చేదుగ, మలబద్ధకరముగ, వగరుగ, వాతలముగ, కఫమును, పిత్తమును హరించునదిగ యుండును.

## పుష్పకర్ణిక గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కర్ణికారః సరః తిక్తః కటూష్ణః కఫ శూలహా।
ఉదర క్రిమి మేహఘ్నో వ్రణ గుల్మహరో నృప॥

పుష్పకర్ణిక సారకముగ, చేదుగ, కారముగ, వేడిగ యుండును. మరియు కఫమును, శూలను, ఉదరరోగమును, క్రిమిని, ప్రమేహమును, వ్రణమును, గుల్మమును హరించును.

## ఫలగుణము భావప్రకాశ.

శ్లో॥ తత్ఫలం స్రంసనం రుచ్యం కుష్ఠ పిత్త కఫాపహం।
జ్వరేతు సతతం పథ్యం కోష్ఠ శుద్ధికరంపరం॥

కేలకాయ మలమును భేదించునదిగ, రుచికరముగ, కుష్ఠును, పిత్తమును, కఫమును హరించునదిగ, జ్వరమందుయెల్లప్పుడు పథ్యకరముగ, కోష్ఠమును శుద్ధిపరచుటకుత్తమ మైనదిగాయుండును.

## గుజ్జుగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ మజ్జాతు మధురాపాకే స్నిగ్ధాబాగ్ని వివర్ధినీ।
రేచకా పిత్తవాతానాం నాశకా సముదాహృతా॥

కేలకాయలోనిగుజ్జు మధురపక్వముగ, స్నిగ్ధముగ, జఠరదీపనముగ, విరేచనకారిగ యుండును. మరియు పిత్తమును, వాతమును, నాశముచేయును.

## వేరుగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కృతమాలస్యమూలంతు దుగ్ధేన సహపాచయేత్।
వాతరక్తం నిహంత్యాశు దద్రుమండలకాన్యపి॥

పాలలోయుడికించిన కేలవేరు వాతరక్తమును, దద్రులను, మండలకుష్ఠును హరించును.

## ద్రాక్షికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ ఆరగ్వధస్య పిత్తాస్ర వాతోదావర్త శూలహృత్।
కండూ మేహ శ్వాస కాస కృమి కుష్ఠ జ్వరాపహః॥



కేలదానికము పిత్తమును, రక్తదోషమును, వాతమును, ఉదావర్తమును, శూలను, దశ దము, ప్రమేహమును, శ్వాసము, దగ్గును, కృమిని, కుష్ఠును, జ్వరమును హరించును.

## వివరణము.

కేలరాలాగొప్పవృక్షము ఇది అరణ్యములయందును, పర్వతములయందును విశేషముగా యుండును. దీనికర్ర చాలాగట్టిది. మాన్నుపై బొటపై రెలుపుగాయుండి లోపటభాగముపచ్చగా యుండును. బొటదీన్ని కర్ర మెరుపురంగుగాయుండును. ఆకులు బర్రెకొడిశపాల ఆకులవలెయుండును. ఈఆకులను పుగాపమైనచెట్టు చుట్టుకు కాల్చెదరు. దీనిపూలలు పసుపుపచ్చనిరంగుగాపూలిగలగా పెరిలాడుచుండును. కాయలు రెండుఅడుగులు మొదలు అడుగు పొడవుయుండి గుండ్రముగా శ్రీవశ యుండును. కాయలలో అరలుగా బిగటగలిగిన విత్తులుండును. కాయవిచ్చునప్పుడులో అవిపచ్చగా యుండును. కాయలలో గుజ్జుగలిగినవి వాసన దుర్వాసనగను యుండును. దీనిఆకులనుకొందరు, ఆకులను కాయలోనిగుజ్జునందు విరేచనము చేయు గుణములను. విరేచనము కావలసినవారలు ఆకులినప్పుడు పచ్చడిచేసి భక్షించెదరు. కాయలోనిగుజ్జును భక్షించెదరు. దీనికాయలోని గుజ్జుమాత్ర వాలుగు మాషములు. ఇదిసర్వత్రానిదోషము.

## కొడిశపాలచెట్టుపేర్లు. (తెల్లపాల)

శ్లో॥ కుటజో మల్లికాపుష్పః కలింగో గిరిమల్లికా।
వత్సకః కుటజః కోటివృక్షకశ్శక్రభూరుహః॥

కుటజా, మల్లికా, కలింగ, గిరిమల్లికా, వత్సకా, కుటజ, కోటివృక్షక, శక్రభూరుహ, (కుటజ, కీట, కాలింగ, శక్రశాఖీ, ఇంద్రయవఫల, వృక్షక, పాండురద్రుమ, వరతిక్తా, శకాహ్వయ, శక్ర, పాండుర, కటుక, కుటక, కౌటజ, తిక్తక, రక్తనాశక, శకాహ్వయ, కాహ్వ, ప్రావృష్య, శక్రపాదప, సంగాహీ, పాండుద్రుమా, ప్రావృషేణ్యా, మహాగంధా, ఇంద్రవృక్ష, శక్రశాఖ, గిరిజ, కలిఙ, ఇవి కొడిశపాల (తెల్లపాలచెట్టు సంస్కృతనామములు. హిందీ — కుడా, కుర్చియా. కన్నడము — కొడసిగె, కొడమురక, కరికొడసిగెయుమార. అరవము — వెప్పాలై. Scientific (Holarrhena ansidysenterica).

## గుణము రాజనిఘంటు.

శ్లో॥ కుటజః కటుతిక్తోష్ణః కషాయ శ్చాతిసారజిత్।
తత్రాస్రితోస్ర పిత్తఘ్నః త్వగ్దోషార్శో నికృంతనః॥

కొడిశపాల కారముగ, చేదుగ, వేడిగ, వగరుగ, అతిసార హరముగ యుండును తెల్లకొడిశపాల రక్తపిత్తమును, చర్మదోషమును, మొలలను హరించును.

## మరియు భావప్రకాశ.

శ్లో॥ కుటజః కటుకోరూక్షో దీపనస్తువరో హిమః।
అర్శోతిసారపిత్తాస్ర కఫతృష్ణామ కుష్ఠనుత్॥

కొడిశపాల కారముగ, రూక్షముగ, జఠరదీపనముగ, వగరుగ, శీతలముగ యుండును. మరియు మొలలను, అతిసారమును, పిత్తమును, రక్తదోషమును, కఫమును, దాహమును, ఆమమును, కుష్ఠును హరించును.

## మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ కుటజః కటుకస్తిక్తః కఫపిత్తాతి సారనుత్।

కొడిశపాల కారముగయుండును. మరియు ప్లీహము, కఫమును, పిత్తమును, అతిసారము ను హరించును.

తెల్లకొడిశపాలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతస్తు కుటజ స్తిక్తః కటుకోష్ణోగ్నిదీపకః। పాచకస్తువరో రూక్షో గ్రాహీ జ్వ
రో రక్తదోషకః॥ కుష్ఠాతిసార పిత్తాస్రః కఫతృష్ణాకృమిహామవతః। 
రంభాముంద దాహాంద నాశయే దితికీర్తితః॥

తెల్లకొడిశపాల చేదుగ, కారముగ, వేడిగ, జఠరదీపనముగ, శీఘ్రకారిగ, వగరుగ, రూక్ష ముగ, మలబద్ధముగ యుండును. మరియు రక్తదోషమును, అతిసారమును, పిత్తమును, మొలలను, కఫ మును, దాహమును, కృమిని, జ్వరమును, ఆమమును, తాపమును నాశము చేయును.

చక్కగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కుటజస్యత్వ వాతిక్తా సర్వాతిసారనాశినీ।

కొడిశపాలచెక్క— అతిచేదుగలది. సమస్త అతిసారములను హరించునది.

పుష్పగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పుష్పంతు వత్సకస్యోక్తం తువరం చాగ్నిదీపకం। తిక్తం శీతం వాతలంచ ల
ఘు పిత్తాతిసారనుత్॥ రక్తదోషం కఫం పిత్తం కుష్ఠంచైవాతిసారకం। కృ
మీంశ్చైవ హరేదే తదుక్తం పూర్వైర్వైద్యసూరిభిః॥

కొడిశపాల (తెల్లపాల) పుష్పము వగరుగ, జఠరదీపనముగ, చేదుగ, శీతలముగ, వాతక రముగ, తేలిక యుండును. మరియు పిత్తాతిసారమును, రక్తదోషమును, కఫమును, పిత్తమును, కుష్ఠు ను, అతిసారమును, కృమిని హరించును.

కాయకూర గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ తస్యాశింబీభవంశాకం వ్యంజనం చామవాతజిత్ ।
రుచ్యం కఫఘ్నం రక్తాతిసార కుష్ఠ కృమీంజయేత్ ॥

కొడిశపాల కాయలకూర ఆమవాతహరముగ, రుచికరముగ యుండును. మరియు కఫమును, రక్తాతిసారమును, కుష్ఠును, కృమిని హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కౌటజోద్భవః శీతః కఫతృష్ణామ కుష్ఠజిత్ ॥

కొడిశపాలద్రావకము జఠరదీపనముగలది, కఫమును, దాహమును, ఆమమును, కుష్ఠునుహరించును.

కొడిశపాలవిత్తులపేర్లు. (తెల్లపాలవిత్తులు).

శ్లో॥ ఇంద్రయవాస్తు శక్రాహ్వా శక్రబీజాని వత్సకః।
తథావత్సకబీజాని భద్రజా కుటజాఫలం॥

ఇంద్రయవ, శక్రాహ్వా, శక్రబీజా, వత్సక, వత్సకబీజ, భద్రజా, కుటజాఫల, (భద్రయవా, యవబీజాంతా, కుటజాభిధా, కలింగబీజా, కుటజబీజ, యవ, ఇంద్రసుత, కలింగ, కాలింగ, కౌటజా, యవ) బీజాంతా, కుటజాభిధా, శక్రాశన, శక్రాహ్వ, ఐంద్రయవ, శక్రకుయవ, కలింగ ఇవి కొడిశపాల (తెల్లపాలవి త్తుల సంస్కృతనామములు. హిందీ—ఇంద్రజౌ. కన్నడము—కోడసిగయబీజ. అరవము—కొడిశప్పాలై.

Scientific (Seeds of Hoearrhena andidysenterica)



గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఇంద్రయవా కటు స్తిక్తా శీతా కఫ వాత రక్త పిత్తహరా।
దాహాతిసారశమనీ నానాజ్వర దోషశూల మూలఘ్నీ॥

కొడిశపాలవిత్తులు (తెల్లపాలవిత్తులు) కారముగ, చేదుగ, శీతలముగ యుండును. మరియు కఫమును, వాతమును, రక్తపిత్తమును, తాపమును, అతిసారమును, నానాజ్వరదోషములను, శూలము హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ ఇంద్రయవం త్రిదోషఘ్నం సంగ్రాహి కటుశీతలం।
జ్వరాతిసార రక్తార్శో వమి వీసర్పకుష్ఠనుత్ ॥
దీపనం గుదకీలాస్ర వాతాస్ర శ్లేష్మశూలజిత్ ॥

కొడిశపాలవిత్తులు త్రిదోషహరముగ, మలబద్ధముగ, కారముగ, శీతలముగ, జఠరదీపనము గ యుండును. మరియు జ్వరమును, అతిసారమును, రక్తమొలలను, వాంతిని, విసర్పమును, కుష్ఠును, గుదరోగములను, రక్తదోషమును వాతరక్తమును, కఫమును, శూలను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ వత్సకస్యతు బీజంచ కటుతిక్తంచ శీతలం। గ్రాహకం పాచనం దోష్ణం బా
గ్నిదీప్తికరంపరం॥ వాతరక్తం కఫం దాహం పిత్తం నానాజ్వరంతథా। తృ
లమర్శశ్ఛర్ది సారం త్రిదోషం గుదకీలకం॥ కుష్ఠం కృమి విసర్పామ రక్తా
ర్శో ప్రరుజ ఘ్నీయుగా। శ్రమం చైవ నిహంత్యాశు కథితం మునిపుంగవైః॥

కొడిశపాలబీజములు కారముగ, చేదుగ, శీతలముగ, మలబద్ధముగ, శీఘ్రకారిగ, వేడిగ, జఠరదీపనముగ యుండును. మరియు వాతరక్తమును, కఫమును, తాపమును, పిత్తమును, నానాజ్వర ములను, శూలను, మొలలను, అతిసారమును, త్రిదోషములను, గుదరోగములను, కుష్ఠును, కృమిని, విస ర్పమును, ఆమమును, రక్తమొలలను, రక్తదోషమును, భ్రమను, శ్రమను నాశము చేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ భద్ర యవాసవస్తు పిత్తాస్ర కృమి వీసర్పకుష్ఠనుత్ ॥

కొడిశపాలవిత్తుల ద్రావకము పిత్తమును, రక్తదోషమును, కృమిని, విసర్పమును, కుష్ఠును హరించును.

వివరణము.

కొడిశపాల (తెల్లపాలచెట్లు) రెండుజాతులుగా యుండును. తెల్లకొడిశపాలచెట్టు జా మపండ్లవంటి ఆకులు కలిగియుండును. నల్లకొడిశపాల దానిమ్మఆకులవంటి పొడవు వెడల్పుగల ఆకులు కలిగి, తెల్లదానిఆకులకన్న నలుపురంగుగలిగి యుండును. దీనికాయలు సన్నగా ఆకునకు పై వెల్లరవ పు పొడవుగలిగి నలుపు రంగుగా యుండి కాయ పెరిగినపిమ్మట రెండుకాయల కొనలు కలసికొని యుం డును. దీనికాయ తెంచినను, ఆకుత్రుంచినను పట్టను కాటుపెట్టినను తెల్లనిపాలువచ్చును. ఆపాలు విషతుల్యములు ఇవి చాలా పెద్దవృక్షములుగా పెరుగును. దీని కర్రలతో మంచములు పెట్టెలు పాం కోళ్ళు మొదలగునవి చేయుదురు దీనిని విశాఖపట్టణ జిల్లాలో తెల్లదానిని చిన్నఅంకుడునియు నల్లదా నిని పెద్దఅంకుడునియు పేరులు వాడెదరు. కృష్ణాజిల్లాలో తెడ్లపాలచెట్లనెదరు. దీనిసంస్కృతమాత్ర రెండు నామములు.

దీనికాయలలో నుండియుండెడి అమదివస్తువు గోఘమర్దనముగల పొదవునందు సన్నని బీజము లుండును. దీనిబీజములు విరిచిన లోపల తెల్లని పిండివంటి విత్తులు గింజయుండును. దీనిని ఇంగ్లీషున (గాలీకొపాలుస్త్రులెదురు. తెల్లని వానికాయలోగింజలు మధురముగను, నల్లఅమలవానిగింజలు చేదు గను యుండును, ఈచెట్లు అరణ్యములలో సర్వత్రా దొరకును. బీజములుమాత్ర అయిదు రకములుగా లు ముష్టిరకములవల్ల. వేదుగింజలకు విరోచనము కల్గింపుదురు.

మఙ్గికాయపేర్లు.

శ్లో॥ మదన శ్ఛర్దనః పిండో నటః పిండీతక స్తథా।
కరహాటో మరువకః శల్యశ్చ విషపుష్పకః॥

మదన, ఛర్దన, పిండా, నట, పిండీతక, కరహాట, మరువక, శల్య, విషపుష్పా, (గాలవ, గాల, గోలఫల, మాదల, రాటర, బీజపుష్పక, కంటాల, విషక, ముదుమంద, కంటకీ, కరహాటక, కంటా ఫల, శ్వసన, తుగాల, మరూరక ఇవి మఙ్గికాయ సంస్కృతనామములు. హింద్ — మైనఫల. కన్నడము — రామదృఢ్ధక, మైట్యా, ధారాఫల, నగర, రాఠ, గాల్ల, గ్రంథిఫల, ఘంటాల, వస్తిశోధన, వామక, మలరెన్ను, బోకగెరన్ను. అరవము — మదుకార్రై, మాకారాకాయ్. Scientific (Posopneria anmetorum).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మదనః కటుతిక్తోష్ణః కఫ వాత వ్రణాపహః।
శోఫ దోషాపహాశ్చైవ వమనేవ ప్రశస్యతే॥

మఙ్గికాయ కారముగ, చేదుగ, వేడిగ యుండును. మరియు కఫమును, వాతమును, వ్రణమును, కండూను హరించును. వాంతిచేయించుటకు ప్రశస్తమైనది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ మదనో మధురస్తిక్తో వీర్యోష్ణో లేఖనో లఘుః।
వాంతి కృద్విద్రధిహరః ప్రతిశ్యాయ వ్రణాంతకః॥
రూక్షః కుష్ఠ కఫానాహ శోఫగుల్మ వ్రణాపహః॥

మఙ్గికాయ మధురముగ, చేదుగ, ఉష్ణవీర్యముగ, లేఖనముగ, తేలికగ, వాంతిజనకముగా విద్రధిహరముగ, ప్రతిశ్యాయమును, వ్రణమును అంతమొందించునదిగా, రూక్షముగ యుండును. మరియు కుష్ఠమును, కఫమును, కడుపుబ్బరమును, వాపును, గుల్మమును, వ్రణమును హరించును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ రాఠో వమనకృద్భేదీ పక్వా మాశయ శుద్ధికృత్।
త్వగ్దోష మారుత శ్లేష్మ విష ప్రశమనః స్మృతః।

మఙ్గికాయ వాంతిజనకముగ, విరేచనకారిగ, పక్వాశయమును, ఆమాశయమును, శుద్ధి చేయునదిగ యుండును. మరియు చర్మదోషమును, వాతమును, కఫమును, విషదోషమును శమింపును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మదనః కటుక స్తిక్తో మధురోష్ణశ్చ లేఖనః। లఘూహృద్యో వాంతికారీ వస్తి కర్మాణి చోత్తమః॥ కఫం వాతం వ్రణం శోథ మానాహం విద్రధింతథా।
గుల్మ కుష్ఠం ప్రతిశ్యాయం విషం చార్శోజ్వరంజయేత్॥



మఙ్గికాయ కారముగ, చేదుగ, మధురముగ, వేడిగ, లేఖనముగ, తేలికగ, రూక్షముగా వాంతికారిగ, వస్తికర్మమందు శ్రేష్ఠమైనదిగ యుండును. మరియు కఫమును, వాతమును, వ్రణమును, వాపు ను, కడుపుబ్బరమును, విద్రధిని, గుల్మమును, కుష్ఠమును, ప్రతిశ్యాయమును, విషమును, మొలలను, జ్వర మును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కృష్ణ శ్వేతశ్చ మదనః శీతలో మధురస్మృతః। కటుస్తిక్తశ్చ తువరో వాంతి కృత్కఫనాశనః॥ పక్వామాశయ శుద్ధశ్చ కారకః పిత్తనాశనః। హృద్రోగ నాశకశ్చైవ పూర్వస్మాదుత్తమో గుణైః॥

మఙ్గికాయ నలుపు, తెలుపు భేదములచే రెండువిధములయ్యెను. రెండును, శీతలముగ, మధురముగ, కారముగ, చేదుగ, వగరుగ, వాంతికరముగ, కఫనాశకముగ, పక్వాశయమును, ఆమాశ యమును శుద్ధిచేయునదిగ, పిత్తహరముగ, హృద్రోగనివారకముగ యుండును. మొదటిదానికన్న రెండవది గుణాధికమైనది.

దార్పకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ మదనార్క ఛ్ఛర్ది నేన చతుర్థ జ్వరమాదిహృత్॥

మఙ్గికాయదార్పకము వాంతిజనకముగ, చాతుర్థికజ్వరహరముగ యుండును.

వివరణము.

గ్రంగచెట్టు వృక్షాకారముగా పెరుగును. దీనికి ఆకులుగల చోట్లను కాళ్ల మొదటను ముండ్లుండును. ఇది పచ్చని అయిన రేఖలుగల పూలుకూయును. దీని ఆకులు కొంచము గరుకుగలిగి మెరియుచు గుండ్రముగా కొనగలిగి యుండును. దీనికాయ వంకరగా కులావృతదిగువను దానిమ్మ కాయవలె చిన్నని బొడ్డుగలిగి యుండును. ఇది వాంతి చేయించుట కుత్తమమయ్యెను. గ్రంగచెట్టు పల్లకవును కాయలు గలిగి అరణ్యములలోను, చేలకంచెలలోను, సర్వత్రా యుండును. గ్రంగచెట్టు దీని కర్రలుచేసి యుపయో గింతురు. దీనికాయ నుపయోగింతురు. వానిని రెండుమాసములు. దీనిని పప్పుకూరలు చేసి యుపయో గించిన మంచిది. కుష్ఠ మేమియు లేకనే యుపయోగించు ఆచారముకూడాగలదు.

యర్రవచ్చారె పుష్పపేర్లు.

శ్లో॥ ధాతకీ ధాతుపుష్పీచ తామ్రపుష్పీచ కుంజరా।
సుభిక్షా బహుపుష్పీచ వహ్నిజ్వాలాచ సాస్మృతా॥

ధాతకీ, ధాతుపుష్పీ, తామ్రపుష్పీ, కుంజరా, సుభిక్షా, బహుపుష్పీ, వహ్నిజ్వాలా, (వహ్నిపుష్పీ, ధావనీ, అగ్నిజ్వాలా, పార్వతీ, బహుపుష్పికా, కుముదా, సీదుపుష్పీ, మద్యవాసినీ, గుచ్ఛపుష్పీ, లోధ్రపుష్పిణీ, తీవ్రజ్వాలా, వహ్నిశిఖా, మద్యపుష్పీ, ధాతుపుష్పికా, ధాత్రీ), మదు వాసినీ, సంభుపుష్పీ, లోధ్రపుష్పిణీ, (చమక), ఇవి యర్రవచ్చారెపుష్ప సంస్కృతనామములు. హింద్ — ధాయకేఫూల. ధవయీకేఫూలు. కన్నడము — ధాయిఫూల. Scientific (Woodfordia florilrunda)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ధాతకీ కటుకస్తాచ మదకృద్విష నాశనీ।
పరివాహికాతి సారఘ్నా విసర్ప వ్రణనాశినీ॥

యఱ్ఱపచ్చారెళ్లపువ్వు కారముగ, వేడిగ, మదకరముగ యుండును. మరియు విషమును, ప్రవాహికను, (అజీర్ణభేదనములు) అతిసారమును, విసర్పమును, వ్రణమును నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ధాతకీ కటుకాశీతా మృదుకృత్తువరాలఘుః।
తృష్ణాతిసారపిత్తాస్ర విషక్రిమి విసర్పజిత్॥

యఱ్ఱపచ్చారెళ్లపువ్వు కారముగ, శీతలముగ, మృదువును కలిగించునదిగ, వగరుగ, తేలికగ యుండును. మరియు దాహమును, అతిసారమును, పిత్తమును, రుధిరవికారమును, విషమును, క్రిమిని, విసర్పమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ధాతకీ కటుకాశీతా తువరా మదకారిణీ। తిక్తాలఘ్వీచ సంప్రోక్తా గర్భస్థాపన కారిణీ॥ రక్తప్రవాహికా పిత్త తృష్ణావిసర్ప వ్రణాపహా। కృమ్యతిసారహారిణీ రక్తదోష రుజాపహా॥ పుష్పమస్యాః స్వాదురూక్షం రక్తపిత్తాతి సారజిత్। విషనాశకరంచోక్తం మునిభిః తత్త్వదర్శిభిః॥

యఱ్ఱపచ్చారెచెట్టు కారముగ, శీతలముగ, వగరుగ, మదకరముగ, చేదుగ, తేలికగ, గర్భస్థాపనకారిగ యుండును. మరియు రక్తప్రవాహికను, పిత్తమును, దాహమును, విసర్పమును, వ్రణమును, కృమిని, అతిసారమును రక్తదోషమును హరించును.

యఱ్ఱపచ్చారెళ్లపువ్వు మధురముగ, రూక్షముగ యుండును. మరియు రక్తపిత్తమును, అతిసారమును, విషమును నాశము చేయును.

వ్యా:—ధాతకీ వృక్షముకన్న పువ్వునందే యెక్కువ గుణములున్నవి.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ ధాతకీజ స్తృషా సారవిషకీట విసర్పజిత్॥

యఱ్ఱపచ్చారెళ్లపువ్వు ద్రావకము దాహమును, అతిసారమును, విషమును, కృమిని, విసర్పమును హరించును.

లక్షణము.

ధాతకీవృక్షమును గూర్చి తెలుగు నిఘంటువులలో ఆరెయని వ్రాయబడి యున్నది. ఆరెపువ్వు అమిత తెలుపుగా యుండును. అభ్యంతర వివరములో చూడవలెను. ధాతకీపువ్వు నామాదులను బట్టి యెఱుపురంగు గలదిగాని, తెలుపుపువ్వుకాదు. ఉత్తర హిందూస్థానమునుండి రాబడుచున్న ధాతకీపువ్వు యెఱుపురంగుగా యుండును, మరియు ఆరెయని తెలుగుపేరు వచ్చుటవలన బట్టి చూడ అభ్యంతరు (ఆరెచెట్టు రెండుజాతులుగా నిఘంటువులయందు చెప్పియున్న 1 ఆరె, 2 పచ్చారె, ఈ రెండునుగాక యెఱ్ఱపచ్చారెయును 3 వది కూడా గలదు. దానిఆకు ఇరికిన ఆకులవలె రెమ్మలకుండును. దీనిపువ్వులు ఉదారంగుగ చిన్నవిగా గుత్తులుగా యుండును. కాయలు యెఱుపురంగుగా గురువింద గింజలవలె యుండును. ఈ కారణముల బట్టి యఱ్ఱపచ్చారెయని వ్రాసితిని. ఉత్తర హిందూస్థానము నుండి వచ్చు ధాతకీపువ్వును యఱ్ఱపచ్చారె పువ్వును రెంటిని పరీక్షించి దేనియందు మద్యమును బట్టించు శక్తి యెక్కువగా యుండునో పరిశీలించి యుపయోగించుట అవసరము. ఏలనవగా, అరిష్టాదులకును మద్యమును బట్టించి నిలువయుంచు శక్తి యీపువ్వునందుండవలెను, గాన, తెలుగునందు



ఆరెనామ ముండుటంబట్టి రెండు పువ్వులను పరిశీలించుట అవసరము. పుష్పపదార్థమైనది మాత్రి ఒకమాసము.

లొద్దుగచెట్టు పేర్లు.

శ్లో॥ లోధ్రోగాలవో భిల్లతరుస్తిల్వకః కాండకీలకః।
తిరీటో లోధ్రకోఽన్యత్ర శబరో హస్తిరోధ్రకః॥

లోధ్ర, గాలవ, భిల్లతరు, తిల్వక, కాండకీల, తిరీట, లోధ్రకవృక్ష, శబర, హస్తిలోధ్ర, మాలవ, లోధ్రక, (తిల్వ, కాండహీనలోధ్ర, శబర, హేమపుష్పక, భిల్లీ, శబరక, తిరీటక, శాబర, మాలవ, లోధ్ర, లోధ్రస్థ, మార్జన, తిమిరక, లక్షకర్మ, శాబరలోధ్ర, మహాలోధ్ర, బలిప్రియ, వానరాహార, బలభద్ర, శంబర, హస్తిలోధ్రక, కాండకీల, శాబరక, ఇవి లొద్దుగచెట్టు సంస్కృతనామములు. హిందీ—లోధ. కన్నడము లోధ. అరవము—వెళ్లిలొద్దిరం. Scientific (Symplocos racemosa)

తెల్లలొద్దుగ పేర్లు.

శ్లో॥ క్రముకః కట్టికాలోధ్రో కల్కరోధ్రో బృహద్దలః।
జీర్ణబుధ్నో బృహద్వల్కో జీర్ణపత్రో క్షీకోమజః॥

క్రముక, పట్టికాలోధ్ర, కల్కరోధ్ర, బృహద్దల, జీర్ణబుధ్న, బృహద్వల్క, జీర్ణపత్ర, అక్షీభేషజ, (శాబర, శ్వేతలోధ్ర, మార్జన, బహలత్వచ, పట్టి, లాక్షాప్రసాదన, వల్కల, పట్టికాలోధ్ర, మాలవల్కల, బృహత్పత్రి, లాక్షాప్రసాదన, పట్టికాఖ్య, పట్టికా, పట్టిలోధ్ర, వల్కలోధ్ర, పట్టిలోధ్రక, జీర్ణబుధ్న, గాలవ, ఇవి తెల్లలొద్దుగ సంస్కృతనామములు. హిందీ — పఠానీలోధ్ర.

గుణము భావప్రకాశ.

శ్లో॥ లోధ్రో గ్రాహీలఘుః శీతశ్చక్షుష్యః కఫపిత్తనుత్।
కషాయో రక్తపిత్తాసృగ్జ్వరాతీసారశోథహృత్॥

లొద్దుగ మలబద్ధముగ, తేలికగ, శీతలముగ, నేత్రములకు హితవుగ, వగరుగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తపిత్తమును, రక్తదోషమును, జ్వరమును, అతిసారమును, వాపును, హరించును.

మరియు మదనపాల నిఘంటు.

శ్లో॥ లోధ్రోవిరేచకః శీతశ్చక్షుష్యః కఫపిత్తనుత్।
కషాయో రక్తశోఫా సృగ్జ్వరా తిసారనాశనః॥
తత్పుష్పం మధురంగ్రాహీ సతిక్తం శ్లేష్మపిత్తజిత్॥

లొద్దుగ విరేచనకారిగ, శీతలముగ, నేత్రములకు హితవుగ, వగరుగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును, వంజును, రుధిర వికారమును, జ్వరమును, అతిసారమును నాశము చేయును.

లొద్దుగపువ్వు మధురముగ, మలబద్ధముగ, చేదుగ, కఫమును, పిత్తమును హరించునదిగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ లోధ్రద్వయం కషాయంస్యాత్ శీతం వాతకఫాస్రనుత్।
చక్షుష్యం విషహృత్తత్ర విశిష్టో వల్కరోధ్రకః॥

లొద్దుగు, తెల్లలొద్దుగు రెండును వగరుగ, శీతలముగ, వాతమును, కఫమును, రక్తదోషము
ను హరించునదిగ నేత్రములకు హితవుగ, విషహరముగ యుండును. లొద్దుకంటె తెల్లలొద్దుగు అధి
కగుణములది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ లోధ్రద్వయమును తువరం చక్షుష్యం శీతలంలఘు। గ్రాహకం వాతకఫ
నుద్రక్త రక్తోఘ్న పిత్తనుత్ ॥ అతిసారా రుచివిష ప్రదరాణి వినాశయేత్।
రక్తపిత్త హరంప్రోక్తం పుష్పంపాకే కటుస్మృతం। తువరం మధురం శీతం
తిక్తంచ గ్రాహకంమతం। కఫపిత్త హరంచైవ బుధైః పరికీర్తితం ॥

లొద్దుగు, తెల్లలొద్దుగు రెండును, వగరుగ, నేత్రములకు హితవుగ, శీతలముగ, తేలికగ,
మలబద్ధముగ యుండును. మరియు వాతమును, కఫమును, రక్తదోషమును, వంజును, పిత్తమును, అతి
సారమును, అరుచిని, విషమును, ప్రదరమును, రక్తపిత్తమును హరించును.

పుష్పము కటువిపాకముగ, వగరుగ, మధురముగ, శీతలముగ, చేదుగ, మలబద్ధముగ యుం
డును. మరియు కఫమును, పిత్తమును హరించును.

ద్రావకము అర్కప్రకాశ.

శ్లో॥ లోధ్రద్రావం శీతలోగ్రాహీ చక్షుష్యః కఫపిత్తనుత్ ॥

లొద్దుగద్రావకము శీతలముగ, మలబద్ధముగ, నేత్రములకు హితవుగ, కఫమును, పిత్తము
ను హరించునదిగ యుండును.

తెల్లలొద్దుగ ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ బృహల్లోధ్రద్రావో నేత్రహితో జ్వరాతి సారశోథహృత్ ॥

తెల్లలొద్దుగు ద్రావకము నేత్రములకు హితమైనది. జ్వరమును, అతిసారమును, వాపును
హరించును.

నల్లజీడిగింజల పేరు.

శ్లో॥ భల్లాత కోగ్నిర్దహన స్తపనో రుష్కరో నలః।
క్రిమిఘ్నస్తైలబీజశ్చ వాతారిః స్ఫోటబీజకః ॥

భల్లాతక, అగ్ని, దహన, తపన, అరుష్కర, అనల, క్రిమిఘ్న, తైలబీజ, వాతారి, స్ఫోట
బీజ, (వృత్తబీజ, ధనుర్బీజ, భల్లాత, బీజపాదప, వహ్ని, వీరతరు, అరుష్క, అగ్నిక, అగ్నిముఖ,
భల్లి, వీరవృక్ష, శోఫకృత్, వ్రణకృత్, భూతనాశన, భల్లాతకీ, అగ్నిముఖీ, అహ్వాలా, అంతఃసత్వా
భల్లికా, భల్లీ, నిర్దహన, కృమిఘ్న, శైలబీజ, స్ఫోటబీజక, ధనుర్వృక్ష, మహాతీక్ష్ణ, స్ఫోటహేతు
రక్తహర, అరోగ్యహితా, వహ్నినామ్న, ఇవి నల్లజీడిగింజల సంస్కృతనామములు. హిందీ—భిలావా
కన్నడము — గోడంబి, కేరబీజ. అరవము — శేరాంకొట్టై. Scientific (S:me Cor-pns anacerdium)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ భల్లాతః కటుస్తిక్తః కషాయోష్ణః కృమీన్ జయేత్।
కఫవాతో దరానాహ మేహదుర్నామ నాశనః ॥



నల్లజీడిగింజ క్షారముగ, చేదుగ, వగరుగ, వేడిగ యుండును. మరియు కృమిని, కఫము
ను, వాతమును, ఉదరమును, ఆనాహమును, ప్రమేహమును, మొలలను నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ భల్లాతకః కషాయోష్ణః శుక్రలో మధురోలఘుః।
వాత శ్లేష్మోదరానాహ కుష్ఠార్శో గ్రహణీగదాన్ ॥
హంతి గుల్మ జ్వర శ్విత్ర వహ్నిమాంద్య కృమి వ్రణాన్ ॥

నల్లజీడిగింజ వగరుగ, వేడిగ, శుక్లజనకముగ, మధురముగ, తేలికగ యుండును. మరియు
వాతమును, కఫమును, ఉదరమును, కడుపుబ్బరమును, కుష్ఠును, మొలలను, గ్రహణీరోగమును, గుల్మ
మును, జ్వరమును, బొల్లిని, అగ్నిమాంద్యమును, కృమిని, వ్రణమును హరించును

ఫలగుణము రాజనిఘంటు.

శ్లో॥ భల్లాతస్యఫలం కషాయ మధురం కోష్ణంకఫా ర్తిశమ
శ్వాసానాహ విబంధశూల జఠరాధ్మాన క్రిమిధ్వంసనం ॥

నల్లజీడిపండు వగరుగ, మధురముగ, వేడిగ యుండును. మరియు కఫమును, శ్రమను,
శ్వాసము, ఆనాహమును, మలబద్ధమును, శూలను, జఠరదోషమును, కడుపుబ్బరమును, క్రిమిని ధ్వంస
ము చేయును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ భల్లాతకం ఫలం స్నిగ్ధం కృమి దుర్నామనాశనం।
దంత స్థైర్యకరం గ్రాహి కషాయం మధురంచతత్ ॥

నల్లజీడిపండు స్నిగ్ధముగ, కృమిహరముగ, మొలల నాశముచేయునదిగ, దంతములకు బల
మునిచ్చునదిగ, మలబద్ధముగ, వగరుగ, మధురముగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ భల్లాతకఫలం పక్వం స్వాదుపాక రసంలఘు। కషాయం పాచనం స్నిగ్ధం
తీక్ష్ణోష్ణం ఛేదిభేదనం॥ మేధ్యంవహ్ని కరంహంతి కఫవాత వ్రణోదరం।
కుష్ఠార్శో గ్రహణీగుల్మ శోఫానాహ జ్వరక్రిమీన్ ॥

నల్లజీడిపండు మధురపక్వముగ, మధురరసముగ, తేలికగ, వగరుగ, జీర్ణకారిగ, స్నిగ్ధము
గ, తీక్ష్ణముగ, ఛేదించునదిగ, విరేచనకారిగ, మేధాజనకముగ, జఠరదీపనముగ యుండును. మరియు
కఫమును, వాతమును, వ్రణమును, ఉదరమును, కుష్ఠును, మొలలను, గ్రహణీరోగమును, గుల్మమును,
వంజును, కడుపుబ్బరమును, జ్వరమును, క్రిమిని హరించును.

ఫలచర్మగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఫలత్వచాను మధురాస్నిగ్ధా లఘు కషాయకా। రసేకట్వీ పాచకాచలఘు
తీక్ష్ణాచ భేదికా॥ ఉష్ణాఛేదన కర్త్రీచ దీపనీ కఫనాశినీ। మేధ్యా వాతంచ
కుష్ఠంచ వ్రణం చోదరమేవచ॥ అర్శః సంగ్రహణీ గుల్మ శోఫానాహ జ్వర
క్రిమీన్। నాశయే దితిసంప్రోక్తా మునిభిః సత్యవాదిభిః ॥

నల్లజీడిపండుదొప్ప మధురముగ, స్నిగ్ధముగ, వేడిగ, వగరుగ, కటురసముగ, పక్వము చేయునదిగ, లఘువుగ, తీక్ష్ణముగ, విరేచనకారిగ, వడిగ, చేదుగ చేయునదిగ, జఠరదీపనముగ, కఫవాతహరముగ, మేధాజననముగ యుండును. మరియు వాతమును, కుష్ఠును, వ్రణమును, ఉదరమును, మొలలను, సంగ్రహణిని, గుల్మమును, వంటును, కడుపుబ్బరమును, జ్వరమును, క్రిమిని నాశముచేయును.

పండులోనిభాగగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ తథాస్య ఫలమజ్జా మధురా బృంహణీస్మృతా।
వృష్యాదీపన కృచ్చైవ తృష్ణఘ్నీ శోకనాశినీ॥
అరోచకంచ దాహంచ పిత్తం వాతంచ నాశయేత్॥

నల్లజీడిపండులోని మజ్జ మధురముగ, బృంహణముగ, ధాతువృద్ధిగ, జఠరదీపనముగ, తృప్తినిచ్చునదిగ, శోకనాశకముగ యుండును, మరియు అరోచకమును, తాపమును, పిత్తమును, వాతమును నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ తన్మజ్జా మధురోవృష్యా బృంహణీ వాతపిత్తహా॥

నల్లజీడిపండులోని మజ్జ మధురముగ, ధాతువృద్ధిగ, పుష్టికరముగ, వాతపిత్త హరముగ యుండును.

తొడిమగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ భల్లాత వృంతం మధురం కషాయం వాతకోపనం।
విష్టంభి దుర్జరం శీతం రక్తపిత్త ప్రదూషణం॥

నల్లజీడిపండు తొడిమ మధురముగ, వగరుగ, వాతకోపనముగ, మలబద్ధముగ, కఠినముగ జీర్ణమగునదిగ, శీతలముగ, రక్తపిత్తమును దోషింపచేయునదిగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ వృంతమా మధురం స్వాదు పిత్తఘ్నం కేశ్యమగ్నికృత్॥

నల్లజీడికాయ తొడిమ మధురముగ, పిత్తహరముగ, వెంట్రుకలకు హితవుగ, జఠరదీపనము చేయునదిగ యుండును.

శుద్ధిఆత్రేయ సంహిత.

శ్లో॥ భల్లాతకాని పక్వాని సమాని ప్రక్షిపేజ్జలే।
మజ్జంతియాని తత్రైవ శుద్ధాన్యర్ధంతాని యోజయేత్॥
ఇష్టికా చూర్ణ నిచయైర్ఘృష్ణ తాన్నిర్విషం భవేత్॥

బాగుగాపండిన నల్లజీడివిత్తులను అన్నిటిని సమానముగ నీటిలో నానించి ఇటుకచూర్ణముతో వాటినిరుద్దిన శుద్ధియగును.

తైలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ భల్లాత తైలం కటుకం స్వాదు చోష్ణంచ పిత్తలం। తిక్తం తీక్ష్ణంచ తువర మూర్ధ్వాధో మార్గశోధకం॥ త్రిదోషంచ కృమీన్మేహం మేదం శుక్రం కఫంతథా। అర్శం వాతంచ కుష్ఠంచ కండూంచైవ వినాశయేత్॥ గుణా స్తుంబురకస్యాపి తైలస్యైతే బుధైః స్మృతాః।



నల్లజీడిగింజల తైలము కారముగ, మధురముగ, వేడిగ, పిత్తజనకముగ, చేదుగ, తీక్ష్ణముగ, వగరుగ, ఊర్ధ్వ, అధో మార్గములను, శోధించునదిగ యుండును. మరియు త్రిదోషములను, కృమిని, మేహమును, మేదస్సును, శుక్లమును, కఫమును, మొలలను, వాతమును, కుష్ఠును, దురదను నాశము చేయును. తుంబురుల తైలముకూడా ఇవేగుణములు కలది.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ భల్లాత కాష్ఠశైలా హన్త్యాజ్జ్వరో దరకృమి వ్రణాన్॥

నల్లజీడిగింజల ద్రావకము జ్వరమును, ఉదరమును, కృమిని, వ్రణమును హరించును.

వివరణము.

నల్లజీడిచెట్టు పెద్దవృక్షము ఇది అరణ్యములలోను, పర్వతములపైనను, తోటలలోనుకూడా యుండును. దీనిఆకులు జీడిమామిడిఆకుల ఆకారముగానే యుండును. జీడిమామిడివలెనే గెలలుగాపూచి కాయును, నల్లజీడిపండు దొరుపుకలిగి, పచ్చరంగుగా యుండి తియ్యగాయుండును. అపండును, పక్షులు, మనుష్యులు. కూడా భక్షింతురు. ఆకాయ బొడ్డునందు జీడిగింజవలెనే నల్లజీడిగింజ యుండును. అది బాగా పక్వమైనది తీస్తాము. నల్లజీడిపయిన పదిక తొట్లనెల్లను పొరుపులగును. నల్లజీడి విత్తులను నీటిలోవేసి మునిగినది మంచిదిగా యెంచి గ్రహించవలెను. వీట్లను శుద్ధిచాయనిది ఉపయోగించ జనదు, నల్లజీడిచెట్లు సర్వత్రాయుండును.

నదిజీడిగింజ పేర్లు.

శ్లో॥ వృషాంకః స్యాద్గోజనకో నదీభల్లాతకః స్మృతః॥

వృషాంక, గోజనక, నదీభల్లాతక, ఇవి నదీజీడిగింజల సంస్కృతనామములు.

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ వృషాంకస్తు భవేత్తిక్తః కషాయో మధురో హిమః।
సంగ్రాహీ వాతలశ్చైవ కఫరక్తాది పిత్తహా॥
వ్రణహారీ భిషక్ శ్రేష్ఠైః ప్రోక్తః శ్రేయో నిఘంటుకే॥

నదీజీడిగింజ చేదుగ, వగరుగ, మధురముగ, శీతలముగ, మలబద్ధముగ, వాతకరముగ యుండును. మరియు కఫపిత్తమును, రక్తపిత్తమును, వ్రణమును హరించును.

వేపచెట్టు పేర్లు.

శ్లో॥ నింబారిష్టః ప్రభద్రాశ్చ పారిభద్ర స్సతిక్తకః।
పిచుమందః శీర్ణపర్ణో సుభద్రః పారిభద్రకః॥

నింబ, అరిష్ట, ప్రభద్రా, పారిభద్ర, తిక్తక, పిచుమంద, శీర్ణపర్ణ, సుభద్ర, పారిభద్రక, (పిచుమర్ద, హింగునిర్యాస, నియమన, సేతా, సతిక్తక, సర్వతోభద్ర, శుకప్రియ, శీర్ణపర్ణి, వరత్వచ, ఛర్దన, పీతసార, రవిప్రియ, మాలక, పక్వకృత్, అర్కపాదప, పూకమాలక, కీటక, విబంధ, నింబక, కైటర్య, ఛర్దిఘ్న, ప్రభద్ర, కాకఫల, కీరేష్ట, సుగంధా, విశీర్ణపర్ణ, శీత, రాజభద్రక, పీతసారక, నేత్ర్య, పీతపర్ణ, యవనేష్ట, వర్ష్యహ, జీవపర్ణ, రవిసన్నిభ, సూర్యక, ఇవి వేపచెట్టు సంస్కృతనామములు. హింది — నీమ, కన్నడము — బేవు, బేవనేవు. అరవము — వేప్పమరం. Scieutific (Pbelia azadirachata)

గుణము భావప్రకాశ.

శ్లో॥ నింబః శీతో లఘుర్గ్రాహీ కటుపాకోఽగ్నివాతనుత్ ।
అహృద్యః శ్రమతృట్కాస జ్వరారుచి కృమిప్రణుత్ ॥
వ్రణపిత్త కఫచ్ఛర్ది కుష్ఠహృల్లాస మేహనుత్ ॥

వేపచెట్టు శీతలముగ, తేలికగ, మలబద్ధముగ, కటుపక్వముగ, వాతికారముగ, అహృద్యముగ యుండును. మరియు శ్రమము, దాహమును, దగ్గును, జ్వరమును, అరుచిని, కృమిని, వ్రణమును, పిత్తమును, కఫమును, వాంతిని, కుష్ఠును, వొల్లగాదుటను, ప్రమేహమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ ప్రభద్రకః ప్రభవతి శీతతిక్తకః కఫవ్రణ కృమివమి శోఫశాంతయే ।
బలాసభిద్విహుతివిష పిత్తదోషజి ద్విశేషతో హృదయవిదాహ శాంతికృత్ ॥

వేపచెట్టు శీతలముగ, చేదుగ యుండును. మరియు కఫమును, వ్రణమును, కృమిని, వాంతిని, శోఫమును, అనేకవిషములను, పిత్తదోషమును హరించును. విశేషించి హృదయ తాపమును శాంతి చేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నింబవృక్షో లఘుః శీతస్తిక్తో గ్రాహీ కటుస్మృతః । అగ్నిమాంద్య కర
శ్చైవ వ్రణశోధన కారకః ॥ శోథపాక కరో బాలే హితో హృద్యో మతో
బుధైః । కృమివాంతి వ్రణకఫ శోఫపిత్త విషాపహః ॥ వాతం కుష్ఠంచ
హృద్దాహం శ్రమంకాసం జ్వరంతృషాం । అరుచిం రక్తదోషంచ మేహ
శ్చైవ వినాశయేత్ ॥

వేపచెట్టు తేలికగ, శీతలముగ, చేదుగ, మలబద్ధకరముగ, కారముగ, అగ్నిమాంద్యకరముగ, వ్రణమును శోధించునదిగ, వాపును పక్వముచేయునదిగ, బాలురకు హితవుగ, మనఃప్రియముగ యుండును. మరియు కృమిని, వాంతిని, వ్రణమును, కఫమును, వాపును, పిత్తమును, విషమును, వాతమును, కుష్ఠును, తాపమును, శ్రమను, దగ్గును, జ్వరమును, దాహమును, అరుచిని, రక్తదోషమును, ప్రమేహమును నాశముచేయును.

ఈనెలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ నింబస్య సూక్ష్మశాఖాతు కాసశ్వాసార్శ గుల్మహా ।
కృమిమేహ హరాప్రోక్తా ఫలంచామం లఘుస్మృతం ॥
స్నిగ్ధంచ భేదకంచోష్ణం మేహకుష్ఠ వినాశకం ॥

వేపఈనెలు దగ్గును, శ్వాసను, మొలలను, గుల్మమును, కృమిని, ప్రమేహమునుహరించును.
పచ్చివేపకాయ తేలికగ, స్నిగ్ధముగ, విరేచనకారిగ, వేడిగ, ప్రమేహమును, కుష్ఠును నాశము చేయునదిగ యుండును.

ఆకుగుణము భావప్రకాశ.

శ్లో॥ నింబపత్రం స్మృతం నేత్ర్యం కృమిపిత్త విషప్రణుత్ ।
వాతలం కటుపాకంచ సర్వారోచక కుష్ఠనుత్ ॥



వేపఆకు నేత్రములకు హితవుగ, వాతలముగ, కటుపక్వముగ యుండును. మరియు కృమిని, పిత్తమును, విషమును, అరుచిని, కుష్ఠును హరించును.

చిగురుటాకుగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కోమలః పల్లవశ్చాస్య గ్రాహీహ్యకో వాతకారకః ।
రక్తపిత్తం నేత్రరోగం కుష్ఠంచైవ వినాశయేత్ ॥

వేపచిగురుటాకు మలబద్ధముగ, వాతకరముగ యుండును. మరియు రక్తపిత్తమును, నేత్రరోగమును, కుష్ఠును నాశము చేయును.

జీర్ణపత్రగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ జీర్ణపర్ణం విశేషేణ వ్రణనాశకరంపరం ॥

వేపపాతఆకులు విశేషించి వ్రణమును నాశము చేయును.

పుష్పగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ నింబపుష్పం రుచికరం పిత్తశ్లేష్మ నిబర్హణం ।
క్రిమిఘ్నం పిత్తహృచ్ఛీతం సర్వకుష్ఠ వినాశనం ॥

వేపపువ్వు రుచికరముగ, శీతలముగ యుండును. మరియు పిత్తశ్లేష్మమును, కృమిని, పిత్తమును, సమస్తకుష్ఠులను నాశము చేయును.

పచ్చికాయగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఆమంఫలం రసేతిక్తం పాకేను కటుకంమతం ।
స్నిగ్ధం లఘూష్ణం కుష్ఠఘ్నం గుల్మార్శః కృమి మేహనుత్ ॥

పచ్చివేపకాయ చేదుగ, కటుపక్వముగ, స్నిగ్ధముగ, తేలికగ, వేడిగ యుండును. మరియు కుష్ఠును, గుల్మమును, మొలలను, కృమిని, ప్రమేహమును హరించును.

పండుగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ నింబస్య పక్వంమధురం సుతిక్తం స్నిగ్ధం ఫలంశోణిత పిత్తరోగే ।
కఫేప్రశస్తం నయనామయఘ్నం క్షతక్షయఘ్నం గురుపిచ్ఛిలంచ ॥

వేపపండు మధురముగ, చేదుగ, స్నిగ్ధముగ, గురుకరముగ, పిచ్ఛిలముగ యుండును. మరియు రక్తపిత్తమును, కఫమును, నేత్రరోగములను, క్షతక్షయను హరించును.

పప్పుగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ నింబబీజస్య మజ్జాతు కుష్ఠఘ్నీ కృమినాశినీ ॥

వేపబీజములలోనిపప్పు కుష్ఠును, కృమిని హరించును.

పంచాంగములగుణము భావప్రకాశ.

శ్లో॥ నింబవృక్షస్య పంచాంగం రక్తదోష హరంపరం ।
పిత్తంకండూ వ్రణందాహం కుష్ఠంచైవ వినాశయేత్ ॥

వేపచెట్టు పంచాంగములు (వేరుచెక్క, చెట్టుచెక్క, ఆకు, పువ్వు, కాయ) రక్తదోషమును, పిత్తమును, దురదను, వ్రణమును, తాపమును, కుష్ఠును నాశముచేయును.

తైలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ నింబతైలం కించిదుష్ణం తిక్తం కృమి కఫాపహం।
కుష్ఠం వ్రణం వాతపిత్తం పిత్తంచార్శం జ్వరంతథా॥
శోషోదరం రక్తరుజం కఫంపిత్త జ్వరంజయేత్॥

వేపవిత్తుల తైలము కొంచెము వేడిగ, చేదుగ యుండును. మరియు కృమిని, కఫమును, కుష్ఠమును, వ్రణమును, వాతపిత్తమును, పిత్తమును, మొలలను, జ్వరమును, శంజను, ఉదరమును, రక్తరోగమును, కఫపిత్తజ్వరమును హరించును.

మరియు పదార్థగుణకల్పము.

శ్లో॥ నింబతైలంజయేత్కుష్ఠం వ్రణశ్లేష్మ జ్వరకృమీన్॥

వేపగింజలతైలము కుష్ఠమును, వ్రణమును, కఫమును, జ్వరమును, కృమిని హరించును.

వివరణము.

వేపచెట్టు చాలా పెద్దవృక్షము ఇది అరణ్యములలోను, తోటలలోను, గృహావరణలలోను, విశేషముగా యుండును. దీనిమ్రాను చాలా పట్టిది. యెత్తుచాలవలెనే యుండును. తొటమంచ్చముగా, గరుకుగా నుండును. ఆకులు పదిరెమ్మలకు రెండువైపుల ఫలలు కరివేపాకు ఆకువలె యుండును. గలలుగా తెల్లని సన్నని పూలుపూయును. కాయలు కోలగా, గుండ్రముగాను పు పాలకాయల వంటి కాయలుకాయును. పండిన పైతోటను తోలగించిన గింజలు చప్పరించిన గుజ్జు తియ్యగానుండును. ఈగింజలతో వానెత్తియురుల పెల్లారుజిల్లాలో వేపనూనె దీపముగ ఉపయోగింతురు. ఉపయోగమందు దీని పంచాంగముల నుపయోగింతురు. దీనిచెక్క, ఆకులమాత్ర రెండువానములు.

పెద్దమ్రానుచెట్టు పేర్లు.

శ్లో॥ మహానింబో మహోద్రేకః కార్ముకః కేశముష్టికః।
కాకాండో రమ్యకో క్షీరో మహాతిక్తో హిమద్రుమః॥

మహానింబ, మహోద్రేకా, కార్ముక, కేశముష్టిక, కాకాండ, రమ్యక, ఆక్షీర, మహాతిక్తా, హిమద్రుమ, (శరికా, విషముష్టిక, కేశముష్టి, నింబక, జీవ, బృహన్నింబ, మహాద్రేక్య, పార్వతీ, నైరిక, శుక్లసారక, పశాదేయక, గిరిపత్ర, యవశేష్ఠ, కైడర్య, నింబకర, కోకసాల, వరతిక్త, అరింబక, చలాలక, నింబవర, ఇవి పెద్దమ్రానుచెట్టు సంస్కృతనామములు. హింది—బకాయన, కన్నడము—మహాబేవు, మహానింబ. అరవము—పెరియవేప్పమరం. Scientific (Peelia sempˈ erIrirens)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మహానింబస్తు శీశిరః కషాయః కటుతిక్తకః।
అస్రదాహ బలాసఘ్నో విషమజ్వర నాశనః॥

పెద్దమ్రానుచెట్టు శీతలముగ, వగరుగ, కారముగ, చేదుగ యుండును, మరియు రక్తదోషమును, తాపమును, కఫమును, విషమజ్వరమును నాశము చేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ మహానింబో హిమోరూక్షః తిక్తోగ్రాహీ కషాయకః।
కఫపిత్త భ్రమచ్ఛర్ది కుష్ఠహృల్లాస రక్తజిత్॥
ప్రమేహ శ్వాస గుల్మార్శో మూషికావిష నాశనః॥



పెద్దమ్రానుచెట్టు శీతలముగ, రూక్షముగ, చేదుగ, మలబద్ధముగ, వగరుగ యుండును. మరియు కఫమును, పిత్తమును, భ్రమను, వాంతిని, కుష్ఠమును, చొల్లుకారుటను, రక్తదోషమును, ప్రమేహమును, శ్వాసను, గుల్మమును, మొలలను, యెలుకవిషమును నాశము చేయును.

మరియు రాజవల్లభనిఘంటు.

మహానింబః పరంగ్రాహీ కషాయోష్ణశ్చ శీతలః॥

పెద్దమ్రానుచెట్టు అమితమలబద్ధముగ, వగరుగ, ఉష్ణముగ, శీతలముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మహానింబః కటుస్తిక్తః శీతశ్చతువరోమతః॥ రూక్షోగ్రాహీ కఫందాహం వ్రణంరక్త రుజంతథా॥ పిత్తం కృమీంశ్చ విషమజ్వరంచ హృదయవ్యథాం। సర్వకుష్ఠాని ఛర్దించ ప్రమేహంచ విషూచికాం। మూషికావిషంగుల్మం శీతపిత్తంచ నాశయేత్। కోశరోగం చార్మరోగం శ్వాసంచ వినివారయేత్॥

పెద్దమ్రానుచెట్టు కారముగ, చేదుగ, శీతలముగ, వగరుగ, రూక్షముగ, మలబద్ధకరముగ యుండును. మరియు కఫమును, తాపమును, వ్రణమును, రక్తదోషమును, పిత్తమును, కృమిని, విషమజ్వరమును, హృద్రోగమును, సమస్తకుష్ఠులను, వాంతిని, ప్రమేహమును, విషూచిని, యెలుకవిషమును, గుల్మమును, శీతపిత్తమును, కోష్ఠరోగమును, మొలలను, శ్వాసను నివారణ చేయును.

ధాన్వికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ మహానింబోద్భవక్షారః గుల్మమూషికా విషనాశనః॥

పెద్దమ్రానుచెట్టు క్షారము గుల్మమును, యెలుకవిషమును నాశము చేయును.

వివరణము.

పెద్దమ్రాను చాలా పెద్దవృక్షము దీనిమ్రాను తెలుపుగా యుండును. చెక్క చాలా మందముగా, తెల్లగాయుండును. దీనికి వేపచెట్టునకు వలెనే రెమ్మలుండి, ఆరెమ్మలకు రెండుప్రక్కలను పొడవైన్న చాలా పెద్దవిగానుండు ఆకులు యుండును. గలలుగా తెల్లని, సన్నని పూలుపూయును. కాయలు కేసువలె యుండును. ఇది సర్వత్రా యుండును. దీనిచెక్కమాత్ర ఓకమానము.

కరివేపచెట్టు పేర్లు.

శ్లో॥ కైడర్యో మహానింబో రామణో రమణస్తథా।
గిరినింబో మహారిష్టః శుక్లశాలః కఫావ్యయః॥

కైడర్య, మహానింబ, రామణ, రమణ, గిరినింబ, మహారిష్ట, శుక్లశాల, కఫావ్యయ, (శుక్లసార, అలకావ్యయ, ఛర్దిఘ్న, ప్రియసాల, రావణ, గిరినింబక, ఇవి కరివేప సంస్కృతనామములు. హింది—మీఠానీమ, కృష్ణనీమ, వరసంగ. కన్నడము—కరిబేవు. అరవము—కరివేప్పిలై. Scientific (Murraya Koringii)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కైడర్యః కటుస్తిక్తః కషాయః శీతలో లఘుః।
సంతాప శోషకుష్ఠాస్ర కృమిభూత విషాపహః॥

కరివేపచెట్టు కారముగ, చేదుగ, వగరుగ, శీతలముగ, తేలికగ యుండును. మరియు శాపమును, శోషను, వస్తువు, రక్తకోపమును, కృమిని, భూతబాధను, విషమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కైడర్యః శీతలస్తిక్తః కటుశ్చ తువరో లఘుః।
దాహార్శోఘ్నః కృమిశూలఘ్నః సంతాప విషనాశనః॥
శోఫకండూ భూతబాధా నాశయే దితికీర్తితః॥

కరివేప శీతలముగ, చేదుగ, కారముగ, వగరుగ, తేలికగ యుండును. మరియు తాపము ను, మొలలను, కృమిని, శూలను, సంతాపమును, విషమును, వంజను, దురదను, భూతబాధను నాశ ముచేయును.

వివరణము.

కరివేపచెట్టు మధ్యమజాతివృక్షము ఈవృక్షమునిండి పట్ట నలుపురంగుగ యుండును. వేపచె ట్టునవలెనే రెమ్మలు యుండి, అకొమ్మల కింద వ్రాక్కులను. వేపాకు ఆకులవలె ఆకులుండును. దీని ఆకులు వేపాకుకన్న నలుపుగా యుండును. పూలు గుత్తులు గుత్తులుగా పూయును. కాయలు గుత్తులు గుత్తులుగా యుండి, పండువరకి నలుపువర్ణమును పొందును. కాయ కలివె కాయగా యుండును. దీని రెమ్మయందు, ఆకునందు, కాయునందు, మహావస యుండును. దీనిఆకును కూరల తిరగ బాతలలో సువా సనకుపయోగింతురు. వామకముండు దీనిచెక్కను, ఆకును, ఉపయోగింతురు. మాత్ర రెండుమాసములు.

తురకవేప పేర్లు.

శ్లో॥ కిరాతకాఖ్యో నైపాలో నాడీతిక్తో జ్వరాంతకః।
కండతిక్తో ధ తిక్తస్యా న్నిద్రారి స్సన్నిపాతహా॥

అర్యకిరాత, నేపాలి, నాడీతిక్త, జ్వరాంతక, కండుతిక్త, అర్ధతిక్త, నిద్రారి, సన్నిపాతహా, ఇవి తురకవేప సంస్కృతనామములు. హిందీ — నేపాలునిమ, కన్నడము — చిరాయితే. అరవము — నిలవేము.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ నేపాల నింబః శీతోష్ణో యోగవాహీ లఘుస్తథా।
తిక్తోతి కఫపిత్తాస్ర శోఫతృష్ణా జ్వరాపహా॥

తురకవేప శీతలముగ, వేడిగ, యోగవాహిగ, తేలికగ, అతిచేదుగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును, వాపును, దాహమును, జ్వరమును హరించును.

మరియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ నైపాలో వాతలో రూక్షః శీతల స్తిక్తకో లఘుః।
సన్నిపాత జ్వరశ్వాస కాసపిత్తాస్ర దాహనుత్॥
కఫంపిత్తం జ్వరంకుష్ఠం కండూంశోఫం కృమీన్ జయేత్॥

తురకవేప వాతలముగ, రూక్షముగ, శీతలముగ, చేదుగ, తేలికగ యుండును. మరియు సన్నిపాతజ్వరమును, శ్వాసను, దగ్గును, పిత్తమును, రక్తదోషమును, శాపమును, కఫమును, పిత్తమును, జ్వరమును, కుష్ఠును, దురదను, వాపును, కృమిని హరించును.



బాడిదచెట్టు పేర్లు.

శ్లో॥ పారిభద్రశ్చ పాలాశో రక్తపుష్పః ప్రభద్రకః।
కంటకీ పారిజాతస్స్యా న్మందారః కంటకింశుకః॥

పారిభద్ర, పాలాశ, రక్తపుష్ప, ప్రభద్ర, కంటకీ, పారిజాత, మందార, కంటకింశుక, (పారిజాతక, నింబతరు, రక్తకుసుమ, క్రిమిఘ్న, బహుపుష్ప, రక్తకేసర, త్రిపత్ర, రక్తపుష్పక, ఇవి బాడిదచెట్టు సంస్కృతనామములు. హిందీ — ఫరహద. కన్నడము — హాలివాల. అరవము— కలియాణమురుక్కై. Scientific (Ery tharina Indica)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పారిభద్రః కటూష్ణస్స్యా త్కఫవాత నికృంతనః।
అరోచక హారిపథ్యో దీపన శ్చాపి కీర్తితః॥

బాడిదచెట్టు కారముగ, వేడిగ, పథ్యకరముగ, జఠరదీపనముగ యుండును. మరియు కఫ మును, వాతమును, అరుచిని హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పారిభద్రో నిలశ్లేష్మ శోథమేదః కృమిప్రణుత్।
తత్పత్రం పిత్తరోగఘ్నం కర్ణవ్యాధి వినాశనం॥

బాడిదచెట్టు వాతమును, కఫమును, వాపును, మేదస్సును, కృమిని హరించును. బాడిద ఆకు పిత్తరోగమును, కర్ణవ్యాధిని నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ పారిభద్రః కటూష్ణశ్చ పథ్యశ్చాగ్ని ప్రదీపకః।
అరోచకః కఫకృమి మేహశోఫ హరస్మృతః॥
పుష్పంపిత్త రుజంహంతి కర్ణవ్యాధిం వినాశయేత్॥

బాడిదచెట్టు కారముగ, వేడిగ, పథ్యకరముగ, జఠరదీపనముగ యుండును. మరియు అ రోచకమును, కఫమును, కృమిని, ప్రమేహమును, వంజను హరించును. బాడిద పుష్పము పిత్తమును, కర్ణవ్యాధిని నాశముచేయును.

దాక్షిణకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ పారిభద్రో నిలశ్లేష్మ శోఫమేద కృమిప్రణుత్॥

బాడిదచెట్టు దాక్షిణకము వాతమును, కఫమును, వంజను, కొవ్వును, కృమిని హరించును.

వివరణము.

బాడిదచెట్టు విశేషముగా కమలపాడు తోటలయందు యుండును. దీనికర్ర బహుతేలిక యున్నది. దీనిఆకులు మోదుగు ఆకులవలె వక రెమ్మకు మూడుయుండును. పూలు, యెర్రగా, పెద్దవి గాయుండును. కాయలు చిక్కుడుకాయలవలె పొడవుగా యుండును. గింజలు చిక్కుడు గింజలకన్న పెద్దవిగా నుండును. దీనికర్రను, రెమ్మకర్ర నుపయోగింతురు. దీనికి సన్నని ముండ్లుండును.

దీనిలో తెల్లపుష్పములచెట్టు గలదు. దీనికి ముండ్లులేవు. దీనికి తెల్లబాడిదయని వాడుకయందు ప్రసిద్ధనామము. దీనిని ఆవుషధములలో విశేషముగా నుపయోగింతురు. ఇవి రెండును, సర్వదాని దోషమును, ఉపయోగమందు, చెక్క, ఆకు, పువ్వు నుపయోగింతురు. మాత్ర మూడుమాసములు.

యఱ్ఱకాంచనచెట్టు పేరు.

శ్లో॥ కాంచనారః కాంచనకో గండారిః రక్తపుష్పకః।
యుగ్మపత్రో మహాపుష్ప గిరిజో తామ్రపుష్పకః॥

కాంచనార, కాంచనక, గండారి, రక్తపుష్పక, యుగ్మపత్ర, మహాపుష్ప, గిరిజ, తామ్రపుష్పక, (శోణపుష్పక, కాంచన, కాంతార, కనకప్రభ, కరక, కాంచనారక, యుగలచ్ఛద, చమరి, యుగ్మచ్ఛదక, కాంచనాల, రక్తకాంచన, చంపవిదల, ఇవి యఱ్ఱకాంచనచెట్టు సంస్కృతనామములు.
Scientific (Bnahinia acuminata)

యఱ్ఱకాంచనగుణము భావప్రకాశ.

శ్లో॥ కాంచనారో హిమో గ్రాహీ తువరః శ్లేష్మపిత్తనుత్।
కృమికుష్ఠ గుదభ్రంశ గండమాలా వ్రణాపహః॥

యఱ్ఱకాంచనము శీతలముగ, మలబద్ధకరముగ, వగరుగ యుండును. మరియు కఫమును పిత్తమును, కృమిని, కుష్ఠును, గుదభ్రంశమును, గండమాలను, వ్రణమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ రక్తస్తు కాంచనః శీతః సరోహ్యగ్ని ప్రదీపనః। సంగ్రాహిక స్తువరో గ్రాహీ
కఫపిత్త వ్రణక్రిమీన్॥ గండమాలా రక్తదోష కుష్ఠవాతాంశ్చ నాశయేత్।
గుదభ్రంశం రక్తపిత్తం నాశయేత్పుష్ప మన్యచ॥ శీతలం తువరం రూక్షం
సంగ్రాహీ మధురంలఘు। పిత్తం క్షయంచ ప్రదరం కాసంరక్త రుజం
హరేత్॥

యఱ్ఱకాంచనము శీతలముగ, సారకముగ, జఠరదీపనముగ, వగరుగ, మలబద్ధకరముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, వ్రణమును, క్రిమిని, గండమాలను, రక్తదోషమును, కుష్ఠును, వాతమును, గుదభ్రంశమును, రక్తపిత్తమును నాశము చేయును.

యఱ్ఱకాంచనపుష్పము శీతలముగ, వగరుగ, రూక్షముగ, మలబద్ధముగ, మధురముగ, తేలికగ యుండును. మరియు పిత్తమును, క్షయమును, ప్రదరమును, దగ్గును, రక్తరోగమును హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కాంచనారో గండమాలా గుదభ్రంశ వ్రణాపహః॥

యఱ్ఱకాంచన ద్రావకము గండమాలను, గుదభ్రంశమును, వ్రణమును హరించును.

పచ్చకాంచనచెట్టు పేర్లు.

శ్లో॥ కోవిదారః కాంతారో కుద్దాలః పీతపుష్పకః।
యుగ్మపత్రో మహాపుష్పః గిరిజో యుగ్మపత్రకః॥

కోవిదార, కాంతార, కుద్దాల, పీతపుష్పక, యుగ్మపత్ర, మహాపుష్ప, గిరిజ, యుగ్మపత్రిక, (కనకారక, కాంతపుష్ప, సువర్ణార, కుద్దార, పండరీ, వరీ, ఆస్ఫోతా, ఉద్దాలక, స్వల్పకేసర, చమరీ, కాంచనాల, కర్బుదార, పాకారి, అస్ఫుంతక, ఇవి పచ్చకాంచనచెట్టు సంస్కృతనామములు. హిందీ — కాంచనార, పీతకాంచనార. కన్నడము — కేంచాళె. Scientific (Buahinia Veriepata)



పచ్చకాంచనగుణము రాజనిఘంటు.

శ్లో॥ కోవిదారః కషాయస్స్యాత్సంగ్రాహీ వ్రణరోపణః।
దీపనః కఫవాతఘ్నో మూత్రకృచ్ఛ్ర నిబర్హణః॥

పచ్చకాంచనము వగరుగ, మలబద్ధముగ, వ్రణరోపణముగ, జఠరదీపనముగ యుండును. మరియు కఫమును, వాతమును, మూత్రకృచ్ఛ్రము హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కోవిదారోపి తద్వత్స్యాత్తయోఃపుష్పం లఘుస్మృతం।
రూక్షం సంగ్రాహి పిత్తాస్ర ప్రదర క్షయకాసనుత్॥

పచ్చకాంచనము యఱ్ఱకాంచన గుణములుగలది. పచ్చకాంచనపుష్పము తేలికగ, రూక్షముగ, మలబద్ధముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, ప్రదరరోగమును, క్షయము, దగ్గును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కోవిదారో దీపనస్స్యాత్కషాయో వ్రణరోపణః। సంగ్రాహీ సారకః
స్వాదుః పత్రశాకేషు చోత్తమః॥ మూత్రకృచ్ఛ్రం త్రిదోషంచ శోషం దా
హం కఫంతథా। వాతం హరేత్పుష్ప గుణా రక్తకాంచన పుష్పవత్॥

పచ్చకాంచనము జఠరదీపనముగ, వగరుగ, వ్రణరోపణముగ, మలబద్ధముగ, సారకముగ, మధురముగ, పత్రశాకములలో ఉత్తమమైనదిగ యుండును. మరియు మూత్రకృచ్ఛ్రము, త్రిదోషములను, శోషను, తాపమును, కఫమును, వాతమును హరించును. దీని పుష్పగుణము యఱ్ఱకాంచన పుష్పగుణమునకు సమానము.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కోవిదారాస్తు పిత్తాస్ర ప్రదర క్షయకాసహా॥

పచ్చకాంచన ద్రావకము పిత్తమును, రక్తదోషమును, ప్రదరమును, క్షయను, దగ్గును హరించును.

తెల్లకాంచనగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతస్తు కాంచనో గ్రాహీ తువరో మధురస్మృతః।
రుచ్యోరూక్షః శ్వాసకాస పిత్తరక్త వికారహా॥
క్షత ప్రదర మత్రోక్తో గుణాశ్చాన్యేతు రక్తవత్॥

తెల్లకాంచనము మలబద్ధకరముగ, వగరుగ, మధురముగ, రుచికరముగ, రూక్షముగ యుండును. మరియు శ్వాసను, దగ్గును, పిత్తమును, రక్తవికారమును, క్షతక్షయను, ప్రదరమును హరించును. ఇదిగాకయు, యఱ్ఱకాంచన గుణములుకూడా గలది.

కాంచనాదిపుష్పగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ కోవిదార కర్బుదార శణ శాల్మలిపుష్పకం।
గ్రాహిశాకం ప్రశస్తంచ రక్తపిత్తే విశేషతః॥

పచ్చకాంచన, తెల్లకాంచన, జనప, బూరుగ పుష్పములతో వండినకూర, మలబద్ధమును కలిగించును. విశేషించి రక్తపిత్తమందు ప్రశస్తమైనది.

చిన్నకాండమునగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కాండన్యస్తా శీర్షరుజం త్రిదోషంచ వినాశయేత్ ।
సైన్యస్త వర్ధనకరీ ఋషిభిః సూక్ష్మదర్శిభిః ॥

చిన్నకాండము శిరోరోగమును, త్రిదోషములను నాశముచేయును. మరియు సైన్యమును వృద్ధిపరచును.

వివరణము.

కాండమను పెద్దవృక్షము ఇది యెరుపు, పచ్చ, తెలుపురంగుల భేదముగల పుష్పములు వేసిన భేదములుగా యుండును. దీనికొమ్మలు యెర్రనిరావ యుండును. దీనితాట గరుకులుగా, గొగ్గులుగా యుండును. దీనిఆకులు ఆరెలఆకులవలె కొంచెము వంటగా యుండి, ఆరెలఆకులకన్న పెద్దవిగా యుండును. విశాఖపట్టణ జిల్లాలో కొందరాతులవారలు, దీనిఆకును కూరకుపయోగింతురు. దీనికొ్మ్మలను, పెంపుటిండ్లకు వాసములను, కొట్ల మిదె వాసములకు నుపయోగింతురు. ఇది అరణ్యములలోను, పర్వతములమీదను విశేషముగా దొరకును.

మునగచెట్టు పేర్లు.

శ్లో॥ శిగ్రుర్హరితశాకశ్చ శాకపత్రః సుపత్రకః ।
అవదంశః తీక్ష్ణదంశో జ్ఞేయః కోమలపత్రకః ॥
బహుమూలో దంశమూల స్తీక్ష్ణమూలో ఘనచ్ఛదః ॥

శిగ్రు, హరితశాక, శాకపత్ర, సుపత్రక, అవదంశ, తీక్ష్ణదంశ, కోమలపత్రక, బహుమూల, దంశమూల, తీక్ష్ణమూల, ఘనచ్ఛద, (శోభాంజన, అక్షీవ, సుభాంజన, హాభాంజన, మధుగుంజన, విద్రధినాశన, గంధక, వాతీలాక, శిగ్రుక, మలపత్రిక, తీక్ష్ణగంధ, బహులచ్ఛద, అక్షీణ, కాలవ, కోచక, ఉపదంశ, శిగ్రుక, ఉగ్ర, సుతీక్ష్ణ, వనస్థలీ, ఇవి మునగచెట్టు న సంస్కృతనామములు. హిందీ—సైంజన, కన్నడము — నుగ్గె. అరవము — మురుంగై. Scientific (Moringa Ptlygosperma)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శిగ్రుశ్చ కటుకోష్ణా స్నిగ్ధో వాత కఫాపహః ।
ముఖజాడ్యహరో రుచ్యో దీపనో వ్రణదోషనుత్ ॥

మునగ కారముగ, చేదుగ, వేడిగ, తీక్ష్ణముగ, రుచికరముగ, జఠరదీపనముగ, వ్రణదోషహరముగ యుండును. మరియు వాతమును, కఫమును, ముఖరోగమును నివర్తిచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ శిగ్రుఃకటుః కటుః పాకే తీక్ష్ణోష్ణో మధురో లఘుః । దీపనో రోచనోరూక్షః క్షారస్తిక్తో విదాహకృత్ ॥ సంగ్రాహీ శుక్రలో హృద్యః పిత్తరక్త ప్రకోపణః । చక్షుష్యః కఫవాతఘ్నో విద్రధి శ్వయథుక్రిమీన్ ॥ మేదోపచీ విషప్లీహా గుల్మగండ వ్రణాన్ హరేత్ ॥

మునగ కారముగ, కటుపక్వముగ, తీక్ష్ణముగ, వేడిగ, మధురముగ, తేలికగ, జఠరదీపనముగ, రుచిజనకముగ, రూక్షముగ, క్షారముగ, చేదుగ, తాపకరముగ, మలబద్ధముగ, శుక్రప్రదముగ, హృదయప్రియముగ, పిత్తప్రకోపనముగ, రక్తవికారజనకముగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు



కఫమును, వాతమును, విద్రధిని, వాపును, క్రిమిని, మేదోరోగమును, అపచిని, విషమును, ప్లీహను, గుల్మమును, గండమాలను, వ్రణమును హరించును.

తియ్యమునగగుణము భావప్రకాశ.

శ్లో॥ మధుశిగ్రుః ప్రోక్తగుణో విశేషా ద్దీపనః సరః ॥

తియ్యమునగ పైగుణములు గలదైయుండి, విశేషించి, జఠరదీపనకారిగ, విరేచనకారిగ యుండును.

చెక్కమొదలగువానిగుణము భావప్రకాశ.

శ్లో॥ శిగ్రువల్కల పత్రాణాం స్వరసః పరమార్తిహృత్ ॥

మునగ చెక్కరసముకాని, ఆకురసముకాని, రసము అధికబాధను నివర్తిచేయును.

ఆకుగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ శిగ్రుపత్ర భవంశాకం రుచ్యంవాత కఫాపహం ।
కటూష్ణం దీపనం పథ్యం కృమిఘ్నం పాచనంపరం ॥

మునగఆకుకూర రుచికరముగ, వాతమును, కఫమును హరించునదిగ, కారముగ, వేడిగ, జఠరదీపనముగ, పథ్యకరముగ, కృమిహరముగ, పక్వము చేయుటయందు శ్రేష్ఠమైనదిగ యుండును,

మరియు.

శ్లో॥ శిగ్రుశాకం హిమంస్వాదు చక్షుష్యం వాతపిత్తహృత్ ।
బృంహణం శుక్రకృత్స్నిగ్ధం రుచ్యం మదకృమిప్రణుత్ ॥

మునగఆకు శీతలముగ, మధురముగ, నేత్రములకు హితవుగ, వాతపిత్తహరముగ, ధాతువృద్ధిగ, శుక్లప్రదముగ, స్నిగ్ధముగ, రుచికరముగ, మదమును, కృమిని హరించునదిగ యుండును.

పుష్పగుణము భావప్రకాశ.

శ్లో॥ శిగ్రోః పుష్పంతు కటుకం తీక్ష్ణోష్ణం స్నాయుశోథకృత్ ।
కృమిహృత్ కఫవాతఘ్నం విద్రధి ప్లీహగుల్మజిత్ ॥
మధుశిగ్రోః ప్రశస్తంహితం రక్తపిత్త ప్రసాదనం ॥

మునగపుష్పము కారముగ, తీక్ష్ణముగ, వేడిగ, నరములయందు వాపును కలిగించునదిగ యుండును. మరియు కృమిని, కఫమును, వాతమును, విద్రధిని, ప్లీహను, గుల్మమును హరించును. మునగపుష్పములోని మకరందము నేత్రములకు హితమైనది. రక్తపిత్తమును తొలగించునది.

మరియు శాలిగ్రామనిఘంటు.

శ్లో॥ శిగ్రోః పుష్పంతు కటుకం తీక్ష్ణోష్ణం స్నాయుశోథనుత్ ।
కృమిహృత్ కఫవాతఘ్నం విద్రధిప్లీహ గుల్మజిత్ ॥

మునగపువ్వు కారముగ, తీక్ష్ణముగ, వేడిగ, స్నాయురోగమును, వాపును, నివారించునదిగ, కృమిఘ్నముగ యుండును. మరియు కఫమును, వాతమును, విద్రధిని, ప్లీహను, గుల్మమును హరించును.

పరా:— భావప్రకాశ శ్లోకమునే నిట్లు మార్చి వ్రాసియున్నది.

కాయగుణము భావప్రకాశ.

శ్లో॥ ఫలం సౌభాంజనం స్వాదు కషాయం కఫపిత్తనుత్ ।
శూలకుష్ఠ క్షయశ్వాస గుల్మహృద్దీపనం పరం ॥

మునగకాయ మధురముగ, వగరుగ, జఠరదీపనమందు శ్రేష్ఠమైనదిగ యుండును. మరియు కఫమును, పిత్తమును, శూలను, కుష్ఠను, క్షయను, శ్వాసను, గుల్మమును హరించును.

బీజములగుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ తీక్ష్ణస్య తండులస్స్యోష్ణో వృష్యస్తంభాతి మేహజిత్ ।
ఘ్రాణాక్షి రోగశమనః పిత్తరక్త హరః పరః ॥

మునగబీజములు వేడిగ, ధాతువృద్ధిగ, వీర్యస్తంభనకారిగ యుండును. మరియు ప్రమేహమును, నాసికారోగమును, నేత్రరోగమును, పిత్తమును, రక్తదోషమును హరించును,

మరియు భావప్రకాశ.

శ్లో॥ చక్షుష్యం శిగ్రుజంబీజం తీక్ష్ణోష్ణం విషనాశనం ।
అవృష్యం కఫవాతఘ్నం తన్నస్యేన శిరోర్తినుత్ ॥

మునగబీజములు నేత్రములకు హితకరములు, తీక్ష్ణముగ, వేడిగ, విషనాశనముగ, అవృష్యముగ, కఫవాతహరముగ యుండును. ఈబీజములను, నస్యముచేసిన శిరోబాధ నివర్తియగును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ శిగ్రుజో విషహృన్నేత్ర్యో నస్యనస్యా చ్ఛిరోర్తిహృత్ ॥

మునగద్రావకము విషహరమైనది. నేత్రములకు హితమైనది. దీనినస్యము చేయుటవలన శిరోబాధ శమనదిగా యుండును.

తైలగుణము రాజనిఘంటు.

శ్లో॥ శిగ్రుతైలం కటూష్ణంచ వాతజిత్కఫనాశనం ।
త్వగ్దోష వ్రణకండూతి శోఫహారిచ పిచ్ఛలం ।

మునగనూనె కారముగ, వేడిగ, పిచ్ఛలముగయుండును. మరియు వాతమును, కఫమును, చర్మదోషమును, వ్రణమును, దురదను, వాపును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శిగ్రుతైలంచ కటుకం చోష్ణముక్తంచ పిచ్ఛలం ।
త్వగ్దోషంచ వ్రణం వాతం కఫం కండూంచ నాశయేత్ ॥
శోధ నాశకరంచైవ మునిభిః పరికీర్తితం ॥

మునగతైలము కారముగ, వేడిగ, పిచ్ఛలముగ యుండును. మరియు చర్మదోషమును, వ్రణమును, వాతమును, కఫమును, దురదను, వాపును నాశముచేయును.

తెల్లమునగపేర్లు.

శ్లో॥ శ్వేతశిగ్రుః సుతీక్ష్ణాస్స్యా న్ముఖభంగః సితాహ్వయః ।
సుమూలః శ్వేతమరిచో రోచనో మధుశిగ్రుకః ॥



శ్వేతశిగ్రు, సుతీక్ష్ణ, ముఖభంగ, సితాహ్వయా, సుమూల, శ్వేతమరిచ, రోచన, మధుశిగ్రు ఇవి తెల్లమునగ సంస్కృతనామములు. హింది—సఫేదుసహింజనా. కన్నడము—బిళియనుగ్గి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్వేతశిగ్రుః కటుస్తీక్ష్ణః శోఫానిల నికృంతనః ।
అంగవ్యధా హరోరుచ్యో దీపనో ముఖజాడ్యనుత్ ॥

తెల్లమునగ కారముగ, చేదుగ, తీక్ష్ణముగ, వాపును, శరీరబాధను, హరించునదిగ, రుచికరముగ, జఠరదీపనముగ, ముఖరోగనివారకముగ నుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ శ్వేతః ప్రోక్తగుణో జ్ఞేయో విశేషాద్దాహకృద్భవేత్ ।
ప్లీహానాం విద్రధిం హంతి వ్రణఘ్నః పిత్తరక్తహృత్ ॥

తెల్లమునగ పైగుణములుకలది. విశేషించి తాపకరమైనది. మరియు ప్లీహము, విద్రధిని, వ్రణమును, పిత్తమును, రక్తదోషమును హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ మధుశిగ్రోర్ద్రవో హన్యాద్విద్రధి శ్వయథుక్రిమీన్ ॥

తెల్లమునగద్రావకము విద్రధిని, వాపును, క్రిమిని హరించును.

యర్రమునగపేర్లు.

శ్లో॥ రక్తకో రక్తశిగ్రుస్స్యా ల్లోహితో మధుశిగ్రుకః ।
రక్తపుష్పో విష్ణుగుప్తా తామ్రిజశ్చారుణోగ్నికః ॥

రక్తక, రక్తశిగ్రు, లోహిత, మధుశిగ్రుక, రక్తపుష్ప, విష్ణుగుప్త, తామ్రిజ, అరుణ, అగ్నిక, (బహులచ్ఛద, సుగంధకేసర, సింహ, మృగారి, సురంగి, సుభాంజన, కృష్ణబీజ, గర్భపాతక, రక్తక, బహుల, సుగంధ, కేసరి, సింహ ఇవి యెఱ్ఱమునగ సంస్కృతనామములు హింది—లాలుసైంజనా. కన్నడము—కెంపినుగ్గి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ రక్తశిగ్రుర్మహావీర్యో మధురశ్చరసాయనః ।
శోఫాధ్మాన సమీరార్తి పిత్త శ్లేష్మాపసారకః ॥

యర్రమునగ మహావీర్యముగలది, మధురమైనది, ఆయురారోగ్యములనిచ్చునదిగ యుండును. మరియు వాపును, కడుపుబ్బరమును, వాతబాధను, పిత్తమును, కఫమును, నివర్తిచేయును.

మరియుధన్వంతరినిఘంటు.

శ్లో॥ రక్తశిగ్రుస్సతీక్ష్ణో చక్షుష్యః పవనరోగజిత్ ।
నాసాకర్ణ శిరోరోగాన్నాశయే చ్చాపి దృష్టంపరం ॥

యర్రమునగ తీక్ష్ణరసముగ, నేత్రములకుహితవుగ యుండును. మరియు వాతరోగమును, నాసారోగమును, కర్ణరోగమును, శిరోరోగమును, నాశముచేయుటయందు అద్భుతశక్తిగలది.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ శోభాంజనార్కో రుచికృ చ్ఛుక్రలో గ్రాహిదీపనః ॥

(గ్రహణీ)రోగములను హరించును. దీపనకరముగను, నేత్రరోగములకు, మలబద్ధకరముగను, జఠరదీపనముగ యుండును.

## తెల్లమునగపేర్లు.

శ్లో॥ శోభాంజనో నీలశిగ్రు స్తీక్ష్ణగంధో జనప్రియః।
ముఖామోదః కృష్ణశిగ్రు శ్చతుర్వర్ణో మధురంజనః॥

శోభాంజన, నీలశిగ్రు, తీక్ష్ణగంధ, జనప్రియ, ముఖామోద, కృష్ణశిగ్రు, చతుర్వర్ణ, మధురంజ న (తెల్లమునగ) సంస్కృతనామములు. హిందీ—సాహాజైంజన. కన్నడము—కరినుగ్గి.

## గుణము రాజనిఘంటు.

శ్లో॥ శోభాంజన స్తీక్ష్ణ కటుక స్స్వాదుముష్ణః పిచ్ఛిలస్తథా।
జంతు వాతార్తి శూలఘ్న కృమిఘ్నో రోచనః పరః॥

తెల్లమునగ తీక్ష్ణముగ, కారముగ, మధురముగ, వేడిగ, పిచ్ఛిలముగ, నేత్రములకుహితవుగ, రుచికరముగయుండును. మరియు జంతువాతబాధను, శూలను హరించును.

## కారుమునగపేర్లు.

శ్లో॥ మురంగీ మూలధనకో గృంజనో హరిమంజనం।
ముఖభంగ స్తీక్ష్ణగంధ సౌభాగ్యో వనశిగ్రుకః॥

మురంగీ, మూలధనక, గృంజన, హరిమంజన, ముఖభంగ, తీక్ష్ణగంధ, సౌభాగ్య, వనశిగ్రుక, ఇవి కారుమునగ సంస్కృతనామములు. కన్నడము—కాడునుగ్గి.

## గుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ మధుశిగ్రుః కటుస్తీక్ష్ణః ప్లీహా గుల్మాస్ర శూలజిత్।
శ్వయథు కాస ప్రతిశ్యాయ గర్భశ్చ్యవయథు నాశనః॥

కారుమునగ కారముగ, తీక్ష్ణముగ యుండును. మరియు ప్లీహను, గుల్మమును, అస్రశూలలను, శ్వాసను, దగ్గును, పైత్యభారమును, గర్భమును, వాపును నాశముచేయును.

## వివరణము.

మునగచెట్టు తెలుపు, ఎరుపు, నలుపు పూవుల భేదముచేతను మరియు తీపి, చేదు రుచులచేతను, నాలుగు భేదములుగలవి. దీని సంస్కృతము శోభాంజనమనియు, శిగ్రుయనియు నామములు. సాధారణముగా వాడుదురు. దీనిలో తెలుపు పుష్పములది విశేషముగాయుండును. తెలుపుపుష్పముల లో చేదులేని కాయలు కాచుదానిని మునగయనియు చేదుకాయలు కాచుదానిని కారుమునగయనియు వాడెదరు. మునగ, పెరళ్ళలోను, తోటలలోను, చేలలోను విశేషముగా యుండును. దీనిమానునపై చెక్క తెల్లగాను గలిగియుండును. దీనికొర్ర బహు తేలికైనది. బలహీనమైనది. దీనిఆకులు గుండ్రముగా చిల్లులుగలదైనను చిన్నవిగాయుండును. పూలు తెలుపుగాపూచి వేళ్లాడును. కాయ పొడుగులాపుగ రెండుమూరల పొడవుగా యుండును. దీనిలోనిగింజలు మూడుకోణములుగాయుండును. దీనిఆకు, కాయలు కూరకుపయోగింతురు. అప్రమత్తములలోనికి చెక్కరసమును, పుష్పములను యుపయోగింతురు. చెక్కమాత్ర రెండుమాషములు.

## కానుగుచెట్టుపేర్లు.

శ్లో॥ కరంజో నక్తమాలశ్చ పూతీక శ్చిరబిల్వకః।
పూతిపర్ణో వృక్షకల్హో కరిమారః ప్రకీర్త్యకః॥



కరంజ, నక్తమాల, పూతిక, చిరబిల్వ, పూతిపర్ణ, వృక్షకల్హ, కరిమార, ప్రకీర్య, (కర జ, పూతిపత్ర్త ...) ఇవి కానుగుచెట్టు సంస్కృతనామములు. హిందీ —కరంజ. అరవము—పుంగమరం. కన్నడము—హొంగె. Scientific (Pongamia Glabra).

## గుణము రాజనిఘంటు.

శ్లో॥ కరంజః కటురుష్ణశ్చ విషవాతార్తి కుంతకః।
కండూ విచర్చికా కుష్ఠ త్వగ్దోష నాశనః।

కానుగ కారముగ, చేదుగ, వేడిగ యుండును, మరియు విషమును, వాతమును, దురద ను, విచర్చికను, కుష్ఠును, త్వక్సంబంధ చర్మదోషమును నాశముచేయును.

## మరియు భావప్రకాశ.

శ్లో॥ కరంజః కటుకస్తీక్ష్ణో వీర్యోష్ణో యోనిదోషహృత్। కుష్ఠోదావర్త గుల్మార్శో వ్రణ కృమి కఫాపహః॥ తత్పత్రం కఫ వాతార్శః కృమి శోథ హరం పరం। భేదనం కటుకం పాకే వీర్యోష్ణం పిత్తలం లఘు॥ తత్ఫలం కఫ వాతఘ్నం మేహార్శః కృమి కుష్ఠజిత్।

కానుగ కారముగ, తీక్ష్ణముగ, ఉష్ణవీర్యముగ యుండును. మరియు యోనిదోషమును, కుష్ఠును, ఉదావర్తమును, గుల్మమును, మొలలను, వ్రణమును, కృమిని, కఫమును హరించును. పత్రము విరేచనకారిగ, కటుపక్వముగ, ఉష్ణవీర్యముగ, పిత్తజనకముగ, తేలికగ యుండును. మరియు కఫమును, వాతమును, మొలలను, కృమిని, వాపును నివర్తిచేయును. కాయ కఫమును, వాతమును, ప్రమేహమును, మొలలను, కృమిని, కుష్ఠును నాశము చేయును.

## మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కరంజః కటుకః పాకే నేత్ర్యోష్ణ స్తిక్తకో రసే। కషాయోదావర్త వాతా నాం యోనికోషాపహః స్మృతః॥ వాతగుల్మార్శ వ్రణహృ త్కండూ క ఫ విషాపహః। విచర్చికా పిత్తకృమి త్వగ్దోషోదర మేహహా॥ ప్లీహాహారశ్చ సంప్రోక్తః ఫలముష్ణం లఘుస్మృతం। శిరోరుగ్వాత కఫహృ త్కృమి క ష్ఠార్శ మేహనుత్॥ పర్ణంపాకే కటూష్ణంస్యా ద్భేదనం పిత్తలం లఘు। క ఫ వాతార్శ కృమిమ్మద్వ్రణం శోథంచ నాశయేత్॥ పుష్పముక్తం చోష్ణవీ ర్యం పిత్త వాత కఫాపహం। అస్యాంకుకరా స్సపాకే కటుకా శ్చాగ్నిదీపకాః॥ పాచకాః కఫ వాతార్శః కుష్ఠ కృమి విషాపహాః। శోథనాశకరాః ప్రోక్తా ఋషిభిః సూక్ష్మ దర్శిభిః॥

కానుగ కటుపక్వముగ, నేత్రములకు హితవుగ, వేడిగ, చేదురసముగ, వగరుగయుండును. మరియు ఉదావర్తమును, వాతమును, యోనిదోషమును, గుల్మమును, మొలలను, వ్రణమును, దురదను, కఫమును, విషమును, విచర్చికను, పిత్తమును, కృమిని, చర్మదోషమును, ఉదరమును, ప్రమేహమును, ప్లీహను హరించును.

కానుగకాయ వేడిగ, తేలికగ యుండును. మరియు శిరోరోగమును, వాతమును, కఫము ను, కృమిని, కుష్ఠును, మొలలను, ప్రమేహమును హరించును.

పత్రము కటుపాక్యముగ, వేడిగ, విరేచనకారిగ, పిత్తజనకముగ, తేలికగ యుండును. మరియు కఫమును, వాతమును, కృమిని, వ్రణమును, వాపును, నాశము చేయును.

పుష్పము ఉష్ణవీర్యముగలది. పిత్తమును, వాతమును, కఫమును, నివారణ చేయును.

చిగురుటాకులు కటురసముగ, కటుపాక్యముగ, జఠరదీపనముగ, జీర్ణము చేయునదిగ యుండును. మరియు కఫమును, వాతమును, మొలలను, కుష్ఠును, కృమిని, విషమును, వాపును నశింప జేయును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ కరంజో జ్వర త్వగ్దోషనాశనో దంతదార్ఢ్యకృత్ ।
కటుకో భేదన స్తస్యఫలం నయనపుష్పహృత్ ॥
పిత్తశ్లేష్మ ప్యుదావర్తం విష్టంభన విబంధకృత్ ॥

కానుగ జ్వరమును, చర్మరోగమును నాశముచేయును. దంతములకు దార్ఢ్యమును కలిగించును. కారముగలది. విరేచనకారియైయున్నది.

కాయ కండ్లలోనిపువ్వులను, పిత్తమును, కఫమును హరించును. మరియు కడుపుబ్బరమును, మలబద్ధమును జేయును.

దాళినకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కారంజః కఫగుల్మార్శో వ్రణ కృమి రుజాపహః॥

కానుగదాళినకము కఫమును, గుల్మమును, మొలలను, వ్రణమును, కృమిని హరించును.

తైలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కరంజతైలం తిక్తంస్యా దుష్ణంచ వ్రణపూరకం। నేత్రరోగం విచర్చించ వాతం కుష్ఠం వ్రణం తథా॥ కండూ గుల్మముదావర్తం యోనిదోషంచనాశయేత్ । అర్శోఘ్నం లేపనాచ్చైవ నానాత్వగ్దోషనాశనం॥

కానుగతైలము చేదుగ, వేడిగ, వ్రణమును పూరించునదిగ యుండును. మరియు నేత్ర రోగమును, విచర్చిని, వాతమును, కుష్ఠును, వ్రణమును, దురదను, గుల్మమును, ఉదావర్తమును, యోని దోషమును, మొలలను హరించును. పైకిరాచిన అనేకవిధములగు చర్మదోషములను నాశము చేయును.

మరియుశోఢలనిఘంటు.

శ్లో॥ కారంజం కటుకంపాకే కటూష్ణ మనిలాపహం। కుష్ఠ శీర్షగదా ర్శోఘ్నం మేదశుక్ర ప్రమేహజిత్ ॥ అధోర్ధ్వహరణం శ్లేష్మ కృమి విధ్వంసనం లఘు। మక్షికా దంతకీటాదినాశనం వ్రణరోపణం॥

కానుగతైలము కటుపాక్యముగ, కారముగ, వేడిగ, తేలికగ, వ్రణరోపణముగ యుండును. మరియు వాతమును, కుష్ఠును, శిరోరోగమును, మొలలను, మేదోరోగమును, శుక్లమును, ప్రమేహమును, అధోవాతమును, ఊర్ధ్వవాతమును, కఫమును, కృమిని, మక్షికాది కీటకముల కాటును నాశము చేయును.



మరియుఆత్రేయసంహిత.

శ్లో॥ కరంజతైలం తీక్ష్ణోష్ణం కృమి హృద్రక్త పిత్తకృత్ ।
నయనామయ వాతార్తి కుష్ఠ కండూ వ్రణప్రణుత్ ॥
వాతను త్వక్త్ర కృత్కించ లేపాచ్చర్మస్యదోషనుత్ ॥

కానుగతైలము తీక్ష్ణముగ, వేడిగ, కృమిహారముగ, రక్తజనకముగ యుండును. మరియు నేత్రరోగములను, వాతబాధను, కుష్ఠును, దురదను, వ్రణమును, వాతమును హరించును. లోపమున పిత్తమును కలిగించును. పైకిరాచిన చర్మరోగములను నివర్తి చేయును.

పెద్దకానుగచెట్టుపేర్లు.

శ్లో॥ జ్ఞేయో మహాకరంజోన్యః షడ్గ్రంథో హస్తిచారిణీ॥
ఉదకీర్యా విషఘ్నీచ కాకఘ్నీ మదహస్తినీ॥

మహాకరంజ, షడ్గ్రంథ, హస్తిచారిణీ, ఉదకీర్యా, విషఘ్నీ, కాకఘ్నీ, మదహస్తినీ, (అంగారవల్లీ, రాంకోట్టా, మధుసర్తా, వమాయనీ, హస్తికోహనా, హస్తికరంజక, సుమన, కాకభాండీ, మదమత్త, మహాకరంజకా, మదహస్తినికా, హస్తివాయణి, మర్కటీ, వాయసీ, కరంజీ, కరభంజకా ఇవి పెద్దకానుగచెట్టు సంస్కృతనామములు. హిందీ—మహాకరంజ. కన్నడము—హిరియహులుగిలు.

Scientific (Galedupa Inorica).

గుణమురాజనిఘంటు.

శ్లో॥ మహాకరంజ స్తిక్తోష్ణః కటుకో విషనాశనః ।
కండూ విచర్చికా కుష్ఠ త్వగ్దోష వ్రణనాశనః ॥

పెద్దకానుగ చేదుగ, వేడిగ, కారముగ యుండును. మరియు విషమును, దురదను, విచర్చికను, కుష్ఠును, చర్మదోషమును, వ్రణమును, నాశము చేయును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ కరంజీ స్తంభనీ తిక్తా తువరా కటుపాకినీ ।
వీర్యోష్ణా వమి పిత్తార్శః కృమి కుష్ఠ ప్రమేహజిత్ ॥

పెద్దకానుగ వీర్యస్తంభనకారిగ, చేదుగ, వగరుగ, కటుపాక్యముగ, ఉష్ణవీర్యముగ యుండును. మరియు వాంతిని, పిత్తమును, మొలలను, కృమిని, కుష్ఠును, ప్రమేహమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మహాకరంజక స్తిక్తా కటుచోష్ణశ్చ తిక్తకః ।
కండూ విచర్చికా కుష్ఠత్వగ్రుగ్విష వ్రణాపహః ॥

పెద్దకానుగ తీక్ష్ణముగ, కారముగ, వేడిగ, చేదుగ యుండును. మరియు దురదను, విచర్చికను, కుష్ఠును, చర్మదోషమును, విషమును, వ్రణమును హరించును.

గుచ్ఛకానుగచెట్టుపేర్లు.

శ్లో॥ అన్యోగుచ్ఛకరంజః స్నిగ్ధదలో గుచ్ఛపుష్పకో నందీ ।
గుచ్ఛీచ మాతృనందీ సానందో దంతధావనోపసవః ॥

గుచ్ఛకరంజ, స్నిగ్ధదల, గుచ్ఛపుష్పక, నంది, గుచ్ఛీ, మాతృనంది, సావంశ, దంతధావన, ఇవి గుచ్ఛకానుగ సంస్కృతనామములు. హిందీ—గుచ్ఛకరంజ. కన్నడము—హాలిగిలమేవట.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ గుచ్ఛనామా కరంజస్స్యా దుష్ణస్తిక్తః కటుస్స్మృతః।
విచర్చికా వాత విష కండూ కుష్ఠార్శ నాశనః॥
త్వగ్దోష నాశకశ్చైవ ఋషిభిః పరికీర్తితః॥

గుచ్ఛకానుగ వేడిగ, చేదుగ, కారముగ యుండును. మరియు విచర్చికను, వాతమును, విషమును, దురదను, కుష్ఠును, మొలలను, చర్మరోగమును, నాశము చేయును.

రీఠాకానుగ చెట్టుపేర్లు.

శ్లో॥ రీఠాకరంజక స్త్వన్యో గుచ్ఛలో గుచ్ఛపుష్పకః।
రీఠాగుచ్ఛఫలా రిష్టో మంగల్యః కంథబీజకః॥

రీఠాకరంజ, గుచ్ఛల, గుచ్ఛపుష్పక, రీఠా, గుచ్ఛఫలా, అరిష్ట, మంగల్య, కంథబీజక, (రీఠాకరంజక) ఇవి రీఠాకానుగ సంస్కృతనామములు. హిందీ—రీఠాకరంజ. కన్నడము—అరిటాల.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ రీఠాకరంజ స్తిక్తోష్ణ కటుః స్నిగ్ధశ్చ వాతజిత్।
కఫఘ్నః కుష్ఠ కండూర్తి విష విస్ఫోటనాశనః॥

రీఠాకానుగ చేదుగ, వేడిగ, కారముగ, స్నిగ్ధముగ యుండును. మరియు వాతమును, కఫమును, కుష్ఠును, దురదను, విషమును, విస్ఫోటమును నాశము చేయును.

ఘృతకానుగ చెట్టుపేర్లు.

శ్లో॥ అన్యోఘృతకరంజస్స్యా త్ప్రకీర్యో ఘృతపర్ణకః।
స్నిగ్ధపత్ర స్తపస్వీచ విషారిశ్చ విరోచనః॥

ఘృతకరంజ, ప్రకీర్య, ఘృతపర్ణక, స్నిగ్ధపత్ర, తపస్వీ, విషారి, విరోచన ఇవి ఘృతకానుగ సంస్కృతనామములు. హిందీ—ఘృతకరంజ. కన్నడము—తపసియమర.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఘృతకరంజః కటూష్ణో వాతహృద్వ్రణ నాశనః।
సర్వ త్వగ్దోష శమనో విషసృగ్ఘ్న వినాశనః॥

ఘృతకానుగ కారముగ, వేడిగ యుండును, మరియు వాతమును, వ్రణమును, సమస్త చర్మరోగములను, విషమును నాశము చేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ఘృతపూర్ణ కరంజోపి కరంజ సదృశో గుణైః॥

ఘృతకానుగ కానుగయొక్క గుణములుగలదియై యున్నది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ప్రోక్తో ఘృత కరంజస్తు కటూష్ణో వ్రణాపహః।
వాతంచ సర్వత్వగ్దోషం విషంచార్శో వినాశయేత్॥



ఘృతకానుగ కారముగ, వేడిగ యుండును. మరియు వ్రణమును, వాతమును, సమస్త చర్మరోగములను, విషమును, మొలలను నాశము చేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ ఘృతకరంజకో భేది వాతార్శః కృమికుష్ఠజిత్॥

ఘృతకానుగ ద్రావకము విరేచనకరముగ, వాతమును, మొలలను, కృమిని, కుష్ఠును హరించునదిగ యుండును.

నెమలిచెట్టు పేర్లు.

శ్లో॥ పూతీకరంజః కైడర్యః కలిమాలశ్చ సుమనః।
ప్రకీర్యో రజనీపుష్పః పూతీకర్ణిక స్తథా॥

పూతీకరంజ, కైడర్య, కలిమాల, సుమన, ప్రకీర్య, రజనీపుష్ప, పూతికర్ణిక, (పూతిక, పూతిపర్ణ, ప్రకీర్ణ, చిరిబిల్వక, ఇవి నెమలిచెట్టు సంస్కృతనామములు. హిందీ—పూతికరంజ. కన్నడము—హాలువ. అరవము—పైలడిమరం.

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పూతీకరంజకః ప్రోక్తో గుచ్ఛ పూర్వకరంజవత్॥

నెమలిచెట్టుగుణము, గుచ్ఛకానుగ గుణములకు సమానము.

పత్రగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పూతీకరంజజం పత్రం లఘువాత కఫాపహం।
భేదనం కటుకం పాకే వీర్యోష్ణం శోఫనాశనం॥

నెమలిచెట్టుఆకు తేలికగ, వాతమును, కఫమును హరించునదిగ, విరేచనకారిగ, కటుపాకముగ, ఉష్ణవీర్యముగ, వాపును, నాశము చేయునదిగ యుండును.

వివరణము.

కానుగచెట్టు చాలా పెద్దవృక్షము దీని మ్రానిపైచక్క తెలుపుగ నునుపుగ యుండును. దీనిఆకులు పకిరెమ్మకు అయిదు, ఆరు ఆకులుండును. ఆకులు గుండ్రముగా కొనగలిగి, నలుపురంగుతో నిగనిగ చమురులూసినట్లు మెరయుచుండును. ఇది గుత్తులుగా పూవుపూచి, బాదముకాయల ఆకారముగా పలచని, నల్లని కాయలుకాయును. ఆకాయ పప్పునుండి తైలముతీయుదురు. కానుగపుల్ల పండుగాని, చెక్క-పండుగాని, పోగరుగల వాసన యుండును. దీనిలో చాలాజాతులు గలవు. ఇదిసర్వత్రా దొరకును.

గచ్చచెట్టు పేర్లు.

శ్లో॥ లతా కరంజో దుఃస్పర్శో వీరాఖ్యో వజ్రబీజకః।
ఘనదారుః కంటఫలః కుబేరాక్షస్య స్తథా॥

లతాకరంజ, దుఃస్పర్శ, వీరాఖ్య, వజ్రబీజక, ఘనద, అక్ష, కంటఫల, కుబేరాక్ష, (క్రోకచికా, కరంజా, తిరగచ్ఛికా, వారిణీ, తీరిణీవల్లీ, కంటకినీ, ఇవి గచ్చచెట్టు సంస్కృతనామములు. హిందీ — కరంజావా. కన్నడము — గడుగ. ఇంగ్లీషు. Banducnut Scientific (Caesalpinia boudacella)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ లతాకరంజపత్రంతు కటూష్ణం కఫవాతనుత్ ।
తద్బీజం దీపనం పథ్యం శూలగుల్మవ్యథాపహం ॥

గచ్చఆకు కారముగ, వేడిగ, కఫవాతహరముగ యుండును. గచ్చబీజము, జఠరదీపనముగ, పథ్యకారిగ, శూలబాధను, గుల్మబాధను హరించునదిగ యుండును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ కంటయుక్తం కరంజస్తు పాకేచతువరః కటుః । గ్రాహకశ్చోష్ణ వీర్యః స్యా
త్తిక్తః పారిశ్రప్య మేహహా ॥ కుష్ఠార్శో వ్రణవాతానాం కృమీణాం నాశ
నపరః । పుష్పంతు చోష్ణవీర్యంస్యా త్తిక్తం వాత కఫాపహం ॥

గచ్చచెక్కయందు కారముగ, వగరుగ, మలబద్ధముగ, ఉష్ణవీర్యముగ, చేదుగ యుండును. మరియు ప్రమేహమును, కుష్ఠును, మొలలను, వ్రణమును, వాతమును, కృమిని నాశముచేయును.

పుష్పము ఉష్ణవీర్యముగ, చేదుగ, వాతహరముగ, కఫనాశకముగ యుండును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కరంజో వాంతి వాతార్శః కృమి కుష్ఠ ప్రమేహజిత్ ॥

గచ్చద్రావకము వాంతిని, వాతమును, మొలలను, కృమిని, కుష్ఠును, ప్రమేహమును హరించును.

వివరణము.

గచ్చ తీగెవలెను, పొదవలెను వ్యాపించును. దీనికాడను ఆకురెమ్మలను సందుసందున ముండ్లుండును. దీనిఆకులు రెమ్మలకు రెండుప్రక్కలను సమానముగా యుండును. ఇది తోటలకంచెలకు విశేషముగా వేయుదురు. దీనిపుష్పము దుమ్ముపుష్పమువలె గుండ్రముగా తెలుపుగా యుండును. కాయ బలకగా బాదాముకాయకారముగా విశేషముండ్లు గలిగియుండును. కాయద్రొప్పను వలచిన రెండుమూడు గింజలుండును. ఆగింజలు చిన్నయుసిరికాయలావుండును. ఆగింజపైన పెంకుబూడిదరంగా ఘట్టిగాయుండును. ఆపిక్కలను గచ్చకాయలని బాలురు గోటీకాయలుగా ఆడుదురు. దానిని పగులగొట్టిన దానియందుగల తెల్లనిపప్పుయుండును. ఇది సర్వత్రాదొరకును. పప్పునుపయోగింతురు.

మాంసరోహిణిపేర్లు.

శ్లో॥ మాంసరోహిణ్యతిరుహా వృత్తా చర్మకశీస్మృతా ।
వికసా మాంసరోహాచ రోహా తిక్తా ప్రకీర్తితా ॥

మాంసరోహిణి, అతిరుహా, వృత్తా, చర్మకశి, వికసా, మాంసరోహా, రోహా, తిక్తా, (వృత్తా, కృశా, ప్రహారవల్లీ, చర్మకషా, వసా, అగ్నిరుహా, మాంసరోహీ, కఠామాంసి, రసాయనీ, సులోమా, లోమకరిణీ, రోహిణీ, చంద్రాల్లభా) ఇవి మాంసరోహిణి సంస్కృతనామములు. హిందీ—మాంసరోహిణీ. కన్నడము—రోహిణి. ఇంగ్లీషు Red wood bree. Scientific (Soymida febrifiga)

గుణము భావప్రకాశ.

శ్లో॥ స్యాన్మాంసరోహిణీ వృష్యా సరా దోషత్రయాపహా ॥

మాంసరోహిణి ధాతువృద్ధిగలది, విరేచనకారి, త్రిదోషములను హరించునది.



మరియు రాజనిఘంటు.

శ్లో॥ వికసా కటుకా తిక్తా తథోష్ణా స్వరసాదనుత్ ।
రసాయన ప్రయోగాంచ సర్వరోగ హరావరా ।
కషాయా గ్రాహిణీ వర్ణ్యా రక్తపిత్తప్రసాదనీ ॥

మాంసరోహిణి కారముగ, చేదుగ, వేడిగ, స్వరరోగహరముగ, రసాయనప్రయోగమువలన సర్వరోగములను హరించునదిగ, వగరుగ, మలబద్ధముగ, శరీరకాంతికరముగ, రక్తపిత్తరోగనివారకముగయుండును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ మాంసీకషాయ కటుకా రక్తపిత్త కఫాపహా ।
అసృగ్ధరా తిశరాలఘ్నీ శమనీ శోణితార్శసోః ॥

మాంసరోహిణి వగరుగ, కారముగ యుండును. మరియు రక్తపిత్తమును, కఫమును, రక్తస్రావమును, అతిసారము, రక్తమొలలను హరించును.

మరియు ఆత్రేయసంహిత.

శ్లో॥ రోహిణీ వాతహృత్కాస శ్వాసశోణిత నాశినీ ॥

మాంసరోహిణి వాతమును, దగ్గును, శ్వాసము, రక్తదోషమును నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మాంసరోహిణికా వ్రణ్యా చోష్ణాచ రక్తపిత్తజిత్ ।
సర్వంసంగ్రహణిం హంతి నాత్రకార్య విచారణా ॥

మాంసరోహిణి వ్రణమునకు హితమైనదిగ, వేడిగ యుండును. మరియు రక్తపిత్తమును, సమస్తగ్రహణులను హరించును.

రోహిణిద్వయగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ రోహిణీయుగలం శీతం కషాయం క్రిమినాశనం ।
కంఠశుద్ధికరం రుచ్యం వాతదోష నిషూదనం ॥

మాంసరోహిణి, రోహిణి రెండును, శీతలముగ, వగరుగ, క్రిమినాశకరముగ, కంఠశుద్ధికరముగ, రుచిప్రదముగ, వాతదోషహరముగ యుండును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ మాంసరోహిణ్యుద్భవస్తు వృష్యో దోషత్రయాపహః ॥

మాంసరోహిణి ద్రావకము ధాతువృద్ధిగ, త్రిదోషహరముగ యుండును.

లక్షణము.

మాంసరోహిణి, రోహిణి, వృక్షములు అరణ్యములలో విశేషముగా యుండును. వీనిఆకులు, పాలఆకులవలె యుండి, వేపరెమ్మవలె రెమ్మకు రెండుప్రక్కలను, ఆకులు సమానముగా యుండును. వీనికాయలు యర్రరంగుగా, చిన్నవిగా యుండును. రోహిణియొక్క చెక్క చర్మమునకు వలుపును కలిగించును.

చిల్లకవృక్షగుణము భావప్రకాశే.

శ్లో॥ చిల్లకో వాతనిర్హారి శ్లేష్మఘ్నో ధాతుపుష్టికృత్ ।
అగ్నేర్దయో విషవ్యస్య ఫలంమత్స్య నిషూదనం ॥

చిల్లకవృక్షము వాతమును, కఫమును హరించును. ధాతుపుష్టిని కలిగించును, దీపిచేయును. చిల్లకఫలము, విషతుల్యముగ, చేపలను సంహరించునదిగ యుండును.

దాడిమగుణము అర్కప్రకాశే.

శ్లో॥ చైల్లః కుర్యాద్ధాతు పుష్టిం తత్ఫలం మారయేజ్ఝషాన్ ॥

చిల్లకదాడికము ధాతుపుష్టి గలది. చిల్లకఫలము, మీనహారమైనది.

లక్షణము.

చిల్లకవృక్షము చిన్నదిగా యుండును. దీనిని హిందీభాషలో చిల్లాయనియు, పర్వతభాషలో గంధారియనియు వాడెదరు. ఈచెట్లు పర్వతములమీదను, శాలి ప్రదేశములలోను విశేషముగా యుండును. దీనిఆకులు పచ్చగాయుండును. పూలు నీలపురంగుగా యుండును. దీనికాయలు, పండు దుకాయలవలె గుండ్రముగా యుండును. చేపలపట్టువారు దీనికాయలద్వారా చేపలను చంపుదురు. దీనిమాత్ర రెండుమాషములు.

టంకారిగుణము భావప్రకాశే.

శ్లో॥ టంకారీ వాతజిత్తిక్తా శ్లేష్మఘ్నీ దీపనీలఘుః ।
శోథోదర వ్యథాహంత్రీ హితాప్లీహ విసర్పిణాం ॥

టంకారీ వాతహరముగ, చేదుగ, కఫనివారకముగ, జఠరదీపనముగ, తేలికగ, వాపులయొక్క, ఉదరముయొక్క బాధల నణచునదిగ, ప్లీహవ్యాధియందు, విసర్పవ్యాధియందు హితమైనదిగ యుండును.

లక్షణము.

టంకారికము తోటలలోను, అరణ్యములలోను విశేషముగా యుండును. దీనిఆకులు గుండ్రముగా, పొడవుగా యుండును. పుష్పములు తెలుపుగను, గులాబీగాను, మరిఅనేక రంగులుగాను యుండును. కాయలు చిన్నవిగా, గుత్తులుగా యుండును. దీనిమాత్ర రెండుమాషములు.

ఊడుగుచెట్టుపేర్లు.

శ్లో॥ అంకోల కోఠరో రేచీ గూఢపత్రో నికోచకః ।
గుప్తస్నేహః పీతసారో మదనో గూఢమల్లికా ॥

అంకోల, కోఠర, రేచీ, గూఢపత్ర, నికోచక, గుప్తస్నేహ, పీతసార, మదన, గూఢమల్లికా, (అంకోట, కోలక, పీత, తామ్రఫలా, దీర్ఘకీలా, గుణాఢ్యక, కోల, కోలంబకర్ణ, గంధపుష్ప, రేచన, శైలగర్భ, విషఘ్న, దీర్ఘకీలక, అంకోటక, అంకోఠ, నికోఠక, అంకోలక, లోఘ, సేదిష్ణ, రామఠ, కంకరోల, ఫలంత, పృథకంటక, దీర్ఘకీల, లంబకర్ణ, విశాలశైలగర్భ, నికోఠక, కఠోర, వామక, లంబపర్ణక, భూమిష్ఠ, అంకోలీ, ఇవి ఊడుగుచెట్టు సంస్కృతనామములు. హిందీ—ఢేరా, ఢేరా, అంకోల. కన్నడము—అంకోలె. అరవము—అళింజిల్. Scientific (Alangimn hexap-etalum)



గుణము రాజనిఘంటు.

శ్లో॥ అంకోలః కటుకః స్నిగ్ధో విషలూతాది దోషనుత్ ।
కఫానిలహరః సూతః శుద్ధికృత్ రేచనీయకః ॥

ఊడుగు కారముగ, తీక్ష్ణముగ, లూతాది విషదోషహరముగ, కఫనివారకముగ, పాదరసమును శుద్ధికరమునదిగ, విరేచనకారిగ యుండును.

మరియు భావప్రకాశే.

శ్లో॥ అంకోటకః కటుస్తీక్ష్ణః స్నిగ్ధోష్ణ స్తువరో లఘుః । రేచనం కృమిశూలామ
శోథగ్రహ విషాపహః ॥ విసర్ప కఫపిత్తాస్ర మూషకాహి విషాపహః ।
తత్ఫలం శీతలంస్వాదు శ్లేష్మఘ్నం బృంహణంగురు ॥ బల్యం విరేచనం
వాతపిత్త దాహ క్షయాస్రజిత్ ॥

ఊడుగు కారముగ, తీక్ష్ణముగ, స్నిగ్ధముగ, వేడిగ, వగరుగ, తేలికగ, విరేచనకారిగ యుండును. మరియు కృమిని, శూలను, ఆమమును, వాపును, గ్రహపీడను, విషమును, విసర్పమును, కఫమును, పిత్తమును, రక్తదోషమును, మూషకవిషమును, సర్పవిషమును హరించును.

ఊడుగుకాయ శీతలముగ, మధురముగ, కఫహరముగ, ధాతుపుష్టిగ, గురుకరముగ, బలప్రదముగ, విరేచనకారిగ యుండును. మరియు వాతమును, పిత్తమును, తాపమును, క్షయను, రక్తదోషమును నివర్తిచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అంకోట స్తువర స్తిక్తో రసశుద్ధికరో లఘుః । కించిత్కటుః సరః స్నిగ్ధ స్తీక్ష్ణ
శ్చోష్ణశ్చ రూక్షకః ॥ రసేవాంతి కరశ్చాస్య విషదోష కఫాపహః । వాత
శూల శోథకృమి గ్రహపీడామ పిత్తహః ॥ రక్తదోష విసర్పఘ్నః శ్వానా
ఖు విషనాశనః ॥ ఓతోర్విషం కటీశూల మతిసారంచ నాశయేత్ । పిశాచ
పీడాశమనో బీజంచాస్యంతు శీతలం । ధాతువృద్ధి కరంస్వాదు చాగ్ని
మాంద్య కరంగురు ॥ రసేపాకేతు మధురం బలకృత్కఫ కృత్సరం । స్నిగ్ధ
వృష్యంచ దాహఘ్నం వాతపిత్త క్షయాపహం ॥ రక్తదోషం కఫంపిత్తం
విసర్పంచైవ నాశయేత్ ॥

ఊడుగు వగరుగ, చేదుగ, పాదరసమును శుద్ధిచేయునదిగ, తేలికగ, కొంచముకారముగ, విరేచనకారిగ, స్నిగ్ధముగ, తీక్ష్ణముగ, వేడిగ, రూక్షముగ, వాంతిప్రదముగ యుండును. మరియు విషదోషమును, కఫమును, వాతమును, శూలను, వాపును, కృమిని, గ్రహపీడను, ఆమమును, పిత్తమును, రక్తదోషమును, విసర్పమును, కుక్కవిషమును, ఎలుకవిషమును, పిల్లివిషమును, కటిశూలను, అతిసారమును, పిశాచపీడను శమింపజేయును.

ఊడుగుబీజము శీతలముగ, ధాతువృద్ధిగ, మధురముగ, అగ్నిమాంద్యకరముగ, గురుకరముగ, మధురరసముగ, మధురపక్వముగ, బలజనకముగ, విరేచనకారిగ, స్నిగ్ధముగ, శుక్లప్రదముగ యుండును. మరియు తాపమును, వాతమును, పిత్తమును, క్షయను, రక్తదోషమును, కఫపిత్తమును, విసర్పమును నాశముచేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ అంకోటకస్య శూలామ శోథగ్రహ విషాపహః ॥

ఊడుగుద్రావకము శూలను, ఆమమును, వాపును, గ్రహపీడను, విషమును హరించును.

తైలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ అంకోల తైలవాతఘ్న మభ్యంగా త్సర్వ్యజాపహం।
కఫనాశ కరంప్రోక్తం పూర్వ్వై ర్వైద్యై ర్మహాఋషిభిః॥

ఊడుగుతైలము వాతమును హరించును. శరీరమునకు బూయుటవలన చర్మదోషములను కఫమును నాశము చేయును.

వివరణము.

ఊడుగు చాలా పెద్దవృక్షము. దీనిపైతాట గరుకుగా యుండును. దీనిఆకులు పొడవుగ యుండును. దీనికి ముండ్లుండును. దీనిపూలు తెల్ల కేసరములుగలిగి, కరివేపపుష్పమువలె యుండును. కాయలు కేరసముయములో ఆకుపచ్చగను, ముదిరిన యెర్రగను, పండిన నల్లగను, యుండును. (మంగకాయలావుగనుండి, దినుసక్తి గలిగి యుండును. దీనివేరు చక్కను విషవైద్యమునకుపయోగింతురు. దీనివి త్తులు, వర్షము కురియగనే చెట్టుమారినకంటుకొనునను వాడుకగలదు. ఇది సర్వత్రా అరణ్యములలో యుండును. దీని చక్కపుర్తి రెండుమాషములు.

ఒద్దిచెట్టు పేర్లు.

శ్లో॥ అజశృంగీ మేషశృంగీ వర్తికా సర్పదంష్ట్రికా।
చక్షుష్యా తిక్తదుగ్ధా చ పుత్రశ్రేణీ విషాణికా ॥

అజశృంగీ, మేషశృంగీ, వర్తికా, సర్పదంష్ట్రికా, చక్షుష్యా, తిక్తదుగ్ధా, పుత్రశ్రేణీ, విషాణికా. (మేషవల్లీ, చషా, మేషవిషాణికా, నందీవృక్ష, చతుర్భుజా, మేఢ్రశృంగీ, గృహద్రుమా, చక్రశ్రేణీ, అజశృంగికా, బహులవత్సు, విషాణి, కతాంవఘి, అజగంధిని, మార్కీ, అక్షభేషజ, ఇవర్తికా, కర్ణికా, వర్తికా, పుత్రశృంగీ, ఇవి ఒద్దిచెట్టు సంస్కృతనామములు, హిందీ—మేడాశింగీ. కన్నడము — ఒద్దియమర. అరవము — ఒదియమరమ్. Scientific (Asclepias gemenata)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అజశృంగీ కటుస్తిక్తా కఫార్శః శూలశోఫజిత్ ।
చక్షుష్యా శ్వాసహృద్రోగ విషకాసాతి కుష్ఠజిత్ ॥

ఒద్దిచెట్టు కారముగ, చేదుగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు కఫమును, మొలలను, శూలను, వాపును, శ్వాసను, హృద్రోగమును. విషమును, దగ్గును, కుష్ఠును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ మేషశృంగీ రసేతిక్తా వాతలా శ్వాస కాసహృత్ ।
రూక్షా పాకేకటుస్తిక్తా వ్రణశ్లేష్మాక్షి శూలనుత్ ॥

ఒద్దిచెట్టు చేదుగసముగ, వాతకరముగ, శ్వాసను, దగ్గును హరించునదిగ, రూక్షముగ, కటువిపాకముగ, చేదుగ యుండును. మరియు వ్రణమును, కఫమును, నేత్రరోగమును, శూలను నివారణ చేయును.



మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అజశృంగీ రసేతిక్తా రూక్షాపాకే కటుస్స్మృతా। చక్షుష్యా శీతలాహ్లాదినీ బల్యా మేదకరీమతా॥ రసాయనాతు తువరా దాహపిత్త కఫాపహా। రక్తరుక్కాస తిమిర శ్వాస వ్రణవిషాపహా॥ కృమ్యార్శః శూలహృద్రోగనాశినీ శోథహా స్మృతా। కుష్ఠంవాతం నాశయతి ఫలమస్యా స్తుతిక్తకం॥ కటూష్ణం దీపనం హృద్యం రుచ్యం చామ్లం పటుస్స్మృతం। స్రంసనం కుష్ఠమేహఘ్నం కాసక్రిమి కఫవ్రణజిత్ ॥ విషదోషం వ్రణంవాతం నాశయే దితికీర్తితం ॥

ఒద్దిచెట్టు చేదుగసముగ, రూక్షముగ, కటువిపాకముగ, నేత్రములకు హితవుగ, శీతలముగ, మనసునకు, బలకరముగ, మేధాజనకముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, వగరుగ యుండును. మరియు తాపమును, పిత్తమును, కఫమును, రక్తదోషమును, దగ్గును, తిమిరమును, శ్వాసను, వ్రణమును, విషమును, కృమిని, మొలలను, శూలను, హృద్రోగమును, వాపును, కుష్ఠును, వాతమును నాశము చేయును.

ఒద్దిఫలము చేదుగ, కారముగ, వేడిగ, జఠరదీపనముగ, మనఃప్రియముగ, రుచికరముగ, పులుపుగ, క్షారముగ, స్రంసనముగ యుండును. మరియు కుష్ఠును, ప్రమేహమును, దగ్గును, క్రిమిని, కఫమును, విషదోషమును, వ్రణమును, వాతమును నాశము చేయును.

ఫలగుణము రాజనిఘంటు.

శ్లో॥ అజశృంగీఫలం తిక్తం కటూష్ణం కఫవాతజిత్ ।
జఠరా నలకృత్ హృద్యం రుచిరం లవణామ్లకః ॥

ఒద్దిఫలము చేదుగ, కారముగ, వేడిగ, జఠరాగ్నిజనకముగ, మనోహరముగ, రుచికరముగ, క్షారముగ, పులుపుగ యుండును. మరియు కఫమును, వాతమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ మేషశృంగీ ఫలంతిక్తం కుష్ఠమేహ కఫప్రణుత్ ।
దీపనం స్రంసనంకాస కృమివ్రణ విషాపహం ॥

ఒద్దిఫలము చేదుగ, జఠరదీపనముగ, స్రంసనముగ యుండును. మరియు కుష్ఠును, ప్రమేహమును, కఫమును, దగ్గును, కృమిని, వ్రణమును, విషమును హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ మేషశృంగ్యాః శ్వాసకాస వ్రణశ్లేష్మాక్షి శూలహా ॥

ఒద్దిద్రావకము శ్వాసను, దగ్గును, వ్రణమును, కఫమును, నేత్రరోగమును, శూలనుహరించును.

వివరణము.

ఒద్దిచాలాపెద్దవృక్షము దీని తాటపైరంగు తెలుపుగా యుండును. దీనిఆకులు కొంగోరాలు గలిగి పలగాను అంతయుండును. పూలు చిన్నవిగా, తెల్లగా, గొట్టములుగలిగి పూయును. కాయలు పెలగకాయరంగుగా, తెలుపుగలిగి తాడికాయంత వలయము గలిగి గుండ్రముగా యుండును. కాయపై పెరడు కొంచము గట్టిగాయుండును. దీనికొరను నాగలి దున్ను కాడికి ప్రశస్తమని యుపయోగింతురు.

ఇది పర్వతముల మీదను, అరణ్యములలోను విశేషముగా యుండును. దీనిదళ్ళను, ఫలమును ఉపయోగింతురు. మ్రాన్రెండునామములు.

మఱ్ఱిచెట్టుపేర్లు.

శ్లో॥ వటో రక్తఫలశ్శృంగీ బహుపాదో వనస్పతిః।
యక్షావాసః పదారోహీ న్యగ్రోధో స్కంధజోద్భవః॥

వట, రక్తఫల, శృంగీ, బహుపాద, వనస్పతి, యక్షవాస, పదారోహీ, న్యగ్రోధ, స్కంధజ, ధ్రువ, (శృంగి, వైశ్రవణ, వాస, జటాల, రోహిణి, వరోహీ, విటపీ, స్కంధరుహా, మండలీ, మహాఛాయ, యక్షతరు, పాదరోహిణీ, నీల, క్షీరరుహ, వంటీ, శృంగ, బృహత్పాద, వైశ్రవణాలయ, వైశ్రవణోదయ, వృక్షనాథ, యమప్రియ, కర్మజ, భాండీర, అవరోహీ, ధ్రువంగి, జటిల, జటి, జరోహి, నందివృక్ష, మరిచి, శ్యామపత్ర, సిద్ధార్థ, ఇవి మఱ్ఱిచెట్టు సంస్కృతనామములు. హిందీ—బడ. కన్నడము—ఆల. అరవము—ఆలమరం. Scientific (Ficus Indica)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వటః కషాయో మధురః శిశిరః కఫపిత్తజిత్।
జ్వరదాహ తృషామోహ వ్రణశోఫాప హారకః॥

మఱ్ఱి వగరుగ, మధురముగ, శీతలముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, జ్వరమును, తాపమును, దాహమును, మోహమును, వ్రణమును, వాపును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ వటశ్శీతో గురుర్గ్రాహీ కఫపిత్త వ్రణాపహః।
వర్ణ్యోవిసర్ప దాహఘ్నః కషాయో యోనిదోష హృత్॥

మఱ్ఱి శీతలముగ, గురుతరముగ, మలబద్ధముగ, కఫమును, పిత్తమును, వ్రణమును హరించునదిగ, శరీరకాంతిజనకముగ, విసర్పమును, తాపమును నివారించునదిగ, వగరుగ, యోనిదోష నాశకరముగ యుండును.

మరియు నర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ వటశ్శీతో గురుర్గ్రాహీ కఫపిత్త వ్రణాపహః।
యోనిదోషం జ్వరందాహం తృషాంఛర్దిం త్వజీర్ణకం॥
మూర్ఛంచ రక్తపిత్తంచ శుక్ర నర్పంచ నాశయేత్॥

మఱ్ఱి శీతలముగ, గురుకరముగ, మలబద్ధముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, వ్రణమును, యోనిదోషమును, జ్వరమును, తాపమును, దాహమును, వాంతిని, అజీర్ణమును, మూర్ఛను, రక్తపిత్తమును, శోకమును, విసర్పమును నాశము చేయును.

వివరణము.

మఱ్ఱివృక్షము చాలాగొప్పదిగా పెరుగును. ఇది యల్లచోట్లను యుండును. దీనికఱ్ఱ తేలికయినది. బలహీనమైనది. దీని చర్మమునకు గాటుపెట్టిన తెల్లని పాలువచ్చును, దీనిఆకులు విస్తర్లుకట్టుదురు, ఇది పూలుపూయక నే గుంప్రదిని. మెత్తగా యుండును [illegible] కాయలు, పండుకాయలు [illegible] కాయును, కాయలు ఆకుతొడిమవద్ద కొమ్మనంటి యుండును. పండినకాయ తీపి, వగరు రుచులుగలిగి యుండును, పక్షిజాతులు భక్షించును. ఇది యూడలుదిగి భూమిలో నాటుకొని వాటి బలమువల్ల



చాలా ఆవరణమునకు— కొమ్మలు వ్యాపించి, పెరిగి వేలసంవత్సరములు జీవించును. ఉపయోగమందు పాలును, యూడలును, పండుటాకులును, చెక్కను యుపయోగింతురు. దీనికొమ్మలు పొగించిన బ్రతుకును. పాలమ్రాను రెండునామములు.

రావిచెట్టు పేర్లు.

శ్లో॥ పిప్పలః శ్యామలోశ్వత్థః క్షీరవృక్షో గజాశనః।
హరివాస శ్చలదలో మంగల్యో బోధిపాదపః॥

పిప్పల, శ్యామల, అశ్వత్థ, క్షీరవృక్ష, గజాశన, హరివాస, చలదల, మంగల్య, బోధిపాదప. (బోధిద్రు, చలపత్ర, శివాలయ, చైత్రద్రు, బోధితరు, కృష్ణవాస, చైత్యవృక్ష, నాగబంధు, దేవాత్మ, మహాద్రుమ, కపీతన, బోధిద్రుమ, కుంజరాశన, అచ్యుతావాస, పవిత్రక, శుభద, బోధివృక్ష, యాజ్ఞిక, గజభక్షక, శ్రీమాన్, క్షీరద్రుమ, విప్ర, గృహ్యాలప్య, సేవ్య, సత్య, శుచిద్రుమ, ధనుర్వృక్ష, వరాశృంగి, ఇవిరావిచెట్టు సంస్కృతనామములు. హిందీ—పీపలవృక్ష. కన్నడము—హేరళి, అరలి. అరవము—అరశమరం. Scientific (Ficus religiosa)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అశ్వత్థకాదు మధురా కషాయా రక్తపిత్తజిత్।
విషదాహ ప్రశమనా గుర్విణ్యా హితకారిణీ॥

రావి మధురముగ, వగరుగ, గురుతరముగ, హితకారిణిగ యుండును. మరియు రక్తదోషమును, పిత్తమును, విషమును, తాపమును శమింపజేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పిప్పలో దుర్జరశ్శీతః పిత్తశ్లేష్మ వ్రణాస్రజిత్।
గురుస్తువరకో రూక్షో వర్ణ్యో యోనివిశోధనః॥

రావి దుర్జరముగ, శీతలముగ, గురుతరముగ, వగరుగ, రూక్షముగ, శరీరకాంతి దాయకముగ, యోనిని శోధించునదిగ యుండును. మరియు పిత్తమును, కఫమును, వ్రణమును, రక్తదోషమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అశ్వత్థో మధురశ్శీతః కషాయో దుర్జరోగురుః। రూక్షోవర్ణ్య స్తిక్తకశ్చ యోనిశోధన కారకః॥ యోనిదోషం రక్తదోషం దాహపిత్త కఫాంజయేత్। వ్రణంచ నాశయత్యేవ ఫలం పక్వంచ శీతలం॥ హృద్యరక్త రుజం పిత్తం విషదోషంచ నాశయేత్। దాహంవాంతిచ శోషంచ హ్యరుచించైవ నాశయేత్॥

రావి మధురముగ, శీతలముగ, వగరుగ, అజీర్ణకారిగ, గురుకరముగ, రూక్షముగ, శరీరకాంతిజనకముగ, చేదుగ, యోనిని శోధించునదిగ యుండును. మరియు యోనిదోషమును, రక్తదోషమును, తాపమును, పిత్తమును, కఫమును, వ్రణమును నాశము చేయును.

రావిఫలము శీతలముగ, మనఃప్రియముగ యుండును, మరియు రక్తరోగమును, పిత్తమును, విషదోషమును, తాపమును, వాంతిని, శోషను, అరుచిని నాశము చేయును.

ఇది పర్వతముల మీదను, అరణ్యములలోను విశేషముగా యుండును. దీనిదళ్ళను, ఫలమును ఉపయోగింతురు. మాత్ర రెండుమాషములు.

మఱ్ఱిచెట్టుపేర్లు.

శ్లో॥ వటో రక్తఫలశ్శృంగీ బహుపాదో వనస్పతిః ।
యక్షావాసః పదారోహీ న్యగ్రోధః స్కంధజోద్భవః ॥

వట, రక్తఫల, శృంగీ, బహుపాద, వనస్పతి, యక్షవాస, పదారోహీ, న్యగ్రోధ, స్కంధజ, ధ్రువ, (శృంగి, వైశ్రవణ, వాస, జటాల, రోహిణి, వరోహీ, విటపీ, స్కంధరుహా, మండలీ, మహాఛాయ, యక్షతరు, పాదరోహిణీ, నీల, క్షీరరుహ, వంశీ, శృంగ, బృహత్పాద, వైశ్రవణాలయా, వైశ్రవణోదయ, వృక్షనాథ, యమప్రియ, కర్మజ, భాండీర, అవరోహీ, ధ్రువంగి, జటిల, జటి, వరోహీ, నందివృక్ష, మరీచి, శ్యామపత్ర, సిద్ధార్థ, ఇవి మఱ్ఱిచెట్టు సంస్కృతనామములు. హింది—బడ. కన్నడము—ఆల. అరవము—ఆలమరం. Scientific (Ficus Indica)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వటః కషాయో మధురః శిశిరః కఫపిత్తజిత్ ।
జ్వరదాహ తృషామోహ వ్రణశోఫాపహారకః ॥

మఱ్ఱి వగరుగ, మధురముగ, శీతలముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, జ్వరమును, తాపమును, దాహమును, మోహమును, వ్రణమును, వాపును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ వటశ్శీతో గురుర్గ్రాహీ కఫపిత్తవ్రణాపహః ।
వర్ణ్యో విసర్పదాహఘ్నః కషాయో యోనిదోషహృత్ ॥

మఱ్ఱి శీతలముగ, గురుకరముగ, మలబద్ధముగ, కఫమును, పిత్తమును, వ్రణమును హరించునదిగ, శరీరకాంతిజనకముగ, విసర్పమును, తాపమును నివారించునదిగ, వగరుగ, యోనిదోష నాశకరముగ యుండును.

మరియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ వటశ్శీతో గురుర్గ్రాహీ కఫపిత్తవ్రణాపహః ।
యోనిదోషం జ్వరందాహం తృషాంఛర్దిం త్వజీర్ణకం ॥
మూర్ఛాంచ రక్తపిత్తంచ శుగ్విసర్పంచ నాశయేత్ ॥

మఱ్ఱి శీతలముగ, గురుకరముగ, మలబద్ధముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, వ్రణమును, యోనిదోషమును, జ్వరమును, తాపమును, దాహమును, వాంతిని, అజీర్ణమును, మూర్ఛను, రక్తపిత్తమును, శోకమును, విసర్పమును నాశము చేయును.

వివరణము.

మఱ్ఱివృక్షము చాలాగొప్పదిగా పెరుగును. ఇది యెల్లచోట్లను యుండును. దీనికఱ్ఱ తెలుపైనది, బలహీనమైనది. దీని చర్మమునకు గాటుపెట్టిన తెల్లని పాలువచ్చును. దీనిఆకులు విస్తర్లు కుట్టుదురు, ఇది పూలుపూయకనే గుండ్రని, మెత్తగా యుండు యెఱ్ఱటికాయలు, పండుకాయలుగాపుని కాయును, కాయలు ఆకుతొడిమవద్ద కొమ్మనంటి యుండును. పండినకాయ తీపి, వగరు రుచులుగలిగి యుండును, పక్షిజాతములు భక్షించును. ఇది యూడలుదిగి భూమిలో నాటుకొని వాటి బలమువల్ల



చాలా ఆవరించునట్లు— కొమ్మలు వ్యాపించి, పెరిగి వేలసంవత్సరములు జీవించును. ఉపయోగమందు పాలును, యూడలును, పండుటాకులను, చెక్కను యుపయోగింతురు. దీనికొమ్మకు పాతిన బ్రతుకును. పాలుమాత్ర రెండుమాషములు.

రావిచెట్టు పేర్లు.

శ్లో॥ పిప్పలః శ్యామలోశ్వత్థః క్షీరవృక్షో గజాశనః ।
హరివాస శ్చలదలో మంగల్యో బోధిపాదపః ॥

పిప్పల, శ్యామల, అశ్వత్థ, క్షీరవృక్ష, గజాశన, హరివాస, చలదల, మంగల్య, బోధిపాదప. (బోధిద్రు, చలపత్ర, కేశవాలయ, వైత్రద్రు, బోధితరు, కృష్ణవాస, చైత్యవృక్ష, నాగబంధు, దేవాత్మ, మహాద్రుమ, కపీతన, బోధిద్రుమ, కుంజరాశన, అచ్యుతావాస, పవిత్రక, శుభద, బోధివృక్ష, యాజ్ఞిక, గజభక్ష, శ్రీమాన్, క్షీరద్రుమ, విప్ర, గృహ్యాశప్ప, సేవ్య, సత్య, శుచిద్రుమ, ధనుర్వృక్ష, వరాశృంగ, ఇవిరావిచెట్టు సంస్కృతనామములు. హింది—పీపలవృక్ష. కన్నడము—హేరళి, అరళి. అరవము—అరశమరం. Scientific (Ficus religiosa)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అశ్వత్థికారు మధురా కషాయా రక్తపిత్తజిత్ ।
విషదాహ ప్రశమనో గుర్విణ్యా హితకారిణీ ॥

రావి మధురముగ, వగరుగ, గురుకరముగ, హితకారిణిగ యుండును. మరియు రక్తదోషమును, పిత్తమును, విషమును, తాపమును శమింపజేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పిప్పలో దుర్జరశ్శీతః పిత్తశ్లేష్మవ్రణాస్రజిత్ ।
గురుస్తువరకో రూక్షో వర్ణ్యో యోనివిశోధనః ॥

రావి దుర్జరముగ, శీతలముగ, గురుకరముగ, వగరుగ, రూక్షముగ, శరీరకాంతి దాయకముగ, యోనిని శోధించునదిగ యుండును. మరియు పిత్తమును, కఫమును, వ్రణమును, రక్తదోషమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అశ్వత్థో మధురశ్శీతః కషాయో దుర్జరో గురుః । రూక్షో వర్ణ్య స్తిక్తశ్చ యోనిశోధన కారకః ॥ యోనిదోషం రక్తదోషం దాహపిత్త కఫాంజయేత్ । వ్రణంచ నాశయత్యేవ ఫలం పక్వంచ శీతలం ॥ హృత్స్వరక్త రుజం పిత్తం విషదోషంచ నాశయేత్ । దాహంవాంతిచ శోషంచ హ్యరుచించైవ నాశయేత్ ॥

రావి మధురముగ, శీతలముగ, వగరుగ, అజీర్ణకారిగ, గురుకరముగ, రూక్షముగ, శరీరకాంతిజనకముగ, చేదుగ, యోనిని శోధించునదిగ యుండును. మరియు యోనిదోషమును, రక్తదోషమును, తాపమును, పిత్తమును, కఫమును, వ్రణమును నాశముచేయును.

రావిఫలము శీతలముగ, మనఃప్రియముగ యుండును, మరియు రక్తరోగమును, పిత్తమును, విషదోషమును, తాపమును, వాంతిని, శోషను, అరుచిని నాశముచేయును.

వివరణము.

రావి చాలాపెద్దవృక్షము. దీని చెక్కను కాటుపెట్టిన, తెల్లని పాలువిచ్చి, జిగురుగా నేర్ప డును. ఆకులు చాలాపొడవుగ కొనగలిగి యుండును. ఇది పుష్పములేకయే కాయలు అవున ట్టి వృక్షముకాదు, ఇది పూవులేనిదిగాన వనస్పతులలోనిది. ఇది సర్వత్రా యుండును. దీనివిపత్ర వైశ్యాదివిగా యెంచి పూజింతురు. దీని కొమ్మలయందు నాకానాక సమయములో లక్కదొరకును. ప్రయోగమందు, దీనిబెరడును, చక్కను, యుపయోగింతురు. దీనికొమ్మను పాతిన బ్రతుకును. మా త్ర రెండుమాషములు.

గంగరావిచెట్టు పేర్లు.

శ్లో॥ పారిషోన్యః పలాశశ్చ కపీరాతిః కమండలః।
గర్ధభాండః కంపరాలః కపీతన సుపార్శ్వకౌ॥

పారీష, పలాశ, కపీరాత, కమండలు, గర్ధభాండ, కంపరాల, కపీతన, సుపార్శ్వకా, (ఫ లీశ, కపిచూత, శూల, శూద, బ్రహ్మకాష్ఠ, బ్రహ్మకేష్ట, యూపక, బ్రహ్మదారు, సుశ్లప్ప, సు రూప, నీలప్లంతిక, క్రముక, విప్రకాష్ట, మృదుసార, సూద, శాసిమ్మర్యా, బ్రహ్మచారీ, కపివాస, ఫా లీశ, వీ, ఫలికా, కపిచూత, ఇది గంగరావిచెట్టు సంస్కృతనామములు. హిందీ—పారసీపీపల, గజ దండ, గజహండ. Lcientific (Carica papaya)

గుణము భావప్రకాశ.

శ్లో॥ పారీషో దుర్జరః స్నిగ్ధః కృమిశుక్ర కఫప్రదః।
ఫలేమ్లో మధురోమూలే కషాయ స్స్వాదుమజ్జకః॥

గంగరావి అజీర్ణకారిగ, స్నిగ్ధముగ, కృమిజనకముగ, శుక్లదాయకముగ, కఫప్రదముగ యుండును. ఫలముపులుపు, మధురముగలది, వేరు వగరుగా యుండును. గింజలోనిపప్పు మధురముగా యుండును.

మరియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ పారిశా శ్వర్థకోవృక్ష స్నిగ్ధః శ్లేష్మ కృమిప్రదః।
శీతః కషాయో మధురః పిత్తాస్ర గ్రహిణ్నిదీపనః॥

గంగరావి ధాతువృద్ధికరముగ, స్నిగ్ధముగ, కఫజనకముగ, కృమిప్రదముగ, శీతలముగ, వగ రుగ, మధురముగ, జఠరదీపనముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ బ్రహ్మవృక్షస్తు మధురా వృష్యోమ్లస్తుషగోమతః। దుర్జరః కఫకృత్స్నిగ్ధః శుక్రలో జంతుకారకః॥ వాతం పిత్తంచ హృద్రోగం దాహం కంఠరుజంత థా। నాశయే దితిసంప్రోక్తః ఫలమమ్లం మధుస్మృతం॥ మూలంతుతువ రం జ్ఞేయమజ్జా స్వాదీస్మృతాబుధైః॥

గంగరావి మధురముగ, ధాతువృద్ధిగ, పులుపుగ, వగరుగ, కఠినముగా జీర్ణమగునదిగ, క ఫజనకముగ, స్నిగ్ధముగ, శుక్లకరముగ, జంతుకారకముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, హృద్రోగమును, తాపమును, కంఠరోగమును నాశముచేయును. గంగరావిఫలము పులుపుగ, మధుర ముగయుండును. వేరు వగరుగా యుండును. గింజలోనిపప్పుమధురముగాయుండును.



వివరణము.

గంగరావిగొప్పవృక్షము దీనిచెక్క పైభాగము తెల్లగా కనుపించును. లోపలిభా గము యెరుపుగా యుండును. ఆకులు, రావిఆకులకన్న చిన్నవిగా పలుచగా కొనతక్కువగా యుండు ను. కాయలు చంద్రముగా కొనములుగలిగి పైనచర్మముగలిగియుండును. ఈచెట్టు కొద్దిగాను చెట్ల లోను, తోటకంచెలలోను వినోదోద్యానములలోను విశేషముగాయుండును. దీనిచెక్క-ను ఉపయోగింతు రు. మాత్రరెండుమాషములు ఇది సర్వత్రాయుండును. ఇదివనస్పతికలు కొద్దికగల పెద్దవృక్షములై యుండును.

కొండరావిచెట్టుపేర్లు.

శ్లో॥ నందీవృక్షో శ్వత్థభేదః ప్రరోహీ గజపాదపః।
స్థలీవృక్షః క్షయతరుః క్షీరీచస్యా ద్వనస్పతిః॥

నందీవృక్ష, అశ్వత్థభేద, ప్రరోహి, గజపాదప, స్థలీవృక్ష, క్షయతరు, క్షీరి, వనస్పతి ఇవి కొండరావిచెట్టు సంస్కృతనామములు. హిందీ—పలియపీపల.

గుణముభావప్రకాశ.

శ్లో॥ నందీవృక్షోలఘుః స్వాదు స్తిక్తస్తు వరఉష్ణకః।
కటుపాకరసోగ్రాహీ విషపిత్త కఫాస్రజిత్॥

కొండరావి తేలికగ, మధురముగ, చేదుగ, వగరుగ, వేడిగ, కటువిపాకముగ, కటురసము గ, మలబద్ధకరముగ యుండును. మరియు విషదోషమును, పిత్తమును, కఫమును, రక్తదోషమును హరించును.

మరియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ నందివృక్షో శ్వత్థగుణో లఘూష్ణో గరనుత్పునః।
త్రిదోషశమనో వృష్యః కండూ కుష్ఠప్రణాశనః॥

కొండరావి రావిచెట్టు గుణములుగలదై యుండును. మరియు తేలికయినది, వేడిగలది, మరియు విషమును, త్రిదోషములను, శమింపజేయును. ధాతువృద్ధిగలది, దురదను, కుష్ఠును హరించును.

వివరణము.

కొండరావిచెట్టు పెద్దవృక్షము. దీనిచెక్క-చాలామందముగా నీరుయొక్క-వగలిగి ఆకుప చ్చరంగుగలిగి చెక్క-పైన ఉల్లిపొరవంటిపొట్టు లేచుచుండును. ఇదిపర్వతములయందు, అరణ్యముల యందు, చేల కంచెలలోను యుండును. దీనికొమ్మను పాతినబ్రతుకును. ఇది పూతపూయకనే కాయ లుకాచును. దీనిఆకులు రావిఆకుల ఆకారముగానేయుండి కొంచము పసిమిరంగుగలిగి యుండును. దీనికాయలు గుత్తులుగా నేపాళపు కాయవలెయుండును. దీనివరుచెక్క మాత్ర రెండుమాషములు.

జువ్విచెట్టుపేర్లు.

శ్లో॥ ప్లక్షో జటీ పర్కటీచ కర్పరీ చారువర్శినీ।
శృంగీ వరాహశాఖీచ హ్యశ్వత్థీ పీంపరీవటీ॥

ప్లక్ష, జటీ, పర్కటీ, కర్పరీ, చారువర్శినీ, శృంగీ, వరాహశాఖీ, అశ్వత్థీ, పీంపరీ, వటీ, (పర్కరీ, కమండలతరు, కపీతన, క్షీరీ, సుపార్శ్వ, కమండలు. గర్ధభాండ, పీతన, దృఢప్రరోహ, ప్ల వక, ప్లవంగ, బహుబల, కంపరాలు, పర్కటీ, ప్లక్షా, ప్లీక్ష, శుంగప్రరోహ. మహీరు, యూప ఇవి

జువ్విచెట్టు సంస్కృతనామములు. హిందీ—పాఖర. కన్నడము—కసురి, బసురి. అరవము—ఇచ్చి. Scientific (Ficus Infecoria).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ప్లక్షః కటుకషాయశ్చ శిశిరో రక్తదోషజిత్ ।
మూర్ఛాభ్రమి ప్రలాపఘ్నో హ్రీన్వప్లక్షో విశేషతః ॥

జువ్వి కారముగ, వగరుగ, శీతలముగ యుండును. మరియు రక్తదోషమును, మూర్ఛను, భ్రమను, ప్రలాపమును హరించును. చిన్నజువ్వి అధికగుణములుగలది. చిన్నజువ్వి యనగా కలజువ్వి.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ప్లక్షః కషాయశ్శిశిరో వ్రణయోనిగదాపహః ।
దాహ పిత్త కఫాస్రఘ్నః శోథహా రక్తపిత్తహృత్ ॥

జువ్వి వగరుగ, శీతలముగ యుండును. మరియు వ్రణమును, యోనిరోగమును, తాపమును, పిత్తమును, కఫమును, రక్తదోషమును, వాపును, రక్తపిత్తమును హరించును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ ప్లక్షః శీతో వ్రణ శ్లేష్మ పిత్త శోథవిసర్పజిత్ ॥

జువ్వి శీతలముగలది. మరియు వ్రణమును, కఫమును, పిత్తమును, వాపును, విసర్పమును హరించును.

వివరణము.

జువ్విచాలాగొప్పవృక్షము ఆకులు మఱ్ఱిఆకులకన్న చిన్నవిగా యుండును. దీనిపట్ట అతితెల్లగా యుండును. కాటువెట్టిన తెల్లనిపాలువచ్చును. ఇదిపూలు పూయకనే రావికాయలంతకాయలు ఆకులమొదటియందు గుత్తులుగా కాయును. దీనిగొమ్మను పాతిన బ్రతికిచెట్టగును. దీనిచక్కనుపయోగింతురు. మాత్ర ఒకమాసము.

మేడిచెట్టుపేర్లు.

శ్లో॥ ఉదుంబరః జంతుఫలో పుష్పశూన్యః పవిత్రకః ।
కాలస్కంధః క్షీరవృక్షో యజ్ఞయోగ్యః సదాఫలః ॥

ఉదుంబర, జంతుఫల, పుష్పశూన్య, పవిత్రక, కాలస్కంధ, క్షీరవృక్ష, యజ్ఞయోగ్య, సదాఫల, (యజ్ఞాంగ, హేమదుగ్ధక, అపుష్ప, ఫలసంబంధ, శీతవల్కల, కృమికంట, క్రిమికంటక, పానీముఖ, పుష్పహీన, యజ్ఞఫల, యజ్ఞోదుంబర, బ్రహ్మవృక్ష, హేమదుగ్ధి, సుదము, శ్వేతవల్క, యజ్ఞీయ, సుప్రతిష్ఠిత, శీతవల్క, యజ్ఞసార, సౌమ్య, శీతఫల, కృమిఫల ఇవి మేడిచెట్టు సంస్కృతనామములు. హిందీ—గూలర, గూలన. కన్నడము—అత్తి. అరవము—అత్తి. Scientific (Ficus glomerata).

గుణము భావప్రకాశ.

శ్లో॥ ఉదుంబరో హిమోరూక్షో గురుః పిత్తకఫాస్రజిత్ ।
మధుర స్తువరో వర్ణ్యో వ్రణ శోధనరోపణః ॥

మేడి శీతలముగ, రూక్షముగ, గురుతరముగ, పిత్తమును, కఫమును, రక్తదోషమును హరించునదిగ, మధురముగ, వగరుగ, శరీరకాంతిజనకముగ, వ్రణమును శోధించునదిగ, వ్రణరోపణముగ యుండును.



మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఉదుంబరః శీతలఃస్యా ద్గర్భసంధాన కారకః । వ్రణరోపణ కృద్రూక్షో మధురస్తువరో గురుః ॥ అస్థిసంధాన కృద్వర్ణ్యః కఫ పిత్తాతిసారకః । యోనిరోగం నాశయతి వల్కలంచైవాస్యశీతలం ॥ దుగ్ధంతువరం గర్భ్యం వ్రణనాశకరం స్మృతం । కోమలం చాస్యచఫలం స్తంభకృత్తువరం మతం ॥ హితకారి తృషాపిత్త కఫరక్త రుజాపహం । మధ్యమం కోమలం స్వాదుశీతలం తువరం మతం ॥ పిత్తం తృషామోదకరం రక్తస్రుతి వమీహరం । ప్రకార ఘ్న నముద్దిష్ట మపక్వం తువరం మతం ॥ రుచ్యం శామ్లం దీపనంస్యా న్మాంస వృద్ధికరం మతం । రక్తరుక్కారకంచైవ దోషలంచ జడంమతం ॥ తత్పక్వంచ కషాయంస్యా న్మధురం కృమికారకం । జడం రుచిప్రదం చాతిశీతలం కఫకారకం ॥ రక్తరుక్పిత్తదాహార్తిక్షు తృష్ణాశ్రమ ప్రమేహహం । శోష మూర్ఛాహరం ప్రోక్తం పూర్వైః స్వే స్వేనిఘంటుకే ॥

మేడి శీతలముగ, గర్భసంధానకారకముగ, వ్రణరోపణముగ, రూక్షముగ, మధురముగ, వగరుగ, గురుతరముగ, ఎముకలను జోడించునదిగ, శరీరకాంతినిచ్చునదిగ యుండును. మరియు కఫమును, పిత్తమును, అతిసారమును, యోనిరోగమును నాశముచేయును.

మేడిచెక్క శీతలముగ, క్షీరజనకముగ, వగరుగ, గర్భమును కలిగించునదిగ, వ్రణమును నాశముచేయునదిగ యుండును.

లేతకాయ స్తంభనకారిగ, వగరుగ, దాహరోగికి, పిత్తరోగికి హితవుగ, కఫమును, రక్తదోషమును హరించునదిగ యుండును.

మధ్యవయసుకాయ కోమలముగ, మధురముగ, శీతలముగ, వగరుగ, పిత్తరోగికి, దాహరోగికి ఆనందదాయకముగ యుండును. మరియు రక్తస్రావమును, వాంతిని, ప్రదరరోగమును హరించును.

ముదురుకాయ వగరుగ, రుచికరముగ, పులుపుగ, జఠరదీపనకారిగ, మాంసమునువృద్ధిపరచునదిగ, రక్తరోగమును, వేడినికలిగించునదిగ, దోషజనకముగ, జడత్వముగ యుండును.

పండినకాయ వగరుగ, మధురముగ, కృమిజనకముగ, జడత్వముగ, రుచికరముగ, అతిశీతలముగ, కఫప్రదముగ యుండును. మరియు రక్తదోషమును, తాపమును, క్షుత్తును, (ఆకలిని, దాహమును, శ్రమను, ప్రమేహమును, శోషను, మూర్ఛను హరించును.

ఫలగుణము రాజనిఘంటు.

శ్లో॥ ఉదుంబరం కషాయంస్యా త్పక్వంతు మధురం హిమం ।
కృమి కృత్పిత్త రక్తఘ్నం మూర్ఛాదాహ తృషాపహం ॥

మేడిపండు వగరుగ, మధురముగ, శీతలముగ, కృమిజనకముగ యుండును. మరియు రక్తదోషమును, మూర్ఛను, తాపమును, దాహమును హరించును.

నదిమేడిచెట్టుపేర్లు.

శ్లో॥ నద్యుదంబరికా చాన్యా లఘుపత్రఫలా తథా ।
లఘుహేమదుగ్ధా ప్రోక్తా లఘుపూర్వ సదాఫలా ॥

తన్యంబరికా, అనుపత్రఫలా, అనుకూమదుష్టా, అనుపూర్వ, సదాఫల ఇవి నదీమేడి సంస్కృతనామములు.

గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ నద్యుదుంబరికాగుణైః సర్వైః సదృశాను మతా బుధైః।
రసవీర్య విపాకేషు కించిన్న్యూనాచ పూర్వతః॥

నదీమేడిగుణములు మేడిగుణములకు సమానముగా యుండును. కాని రసవీర్య విపాకాదులయందు మేడికన్న కొంచము హీనమైనది.

మరియురాజనిఘంటు.

శ్లో॥ రసవీర్యవిపాకేషు కించిన్న్యూనాచ పూర్వతః॥

నదీమేడి రస, వీర్య, విపాకములయందు మేడికన్న కొంచము హీనగుణముగలది.

బ్రహ్మమేడిచెట్టుపేర్లు.

శ్లో॥ కాకోదుంబర కానాచ క్షీరీచ ఖరపత్రికా।
ఉదుంబరఫలాచైవ కుష్ఠఘ్నీ ఫల్గువాటికా॥

కాకోదుంబర, క్షీరీచ, ఖరపత్రికా, ఉదుంబరఫలాచ, కుష్ఠఘ్నీ, ఫల్గువాటికా, (కృష్ణోదుంబరికా, రాజికా, ఉదుంబరికోశికా, అజాక్షీ, ఫల్గునీ, మలపుర్వ, త్రశేషజ, ధ్వాంక్షనాశ్నీ, కర్కశచ్ఛదా, అనుమా, ఖరపత్రీ, ఘనోదుంబరికా, అజాజీ, మలయూ, ఫలు, మిథునఫల, బహుఫల, ఖరదల, ఫల్గుఫల, కాకోదుంబరికా, ధరోదుంబరికా, రాజఫల్గు, శివాటికా, రాజావర్త, వృధస్కంధ, చపలా, ధర్త్రీ) ఇవి బ్రహ్మమేడిచెట్టు సంస్కృతనామములు. హింది — కఠూమరు, కఠగూలర. కన్నడము — కాఅత్తి, కాడుఅత్తి. అరవము — పేఅత్తి. Scientific (Ficus Oppositifoeia)

గుణము భావప్రకాశ.

శ్లో॥ మలపూః స్తంభకృత్తిక్తా శీతలా తువరాజయేత్।
కఫపిత్త వ్రణ శ్విత్రకుష్ఠ పాండ్వర్శ కామలాః॥

బ్రహ్మమేడి స్తంభనకారిగ, చేదుగ, శీతలముగ, వగరుగ యుండును. మరియు కఫమును, పిత్తమును, వ్రణమును, బొల్లిని, పాండురోగమును, మొలలను, కామిర్లను హరించును.

మరియుశోఢలనిఘంటు.

శ్లో॥ కాకోదుంబరికా శీతాకషాయా దద్రునాశినీ।
రక్తాతిసార హంత్యేవ ముఖనాసాస్ర ఘాతినీ॥

బ్రహ్మమేడి శీతలముగ, వగరుగ యుండును. మరియు మండలకుష్ఠమును, (తామరను, రక్తాతిసారమును, నోటినుండి, ముక్కునుంచి కారురక్తమును నివారణచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కాకోదుంబరికా శీతా తిక్తామ్లా స్తంభకాకటుః। తువరాగ్రాహిణీ పోషిక్తా
చేంద్రియాణాం ప్రసాదకా॥ త్వగ్దోష కామిలా పిత్త రక్తపిత్త కఫాంజయే
త్। శ్వేతకుష్ఠం వ్రణం పాండుం రక్తరోగంచ శోధకం॥ దుర్నామాంచో
ర్ధ్వదోషం నాశయేదతికీర్తితం। ఫలమస్యా స్వాదుశీతం తువరం తృప్తికా



రకం॥ గురుధాతువృద్ధికరం పాకేచమధురం స్మృతం। స్నిగ్ధం మలస్తంభ
కరం పౌష్టికం గ్రాహివాతలం॥

బ్రహ్మమేడి శీతలముగ, చేదుగ, పులుపుగ, స్తంభనకారిగ, కారముగ, వగరుగ, మలబద్ధముగ, ఇంద్రియములకు తృప్తినిచ్చునదిగ యుండును. మరియు చర్మదోషమును, కామెర్లను, పిత్తమును, రక్తపిత్తమును, కఫమును, కుష్ఠును, బొల్లిని, వ్రణమును, పాండురోగమును, రక్తరోగమును, పాపును, మొలలను, ఊర్ధ్వదోషమును నాశముచేయును.

బ్రహ్మమేడిపండు మధురముగ, శీతలముగ, వగరుగ, తృప్తికరముగ, గురుకరముగ, ధాతువృద్ధిగ, మధురపక్వముగ, స్నిగ్ధముగ, మలబద్ధముగ, పుష్టికరముగ, గ్రాహకము, వాతజనకముగ యుండును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ కాకోదుంబరికా శీతా పక్వాగౌల్యామ్లికా కటుః।
త్వగ్దోష పిత్తరక్తఘ్నీ తద్వల్కం చాతిసారజిత్॥

బ్రహ్మమేడిపండు శీతలముగ, గౌల్యముగ, పులుపుగ, కారముగ యుండును. మరియు చర్మదోషమును, పిత్తమును, రక్తదోషమును హరించును. బ్రహ్మమేడిపట్ట అతిసారమును హరించును.

వివరణము.

మేడి పెద్దవృక్షము దీనిపట్టపైన తెలుపుగా యుండును. దీనికి గాటుపెట్టిన పాలువచ్చును. దీనిఆకులు కొంచము తెలుపుగా, ఇప్పఆకులంత యుండును. ఇది పూలు పూయకనే అంజూరకాయలవంటి కాయలు, ఆకుల మొదటియందు కొమ్ములకు కాయును. ఈ కాయపండిన పైన విరిచిన దోమలవంటి పురుగులు లోపలినుండి యెగిరిపోవును. ఈపండు తియ్యగా యుండును. దీనిని భక్షించెదరు. దీనివేరులకు చిన్న భూమిలో గుంటత్రవ్వి అత్రవ్విన వేరు క్రిందనుండ నుంచి కొట్టివేసి, అచట నీటిని మేడికల్లుయని, కాశవ్యాసుల వుపయోగింతురు. ఈచెట్లు సర్వత్రా యుండును. దీనిమాత్ర రెండుమాసములు.

నదీమేడి, మేడికన్న చిన్నఆకులు, కాయలుగలిగి నీటిసమీపములో యుండును. ఇది హీనగుణముగలది. ఇది అరుదుగా యుండును.

బ్రహ్మమేడిచెట్టు, మేడిచెట్టువలెనే యుండును. పట్టను గాటుపెట్టిన పాలువెడలును. ఆకులు మేడిఆకులకన్న పెద్దవిగా యుండి, బహు గరుకుగలిగి అంటిన గురకను కలిగించును. కాయలు మేడికాయలకు వలెనే పూలుపూయక కాయును. ఇది సర్వత్రా యుండును. దీనిమాత్ర రెండుమాసములు.

దిరిశనచెట్టు పేర్లు.

శ్లో॥ శిరీషః శీతపుష్పశ్చ భండిలో మృదుపుష్పకః।
శుకేష్టో బర్హిపుష్పశ్చ విషహంతా సుపుష్పకః॥

శిరీష, శీతపుష్ప, భండిల, మృదుపుష్పక, శుకేష్ట, బర్హిపుష్ప, విషహంతా, సుపుష్పక, (ఉద్దానక, భండీ, భండీర, కపీతన, శుకపుష్ప, శుకతరు, శుకప్రియ, మృదుపుష్ప, లోమశపుష్ప, కలింగ, శ్యామల, శంఖినీఫల, మధుపుష్ప, వృత్తపుష్ప, కర్ణపూర, శుకవృక్ష, మండిర, మూర్ధపుష్ప, విషహారి, విషనాశన, భాండీర, స్వర్ణపుష్పక, కపీతన, శిఖిఫల, ప్లవగ, శ్యామవర్ణ,

శరు, ఇవి దిరిశనచెట్టు సంస్కృతనామములు. హిందీ—సిరస. కన్నడము—సిరసు. అరవము—వాగైమరం. Scientific (Minaosa Sirissa)

గుణము భావప్రకాశ.

శ్లో॥ శిరీషో మధురో నుష్ణస్తిక్తశ్చ తువరోలఘుః ।
దోషశోథ విసర్పఘ్నః కాసవ్రణ విషాపహః ॥

దిరిశనము మధురముగను, కొద్దిశీతము, చేదుగను, వగరుగను, తేలికగను యుండును. మరియు దోషములను, వాపును, విసర్పమును, దగ్గును, వ్రణమును, విషమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ శిరీషః కటుకశ్శీతో విషవాత హరఃపరః ।
పామాస్ఫుక్కండూతి త్వగ్దోషస్య వినాశనః ॥

దిరిశనము కారముగ, శీతలముగ యుండును. మరియు విషమును, వాతమును, పామయను రక్తదోషమును, కుష్ఠును, దురదను, చర్మరోగమును నాశము చేయును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ శిరీష శ్శ్వాసకాసఘ్న స్త్రిదోష విషనాశనః ।
వ్రణకుష్ఠ ప్రశమనో విసర్పాఖ్యు విషాపహః ॥

దిరిశనము శ్వాసను, దగ్గును, త్రిదోషములను, విషమును, వ్రణమును, కుష్ఠును, విసర్పమును, రోగములను హరించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ శిరోషో విషవీసర్ప శ్వేదత్వగ్దోష శోథజిత్ ॥

దిరిశనము విషమును, విసర్పమును, చమటను, చర్మరోగమును, వాపును హరించును.

నీటిదిరిశనచెట్టు పేర్లు.

శ్లో॥ శిరీషికా డిండిణికా దుర్భలాం బుశిరీషికా ॥

శిరీషికా, డిండిణికా, దుర్బలా, అంబుశిరీషికా, ఇవి నీటిదిరిశనచెట్టు సంస్కృతనామములు. హిందీ—జలసిరస, దాదేన,

గుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ డిండినీ కఫకుష్ఠార్శః సన్నిపాత విషాపహా ॥

నీటదిరిశనము కఫమును, కుష్ఠును, మొలలను, సన్నిపాతమును, విషమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ త్రిదోష కఫకుష్ఠార్శో హరీ వాతి శిరీషికా ॥

నీటిదిరిశనము త్రిదోషములను, కఫమును, కుష్ఠును, మొలలను హరించును.



వివరణము.

దిరిశనము చాలా గొప్పవృక్షము. ఇది కొండప్రక్కలను, తోటలలోను, అరణ్యములలోను, విశేషముగా యుండును. ఈమ్రాను బహుత్వరగా పెరుగును, ఈ మ్రానునందు నల్లటిరావ యుండును. దీనిపూలు మృదువు. దీనిఆకులు, చరకమ్మకు రెండుప్రక్కలను, సమానముగా, గుంపుగ ఆకులుండును. దీనిపూలు మృదువుగ కేసరములుగలిగి బహుసువాసనగా యుండును. కాయలు బల్లపరెం, రెండుచేతిశ్రు పెడల్పుగా, అరగు పొడవుగ యుండును. దీని కాయయందు, పది గింజలుగ యుండును. వసంతఋతువునందు ఇది ఆకులురాలి యెండిన కాయలు, గలగల లాడుచూ యెండిపోయిన చెట్టువలె కనుపించి తిరిగి చిగిర్చు పూలుపూసి కాయలుకాయును. ఇది సర్వత్రా దొరకును. ప్రయోగమందు బెరడును, ఆకును ఉపయోగింతురు.

నీటిదిరిశనము, దిరిశనచెట్టు ఆకారముగా యుండు చెట్టు, ఆకులు, పూలు, కాయలు చిన్నవిగా యుండి నీటిప్రదేశములో యుండును. ఇది అంతటా యుండును.

జమ్మిచెట్టు పేర్లు.

శ్లో॥ శమీశాంతా శివేశాచ తుంగా కచరిపుఫలా ।
శుభకరీ హవిర్గంధా మంగల్యా పాపనాశినీ ॥

శమీ, శాంతా, శివా, తుంగా, కచరిపుఫలా, శుభకరీ, హవిర్గంధా, మంగల్యా, పాపనాశినీ, కేశమథనీ, శివా, ఈశానీ, లక్ష్మీ, తపనతనుజేష్టా, మేధ్యా, దురితనాశినీ, శివాఫలా, సుపత్రా, సుఖదా, రక్తఫలా, శుభదా, పవిత్రా, శుక్తఫలీ, శుక్తఫలా, శానవారీ, కేశమథనీ, తపనతనయా, ఇష్టా, దురితదమనీ, శుక్తఫలికా, సుభద్రా, వహ్నిగర్భా, శమీర, ఈశాన, సురభీ, పాపశమనీ, భద్రా, శంకరీ, సుపత్రా, సుఖదా, శంకుఫలికా, శంకుఫలా, కేశహృత్ఫలా, ఇవి జమ్మిచెట్టు సంస్కృతనామములు. హిందీ—ఛోకర, సమీ, సఫేదుకీకర. కన్నడము—బని, కావని. అరవము—వన్నిమరం. Scientific (Mimosa Swma)

గుణము భావప్రకాశ.

శ్లో॥ శమీతిక్తా కటుశ్శీతా కషాయా రేచనీలఘుః ।
కఫకాస భ్రమశ్వాస కుష్ఠార్శః కృమిజిత్స్మృతా ॥

జమ్మి చేదుగ, కారముగ, శీతలముగ, వగరుగ, విరేచనకారిగ, తేలికగ యుండును. మరియు కఫమును, దగ్గును, భ్రమను, శ్వాసను, కుష్ఠును, మొలలను, కృమిని హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ శమీరూక్షా కషాయాచ రక్తపిత్తా తిసారజిత్ ।
తత్ఫలంతు గురుస్వాదు తీక్ష్ణోష్ణం కేశనాశనం ॥

జమ్మి రూక్షముగ, వగరుగయుండును. మరియు రక్తపిత్తమును, అతిసారమును హరించును. జమ్మిపండు గురుతరముగ, మధురముగ, చేదుగ, వేడిగ, వెంట్రుకలను నాశము చేయునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శమీతు తువరారూక్షా శీతలా లఘ్వీచ తిక్తకా। కటుకా రేచనీచైవ రక్తపిత్తాతి సారనుత్ ॥ కుష్ఠార్శ శ్వాసకాసఘ్నీ కఫఘ్నీమ కృమీన్ హరేత్। కంపశ్రమాణాం శమనీఫలం తీక్ష్ణంచ పిత్తలం॥ మేధ్యం గురుస్వాదు రూక్షముష్ణం కేశహారం పరం ॥

జమ్మి వగరుగ, రూక్షముగ, శీతలముగ, తేలికగ, చేదుగ, కారముగ, విరేచనకారిగ యుండును. మరియు రక్తపిత్తమును, అతిసారమును, కుష్ఠును, మొలలను, శ్వాసను, దగ్గును, కఫమును, క్రిమును, కృమిని, కంపవాతమును, శ్రమను శమింపజేయును.

జమ్మికాయ తీక్ష్ణముగ, పిత్తప్రదముగ, మేధాజనకముగ, గురుకరముగ, మధురముగ, రూక్షముగ, వేడిగ, వెంట్రుకలను హరింపజేయునదిగ యుండును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ శమీశీతా గురుస్వాదూ రూక్షోష్ణా కేశనాశినీ।
విసర్ప వ్రణదద్రుఘ్నీ ప్రదరం హంతిశీలిసం ॥

జమ్మి శీతలముగ, గురుకరముగ, మధురముగ, రూక్షముగ, వేడిగ, కేశనాశకరముగయుండును. మరియు విసర్పమును, వ్రణమును, మండలకుష్ఠును, (శామర) ప్రదరమును హరించును.

చిన్నజమ్మి రాజనిఘంటు.

శ్లో॥ ద్వితీయాతు శమీశాంతా శుభాభద్రాపరాజితా।
జయాచ విజయాచైవ పూర్వోక్త గుణసంయుతా ॥

ద్వితీయశమీ, శాంతా, శుభా, భద్రా, అపరాజితా, జయా, విజయా, ఇవి చిన్నజమ్మి పేర్లు. చిన్నజమ్మి, పెద్దజమ్మి గుణములొకటే.

వివరణము.

జమ్మి పెద్దవృక్షము, దీనిపై తాట కలుపుగ, గరుకులుగా యుండును. లోపలికఱ్ఱ తెలుపుగా యుండును. ఈకఱ్ఱ నీటిలో వక్కకుండా చాలాకాలముండును. ఈకఱ్ఱను, బావుల రాతికట్టుడుకు అడుగున, మండెకింద నుపయోగింతురు. దీనిఆకులు, చండ్రఆకులవలె యుండును. రెమ్మకు రెండుప్రక్కలను సమానముగా యుండును. దీనికి సన్నని ముండ్లు నిండుగా యుండును. ఇదిసన్నని యఱ్ఱని పూలుపూయును. దీనికాయలు, చెంపకాయలవలె యుండును. విజయదశమికి ఈవృక్షము నకు పూజచేయుదురు. దీనిఆకును, పట్టను యుపయోగింతురు. మాత్ర రెండుమాషములు. చిన్నజమ్మి రాజనిఘంటులోను, మదనపాల నిఘంటులోను చెప్పబడియుండి వేరుగుణము లు చెప్పబడక, యుండుటచే వేరుగా వ్రాయక దీనిలోనే కనుపరచబడినది.



తుమ్మచెట్టుపేర్లు.

శ్లో॥ బర్బురో యుగలాక్షస్స్య కంటాలుః స్తీక్ష్ణకంటకః।
గోశృంగః పంక్తిబీజశ్చ దీర్ఘకంటః కఫాంతకః ॥

బర్బుర, యుగలాక్ష, కంటాలు, తీక్ష్ణకంటక, గోశృంగా, పంక్తిబీజ, దీర్ఘకంట, కఫాంతక, (వృదబీజ, శుకిరాత, కి-కిరాట, సతీక, అభావట్సిద, మోదినీ, మాలాఫల, యుగ్మకంట, దృఢధారు, కంటకీ, మాశృతపత్ర, పీతపుష్ప, కషాయీ, యుగలాక్ష, అజభక్ష, కంటల, బబోల, బాబల ఇవి తుమ్మచెట్టు సంస్కృతనామములు. హిందీ—బబూర, కీకర, జాలి. కన్నడము—గోబ్బలి. అరవము—కరువేలా. Scientific (Acacia arabica).

గుణముభావప్రకాశ.

శ్లో॥ బబూలః కఫనుద్గ్రాహీ కుష్ఠ క్రిమివిషాపహః ॥

తుమ్మ మలశోధకకరమైనది. కుష్ఠును, క్రిమిని, విషమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ బర్బురస్తు కషాయోష్ణః కఫ కాసామయాపహః।
ఆమరక్తాతిసారఘ్నః పిత్త దాహార్తి నాశనః ॥

తుమ్మ వగరుగ, వేడిగ యుండును. మరియు కఫమును, దగ్గును, ఆమమును, రక్తాతిసారమును, పిత్తమును, తాపమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ బబ్బూలస్తిక్త మధురః స్నిగ్ధః శీతోష్ణతూవరం। ఆమ రక్తాతిసారాణాం నాశనో గ్రాహకోమతః ॥ కఫం కాసంచ పిత్తంచ దాహం రక్తాతిసారకం। వాతం ప్రమేహం శమయేత్పర్ణంతు గ్రాహకంమతం॥ రుచ్యం కటూష్ణం కాసఘ్నం వాతపుంస్త్వ కఫార్శనుత్ ॥

తుమ్మ చేదుగ, మధురముగ, స్నిగ్ధముగ, శీతలముగ, ఉష్ణముగ, వగరుగ, మలబద్ధముగ, యుండును. మరియు ఆమమును, రక్తాతిసారమును, కఫమును, దగ్గును, పిత్తమును, వాతమును, ప్రమేహమును శమింపజేయును.

తుమ్మఆకు మలబద్ధముగ, రుచికరముగ, కారముగ, వేడిగ యుండును. మరియు దగ్గును, వాతమును, పుంస్త్వమును, కఫమును, మొలలను హరించును.

ఫలగుణము భావప్రకాశ.

శ్లో॥ బబూలస్యఫలం రూక్షం విశదం స్తంభనం గురు।
కషాయం మధురం శీతం భేదనం కఫ పిత్తహృత్ ।

తుమ్మకాయ రూక్షముగ, శీతలముగ, స్తంభనముగ, గురుతరముగ, వగరుగ, మధురముగ, శీతలముగ, శోషణముగ, కఫమును, పిత్తమును హరించునదిగ యుండును.

జిగురుగుణము ఆత్రేయసంహిత.

శ్లో॥ బబూలస్యతునిర్యాసో గ్రాహీ పిత్తానిలాపహః।
రక్తాతిసార పిత్తాస్ర మేహ ప్రదరనాశనః॥
భగ్నసంధానకః శీతః శోణిత స్రుతివారణః॥

తుమ్మజిగురు మలబద్ధకరముగ యుండును, మరియు పిత్తమును, వాతమును, రక్తాతిసారమును, పిత్తమును, రక్తరోగమును, ప్రమేహమును, ప్రదరమును, రక్తముస్రవించుటను, నివారణచేయును, విరిగిన యెముకలను అతుకించును, శీతలమైనది.

బోలుముండ్లతుమ్మచెట్టుపేర్లు.

శ్లో॥ జాలాబర్బురకస్తన్యా చ్ఛత్రాకః స్థూలకంటకః।
సూక్ష్మశాఖా తనుచ్ఛాయో రంధ్రకంటః షడాహ్వయః॥

జాలాబర్బురక, ఛత్రాక, స్థూలకంటక, సూక్ష్మశాఖ, తనుచ్ఛాయ, రంధ్రకంటక ఇవి బోలుముండ్లతుమ్మచెట్టు సంస్కృతనామములు. కన్నడము—జాలి.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ జాలాబర్బురకో రూక్షో వాతామయ వినాశకృత్।
పిత్తకృచ్ఛ కషాయోష్ణః కఫ హృద్దాహకారకః॥

బోలుముండ్లతుమ్మ రూక్షముగ, వాతనాశకముగ, పిత్తజనకముగ, వగరుగ, వేడిగ, కఫహారముగ, తాపకరముగ యుండును.

వివరము.

తుమ్మ పెద్దవృక్షము. చెక్క నల్లగా యుండును, కొమ్మలనిండుగ, ఆకురెమ్మల వెంబటను తెల్లని పొడవగు రెండేసి వాడిగల ముండ్లుండును. ఆకులు జమ్మిఆకులకన్న పెద్దవిగా రెమ్మకురెండు పక్కలను యుండును. పూలుచిన్న పోకలవలె పచ్చని సన్నని కేసరములుగల పోకబంతి గుత్తివంటి పూలుపూయును. కాయలు పొడవుగా చిటికెనవ్రేలిపొడవున్న గింజ గింజకు నొక్కుగలిగి బద్దగాయుండును. ఈకాయలను పశువులును మేకలును మేయును. దీనికఱ్ఱ బహుగట్టిది బండ్లచక్రముల అడ్డలును, పూటీలను, నాగళ్ళను, దుంపలను యుపయోగింతురు. జిగురు అనేక ఔషధములలో నుపయోగింతురు. దీనిఆకును కల్లిమందుచేర్చి వంటి మద్దను తయారుచేసి పొగ త్రాగుటకుపయోగింతురు. ఆమద్దను మనుజుని రక్తమాంస వీర్యములను హరించి జీవచ్ఛవమును చేయును. బహుచెడుచేయును.

బోలుముండ్లతుమ్మయు తుమ్మచెట్టు వలెనేయుండి ముండ్లుమాత్రము లావుగ బోలుగ యుండును.

తెల్లతుమ్మ తెలుపురంగు చెక్కగలిగి సన్నని చంద్రముండ్లవంటి ముండ్లు గలిగి యుండును. దీనిచెక్క తాటికల్లునుచేర్చి పట్టాసారాయిని కాచుదురు.



మామిడిపేర్లు.

శ్లో॥ ఆమ్రః కామశరశ్చూతో రసాలః కామవల్లభః।
కామాంగః సహకారశ్చ కీరేష్టో మాధవద్రుమః॥

ఆమ్ర, కామశర, చూత, రసాల, కామవల్లభ, కామాంగ, సహకార, కీరేష్ట, మాధవద్రుమ, భృంగాభీష్ట, సీధురస, మధూలి, కోకిలోత్సవ, వసంతదూత, ఆమ్లఫల, మదాఢ్య, మన్మథాలయ, మధ్వావాస, సుమదన, పికరాగ, నృపప్రియ, ప్రియాంబు, కోకిలావాస, అతిసౌరభ, మధుదూత, పికవల్లభ, ఆమ్ర, ఫలశ్రేష్ఠ, ఫలోత్పత్తి, మృదుపాలక, మద్యదాత్రి, వసంతద్రు, పికప్రియ, శ్రీప్రియ, గంధబంధు, అలిప్రియ, కీరేష్ట, మదిరాసఖ, పికబంధు, కోకిలానంద, కోకిల, పరపుష్టమహోత్సవ, కామశర, మదన, వసంతపాదప, మహోక్ష, వనోత్సవ, మదాఢ్య, మంజరి, ఇవి మామిడి సంస్కృతనామములు. హింది — ఆమ. కన్నడము — మావినమర. అరవము — మామరం. ఇంగ్లీషు —

Mango tree.

వేరుగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఆమ్రమూలంతు తువరం గ్రాహి శీతం రుచిప్రదం।
సుగంధి కఫవాతానాం నాశనం పరికీర్తితం॥

మామిడివేరు వగరుగ, మలబద్ధముగ, శీతలముగ, రుచిప్రదముగ, సుగంధముగ యుండును. మరియు కఫమును, వాతమును నాశము చేయును.

పైబెరడుతీసిన చెక్కగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఆమ్రాంతస్త్వగ్ గ్రాహిణీతు తువరా దాహకారిణీ।
పిత్తమేహ కఫానాంచ నాశినీ యోనిశుద్ధికృత్॥

బెరడుతొలగించిన మామిడిచెక్క మలబద్ధకరముగ, వగరుగ, తాపకరముగ, యోనిని శుద్ధిపరచునదిగ యుండును. మరియు పిత్తమును, ప్రమేహమును, కఫమును నాశము చేయును.

చెక్క మొదలగువానిగుణము రాజనిఘంటు.

శ్లో॥ ఆమ్రత్వచా కఫయావ మూలంసౌగంధి తావ్యకం।
రుచ్యం సంగ్రాహి శిశిరం పుష్పంతు రుచిదీపనం॥

మామిడిచెక్క వగరుగలది. మామిడివేరు సుగంధముగ, రుచికరముగ, మలబద్ధముగ, శీతలముగా యుండును. పుష్పము రుచికరముగ, జఠరదీపనముగ యుండును.

చిగురుటాకుగుణము భావప్రకాశ.

శ్లో॥ ఆమ్రస్య పల్లవో రుచ్యః కఫపిత్త వినాశనః॥

మామిడి చిగురుటాకులు రుచికరముగ యుండును. మరియు కఫమును, పిత్తమును నాశము చేయును.

పుష్పగుణము భావప్రకాశ.

శ్లో॥ ఆమ్రపుష్ప మతీసార కఫపిత్త ప్రమేహనుత్।
అసృగ్దుష్టి హరంశీతం రుచికృద్గ్రాహి వాతలం॥

మామిడిపుష్పము శీతలముగ, రుచిజనకముగ, మలబద్ధకరముగ, వాతప్రదముగ యుండును. మరియు అతిసారమును, కఫమును, పిత్తమును, ప్రమేహమును, దుష్టరక్తమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఆమ్రపుష్పం శీతలంస్యా ద్వాతలం గ్రాహకం మతం।
అగ్నిదీప్తి కరంరుచ్యం కఫపిత్త ప్రమేహనుత్ ॥
ప్రదరంచాతి సారంచ నాశయే దితికీర్తితం॥

మామిడిపువ్వు శీతలముగ, వాతకరముగ, మలబద్ధముగ, జఠరదీపనముగ, రుచికరముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, ప్రమేహమును, ప్రదరమును, అతిసారమును నాశము చేయును.

లేతకాయ మధ్యవయసుకాయగుణము భావప్రకాశ.

శ్లో॥ ఆమ్రంబాలం కషాయామ్లం రుచ్యం మారుత పిత్తకృత్ ॥
తరుణంతు తదత్యమ్లం రూక్షం దోషత్రయాస్రకృత్ ॥

లేతమామిడికాయ వగరుగ, పులుపుగ, రుచికరముగ, వాతకరముగ, పిత్తజనకముగ యుండును. మధ్యవయసు మామిడికాయ, అతిపులుపుగ, రూక్షముగ, త్రిదోషజనకముగ, రక్తదోషకారిగ యుండును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ ఆమ్రమబాలం రక్తపిత్తకరం మధ్యంతు పిత్తలం॥

లేతమామిడికాయ రక్తపిత్తకరముగ, మధ్యవయసుకాయ పిత్తజనకముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ బాలామ్రస్తువరశ్చోష్ణః సుగంధి శ్చామ్లకస్స్మృతః। క్షారస్య యోగా
ద్రుచిదో గ్రాహీ రూక్షశ్చ కాంతిదః॥ పిత్తవాత కఫాస్రక్త దోషాంశ్చైవ
కరోతిసః। కంఠరుగ్వాత మేహాంశ్చ యోనిదోషం వ్రణంతథా॥ అతి
సారం ప్రమేహంచ నాశయే దితికీర్తితః॥

మామిడిపింది వగరుగ, వేడిగ, సుగంధముగ, పులుపుగ, క్షారముతోకూడిన రుచిగలదిగ, మలబద్ధముగ, రూక్షముగ, కాంతికరముగ, పిత్తమును, వాతమును, కఫమును, రక్తదోషమును కలిగించునదిగ యుండును. మరియు కంఠరోగమును, వాతప్రమేహమును, యోనిదోషమును, వ్రణమును, అతిసారమును, ప్రమేహమును నాశముచేయును.

పంటపక్వయూరైన కాయగుణము రాజనిఘంటు.

శ్లో॥ అథామ్ర పక్వాపక్వత్వో విభిన్నా వస్థయా విశేషగుణాః॥

పంటపక్వపండకనుండు మామిడికాయ, భిన్నావస్థలచేతను, విశేష గుణములుగలదై యుండును.

చెట్టునపండిన పండుగుణము భావప్రకాశ.

శ్లో॥ తదేవవృక్షే సంపక్వం గురు వాత హరంపరం।
మధురామ్ల రసంకించి ద్భవేత్పిత్త ప్రకోపనం॥

చెట్టుమీదనేపండిన మామిడిపండు, గురుకరముగ, వాతహరముగ, మధురామ్లరసముగ, కొంచము పిత్తము చేయునదిగ యుండును.



కృత్రిమముగాపండించినపండు భావప్రకాశ.

శ్లో॥ ఆమ్రం కృత్రిమ పక్వంచ తద్భవే త్పిత్తనాశనం।
రసస్యామ్లస్య హీనత్వా న్మాధుర్యాచ్చ విశేషతః॥

కృత్రిమముగా, (గడ్డి, ఆకు, వరిగడ్డిలవలన) పండించిన మామిడిపండు, పులుపురసములేక పోయి, మాధుర్యము మాత్రముండుటవలన పిత్తమును హరించును.

పండుగుణము రాజనిఘంటు.

శ్లో॥ పక్వందోషత్రితయ శమనం స్వాదుపుష్టిం గురుంచ।
ధత్తేధాతు ప్రచయమధికం తర్పణం కాంతికారి॥
ఖ్యాతం తృష్ణాశ్రమ శమకృతో చూతజాతం ఫలంస్యాత్ ॥

మామిడిపండు మధురముగ, పుష్టిప్రదముగ, గురుకరముగ, అధికధాతువృద్ధి సంపాదనముగ, తృప్తికరముగ, శరీరకాంతిజనకముగ యుండును. మరియు త్రిదోషములను, దాహమును, శ్రమమును శమింపజేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పక్వంతు మధురం వృష్యం స్నిగ్ధబల సుఖప్రదం।
గురువాత హరంహృద్యం వర్ణ్యం శీతల మపిత్తలం॥
కషాయానురసం వహ్ని శ్లేష్మశుక్ర వివర్ధనం॥

మామిడిపండు మధురముగ, ధాతువృద్ధిగ, స్నిగ్ధముగ, బలప్రదముగ, సుఖకరముగ, గురుకరముగ, వాతహరముగ, మనఃప్రియముగ, శరీరకాంతిజనకముగ, శీతలముగ, పిత్తముచేయకను, వగరుగ, జఠరదీపనముగ, కఫకరముగ, శుక్లవృద్ధిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము,

శ్లో॥ పక్వంత్వామ్రఫలం సుగంధి మధురం స్నిగ్ధం పరంబృంహణం। రుచ్యంవాత
హరంచ హృద్య మలఘు గ్రాహీ ప్రమేహాస్రజిత్ ॥ శీతంవర్ణ్య మపిత్తలం
వ్రణహరం శ్లేష్మాస్ర రోగాపహం। యద్దృష్ట్వా మనుడుల్లసత్యపి మునేః
కింవర్ణనం భూతలే॥

మామిడిపండు సుగంధముగ, మధురముగ, స్నిగ్ధముగ, ధాతువృద్ధిగ, రుచికరముగ, వాతహరముగ, మనఃప్రియముగ, బరువుగ, మలబద్ధముగ, ప్రమేహనివారకముగ, శీతలముగ, శరీరకాంతిజనకముగ, పిత్తముచేయకను యుండును. మరియు వ్రణమును, కఫమును, రక్తదోషమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ పక్వామ్రో మధురః శుక్రవర్ధకః పుష్టికః స్మృతః। గురుః కాంతి తృప్తి
కరః కించిదమ్లో రుచిప్రదః॥ హృద్యో మాంస బలానాంచ వర్ధకః కఫకా
రకః। తువరశ్చ తృషా వాత శ్రమాణాం నాశకః స్మృతః॥

మామిడిపండు మధురముగ, శుక్లవృద్ధిగ, పుష్టికరముగ, గురుకరముగ, శరీరకాంతిజనకముగ, తృప్తికరముగ, కొంచముపులుపుగ, రుచిప్రదముగ, మనఃప్రియముగ, మాంసమును, బలమును వృద్ధిపరచునదిగ, కఫకారకముగ, వగరుగ యుండును. మరియు దాహమును, వాతమును, శ్రమను నాశముచేయును.

చీకితినపండుగుణము భావప్రకాశ.

శ్లో॥ చోషితం తత్పరం రుచ్యం బల్యం వీర్యకరం లఘు।
శీతలం శీఘ్రపాకి స్యాద్వాతపిత్త హరం పరం॥

మామిడిపండును చీకితిన, అమితరుచికరముగ, బలప్రదముగ, వీర్యకారకముగ, తేలిక, శీతలముగ, శీఘ్రముగజీర్ణముగునదిగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును. మరియు విరేచనకారి.

పిండిపుచ్చుకొనినరసగుణము భావప్రకాశ.

శ్లో॥ తద్రసో గాలితో బల్యో గురుర్వాత హరః సరః।
అహృద్య స్తర్పణో తీవబృంహణః కఫవర్ధనః॥

మామిడిపండురసము పిండిపుచ్చుకొనిన, బలప్రదముగ, గురుకరముగ, వాతహరముగ, విరేచనకారిగ, అహృద్యముగ, తృప్తికరముగ, అమితధాతువృద్ధిగ, కఫవృద్ధిగ యుండును.

కత్తితోకోసినపండుగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పక్వంస్యాచ్ఛస్త్రభిన్నామ్రం జాడ్య మాధుర్య శీతకృత్।
రుచిశ్చిరపాకంచ ధాతువృద్ధిం కరోతి సః॥
బలకర్తా వాతపిత్త నాశనః పరికీర్తితః॥

కత్తితోకోసిన మామిడిపండు జడత్వముగ, మధురముగ, శీతలముగ, రుచికరముగ, ఆలస్యముగ జీర్ణముగునదిగ, ధాతువృద్ధిగ, బలకరముగ యుండును. మరియు వాతమును, పిత్తమును నాశము చేయును.

మామిడిపండు తునకలగుణము భావప్రకాశ.

శ్లో॥ తస్యఖండం గురు పరం రోచనం చిరపాకిచ।
మధురం బృంహణం బల్యం శీతలం వాతనాశకం॥

కోసినమామిడిపండుముక్కలు గురుకరముగ, అతిరుచిగ, ఆలస్యముగ జీర్ణముగునదిగ, మధురముగ, ధాతువృద్ధిగ, బలప్రదముగ, శీతలముగ, వాతమును, నాశము చేయునదిగ యుండును.

తేనెతోచేర్చినపండుగుణము రాజవల్లభ, ని॥

శ్లో॥ మధునాతస్య యుక్తీహ వాతశ్లేష్మహరంపరం॥

తేనెతోచేర్చిన మామిడిపండు క్షయమును, ప్లీహమును, వాతమును, కఫమును హరించును.

నేతితోచేర్చినపండుగుణము రాజవల్లభ, ని॥

శ్లో॥ సఘృతం వాత పిత్తఘ్నం దీపనం బలవర్ణకృత్॥

నేతితోకూడినమామిడిపండు వాతమును, పిత్తమును హరించును. మరియు జఠరదీపనమును, బలమును, శరీరకాంతిని కలిగించును.

పాలతోచేర్చిన పండుగుణము భావప్రకాశ.

శ్లో॥ వాతపిత్తహరం రుచ్యం బృంహణం బలవర్ధనం।
వృష్యం వర్ణకరం స్వాదుదుగ్ధామ్రం గురుశీతలం॥



పాలతోచేర్చినమామిడిపండు రుచికరముగ, ధాతువృద్ధిగ, బలాధిక్యకరముగ, వృష్యముగ, శరీరకాంతిజనకముగ, మధురముగ, గురుకరముగ, శీతలముగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.

అధికభక్షణగుణము భావప్రకాశ.

శ్లో॥ మందానలత్వం విషమజ్వరంచ రక్తామయం బద్ధగుదోదరంచ। ఆమ్రాతి
యోగో నయనామయంవా కరోతి దస్మాదతితాని నాద్యాత్। ఏతద్ధి
ష్టవిషయం మధురామ్లపరంపరం। మధురస్యాపరం నేత్రహితం త్వాద్యా
గుణాయతః॥ శుంఠ్యాంభసోనుపానంస్యా దామ్రాణా మతిభక్షణే।
జీరకంవా ప్రయోక్తవ్యం సహసౌవర్చలేనచ॥

పులుపుమామిడికాయను అధికముగ భక్షించిన అగ్నిమాంద్యమును, విషమజ్వరమును, రక్తదోషమును, బద్ధగుదమును, ఉదరమును, నేత్రరోగమును, కలిగించును గాన, మామిడికాయను విశేషముగా భక్షించవలదు. పైనచెప్పిన దోషగుణములన్నియు పులుపుమామిడికాయలకు మాత్రమేయున్నది. తియ్యమామిడిపండును భక్షించిన పైదోషములురావు. తియ్యమామిడిపండు నేత్రములకు అమితహితమై పతియైయున్నది. అధికముగా పులుపుమామిడికాయను భక్షించిన శొంఠినీటిని పుచ్చుకొనవలెను లేక జీలకర్రతో సౌవర్చలవణమునుచేర్చి పుచ్చుకొనవలెను.

మామిడితాండ్రగుణము భావప్రకాశ.

శ్లో॥ ఆమ్రావర్తా తృషాచ్ఛర్ది వాతపిత్తహరః సరః।
రుచ్యః సూర్యాంశుభిః పాకా ల్లఘుశ్చ సహికీర్తితః॥

మామిడిపండ్లరసమును యెండించి తయారుచేసినతాండ్ర, విరేచనకారిగ, రుచికరముగ, సూర్యకిరణములవేడిమిచే అతివదిగనుక తేలికగ యుండును, మరియు దాహమును, వాంతిని, వాతమును, పిత్తమును హరించును.

మామిడివరుగుగుణము భావప్రకాశ.

శ్లో॥ ఆమ్రమామం త్వచాహీన మాతపాతివిశోషితం।
అమ్లం స్వాదుకషాయంస్యా ద్భేదనం కఫ వాతజిత్॥

పచ్చిమామిడికాయల చెక్కుతీసినముక్కలను యెండనెండించిన వరుగు పులుపుగ, మధురముగ, వగరుగ, విరేచనకారిగయుండును. మరియు కఫమును, వాతమును, హరించును.

బీజగుణము భావప్రకాశ.

శ్లో॥ ఆమ్రబీజం కషాయంస్యా చ్ఛర్ద్యతిసారనాశనం।
ఈషదమ్లంచ మధురం తథాహృదయదాహనుత్॥

మామిడిటెంకలోనిజీడి వగరుగ, కొద్దిపులుపుగ, మధురముగ యుండును. మరియు వాంతిని, అతిసారమును, హృదయతాపమును హరించును.

తైలగుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ ఆమ్రతైలం మనాక్తిక్తం మధురం నాతిపిత్తలం।
కఫవాతహరం రూక్షం సుగంధి విశదంపరం॥

మామిడిటెంకనుండి తీయఁబడిన తైలము కొంచెముచేదుగ, మధురముగ, కొంచెము పిత్తముగ, రూక్షముగ, సుగంధముగ, కాంతికరముగ యుండును. మరియు కఫమును, వాతమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఆమ్రతైలంతు తువరం స్వాదురూక్షంచ తిక్తకం।
సుగంధి ముఖరోగఘ్నం నాశనం కఫవాతనుత్ ॥

మామిడితైలము వగరుగ, మధురముగ, రూక్షముగ, చేదుగ, సుగంధముగ యుండును. మరియు ముఖరోగమును, కఫమును, వాతమును హరించును.

రాచమామిడిపేర్లు.

శ్లో॥ రాజామ్రోఽన్యో రాజఫలః స్వరామ్రః కోకిలోత్సవః।
మధురః కోకిలానందః కామేష్టో నృపవల్లభః॥

రాజామ్ర, రాజఫల, స్వరామ్ర, కోకిలోత్సవ, మధుర, కోకిలానంద, కామేష్ట, నృపవల్లభ ఇవి రాచమామిడి సంస్కృతనామములు. హిందీ—కలిమీ. కన్నడము—రాజమావు. ఆంగ్లము—Sweet Variety of mango.

పెద్దమామిడిపేర్లు.

శ్లో॥ అన్యో మహారాజచూతో మహారాజామ్రక స్తథా।
స్థూలామ్రో మన్మథావాసః కంకో నీలకపిత్థకః॥

మహారాజచూత, మహారాజామ్ర, స్థూలామ్ర, మన్మథావాస, కంక, నీలకపిత్థక, (కామాయుధ, కామఫల, రాజపుత్రి, నృపాత్మజ, మహారాజఫల, కామీ, మహాచూత ఇవి పెద్దరాచమామిడి సంస్కృతనామములు. కన్నడము—మహారాజమావు.

బద్ధరాచమామిడిపేర్లు.

శ్లో॥ తస్యాపి శ్రేష్ఠతో న్యామ్రో రసాలో బద్ధపూర్వకః।
జ్ఞేయశ్చక్రలతామ్రశ్చ మధ్వామ్రః సితజామ్రకః॥

శ్రేష్ఠఆమ్ర, రసాల, బద్ధపూర్వక, చక్రలతామ్ర, మధ్వామ్ర, సితజామ్రక, (వనేజ్య, మన్మథానందా, మదనేచ్ఛాఫల) ఇవి బద్ధరాచమామిడి సంస్కృతనామములు. కన్నడము—చక్రలతా అంబు.

రాచమామిడిగుణము రాజనిఘంటు.

శ్లో॥ రాజామ్రాః కోమలాః సర్వేకటూష్ణాః పిత్తదాహదాః।
సుపక్వాః స్వాదుమాధుర్యాః పుష్టివీర్యబలప్రదాః॥

లేతరాచమామిడికాయ అన్నిభాగములు, కారముగ, పులుపుగ, పిత్తజనకముగ, తాపకరముగ యుండును.

రాచమామిడిపండు స్వాదిష్ఠముగ, మధురముగ, పుష్టిప్రదముగ, వీర్యజనకముగ, బలకరముగ యుండును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ రాజామ్రంతువరం స్వాదువిశదం శీతలంగురు।
గ్రాహిరూక్షం విష్టంభాఖ్యం వాతకృత్కఫపిత్తనుత్ ॥



రాచమామిడి వగరుగ, మధురముగ, శీతలముగ, గురుకరముగ, మలబద్ధముగ, రూక్షముగ, విష్టంభముగ, కడుపుబ్బరముగ, వాతజనకముగ యుండును. మరియు కఫమును, పిత్తమును హరించును.

మరియుధన్వంతరినిఘంటు.

శ్లో॥ రాజామ్రః పైత్యదాహఘ్నో రక్తపిత్తాతిసారజిత్।
అన్యద్గరా కృచ్ఛ్రాతిసారఘ్నో రక్తగుల్మానిలాపహః॥

రాచమామిడి పిత్తమును, తాపమును, రక్తపిత్తమును, అతిసారమును, అన్యద్గరము, మూత్రకృచ్ఛ్రము, అతిసారమును, రక్తదోషమును, గుల్మమును, వాతమును హరించును.

మూడింటిగుణము రాజనిఘంటు.

శ్లో॥ రాజామ్రేష్విమ త్రిమహోత్రిక్తం సామ్యమేవ రసాధికం।
గుణాధికంతు విజ్ఞేయం పర్యాయాదుత్తరోత్తరం॥

రాచమామిడి, పెద్దరాచమామిడి, బద్ధరాచమామిడి ఈమూడును రసమందు, గుణమందు మొదటిదానికన్న రెండవది, రెండవదానికన్న మూడవది అధికమైనది.

వయసుభేదముచే ఫలగుణము రాజనిఘంటు.

శ్లో॥ బాలం రాజఫలం కఫాస్ర పవన శ్వాసార్తి పిత్తప్రదం మధ్యం తాదృశమేవ
దోష బహులం భూయః కషాయామ్లకం। పక్వంచేన్మధురం త్రిదోషశమ
నం తృష్ణా విదాహ శ్రమ శ్వాసారోచకమోచకం గురు హిమం వృష్యాతి
తుష్టాహ్వయం॥

రాచమామిడులు మూడింటి లేతకాయ కఫమును, పిత్తకోపమును, వాతమును, శ్వాసమును, పిత్తమును కలిగించును.

మధ్యవయసుకాయ లేతకాయవలెనే విశేషదోషములుగలదై వగరుగ, పులుపుగ యుండును.

పండుకాయ మధురముగ, గురుకరముగ, శీతలముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు త్రిదోషములను, దాహమును, తాపమును, శ్రమను, శ్వాసను, అరుచిని నివారణచేయును.

కొండమామిడిపేర్లు.

శ్లో॥ కోశామ్రశ్చ ఘనస్కంధో వనామ్రో జంతుపాదపః।
క్షుద్రామ్రః సిక్త రక్తామ్రో లాక్షావృక్ష సురక్తకః॥

కోశామ్ర, ఘనస్కంధ, వనామ్ర, జంతుపాదప, క్షుద్రామ్ర, తిక్త, రక్తామ్ర, లాక్షావృక్ష, సురక్తక, క్రిమివృక్ష, కోశామ్ర, సుకోశక ఇవి కొండమామిడి సంస్కృతనామములు. హిందీ—కోశాంబ, ఛోటాఆమ. కన్నడము—జానిమావు.

గుణముభావప్రకాశ.

శ్లో॥ కోశామ్రః కుష్ఠశోథాస్ర పిత్త వ్రణ కఫాపహం।
తత్ఫలం గ్రాహివాతఘ్నం మమ్లోష్ణం గురుపిత్తలం॥
పక్వంతు దీపనం రుచ్యం లఘూష్ణం కఫవాతనుత్॥

కొండమామిడి కుష్ఠమును, వాపును, రక్తవికారమును, పిత్తమును, వ్రణమును, కఫమును హరించును.

పచ్చికాయ మలాస్తంభముగ, వాతహారకముగ, పులుపుగ, వేడిగ, గురుతరముగ, పిత్తజనకముగ యుండును.

పండుకాయ జఠరదీపనముగ, రుచికరముగ, శీతలముగ, వేడిగ యుండును. మరియు కఫముల, వాతమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కోశామ్రమమ్లమనిలాపహరం కఫార్తి పిత్తప్రదంగురు విదాహ విశోషకారి।
పక్వం ఫలం తు మధు మీషదపారిమమ్లం పథ్యేవ యుక్తరుచి దీపనపుష్టిబల్యం॥

కొండమామిడి పచ్చికాయ, పులుపుగ, వాతహారముగ, కఫప్రదముగ, పిత్తజనకముగ, గురుతరముగ, తాపకారకముగ, వాపును కలిగించునదిగ యుండును.

పండుకాయ కొంచముతీపిగ అమితపులుపుగ యుండును. లవణాదులను చేర్చిన పండుకాయ రుచికరముగ, జఠరదీపనముగ, పుష్టిప్రదముగ, బలదాయకముగ యుండును.

మరియుధన్వంతరినిఘంటు.

శ్లో॥ కోశామ్రః కటుకః పాకే వీర్యోష్ణో నిలాపహః।
కఫపిత్తహరో రుచ్యః కుష్ఠఘ్నో రక్తశోషణః॥

కొండమామిడి కటువిపాకముగ, ఉష్ణవీర్యముగ, రక్తమును శోషింపచేయునదిగ యుండును. మరియు వాతమును, కఫమును, పిత్తమును, కుష్ఠను హరించును. రుచికరమైనది.

జీడిగుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ మజ్జాపిత్త సమీరఘ్న స్స్నేహ స్త్వల్పోగ్నిదీపనః॥

కొండమామిడిజీడి మధురముగ, బలకరముగ, జఠరదీపనముగ యుండును. మరియు పిత్తమును, వాతమును హరించును.

తైలగుణము రాజనిఘంటు.

శ్లో॥ సరం కోశామ్రతైలం కృమి కుష్ఠ వ్రణాపహం।
తిక్తామ్లమధురం బల్యం పథ్యం రోచనపాచనం।

కొండమామిడితైలము చేదుగ, పులుపుగ, మధురముగ, బలకరముగ, పథ్యకారిగ, రుచికరముగ, తీక్ష్ణకారిగ యుండును. మరియు కృములని, కుష్ఠును, వ్రణమును హరించును.

అంబాళముపేర్లు, (పునాసమామిడి).

శ్లో॥ ఆమ్రాతకః పీతనకః మర్కటామ్రః కపీతనః।
కపిచూతో వర్షపాకీ తనుక్షీరీ కపిప్రియః॥

ఆమ్రాతక, పీతనక, మర్కటామ్ర, కపీతన, కపిచూత, వర్షపాకీ, తనుక్షీరీ, కపిప్రియా (పీతన, అమ్లవాటక, కపిరూడ, మధురామ్లక, శృంగీఫల, ఆమ్రవాటిక, రసాఢ్య, తనుక్షీర, అంబరాతక, అంబీష, ఆమ్రాత, అధ్వగభోగ్య, మర్కటామ్రక, ఇవి అంబాళము సంస్కృతనామములు. హిందీ—అంబడా. కన్నడము—అంబోడెయకాయి. Scientific (Spondias mangifera)



గుణము భావప్రకాశ.

శ్లో॥ ఆమ్రాతమమ్లం వాతఘ్నం గురూష్ణం రుచికృత్సరం। పక్వంతు తువరం స్వా
దుసేవాకే హిమంస్మృతం॥ తర్పణం శ్లేష్మలం స్నిగ్ధం వృష్యం విష్టంభ
బృంహణం। గురుబల్యం మరుత్పిత్తక్షత దాహా క్షయాస్రజిత్॥

అంబాళము (పునాసమామిడి పచ్చికాయ) పులుపుగ, వాతహారముగ, గురుతరముగ, వేడిగ, రుచికరముగ, విరేచనకారిగ యుండును.

పండుకాయ వగరుగ, మధురముగ, మధురపక్వముగ, శీతలముగ, తృప్తికరముగ, కఫప్రదముగ, స్నిగ్ధముగ, ధాతువృద్ధిగ, మలబద్ధముగ, బృంహణముగ, గురుతరముగ, బలదాయకముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, గాయమును, తాపమును, క్షయను, రక్తదోషమునుహరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఆమ్రాతకో గురుశ్చోష్ణ స్తువరోమ్లో రుచిప్రదః। సరః కంఠ్యః పిత్త కఫ
రక్త కారీచ సంస్మృతః॥ ఆమవాతస్య వాతస్య చామస్యచ వినాశనః।
సపక్వ స్తువరః శీతో గురుర్వృష్యో బలః కరః॥ మధురస్తృప్తి కఫకృ స్స్నిగ్ధో
ధాతు వివర్ధకః। మలస్తంభ కరో వాత కఫపిత్త వినాశనః॥ రక్తదుష్టా
హా క్షతరుగ్ క్షయ నాశకరో మతః। పర్ణంతు కోమలంచాస్య రుచ్యం గ్రా
హ్య గ్నిదీపనం॥

అంబాళపు (పునాసమామిడి పచ్చికాయ) గురుతరముగ, వేడిగ, వగరుగ, పులుపుగ, రుచిప్రదముగ, విరేచనకారిగ, కంఠమునకు హితముగ, పిత్తమును, కఫమును, రక్తవికారమును కలిగించునదిగ యుండును. మరియు ఆమవాతమును, వాతమును, ఆమమును నాశముచేయును.

పండుకాయ వగరుగ, శీతలముగ, గురుతరముగ, వృష్యకరముగ, బలకరముగ, మధురముగ, తృప్తికరముగ, కఫప్రదముగ, స్నిగ్ధముగ, ధాతువృద్ధిగ, మలస్తంభనకారిగ యుండును. మరియు వాతమును, కఫమును, పిత్తమును, రక్తకోపమును, తాపమును, గాయమును, క్షయను నాశముచేయును.

చిగురుటాకు రుచికరముగ, మలబద్ధముగ, జఠరదీపనముగ యుండును.

వివరణము.

మామిడి చాలాగొప్పవృక్షము మామిడి వృక్షములు భారత దేశమందంతటను విశేషముగా గలవు. వీనిలో, ముక్కచెట్లని, అంటుచెట్లని రెండు పెద్దభేదములు గలవు. విత్తనములచేత మొక్కలు మొలిపించిన వృక్షముచాలా గొప్పదిగా పెరిగి, చాలా సంవత్సరములు జీవించును గాని, [illegible] విత్తనపు జాతి కాయ కాయను రుచికూడా యుండదు. వేసిన విత్తనపు జాతికాయకన్న పెద్దగాని, చిన్నదిగాని, పీచుగలదిగా గాని, లేకగాని, తీపిగాగాని, పులుపుగాని, దాని ఇష్టము వచ్చినట్లు కాచును. అంటు అయ్యినయెడల, ఏ చెట్టునుండి కట్టివేశెదరో ఆ తీరుకాయ, ఆయది గుణములుగలది కాచును. మామిడిమ్రానుపై చెక్క మందముగా, గరుకుగా యుండి, సొనగలిగి యుండును. ఆకులు పొడవుగా కొనగలిగి యుండును. గెలలుగా పూలుపూయును, కాయలు అనేకరీతులుగా కాచి అనేక రుచులు పరిమళములు గలిగియుండును. మామిడికాయలలో పచ్చికాయ పులుపుగాయుండి. పండిన అధిక మధురముగలిగి పలచని రసముగల, రసపుకాయ, త్వరలో జీర్ణమై, విశేష బలమును, వీర్యమును, వృద్ధిపరచి ఆరోగ్యము నిచ్చును. కొండమామిడి కాయలలో కూడా, పచ్చిది పులుపుగాయుండి, పండి

న అధికమగుటచే గట్టిదనము లేక యుండునది రసపు కాయకన్నను, గురుతరముగా యుండినను, ధాతువృద్ధిని, బలమును గలిగించి ఆరోగ్యము నిచ్చును. బంగినపల్లి మెండలుగు, తోతేకాయలు గురుత్వా సందీపను, బలమును, ధాతువృద్ధిని ఆరోగ్యమును నిచ్చును, పచ్చికాయయే మధురముగా నుండును. పచ్చిన, పులుపురసము పోగొట్టగాలేక, మధురరసము కూడా తగ్గుటచే, బలము నివ్వలేదు. పచ్చి మామిడి కాయలవలన తీక్ష్ణముగాక దుర్గుణముల కలిగించును, పచ్చి పులుపుకాయ కూరలలో యుపయోగించు టవలన తీక్ష్ణకాలిగా యుండినను బలము నివ్వజాలదు. మామిడి, రాచమామిడి, కొండమామిడి, అంబాకము, (పునాసమామిడి, వర్షఋతువులో కాయునది, పైవర్నియు కాయల భేదముల ననుసరించి పెట్టబడ్డివి. అంబాళము నొకవృక్షము పాలకొండ ప్రాంతములలో ప్రసిద్ధిగా గలదుగాన వర్షపాకీ మొలగు నామములనుబట్టి పునాసమామిడిగా కనుపించుచున్నది. గాన విచారణీయము.

జీడిమామిడి పేర్లు.

శ్లో॥ కాజాతకో వృత్తపత్రి గుచ్ఛపుష్పశ్చ పార్వతీ।
స్నిగ్ధా పీత ఫలశ్చైవ పృథగ్బీజో హ్యరుష్కరః॥

కాజాతక, వృత్తపత్ర, గుచ్ఛపుష్ప, పార్వతి, స్నిగ్ధా, పీతఫలా, పృథగ్బీజ, అరుష్కర, (అగ్నికృత్, ఉపపుష్పికా, ఇవి జీడిమామిడి సంస్కృతనామములు. హిందీ—కజా రెఘాడు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కాజాతక ప్రమరకో మధురోష్ణో లఘుస్సృగః। ధాతువృద్ధి కరో వాత కఫ
గుల్మో దరజ్వరాన్॥ కృమివ్రణాగ్నిమాంద్యాని కుష్ఠంచ శ్వేతకుష్ఠకం।
సంగ్రాహిణ్యర్శ మానాహా న్నాశయే దితికీర్తితః॥

జీడిమామిడిపండు వగరుగ, మధురముగ, వేడిగ, తేలికగ, ధాతువృద్ధికరముగ యుండును. మరియు వాతమును, కఫమును, గుల్మమును, ఉదరమును, జ్వరమును, కృమిని, వ్రణమును, అగ్నిమాంద్యమును, కుష్ఠును, బొల్లిని, మలబద్ధమును, మొలలను, కడుపుబ్బరమును నాశముచేయును.

వివరణము.

జీడిమామిడి మధ్యమాకార వృక్షము. దీనిఆకులు నల్లజీడి ఆకులవలెనే కొనలేక, ఇప్పఆకులంత యుండును. గుత్తులుగా పూలుపూచి, నల్లజీడి కాయలవలెనే అంతకు పెద్దవిగా కాయలు కాయును. కాయకు దిగువ భాగమున సంపెంగలకంబ యుండును. కాయ పండుటకు గింజకూడా యెండును. అగ్గింజను త్రుంచి కాయను చప్పరించి, ద్రవమును మింగి పిప్పిని నుమియుదురు. కాయ పండినప్పుడుకూడా తొడిమవద్దను పొన పొగరు యుండునుగాన, తొడిమవద్ద ముక్కను కోసివైచి భక్షింతురు. ఇది యిసుకభూములలో విశేషముగా పెరుగును. యిక్కన కాలము జీవించి ఫలించవు. సర్వత్రాయుండును.

దానిమ్మపేర్లు.

శ్లో॥ దాడిమీ రక్తకుసుమా దంతబీజా శుకప్రియా।
మధురామ్లఫలో రక్తబీజకో రక్తపూరకః॥

దాడిమ, రక్తకుసుమ, దంతబీజ, శుకప్రియా, మధురామ్లఫలా, రక్తబీజక, రక్తపూరక, (కరక, లోహితపుష్పక, దాడిమీసార, పట్టిమ, ఫలషాడవ, సుఫల, మధుబీజ, దంతబీజక, వచఫల, శుకవల్లభ, మణిబీజ, వల్కఫల, పిండపుష్ప, దాడింబ, పర్వకూట, స్వాదమ్ల, పిండీర, ఫలశాడవ, సునీల, నీలపత్ర, దాడింబ, వరప్రియ, ఇవి దానిమ్మ సంస్కృతనామములు. హిందీ—అనార. కన్నడము—దాడింబ, అరవము—మాదళం. Scientific (Punica granatum)



గుణము భావప్రకాశ.

శ్లో॥ తత్ఫలం త్రివిధం స్వాదు స్వాద్వమ్లం కేవలామ్లకం। తత్రస్వాదు త్రిదోష
ఘ్నం తృడ్దాహ జ్వరనాశనం॥ హృత్కంఠ ముఖగంధఘ్నం తర్పణం శుక్ర
లం లఘు। కషాయాను రసంగ్రాహి స్నిగ్ధమేధా బలావహం॥ స్వాద్వమ్లం
దీపనం రుచ్యం కించిత్పిత్త కరంలఘు। అమ్లంతు పిత్తజనక మమ్లంవాత
కఫాపహం॥

దానిమ్మకాయ కేవలతీపిగలది, తీపిపులుపు మిశ్రమమైనది, కేవల పులుపుగలది, మూడు విధములుగా యుండును. కేవల తీపిదైనది, తృప్తికరముగ, శుక్లజనకముగ, తేలికగ యుండును, మరియు త్రిదోషములను, పిపాసను, తాపమును, జ్వరమును, హృద్రోగమును, కంఠరోగమును, ముఖదుర్గంధమును హరించును.

వగరు రసముగలది మలబద్ధముగ, స్నిగ్ధముగ, తెలివిని, బలమును హరించునదిగ యుండును.

తీపిపులుపు మిశ్రమముగా యున్నది, జఠరదీపనముగ, రుచికరముగ, కొంచము పిత్తముగ తేలికగ యుండును.

కేవల పులుపుగా యుండునది, పిత్తజనకముగ, పులుపుగ యుండును. మరియు వాతమును కఫమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ దాడిమం మధురమ్లం కషాయం కాసవాత కఫపిత్త వినాశి।
గ్రాహిదీపన కరంచ లఘూష్ణం శీతలం శ్రమహరం రుచిదాయి॥

దానిమ్మపండు మధురముగ, పులుపుగ, వగరుగ, మలబద్ధముగ, జఠరదీపనముగ, తేలికగ, శీతలముగ, శ్రమహారిముగ, రుచికరముగ యుండును. మరియు దగ్గును, వాతమును, కఫమును, పిత్తమును నాశముచేయును.

మరియు నిఘంటుచంద్రిక.

శ్లో॥ స్వాద్వమ్లం మధురం చామ్లం త్రివిధం దాడిమీఫలం।
మధురంతు త్రిదోషఘ్నం స్వాద్వమ్లం వాతపిత్తజిత్॥
అస్రుక్పిత్తకరం చామ్లం సంగ్రాహి సర్వముచ్యతే॥

దానిమ్మకాయ కేవలతీపిగ, పులుపు తీపి కలిసినదిగా, కేవలపులుపుగా, మూడువిధములుగా యుండును. కేవలతీపికాయ త్రిదోషహారమైనది, తీపి పులుపు కలసినది, వాతమును, పిత్తమును, హరించును. కేవలపులుకాయ రక్తపిత్తజనకమైనది, మూడువిధములగు దానిమ్మకాయలు మలబద్ధకరమైనవి.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ బల్యం పిత్తానిలఘ్నం లఘుశిశిర మసృగ్దాహ మూర్ఛా పిపాసా
భ్రాంతి శ్రాంతిజ్వర ఛర్ద్యారుచి మదగదా జీర్ణనైర్బల్య నాశి।
మిష్టం విష్టంభి శుక్రప్రదం కఫకరం దాడిమంచాతిపక్వం
హీనం తస్మాదపక్వం తువర మధురరున్మాంద్యరుచ్యం యదమ్లం॥

బాగుగా పండిన దానిమ్మకాయ బలకరముగ, తేలికగ, శీతలముగ, మధురముగ, మలబద్ధముగ, శుక్లప్రదముగ, కఫకరముగ యుండును. మరియు పిత్తమును, వాతమును, రక్తదోషమును, తాపమును, మూర్ఛను, పిపాసను, భ్రాంతిని, జ్వరమును, వాంతిని, అరుచిని, ముఖరోగమును, అతిసారమును, దుర్బలమును నాశనముచేయును.

చిన్నదానిమ్మకాయ హీనగుణములది, వగరుగలది, వాతహరమైనది, రుచికరమైనది, పులుపుగలది.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ దాడిమీ దీపనో వృష్యో హ్యారోచక విబంధనుత్।
గుల్మ శూల ప్రమేహఘ్నో గ్రహణీ వాతనాశనః॥
శోణితార్శః కఫహర స్తృష్ణావైత్యవికారజిత్॥

దానిమ్మపండు జఠరదీపనముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు అరోచకమును, మలబద్ధమును, గుల్మమును, శూలను, ప్రమేహమును, గ్రహణిని, వాతమును, రక్తమొలలను, కఫమును, సప్రవైత్యవికారములను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ దాడిమంతువరం చామ్లం మధురం తృప్తికారకం। స్నిగ్ధంచ దీపనం గ్రాహి
హృద్యం చోష్ణం రుచిప్రదం॥ లఘ్వగ్నిదీపకం పాచికం కఫ శ్వాసశ్రమా
పహం। ముఖకంఠరుజం పిత్తం నాశయేదితికీర్తితం॥ మధురం తత్తృప్తిక
రం ధాతువృద్ధికరం లఘు। తువరం గ్రాహకం స్నిగ్ధం మేధ్యం బల్యంచ
మాధురం॥ పథ్యం త్రిదోషతృడ్దాహ జ్వర హృద్రోగనాశనం। ముఖరో
గం కంఠరోగం నాశయే దితికీర్తితం॥ మధురామ్లం లత్తునవ్యం దీపనంచ
మతంలఘు। వాతపిత్త ప్రశమనం తదమ్లం పిత్తలం మతం॥ రక్తపిత్తకరం
చైవ కఫవాత వినాశకం। శుష్కం బాలంచ తత్పాచికం రుచ్యంచ హృ
దయ ప్రియం॥ వాతానులోమనకరం మునిభిః పరికీర్తితం॥

దానిమ్మపండు వగరుగ, పులుపుగ, మధురముగ, తృప్తికరముగ, స్నిగ్ధముగ, జఠరదీపనముగ, మలబద్ధముగ, మనఃప్రియముగ, వేడిగ, రుచిప్రదముగ, తేలికగ, జఠరదీపనముగయుండును. మరియు కఫమును, దప్పిని, శ్రమను, ముఖరోగమును, కంఠరోగమును, పిత్తమును నాశనముచేయును.

తియ్యదానిమ్మకాయ తృప్తికరముగ, ధాతువృద్ధిగ, తేలికగ, వగరుగ, మలబద్ధముగ, స్నిగ్ధముగ, మేధాజనకముగ, బలకరముగ, మధురముగ, పథ్యకరముగ యుండును. మరియు త్రిదోషములను, పిపాసను, తాపమును, జ్వరమును, హృద్రోగమును, ముఖరోగమును, కంఠరోగమును నాశము చేయును.

తీపి, పులుపు మిళితముగానుండు దానిమ్మకాయ రుచికరముగ, జఠరదీపనముగ, తేలికగ యుండును. మరియు వాతమును, పిత్తమును శమింపజేయును.

పులుపుదానిమ్మపండు పిత్తప్రదముగ, రక్తపిత్తకరముగ యుండును. మరియు కఫమును, వాతమును నాశము చేయును.

ఎండినటువంటి మరియు లేతదగు దానిమ్మకాయ లేతగింజలు రుచికరముగ, మనఃప్రియముగ, వాతానులోమముగ యుండును.



పుష్పములగుణము శోఢలనిఘంటు.

శ్లో॥ తత్పుష్పంచ పుష్పేయం నాసాస్రగ్ధతి నావనాత్।
దాడిమత్వక్ క్రిమిఘ్నాచ గ్రాహికాతిసారహా॥

దానిమ్మపుష్పము ముక్కునుండి స్రవించు రక్తమును శాంతిపరచును. దానిమ్మ కాయపై పెచ్చు, లేక చెట్టుబెరడు, మలబద్ధమైనది, క్రిమిని, రక్తాతిసారమును హరించును.

వివరణము.

దానిమ్మ మధ్యమాకారి వృక్షము. దీనిని తోటలలోను, గృహావరణములలోను, భారత దేశమందంతటను, వేసి పెంచెదరు. దీని చిన్నకొమ్మలకు చివరను సన్నని ముండ్లుగానుండును. ఆకులు సన్నముగా, పొడవుగా, బంతిపూవు ఆకుల ఆకారముగా యుండును. పుష్పము(తురుప్రవ ఎర్రగా కాయ వెలుపలకూడ యుండి, అరిమ్మలో యెక్కువరంగుగల అరు. రేకు లేపలుండును. మధ్యను కర్ణిక యుండును. కాయ, కేవల మధురముగా, పులుపు తీపి కలిసినదిగా, కేవల పులుపుగా, మూడు రకములుగా యుండును. కాయను పైన బెరడుగలిగి, కాయలోపల కర్ణికవంటి భాగములు యుండును. కాయలోని గింజలు, పచ్చిసమయములో తెలుపురంగు, వగరురుచిగ, పండిన, కెంపువంటి ఎర్రని కాంతిగలిగి, విశేష రసముగలిగి యుండును. పండిన కాయలలోని రసమంతట తాము చెట్టునే పగులును. దానిమ్మగింజ, కాయపైపెచ్చు, చెట్టుబెరడు, రక్తాతిసార, అతిసార వ్యాధుల ఉపయోగించును. మాత్ర రెండుమాసములు

బాదముపేర్లు.

శ్లో॥ బాదామం సుఫలంతస్యా ద్వాతవైరీ నేత్రోపమః॥

బాదామ, సుఫల, వాతవైరి, నేత్రోపమ, వాతాద, నేత్రోపమఫల, వాతాక, ఇవి బాదము సంస్కృతనామములు. హింది — బాదామ. కన్నడము — బాదాము. అరవము — బాదం.
ఇంగ్లీషు — Scientific (Prunus Amygdalus) Almondtree.

గుణము భావప్రకాశ.

శ్లో॥ వాతాద ఉష్ణః సుస్నిగ్ధో వాతఘ్నః శుక్రకృద్గురుః।
వాతాద మజ్జామధురో వృష్యః పిత్తానిలాపహః॥
స్నిగ్ధోష్ణః కఫకృ ష్ణేష్టో రక్తపిత్త వికారిణాం॥

బాదాము వేడిగ, స్నిగ్ధముగ, వాతహరముగ, శుక్లజనకముగ, గురుకరముగ యుండును. బాదముపప్పు, మధురముగ, ధాతువృద్ధిగ, స్నిగ్ధముగ, కఫప్రదముగ, రక్తపిత్తరోగులకు హితవుగ యుండును. మరియు పిత్తమును, వాతమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ బాదామ సారకశ్శ్రేష్ఠో గురురమ్లం కఫప్రదః। స్నిగ్ధఃస్వాదు స్తువరశ్చ శుక్ర
లో వాతనాశనః॥ ఉష్ణవీర్యం బామఫలం సారకం గురుపిత్తలం। కఫపిత్త
కరంచైవ వాతనాశ కముత్తమం॥ తత్పక్వం మధురం వృష్యం సుస్నిగ్ధం
పౌష్టికం మతం। శుక్రలం కఫకారీచ రక్తపిత్తం వ్యపోహతి॥ శ్యామకం
వాతపిత్తస్య పూర్వా వైద్యై రుదీరితం। శుష్కంచ తత్ఫలం పాచికం

మధురం ధాతువర్ధనం ॥ స్నిగ్ధవృష్యంచ బల్యంచ పౌష్టికం కఫకారిచ । వాతపిత్తస్య శమనం ప్రోక్తం గుణవిశారదైః ॥

బాదము సారకముగ, వేడిగ, గురుతరముగ, పులుపుగ, కఫప్రదముగ, స్నిగ్ధముగ, వృష్యముగ, వగరుగ, శుక్లజనకముగ, వాతనాశకముగ యుండును.

బాదముపచ్చికాయ ఉష్ణవీర్యముగ, సారకముగ, గురుతరముగ, పిత్తప్రదముగ, కఫపిత్తకరముగ, వాతనాశనమున పత్తిమముగ యుండును.

బాదముపండు మధురముగ, ధాతువృద్ధిగ, స్నిగ్ధముగ, పుష్టికరముగ, శుక్లజనకముగ, కఫప్రదముగ యుండును. మరియు రక్తపిత్తమును, వాతపిత్తమును హరించును.

ఎండుబాదముకాయ మధురముగ, ధాతువృద్ధిగ, స్నిగ్ధముగ, వృష్యముగ, బలప్రదముగ, పుష్టికరముగ, కఫకారకముగ యుండును. మరియు వాతమును, పిత్తమును శమింపచేయును.

తైలగుణము ఆత్రేయసంహిత.

శ్లో॥ వాతాస తైలం మృదు రేచనసంస్యా ద్వాజీకరంజం ప్రహాన్యాత్ ।
పిత్తానిలఘ్నం లఘుదాహ నాశిలావణ్యదం మేహహరం సుశీతం ॥

బాదముతైలము మృదురేచనకారిగ, శుక్లవృద్ధిగ, తేలికగ, లావణ్యకరముగ, శీతలముగ యుండును. మరియు ముఖరోగమును, పిత్తమును, వాతమును, తాపమును, ప్రమేహమును హరించును.

లక్షణము.

బాదముచెట్టు చాలా పెద్దవృక్షము. ఇది కాబూలు ప్రాంతములలో విశేషముగా యుండును. దీనిఆకులు, ఇప్పఆకులవలె ఆవగా, యించుమించు దేశవాళీ బాదాము ఆకులవలె యుండును. దీని కాయలోని బీజమునే బాదము కాయ యనెదరు. బాదముగింజలు బజారు దుకాణములయందు విశేషముగా విక్రయించబడును. దీనిలోనిపప్పు, పైన యెర్రనితాట వ్యాపించి యుండును. నానబెట్టి తాటను తొలగించిన పప్పు తెలుపుగా, నమురుకలిగి యుండును. ఈపప్పును, వీర్యవృద్ధి కుపయోగింతురు.

దేశవాళిబాదము పేర్లు.

శ్లో॥ బదామః క్షుద్రసంజ్ఞస్తు క్షుద్రబీజో ససంజ్ఞకః ॥

క్షుద్రబదామ, క్షుద్రబీజ, ఇవి దేశవాళి బాదము సంస్కృతనామములు. హిందీ — క్షుద్రబాదాము, కన్నడము — నరిబంద.

గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ క్షుద్రబీజః తువరోగ్రాహీ శిశిరో మధురోమ్లకః ।
కఫ శుక్రప్రదా పిత్తనాశనో దిరితీరితః ॥

దేశవాళిబాదముపప్పు వగరుగ, మలబద్ధకరముగ, శీతలముగ, పులుపుగ, కఫజనకముగ, శుక్లప్రదముగ యుండును. మరియు పిత్తమును నాశముచేయును.

వివరణము.

దేశవాళీబాదముచెట్టు చాలా పెద్దదిగా పెరుగును. అదినీరుయుండినగాని వృద్ధినొందజాలదు. దీనిఆకులు, ఇప్పఆకులకన్న పెద్దవిగాయుండును. దీనిఆకులు విస్తరిపట్టి పచ్చివిగానే యుపయో



గింతురు. ఎండిన పనికిరావు. ఇవి గలుగాగ్రాని నలుగా కాయలు కాయును. కాయలు బాగుగా జేరయుండును. కాయపచ్చిసమయములో ఆకుపచ్చగను, పండిన పసుపుగను యుండును. పప్పుచె పెంకును పీచుపట్టుకొని యుండును. లోపలిపప్పు తెలుపుగా యుండును. రుచి, వగరు కలిగి యుండును.

జామపండుపేర్లు.

శ్లో॥ పేరూకం దృఢబీజంచ మాంసలంచ పృథుత్వచం ।
మృదు పీతం వప్పలంచ తువరం మధురామ్లకం ॥

పేరూక, దృఢబీజ, మాంసల, పృథుత్వచ, మృదు, పీతం, వప్పల, తువర, మధురామ్లక ఇవి జామపండు సంస్కృతనామములు. హిందీ—సనరీ, అమరూదు. అంగ్లము Guava fruit.

గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ పేరుకం తువరం గ్రాహి క్షం స్వాదిమ్లం కఫకారకం ।
శుక్రలం వాత పిత్తఘ్నం శీతలంచ రసంమతం ॥

జామపండు వగరుగ, మధురముగ, పులుపుగ, కఫకారకముగ, శుక్లజనకముగ, శీతలముగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ తతోమృతఫలం స్వాదు తువరం చాతిశీతలం ।
తీక్ష్ణం గురు కఫకరం వాతదం మాదనాశకం ॥
వృష్యం రుచిశుక్రకరం త్రిదోషఘ్నం ప్రకీర్తితం ॥

జామపండు మధురముగ, వగరుగ, అతిశీతలముగ, తీక్ష్ణముగ, గురుతరముగ, కఫప్రదముగ, వాతకారిగ, ఉన్మాదనాశకముగ, ధాతువృద్ధిగ, శుక్లజనకముగ, త్రిదోషహరముగయుండును.

వివరణము.

జామచెట్టు మధ్యమజాతి వృక్షము. దీనిని తోటలలోను గృహావరణములలోను, వేసి పెంచెదరు. ఇది తెల్లని కేసరములుగల పూలుపూయును. ఇది కేవలము గుండ్రముగా, కోలగా, సారకాయవలె మెడ సన్నముగా నుండు | కాయలు కాయును. కాయలు పచ్చిసమయములో ఆకుపచ్చగా పండిన పిదపయుండి, పండులోపలిభాగము తెలుపుగాగాని, యెరుపుగాగాని యుండును. బీజములు గట్టిగా గుండ్రముగా చాలాయుండును. ఇది సర్వత్రానిర్దారకము. ఫలప్రధానమైనది.

ఆలుబుఖరాపేర్లు.

శ్లో॥ ఆరూకం పీతసేనంచ వీరం వీరారుకంతథా ।
తచ్చాపిద్వావృతుర్ధా తత్రపుష్పాదిభేదతః ॥

ఆరూక, పీతసేన, వీర, వీరారుక, (ఆలూక, మల్ల, మల్లక, రక్తఫల ఇవి ఆలుబుఖరా సంస్కృతనామములు. ఇవి, వర్ణ, పుష్ప భేదములచేతను నాలుగువిధములైనవి. హిందీ—ఆలూబూఖారా. కన్నడము—ఆరూక. ఆంగ్లము Cherry Plum Scientific (Prunus communis)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఆరూకాణిచ సర్వాణి మధురాణి హిమానిచ ।
అర్శప్రమేహ గుల్మాస్ర దోషవిధ్వంసనానిచ ॥

అలుబుఖారా పూలుకాయలును మధురములుగ, శీతలముగ యుండును. మరియు మొలలు ప్రమేహమును, గుల్మమును, రక్తకోపమును, ధ్వంసము చేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఆలూకో గ్రాహిరుచిరో హృద్యః శీతో గురుఃస్మృతః। మలావష్టంభకో గ్రాహీ శేదదోష్ణాః కఫావహః॥ పిత్త హృత్స్వాదుశ శ్ఛేష్మో మధురశ్చ ముఖప్రియః। ముఖస్వచ్ఛ కరశ్చైవ మేహ గుల్మార్శసత్వరః। రక్తవాత రుజాంహంతి వాతకో మధురోగురుః॥ కఫ పిత్తకరశ్ఛేష్మో రుచ్యో ధాతువివర్ధకః॥ ప్రియశ్చైవ తథాప్రోక్తో మేహార్శ జ్వరవాతహా॥

అలుబుఖారాకాయ మలబద్ధముగ, వగరుగ, మనఃప్రియముగ, శీతలముగ, గురుకరముగ, మలావష్టంభముగ, గ్రాహకముగ, విరేచనకారిగ, వేడిగ, కఫహారముగ, పిత్తనాశకముగ, అల్పపక్వముగ మధురముగ, ముఖప్రియముగ, నోటిని శుభ్రపరచునదిగ యుండును. మరియు ప్రమేహమును, గుల్మమును, మొలలను రక్తవాతము నాశముచేయును.

అలుబుఖారాపండు మధురముగ, గురుకరముగ, కఫప్రదముగ, పిత్తకరముగ, వేడిగ, రుచికరముగ, ధాతువృద్ధిగ, ప్రియముగ యుండును. మరియు ప్రమేహమును, మొలలను, జ్వరమును, వాతమును హరించును.

వివరణము.

అలుబుఖారాకాయలు కాబూలు ప్రాంతములలో కాచును, ఆకాయను బజారు దుకాణములలో విక్రయించెదరు.

అక్రోటుపేర్లు.

శ్లో॥ అక్షోటకః పార్వతీయశ్చ ఫలస్నేహో గుడాశయః।
కీరేష్టః కందరాలశ్చ మధుమజ్జా బృహచ్ఛదః॥

అక్షోట, పార్వతీయ, ఫలస్నేహ, గుడాశయ, కీరేష్ట, కందరాల, మధుమజ్జా, బృహచ్ఛద, (అఖోట, కర్పరాల, స్వాదుమజ్జా, పృథక్ఛద, కందరాల, రేఖాఫల, ఆస్ఫోటక, స్నిగ్ధఫల, మధవాఫల, అక్షోడ, ఆస్ఫోటక, అఖోటా, ఇవి అక్రోటు సంస్కృతనామములు. హింది—అఖరోట, కన్నడము—అఖోట. Scientific (Juglans regia)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అక్షోటో మధురో బల్యః స్నిగ్ధోష్ణో వాతపిత్తజిత్।
రక్తదోష ప్రశమనః శీతలః కఫకోపనః॥

అక్రోటు మధురముగ, బలకరముగ, స్నిగ్ధముగ, వేడిగ, శీతలముగ, కఫప్రకోపనముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, రక్తదోషమును శమింపచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ అక్షోటకోపి వాతాద సదృశః కఫపిత్తకృత్॥

అక్రోటు బాదమునకు సమాన గుణములుగలది, మరియు కఫపిత్తములను కలిగించును.



మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అఖురోటో మధురః కించిదమ్లః స్నిగ్ధశ్చ శీతలః। వీర్యవృద్ధికర శ్ఛేష్మో రుచిదః కఫపిత్తకృత్॥ గురుఃప్రియో బలకరః కఫకృన్మల బద్ధకృత్। వాత పిత్తం క్షయంవాతం హృద్రోగం రక్తదోషకం॥ రక్తవాతంచ దాహంచ నాశయే దితికీర్తితం॥

అక్రోటు మధురముగ, కొంచెముపులుపుగ, స్నిగ్ధముగ, శీతలముగ, వీర్యవృద్ధిగ, వేడిగ, రుచిప్రదముగ, కఫపిత్తజనకముగ, గురుకరముగ, ప్రియముగ, బలకారిగ, కఫజనకముగ, మలబద్ధముగ యుండును. మరియు వాతపిత్తమును, క్షయను, వాతమును, హృద్రోగమును, రక్తదోషమును, రక్తవాతమును, తాపమును నాశముచేయును.

వివరణము.

అక్రోటుచెట్లు, కాబూలు ప్రాంతములో విశేషముగా యుండును. కాయలు అమ్మటకు బజారులలోనికి వచ్చును, కాయ గుండ్రముగా, గోధుమరంగుగా యుండును. పైకండను పగలదీసిన తియ్యగానుండును. లోపటిబీజము వాల్గుధారలుగలిగి, గరుకుగా యుండును. ఆబీజమును పగులగొట్టిన తెల్లనిపప్పు చమురుతోకూడి యుండును. తినుటకు రుచికరముగా యుండును. బలమునిచ్చును. ఫలప్రధానమైనది.

పిస్తాపేర్లు.

శ్లో॥ నికోచకం చారుఫలం సరోచం జలగోజకం।
పిస్తమ్ కులకం జ్ఞేయ దంతీఫలసమాకృతి॥

నికోచక, చారుఫల, సరోచ, జలగోజక, పిస్త, ముకులక, దంతీఫలసమాకృతి ఇవి పిస్తా సంస్కృతనామములు. హింది—పిస్తా.

గుణమునిఘంటురత్నాకరము.

శ్లో॥ నికోచకం గురుస్నిగ్ధం వృష్యోష్ణం ధాతువర్ధకం।
రక్తప్రసాదనం స్వాదుబల్యం పిత్తకరం మతం॥
తిక్తం సరంచ కఫహృద్వాత గుల్మ త్రిదోషజిత్॥

పిస్తా గురుకరముగ, స్నిగ్ధముగ, వృష్యముగ, ధాతువృద్ధిగ, రక్తప్రదముగ, మధురముగ, బలకరముగ, పిత్తకారకముగ, చేదుగ, విరేచనకారిగ యుండును. మరియు కఫమును, వాతమును, త్రిదోషములను హరించును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ నికోచకం గురుస్నిగ్ధం వృష్యోష్ణం స్వాదుబృంహణం।
రక్తప్రసాదనం బల్యం వాతఘ్నం కఫ పిత్తకృత్॥

పిస్తా గురుకరముగ, స్నిగ్ధముగ, వృష్యకరముగ, మధురముగ, ధాతువృద్ధికరముగ, రక్తప్రసాదముగ, బలప్రదముగ, వాతహరముగ, కఫకారకముగ, పిత్తజనకముగ యుండును.

వివరణము.

పిస్తా యూనానిగ్రంథములలో విశేషముగా చెప్పబడినది. ఇదియు కాబూలు ప్రాంతములనుండియే రాబడుచున్నది. ఇది చారపప్పు కంటె [illegible] బీజములలోనిపప్పు ఈపప్పునే పిస్తాయనెదరు.

## సారపప్పుపేర్లు.

శ్లో॥ ప్రియాలస్తు ఖరస్కంధో శాపనేష్టః ధనుష్పటః।
చారః బహులవల్కలద సన్నద్రుః స్నేహబీజకః॥

ప్రియాల, ఖరస్కంధ, తాపనేష్ట, ధనుష్పట, చార, బహువల్కల, సన్నద్రు, స్నేహబీజ, (చారక, రాజాదన, అఖ్యట్ట, లలన, బహువల్కల, తాపసప్రియ, స్నేహబీజ, ఉపవట, మోహకర్క, దృఢవల్కక, రాజాదన, పియాల, ప్రియాలక, ప్రియాలక, సన్నక) ఇవి చారపప్పు సంస్కృతనామములు. హిందీ—చిరోంజీ. కన్నడము—చార్వాల. అరవము—కారప్పారుప్పు. Scientific (Buchannania Latifolia)

## గుణములు ధాన్వప్రకాశ.

శ్లో॥ చారః పిత్త కఫాస్రఘ్నస్తద్ఫలం మధురం గురు। స్నిగ్ధం సరం మరుత్పిత్త దాహజ్వర తృషాపహం॥ ప్రియాలమజ్జా మధురో వృష్యః పిత్తానిలాపహః। హృద్యోఽతి దుర్జరః స్నిగ్ధో విష్టంభీ చామవర్ధనః॥

సారచెట్టు పిత్తమును, కఫమును, రక్తదోషమును హరించును. సారపండు మధురముగ, గురుకరముగ, స్నిగ్ధముగ, విరేచనకారిగ యుండును. మరియు వాతమును, పిత్తమును, తాపమును, జ్వరమును, దాహమును హరించును. సారపప్పు మధురముగ, ధాతువృద్ధిగ, మనఃప్రియముగ, అతికఠినముగ జీర్ణమగునదిగ, స్నిగ్ధముగ, విష్టంభకరముగ, ఆమబద్ధముగ యుండును. మరియు పిత్తమును, వాతమును హరించును.

## మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ చారాళీ మధురా వృష్యా చామ్లా గుర్వీసరా మతా। మలస్తంభకరీ స్నిగ్ధా శీతలా ధాతువర్ధనీ॥ కఫకృద్దుర్జరా బల్యా ప్రియా వాతవినాశినీ। పిత్తదాహ జ్వరతృషా క్షతరక్త ప్రదోషనుత్॥ క్షతక్షయం నాశయతి తన్మజ్జా మధురా మతా। వృష్యాచ దాహ పిత్తఘ్నీ తత్తైలం మధురం గురు॥ కించిదుష్ణం కఫకరం పిత్త వాతవినాశనః॥

సారకాయ మధురముగ, వృష్యకరముగ, పులుపుగ, గురుకరముగ, సారకముగ, మలస్తంభకరముగ, స్నిగ్ధముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, కఫజనకముగ, కఠినముగ జీర్ణమగునదిగ, బలకరముగ, ప్రియమైనదిగ యుండును. మరియు వాతమును, పిత్తమును, తాపమును, జ్వరమును, పిపాసను, క్షతరోగమును, రక్తదోషమును, క్షతక్షయను నాశము చేయును.

సారపప్పు మధురముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు తాపమును, పిత్తమును హరించును.

సారతైలము మధురముగ, గురుకరముగ, కొంచెము వేడిగ, కఫకారకముగ యుండును. మరియు పిత్తమును, వాతమును నాశము చేయును.

## మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ ప్రియాలం మధురం స్నిగ్ధం బృంహణం వాతపిత్తజిత్॥

సారపప్పు మధురముగ, స్నిగ్ధముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు వాతమును, పిత్తమును హరించును.



## వేరు మొదలగు వానిగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ చారమూలంతు తువరం రక్తరుక్కఫ పిత్తహం।
చారమజ్జాతు మధురా వృష్యా స్నిగ్ధాచ శీతలా॥
మలస్తంభకరీ చామవర్ధకా దుర్జరామతా।
హృద్యాచ శుక్రలా వాతపిత్తనాశకరీమతా॥

సారవేరు వగరుగలది. మరియు రక్తదోషమును, కఫమును, పిత్తమును హరించును.

సారపప్పు మధురముగ, ధాతువృద్ధిగ, స్నిగ్ధముగ, శీతలముగ, మలస్తంభకరముగ, ఆమమును వృద్ధిపరచునదిగ, కఠినముగ జీర్ణమగునదిగ, హృదయానందకరముగ, శుక్లజనకముగ యుండును. వాతమును, పిత్తమును నాశము చేయును.

## మరియు రాజనిఘంటు.

శ్లో॥ చారస్యచ ఫలం పక్వం వృష్యం గౌల్యామ్లకం గురు।
తద్బీజం మధురం వృష్యం పిత్త దాహార్తినాశనం॥

సారపండు ధాతువృద్ధిగ, గౌల్యముగ, పులుపుగ, గురుకరముగ యుండును.

సారపప్పు మధురముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు పిత్తమును, తాపమును హరించును.

## వివరణము.

సారచెట్టు చాలా పెద్దవృక్షము కాదు, మారినపైనాట అసలు టాకిచెట్టును పోలియుండును. పోటుకఠినముగు బీజముండును. అడవిపగులునాటి జీడికాయలు సంక్రమముగా చిల్లిగింజ తయారౌను. తీపెపదునుగల పప్పుయుండును. ఆపప్పు చాలా బలకరమైనది. ధరాళిచల అరణ్యములయందు విశేషముగా యుండును. ఈపప్పును అంగడులలో విక్రయింతురు. శ్రీమానవమికి ధరాళిచలంలో విశేషముగా అమ్మకమునకు వచ్చును.

## అంజూరపండుపేర్లు.

శ్లో॥ అంజీరం మజులం చాన్యా కాకోదుంబరికాఫలం॥

అంజీర, మంజుల, కాకోదుంబరికాఫల ఇవి అంజూరపండు సంస్కృతనామములు. హిందీ—అంజీర. అరవము—సీమైఅత్తిప్పు. Scientific (Ficus Carica)

## గుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ అంజీరం శీతలం స్వాదు గురుపిత్తాస్రవాతజిత్।

అంజూరపండు శీతలముగ, మధురముగ, గురుకరముగ, యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, వాతమును హరించును.

## మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అంజీరకం ఫలమతీవ సుశీతలంచ పథ్యో నివారయతి శోణిత పిత్తముగ్రం।
పథ్యం విశేషమపి పిత్త శిరో వికారే నాసాప్రవృత్త రుధిరేచ విశేషతస్తు॥

అంజూరపండు అతిశీతలముగ, ఉగ్రమైన రక్తపిత్త వ్యాధిని వెంటనే నివారణ చేయునదిగ, పిత్తవికారమందును, శిరోవికారమందును పథ్యకరమైనది. నాశికయందు స్రవించు రక్తమును నిలుపునదిగ యుండును.

### వివరణము.

అంజూరు సామాన్యపుచెట్టు కంటె విశేషకొమ్మలు లేకుండ నిలువుగ పెరుగును. ఆకులు వెడల్పుగ చిల్లులు లేక అనుదళ్లు అవులవలెయుండును. కాయలు మేడికాయలవలె కొమ్మలకు మేడికాయలవలె కాయును గల కాయలు కాయును. పచ్చిసమయములో ఆకుపచ్చగను, పండిన యెఱుపు రంగుగను యుండును. ఇది తోటలలోను ఉద్యానవనములలోను వేసి పెంచెదరు. అంజూరపండ్లు బజారు దుకాణములలో విక్రయించెదరు. ఫలప్రధానమైనది.

### పాలసాపేర్లు.

శ్లో॥ పరూషకం గిరిపీలుః స్యాన్నీలచర్మా మృదుఫలం।
నాగదలోపమశ్చైవ పరూషో నీలమండలః॥

పరూషక, గిరిపీలు, నీలచర్మ, మృదుఫల, నాగదలోపమ, పరూష, నీలమండల, (అప్పాక్షి, పరావర, పరావత, రోషణ, ఇవి పాలసాసంస్కృత నామములు. హిందీ—ఫాలసా. కన్నడము—బెట్టుహా, దాగలి. Scientific (Grewia asiatica)

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ పరూషమమ్లం కటుకం కఫార్తిజిద్వాతాపహం తత్ఫలమేవ పిత్తదం।
సోష్ణాంచ పక్వం మధురం రుచిప్రదం పిత్తాపహం శోఫహరంచ తృప్తిదం॥

పాలసా, పులుపుగ, కారముగ యుండును. మరియు కఫమును, వాతమును హరించును. పచ్చికాయ పిత్తకరమైనది, వేడిచేయునది.

పాలసాపండు మధురముగ, రుచిప్రదముగ, తృప్తికరముగ యుండును. మరియు పిత్తమును, వంజును హరించును.

### మరియు భావప్రకాశ.

శ్లో॥ పరూషకం కషాయామ్లమామం పిత్తకరం లఘు।
తత్పక్వం మధురంపాకే శీతవిష్టంభి బృంహణం॥
హృద్యంతు పిత్తదాహాస్ర జ్వర క్షయ సమీరహృత్॥

పచ్చిపాలసాకాయ వగరుగ, పులుపుగ, పిత్తకరముగ, తేలికగ యుండును. పాలసాపండు మధురపక్వముగ, శీతలముగ, మలబద్ధముగ, ధాతువృద్ధిగ, మనోహరముగ యుండును. మరియు పిత్తమును, తాపమును, రక్తదోషమును, జ్వరమును, క్షయను, వాతమును హరించును.

### మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ పరూషకం కషాయామ్లం లఘూష్ణం స్వాదుపిత్తలం। రూక్షం మారుతజిత్పక్వం స్వాదమ్లం శుక్రలం హిమం॥ రోచనం మధురంపాకే హృద్యం విష్టంభి బృంహణం। హంతి మారుతపిత్తాస్ర తృష్ణా దాహ క్షత క్షయాన్॥

పచ్చిపాలసాకాయ వగరుగ, పులుపుగ, తేలికగ, వేడిగ, స్వాదిష్టముగ, పిత్తకరముగ, రూక్షముగ, వాతహరముగ యుండును.

పాలసాపండు మధురముగ, పులుపుగ, శుక్లజనకముగ, శీతలముగ, రుచికరముగ, మధురపక్వముగ, మనఃప్రియముగ, మలబద్ధముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు వాతమును, పిత్తమును, రక్తదోషమును, పిపాసను, తాపమును, క్షతక్షయను హరించును.



### పట్టగుణము ఆత్రేయసంహిత.

శ్లో॥ పరూషకత్వక్ప్రమేహఘ్నీ యోని మేఢ్రప్రదాహనుత్।
మూత్రదోషప్రశమనీ శీతపిత్తానిలాపహం॥

పాలసాచెట్టుచెక్క— ప్రమేహహారమైనది, యోనితాపమును, లింగముయొక్క తాపమును నివారణచేయునది, మూత్రదోషమును శమింపచేయునది, శీతపిత్తమును నాశనముచేయునది, వాతమును హరించునదిగా యున్నది

### వివరణము.

పాలసామధ్యమాకారవృక్షము, ఈచెట్టుఆకారము సామాన్యముగా జానచెట్టు ఆకారముగా యుండును, దీనిఆకులు అరచేతివెడల్పుని మూడుఆకులు ఏకదళముగా యుండును. గుత్తులుగా పూలు పూయును. కాయలు చిల్లగింజకన్న పెద్దవి గుండ్రముగా మూడునాల్గుకలిసి గుత్తులుగా యుండును. పచ్చిసమయములో ఆకుపచ్చగను పండిన ఊదారంగుగను యుండును. ఈచెట్లను తోటలలో వేసి పెంచెదరు. సర్వత్రాయుండును. ఫలప్రధానమైనది. చరకాదులు దీనిపండ్లను తర్పణౌషధములలో యుపయోగించియున్నారు.

పరా:— పరూషము యనగా పేరీతయనియు, పరూషయనగా చిక్కీతయనియు శబ్దరత్నాకరములో కనుపించుచున్నది. పరూషశబ్దమునకట్టి యర్థమున్నను, నైఘంటికులచేత పరూషకమనబడు వృక్షముయొక్క చెక్కగుణమునుగూర్చి ఆత్రేయ సంహితలో కనుపించుచున్నది. ఈతిచెట్టుని పట్టరేని సంగతి యల్లరకు తెలిసిన విషయమేగాన పాలసాయనుచెట్టు, తోటలలో వేసి పెంచుచున్నారు. దీనికి తెలుగుభాషలోకూడ పాలసాయనియే వాడుకపేరుగలదు. పాలసాపండ్లను, సర్వజనులు భక్షింతురు. దానిపండ్లయందు నైరుములు గలిగియున్నవి.

### నక్కెరచెట్టుపేర్లు.

శ్లో॥ శ్లేష్మాతకో బహువారః పిచ్ఛిలో లేఖశాటకః।
భూతద్రుమో గంధపుష్పః శాకటః కర్బుదారకః॥

శ్లేష్మాతక, బహువార, పిచ్ఛిల, లేఖశాటక, భూతద్రుమ, గంధపుష్ప, శాకట, కర్బుదారక, (శేలు, శీతఫల, శీత, కర్బుదార, శైలు, శావిత, బహువారక, ద్విజకుత్సిత, భూతవృక్ష, ఉద్దాలక, కర్బుదార, ఇవి నక్కెరచెట్టు సంస్కృతనామములు. హిందీ—లిసోడా, బహువారక, ఉద్దాలక, కర్బుదార, ఇవి నక్కెరచెట్టు సంస్కృతనామములు. కన్నడము—చెల్లు. అరవము—విడి. Scientific (Cardia Myxa) ఆంగ్లము. Narrow leaved Sepistun.

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్లేష్మాతకః కటుర్హిమో మధురః కషాయః స్వాదుశ్చపాచనకరః క్రిమిశూలహారీ।
ఆమాస్ర దోష మలరోధ బహువ్రణార్తి విస్ఫోట శాంతికరణః కఫకారకశ్చ॥

నక్కెర కారముగ, శీతలముగ, మధురముగ, వగరుగ, మధురపక్వముగ, కఫకారకముగ యుండును. మరియు క్రిమిని, శూలను, ఆమమును, రక్తదోషమును, మలబద్ధమును, వ్రణబాధను, విస్ఫోటమును శాంతిపరచును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ లకుచారో విషస్ఫోట వ్రణ వీసర్పకుష్ఠనుత్। మధుర స్తువర స్తిక్తః శ్లేష్మ కఫ పిత్త హృత్॥ ఫలమామంను విష్టంభి రూక్షం పిత్తకఫాస్రజిత్। తత్పక్వం మధురం స్నిగ్ధం శ్లేష్మలం శీతలం గురు॥

నక్కెర మధురముగ, వగరుగ, చేదుగ, వెంట్రుకలకు హితవుగ యుండును. మరియు విషమును, విస్ఫోటమును, వ్రణమును, విసర్పమును, కుష్ఠును, కఫమును, పిత్తమును హరించును.

పచ్చినక్కెరకాయ మలబద్ధముగ, రూక్షముగ యుండును. మరియు పిత్తమును, కఫమును రక్తవికారమును నివృత్తి చేయును.

నక్కెరపండు మధురముగ, స్నిగ్ధముగ, కఫకరముగ, శీతలముగ, గురుకరముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్లేష్మాతకం కటుశీతలంచ తువరం స్యాత్పాచకం మాధురం స్నిగ్ధం కేశ్య బలావహం త్వగ్దోషకృమిం శూలామ రక్తాపహం। విస్ఫోట వ్రణ పిత్తనాశనకరం వీసర్ప సర్వం విషం హంతిహ్యస్యఫలంతు శీతమధురం తిక్తం లఘూదం వీసర్ప సర్వం విషం... స్త్రావహం। వాయోర్వృద్ధికరంచ పిత్తశమనం విష్టంభికృద్యం తథా సుగ్ధ్రిష్టిం కఫనాశనంచ గదితం పక్వంతథా మాధురం। స్నిగ్ధం శీతలం బృంహణంనిగద్రితం విష్టంభి రూక్షం గురు వాయోర్నాశ కరంచ పిత్తశమనం స్యాద్రక్త దోషాపహం॥

నక్కెర కారముగ, శీతలముగ, వగరుగ, జీర్ణకారిగ, మధురముగ, స్నిగ్ధముగ, కేశరంజకముగ, కఫకారముగ యుండును. మరియు కృమిని, శూలను, రక్తగవాణిని, విస్ఫోటమును, వ్రణమును, పిత్తమును, విసర్పమును, సమస్తవిషములను హరించును.

పచ్చినక్కెరకాయ శీతలముగ, మధురముగ, చేదుగ, తేలికగ, వగరుగ, వాతవృద్ధిగ యుండును. మరియు రక్తవికారమును, దృష్టిదోషమును, కఫమును నాశము చేయును.

నక్కెరపండు మధురముగ, స్నిగ్ధముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, మలబద్ధముగ, రూక్షముగ, గురుకరముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, రక్తదోషమును శమింపజేయును.

బంకనక్కెరపేర్లు.

శ్లో॥ భూకర్బుదార కశ్చాన్యః క్షుద్ర శ్లేష్మాతక స్తథా।
భూశేలు ర్లఘు శేలుః స్యాత్ స్మఫలో లఘుపూర్వకః॥

భూకర్బుదార, క్షుద్రశ్లేష్మాతక, భూశేలు, లఘుశేలు, సూక్ష్మఫల, లఘుపూర్వక, (లఘుభూతద్రుమ, లఘుపిచ్ఛల, లఘుశీత, మధుభూతద్రుమ ఇవి బంకనక్కెర సంస్కృతనామములు. హిందీ— నిసోరా, చోటాలసోడా. కన్నడము — చేలుగొండికె, గొండికె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ భూకర్బుదారో మధురః క్రిమిదోష వినాశనః॥
వాతః ప్రకోపనః కించిత్సుశీతః స్వర్ణ మారకః॥



బంకనక్కెర మధురముగ, క్రిమిదోషనాశకముగ, కొంచము వాతప్రకోపముగ, శీతలముగ సువర్ణమును మారణము చేయునదిగ యుండును.

వివరణము.

నక్కెర పెద్దవృక్షము దీనాక్రమణాలక్షణ. చేస్తు [illegible] మాను మైశాట కొంచెమైనపరం గుగ మందముగా యుండును. దీని కొమ్మలందివను ముండ్లుగా యుండును. ఆకులు కొంచెముకోలాగా యుండును. గుత్తులుగా ముదిరి తెల్లాటిపూలు పూయును. కాయలు గుత్తులుగా సుంద్రమునకల్గి అంగుళము యుండును. గుత్తులుగా ముదిరి తెల్లాటి పూయును. కాయలు గుత్తులుగా సుంద్రముగా పచ్చిసమయముల అవుపచ్చగను, పండిన గులాబి రంగుగను యుండును. పండుపైతాటను తీసినైరిగ జిగు చప్పరించిన మధురముగా యుండును. ఈచెట్లు అరణ్యములలో విశేషముగా గలవు. దీనికర్రలోని చాకనంపు కొంచెము సువాసనగలదు. శిలప్రధానమగ్యములలో విశేషముగా గలవు.

బంకనక్కెర గొప్పవృక్షము. దీనిఆకులు గుండ్రముగా మందముగా అరచేతివెడల్పుయుండును. గుత్తులుగాపూచి గుత్తులుగా చిల్లగింజలకన్న పెద్దవి గుండ్రని కాయలుకాచును. కాయలు పచ్చిని ఆకుపచ్చగ, పండిన బూడిదరంగుగ యుండును. దీని పండుశాటను తొలగించిన నక్కెరకాయవలె గుజ్జుయుండును. ఈచెట్లు స్వాతాంగిలవు.

ఇండుపుగింజ (చిల్లగింజ) పేర్లు.

శ్లో॥ కతకోంబుప్రసాదశ్చ కతస్య స్తిక్త ఫల స్తథా।
శ్లక్ష్ణః ఛేదనీ యశ్చకాఖ్యః తోయప్రసాదనః॥

కతక, అంబుప్రసాద, కత, తిక్తఫల, శ్లక్ష్ణ, ఛేదనీయ, కాఖ్య, తోయప్రసాదన, (కతకరేణు, చక్షుష్య, గోధనాశ్మక, రుచిష్య, అంబుప్రసాదనఫల, లేఖనాశ్మక, రుచ్య, గుచ్ఛఫల, నేత్రప్రసాదకఫల, తిక్తమరీచ, గుడఫల, కతఫల, కృతక, హరికోధన, నేత్రప్రకాశకత్, రాజిత, కాంచియప్రసాదఫల, తిక్తమరీచ, గుడఫల, కతఫల, కృతక, హరికోధన, నేత్రప్రకాశకత్, రాజిత, కాంచి, యప్రసాదఫల, ) ఇవి ఇండుపుగింజ (చిల్లగింజ) సంస్కృతనామములు. హిందీ— నిర్మలీఫల, పాయపసారీ దానివత,) ఇవి ఇండుపుగింజ (చిల్లగింజ) సంస్కృతనామములు. కన్నడము — చిల్లు, చిల్లకాయి. అరవము — తేత్తాంకొట్టైను, చేట్టామార. Scientific (Strychonos Potatorum.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కతకః కటుతిక్తోష్ణా శ్చక్షుష్యః కృమిదోషనుత్।
రుచిక్రృచ్ఛూల దోషఘ్నీ బీజమంబు ప్రసాదనం॥

ఇండుపుపండు కారముగ, చేదుగ, వేడిగ, నేత్రములకు హితవుగ, రుచికరముగ యుండును. మరియు కృమిదోషమును, శూలదోషమును హరించును.

ఇండుపు (చిల్లగింజ) నీటిని శుద్ధిపరచును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కతకస్య ఫలంనేత్ర్యం జలనిర్మలతాకరం।
వాతశ్లేష్మ హరంశీతం మధురం తువరంగురు॥

ఇండుపుగింజ నేత్రములకు హితవుగ, నీటిని శుద్ధిపరచునదిగ, శీతలముగ, మధురముగ, వగరుగ, గురుకరముగ యుండును. మరియు వాతమును, కఫమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కతకః కటుకస్తిక్తో లేఖనో రుచికృల్లఘుః। చక్షుష్య స్తువరః శీతో శ్లేష్మ వికాసకః॥ ఛేదనో మధురశ్చైవ తృషాదాహ విషాపహః। గుల్మశూల కృమిస్మేహాం నేత్రరుగ్జలజంమలం॥ నాశయే దితిచప్రోక్తః ఫలం తస్యచ కోమలం। చక్షుష్యం వాతకృచ్ఛీతం రక్తపిత్తం తృషాంవిషం॥ మేహంచ నాశయత్యేవ తరుణం తత్రమధ్యమం। రుచిదం కఫపిత్తఘ్నం తత్పక్వం పిత్తలంమతం॥ ఛర్దేః స్వేదస్య జనకం శోషం పాండుం విషం జయేత్। ప్రతిశ్యాయాం కామలాంచ నాశయే దితికీర్తితం॥ కతకస్యచ బీజంతు చక్షుష్యం తువరంగురు। జలప్రసాదనం శీతం మధురం చాశ్మరీహరం॥ వాతంకఫం మూత్రకృచ్ఛ్రం తృషాం నేత్రరుజం విషం। ప్రమేహం క్షీరరోగంచ నాశయే దితికీర్తితం॥ కతకస్యచ మూలంతు సర్వకుష్ఠ హరం పరం॥

ఇందుప (చిల్ల) కారముగ, చేదుగ, లేఖనముగ, రుచికరముగ, తేలికగ, నేత్రములకు హితవుగ, వగరుగ, శీతలముగ, విశదముగ, వికాసముగ, ఛేదనముగ, మధురముగ యుండును. మరియు శ్లేష్మను, తాపమును, విషమును, గుల్మమును, శూలను, కృమిని, ప్రమేహమును, నేత్రరోగమును, నీటిలోని మలమును నాశముచేయును.

చిల్లలేతకాయ నేత్రములకు హితవుగ, వాతకరముగ, శీతలముగ యుండును. మరియు రక్తపిత్తమును, దాహమును, విషమును, ప్రమేహమును నాశముచేయును.

చిల్లముదురుకాయ కఠినముగ జీర్ణమగునదిగ, రుచికరముగ యుండును. మరియు కఫమును, పిత్తమును హరించును.

చిల్లపండుకాయ పిత్తప్రదముగ, వాంతికారకముగ, చమటను కలిగించునదిగ యుండును, మరియు వంజును, పాండురోగమును, విషమును, శైత్యభారమును, కామెర్లను నాశముచేయును.

చిల్లగింజ నేత్రములకు హితవుగ, వగరుగ, గురుకరముగ, జలమును శుభ్రపరచునదిగ, శీతలముగ, మధురముగ యుండును. మరియు శిలామేహమును, వాతమును, కఫమును, మూత్రకృచ్ఛ్రమును, దాహమును, నేత్రరోగమును, విషమును, ప్రమేహమును, శిరోరోగమును నాశముచేయును.

చిల్లవేరు సమస్తకుష్ఠులను హరించుటయందు శ్రేష్ఠమైనది.

వివరణము.

చిల్ల చాలా గొప్పవృక్షము. ఇది అరణ్యములలో విశేషముగా యుండును. ఇది నిలువుగా పెరుగును, దీనిచెక్క పైభాగము టేకుచెక్కవలె నలుపుగాయుండి, పైభాగము పసుపుగా యుండును. దీనిఆకులు ముషిణి ఆకులవలె గుండ్రముగా, ముషిణి ఆకులకన్న యెక్కువ నలుపు రంగుగ యుండును. గుత్తులుగా ముషిణి పూలవలె పూచి, గుత్తులుగా, గుండ్రముగా ఉశిరికాయంత కాయలు కాచును. కాయలు పచ్చిని ఆకుపచ్చగ, పండిన ఊదారంగుగ యుండును. ఆపండును చితిపిన నేరేడుపండువలె లోపట యెఱుపుగాయుండి, చిన్నముషిణి గింజవంటి గింజయుండును. ఆగింజను నీటిలో అరగదీస్ని నీటిలోని మలము అడుగుకు దిగిపోవును. ఈచెట్లు సర్వత్రాగలవు. బీజప్రధానము.



వాకకాయ పేర్లు.

శ్లో॥ కరమర్దః సుషేణశ్చ కారామ్లః కరమర్దకః।
అవిగ్నః పాణిమర్దశ్చ కృష్ణపాకఫలోదనా॥

కరమర్ద, సుషేణ, కారామ్ల, కరమర్దక, అవిగ్న, పాణిమర్ద, కృష్ణపాకఫల, (వనే క్షుద్ర కారామ్ల, కరామర్ద, కృష్ణఫల, వనాలయ, పాకకృష్ణ, ఫలకృష్ణ, కరాంబుక, కరమూక, బోల, వశ, డిండిమ, కరమర్ది, కరామ్లక, పాణిమర్ద, కంటకీ, అవిఘ్న, సుషేణ, దృఢకంటక, జాతిపుష్ప, క్షీరఫల, ఇవి వాకకాయ సంస్కృతనామములు. చిన్నకాయలు కాయుకరివాచెట్లు ఈజాతిలో చేరవలె. హిందీ— కరోందా, కరోండీ. కన్నడము— కరిజగ. Scientific (Carissa Carandas)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కరమర్దః సతిక్తామ్లో బాలో దీపన దాహకః।
పక్వస్త్రిదోష శమనో రుచిఘ్నో విషనాశనః॥

చేదవాకకాయ చేదుగ, పులుపుగ, జఠరదీపనముగ, తాపజనకముగ యుండును, వాకపండు త్రిదోషశమనముగ, రుచిహరముగ, విషనాశకముగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కరమర్ద ద్వయంత్వామ మమ్లంగురు తృషాహరం।
ఉష్ణంరుచి కరంప్రోక్తం రక్తపిత్త కఫప్రదం॥
తత్పక్వం మధురం రుచ్యం లఘుపిత్త సమీరజిత్॥

వాక, కలివె రెండింటి పచ్చికాయలు పులుపుగ, గురుకరముగ, దాహహరముగ, వేడిగ, రుచికరముగ, రక్తపిత్తప్రదముగ, కఫజనకముగ, యుండును.

రెండింటి పండుకాయలు మధురముగ, రుచికరముగ, తేలికగ యుండును. మరియు పిత్తమును, వాతమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కరమర్ద ఫలంచామం తిక్తంచాగ్ని ప్రదీపకం। గురుపిత్త కరంగ్రాహి చామ్లముష్ణం రుచిప్రదం॥ రక్తపిత్తం కఫంచైవ వర్ధయే త్తృడ్వినాశకం। తత్పక్వం మధురం రుచ్యం లఘుశీతంచ పిత్తహం॥ రక్తపిత్తం త్రిదోషంచ విషం వాతంచ నాశయేత్। తచ్ఛుష్కం పక్వసదృశం గుణజ్ఞేయం విచక్షణైః॥ అత్యమ్లశ్చ గుణాశ్చైవ జ్ఞేయాశ్చామ్ల కరామ్లవత్॥

పచ్చివాకకాయ చేదుగ, జఠరదీపనముగ, గురుకరముగ, పిత్తప్రదముగ, మలబద్ధముగ, పులుపుగ, వేడిగ, రుచిప్రదముగ, రక్తపిత్తజనకముగ, కఫవర్ధకముగ, దాహనివారకముగ యుండును.

వాకపండు మధురముగ, రుచికరముగ, తేలికగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, రక్తపిత్తమును, త్రిదోషములను, విషమును, వాతమును నాశముచేయును.

వాకపండ్ల వరుగును, వాకపండ్ల గుణములు గలదానినిగా గ్రహించవలెను.

పండియు పులుపుగానుండు వాకపండు గుణమును, పచ్చికాయ గుణములు గలదానినిగా గ్రహించవలెను.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ కరమర్ద ఫలంచార్ద్రి మమ్లం పిత్త కఫప్రదం।
భేదనం చోష్ణవీర్యంచ వాతప్రశమనం గురు॥
పక్వంవృశ్యం లఘు పిత్తైవ తమ్మ్లంచ కృమినాశనం॥

పచ్చివాకకాయ పులుపుగ, పిత్తప్రదముగ, కఫజనకముగ, భేదనముగ, ఉష్ణవీర్యముగ, వాతశమనముగ, గురుతరముగ యుండును. వాకపండు కొంచెము పిత్తముగ యుండును. వాకపండు కృమిహారముగ, శ్రమకారిగ యుండును.

వివరణము.

వాకచెట్టు కలివిచెట్టు ఆకారముగానే యుండును. గాని ఆపలు కలివి ఆపలకన్న పెద్దవిగా యుండును. చెట్టునిండుగా కలివి చెట్టువలెనే ముండ్లుండును. పూలు కలివి పూలవలె తెలుపుగా, చిన్నవిగా, అయిదు రేకులుగలిగి గుత్తులుగా పూయును. కాయలు, గంగరేగుపండ్ల ఆకారముగా, గోలగా, ఆచ్చముగా, కొన్ని కాయలను ముచ్చికవద్ద యెరుపు రంగుగలిగి, దిగువ ఆకుపచ్చ రంగుగలిగి పచ్చిపనయున్నట్లు యుండును. పండిన రేగిపండు పండువన్నెగా, నలుపురంగుగా యుండి చిగిపిన గోపట రేగిపండువలె యెరుపుగా యుండును. పచ్చికాయలు పులుపుగా యుండును. ఇది అరణ్యములలోను, చేలకంచెలలోను, సర్వత్రాయుండును. ఫలప్రధానము.

కలివిచెట్టుకూడా, వాకచెట్టు ఆకారముగానే యుండి, ఆకులు చిన్నవిగా యుండును. కీస్లముల ముండ్లు చెట్టునిండుగా యుండును. పూలు తెల్లగా, గుత్తులుగా పూయును. కాయలు గుండ్రనివి, పెద్దవిగా, గుత్తులుగా, పచ్చివియున్నట్లు మచ్చికయెరుపు, తక్కినవి ఆకుపచ్చగ యుండి, పండిన, వాకకాయలవలె నలుపుగా యుండును. ఈకాయల రుచులుకూడా, వాకకాయవలెనే యుండును. బీజములు, వాకబీజములకన్న చిన్నవిగా, మధ్యను గుంటగల రెండుబద్దలుగా విడునట్లుండును. ఇది అరణ్యములలోను, చేలకంచెలలోను, సర్వత్రా యుండును. ఫలప్రధానమైనది.

కానరేగు పేర్లు.

శ్లో॥ వికంకతః కంటపాదో యజ్ఞీయః పూతకింకిణీ।
వైకంకతో బహుఫలః గ్రంథిలః బ్రహ్మపాదపః॥

వికంకత, కంటపాద, యజ్ఞీయ, పూతకింకిణీ, వైకంకత, బహుఫల, గ్రంథిల, బ్రహ్మపాదప, స్రువావృక్ష, స్వాదుకంటక, యజ్ఞవృక్ష, కంటకీ, వ్యాఘ్రపాత్, వృత్తికర, కంటకారీ, కింకిణీ, మధుపర్ణీ, గోపఘంట, సృవద్రుమ, కింకిణీ, మృదుబీజ, సుధావృక్ష, పాదరోహిణి, రావణ, కాకపాద, వ్యాఘ్రపాద, శ్వానపాద, ప్రజావృక్ష, అగ్నివృక్ష, విరావణ, ఇవి కానరేగు సంస్కృతనామములు. హిందీ — కంటాయి, కింకినీ. కన్నడము — బెంకిలి. Scientific (flacourtia Sapida)

గుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ కింకిణీ తువరాతిక్తా పిత్తశ్లేష్మ హరాహిమా।
తత్ఫలం వాతలం శ్యామం పక్వం స్వాదు త్రిదోషజిత్॥

కానరేగు వగరుగ, చేదుగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, శ్లేష్మమునుహరించును. పచ్చికాయ వాతకరమైనది, పండుకాయ మధురముగ, త్రిదోషహరముగ యుండును.



మరియు భావప్రకాశ.

శ్లో॥ వికంకతఫలం పక్వం మధురం సర్వదోషజిత్॥

కానరేగుపండు మధురముగ, సమస్తదోషములను హరించునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ వికంకతో మధురశ్చామ్లః కషాయః శీతలోజయేత్। బలాన పిత్తశోఫాస్రవికారాన్ కామలాంశ్చతధా॥ పాకకాలేతి మధురోదాహం శోషంచ నాశయేత్। దీపనః పాచనశ్చైవ వ్రణబాధార్శ నాశనః॥

కానరేగుపండు మధురముగ, పులుపుగ, వగరుగ, శీతలముగ, మధురపక్వముగ, జఠరదీపనముగ, జీర్ణకారిగ యుండును. మరియు కఫమును, పిత్తమును, దంజును, రక్తవికారంమును, కామిర్లను, తాపమును, శోషను, వ్రణమును, పాలెత్తరుగు విషమును, మొలలను నాశము చేయును.

మరియు.

శ్లో॥ వికంకతంచ నాత్యుష్ణం దోషహృ న్నేత్రపుష్పజిత్॥

కానరేగుపండు అధికవడిలేనిది, త్రిదోషహరమైనది. కండ్లలోని పువ్వులను హరించునదై యున్నది.

వివరణము.

కానరేగుచెట్టు అరణ్యములలోను, చేలకంచెలలోను, సర్వత్రా యుండును. మధ్యమాకారవృక్షము, దీనికి నిండుగా ముండ్లుండును, ముండ్లను కూడా ఆకులుండును. ఆకులు, దానిమ్మ ఆకులవలె యుండును. పుష్పములు కలివి పుష్పములవలె గుత్తులుగ, తెల్లగానుండును కాయలు గుత్తులుగా, వచ్చియుండును. పచ్చిసమయమున ఆకుపచ్చగను, పండిన యెరుపు, నలుపు కలివికాయలకన్న పెద్దవిగా యుండును. ఈపండ్లను సర్వజనులు భక్షింతురు. ఫలగుణ యుండును. బీజములు చిన్నవిగా చాలా యుండును. ఫలప్రధానమైనది.

పాలచెట్టు పేర్లు.

శ్లో॥ రాజాదనో రాజఫలః క్షీరవృక్షో నృపద్రుమః।
నింబబీజో మధుఫలః కపీష్టో మాధవోద్భవః॥

రాజాదన, రాజఫల, క్షీరవృక్ష, నృపద్రుమ, నింబబీజ, మధుఫల, కపీష్ట, మాధవోద్భవా, క్షీరి, గుచ్ఛఫలా, సుకేష్టా, రాజవల్లభ, శిరిఫల, దృఢస్కంధ, క్షీరశుక్ల, ఫలాధ్యక్ష, రాజన్య, క్షీరికా, భూమష్ట, శుకప్రియ, రాజాహ్వ, ఇవి పాలచెట్టు సంస్కృతనామములు. హిందీ — ఖిన్నీ, ఖిరనీ, కన్నడము — రేవణే. అరవము — పాలై. Scientific (Mimusops hexandra)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ రాజవృక్షోధికస్ పథ్యో మృదుస్నిగ్ధో గురుః శీతలః॥

పాలచెట్టు అధికపథ్యకారి, మృదువైనది, మధురమైనది, శీతలమైనది.

ఫలగుణము భావప్రకాశ.

శ్లో॥ క్షీరికాయాః ఫలం వృష్యం బల్యం స్నిగ్ధం హిమంగురు।
తృష్ణామూర్ఛా మదభ్రాంతి క్షయదోష త్రయాస్రజిత్॥

పాలపండు ధాతుపుష్టికరముగ, బలప్రదముగ, స్నిగ్ధముగ, శీతలముగ, గురుకరముగ యుండును. మరియు దాహమును, మూర్ఛను, మదమును, భ్రాంతిని, క్షయను, త్రిదోషములను, రక్తదోషమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ రాజాదనీతు మధురా పిత్తహృద్గురు తర్పణీ।
వృష్యాస్థౌల్యకరీహృద్యా సుస్నిగ్ధా మేహనాశకృత్॥

పాలపండు మధురముగ, పిత్తహరముగ, గురుకరముగ, తృప్తికరముగ, ధాతుపుష్టిగ, స్థూలముగ కలిగించునదిగ, మనోహరముగ, స్నిగ్ధముగ, ప్రమేహమును నాశముచేయునదిగ యుండును.

వివరణము.

పాలచెట్టు చాలా పెద్దవృక్షము. ఇది పుట్టిపాలయనియు, కొండపాలయనియు, పెద్దపాలయనియు భేదములుగాయుండును. పుట్టిపాల, కొండపాల విశేషముగా పెరుగవు. పాలచెట్టు చెక్క పైభాగము తెలుపుగాయుండును. దీనికఱ్ఱ బహుగట్టిది శ్రేష్ఠమైనది. చెక్కను కాటుపెట్టినను [illegible] ను తెల్లనిపాలుకారును. ఆకులు మందముగా పొన్న ఆకులకన్న చిన్నవిగా యుండును. గుత్తులుగా తెల్లని పూవులుపూయును. కాయలు వడకాయలవలె యుండును. పచ్చిసమయములో ఆకుపచ్చగను పండిన పచ్చరంగుగను యుండును. పండుకాయను తినుచుండినను పాలజిగట నాలుకకు అంగిలికి పెదవులకు చుట్టుకొనును. ఈపండ్లు తట్టలతో అమ్మకమునకు తెచ్చెదరు. ఈచెట్లు అరణ్యములయందంతటను విశేషముగా యుండును. ఫలప్రధానమైనది.

శీతాఫలముపేర్లు.

శ్లో॥ శీతాఫలం గండగాత్రం వైదేహీవల్లభం తథా।
కృష్ణబీజం చాన్నమాఖ్య మాత్మప్య బహుబీజకం॥

శీతాఫల, గండగాత్ర, వైదేహీవల్లభ, కృష్ణబీజ, ఆన్నమాఖ్య, ఆత్మప్య, బహుబీజక, ఇవి శీతాఫలము సంస్కృతనామములు. హిందీ—శీతాఫల. సరీఫా. అంగ్లము. Castard apple. Scietific (Anuona sqamosa)

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ శీతాఫలంతు మధురం శీతం హృద్యం బలప్రదం।
వాతలం కఫకృత్స్వాదు దృష్టి కృత్పిత్తనాశనం॥

శీతాఫలము మధురముగ, శీతలముగ, మనోహరముగ, బలప్రదముగ, వాతకరముగ, కఫకరముగ, స్వాదిష్టముగ, దృష్టిని కలిగించునదిగ, పిత్తనాశకరముగ యుండును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ తర్పణం రక్తకృత్స్వాదు శీతలం హృద్యమేవచ।
బలదం మాంసకృద్దాహ రక్త పిత్త మరుత్ప్రణుత్॥

శీతాఫలము తృప్తికరముగ, రక్తవృద్ధిగ, శీతలముగ, మనః ప్రియముగ, బలకరముగ, మాంసవర్ధనముగ యుండును. మరియు తాపమును, రక్తపిత్తమును, వాతమును హరించును.

వివరణము.

శీతాఫలవృక్షము మధ్యజాతిది. ఇది అరణ్యములలోను, చేలకంచెలలోను, గ్రామములలోను సర్వత్రాయుండును. ఆకులు పొడవుగ సూదుగ ఆకులకన్న పెద్దవిగ యుండును. సంపెంగ



పువ్వులవంటి పూలుపూయును కాయ [illegible] గా. సంపూర్ణముగా [illegible] కాయ లావుగుండును. పండు [illegible] బుడిపెలు మధ్యభాగమునది పండులు తెల్లగా కనుపించును. అప్పుడు పండినదని [illegible] గింజలు [illegible] యుండును. [illegible] బీజములు [illegible] యుండును. [illegible] అతిమధురముగా రుచిగాయుండును. [illegible] యుండును. [illegible] ఫలప్రధానమైనది.

రామాఫలముపేర్లు.

శ్లో॥ రామాన్వయదఫలం రామఫలం రామాహ్వయంతథా।
రక్తత్వదంద వాసంతం కృష్ణబీజం మృదూఫలం॥

రామాఫల, రామాహ్వ. రక్తత్వచ, వాసంత, కృష్ణబీజ, మృదూఫల. ఇవి రామఫలము సంస్కృతనామములు. హిందీ—[illegible]. అంగ్లము. Netted custard apple. Scientific (Auonare teculata)

గుణమునిఘంటురత్నాకరము.

శ్లో॥ రామఫలం కషాయంచ స్వాదమ్లం కఫ కారకం।
వాతలంచాస్ర తృడ్దాహ పిత్త శ్రమ క్షుదాపహం॥

రామఫలము వగరుగ, మధురముగ, పులుపుగ, కఫకారకముగ, వాతకరముగ యుండును. మరియు రక్తదోషమును, పిపాసను, తాపమును, పిత్తమును, శ్రమను, దాహమును హరించును.

వివరణము.

రామాఫలపుచెట్టు శీతాఫలపుచెట్టుకన్న పెద్దదిగా పెరుగును. ఆకులు శీతాఫలపు ఆకులకన్న పొడవుగా వెడల్పుగా యుండును. [illegible] శీతాఫల పుష్పములవలెనే పూలుపూయును. కాయలుమాత్రము శీతాఫలపుకాయలంతయేయుండును. [illegible] లోపట తొనల ఆకారము కొంచెము [illegible] శీతాఫలమువలెనే యుండును. [illegible] సర్వత్రాయుండును. ఫలప్రధానమైనది.

పిప్పలిపండ్ల పేర్లు, (కంబళిచెట్టు).

శ్లో॥ తూతః స్థూలో విప్రకాష్ఠ సుపుష్పో నీలరంగకః।
బ్రహ్మకాష్ఠం సురూపంచ క్రముకో మృదుసారకః॥

తూత, స్థూల, విప్రకాష్ఠ, సుపుష్ప, నీలరంగక, బ్రహ్మకాష్ఠ, సురూప, క్రముక, మృదుసారక, (తూద, బ్రహ్మణ్య, బ్రహ్మదారు, తూల, బ్రహ్మదేష్ట, నీలవృంతక, మదసార, పూగ, బ్రహ్మదేష్ట, సూధ, పూష, యూప, ఇవి పిప్పలిపండ్ల సంస్కృతనామములు. హిందీ—సహతూత. అరవము—ముసుకట్టెయాలి. Scientific (Morus Indica)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ తూలంతు మధురామ్లస్యా త్సాత్ పిత్తహారంసరం।
దాహప్రశమనం వృష్యం కషాయం కఫనాశనం॥

పిప్పలిపండ్లు మధురములు, పులుపుగ, విరేచనకారిగ, ధారుష్యర్థిగ, వగరుగ యుండును. మరియు వాతమును, పిత్తమును, శోషమును, కఫమును నాశము చేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ఫలం పక్వం గురుస్స్వాదు హిమం పిత్తానిలాపహం।
తదేవామం గురు సర మమ్లోష్ణం రక్తపిత్తకృత్॥

పిప్పలిపండు గురుకరముగ, మధురముగ, శీతలముగయుండును. మరియు పిత్తమును, వాతమును హరించును.

పచ్చికాయ గురుకరముగ, విరేచనకారిగ, పులుపుగ, వేడిగ, రక్తపిత్తజనకముగ యుండును.

వివరణము.

పిప్పలిచెట్టు మధ్యమాకారవృక్షము దీనిని తోటలలో వేసి పెంచెదరు. దీనిఆకులు మంచా ర ఆకులవలెయుండును, గుత్తులుగా పూలుపూయును. కాయలు గుండ్రముగ పిప్పళ్ళవలె సన్నని కొల అనుకుని సుండ్రముగ చిల్లగింజలవలెగయుండును. పచ్చివయసులో ఆకుపచ్చగను, పండుపచ్చిన తెలుపుగ సుండ్రముగ బాగుగ పండిన ఎరుపుగ యుండును. పండ్లను సర్వజనులు భక్షింతురు. మధురముగయుండును బాగుగ పండిన కాయలు ఎక్కువగ కలిగియుండును. బజారులలో అమ్ము పిప్పళ్ళను దీనికి సంబంధ ముగలవి. పిప్పళ్ళ తినదగు కాదుకు. దీని కంపుచెట్టునకూడా యనిపేరు. ఘంట్రపాదవసైనది.

రేగుచెట్టుపేర్లు.

శ్లో॥ బదరో కోలో కర్కంధుస్తూ బాసేష్టః ఫలశైశిరః।
దృఢబీజో దృఢఫలః కంటకీ వక్రకంటకః॥

బదర, కోల, కర్కంధు, బాసేష్ట, ఫలశైశిర, దృఢబీజ, దృఢఫల, కంటక, వక్రకంటక, (బదరి, కోలఫలి, దృఢబీజ, సదఫల, సౌవీర, సుఫల, స్వాదుసరస, కోలక, ఫేనిల, ఇవి ఇవి రేగు సంస్కృతనామములు. హిందీ—బేరకాపేడ్. కన్నడము—యలచి. Scientific (Zizyphus Jujuba)

గంగరేగుపండుపేర్లు.

శ్లో॥ రాజబదరో నృపేష్టో నృపబదరో రాజవల్లభశ్చైవ।
పృథుకోల స్తనుబీజో మధురఫలో రాజకోలశ్చ॥

రాజబదర, నృపేష్ట, నృపబదర, రాజవల్లభ, పృథుకోల, తనుబీజ, మధురఫల, రాజకోల, (సౌవీర, కుబల, ఫేనిల, ఇవి గంగరేగుపండ్ల సంస్కృతనామములు. హిందీ—బడిబేర. కన్నడము—రాయయలచి. అరవము—పెరిలంది.

పుల్లపెద్దరేగుపండ్లపేర్లు.

శ్లో॥ భూబదరీ క్షితిబదరీ వల్లీబదరీచ బదరీవల్లీచ।
బహుఫలికా లఘుబదరీ బదరిఫలీ సూక్ష్మబదరీచ॥

భూబదరీ, క్షితిబదరీ, వల్లీబదరీ, బదరీవల్లీ, బహుఫలికా, లఘుబదరీ, బదరఫలీ, సూక్ష్మబదరీ (కోల, అజప్రియ, కుహా, ఘోంటీ, బదరా, ఉద్ధయాఘోంటీ, ఇవి పెద్దపుల్లరేగు సంస్కృతనామములు. హిందీ—ఝరబేరి, భూఁబేర, కన్నడము—భూబేరి. కోలాపూరు ప్రాంతములో ప్రసిద్ధినామము, అరవము—నిలయిలంది.



చిట్టిరేగుపండ్లపేర్లు.

శ్లో॥ సూక్ష్మఫలో లఘుబదరో బహుకంటః సూక్ష్మపత్రకో దుఃస్పర్శః।
మధురః శంబరాహారః శిఖిప్రియా స్వైర్నిర్దిష్టః॥

సూక్ష్మఫల, లఘుబదర, బహుకంట, సూక్ష్మపత్రక, దుఃస్పర్శ, మధుర, శంబరాహార, శిఖిప్రియ, వర్ణీస్థ, (కర్కంధు, బదరి ఇవి చిట్టిరేగుపండ్ల సంస్కృతనామములు. హిందీ—ఝాలాబేర. కన్నడము—కిరియారళి.

రేగుఆకువలన గుణము రాజనిఘంటు.

శ్లో॥ బదరస్య పత్రలేపో జ్వరదాహ వినాశనః।
త్వగ్వావిస్ఫోట శమనీ బీజం నేత్రామయాపహం॥

రేగుఆకు లేపముచేసిన జ్వరమును, తాపమును నాశముచేయును.

రేగుపట్ట విస్ఫోటకమును శమింపజేయును. బీజము నేత్రవ్యాధులను హరించును.

రేగుకాయ సామాన్యగుణము రాజవల్లభ, ని॥

శ్లో॥ కర్కంధుకోల బదరమామం పిత్త కఫావహం। పక్వం పిత్తానిలహరం స్ని
గ్ధం సమధురం సరం॥ ఛిన్నోష్ణం కఫవాతఘ్నం నచపిత్తే విరుధ్యతే। పు
రాణం తృట్ప్రశమనం శ్రమఘ్నం దీపనం లఘు।

పెద్దపుల్లరేగు, చిట్టిరేగు మరియు రేగుపచ్చికాయలు పిత్తమును, కఫమును కలిగించును. పైయున్నజాతులరేగుపండ్లు స్నిగ్ధములు, మధురములు, సారకములుగ యుండును. మరియు పిత్తమును, వాతమును హరించును.

పైయన్నిజాతులయుండిన రేగుపండ్లు కఫమును, వాతమును హరించును. పిత్తమును చాయవు. పైయన్నిరకముల విలువయుండిన పాతరేగుపండ్లు జఠరదీపనములు, తేలికగ యుండును. మరియు దాహమును, శ్రమను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ బదరీ శీతలా రూక్షా తిక్తా పిత్త కఫాపహా। ఫలమస్యాస్తు మధురం తువ
రం చామ్లమీరితం। తచ్చపక్వంతు మధుర మమ్లం మస్లకఫప్రదం। గ్రాహి
కం లఘు సచ్యంచ వాయ్వతిసార శోషహృత్॥ రక్తశ్రమహరం ప్రోక్తం
పండితైశ్చరకాదిభిః॥

రేగుచెట్టు శీతలముగ, రూక్షముగ, చేదుగ యుండును, మరియు పిత్తమును, కఫమును హరించును.

పచ్చికాయ మధురముగ, వగరుగ, పులుపుగ యుండును. రేగుపండు మధురముగ, పులుపుగ, వేడిగ, కఫప్రదముగ, మలబద్ధముగ, తేలికగ, రుచికరముగ యుండును. మరియు వాతమును, అతిసారమును, శోషమును, రక్తభారమును, శ్రమను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అపక్వం శ్లేష్మలం విరచయతి వాపం విలమతే తతో మధ్యావస్థం కిమపిమ
ధురామ్లం పవనహృత్। సుపక్వం పిత్తఘ్నం శ్రమ మద శమచ్ఛేది బలదం
నరం తృష్ణాజిత్తస్య హ బదర మశ్నంతి ధనినః॥